# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-12-2023 సంపుటి -1 క్రిస్మస్ (డిసెంబర్) సంచిక -10 రూ.25/-





చీఫ్ ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**






ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా నిలిపినందుకు
## సుమతిని
## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)
## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

# సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన
సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి
కవర్ పేజి కలర్ :రూ.5000/-
కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-
లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-
లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

# రచనలకు ఆహ్వానం


యువ రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కథలు, కవితలు, కార్టూన్లను, సమకాలీన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. రచనలు తమ సొంతమేనని మరెక్కడా ప్రచురితం కాలేదని హామీ పత్రం తప్పని సరిగా జత చేయాలి. రచనలన్నీ యునికోడ్ లో టైపు చేసి ఈ క్రింది ఇ మెయిల్ కు పంపగలరు

sumathi.kathalu2023@gmail.com

sumathi.kavitalu2023@gmail.com



చీఫ్ ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**






ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**




# సుమతి చందాదారులుకండి

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది. ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు

https://sumathimasapathrika.com

## సుమతి

కుటుంబ మాసపత్రిక

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల. **రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారికి 200 విలువచేసే పుస్తకాలను ఉచితంగా పంపబడును

ఈ క్రింది ఫోన్కు గూగుల్ పే కు లేదా ఫోనేపే కు చేయవచ్చు.7893111985

# సుమతి

మాసపత్రిక

సంపుటి :1 సంచిక:8

డిసెంబర్ 2023

సంపాదకురాలు

ఏ . శ్రీవిద్య

సహసంపాదకురాలు

కె .వీణ

ముఖచిత్రం

దుర్గామాత

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

c/o SHE & HE SOCIETY

(RC NO.:538/2006 )

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు


# సంపాదకీయం

## కొత్తదనాన్ని కోరుకుంటున్న యువత

పదేళ్ల పాలన లో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని ప్రవేశపెట్టాల్సిన రోజులు వచ్చేశాయి. సంక్షేమ పథకాలు ఇబ్బడి ముబ్బడిగా ప్రవేశపెట్టి నిశ్చింతగా ఉండే రోజులు కావివి. పదేళ్లపాటు పాలించిన ముఖ్యమంత్రులు హ్యాట్రిక్ ఆశించాలంటే కష్టమేమో అని సంశయించాల్సిన రాజకీయ వాతావరణం నెలకొన్నట్టు అనిపిస్తున్న ది. ఆదునిక సాంకేతిక యుగంలో యువత పాత్ర ప్రధానమవుతున్న ఈ కాలంలో అదే యువత సత్వర మార్పులు కోరుకుంటున్నది. పాలకుల విషయంలోనూ త్వరితగతిన మార్పులు జరగాల ని అభిలషిస్తున్నది. అందుకే పదేళ్ల పాటు ఒక ముఖ్యమంత్రి మరో దఫా అదే పదవిని ఆశించే అవ కాశాలు మృగ్యమవుతున్న సూచనలు కానవస్తు న్నాయి. ప్రజలు కొత్త ముఖ్యమంత్రిని, కొత్త తరహా పాలనను రుచి చూడాలని కోరుకుంటున్నారు. రాజ్యాంగం ప్రకారం మన దేశంలో ప్రభుత్వాల కాలపరిమితి అయిదేళ్లు. అయితే ప్రజలు ఆదరిస్తే అదే రాజకీయపార్టీ ఎన్నిసార్లయినా అధికారం లోకి రావచ్చు. కాని ప్రజలు మాత్రం ఒక రాజకీయ పార్టీకి పదేళ్లు, పదేహేనేళ్లు.. ఇలా సుదీర్ఘకాలం అవకాశాలిచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే మున్ముందు ఒక్క విడతకే పార్టీ లకు అధికారంలో ఉండే అవకాశం ప్రజలు అనధి కారికంగా కల్పించినా ఆశ్చర్యపోనవసరం లేదు.

సుమతి

### మంచి మాట –భవిష్యత్తుకు బాట

అనుభవం నేర్పిన పాఠాలకు విలువ ఎక్కువ
ఆచరిస్తూ చెప్పే మాటలకూ ఆదరణ ఎక్కువ
ఇష్టం తో చేసే పనులకు విజయాలు ఎక్కువ
ఎదుటి వారి మంచిని కోరుకునే మనసుకు
ప్రశాంతత ఎక్కువ

లోపలి పేజీలలో....

# ఈ నెల కుసుమాలు...


## అందరి కోసం

6 ముఖచిత్ర కథ
7 స్పందన
8 నడుస్తున్న చరిత్ర
13 అంతర్నేత్రం
15 వైరల్
49 వార్తల్లో వ్యక్తి
55 నాలుగో కోతి
58 సెటైర్
61 కార్టూన్స్ పేజి
63 చూడాల్సిన ప్రదేశం
66 ఫేక్ న్యూస్
82 నమ్మకాలూ –నిజాలు
91 భేతాళ భారతం
94 మన కథానాయకులు
104 కార్టూన్స్ పేజి
105 జీవన చిత్రాలు
120 వినాల్సిన పాట
122 చదవాల్సిన పుస్తకం
124 చూడాల్సిన సినిమా
126 క్రాస్ రోడ్స్ కబుర్లు
134 కార్టూన్స్ పేజి
163 సాహితీశిఖరాలు
166 పండుగ
189 ధర్మసందేహాలు
194 రాశి ఫలాలు

## పోటీలు

184 సాహితీ పద సుమతి
185 చిత్రకవిత

## యువత కోసం

85 కరెంట్ అఫైర్స్
90 ఫోటోగ్రఫి పాఠాలు
93 సంగీతం
96 యువతా తెలుసుకో
102 టెక్నాలజీ
161 క్రీడా ప్రపంచం

## మహిళల కోసం

62 వంటా వార్పు
158 మన పురాణాలు

## పిల్లల కోసం

190 పిల్లల కథ
191 పిల్లలు పిడుగులు

## సీరియల్స్

42 రాణా ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్)
53 గర్భ శ్లోకం (క్రైం సీరియల్)
113 డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ )
129 పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్)
172 విధి విన్యాసం ( సీరియల్ )

## కథలు

16 వ్యామోహం
19 ఆలయం
28 నేరం దాగదు
36 బై వన్ గెట్ టు
67 హరిణి
76 తండ్రిని మించిన తనయుడు
107 మంగ భాను ది గ్రేట్
135 సమన్యాయం
138 వయ్యారి భార్య వగలమారి భర్త
143 ఆరున్నొకటో రాగం
147 డొక్కు స్కూటర్
177 కనిపించుట లేదు
184 అవాంచితం

## కవితలు

14 చైనా చదువులు
27 పునరపి
48 కరచరవాణి
57 ధీర సైనికులు

**ముఖ చిత్ర కథ**

# క్రీస్తు మార్గాన్ని మనం అనుసరిస్తున్నామా ?



ఏసుక్రీస్తు పుట్టిన తేదీ ఎవరికీ ఖచ్చితంగా తెలియదు. కానీ, 3వ శతాబ్దంలో, రోమన్ చక్రవర్తి ఏసుక్రీస్తు జన్మదినాన్ని శీతాకాలపు సుదీర్ఘమైన రోజున జరుపుకున్నాడు, అంటే డిసెంబర్ 25. ఆ తర్వాత, ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న క్రిస్మస్ రోజుగా జరుపుకోవడం ప్రారంభించారు. డిసెంబరు 25న క్రీస్తు జన్మదినాన్ని సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న సందర్భంగా, మనిషి పట్ల దేవునికి ఉన్న ప్రేమను స్మరించుకుంటాము. బైబిల్‌లోని అత్యంత ప్రసిద్ధ పద్యం. జాన్ 3:16 "దేవుడు ప్రపంచాన్ని ఎంతగానో ప్రేమించాడు, ఆయన తన ఏకైక కుమారుడిని ఇచ్చాడు, ఆయనను విశ్వసించే ప్రతి ఒక్కరూ నశించకుండా శాశ్వత జీవితాన్ని పొందుతారు."

ఏసు' అనే పదం వింటే పశాంతత, ఓదార్పు కలుగుతాయి. క్రీస్తు ఒక వెలుగు. వెలుగును ప్రేమించని వారెవరైనా ఉంటారా? ఆ వెలుగు తమతమ జీవితాల్లోకి ప్రవేశించాలనుకుంటారు. ఆ వెలుగును అభిమానిస్తారు. పశువుల కాపరులకు... తోక చుక్క రూపంలో కనిపించి, కొండంత ధైర్యం ఇచ్చినది ఆ వెలుగే. వారూ, వారు కాచే మూగజీవులూ, బెత్లెహేము పురజనులూ, చుట్టుపక్కల పల్లీయులూ వింతగా చూడవచ్చింది, మెచ్చింది ఆ వెలుగునే. జోస్యం చెప్పే మహాజ్ఞానులూ, మహాపండితులూ, రాజులూ వచ్చి ఆరాధించినది ఆ వెలుగునే. ఆ వెలుగును విశ్వాసులందరూ గుమికూడి, ఆరాధించి, ఆత్మీయంగా ఆనందించడమే... క్రిస్మస్ .

మానవలోకంలోని చీకటి బ్రతుకులకు మార్గం చూపాలని, వెలుతురు కిరణాలు పంచాలని, కలుషితుడైన మనిషిని సమున్నత స్థితిలోకి మార్చి, తనలా తీర్చిదిద్దాలని... భూగోళంపై అడుగు మోపిన మహనీయుడు యేసు. అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడేవారికి కాంతిరేఖలా ఆయన వచ్చాడు. ఆయన దైవ పుత్రుడు అయినప్పటికీ... సాదా సీదా మానవ మాత్రునిగా పుట్టడంలోనే ఒక మహత్తర సందేశం దాగి ఉంది. "నేనే వెలుగు" అని కచ్చితంగా ఆయన ప్రకటించాడు. మానవులెవరూ చీకటిలో బతకాలని కోరుకోరు కదా! యేసును ఆశ్రయిస్తే... ఆయన వెలుగు వారి చేయిపట్టి వెలుగు బాటలోకి నడిపిస్తుంది. జీవితపు ఒత్తిళ్ళలో నలిగిపోతున్న వారికి, బతుకు ఆటుపోట్లలో దహించుకుపోతున్నవారికి అవసరమైన ధైర్యాన్నీ, ఓదార్పునూ ఇస్తుంది. ఆయన "మీకోసం నేనున్నాను. మిమ్మల్ని ఉద్ధరించడానికే నా ప్రాణం ఉంది" అనగలిగిన ప్రేమపూరితమైన సుస్వరాల వెలుగు. మూఢాచారాలు, అనాచారాలు, దురాచారాలతో... కరడుగట్టిన రాక్షసత్వాన్ని నింపుతున్న అమానుష భావాలను ఖండించిన చైతన్యపూరితమైన వెలుగు. మనసుల్లో అలముకున్న పెను చీకట్లను తరిమేసి, హృదయాలను జ్యోతిర్మయం చేయడం కోసం... మనల్ని వెతుక్కుంటూ వచ్చిన వెలుగు. ఆయన చల్లటి ఆశ్రమం. దయ నిండిన మందిరం.

మరి... ఆ ప్రభువు అందించిన ప్రేమ సూత్రాన్ని మనం గ్రహించామా? క్రీస్తు ప్రేమను పదిమందికీ పంచగలిగామా? ఈ ప్రశ్నలు మనని మనం వేసుకున్నప్పుడే... క్రిస్మస్ పండుగకు ఒక అర్థం, పరమార్థం ఉంటాయి. లేకపోతే ఇది మరో దండగ రోజుగానే ముగిసిపోతుంది. ఎంతగానో మనం ఎదురుచూస్తున్న క్రిస్మస్ కాంతులు కళ్ళెదుటే కరిగిపోతాయి.

స్పందన

## పాఠకుల అభిప్రాయ మాలికలు






### నా అభిప్రాయం

చక్కటి అంశాలతో
చిక్కటి రచనలతో
అన్ని ప్రక్రియల మేళవింపై
ఉత్తమ రచనలకు కవులను బహుమతులతో
ప్రోత్సాహాన్ని అందిస్తూ సాంకేతిక సమాచారం,
కరెంట్ అఫైర్స్ వంటి ఎన్నో విషయాలను
పొందుపరిచి
రంగుల పేజీలతో ఆకర్షిస్తూ
ప్రింటింగ్ కూడా చాలా క్లియర్ గా ఉంది
చదువుతుంటే
నయనానందమే కాదు
హృదయానందాన్ని కూడా అందిస్తూ
పాఠకుల హృదయాలను ఆకట్టుకుంటుంది.
సుమతి మాసపత్రికను అద్భుతంగా
తీర్చిదిద్దడంలో సంపాదకుల, కృషి,
శ్రమ, పట్టుదల కనిపిస్తుంది. వారికి
అభినందనలు,సాహితీ ప్రియులకు

నెల్లుట్ల సునీత

### నా అభిప్రాయం

నాలుగో కోతి, క్రాస్ రోడ్ కబుర్లు వంటి కొత్త శీర్షికలు సుమతికే చెల్లు. రచనలకు కవులను బహుమతులతో ప్రోత్సాహాన్ని అందిస్తూ ,ఎక్కువ పేజీలతో ఆకర్షిస్తూ పాఠకుల హృదయాలను ఆకట్టుకుంటుంది. కాక పోతే అక్కడక్కడ అక్షర దోషాలు వస్తూనే ఉన్నాయి , వాటిని కుడా అరికడితే, సుమతి సాహితి జగత్తులో ధ్రువతారగా నిలుస్తుంది అంతం లో ఏ సందేహం లేదు .మరిన్ని శీర్షికలు నూతన సంవత్సరంలో వస్తాయని ఆసిస్తూ .

జి .జ్ఞానిక



### నాసలహా

అక్షర దోషాలు ఎక్కువగావస్తున్నాయి , వాటిని కు అరికడితే, సుమతికి సాహితి ప్రపంచంలో తిరుగు లేదు .మరిన్ని సీరియల్స్ నూతన సంవత్సరంలో సుమతి లో ప్రచురిస్తారని ఆసిస్తూ

పి.అమ్మిరెడ్డి

**నడుస్తున్న చరిత్ర**



# ఐక్య రాజ్య సమితి అవసరం అసలు ఉందా ?

United Nations Organization

ప్రపంచంలో శాంతి, దేశాల భద్రత కాపాడేందుకు,మారణ కాండలను నివారించేందుకు ఏర్పాటు చేసుకున్న ఐక్యరాజ్యసమితి వైఫల్యం మరోసారి వెల్లడైంది. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ నివారణలో భాగంగా గాజాలో దాడులు నిలిపివేయాలని కోరే తీర్మానాలను భద్రతా మండలిలో అమెరికా అడ్డుకుంది. ఇజ్రాయెల్కు ఆత్మరక్షణ హక్కు ఉందని, అందువలన అది చేస్తున్న దాడులు సమర్థనీయమే అంటూ అమెరికా తెచ్చిన తీర్మానాన్ని చైనా, రష్యా వీటో చేశాయి. దాడులను నిరసిస్తూ మెజారిటీ ఆమోదించిన ఐరాస సాధారణ అసెంబ్లీ తీర్మానం దేనికీ కొరగాకుండా పోయింది.

అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి , మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పాటు చేసిన నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించుటలో విఫలమగుటచే దానికి ప్రత్యామ్నాయముగా 1945లో ఐక్యరాజ్య సమితి స్థాపించబడింది. ప్రస్తుతము 193 దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో ప్రధానంగా 6 అంగాలు ఉన్నాయి. సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం ఉండగా, భద్రతామండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. అందులో 10 దేశాలు రెండేళ్ళకోసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందగా, మరో 5 దేశాలు శాశ్వత సభ్య దేశాలు. అవి: అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా , ఫ్రాన్స్. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. దీని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెర్స్.

> "ఐరాస చరిత్రలో సాధించిన విజయం ఇది అని చెప్పుకొనేందు కు ఒక్కటంటే ఒక్కటి లేదు. ఇదే సందర్భంలో శాంతి పరిరక్ష కదళాల మాటున హైతీలో కలరా బాక్టీరియాను విస్తరింపచేసి న దుర్మార్గానికి అది పాల్పడటాన్ని చరిత్ర మరచిపోదు"

ఐరాస చరిత్రలో సాధించిన విజయం ఇది అని చెప్పుకొనేందు కు ఒక్కటంటే ఒక్కటి లేదు. ఇదే సందర్భంలో

## నడుస్తున్న చరిత్ర



శాంతి పరిరక్ష కదళాల మాటున హైతీలో కలరా బాక్టీరియాను విస్తరింపచేసి న దుర్మార్గానికి అది పాల్పడటాన్ని చరిత్ర మరచిపోదు. ఉద్రిక్త తలు తలెత్తిన ప్రాంతాల్లో శాంతి పరిరక్షక దళాల ఏర్పాటును విజయంగా కొందరు వర్ణిస్తారు. అంతిమంగా సాధించింది ఏమిటన్నదే గీటురాయి. ఇప్పటి వరకు గడచిన ఏడున్నర దశాబ్దాలలో వివిధ ప్రాంతాలు, దేశాల్లో ఇరవైలక్షల మంది శాంతి దళాలను ఏర్పాటు చేశారు. వివిధ దేశాల్లో జరిగిన దాడులు, ప్రతిదాడుల ఉదంతాల్లో 4,200మందికి పైగా ఈ దళాల్లోని సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్–అరబ్ కాల్పుల విరమణ ఒప్పందాల అమలును పరిరక్షించేందు కు 1948లో భద్రతా మండలి అక్కడకి శాంతి పరిరక్షక దళాల ను పంపాలని నిర్ణయించింది. అవి చేసిందేమీ లేకపోగా తరువాత యూదులు ఇరుగు పొరుగుదేశాల మీద, పాలస్తీనా ప్రాంతాల మీద దాడులు చేసి వాటిని ఆక్రమించుకుంటూనే ఉన్నారు. సాధారణ జనాన్ని అణచివేస్తున్నా గుడ్లప్పగించి చూడటం తప్ప ఐరాస చేసిందేమీ లేదు.

భద్రతా మండలి ఏర్పడిన మొదటి అరవై సంవత్సరాలను పరిశీలిస్తే, బ్రిటీష్ చరిత్రకారుడు పాల్ కెన్నెడీ "UN యొక్క అనేక విజయాలతో పాటు స్పష్టమైన వైఫల్యాలు కూడా ఉన్నాయి , ముఖ్యంగా బోస్నియా మరియు రువాండాలో జాతి మారణకాండలను నిరోధించే లేకపోవడం ఒకటి .

> "ప్రతి రోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికే వీటో చేసి మరోసారి తానేమి టో ప్రపంచానికి వెల్లడించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పని చేస్తున్నది. ఏ అధికారంతో ఈ పని చేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు"

భద్రతా మండలి యొక్క ప్రభావం మరియు ఔచిత్యాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు, ఎందుకంటే చాలా ఉన్నతమైన సందర్భాల్లో, భద్రతా మండలి తీర్మానాన్ని ఉల్లంఘించినందుకు ఎటువంటి పరిణామాలు ఉండవు. డార్ఫర్ సంక్షోభం సమయంలో , సుడానీస్ ప్రభుత్వంలోని అంశాలచే అనుమతించబడిన జంజావీడ్ మిలీషియాలు, స్థానిక జనాభాపై హింసకు పాల్పడ్డారు, వేలాది మంది పౌరులను చంపారు. స్రెబ్రెనికా ఊచకోతలో , సెర్బియా సేనలు బోస్నియాక్స్‌పై మారణహోమానికి పాల్పడ్డాయి , అయినప్పటికీ స్రెబ్రెనికా UN సురక్షిత ప్రాంతంగా ప్రకటించబడింది .

UN యొక్క విస్తృత లోపాలను ప్రతిబింబించే సైప్రస్ , శ్రీలంక , సిరియా , కొసావో మరియు ఇజ్రాయెల్–పాలస్తీనియన్ వివాదంతో సహా అనేక వివాదాలను పరిష్కరించడంలో భద్రతా మండలి విఫలమైందని విమర్శించారు . ఉదాహరణకి; UN జనరల్ అసెంబ్లీ యొక్క 68వ సెషన్‌లో, సిరియా అంతర్యుద్ధం ప్రారంభమైన రెండు సంవత్సరాల తర్వాత, సిరియాపై UN యొక్క నిష్క్రియాత్మకతను న్యూజిలాండ్ ప్రధాన మంత్రి జాన్ కీ తీవ్రంగా విమర్శించారు.

నడుస్తున్న
చరిత్ర

# ఐక్య రాజ్య సమితి అవసరం అసలు ఉందా ?

ప్రతి రోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికే వీటో చేసి మరోసారి తానేమి టో ప్రపంచానికి వెల్లడించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పని చేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. బందీలను విడుదల చేయించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సింది ఐరాస. రోజూ వందల మందినిహతమారుస్తుంటే అది తీసుకున్న చర్యలేమీ లేవు.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత స్థానం కోసం భారతదేశం చాలా కాలంగా కోరుతోంది, భద్రతా మండలి విస్తరణ కోసం భారతదేశం మళ్లీ అడుగుతుంది. ఈ ప్రక్రియతో భారత్ సహనం కోల్పోతోందని రెండేళ్ల క్రితం భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కౌన్సిల్‌లో శాశ్వత సీట్ల కోసం భారత్, జపాన్ మరియు జర్మనీలను అమెరికా ఆమోదించింది. అయితే అమెరికా ఇలా చేయడం ఇదే తొలిసారి కాదు. యూకే, ఫ్రాన్స్, రష్యా దేశాలు భారత్‌కు మద్దతిచ్చాయి, అయితే చైనా మాత్రం నో చెప్పింది. సత్యం స్వయంప్రకాశం. UN-SCలోని P5 సభ్యులలో ఎవరూ ( US, రష్యా, చైనా, ఫ్రాన్స్




మరియు UK ) దాని విస్తరణను కోరుకోవడం లేదు. అది వారి అధికారాలను అలాగే ప్రపంచంపై వారి ఆధిపత్యాన్ని పలుచన చేస్తుంది.

యుఎస్, యుకె, ఫ్రాన్స్ మరియు రష్యాలకు చైనా భారత్ మరియు జపాన్ (చైనా శాశ్వత శత్రువు) అభ్యర్థిత్వాన్ని వీటో చేస్తుందని అందరికీ తెలుసు. కాబట్టి వారు భారతదేశం మరియు జపాన్‌కు మద్దతు ఇవ్వడంలో సురక్షితంగా ఉన్నారు, తరువాతి అభ్యర్థిత్వం ఎక్కడికీ పోదని పూర్తిగా గ్రహించారు. భారతదేశం వీటో-విల్లింగ్ UNSC శాశ్వత సీటును కోరుకుంటుంది ఎందుకంటే ఈ రోజు UNSCలో దానికి వ్యతిరేకంగా ఎటువంటి మోషన్‌ను వీటో చేయడానికి ఎవరూ లేరు. గతంలో, రష్యా నమ్మకమైన స్నేహితుడు మరియు UNలో ఉక్రెయిన్‌లో యుద్ధంపై రష్యాకు మద్దతు ఇవ్వడం ద్వారా ప్రతిష్టంభన ఏర్పడింది.

కానీ భారతదేశం ఇప్పుడు బహిరంగంగా పాశ్చాత్య దేశాలతో కలిసి యుద్ధానికి స్వస్తి పలకడం అంటే UNSCలో రష్యా వీటో మద్దతును భారతదేశం ఆశించలేమని అర్థం. అమెరికాతో భారత సంబంధాలు ఎప్పుడూ అవకాశవాదమే. భారతదేశం USకు సాఫ్ట్‌వేర్‌ను విక్రయిస్తుంది, అది US నుండి ఆయుధాలను కొనుగోలు చేస్తుంది మరియు దాని విద్యార్థులు అమెరికన్ విశ్వవిద్యాలయాలకు సబ్సిడీని

నడుస్తున్న చరిత్ర

# ఐక్య రాజ్య సమితి అవసరం అసలు ఉందా ?

అందజేస్తుంది. చైనా-నియంత్రణ వ్యూహం ద్వారా వారిద్దరూ ఈ త్రిపాదను అధిగమించడానికి ప్రయత్నిస్తున్నారు.

తైవాన్‌పై దాడి చేసేందుకు చైనా సైనికులను పంపితే తైవాన్‌ను రక్షించేందుకు సైనికులను పంపుతామని అమెరికా స్పష్టం చేసింది. అయితే తైవాన్‌పై ఎలాంటి వివాదాన్ని 2027 వరకు నిలిపివేస్తున్నట్లు చైనా చెబుతోంది. US ఆర్థిక వ్యవస్థ చైనాలో తయారీపై ఎక్కువగా ఆధారపడి ఉంది. నిజానికి దానికి బానిస. అమెరికా, చైనాల మధ్య యుద్ధం వచ్చినా ఈ వ్యసనం చాలా కాలం పాటు ఉంటుంది. యుద్ధం ఇన్నాళ్లు ఊహించలేదు, కాబట్టి చైనా మరియు యుఎస్ ఎప్పుడైనా ముఖాముఖి తలపడవు. ఈలోగా చైనాను అదుపు చేసేందుకు అమెరికా, భారత్‌లు అన్ని సైనిక విన్యాసాలు చేయగలవు.

చైనా మరియు యుఎస్ మధ్య యుద్ధం కంటే చైనా మరియు భారతదేశం మధ్య యుద్ధమే ఎక్కువ అని వాదించవచ్చు. తైవాన్‌పై మాత్రమే చైనా మరియు అమెరికా మధ్య యుద్ధం జరుగుతుంది. భారత్ చైనాతో పోరాడితే అమెరికా తన సైన్యాన్ని భారత్‌కు అప్పగించదని స్పష్టం చేసింది. భారతదేశం US నుండి ఉక్రెయిన్ సహాయం పొందుతుందని ఊహించవచ్చు: ఆయుధాలు మరియు డబ్బు కానీ దళాలు లేవు.

US, ఫ్రాన్స్ మరియు UK దేశాలలో ఏవీ దానికి వ్యతిరేకంగా UNSC మోషన్‌ను వీటో చేస్తుందని విశ్వసనీయంగా ఆశించలేము. కాశ్మీర్‌పై ఏదైనా

> "చైనీయులను సంతోషపెట్టడానికి, భారతదేశం SCO (షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్)లో చేరింది, ఇది చైనాచే స్పాన్సర్ చేయబడిన US వ్యతిరేక సమూహంగా ఉంది. ఇది కూడా బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా)లో ఒక భాగం, ఇది కూడా US వ్యతిరేకం, అయినప్పటికీ బ్రిక్స్ ఎటువంటి US వ్యతిరేక ప్రకటనలు చేయకుండా భారతదేశం నిలిపివేసింది."

భారత అనుకూల మరియు పాకిస్తాన్ వ్యతిరేక మోషన్‌ను చైనా ఖచ్చితంగా వీటో చేస్తుంది. కాబట్టి నేడు, UNSCలో భారతదేశానికి నిజంగా మద్దతు ఇచ్చేవారు లేరు. ఇది చాలా ప్రమాదకరమైన స్థానం మరియు అందుకే భారతదేశం UNSCలో వీటో-విల్డింగ్ సీటును చాలా తీవ్రంగా కోరుకుంటుంది.

భారతదేశం శాశ్వత సీటును సాధించడానికి తగినంత చేసింది. UN శాంతి పరిరక్షక కార్యక్రమాలకు సైన్యం యొక్క అతిపెద్ద సహకారాలలో ఇది ఒకటి. ఇది మూడవ ప్రపంచానికి అపరిమితమైన సంఖ్యలో కోవిడ్ వ్యాక్సిన్‌లను సరఫరా చేసింది. ఇది ప్రపంచంలోని ఫార్మసీ మరియు సాఫ్ట్‌వేర్ హౌస్‌గా మారింది. ఇందులో మెరిసే దయాస్పోరా ఉంది. కానీ P5 వినడం లేదు.

విసుగు చెందిన భారతదేశం పెద్ద శక్తులకు అండగా నిలిచింది. ఇది క్వాడ్ కూటమి (US, ఆస్ట్రేలియా, ఇండియా, జపాన్) మరియు I2U2 కూటమి (US, ఇండియా, ఇజ్రాయెల్, UAE)లో చేరింది. క్వాడ్ చైనాకు వ్యతిరేకమైనది మరియు I2U2 అనేది ఇరాన్ వ్యతిరేకమైనది. నిజం చెప్పాలంటే భారత్ ఇరాన్ వ్యతిరేక దేశం కాదు. యుఎస్‌ని సంతోషపెట్టడానికి ఇది ఇప్పుడే I2U2లో చేరినట్లు కనిపిస్తోంది.

చైనీయులను సంతోషపెట్టడానికి, భారతదేశం SCO (షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్)లో చేరింది, ఇది చైనాచే స్పాన్సర్ చేయబడిన US వ్యతిరేక సమూహంగా ఉంది. ఇది కూడా బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా)

# ఐక్య రాజ్య సమితి అవసరం అసలు ఉందా ?

లో ఒక భాగం, ఇది కూడా US వ్యతిరేకం, అయినప్పటికీ బ్రిక్స్ ఎటువంటి US వ్యతిరేక ప్రకటనలు చేయకుండా భారతదేశం నిలిపివేసింది.

భారతదేశం కూడా G20లో భాగం మరియు G7లో పాల్గొనడానికి తరచుగా ఆహ్వానించబడుతోంది. G7 అనేది ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల సమూహం. నామమాత్రపు మారకపు నిబంధనలతో కొలవబడిన ఆర్థిక వ్యవస్థ పరంగా భారతదేశం ప్రపంచంలోనే ఐదవ స్థానానికి చేరుకుంది, కానీ ఊపిరి పీల్చుకోకండి, G7 నుండి ఆహ్వానం రాబోతుంది. G7 లో US, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, UK మరియు జపాన్ ఉంటాయి. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా లేదా భారతదేశం శాశ్వత సభ్యదేశంగా అక్కడ స్వాగతించబడదు.

భారతదేశం దానిని వినడానికి ఇష్టపడకపోవచ్చు కానీ అది తన స్నేహితులు మరియు మిత్రదేశాలుగా భావించే అనేక దేశాల నుండి పక్షపాతాన్ని ఎదుర్కొంటుంది. స్పష్టంగా చెప్పాలంటే, UNSC శాశ్వత సీటు పొందడానికి భారతదేశం ఏమి చేయాలి. మొదట, అది దాని తర్వాత కోరికలను ఆపాలి. యుఎన్ఎస్సి శాశ్వత సీటును గెలుచుకోవడం కంటే దాని ఆర్థిక వ్యవస్థ మరియు సైన్యం శక్తివంతంగా మారినందున ప్రపంచం భారతదేశాన్ని ఎక్కువగా గమనిస్తుంది. UN ఇప్పటికే దాని ఔచిత్యాన్ని కోల్పోతోంది.

ఇప్పటి వరకు భద్రతా మండలి చరిత్రలో అమెరికా చేసిన మొత్తం వీటోలే 83 కాగా సగానికి పైగా ఇజ్రాయెల్ను కాపాడేందుకు ప్రయోగిం చిందంటే అమెరికా దుర్మార్గం ఎలాంటిదో అర్థం చేసుకో వచ్చు. యూదు దురహంకారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండు తీర్మానాలను రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబ నాన్పై దాడి, సిరియా గోలన్హట్టలను ఆక్రమించుకోవటంతో సహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికా అడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాస చేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దాని భవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14 దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది. 1991 నుంచి 2011 కాలంలో అమెరికా 24 వీటోలు చేయగా వాటిలో 15 ఇజ్రాయెల్కు కాపు కాసేందుకే.

కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ లేవనెత్తుతుందని భారతదేశం భయపడుతోంది, అయితే స్పష్టంగా చెప్పాలంటే దాదాపు 75 సంవత్సరాలుగా పాకిస్తాన్కు ఒక్క ప్రయోజనం కూడా లేదు. సమర్కండ్లో ఇటీవల ముగిసిన SCO సదస్సులో కాశ్మీర్ సమస్యను లేవనెత్తాలని పాకిస్తాన్ కోరుకుంది, అయితే చైనా అలా చేయకుండా అడ్డుకుంది. పాకిస్థాన్ ఇప్పుడు చాలా బలహీనంగా ఉంది. అది సరిగ్గా రావడానికి 20 ఏళ్లు పడుతుంది. ఈలోగా, భారతదేశం ఇప్పటికే గ్లోబల్ సూపర్ పవర్గా మారింది. వీటో-విల్డింగ్ శాశ్వత సీటుతో ఐక్యరాజ్యసమితి దాని వద్దకే వస్తుంది అని ఆశిద్దాం .ఈ నేపథ్యంలో ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరం.

★★★




# నిన్ను నీవు కరిగించుకో

. ప్రతి జీవి నీటిలాగా మూడు స్థితులలో జీవించవచ్చు. ఘన స్థితిలో మంచు గడ్డగా, ద్రవస్థితిలో నీరుగా, వాయు స్థితిలో ఆవిరి రూపంగానూ – ఒకే నీరు మూడు స్థితుల్లో ఉంటుంది. మన స్థితిలో ఉన్న మంచు గడ్డలు ఒకదానితో ఒకటి కలవవు, పడితే దెబ్బ తగులుతుంది. కొందమంది తమ గురించి తాము ఘనంగా చెప్పుకుంటారు. అధికారం, సంపద, డబ్బు చూసుకుని తాము ఘనులమని అనుకుంటారు. ఘనంగా ఉండటం కరుడు కట్టిన నేను, నాది అనే స్వభావానికి ప్రతీక. ఇటువంటి వారు తమ అస్థిత్వాన్ని కోల్పోవటానికి అసలు ఇష్టపడరు. ఇది అహంకారానికి, అభిజాత్యానికి చిహ్నం.

ద్రవస్థితిలో వున్న ఒక నీరు, మరొకదానితో కలిసిపోతుంది. మనిషి తనను తాను కరిగి ఇతర మానవులతో కలవడానికి కొంచెం కూడా ఒప్పుకోడు. ఘన స్థితిని కరిగించుకొన్నవారిని అసమర్థులుగా పరిగణిస్తారు. కాలం అనుకూలించనప్పుడు అహంకారపూరితమైన మనసు నెమ్మదిగా కరిగి బుద్ధి పనిచేయడం మొదలవుతుంది. ఘనస్థితి లోనున్నవారు ద్రవస్థితిలోకి మారడానికి తమను తాము వేడి చేసుకోవాలి. వేడి చేసుకోవడానికి పశ్చాత్తాపము, తమని తాము తెలుసుకోవటమే మార్గం. ఇది సాధనతో సాధ్యమవుతుంది. ద్రవస్థితిలోకి మారినప్పుడు ఎక్కువ మందితో మనకు స్నేహం కుదురుతుంది. అందరినీ కలుపుకుపోవడం,




సంతోషంగా ఉండటం, మనసుకు హాయిగా అనిపించడం, మనం గమనించవచ్చు.

మనం మన పిల్లలను ఎప్పుడు ఆనందంగా ఉండాలని కోరుకుంటామో, భగవంతుడు కూడా తన పిల్లలమైన మనమందరం హాయిగా వుండాలని మనల్ని ద్రవరూపంలోకి మార్చడానికి ఎన్నో పరిస్థితులు కల్పిస్తాడు. వాటిలో నలిగి మనల్ని మనం తెలుసుకోవటానికి కళ్ళు తెరిచే రోజు నీవు నీవుగా మారటం మొదలవుతుంది.

ఇంకా ముందుకు వెళ్ళి సాధన చేయగలిగితే ద్రవస్థితి నుంచి వాయు స్థితికి చేరవచ్చు. వాయువు కంటికి కనబడదు. వాయుస్థితికి మారిన పొరపాటున కాలిమీద తరువాత తన ఆస్థిత్వాన్ని మనిషి పోగొట్టుకుంటాడు. ఆ అంతర్యామిలో కలిసిపోతాడు. సృష్టి మొత్తం నిండి, సాధారణ కంటికి కనపడని వాయు రూపంలో వున్న ఆ సర్వాంతర్యామిని చేరుకోవడమే ప్రతి జీవికి అంతిమ లక్ష్యం. ఈ లక్ష్యం దిశగా అడుగులు వేయటానికి సాధన ఒక్కటే మార్గం. వాయు రూపంలోకి మారటం సామాన్య మానవుడికి






దుర్లభమే. అది కారణ జన్ములైన ఆది శంకరుడు, రామకృష్ణ పరమహంస, బసవేశ్వరుడు వంటి మహానుభావులకే చెల్లింది. తన వారి కోసం తన శరీరాన్నే శిధిలం చేసుకున్న ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకోవాలి. తనను తాను కరిగించుకుని, తన రక్తాన్ని ధారపోసి, చివరకు శిలువపై ఒరిగిన ఆ మహానుభావుడ్ని ఆదర్శంగా తీసుకోవాలి.

సామాన్య మానవులమైన మనం కనీసం ద్రవ రూపంలోకి మారటానికి మనల్ని మనం వేడి చేసుకుందాం. మనిషి మనసు కోర్కెల పుట్ట. ఆశల సాగరం. వాటివల్లే అసూయ, ద్వేషం, కోపం వంటి దుర్గుణాలు ఉదయిస్తాయి. వీటిని కాల్చివేస్తే, లోపల దాగియున్న ప్రేమ, కరుణ (ద్రవరూపంలో) కన్నీటి రూపంలో గంగా ప్రవాహంలా ఉబికి వస్తాయి. మనిషి ద్రవంగా మారిపోతాడు.

★★★

# చైనా చదువులు

ఇప్పుడు చాడువ్లన్ని ధరల ట్యాగులతో
కార్పోరేట్ కోచింగ్ ఫ్యాక్టరీల ఉత్పత్తుల్లా
కుప్పలుగా పోసి నది బజార్లో అమ్ముడవుతున్నాయి

పెద్ద కంపెనీల్లో ప్లేసుమెంట్లు లక్షలజీతాల ప్యాకేజిల్లో
నాణ్యత లేని చైనా టపసుల్లా దొరుకుతున్నాయి
కావలిసిన వాళ్ళు హోల్ సెలుగా కొనుక్కుని త్రుప్తిపడుతున్నారు

విజయం అనే పదానికి నేడు అర్ధం మారిపోయింది
ఐదంకెల జీతం ఆరంతస్తుల అపార్ట్మెంట్  ఆది కారు
ఇవే నేడు విజేతను నిర్వచించే పర్యాయ పదాలు

సామర్ధ్యం అనే పరమితికి కొలతలు మారుతున్నాయి
ఏం సి క్యు లతో పోటిపడి ఓ ఏం ఆర్ షీట్లు నిమ్పుతమే
నేడు సమర్దుడివని నిరూపించే కొలమానాలు

ఉపిరి సలపని పోటి పరిక్షల పద్మవ్యుహాల చేదనలో
చిక్కుకుని అలుపెరగని పోరాటం చేస్తూ
అలసిపోయి ఆఖరికి అసువులు బస్తున్నారు అమాయకులు

సమజం లో ఇప్పుడు ఎక్కడ సౌందర్యం స్రుజన్త్మకత
ఉత్సాహం ఉత్సుకత కనిపించటం లేదు
ఎక్కడ చుసిన నిర్లిప్తత నిరుత్సాహం ఆవరించిన మనసులే
మెదళ్ళు వలసపోయిన మనుషులే

ఈదర శ్రీనివాస రెడ్డి

# వైరల్

## సచిన్ పేరుతో రైల్వే స్టేషన్




క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. క్రికెట్ అంటే ఏంటో తెలియనివారికి సైతం ఈ పేరు గుర్తుండే ఉంటుంది. అంతలా క్రికెట్ ప్రపంచాన్ని ఏలిన లిటిల్ మాస్టర్.. క్రికెట్ దేవుడిగా మారాడు. అయితే సచిన్ పేరుతో మనదేశంలో రైల్వే స్టేషన్ ఉందనే విషయం మీకు తెలుసా. ఇప్పటి వరకూ ఎవరికీ పెద్దగా తెలియని ఈ విషయాన్ని టీమిండియా దిగ్గజ క్రికెటర్, లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ తన ఫోటో ద్వారా ప్రపంచానికి దీనిని పరిచయం చేశాడు. గుజరాత్‌లోని సూరత్ సమీపంలో సచిన్ పేరుతో ఓ రైల్వేస్టేషన్ ఉంది. ఇటీవల అక్కడ పర్యటించిన సునీల్ గవాస్కర్ స్టేషన్ బోర్డు దగ్గర ఫోటో దిగి.. ఆ ఫోటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. తన అభిమాన వ్యక్తి పేరిట రైల్వే స్టేషన్ ఉండటం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పుకొచ్చాడు. గత శతాబ్దపు వాళ్లకు ఎంత ముందు చూపుందో.. ముందే ఊహించి క్రికెట్‌లోనే ఆల్‌టైమ్ గ్రేట్‌గా నిలిచిన సచిన్ పేరును స్టేషన్‌కు పెట్టేశారంటూ క్యాప్షన్ పెట్టాడు. సచిన్ తన ఫేవరెట్ క్రికెటర్ మాత్రమే కాకుండా ఫేవరెట్



## ట్రైన్‌లో పెళ్లిళ్ళు

పెళ్లంటే ఆకాశమంత పందిరి... భూ దేవంత అరుగు వేసి చేస్తారు. కాని ఇప్పుడు కాలం మారింది. ఎంత డబ్బు ఖర్చైనా సరే వివాహ వేడుకను ఘనంగా జరిపించేస్తున్నారు. అయితే పెళ్లిళ్లలో కూడా కొన్ని వినూత్నంగా జరుగుతుంటాయి. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన అలాంటి వివాహ వేడుకే ఇప్పుడు వైరల్ అవుతోంది. పెళ్లంటే ఆకాశమంత పందిరి... భూ దేవంత అరుగు వేసి చేస్తారు. కాని ఇప్పుడు కాలం మారింది. ఎంత డబ్బు ఖర్చైనా సరే వివాహ వేడుకను ఘనంగా జరిపించేస్తున్నారు. అయితే పెళ్లిళ్లలో కూడా కొన్ని వినూత్నంగా జరుగుతుంటాయి. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన అలాంటి వివాహ వేడుకే ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ జంట వెరైటీగా ట్రైన్‌లో పెళ్లి చేసుకున్నారు. లక్నో–గోరఖ్‌పూర్ మధ్య నడుస్తున్న రైలులో ఒక్కటయ్యారు. ఈ పెళ్లిని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవిశంకర్ ప్రసాద్ దగ్గరుండి జరిపించారు. యూపీలో పర్యటన కోసం రవిశంకర్ ప్రత్యేకంగా ఓ ట్రైన్ తీసుకున్నారట. అందులోనే ఈ పెళ్లి చేశారు. పెళ్లికి లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా... ఇలా ట్రైన్‌లో చేసుకోవడం ఉత్తమం అన్నారు రవిశంకర్ ప్రసాద్. ఈ విషయాన్నే అందరికి చెప్పాలని అనుకున్నాని చెప్పారు. పెళ్లి చేసుకున్న జంటలో సచిన్ కుమార్ ఫార్మసిస్టుకాగా... అమ్మాయి జ్యోత్స్న సింగ్ పటేల్ కేంద్ర పన్నుల విభాగంలో ఉద్యోగిని. ఇలా వెరైటీగా పెళ్లి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందంటోంది కొత్త జంట. అంతేకాదు భారత రైల్వే చరిత్రలో కదులుతున్న రైలులో వివాహం జరగడం ఇదే మొదటిసారి అట. అలా కూడా ఈ జంట కొత్త రికార్డును సొంతం చేసుకుంది.



బహుమతి పొందిన కథ

# వ్యామోహం

కథ



గాదిరాజు రంగరాజు

"పది... ఇరవై... యాభై... వందా... వేయి... లక్షా... అహ్హాహా..."

"ఏయ్!ఇదిగో కోటి..."

"ఆంటీ, లక్ష కావాలా....?!"

"ఏయ్!నా దగ్గరకు రాకండి...

"అమ్మో నా డబ్బులు దొబ్బేద్దామనా !".

చిత్తు కాగితాలను తన గుండెలకు హత్తు కుంటుంది ఆ పిచ్చిది.

లాంగ్ బెల్ కొట్టడంతో పిల్లలంతా బిలబిల మంటూ క్లాస్ రూమ్ వైపుకు పరిగెత్తారు.

నా పీరియడ్ కంప్లీట్ అయింది. లంచ్ అవర్ కావటంతో ఇంటికి బయలుదేరుతూ అటు వైపుకు చూశాను.

తైల సంస్కారం లేక జుట్టంతా జడలు కట్టి చిరిగిన దుస్తులతో పిచ్చి చూపులు చూస్తూ...తనలో ఏమేమో గొణుక్కుంటూ ఆమె కనపడింది.

నేనామెను ఎక్కడో, ఎప్పుడో చూశాను అనిపిస్తుంది. .ఆలోచించుకుంటూ ఇంటి వైపు బయలుదేరాను.

ఎంత ఆలోచించినా ఆమె

" ఆమె పేరు భూలక్ష్మి. మనిషి చామన ఛాయగా ఉన్నా,ముఖం మాత్రం చాలా కడగా వుంటుంది. చూడగానే ఆకట్టుకునే రూపం. నేను ముత్యాలమ్మ తోటలో పనిచేస్తున్నప్పుడు వాళ్ళ పిల్లలు నా దగ్గర చదువుకున్నారు. వాళ్ళ కుటుంబం చాలా అన్యోన్యం గా ఉండేది.మరి ఇప్పుడు ఈమె ఈ విధంగా ఉందేమిటి?!. ఏమి జరిగిందో నాకు ఎంతకీ అంతు పట్టడం లేదు. ఆలోచనలు కందిరీగలా రొద పెడుతున్నాయి"

ఎవరో నా బుర్రకు తట్టడం లేదు. కంచంలో అన్నం కెలుకుతూ ఉండటంతో నా శ్రీమతి కలగ జేసుకుంది.

" బడిలో ఏదైనా గొడవ జరిగిందా!. అలా ఉన్నారేమిటి?!. " ప్రశ్నల వర్షం కురుపిస్తున్న భార్యమణి నోటికి తాళ్లం వేశాను.

" అబ్బే అలాంటిదేమీ లేదు!. " అని బదులిచ్చాను.

"మరి...."అనుమానం వ్యక్త పరిచింది.

"ఈ రోజు బడి దగ్గర ఒకామెను చూశాను".

నా భార్య భృకృటి ముడిపడింది. స్త్రీ సహజమైన అసూయ ఒకే సారి బయటకు తన్ను కొచ్చింది.

"నాన్చక అసలు ఏం జరిగిందో ముందు చెప్పి చావండి."

"ఏమీ లేదే.ఒక పిచ్చామెను పిల్లలు ఏడిపించటం చూశాను.. ఈలోగా ఇంటి బెల్ల కొట్టగానే నేను ఇంటికి బయలుదేరాను. ఆ అలజడి వైపుకు నా దృష్టి

బహుమతి పొందిన కథ

# వ్యామోహం

సారించాను. అక్కడో పిచ్చామె పిల్లల పైకి రాళ్లు విసురుతుంది. లీలగా ఆమెవరో గుర్తుకు వస్తుంది. ఎక్కడో ఆమె నాకు పరిచయమైన వ్యక్తిలా అనిపించింది."

" అంటే నాకు తెలియకుండా సెకండ్ సెటప్ ఎప్పుడో పెట్టేశారా?!. నా కొంప కొల్లేరు చేసేశారా? "అంటూ సోకాలు తీయబోయింది.

"ఛీ నోర్మూయ్యవే!.నీ కంటికి నేను ఎలా కనబడుతున్నాను?.ఇన్నాళ్ళ మన కాపురంలో నువ్వు నన్ను అర్ధం చేసుకుంది ఇంతేనా?!".

" అది కాదండీ..."

ఆవేశం తగ్గేక ఆలోచించాను.

ఎస్,ఇప్పుడు గుర్తొచ్చింది. ఆమె కూతురు, కొడుకు ఇద్దరూ నా శిష్యులు.

ఆమె పేరు భూలక్ష్మి. మనిషి చామన ఛాయాగా ఉన్నా,ముఖం మాత్రం చాలా కడగా వుంటుంది. చూడగానే ఆకట్టుకునే రూపం. నేను ముత్యాలమ్మ తోటలో పనిచేస్తున్నప్పుడు వాళ్ళ పిల్లలు నా దగ్గర చదువుకున్నారు. వాళ్ళ కుటుంబం చాలా అన్యోన్యం గా ఉండేది.మరి ఇప్పుడు ఈమె ఈ విధంగా ఉందేమిటి?!. ఏమి జరిగిందో నాకు ఎంతకీ అంతు పట్టడం లేదు. ఆలోచనలు కందిరీగలా రొద పెడుతున్నాయి.

నేను ముత్యాలమ్మ తోట లో పనిచేసినప్పుడు నాతో పనిచేసిన నా కొలీగ్ సోదిరెడ్డి జిడ్డేశ్వరరావు గుర్తుకు వచ్చాడు.అసలు విషయం తెలిసికుందా మని వాడికి ఫోన్ చేశాను.వాడు జరిగిన సంఘటనలు పూస గుచ్చినట్లు చెప్పుకొచ్చాడు. జరిగింది తెలుసుకుని నిర్ఘాంత పోయాను.

"అవునండోయ్!తరచూ అన్నయ్య

> "అతనితో సహజీవనం చేస్తూ ఆమె రోజులు నెట్టి కొచ్చేది.తనకు అడ్డు రాకుండా ఉండటానికి ఆమె భర్త శోభరాజ్ కి మూడు లక్షలు క్యాష్ ఇచ్చి ఒక పేదింటి అమ్మాయిని చూసి మొగుడికి మళ్ళీ పెళ్లి చేసింది. ఆమెను పిల్లలను వదిలేసి శోభ రాజ్ తన కొత్త పెళ్ళాం తో వాళ్లకు దూరంగా వెళ్ళిపోయాడు"

గారికి ఆ స్కూలంటే ఎంత వ్యామోహమో మీరు చెబుతూనే ఉండేవారు."

నా శ్రీమతి మాటలకు ఆలోచనలల్లో నుంచి బయట పడ్డాను.

భూలక్ష్మికి శోభరాజ్ తో పెళ్లయింది. వాళ్ళకి ఇద్దరు పిల్లలు కలిగారు. వాళ్ళిద్దరినీ మా బడిలోనే వేశారు. చిన్న చిన్న గొడవలు తప్ప వాళ్ళ కాపురం సజావుగానే సాగేది.

శోభరాజుకు తాగుడు అలవాటు ఎలాగో అబ్బింది. అతడు ఉప్పు వ్యాపారం చేసేవాడు.అప్పుడప్పుడు భార్యను చేయి చేసుకునేవాడు. ఆమె కూతురు నాతో ఇంట్లో జరిగే అన్ని విషయాలు ప్రతీ రోజు చెప్పు కొచ్చేది.

భూలక్ష్మికి రాను రాను డబ్బు పై వ్యామోహం ఎక్కువైంది. ఫలితంగా పొదుపు సంఘంలో సభ్యురాలుగా జాయినైంది. అంచలంచెలుగా ఆపొదుపు సంఘానికి లీడర్ గా ఎదిగింది. దానితో పాటు పెరల్స్ ప్రవేట్ సంస్థలో ఏజెంట్ గా చేరింది.

దానికి తోడు చీటీలు వ్యాపారం ప్రారంభించింది . కొంత కాలానికి ధనరాజ్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. అతడికి స్త్రీ వ్యామోహం మెండు గా ఉండేది.

అతనికి వీక్నెస్ ను కనిపెట్టి క్యాష్ చేసికునేది . మెలమెల గా అతడ్ని లైన్లో పెట్టేసింది.ధనరాజ్ భూలక్ష్మిపై మోహం తో ఆమె ఉండే ముత్యాలమ్మ తోటలోనే చక్కటి అందమైన భవంతి ఒకటి కట్టించాడు.

అతనితో సహజీవనం చేస్తూ ఆమె రోజులు నెట్టి కొచ్చేది. తనకు అడ్డు రాకుండా ఉండటానికి ఆమె భర్త శోభరాజ్ కి మూడు

బహుమతి పొందిన కథ

# వ్యామోహం

లక్షలు క్యాష్ ఇచ్చి ఒక పేదింటి అమ్మాయిని చూసి మొగుడికి మళ్ళీ పెళ్లి చేసింది. ఆమెను పిల్లలను వదిలేసి శోభ రాజ్ తన కొత్త పెళ్ళాం తో వాళ్లకు దూరంగా వెళ్ళిపోయాడు.

వాళ్లద్దిరకి పుట్టిన సంతానం ఇద్దరు పిల్లలు భూలక్ష్మి దగ్గరే ఉంచుకుంది . ధన్ రాజు ఇప్పుడు ఆమె పిల్లలకు అంకుల్ అయ్యాడు.

నాకు అక్కడ లాంగ్ స్టాండింగ్ కావడంతో బదిలీలలో భాగంగా ఇక్కడ పాఠశాలకు వచ్చేశాను.

కాలంలో అనేక మార్పులు జరిగాయి.కొంత కాలానికి పిల్లలిద్దరు పెద్ద వాళ్ళు అయ్యారు.

ఆమె కూతురు అంకుల్ వయసు ఉన్న వ్యక్తితో జంపు జిలాని. కొడుకు ఆంటీ వయస్సు ఉన్న విడోను పెళ్లి చేసుకుని దూరంగా వెళ్లి తన బతుకేదే తాను బతుకుతున్నాడు.

ఒక్క మాట చెప్పాలంటే, పిల్లలిద్దరూ తల్లి బాట పట్టారు. ఆవు గట్టు మీద మేస్తే దూడ చేల్లో మేస్తుందా అన్న చందంగా ఆకుటుంబం పరిస్థితి అలా అయి పోయింది.

ఆమెతో సహజీవనం చేస్తున్న ధనరాజ్ కొంత కాలానికి వ్యామోహం తీరి పోయింది.

ఒక ఫైన్ మార్నింగ్ భూలక్ష్మికి కట్టించిన ఇల్లు గుట్టు చప్పుడు కాకుండా అమ్మేశాడు. ఆమె నగలు, డబ్బు దస్కంతో బిచాణా ఎత్తేశాడు.

ఇల్లు కొనుక్కున్న వాళ్లు ఆమెను ఇంటి నుండి బయటికి గెంటేశారు. ఆమె పరిస్థితి రెంటికి

> " ఉన్న వ్యక్తితో జంపు జిలాని. కొడుకు ఆంటీ వయస్సు ఉన్న విడోను పెళ్లి చేసుకుని దూరంగా వెళ్లి తన బతుకేదే తాను బతుకుతున్నాడు.ఒక్క మాట చెప్పాలంటే, పిల్లలిద్దరూ తల్లి బాట పట్టారు. ఆవు గట్టు మీద మేస్తే దూడ చేల్లో మేస్తుందా అన్న చందంగా"

చెడ్డ రేవడయ్యంది.

భూలక్ష్మికి తాను చేసిన పొరపాటు ఏమిటో గ్రహించే లోగా జరగ వలసిన అనార్థాలన్నీ జరిగిపోయాయి.చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఏమిటి?. అప్పటికే ఆమెకు అనేక రోగాలు చుట్టుముట్టాయి.

జరిగిన పరిణామాలుతో ఆమెకు మతిభ్రమించింది. ఆమె బతుకు రోడ్డు మీద పడింది. ఊరూర తిరుగుతూ ఈ ఊరు చేరుకుంది కాబోలు.

ఎవరి కర్మకు ఎవరు బాధ్యులవుతారు. చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవ అంటారు పెద్దవాళ్ళు. నిజమే సుమీ.

నాకు క్లాస్ కి టైం అవుతుంది. ఆమె జ్ఞాపకాలు నుండి బయట పడ్డాను.

"వెళ్ళొస్తాను తలుపేసుకో."

మోహం లో పడి ఇలా ఎందరి జీవితాలు నాశనమైపోతున్నాయో!.

ఆమె దారుణమైన పరిస్థితికి ఒక నిట్టూర్పు విడిశాను. రేపటి తరానికైనా బంధాలు, బంధుత్వాలు, ఆచారా వ్యహారాలు, విద్యార్థులకి తెలియ జేయాలని అనుకున్నాను.భారమైన మనసుతో స్కూల్ కి బయలుదేరాను.

★★★

బహుమతి పొందిన కథ

# ఆలయం

కథ



సింహప్రసాద్

సింహప్రసాద్ విమానాశ్రయంలో దిగుతూనే నాన్నని అడిగిన మొదటి ప్రశ్న "మన ఊరు బాగా మారిపోయిందా నాన్నా !"

నవ్వారాయన. " అమెరికా వెళ్లి నువ్వు ఎంత మారావో తెలీదు గాని, మన ఊరేమీ మారలేదమ్మా . వేసినచోటే ఉండిపోయే గొంగళిలా ఉంది. ఊళ్లో దేనికైనా, ఏదైనా పోటీ వస్తే చాలు కులాలుగా, మతాలుగా, ఆఖరికి వీధులుగా చీల్చేసి పబ్బం గడుపుకోవాలని చూసేవాళ్లు ఎక్కువైపోయారు!"

" బ్రిటిష్ వాడు నాటి పోయిన విషబీజం వటవృక్షం అయ్యిందన్నమాట!"

కారు ఊరిలో ప్రవేశిస్తోంటే శ్రీతన్య స్కూలు బస్సు ఎదురైంది. కనుబొమ్మలు ముడివడ్డాయో లేదో , ఆ వెనుకే రాయణ స్కూలు బస్సు వచ్చింది!

"వీళ్లు పాఠశాల విద్యకూ విస్తరించారన్నమాట!" సాలోచనగా అన్నాను.

" అవునమ్మా. మన ఊరి వాళ్ళు పోటీపడి మరీ వాటిల్లో చేర్పిస్తున్నారు. పోలికలు ఎక్కువయ్యాయి. వాడు చదివించాడని వీడు, వీడు పంపాడని వాడూనూ! " నిట్టూర్చారు నాన్న.

"మన ఊళ్ళో హైస్కూల్ ఉందిగా!"

" అమెరికా వెళ్లి నువ్వు ఎంత మారావో తెలీదు గాని, మన ఊరేమీ మారలేదమ్మా . వేసినచోటే ఉండిపోయే గొంగళిలా ఉంది. ఊళ్లో దేనికైనా, ఏదైనా పోటీ వస్తే చాలు కులాలుగా, మతాలుగా, ఆఖరికి వీధులుగా చీల్చేసి పబ్బం గడుపుకోవాలని చూసేవాళ్లు ఎక్కువైపోయారు!"

"ఉందంటే ఉంది. బడుగు బలహీన వర్గాల వారికే పరిమితమైపోయింది! విద్యార్థులు బాగా తగ్గిపోయారని పక్క ఊరి స్కూల్లో కలిపేయాలని చూస్తున్నారు"

" చాలా దారుణం. మీరు సర్పంచ్ కదా, నలుగురికీ చెప్పి ఒప్పించాల్సింది"

" చెప్పానుగా, ఫలానా వాడు వాడి పిల్లల్ని టౌన్ స్కూల్లో చదివిస్తున్నాడు. వాడి కన్నా మేం తీసిపోయామా అని ఎదురు ప్రశ్నిస్తున్నారు!"

" వీళ్లు అమాయకులో అజ్ఞానులో తెలీట్లేదు!"

"అసూయాపరులు. ఆ పైన అత్యాశాపరులు. ఆ స్కూలేదో ఇంద్రజాలం ప్రదర్శించి వీరి పిల్లల్ని అద్భుత విద్యార్థులుగా మార్చేస్తుందని వీళ్ళ నమ్మకం. అందుకే ఈ ఉరుకులూ పరుగులూ !"

"నేను చదివింది ఇక్కడి స్కూల్లోనేగా!"

" అది పాత పాట. వీళ్లది కొత్త రాగం!" మరి మాట్లాడలేకపోయాను.

ఆ మర్నాడు మా వీధి అరుగు మీద ఏదో గొడవ జరుగుతుంటే వెళ్లాను.

**బహుమతి పొందిన కథ**

# ఆలయం

మా బాబాయి , రత్నారావూ నాన్న ముందు దేని గురించో ఘర్షణ పడుతున్నారు.

నన్ను చూస్తూనే బాలయ్య బాబాయి " మా వాడికి నీలాగా పెద్ద చదువులు చదివి అమెరికా వెళ్లాలని రోజుకో సారైనా చెబుతానంటే నమ్ము వీణా !" అన్నాడు.

"మీ వాడు ఏం చదువుతున్నాడు? ఎక్కడ చదువుతున్నాడు ?"

"ఎనిమిదో క్లాసు. శ్రీతన్యలో వేసాను. చదువు బ్రహ్మాండంగా చెబుతున్నారనుకో. ఎనిమిది పూర్తి కాకుండానే తొమ్మిదో క్లాసు పాఠాలు మొదలెట్టేసారు ! మావాడని కాదు గాని, అన్నిట్లోనూ వాడికి ఫస్ట్ క్లాసు మార్కులొచ్చేస్తున్నాయి. వాడిని ఎలాగైనా సరే నీలాగా ఇంజినీరింగు చదివించి అమెరికా పంపేస్తాను. అందుకే తొమ్మిదీ , పదీ గుడివాడ రెసిడెన్షియల్ స్కూల్లో చదివించాలని డిసైడయ్యాను. ఇంటరుకి విజయవాడ పంపేస్తాను. దెబ్బకి ఎక్కడికో దూసుకుపోతాడు!"

సన్నకారు రైతు అయిన బాబాయి తెగువకి ఆశ్చర్య పడకుండా ఉండలేకపోయాను.

"లక్షలు పోయాలేమో!"

"మంచి మార్కులూ ర్యాంకులూ రావాలంటే డబ్బు సంచులతో కుమ్మరించాల్సిందే. లేకపోతే నాలాగా మట్టి పిసుక్కుంటూ ఎండకు ఎండి వానకు తడుస్తూ ఉండాలి!"

పక్కనే ఉన్న షావుకారు రత్నరావు మధ్యలో కల్పించుకుని, " నీ కొడుకు అమెరికా వెళ్ళి పోవాలి. నువ్వేమో గొప్ప తండ్రివి అయిపోవాలి. మరి మధ్యలో నేను మట్టి కొట్టుకుని పోవాల్సిందేనా! సర్పంచ్ గారూ, ఇతడికి మీరేం చెబుతారో ఎలా చెబుతారో చెప్పి నా బాకీ అణా పైసల్తో తీర్చేయమనండి చాలు " అన్నాడు ధాటీగా.

"తీరుస్తానయ్యా . నేనేం ఊరొదిలి పారిపోను. వ్యవసాయం కలిసి రాక కానీ లేకపోతే ఎప్పుడో నీ అప్పు ఊది పారేసే వాణ్ణి !" రోషపడ్డాడు బాబాయి.

" ఇంతకీ బాలయ్య ఎంత బాకీపడ్డాడేమిటి?" నాన్న అడిగారు.

" 2,27,500. దానికి ఆర్నెల్ల వడ్డీ కలపాలి"

" ఒక పెళ్ళీ చేయలేదు , ఇల్లూ కట్టలేదు . అంత అప్పు ఎందుకయ్యింది బాలయ్యా"

"పిల్లల చదువులకే అన్నయ్యా . వచ్చే ఏడు మా బుడ్డోడునీ వెయ్యాలి. ఖర్చు తడిసిమోపుడవ్వుద్ది"

" నర్సరీకే వేసేస్తావా!" యమాశ్చర్యంగా అడిగాను.

"పునాది గట్టిగా ఉండొద్దూ !"

"మన బడిలో చేర్చొచ్చుగా!"

చప్పరించేసాడు. "ఇక్కడిదంతా వానాకాలం చదువు. టౌనులో అయితే ఇంగ్లీషు చక్కగా నేర్పుతారు . పైగా పొద్దుటి నుంచి సాయంత్రం దాకా బాగా తోముతారు" గర్వంగా చెప్పాడు.

ఉరకబోయిన నవ్వుని బిగబట్టుకుని జాలిగా చూశాను.

" వాళ్లు తోముతారు. పనిలో పనిగా నువ్వూ ఇంత పీచుతో తోమించుకుంటావు. బాగానే వుంది గాని, మధ్యలో నన్ను అరగదీసి విరగదీయకు. నా బాకీ చెల్లు వెయ్!" కస్సుమన్నాడు రత్నారావు .

"ఒక్క ఏడాది ఆగమని చెప్పు అన్నయ్యా- - -"

"ఓహో, అప్పటికి నీ పొలంలో బంగారం పండేద్దా! ఇవాళ రేపు వ్యవసాయం అంటే శ్రమని పెట్టుబడిగా పెట్టి కష్టాల పంట కోసుకోవడమేనని తెలీనిదెవరికీ !"

రత్నారావు దూకుడు ఆపి , "వచ్చే ఏడాది ఎలా తీరుస్తావురా" నాన్న అడిగారు.

"పెద్దోడ్ని గుడివాడ స్కూల్లో

**బహుమతి పొందిన కథ**

# ఆలయం




చేరుస్తాను. ఏడాదికి లక్షయాభై అవుద్ది. అప్పుడెలాగూ ఎంతో కొంత పొలం అమ్మక తప్పదు. అప్పుడే ఈయన బాకీకి శ్రీరామ చుట్టేస్తాను" ఆ నిర్ణయం ముందే తీసేసుకున్నట్టు ధైర్యంగా చెప్పాడు బాబాయి .

"జీవనాధారాన్ని అమ్మేస్తావా!"

నా మాటలకు, "మరో దారి లేదు వీణా" అన్నాడు. బాధగా చూశాను.

రత్నారావు ఏదో చెప్పబోతుంటే," ఇన్నాళ్లూ ఆగినవాడివి ఇంకో ఏడాది ఆగలేవా. ఏదో తెంపు చేస్తానంటున్నాడుగా చూద్దాం" అన్నారు నాన్న.

"సరే మీరు చెప్పారు కనుక అగుతాను. ఆపైన ఒక్క నెల కూడా ఆగేదిలేదు" పైపంచె దులుపుతూ వెళ్ళిపోయాడు రత్నరావు.

"నువ్వు కొంచెం దూకుడు తగ్గించి ముందూ వెనుకా ఆలోచించుకోరా బాలయ్యా. లక్షలకు లక్షలు పోసి ఆ స్కూళ్లలోనే చదివించాలా ! ఇంకేవీ స్కూళ్ళు కావా, ఇంకెవరూ చదివించడం లేదా!"

" నీ పిల్లల్లాగే నా బిడ్డలూ పైకి రావొద్దూ ! ఇంజనీర్లూ డాక్టర్లూ అయ్యి అమెరికా వెళ్లొద్దూ! " అనేసి వెళ్ళిపోయాడు బాబాయి.

" ఇంత శ్రద్ధతో పట్టుదలగా పిల్లల్ని చదివించడం అభినందనీయమే. కానీ, ఈ కార్పొరేట్ స్కూళ్ల ఆకర్షణే అర్థం కాకుండా ఉంది నాన్నా"

" వాళ్లు మ్యాజిక్ చేస్తుంటే వీళ్ళు నోళ్లు తెరిచి చూస్తున్నారు. ' ఇదిగో ఇంజనీర్లు , డాక్టర్లు అయిపోయిన మా విద్యార్థులు'

అని దినపత్రికల్లో పేజీల కొద్దీ ప్రకటనలు గుప్పిస్తున్నారు. టీవీలో నిమిషానికి రెండు సార్లు '1,2,3,4,5,6,7,8,9.....' అంటూర్యాంకులు పెద్ద గొంతుతో అరుస్తూ ఊదరగొడుతున్నారు. మంద సంస్కృతి నీకు తెలుసుగా. ఒక గొర్రె ఎటు పోతే మిగతావన్నీ ఆ వెనుకే పోతాయి!" నిర్లిప్తంగా అన్నారు.

" ఒకప్పుడు వూళ్ళో బడి పెడితే చాలనుకున్నాం. బడి గ్రామాభివృద్ధికి చిహ్నం అనుకున్నాం. ఇప్పుడు సర్కారు బడుల్ని మూసేసే పరిస్థితి కొనితెస్తున్నారంటే ఏమనుకోవాలి? 'మన ఊరు – మన బడి' అనే కన్సర్న్ లేకుండా బడిని నిర్లక్ష్యం చేసి, గ్రామాభివృద్ధిని గాలికి వదిలి ప్రైవేటు యాజమాన్యాలని పోషించడం మహా దారుణం! '' వేదన పడ్డాను.

" ఇందాక బాలయ్య మాటలు విన్నావుగా! అదీ జనం ధోరణి!"

" మనం ఏదో ఒకటి చేయాలి నాన్నా. మన గుడి లానే మన బడినీ రక్షించుకోవాలి!"

"అలా చెయ్యగలిగితే బాగానే ఉండును . బాలయ్యే కాదు ఊళ్లో వాళ్లంతా తలకు మించి అప్పులు చేసి , కడకు ఒక్కొక్కరూ ఆస్తులు అమ్ముకుని వలస పోతున్నారు!"

" ప్రభుత్వం ఏమీ చేయట్లేదా?"

" ప్రైవేట్ స్కూళ్లలో 25% సీట్లు పేద విద్యార్థులకు ఇచ్చి ఉచితంగా బోధించాలని ఎప్పుడో చట్టం చేసింది. ఆ తర్వాత అది నిద్ర పోతోంది . ప్రభుత్వమూ నిద్రపోతోంది . ఎన్ని నినాదాలు ఇచ్చి ఏమి లాభం!" నిట్టూర్చారు నాన్న.

మనసంతా అస్తిమితంగా ఉంది. భోంచేశాక హై స్కూలుకి వెళ్లాను . సర్పంచి కూతుర్ననీ , అమెరికాలో ఉంటున్నాననీ తెలిసి సాదరంగా ఆహ్వానించారు హెడ్ మాస్టారు.

" నేను ఈ స్కూలు స్టూడెంటునే మాస్టారూ. ఒకప్పుడు ఈ స్కూలు

**బహుమతి పొందిన కథ**

# ఆలయం

నిండుకుండలా ఉండేది. ఇదేమిటిప్పుడు విద్యార్థులు పలచగా ఉన్నారు. క్లాసుకి పది మంది కూడా లేరు!"

" ప్రభుత్వ పాఠశాలలంటే జనానికి చిన్న చూపు!" అక్కడే ఉన్న ఒక టీచర్ కల్పించుకున్నాడు

"మీ పిల్లలు ఎక్కడ చదువుతున్నారు మాస్టారూ" అతడిని అడిగాను.

తడబడ్డాడు. "మేం టవున్లో ఉంటాం . మున్సిపల్ స్కూల్లో చదువు అస్సలు చెప్పరు. అందుకని రాయణలో వేశాను.

అక్కడ సెవెంత్ నుంచే ఐఐటి ఫౌండేషన్ ఇస్తున్నారు"

" అలాగా. నేను అలాంటివేం చదవలేదు. ఈ స్కూల్లో వేసిన మ్యాథ్స్ ఫౌండేషన్ తోనే ఇంజనీరింగ్ డిస్టింక్షన్లో పాసయ్యాను"

" ఆ కాలం వేరు. ఆ చదువులు వేరు. అప్పుడింత కాంపిటేషనూ లేదు. ప్రైవేట్ స్కూళ్లూ లేవు. నక్కకీ నాగలోకానికీ సాపత్యం తీసుకొస్తారేంటి!" అంటూ వెళ్ళిపోయాడు.

" మీరు చెప్పండి మాస్టారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో, ప్రభుత్వ ఐఐటీల్లో, ప్రభుత్వ ఐఐఎంలలో అడ్మిషన్ కోసంవిద్యార్థులు తీవ్రంగా పోటీ పడుతున్నప్పుడు, ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి ఎందుకింత దారుణంగా వుంది? వీటిల్లో కన్నా ప్రైవేట్స్కూళ్లలో ఎక్కువ పాఠాలు ఎక్కువ శ్రద్ధగా చెబుతున్నారా? అదే నిజమైతే అక్కడిలా ఇక్కడ ఎందుకు బోధించకూడదు ?" హెడ్మాస్టర్ని ప్రశ్నించాను.

" ఒక్క మాటలో చెప్పాలంటే, మేం చదువు బోధిస్తాం .

"జ్ఞానం ఎవరిక్కావాలీ, అందరికీ కావాల్సింది మార్కులే. అవే గీటురాయి అయిపోయాయి . త్వరగా ఆ క్లాసు సిలబస్సు అయిందనిపించి ఆ తర్వాతి క్లాసువి ప్రారంభించేస్తారు. ఆ రకంగా నైన్త్ లోనే టెన్త్ మొదలుపెట్టి ఒకటిన్నర సంవత్సరాలపాటు మళ్ళీ మళ్ళీ చదివించి పబ్లిక్కులో పదికి పది జిపిఏ తెప్పిస్తారు. నువ్వు చెబితే నమ్మవుగాని కొన్నిచోట్ల మ్యాథ్స్ ఆన్సర్స్ కూడా బట్టీ పట్టిస్తున్నారంటే నమ్ము!"

వాళ్లు బట్టీ పట్టిస్తారు. టెంత్లో పదికి పది రావడమే వారి లక్ష్యం. కుర్రాడికి ఎంత అర్థం అయింది, సొంతంగా ఎంత రాయగలుగుతున్నాడు అన్నది వారికి అనవసరం. బట్టీ పట్టి మక్కికి మక్కీ కక్కేస్తున్నాడా లేదా అన్నదే వారికి కావాలి. అక్కడి టీచర్లలో బీఎడ్ చేసినవాళ్లు సగం మంది కూడా ఉండరు. డిగ్రీ, పీజీ చదివిన వాళ్లే అధికం. కరెక్టుగా చెప్పాలంటే పిల్లలకు విద్య ఎలా బోధించాలో వారికి తెలీదు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ని చూపించి, భారీ ప్రచారం చేసుకుని అడ్మిషన్లు తెచ్చుకుంటున్నారంతే . అన్నట్టు అడ్మిషన్లు తీసుకురావడమూ ఆ టీచర్ల బాధ్యతే. అందుకుటార్గెట్లూ నిర్దేశిస్తున్నారంటే నమ్ము - - -!"

" ఆ టీచర్లు వృత్తి శిక్షణ, నైపుణ్యం లేకుండానే బోధిస్తున్నారంటారు?"

" ఎస్, గట్టిగా నొక్కి చెప్పగలను. సిలబస్ అక్టోబర్, నవంబర్ లకే పూర్తిచేయాలని పరుగు పెట్టిస్తారు . క్లాసు పుస్తకాలే గాక పైతరగతి పాఠ్యాంశాలూ చెప్పాలి. ఏడాది చెప్పాల్సింది 6, 7 నెలల్లో అర్థమయ్యేలా చెప్పగలగటం అసాధ్యం!"

" ఎందుకంత తొందర ? ఏ ఏడాది పాఠాలు ఆ ఏడాది క్షుణ్ణంగా చెబితే, రివిజన్ చేయిస్తే పిల్లల ఆకళింపు స్థాయి పెరుగుతుంది. విజ్ఞానవంతులూ అవుతారుగా ! "

"జ్ఞానం ఎవరిక్కావాలీ, అందరికీ కావాల్సింది మార్కులే. అవే గీటురాయి అయిపోయాయి . త్వరగా ఆ క్లాసు సిలబస్సు అయిందనిపించి ఆ తర్వాతి క్లాసువి ప్రారంభించేస్తారు. ఆ రకంగా నైన్త్ లోనే టెన్త్ మొదలుపెట్టి ఒకటిన్నర

బహుమతి పొందిన కథ

# ఆలయం

సంవత్సరాలపాటు మళ్ళీ మళ్ళీ చదివించి పబ్లిక్కులో పదికి పది జిపిఏ తెప్పిస్తారు. నువ్వు చెబితే నమ్మవుగాని కొన్నిచోట్ల మ్యాథ్స్ ఆన్సర్స్ కూడా బట్టీ పట్టిస్తున్నారంటే నమ్ము!"

"మై గాడ్! అసలు విద్యాబోధన ఎలా ఉండాలంటారు మాస్టారూ!"

" తరగతిలోని విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క మనస్తత్వంతో ఉంటారు . సాంఘిక ఆర్థిక స్థితిగతులు, ఆలోచనా ధోరణి ఒక్కో రకంగా ఉంటాయి. శారీరక మానసిక అసమానత్వమూ ఉంటుంది . వారందర్నీ ఒకే ఆలోచన వైపు మళ్లించాలి. అందుకుమొదట సన్నద్ధం చేసి, ఓర్పుతో నేర్పుగా చెప్పాలి. సమర్థవంతంగా ఉదాహరణలతో వివరణాత్మకంగా చెబితేగాని పాఠం అందరికీ చేరదు. మనసులోకి ఎక్కదు. ఇంకదు!"

" మీరు మరోలా అనుకోకండి మాస్టారూ . మీ స్కూల్లో అలాగే బోధిస్తున్నారా?"

" చాలా వరకు ఎస్. ఉపాధ్యాయుల్లో అంకితభావం కొరవడింది . కొంత అలసత్వమూ వచ్చింది. అయినా నైతిక బాధ్యతగా భావించేవారు విలువలతో బోధిస్తూనే వున్నారు. మా బడి పిల్లలూ వృద్ధిలోకి వస్తున్నారు. వృత్తి విద్యా కళాశాలల్లో ప్రవేశిస్తున్నారు. ఆఫీసర్ కేడర్ ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. ప్రతి గురువూ శిష్యుడి అభివృద్ధి చూసే గర్విస్తాడు .

గురువంటే నాలుగు గోడల మధ్య సమాజాన్ని తయారుచేసే రూపశిల్పి !"

తప్పట్లు కొట్టకుండా ఉండలేకపోయాను.

" తరగతిలోని విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క మనస్తత్వంతో ఉంటారు . సాంఘిక ఆర్థిక స్థితిగతులు, ఆలోచనా ధోరణి ఒక్కో రకంగా ఉంటాయి. శారీరక మానసిక అసమానత్వమూ ఉంటుంది . వారందర్నీ ఒకే ఆలోచన వైపు మళ్లించాలి. అందుకుమొదట సన్నద్ధం చేసి, ఓర్పుతో నేర్పుగా చెప్పాలి. సమర్థవంతంగా ఉదాహరణలతో వివరణాత్మకంగా చెబితేగాని పాఠం అందరికీ చేరదు. మనసులోకి ఎక్కదు. ఇంకదు!"

" మా ఊరి విద్యార్థులు మార్కులు తెచ్చుకునే దిట్టలుగా గాక, వికసించిన తెలివితేటలతో మేధావులుగా ఉత్తములుగా రూపొందాలని నా తాపత్రయం. మీరంతా సహకరిస్తామంటే మా ఊరి విద్యార్థుల్లో కొందరినైనా ఇటు మళ్ళిస్తాను.." ఆశగా చూసాను.

" తప్పకుండా చేస్తాం . ప్రభుత్వం మాకు జీతాలు ఇస్తోంది చక్కని చదువు చెప్పమనేగా . చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక క్లాసులు సైతం నిర్వహిస్తామని హామీ ఇస్తున్నాను. మీ లాంటి వారి తోడ్పాటు, ప్రోత్సాహం ఉంటే ఈ పాఠశాలను నమూనా గురుకులంగా మారుస్తాం" స్థిర స్వరంతో అన్నారు.

నా ఆలోచన నాన్నతో పంచుకున్నాను. " నువ్వు ఏదేదో అనుకుంటున్నావు కానీ, వీళ్ల ఆలోచనలు మారవమ్మా.

టీచర్లే ఈ చదువుల మీద నమ్మకం లేక వారి పిల్లల్ని కార్పొరేట్ స్కూళ్ళకు పంపిస్తున్నారని నువ్వే చెప్పావుగా! "

" అది వారికి సిగ్గు అనిపించకపోవడం ఒక కారణం అయితే, కార్పొరేట్ స్కూళ్ళలో చెప్పేదే సరైన విద్య అనే భ్రమలో వాళ్ళూ కొట్టుకుపోవడం మరో కారణం! ఒక రాయి విసిరి చూస్తాను. పడితే పండు పడుతుంది. లేకపోతే పోయేదేమీ లేదుగా!"

మరి కాదనలేకపోయారు నాన్న. పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్న తండ్రులందరితో

బహుమతి పొందిన కథ

# ఆలయం

సమావేశం ఏర్పాటు చేశారు.

కొందరు తల్లులూ ఉత్సాహంగా ముందుకు రావడం ఎంతో సంతోషం కలిగించింది. అమెరికా ఎగిరి వెళ్లడానికి ఎలాంటి 'రెక్కలు'కావాలో చిట్కాలు చెబుతానని ఆశపడి వచ్చారు చాలామంది.

" మీరంతా మీ మీ పిల్లలకు చక్కని చదువు చెప్పించడం ద్వారా వృద్ధిలోకి తీసుకురావాలని ఆశిస్తూ ప్రోత్సహిస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. అప్పు చేసి మరీ చదివించాల్సిన పరిస్థితి రాకుండా మన బడిని తీర్చిదిద్దుకోలేమా! మన పిల్లలకు చక్కని విద్యను అందించలేమా అన్నది నా ప్రశ్న. ఉత్తరప్రదేశ్ లోని ఒక గ్రామస్తులంతా తమ పిల్లల్ని ప్రైవేటు స్కూళ్లకు పంపరాదని , పంపితే జరిమానా విధించాలని నిర్ణయించినట్టు పేపర్లో వార్త వచ్చింది. మనం కూడా అలసత్వం విడిచి ప్రభుత్వ వనరుల్ని పూర్తిగా వినియోగించుకుని బాగు పడలేమా, ఆలోచించండి!"

కొందరు నవ్వారు . కొందరు నన్ను పిచ్చిదానిగా చూశారు.

" మంచి చదువు చెప్పే టీచర్లు ఎక్కడ ఉన్నారు! అసలు వేళకు ఎందరు వస్తున్నారు? అంతా చీటీలు, రొయ్యల చెరువులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకునే వారే. అప్పనంగా సర్కారు జీతాలు తీసుకుంటున్నారు. ఏనాడో పెట్టి పుట్టారు!"అని ఒకరంటే, " సర్కారు బడుల్లో చదివిన వాళ్ళు ఎవరూ పైకి రారు !" అన్నారు ఇంకొకరు.

" నేను ఇక్కడే చదివాను. ఈమధ్య కాలంలో మన ఊరి పాఠశాలలో చదివి, ఇంజనీర్లు డాక్టర్లు నర్సులు ఎంఆర్ఓలు అయిన వారి పేర్లు సేకరించాను. చదివి వినిపించనా?"

> "కార్పొరేట్ స్కూళ్లలో ఏటా వేలాది మంది చదువుతున్నా కొన్ని వందల మంది మాత్రమే వృత్తి విద్యా కళాశాలల్లో ప్రవేశం పొందుతున్నారు. వారి ఫోటోలే ప్రముఖంగా చూపించి మనందరినీ ఆకర్షిస్తున్నారు. ఫలానా స్కూల్లో లేక కాలేజీలో చేరితే చాలు ఐఐటియన్లు అయిపోతారని ఊరిస్తున్నారు. ఎందరు చదివితే ఎందరు అయ్యారో ఆ లెక్కలూ వివరాలూ చెప్పరు. ధన సంపాదన కోసం పరుగులు పెట్టే యంత్రాల్లా తయారు చేస్తున్నారు. "

జనంలో కలకలం లేచింది. " వాళ్ళందరికీ రిజర్వేషన్ కోటాలో సీట్లు , ఉద్యోగాలు వచ్చి ఉంటాయి!"

"ఆ కేటగిరీల్లోనూ పోటీ ఎక్కువగా ఉందన్న సంగతి మీకు తెలీదేమో. అది అలా ఉంచుదాం . మీ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో ఎంతమంది ఉన్నత విద్యలకు వెళుతున్నారో మీకు తెలుసా? వారిలో ఎందరు డొనేషన్లు కట్టి ఆ స్థాయికి వెళ్లారో ఆ లెక్కలేమైనా మీ దగ్గర ఉన్నాయా?"

ముఖాముఖాలు చూసుకున్నారంతా .

"కార్పొరేట్ స్కూళ్లలో ఏటా వేలాది మంది చదువుతున్నా కొన్ని వందల మంది మాత్రమే వృత్తి విద్యా కళాశాలల్లో ప్రవేశం పొందుతున్నారు. వారి ఫోటోలే ప్రముఖంగా చూపించి మనందరినీ ఆకర్షిస్తున్నారు. ఫలానా స్కూల్లో లేక కాలేజీలో చేరితే చాలు ఐఐటియన్లు అయిపోతారని ఊరిస్తున్నారు. ఎందరు చదివితే ఎందరు అయ్యారో ఆ లెక్కలూ వివరాలూ చెప్పరు. అలాగని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారా అంటే అదీ లేదు. ధన సంపాదన కోసం పరుగులు పెట్టే యంత్రాల్లా తయారు చేస్తున్నారు. ఆ పిల్లలు స్వసంతోషమే, భౌతిక సుఖాలే ముఖ్యం అనుకుంటూ పెద్దయ్యాక తల్లిదండ్రుల్ని వృద్ధాశ్రమాలకు తోలేస్తున్నారు. మీ బంధువుల్లో అలాంటి వారు చాలా మందే ఉండి ఉంటారు, ఒకసారి గుర్తు చేసుకోండి...!"తలలు వంచుకున్నారు.

బహుమతి పొందిన కథ

# ఆలయం

“మన పిల్లలు ఆస్తులు సంపాదిస్తే చాలదు, ఆప్యాయతలూ పంచ గలగాలి. ఒక కొడుకుగా , ఒక కూతురిగా, సమాజసభ్యులుగా, సాటి మనుషులుగా రూపుదిద్దుకోవాలి . చక్కని సంస్కారం పెంపొందించుకోవాలి. అదే చదువు యొక్క ప్రయోజనం ,పరమార్థం ! అంతేగాని 24 గంటలూ కళ్ళకు గంతలు కట్టుకున్న గుర్రంలా పరుగుపెట్టాలంటే ఎలా! బట్టీ చదువులు గాక ప్రతిభ,శక్తి సామర్థ్యాలు వృద్ధి చేసుకుని తమకే గాక నలుగురికి ఉపయోగపడాలి. దేశం గర్వించేలా ఎదగాలి!”నలుగురైదుగురు తప్పట్లు కొట్టారు.

“ అమెరికాలో ఇక్కడిలా బట్టీ విధానం లేదు. ఇంత పుస్తకాల మోతా లేదు. సృజనాత్మకతకు, వికాసానికి, స్వీయఆసక్తికి పెద్ద పీట వేస్తారు. చదువుతో బాటు ఆటలు, సంగీతం, సాహిత్యం, అన్ని కళలూ భాషలూ ప్రోత్సహిస్తారు. ఎవరికిఎందులో ఆసక్తి ఉంటే అదే చదివిస్తారు తప్ప ఫలానాదే చదవాలని ఒత్తిడి తీసుకు రారు. మందలో కలపాలని తహతహలాడారు.

పూర్వం మన ఋషులు విద్య యొక్క అర్థం, పరమార్థం స్పష్టంగా వివరించినా , మనం మాత్రం ఇంగ్లీషువాడు నేర్పిన బానిసచదువుల దారిలోనే గుడ్డిగా పరుగులు తీస్తున్నాం . వాళ్ళు రాసిందే అసలైన చరిత్ర అనే భ్రమలో కూరుకుపోతూ మనసంస్కృతీ విజ్ఞానాల్ని అశ్రద్ధ చేస్తున్నాం. విద్యాలయాలు విద్యకూ విజ్ఞానానికీ ఆలయాలుగా ఉండాలి తప్ప వ్యాపార కేంద్రాలుకాకూడదు. కానివ్వకూడదు. ఇకనైనా మనం మారదాం. ఆ పద్ధతి మారుద్దాం!” ఆవేశ పడ్డాను.

“ అమెరికాలో ఇక్కడిలా బట్టీ విధానం లేదు. ఇంత పుస్తకాల మోతా లేదు. సృజనాత్మకతకు, వికాసానికి, స్వీయఆసక్తికి పెద్ద పీట వేస్తారు. చదువుతో బాటు ఆటలు, సంగీతం, సాహిత్యం, అన్ని కళలూ భాషలూ ప్రోత్సహిస్తారు. ఎవరికిఎందులో ఆసక్తి ఉంటే అదే చదివిస్తారు తప్ప ఫలానాదే చదవాలని ఒత్తిడి తీసుకు రారు. మందలో కలపాలని తహతహలాడరు.

“ ఏం చేయాలో చెప్పు. మంచిదైతే అలాగే చేస్తాం” ఒకామె అంది.

ఎందులోనైనా మార్పుని ముందుగా అంది పుచ్చుకునేది మహిళలేనేమో!

“మన ఊరి విద్యార్థుల్ని ఇకపై ప్రైవేటు స్కూళ్లకు పంపమని ఇప్పుడే ప్రతిజ్ఞ చేద్దాం!”

గుసగుసలు కాదు ఏకంగా కలకలమే లేచింది.

“ మన ఊరి స్కూలు ఉపాధ్యాయులందరికీ వృత్తి నైపుణ్యం ఉంది. అనుభవం వుంది. దాన్ని ఉపయోగించుకుందాం .

బడుల్లో వసతులూ సౌకర్యాలూ లేకపోతే సమకూర్చమని డిమాండ్ చేద్దాం. బతకలేక బడిపంతులు అన్న మాట ఎప్పుడో పోయింది. టీచర్లకు 50, 60 వేలు పైనే జీతాలు ఇస్తోంది. అదంతా ప్రజల దగ్గర పన్ను రూపంలో వసూలు చేయబడినదే .

దాన్ని సద్వినియోగం చేయిద్దాం . ఉపాధ్యాయులంతా సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించేలా చూద్దాం . ప్రజాస్వామ్యంలో ప్రతి రంగమూ సవ్యంగా నడిచేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత, అవసరమైతే సరిదిద్దాల్సిన కర్తవ్యం ప్రజలదే. ఆ పని మనం నిర్వహించి

చూపిద్దాం . మన పిల్లల చదువుల్నీ బుద్ధివికాసాల్నీ మన ఆర్థిక పరిస్థితినీ మెరుగుపరచుకుందాం . . . !“

“ప్రపంచమంతా తిరిగి చూచిన అమ్మాయి చెబుతుంటే మనం ఆలోచించాల్సిందే. వీణ మన బాగు కోరే చెప్పింది. ఎక్కడఎవరు చెప్పినా అవే ప్రభుత్వ పాఠ్య పుస్తకాలాయె !” అన్నారొకరు.

“ నేను హెడ్మాస్టర్ గారితో మాట్లాడాను. పూర్తిగా

బహుమతి పొందిన కథ

# ఆలయం

సహకరిస్తామని హామీ ఇచ్చారు. అవన్నీ అమలయ్యేట్లు చూడటానికిఐదుగురితో ఓ కమిటీ వేద్దాం. ఇంకో రెండు నెలల్లో మొదలయ్యే కొత్త విద్యా సంవత్సరం నుంచి ఊళ్లోని ప్రతి పిల్ల, పిల్లాడు మనస్కూల్లోనే చదవాలి. ఇక్కడే చదివిస్తామని ప్రతిజ్ఞ చేయండి. ఎలాగూ ఇంకో మూడు నెలలు నేనిక్కడే ఉంటాను. అన్నీ దారిలో పెట్టేవెళ్తాను. సరేనా!"

నా మాటల మీద చాలామందికి నమ్మకం కుదిరింది. సరే అంటే సరే అన్నారు . ఊగిసలాడుతున్న వారూ లేకపోలేదు. వారు కాస్త ఆలస్యంగానైనా వచ్చి ప్రవాహంలో కలుస్తారని నా విశ్వాసం !వేసవి సెలవుల్లో ప్రచారం ముమ్మరం చేశాం .

స్కూళ్లు తెరవడంతో టీసీల కోసం కార్పొరేట్ స్కూళ్ల మీద పడ్డారు మా ఊరి జనం . వాళ్ళు కంగారు పడిపోయారు. బస్సు ఛార్జీలు తగ్గిస్తామని ఆశ పెట్టారు . నీళ్లు నములుతున్న వారిని కూడా ఒప్పించి తీసుకొచ్చేసాం.

అయినా ముగ్గురు నలుగురు ఆయా స్కూళ్ల నుంచి మారేది లేదని భీష్మించారు. కానీ చిత్రంగా ఆ కొద్ది మంది కోసమే బస్సులు ఊళ్లోకి పంపలేమని ఆయా యాజమాన్యాలు తెగేసి చెప్పే సరికి , వాళ్లూ కాళ్ళీడ్చుకుంటూ వచ్చేశారు.

హెడ్మాస్టరు మా కమిటీతో టీచర్లతో సమావేశమయ్యారు. వారిలో, మాలో ఎలాంటి మార్పులు రావాలో సూచించారు .'మనం ఎలాంటి గురువులమో రుజువు చేసుకుందాం ' అని టీచర్లకు పిలుపు నిచ్చారు.

ఉన్నతాధికారులను కలిసి, టీచర్ వేకెన్సీలు వెంటనే భర్తీ చేయమని అర్థించాం. రిక్రూట్మెంట్ మొదలవగానే ఇస్తామన్నారు. అంతదాకా విద్యావాలంటీర్లను నియమించుకోవచ్చని చెప్పారు. అలాగే చేశాం . ఇంకా అవసరమైతే బయటి వారిని నియమించుకుని , మనమే చందాలు వేసుకుని జీతాలు చెల్లిద్దామనీ నిర్ణయించాం. ఎలాగైనా పిల్లలకు ఉత్తమ విద్య అందించడమే మా ఉమ్మడి లక్ష్యం!

సైన్స్ ల్యాబ్, ఆటలకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చడానికి నాతో బాటు మరికొందరం ముందుకు వచ్చాం . మా ఊర్లో చదివి ఉన్నత స్థానానికి ఎదిగిన వారు సైతం ' మేమూ ఓ చేయి వేస్తాం ' అన్నారు.

ఎవరూ ఊహించని విధంగా, సమీప ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఖాళీ సమయాల్లో వచ్చి మా పాఠశాల విద్యార్థులకు సైన్సు, మేథ్స్ బోధిస్తామంటూ ముందుకొచ్చారు.

మా పాఠశాల ఒక సామాజిక బాధ్యతగా మారిపోయింది! మావూరి టీచర్లలో, విద్యార్థుల్లో, జనంలో నూతనోత్సాహం పొంగింది!

చూస్తూండగానే మా ఊరి స్కూలు పచ్చని చెట్టుగా మారిపోయింది. పిల్లలంతా ఉత్సాహంగా కిల కిలా రావాలు చేస్తూ వచ్చి వాలిపోయారు!

ప్రతి ఉదయం , "సరస్వతీ నమస్తుభ్యం...' వేద మంత్రంలా ప్రతిధ్వనిస్తూ మా ఊరిని పవిత్రీకరిస్తోంది! మేలుకొలుపుపలుకుతోంది!

నేను అమెరికా తిరిగి వచ్చేసాను. ఎప్పటికప్పుడు హెడ్ మాస్టారుతో, కమిటీ సభ్యులతో, కొందరు తల్లిదండ్రులతో మాట్లాడుతూనే ఉన్నాను . తగినసూచనలిస్తూనే ఉన్నాను. మొదటి విద్యాసంవత్సరం విజయవంతంగా ముగిసింది. టెన్త్ లో విద్యార్థులంతా పాసయ్యారని, 75 శాతం మంది పదికి పది తెచ్చుకున్నారని హెడ్ మాస్టర్ ఫోన్ చేసి సంబరంగా చెప్పారు. స్కూలు పేరు జిల్లాలోనే కాదు మొత్తం రాష్ట్రంలోనే మారుమ్రోగి పోతోందని, అన్ని ఊళ్ల వాళ్లూ మన ఊరి వైపు ఆసక్తిగా, పరిశీలనగా చూస్తున్నారని నాన్న చెప్పారు.

" కొత్త మార్పు నీ నుంచి మొదలై, మన ఊరికే కాక ఎన్నో ఊళ్లకు విస్తరించబోతోంది. అడగందే అమ్మ అయినా పెట్టదు. అడిగి చేయించుకోనిదే ఏ ప్రభుత్వమూ , ప్రభుత్వ శాఖలూ పని చేయవు . తమకు ఏం కావాలో, తమ


హక్కులేంటో జనానికి తెలిస్తే చాలు, సాధించుకోవడం ఎంతో సులువని బోధించావు . మమ్మల్నందర్నీ తొలిపి కార్యోన్ముఖుల్ని చేసావు. ఒకరకంగా

నువ్వే మాకు గురువువి. మన వూరే పాఠశాల , ప్రయోగశాల తల్లీ!" అన్నారు నాన్న ఉద్విగ్నులై!

★★★

**బహుమతి పొందిన కవిత**

# పునరపి



లోలోపలికి అనివార్యంగా
ప్రవేశించే చీకటి...
జారిపోయిన వెలుగుల్ని ఆపలేని చేతివేళ్ళమధ్య శూన్యం!
నిన్నగానో ,రేపటిగానో
మరణిస్తూ పుడుతూ
నరాల్లో
ఒక నిరంతర అలజడి!

క్షితిజరేఖ వెంట దొర్లిపోయే
కాలాన్ని గాలమేసి పట్టలేని
అల్పప్రాణత్వం!
కడకు
దాచుకున్న వెన్నెళ్ళు వెంటరాని
చీకటిలో
ఒంటిగా సాగి
ఊరి చివర కూలబడ్డ ఊపిరిఆకాశం!

ఇల్లు కడిగి దీపంగా మార్చాక
ప్రమిదలో నూనై ఆవిరౌతూ
నిన్నటిగాయాలకు ఒక్క లేపనమైనా పూయలేని
అశక్తత!

విడిచిపెట్టిన పుస్తకంలో
ఒక్క వాక్యమైనా శాశ్వతంగా రాసుకోలేని
క్షణాలు కన్నీటి సిరాగా మారినా
ఇప్పుడక్కడ ఒక్క పేజీ ఖాళీ లేదు!

ఆరడుగుల్ని తవ్వకముందే
ఒక్క అడుగైనా బలంగా ముద్రించలేని
అర్థంలేని
పరుగుపందెం!
కొత్తగా సృష్టించడానికి మరో విజయం లేదక్కడ!

నిజమిప్పుడిప్పుడే జీర్ణమౌతున్నది!
తనొచ్చాక యుద్ధం ఒకవైపే!
బలమైన ప్రత్యర్థి
ముందు తలొంచి తీరాలి!
ఆఖరి  మలుపు చివర నిలబడ్డ
తనతో మనసారా కరచాలనం చేయాలి!

చరితగా మొలకెత్తాలని
అనేకంగా విడిపోయే
ఏక కణ పయనానికి
మట్టి మరో అవకాశం తప్పక ఇస్తుంది!

**డి.నాగజ్యోతిశేఖర్**

**బహుమతి పొందిన కథ**

# "నేరం దాగదు "

## కథ



కొండగుంట వెంకటేష్

"నేను డాక్టర్ దగ్గరకు వెళుతున్నాను"అంది కనక భర్త వైపు చూస్తూ.

"ఆఫీసు ఫైలు చూస్తున్న మను తలఎత్తి"ఈ రోజు ఆదివారం కదా. డాక్టర్ ఉంటాడా"అడిగాడు నవ్వుతూ.

"సాధారణంగా ఆయన సెలవు తీసుకోడు. ఒకవేళ తీసుకుంటే ముందే చెప్తాడు. ఉదయం ఆయనకు ఫోన్ చేసి ఈ రోజు అపాయింట్ మెంట్ దొరుకుతుందా అని అడిగాను. రమ్మని చెప్పాడు"అంది కనక. "సరే వెళ్ళు. ఎప్పుడు వస్తావు? "పేషంట్స్ ఎక్కువమంది లేకపోతే తొందరగా వచ్చేస్తాను. ఉంటే కొంచం ఆలస్యమవుతుంది." మను మ ఇంకేం మాట్లాడలేదు. వెళ్ళమన్నట్టు సైగ చేశాడు. కనకం బయటకు వచ్చి కారులో కూర్చుంది. తనే డ్రైవ్ చేసుకుంటు హాస్పటల్ చేరుకుంది. కారు పార్కింగ్ స్పేస్ లో పార్క్ చేసి లోపలికి వెళ్ళింది. రాజేష్ కన్సల్టింగ్ రూమ్ ముందు దాదాపు పదిమంది పేషంట్స్ ఉన్నారు. వాళ్ళంతా ముందే అపాయింట్ మెంట్ తీసుకున్నారు. కనక వంతు వచ్చేసరికి  గంటన్నర లేకపోతే రెండు గంటలు పట్టవచ్చు. అయిన విసుగుకలగలేదు ఆమెకు. ఉత్సాహంగా కూర్చుంది. ఒక్కొక్క పేషంట్ కు పది నిమిషాలు కేటాయించాడు. ఆ టైంలోనే పేషంట్ తన సమస్యలు టూకీగా కరెక్టుగా చెప్పాలి. ఆ వివరాలన్ని ఒక డైరీలో నోట్ చేసుకుంటాడు రాజేష్. ప్రతి పేషంట్ కు ఒక చిన్న డైరీ కేటాయించాడు. అందులో ఆ పేషంట్ వచ్చిన తేది అతని సమస్య ఇచ్చిన మందులు అన్ని నోట్ చేసుకుంటాడు. అతను ఇచ్చిన మందులు అద్భుతంగా పనిచేస్తాయని మంచి పేరు ఉంది. పైగా హస్తవాసి కూడా మంచిది. దాంతో అతని హాస్పటల్ కురోజు వందలమంది పేషంట్ వస్తుంటారు.

నిజానికి రాజేష్ స్పెషలిస్ట్ కాదు. యం.డి చదివాడు. కాని చాల తెలివైనవాడు. రోగం నిర్ధారణలో అందెం వేసిన చెయ్యి. ముఖ్యంగా అతని దగ్గరకు నడుం నొప్పి ఉన్న ఆడవాళ్ళు వస్తుంటారు. వాళ్ళసమస్యను శ్రద్ధగా విని మందులు ఇస్తాడు. అవి రామబాణంలా పనిచేస్తాయి. అందుకే మార్కెట్టులో అతనికి అతని హాస్పటల్ కు మంచి పేరు ఉంది. సరిగ్గా నెలరోజులకు ముందు కనకను నడం నొప్పి వచ్చింది. అది మాములు నడుం నొప్పి అనుకుందామే ముందు. అందుకే ఏదో పెయిన్ కిల్లర్ అయింట్ మెంట్ రాసింది. రాసిన తరువాత కొంచం ఉపశమనం కలిగింది.

రెండు రోజులు బాగానే ఉంది. కొంచం కూడా నొప్పి లేదు. కాని మూడో రోజు మళ్ళి అదే నొప్పి మొదలైంది. మళ్ళి అదే ఆయింట్ మెంట్ రాసింది. వెంటనే ఉపశమనం కలిగింది. రెండు రోజులు హాయిగా గడిపింది. ఇక మళ్ళి నొప్పి రాదని అనుకుంది. కాని యధాప్రకారం మూడు రోజులతరువాత మళ్ళి నొప్పి మొదలైంది. అదే అయింట్ మెంట్

బహుమతి
పొందిన
కథ

# నేరం దాగదు

రాసింది. ఇలా నొప్పి తగ్గటం మళ్ళీ రావటం మాములైపోయింది. ఈ నొప్పి పూర్తిగా ఎలా తగ్గుతుందా అని కనక మదనపడింది.

ఆమె భర్త మను భార్య పరిస్థితిని గమనించాడు. అతనికి కూడా కొంచం వింతగా తోచింది. ఏవరైన మంచి డాక్టర్ కు చూపించాలని అనుకున్నాడు. ఆ రోజు అతను మాములుగా ఆఫీసుకు వెళ్ళిపోయాడు. అతనిది గ్రైనేట్ వ్యాపారం. పాష్ ఏరియాలో అతని షో రూమ్ ఆఫీసు ఉన్నాయి. వ్యాపారం బాగానే జరుగుతుందని అందరు



అనుకుంటున్నారు. భార్య కూడా అలాగే భావిస్తోంది. కాని నిజానికి అలా జరగటం లేదు. రెండు సంవత్సరాలనుంచి వ్యాపారంలో అతనికి విపరీతమైన నష్టాలు వస్తున్నాయి. కారణం తెలియటం లేదు. కస్టమర్స్ కు నాణ్యమైన సరుకు అందచేస్తున్నాడు. సరసమైన ధరలు తీసుకుంటున్నాడు. అయిన నష్టం వస్తుంది. ఏం చెయ్యాలో అతనికి అర్థం కావటం లేదు. ఈ విషయం భార్యకు చెప్పాలని చాల సార్లు అనుకున్నాడు. కాని బాధపడుతుందని భావించి చెప్పలేకపోయాడు.

కాని కనక చాల తెలివైంది. ఈ మధ్య భర్త మూడీగా ఉంటున్నాడని ఆమె గ్రహించింది. ఒక రోజు కారణం అడిగింది. ఇక దాచలేక అంతా చెప్పాడు. ఈ చేదునిజం తెలిసినవెంటనే భార్య కంగారుపడుతుందని అనుకున్నాడు. కాని అతని ఊహ తప్పయింది. ఆ విషయాన్ని కనక చాల తేలికగా క్యాజువల్ గా తీసుకుంది. బిజినెస్ లో ఇది మాములే అని నవ్వింది.

భార్య ప్రవర్తన ముందు ఆశ్చర్యం కలిగించిన తరువాత ఇంప్రస్ అయ్యాడు. ఆ తరువాత ఆమెకు నడం నొప్పి రావటం మందు వేసుకోవటం జరిగింది. ఒక రోజు అదే నడుం నొప్పితో బాధపడుతుంటే ఆమె స్నేహితురాలు వచ్చింది. ఇద్దరు పిచ్చాపాటిలో పడ్డారు. అప్పుడే కనక తన బాధ చెప్పింది.

"దీనికి ఇంత వర్రి అవుతావు ఎందుకు. నాకు తెలిసిన డాక్టర్ ఒకరున్నారు. ఆయన దగ్గరకు వెళ్ళు. తప్పకుండ నయం అవుతుంది"అని డాక్టర్ రాజేష్ ఫోన్ నెంబర్ క్లినిక్ అడ్రస్సు ఇచ్చింది.

అదే రోజు రాజేష్ కు కాల్ చేసింది కనక. తన గురించి చెప్పి తనకు అపాయింట్ మెంట్ కావాలని చెప్పింది. ఆ రోజు సాయంత్రం ఆరుగంటలకు రమ్మని చెప్పాడు అతను.

నీట్ గా తయారై క్లినిక్ కు వెళ్ళింది కనక. అదృష్టవశతు ఆ రోజు ఇద్దరు పేషంట్స్ మాత్రమే ఉన్నారు. అందుకే కనక ఎక్కువసేపు కాచుకోవలసిన అవసరం లేకుండ పోయింది. పది నిమిషాల తరువాత ఆమెకు పిలుపు వచ్చింది. లోపలికి వెళ్ళింది.

"చెప్పండి మేడం ఏమిటి మీ సమస్య"అన్నాడు రాజేష్. చూడటానికి డాక్టర్ చాల

బహుమతి పొందిన కథ

# నేరం దాగదు

బాగున్నాడు. నార్త్ ఇండియనో సౌత్ ఇండియనో తెలియదు కాని తెల్లగా నాజుకుగా ఉననాడు. ఖరీదైన బట్టలు వేసుకుని ఆకర్షణీయంగా కనిపించాడు. అతని పెదవుల మధ్య ఉన్న చిరునవ్వు ఎవరిని అయిన కట్టిపడేస్తుంది.

క్షణంపాటు అతన్ని చూసి అలజడికి లోనైంది కనక. తరువాత తన సమస్య వివరంగా చెప్పింది.

ఆమెను లోపలికి తీసుకువెళ్ళి పొడుగాటి బల్లమీద పడుకోమని చెప్పాడు. పడుకున్నతరువాత ముందు ఆమె నడంమీద మెల్లగా నొక్కాడు. ఒక్కసారిగా ఆమె శరీరం జిల్లుమని జలధరించింది. అలా నాలుగైదు సార్లు నొక్కాడు. తరువాత వెల్లకిల పడుకోమని చెప్పాడు. తరువాత వెనుక కూడా మెల్లగా కొంచంసేపు ఒత్తాడు. ఆమెకు కొంచం కూడా ఇబ్బంది కలగలేదు. పైగా ఎంతో హాయిగా తోచింది.

"ఏం ఫర్వాలేదు. తొందరలోనే తగ్గిపోతుంది. మందులు రాసిస్తాను. రెండు రోజుల తరువాత రండి "అని మందులు రాసి ఇచ్చాడు.

అప్పుడే వెళ్ళాలనిపించలేదు కనకకు. ఇంకా కొంచంసేపు అతనితో మాట్లాడాలనిపించింది. ఇంటికి వచ్చిన తరువాత చాల సేపు రాజేష్ గురించి ఆలోచిస్తూ గడిపింది. ఒక పరాయి మగవాడి గురించి ఆమె ఆలోచించటం ఇదే మొదటిసారి. ఆఫీసు నుంచి వచ్చిన భర్త ఏమైందని అడిగాడు. అంతా చెప్పింది.

"డాక్టర్ చెప్పినట్టు ఫాలో అవ్వు "అని చెప్పి వెళ్ళిపోయాడు మను.

> అమాంతం ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. ముందు కొంచం కంగారుపడింది. తరువాత సర్దుకుంది. ఆ రోజు అతనికి పూర్తిగా లొంగిపోయింది. ఆమెతో గడపటానికే స్టాఫ్ ను కావాలని బయటకు పంపించాడని ఆమెకు తెలియదు.

★★★

రెండు రోజుల తరువాత కనక క్లినిక్ కు వెళ్ళింది. ఆ రోజు చాల మంది పేషంట్స్ ఉన్నారు. దాదాపు ఆరుమంది ఉన్నారు. ఎంతతొందరగా చూసిన ఆమె వంతు వచ్చేసరికి ఒక గంటపడుతుంది. అందుకే ఏం తోచక టేబుల్ మీద ఉన్న పేపర్ అందుకుంది.

చదవబోతూ అప్రయత్నంగా ఆగిపోయింది. పేపర్ పైన కనక కనక అని రెండు సార్లు పెన్ తో రాసుంది. చేతివ్రాతను బట్టి ఆ మాటలు ఎవరు రాశారో కనకకు తెలిసిపోయింది. రాజేష్ రాశాడు. ప్రిస్కిప్షన్ లో అతని చేతిరాత చూసింది. చాల అందంగా గుండ్రంగా ఉంది. ఒక డాక్టర్ రాసినట్టుగా లేదు. ఒక ఆర్టిస్ట్ రాసినట్టుగా ఉంది.

అందుకే వెంటనే గుర్తుపట్టింది. ఆమెకు కొంచం కూడా కోపం రాలేదు. సిగ్గు వచ్చింది. రక్తం వెచ్చగా ఆమె బుగ్గలోకి పాకింది. ఒక్క క్షణం పాటు ఆ పేపర్ ను తన గుండెలకు హత్తుకుంది. చుట్టుఉన్న ప్రపంచాన్ని పూర్తిగా మరిచిపోయింది. ఆమె అనుకున్నట్టుగానే గంట తరువాత ఆమెకు పిలుపు వచ్చింది. నవ్వుతూ ఆమెను పలకరించాడు రాజేష్. మొదటిరోజు ధైర్యంగా చూసినట్టు ఆ రోజు అతని మొహం వైపు చూడలేకపోయింది కనక.

ఆ విషయం అతను గ్రహించినట్టున్నాడు. తనలోతాను నవ్వుకుని బల్లమీద పడుకోమని చెప్పాడు. మొదటిసారి పరీక్షించినట్టుగా పరీక్షించాడు. ఈ సారి అతని చేతివేళ్ళు ఆమె నడంను తాకినప్పుడు చాల ఉద్వేకానికి లోనైంది కనక, ఒక రకమైన ట్రాన్స్ లోకి జారుకుంది.

బహుమతి పొందిన కథ

# నేరం దాగదు

"మందులు వాడిన తరువాత ఎలా ఉంది"పరీక్షించిన తరువాత అడిగాడు రాజేష్.

"ఫర్వాలేదు"అంది కనక మెల్లగా. "మళ్ళి అవే మందులు వాడండి. ఎల్లుండి రండి"అన్నాడు.

కనకకు వెళ్ళాలనిపించలేదు. అయిన వెళ్ళలేక వెళ్ళింది.

రెండు రోజుల తరువాత మళ్ళి క్లినిక్ కు వెళ్ళింది కనక. ఆశ్చర్యంగా ఆరోజు ఒక్క పేషంట్ కూడా లేదు. పైగా స్టాఫ్ నర్సులు కాని అటెండర్ లు కాని లేరు. డిస్పెన్సరీ నిశబ్ధంగా నిస్తేజంగా ఉంది. అలవాటు ప్రకారం లోపలికి వెళ్ళింది కనక. ఈ సారి లోపలికి వెళ్ళిన తరువాత బల్లమీద పడుకోమని రాజేష్ చెప్పలేదు.

అమాంతం ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. ముందు కొంచం కంగారుపడింది. తరువాత సర్దుకుంది. ఆ రోజు అతనికి పూర్తిగా లొంగిపోయింది. ఆమెతో గడపటానికే స్టాఫ్ ను కావాలని బయటకు పంపించాడని ఆమెకు తెలియదు.

ఆ తరువాత ఆమె నొప్పి పూర్తిగా పోయింది. దాంతోపాటు రాజేష్ తో సంబంధం గాఢంగా పెనవేసుకుంది. ఆమెను పూర్తిగా తన వైపుకు లాక్కున్నాడు రాజేష్. ఖరీదైన బహుమతులు ఇచ్చి ఆమెను తన వశం చేసుకున్నాడు. ఆమె కూడా రాజేష్ మాయలో పూర్తిగా పడిపోయింది. ఇద్దరి అక్రమసంబంధం చాల రోజులు కొనసాగింది. ఈ విషయం మనుకు తెలియదు. తన భార్యను పూర్తిగా నమ్మాడు అతను. ఆమె మీద కొంచం కూడా అనుమానం లేదతనికి.

> అడది అబద్దం చెపితే గోడపెట్టినట్టుగా ఉంటుంది. అదే మగవాడు చెపితే తడికపెట్టినట్టుగా ఉంటుందని చెప్తారు.
> అది నిజమో కాదో తెలియదు కాని మను మాత్రం మౌనంగా ఉండిపోయాడు.

కాని నిజం ఎన్నోరోజులు దాగదు. అది ఎప్పుడో ఒకప్పుడు బయటకు తన్నుకుని వస్తుంది. కనక విషయంలో కూడా ఇదే జరిగింది. ఆ రోజు మను టూర్ కు వెళ్ళాడు. తను తిరిగి రావటానికి రెండు రోజులు పడుతుందని కనకతో చెప్పాడు. అది విని లోలోతే ఎంతో సంతోషపడింది కనక. రెండు రోజులు రాజేష్ తో హాయిగా గడపవచ్చని సంతోషపడింది.

మను వెళ్ళిన తరువాత రాజేష్ కు కాల్ చేసింది కనక. ఒక్కక్షణం ఆలస్యం చెయ్యకుండ కనక ముందు వాలిపోయాడు అతను. పనివాళ్ళను ఏదో కారణం చెప్పి బయటకు పంపించేసింది. తరువాత రాజేష్ తో ఆనందంగా గడిపింది. మొదటిరోజు గడిచిపోయింది. ఇంకో రోజు మాత్రం ఉంది. తరువాత మను టూర్ నుంచి వచ్చేస్తాడు. మరునాడు రాజేష్ కనక డైనింగ్ టేబుల్ ముందు కూర్చుని కాఫీ తాగుతున్నారు. అప్పుడే తలుపు మీద చప్పుడయింది. ఎవరో అనుకుని వెళ్ళి తలుపు తెరిచింది కనక. ఎదురుగా భర్త మను కనిపించాడు. ఒక్కసారిగా అదిరిపడింది. తలమీద పిడుగుపడినట్టుగా కంపించిపోయింది భయంతో ఆమె శరీరం సన్నగా జలధరించింది. భార్య పరిస్థితిని మను గమనించాడు. తనని ఆకస్మాతుగా చూసి కంగారుపడిందని అనుకున్నాడు. అందుకే నవ్వుతూ లోపలికి వెళ్ళాడు. హాలులో డైనింగ్ టేబుల్ ముందు రాజేష్ కనిపించాడు. రాజేష్ అతనికి కొత్తకాదు. ఒకటి రెండు సార్లు మను ఉన్నప్పుడు రాజేష్ వచ్చాడు. ఫ్రెండ్లీగా మనుతో మాట్లాడాడు. మను కూడా అతనితో కలుపుగోలుపుగా ఉన్నాడు. కాని తను ఊర్లో లేనప్పుడు రాజేష్ రావటం మాత్రం సహించలేకపోయాడు.

తన భార్య ప్రవర్తనకు కారణం మనుకు ఇప్పుడు బోధపడింది.

బహుమతి పొందిన కథ

# నేరం దాగదు

కోపంతో రగలిపోయాడు. వెంటనే రాజేష్ మీద పడి బలంగా రెండు దెబ్బలు కొట్టాడు. తన ప్రియుడిని భర్త కొట్టటం సహించలేకపోయింది కనక. కాని ఏం చెయ్యలేక నిస్సహయంగా మౌనంగా ఉండిపోయింది. ఆ రాత్రి భార్య భర్తల మద్య పెద్ద గొడవ జరిగింది. దాదాపు కనకను కొట్టే పరిస్థితికి వచ్చాడు. వెంటనే కనక అతని కాళ్ళమీద పడి వేడుకుంది. అతను



అనుకున్నట్టు తనకు రాజేష్ కు ఎటువంటి సంబంధంలేదని కేవలం ఒక స్నేహితుడిగా వచ్చాడని చెప్పింది.

అడది అబద్ధం చెపితే గోడపెట్టినట్టుగా ఉంటుంది. అదే మగవాడు చెపితే తడికపెట్టినట్టుగా ఉంటుందని చెప్తారు. అది నిజమో కాదో తెలియదు

కాని మను మాత్రం మౌనంగా ఉండిపోయాడు. ఆ తరువాత నాలుగు రోజులు ఆమె రాజేష్ ను కలుసుకోలేదు. అతనికి కాల్ చెయ్యలేదు. ఈ పరిణామం రాజేష్ ఊహించిందే. అందుకే అతను కూడా కాల్ చెయ్యలేదు.

★★★

ఒక రోజు మను మళ్ళి టూర్ కు వెళ్ళాడు. రెండు రోజుల తరువాత వస్తానని చెప్పాడు. కాని కనక నమ్మలేదు. తనని పరీక్షించటానికే కావాలని బయటకు వెళ్ళుతున్నాడని ఆమెకు అర్ధమైంది. అందుకే భర్త ఏయిర్ పోర్ట్ కు వెళ్ళగానే ఆమె రాజేష్ క్లినిక్ కు వెళ్ళింది.

నాలుగురోజుల యడబాటు ఇద్దరు సహించలేకపోయారు. గాఢంగా పెనవేసుకున్నారు.

“నా భర్తతో నేను ఉండలేను. నీతో వచ్చేస్తాను"

“అది అంత తేలికకాదు. ముందు అతనికి విడాకులు ఇవ్వాలి"అన్నాడు రాజేష్.

“నా భర్త ఇవ్వడు. అది ఖచ్చితంగా చెప్పగలను.”

“అయితే ఏం చేద్దాం. ఇలా దొంగచాటుగా ఎన్నిరోజులు కలుసుకుంటాం. చిరాకుగా ఉంది.”

“దీనికి ఒక్కటే పరిష్కారం. అలా చేస్తే మనం హాయిగా కలిసి బతకవచ్చు"అంది కనక.

“ఏం చేద్దాం.”

“నా భర్తను చంపేద్దాం. కాని హత్య అని ఎవరికి అనుమానం రాకూడదు. చాల పటిష్టంగా ప్లాన్ వెయ్యాలి. నాకు రెండు రోజులు టైం ఇవ్వు. ప్లాన్ నేనే

**బహుమతి పొందిన కథ**

# నేరం దాగదు

ఆలోచిస్తాను. నువ్వు సహకరిస్తే చాలు"అంది కనక.

"నీ కోసం ఏమైన చేస్తాను"అన్నాడు రాజేష్.

ఆ రోజంతా ఇంట్లో కూర్చుని ఆలోచించింది. కాని ఆమెకు ఏం తోచలేదు. సాయంత్రం యధాప్రకారం మను వచ్చాడు. అతనికి కాఫీ టిఫిన్ సర్వ్ చేసింది. తిని తన స్టడిరూమ్ లోకి వెళ్ళిపోయాడు.

ఒంటరిగా తన బెడ్ రూంలో కూర్చుంది కనక. ఆమె బుర్ర ఆలోచనలతో నిండిపోయింది. తను చదివిన క్రైమ్ కథలు అన్ని ఒకసారి నెమరువేసుకుంది. ప్రతి కథలో హంతకుడు పటిష్టమైన పథకం వేస్తాడు. హత్యచేస్తాడు. కాని హత్యాస్థలంలో ఏదో క్లూ విడిచిపెట్టి వెళ్ళిపోతాడు. తన విషయంలో అలా జరగటానికి వీలులేదు. బాగా ఆలోచించి మాస్టర్ ప్లాన్ వెయ్యాలి. పడుకుని కళ్ళు మూసుకుంది. గంట గడిచింది. అప్పుడే ఆమె మెదడులో ప్లాష్ వెలిగింది. చప్పున లేచి కూర్చుని ఆలోచనలో పడింది. తనకు వచ్చిన ఆలోచనను ఒకసారి తర్జనభర్జన చేసుకుంది. అంతా పట్టిష్టంగా పకడ్బందీగా ఉందని నమ్మకం కలిసింది. వెంటనే ఫోన్ తీసి రాజేష్ కు కాల్ చేసింది. తన ప్లాన్ అంతా చెప్పింది. ముందు అతను ఒప్పుకోలేదు. అంత సాహసం చెయ్యటం తనవల్ల కాదని అన్నాడు. కాని కనక విడిచిపెట్టలేదు. తను కావాలంటే ఈ సాహసం చెయ్యకతప్పదని చెప్పింది. కనక అందం ఆకర్షణీయం అతని కళ్ళముందు కదిలింది. తరువాత ఒప్పుకున్నాడు. పథకం ఎప్పుడు అమలుపరచాలో అప్పుడే నిర్ణయించుకున్నారు.

"నాకు డాక్టర్ కు సంబంధం ఉందని నా భర్త అనుమానిస్తున్నాడు. అలాంటిది ఏం లేదని నేను ఎన్నోసార్లు చెప్పాను. అయిన నా భర్తకు అనుమానం పోలేదు. ఈ రోజు కూడా అలవాటు ప్రకారం డాక్టర్ మా ఇంటికి వచ్చాడు. దాంతో నా భర్తకు విపరీతమైన కోపం వచ్చింది. అందుకే రాజేష్ మీద దాడిచేశాడు, అతను కోపంతో నా భర్త మొహం మీద యాసిడ్ పోశాడు. ఇది జరిగింది"అంది కనక వెక్కుతూ

★★★

"ఎలా జరిగింది మేడం"అడిగాడు ఇన్స్ పెక్టర్ చక్రవర్తి కనకను.

"ఈ రోజు ఉదయం డాక్టర్ రాజేష్ మా ఇంటికి వచ్చాడు. అతను మా ఫ్యామిలి డాక్టర్. నాకు ట్రీట్ మెంట్ చేస్తున్నాడు. అప్పుడే నా భర్త బయటకు వెళ్ళి ఇంటికి వచ్చాడు. నా పక్కన రాజేష్ ను చూసి మండిపోయాడు. అమాంతం రాజేష్ మీద పడ్డాడు.ఇద్దరు ఒకరిని నొకరు కొట్టుకున్నారు. తరువాత రాజేష్ తన సంచిలోంచి యాసిడ్ తీసి నా భర్త మొహం మీద పోసి పారిపోయాడు. బాధ తట్టుకోలేక నా భర్త గట్టిగా కేకలు వేశాడు. నేను వెంటనే గడ్డ తెచ్చి నా భర్త మొహం మీద కప్పాను. తరువాత అయింట్ మెంట్ పూశాను. అప్పటికి నా భర్త బాధ తగ్గలేదు. అందుకే హాస్పటల్ లో జాయిన్ చేశాను"అంది కనక. మంచం మీద మను పడుకుని ఉన్నాడు. అతని మొహానికి కట్టుకట్టి ఉంది. బాధతో సన్నగా మూల్గుతున్నాడు.

"డాక్టర్ తో మీ భర్త ఎందుకు గొడవపడ్డాడు"అడిగాడు చక్రవర్తి.

"నాకు డాక్టర్ కు సంబంధం ఉందని నా భర్త అనుమానిస్తున్నాడు. అలాంటిది ఏం లేదని నేను ఎన్నోసార్లు చెప్పాను. అయిన నా భర్తకు అనుమానం పోలేదు. ఈ రోజు కూడా అలవాటు ప్రకారం డాక్టర్ మా ఇంటికి వచ్చాడు. దాంతో నా భర్తకు విపరీతమైన కోపం వచ్చింది. అందుకే రాజేష్ మీద దాడిచేశాడు, అతను కోపంతో నా భర్త మొహం మీద యాసిడ్ పోశాడు. ఇది జరిగింది"అంది కనక వెక్కుతూ.

**బహుమతి పొందిన కథ**

# నేరం దాగదు

ఆమె స్టేట్ మెంట్ తీసుకుని కనక ఇంటికి వెళ్ళాడు. హాలులో సంఘటన జరిగిన గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నేలమీద యాసిడ్ సీసా ఒక తుండుగుడ్డ కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని స్టేషన్ చేరుకున్నాడు. తరువాత రాజేష్ క్లినిక్ కు వెళ్ళాడు. కాని రాజేష్ హాస్పటల్ లో లేడు. ఎక్కడికి వెళ్ళాడో తెలియదని చెప్పారు అతని సిబ్బంది. రాజేష్ కు తెలిసినవాళ్ళందరిని విచారించాడు చక్రవర్తి. ఒక్కరు కూడా రాజేష్ ఆచూకి చెప్పలేకపోయారు.

పోలీస్ సిబ్బంది అతని కోసం సిటి అంతా గాలించారు. కాని చిన్న ఆచూకి కూడా దొరకలేదు. ఈ దారుణం రాజేష్ చేశాడని ఖచ్చితంగా తెలుస్తుంది. ఈ నేరంచెయ్యకపోతే సిటి వదిలి పారిపోవలసిన అవసరం ఏముంటుంది. అందుకే రాజేష్ నేరస్థుడని చక్రవర్తికి అర్థమైంది.

★★★

ఆ రోజు మనుకు భోజనం తినిపిస్తోంది కనక. అప్పుడే మను స్నేహితుడు వచ్చాడు.
"ఇప్పుడు మనుకు ఎలా ఉంది"అని అడిగాడు మను స్నేహితుడు.
"ఫర్వాలేదు. భోజనం చెయ్యగలగుతున్నారు"అంది కనక.

మను పడుకున్న మంచం చుట్టు తెల్లని తెరలు ఉన్నాయి. ఆ తెరలు కొద్దిగా పైకి లేపారు. కూర్చుని మెల్లగా భోజనం చేస్తున్నాడు మను.

"ఏం తింటున్నాడు"క్యాజువల్ గా అడిగాడు మను స్నేహితుడు.
"చికెన్ కర్రీ"అంది కనక.

ఆ మాటలు వినగానే ఆశ్చర్యంగా

> ప్రియుడి మీద మోజుతో కట్టుకున్న భర్తను హత్యచేసిన కనకను ఎలా అర్థంచేసుకోవాలో చక్రవర్తికి అర్థంకాలేదు. కాని ఒకటి మాత్రం అర్థమైంది. కామం ఆకర్షణ ఎంతపనైన చేయిస్తుంది. దానికి కనక కథ ఉదాహరణ, కనకను అరెస్ట్ చేసి రమాండులో పెట్టారు. కొంచం కోలుకున్న తరువాత రాజేష్ ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

చూశాడు మను స్నేహితుడు. ఒక్క క్షణంపాటు అయోమయంలో ఉండిపోయాడు. పది నిమిషాలు మాట్లాడి తరువాత మను స్నేహితుడు తిన్నగా చక్రవర్తి దగ్గరకు వెళ్ళాడు. తనని తాను పరిచయం చేసుకుని అన్నాడు.
"ఆఫీసర్ నాకు ఎందుకో అనుమానంగా ఉంది. హాస్పటల్ లో ఉన్నది మను కాదని తోస్తుంది",

"మీ అనుమానానికి కారణం? అడిగాడు ఇన్స్ పెక్టర్.
"మను నీచు తినడు. పూర్తిగా శాఖాహారి. అలాంటి వాడు చికన్ తినటం ఏమిటి?

"తన డైట్ మార్చుకున్నాడేమో. వెజిటేరియన్ నుంచి నాన్ వెజ్ కు మారిఉండవచ్చు కదా. ఇందులో ఆశ్చర్యం వింత ఏముంది."

"రెండు రోజులకు ముందు నేను అతన్ని కలుసుకున్నాం. ఇద్దరం కలిసి భోజనం చేశాం. అప్పుడు కూడా అతను వెజిటేరియన్ మీల్స్ తీసుకున్నాడు. నాన్ వెజిటేరియన్ కు మారటం అంత సులభం కాదు. మెల్లగా మెల్లగా మారాలి. ఒకేసారి మారటం సాధ్యం కాదు. ఇది కేవలం నా అనుమానం మాత్రమే. ఇందులో నిజం ఉండవచ్చు. లేకపోవచ్చు. తరువాత మీ ఇష్టం "అని వెళ్ళిపోయాడు మను స్నేహితుడు.

కొన్ని క్షణాలపాటు ఆలోచిస్తూ ఉండిపోయాడు చక్రవర్తి. తరువాత మను ఏ కంపెని సిమ్ వాడుతున్నాడో తెలుసుకున్నాడు. మను ఏయిర్ టెల్ సిమ్ వాడుతున్నాడు. వెంటనే ఆ కంపెనికి కాల్ చేసి మాట్లాడాడు. ఏం చెయ్యాలో వివరంగా చెప్పాడు.

గాయపడింది మను కాదో లేదో తెలుసుకోవ టానికి ఏర్పాటు

# నేరం దాగదు

జరిగిపోయింది.

★★★

మనుకు జ్యూస్ తాగిస్తోంది కనక. అప్పుడే ఏయిర్ టెల్ సిబ్బంది లోపలికి వచ్చాడు.

"ఏం కావాలి"అంది కనక.

"నేను ఏయిర్ టెల్ నుంచి వస్తున్నాను. మనుగారు కొత్త సిమ్ కావాలని చెప్పారు. తరువాత షాపుకు రాలేదు. అందుకే నేనే వచ్చాను. ఆయన బొటన వేలి ముద్ర తీసుకుంటాను."అన్నాడు. అలాగే అని పక్కకు జరిగింది కనక. ఆ మనిషి మను బొటన వేలిముద్ర తీసుకుని వెళ్ళిపోయాడు. తిన్నగా చక్రవర్తి దగ్గరకు వెళ్ళి రిపోర్ట్ చేశాడు.

"సార్ నేను తీసుకున్న వేలిముద్ర మనుగారిది కాదు. ఇంతకుముందు ఆయన వేలిముద్రను ఈ వేలిముద్రను పోల్చి చూశాను. ఇప్పుడు తీసుకున్న వేలిముద్ర మను గారిది మాత్రం కాదు"అని చెప్పాడు.

దాంతో చక్రవర్తి అనుమానం పోయింది. గాయపడింది మను కాదు. ఇంకేవరో. మను ఎక్కడో తెలుసుకోవాలి. ఈ విషయం కనక మాత్రం చెప్పగలదు.

ఆ తరువాత తతంగం వేగంగా జరిగిపోయింది. కనకను పట్టుకుని తన దైన స్టైల్ లో విచారించాడు చక్రవర్తి. దెబ్బలకు భయపడి నిజం ఒప్పుకుంది కనక.

"గాయపడింది మను కాదు రాజేష్. అంతకుముందే మేము ఇద్దరం కలిసి మనును చంపేశాం. తరువాత నేనే రాజేష్ మీద యాసిడ్ పోశాను. మొహం కాలిపోవటం వల్ల ఎవరు గుర్తుపట్టలేరని బావించాను. తరువాత ప్లాస్టిక్ సర్జరీ చేయించాలని అనుకున్నాను. కాని ఇలా జరుగుతుందని అనుకోలేదు"అంది కనక.

"నేరం ఎప్పటికి దాగదు. అది ఎప్పుడో ఒకప్పుడు బయటపడుతుంది. ఇంతకి మను శవాన్ని ఎక్కడ పాతిపెట్టారు"అడిగాడు చక్రవర్తి. కనక పోలీస్ సిబ్బందిని సిటికి దూరంగా అడవిలోకి తీసుకువెళ్ళింది. మను శవాన్ని పూడ్చిన చోట చూపించింది. అప్పటికే మను శరీరం బాగా చెడిపోయింది. విపరీతమైన వాసన వేస్తోంది.

ప్రియుడి మీద మోజుతో కట్టుకున్న భర్తను హత్యచేసిన కనకను ఎలా అర్థంచేసుకోవాలో చక్రవర్తికి అర్థంకాలేదు. కాని ఒకటి మాత్రం అర్థమైంది. కామం ఆకర్షణ ఎంతపనైన చేయిస్తుంది. దానికి కనక కథ ఉదాహరణ, కనకను అరెస్ట్ చేసి రిమాండులో పెట్టారు. కొంచం కోలుకున్న తరువాత రాజేష్ ను కూడా అదుపులోకి తీసుకున్నారు.


సమాప్తం.

బహుమతి పొందిన కథ

# భై వన్ గెట్ టూ




'ఫ్రీ గా ఇస్తానంటే ఫినాయిలైనా తాగుతాడు' అని, ఏదో సినిమాలో ఊరికే చెప్పలేదు. ఆ డైలాగ్ ఆ సినిమాలో ఆయనకేమో కానీ, ఈవిడ గారికి సరిపోతుంది..



కలవల గిరిజా రాణి

'ఫ్రీ గా ఇస్తానంటే ఫినాయిలైనా తాగుతాడు' అని, ఏదో సినిమాలో ఊరికే చెప్పలేదు. ఆ డైలాగ్ ఆ సినిమాలో ఆయనకేమో కానీ, ఈవిడ గారికి సరిపోతుంది..

★ ★ ★

ఆరోజు పొద్దున్నే నాకు అష్టావధానం, శతావధానం అయిపోతోంది. రాత్రి ఓ పక్కన వాట్సాప్ ఛాటింగులు చేసీ, మరోపక్క టీవీలో జీడిపాకం సీరియల్సు చూసీ మంచం ఎక్కేసరికి, కేలండర్ లో డేట్ మారిపోతూనే వుంటుంది. మళ్లీ తెల్లారి పొద్దున లేవడానికి బద్ధకం... కానీ జీవిత చక్రం తిప్పడానికి తప్పదుగా లేవడం. లేవగానే వంటల తిప్పలు తప్పవుగా!

ఓ పక్క ఓ పొయ్యి మీద కుక్కర్.. ఓ... తెగ కూసేస్తోంది. కూ... కూ... అంటూ, రా.. రమ్మని.. రా.. రా.. రమ్మని.

ఇంకో పక్కన మరో పొయ్యి మీద సాంబారు కుతకుతలాడిపోతోంది... తన పోపుకి టైమయిందంటూ.

మరో వేపు శ్రీవారు కారుతాళాలు కనపడక కారుకూతలతో, తైతక్కలాడుతున్నారు.

ఇంకో వైపు పనిమనిషి ఢమ ఢమా గిన్నెల మోతలు వినిపిస్తున్నాయి. ఈ నెల జీతం పెంచకపోతే గిన్నెల సొట్టలు మరింత పెరిగేలా అనిపించింది.

సుతుడి సుత్తి ఇంకో రకం. పెన్సిలుంటే రబ్బరు లేదంటాడు. రబ్బరుంటే పుస్తకం కనపడలేదంటాడు. వెతికి పెట్టేసరికి నా తల ప్రాణం తోకకి రాక తప్పదు.

పూజగదిలో అమ్మవారి అష్టోత్తరమే చదివాను.. నాది చదవలేదేమని అయ్యవారు అలిగి, ఎక్కడ అష్టకష్టాలు పెడతారో అని, అదో భయం ఇంకో పక్క...

ఇవీ ప్రతిరోజూ, ఈ కుత కుత కూతల మోతల మధ్య నా వెతలు... ఈ హడావుడుల మధ్యలో అప్పడప్పుడు వేడిగిన్నెల చిరు వాతలు.

**బహుమతి పొందిన కథ**

# బై వన్ గెట్ టూ

ఇన్నిటి మధ్య, అప్పుడే ఫోన్ మోగుతూంటే.. ఆ టైమ్ లో నాకు వచ్చే తిక్కకి అసలు లెక్కే వుండదు.

ఇప్పుడు ఆ గబ్బర్ సింగ్ గబ్బు మాటలెందుకు గుర్తొస్తాయో, నాకే తెలీదు.

ఓ రింగ్ వచ్చి ఆగిపోయింది. కాసేపాగి రెండు రింగులు... ముచ్చటగా మూడో నిముషంలో మూడే రింగులు...

అర్థం అయిపోయింది. ఆ రింగులరాణి ఎవరో!! అసలు మొగుడితోనే వేగలేకపోతోంటే... మధ్యలో ఈ అర్ధమొగుడు ఒకటి... ఫోను తీస్తే ఒక గోల... తియ్యకపోతే మరో గోల...

తనది జియో సిమ్మే... అయినా తన సొమ్మేదో అరిగిపోతున్నట్టు మిస్సుడు కాల్ ఇస్తుంది. నాకు కాలిపోతూవుంటుంది ఆ కాలర్ నేమ్ చూస్తూంటే.

కుతకుతలాడే పొయ్యిలు అన్నీ సిమ్ లో పెట్టి.. తిరిగి ఫోను చేసాను. అటువైపు రెడీగానే వుంది.

"వదినోయ్! ఈ రోజు బిగ్ బజార్ లో అన్నీ ఆఫర్ లే అటగా!! ఒకటి కొంటే ఒకటి ఫ్రీ అటగా!! పేపర్ చూడలేదా? నేను మధ్యాహ్నం మూడింటికల్లా వస్తాను. రెడీగా వుండు... వెడదాం." అంటూ అప్పచెప్పేసింది పాఠం.

చచ్చాను బాబోయ్! అనుకున్నా. అసలే ఈరోజు నా చిన్ననాటి స్నేహితురాలు వూళ్ళో కి వచ్చింది. వెళ్ళి కలుసుకుందామనుకున్నాను. ఇంతలో ఈ ఉపద్రవం ఈవిడ రూపంలో వచ్చి పడింది. ఈవిడ అంటే నా అర్ధమొగుడుగారు.

ఆడపడుచు వున్న వూళ్లో వుండడం నా చావుకొచ్చింది. రావడం కుదరదని చెపితే, వెంటనే వాళ్ళ అన్నగారికీ తర్వాత అట్నుంచి అటే వాళ్ళమ్మకీ న్యూస్ వెళ్లిపోతుంది. ఈయన అష్టోత్తరం ఎలాగోలా భరించగలను కానీ, అత్తగారి సహస్రనామాలు వినడం నా వల్ల కాదు. నా స్నేహితురాలికి ఏదో ఒకటి చెప్పుకుని ఈవిడ గారితో ఆ బిగ్ బజార్ కి వెళ్ళడమే ఇక తక్షణ కర్తవ్యం అనుకున్నాను.

అయినా ఈరోజు, ఈ ఫోన్ వస్తుందని పొద్దున్నే పేపరు చూసినప్పుడే అనుకున్నాను. ఈ ఆఫర్ లూ, ఫ్రీగా వస్తున్నవీ వున్నాయంటే చాలు..




ఎంతదూరమైనా, ఎగురుకుంటూ వచ్చేస్తుంది.

ఈవిడ జాతకం ఏంటో కానీ, జీవితం అంతా ఫ్రీ సర్వీస్ మీదే లాగించేస్తుంది. మొగుణ్ని కూడా ఫ్రీగానే కొట్టేసింది. చేసుకున్నది మేనత్త కొడుకుని కదా! ఊరికే వచ్చేసాడు. ఆ మాటే నేను ఎప్పుడైనా మా ఆయన దగ్గర అంటే తెగ ఉడికిపోతారు.

"మీ చెల్లి కి ఎంచక్కా ఫ్రీ గా వచ్చేసాడు. నాకోసం మా నాన్న

బహుమతి పొందిన కథ

# భై వన్ గెట్ టూ

ఎంత బేరం చేసాడో మిమ్మల్ని కొనడానికి. అప్పటికీ వసుదేవుడి టైపులో, మీ నాన్నగారి గారి కాళ్లు కూడా పట్టుకుందామనుకున్నారట పాపం".

"అంటే, ఏంటీ? మీ నాన్న వసుదేవుడూ, మా నాన్న గాడిదా అనుకుంటున్నావా?" అంటూ గుర్రుమనేవారు.

"మీ నాన్ననే కాదు--- మిమ్మల్ని అదే అనుకుంటున్నా--- మా నాన్న, మీ కాళ్లు నిజంగానే పట్టుకున్నారుగా కన్యాదానం చేసేటప్పుడు "అందామనుకునేదాన్ని--- అంటే ఇంకేమైనా వుందీ... కురుక్షేత్ర సంగ్రామమే ఇక.

మా పిసినారి ఆడపడుచు.. ఏది కొంటే ఏది ఫ్రీ గా వస్తుందా! అని చూసి, అది నాచేత కొనిపించి... ఆ ఫ్రీగా వచ్చేది తను కొట్టేస్తూ వుంటుంది. వాళ్ళింటి నిండా.. మా ఇంటి వస్తువుల తాలూకు వచ్చిన ఫ్రీ సామాన్లే... తనకి ఓసారి బకెట్ అవసరమయింది. చూస్తే ఏదో చెత్త వాషింగ్ పౌడర్ ఆరుకేజీల పేకెట్ కొంటే బకెట్ ఫ్రీ అట.. నాకు వద్దు మొర్రో అంటున్నా కూడా బలవంతంగా ఆ వాషింగ్ పౌడర్ అంటగట్టించి, దానితో ఫ్రీ గా ఇచ్చిన బకెట్ తీసుకునిపోయింది. ఆ పౌడర్ తో బట్టలు ఉతకడం మాట అలా వుంచి టాయిలెట్ లు కడగడానికి కూడా పనిచెయ్యలేదు. అలాగే మేము ఎప్పుడో తాగుతాం కాఫీ అన్నా వినిపించుకోకుండా... స్టీలుగ్లాసు ఇస్తున్నారని ఏకంగా కేజీ కాఫీపొడి కొనిపించింది. అది చెల్లుబాటు అవడానికి ఆరునెలలు పట్టింది. మా ఆయన ఏదో కార్డుకి నెలకి ఓసారి సినిమా టిక్కెట్లు ఫ్రీ అన్నారొకసారి... అప్పటినుంచి అవి వాడుకుని ఇంటిల్లపాది సినిమాకి వెళ్లి పోయేవారు.

“ మా పిసినారి ఆడపడుచు.. ఏది కొంటే ఏది ఫ్రీ గా వస్తుందా! అని చూసి, అది నాచేత కొనిపించి... ఆ ఫ్రీగా వచ్చేది తను కొట్టేస్తూ వుంటుంది. వాళ్ళింటి నిండా.. మా ఇంటి వస్తువుల తాలూకు వచ్చిన ఫ్రీ సామాన్లే... తనకి ఓసారి బకెట్ అవసరమయింది. చూస్తే ఏదో చెత్త వాషింగ్ పౌడర్ ఆరుకేజీల పేకెట్ కొంటే బకెట్ ఫ్రీ అట.. నాకు వద్దు మొర్రో అంటున్నా కూడా బలవంతంగా ఆ వాషింగ్ పౌడర్ అంటగట్టించి, దానితో ఫ్రీ గా ఇచ్చిన బకెట్ తీసుకునిపోయింది. “

ఇలా ఏది ఎక్కడ ఫ్రీ యా అని వెతుకుతూనే వుంటుంది.

వద్దంటే మా వీధి చివర వున్న గుర్నాధం కొట్లోనే ఇంటికి కావలసిన సరుకులు కొంటుంది. వాడు అన్నీ చచ్చులూ, పుచ్చులూ, మన్నూ, మసానం అన్నీ కలిపేసి అమ్మేస్తాడు. అన్నీ కల్తీ సరుకులే వాడి దగ్గర. అక్కడ కొనొద్దని ఎన్నో సార్లు చెప్పాను... వినిపించుకుంటే కదూ! బయట కంటే ఓ రెండు రూపాయలు తక్కువ ప్రతీ దానిమీదా.. అంటుంది.. నీ ఖర్మ.. అనుకునేదాన్ని. ఓ సారి అక్కడ ఏదో ఐదుకేజీల ఆయిల్ డబ్బా కొంటే, రెండు స్టీల్ ప్లేట్లు ఫ్రీ అంటే కొనుక్కుని వెళ్ళింది. ఆ తర్వాత నాకు ఫోను చేసి... "వదినా! ప్లేట్లతో పాటుగా ఈ నూనె డబ్బా మీద.. Fat free అని కూడా వుంది.. అదివ్వడం మర్చిపోయినట్టున్నాడు గుర్నాధం.. అటువైపు వెడితే అడిగి తీసుకుని వుంచు" అంది మా అయోమయం ఆడపడుచు... ఈ మేనత్త తెలివితేటలు నా కొడుక్కి వస్తాయేమో అని దిగులు పట్టుకుంది నాకు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈవిడ గారి, ఈ ఉచిత ప్రహసనాలు చాలానే వున్నాయి.

మధ్యాహ్నం మూడింటికి వచ్చింది మిస్సుడు కాల్. ఒక రింగిచ్చి వూరుకుంటుంది. బయలుదేరినట్టుంది అనుకుంటూ, తిరిగి ఫోన్ చేసాను.

"కిందకి వచ్చెయ్యి.. వదినా! ఆటో లో వున్నాను" అని ఆర్డర్.

ఔను మరి ఇక్కడ మా ఇంటి వరకూ ఆటో మాట్లాడుకుని, ఇంట్లోకి వస్తే.. ఇక్కడే ఆటోవాడికి తను డబ్బులు ఇవ్వాలిగా

బహుమతి పొందిన కథ

# బై వన్ గెట్ టూ

మరి.. ఒకేసారి బిగ్ బజార్ దాకా మాట్లాడి, దారిలో నన్ను ఎక్కించుకుంటే.. మొత్తం డబ్బులు ఇవ్వడానికి నేనొక బకరాని వున్నానుగా.. ఇక్కడెందుకు దిగుతుందీ! మళ్ళీ రిటర్న్ లో ఇక్కడ దిగి... రాత్రికి తినడానికి అన్నీ పార్శిళ్ళు కట్టించుకుని, వాళ్ళ అన్నగారిని కారులో దింపమని అడుగుతుంది.

"ఇదిగో.. తాళం వేసి దిగుతున్నా.." అంటూ వచ్చి ఆటో ఎక్కాను.

"నీ చీర బావుంది వదినా! ఎక్కడ కొన్నావు?" ఆటో ఎక్కగానే మొదటి మాట.

"చెన్నై షాపింగ్ మాల్ లో తీసుకున్నాను. మొన్న నా పుట్టినరోజు కి" అన్నాను.

"అయ్యో! అక్కడ రేట్లు ఎక్కువ కదా! అక్కడెందుకు కొన్నావు? సి ఎమ్. ఆర్ లో అయితే ఒక చీర కి ఇంకో చీర ఫ్రీ అట.అక్కడ తీసుకోకపోయావా? "అంది.

ఆ ఫ్రీ చీర తీసుకుపోదామని.. ప్లాన్ కాబోలు.. అనుకున్నా.. కచ్చగా..

"అవి.. అలాంటివి మన్నవులే... అయినా ఇది నాకు నచ్చింది. అందుకే తీసుకున్నా "అనేసాను ఖరాఖండిగా.

ఇంతలో బిగ్ బజార్ వచ్చింది. మా ఇంటి దగ్గర




నుంచి ఇక్కడకయితే ఆటోకి ఏభై రూపాయలు అవుతుంది. అమ్మగారు మరి తన ఇంటి నుంచి మాట్లాడిందిగా.. నూటేభై... నోరు మూసుకుని ఇచ్చాను.

"ముందు పైకి వెళ్ళి, చూసుకుంటూ కిందకి వద్దాం వదినా! "

ఔను... ముందు పైకెళ్ళి నన్నో తోపు కిందకి తొయ్యడానికేగా... అనుకున్నా మనసులో.

ముందు జాగ్రత్త చర్యగా ఈసారి కార్డు తేలేదు. ఈవిడ సంగతి తెలుసుకదా! ఓ పదివేలు పర్సులో పడేసుకుని వచ్చాను.

పైన బట్టల సెక్షన్ లోకి వెళ్ళాము. "వదినా! అన్నయ్య పుట్టినరోజు వస్తోందిగా! షర్టు లు చూద్దాం పద. నా సెలక్షన్ వాడికి చాలా ఇష్టం. నిన్ను సెలక్ట్ చేసింది నేనేగా! అందుకే నువ్వంటే మా అన్నయ్య కి ఎంత ఇష్టమో.. "అంటూ ఓ కుళ్ళు జోకేసింది.

"ఔనౌను, నీ సెలక్షన్ బావుంటుంది. కానీ.. ఈ సారి పుట్టినరోజు కి వేసుకోని కొత్త చొక్కాలే నాలుగున్నాయి.. ఇక కొనుక్కోనని అన్నారు మీ అన్నయ్య. "అన్నాను.

"ఆ... వాడలాగే అంటాడు. మనం కొనేది మనం కొనెయ్యడమే! వాడేం కాదనడులే! "అంటూ నా మాట తీసిపారేసి, చొక్కాలు సెక్షన్ లో దూరింది. నిమిత్తమాత్రురాలిలా చూస్తూండిపోయాను. తిరిగి తిరిగి

బహుమతి పొందిన కథ

# బై వన్ గెట్ టూ

నాలుగు చొక్కాలు తీసుకొచ్చింది.

"ఎలా వున్నాయి వదినా? " అంది.

ఎలా వున్నా నా నోట వచ్చే సమాధానం ఒకటే.. "బావున్నాయి" అన్నట్లు అర్థం వచ్చేలా కళ్ళు పైకి ఎగరేసి తల నిలువుగా ఊపాను.

"రెండు కొంటే రెండు ఫ్రీ అట. అదిగో చూడు.. Buy 2 get 2.. అని పెట్టాడు.." అంది.

అయితే మా ఆయనకి ఆ buy వి రెండు.. మీ ఆయనకి get వి రెండూ.. అనుకున్నా.

ఆ తర్వాత పిల్లల బట్టలు. నా ఖర్మ కొద్ది ఆవిడ గారి కొడుకు కూడా నా కొడుకు ఈడు వాడే.. మూడు నెలలే తేడా.. కాబట్టి ఇక్కడ కూడా కొన్నవి నాకూ.. ఫ్రీవి తనకీ..

అలా తన సెలక్షన్ లతోనే షాపింగ్ పూర్తవుతుంది ఎప్పుడూను.

ప్లాస్టిక్ డబ్బాలు, స్టీలు సామాన్లలో ఫ్రీ లు పెట్టలేదు. ఆ జోన్ లోకి వెళ్ళదేమో అనుకున్నాను కానీ, పెట్టకపోయినా అవీ వదల్లేదు. తనకి ఒక్కదానికీ కొనమంటే ఏమైనా అనుకుంటాననుకుంటుంది కాబోలు... ఏది తీసినా రెండు సెట్లు తీస్తుంది. నీకోటి.. నాకోటి... అంటుంది దయార్ధహృదయురాలు.

ఏమాటకామాటే చెప్పుకోవాలి. షాపింగ్ చేసినంతసేపూ ఆ తోపుడుబండిని తానే తోసేది. నన్ను చేయి కూడా వేయనిచ్చేదికాదు. "ఫర్వాలేదు వదినా" అనేది... అందులోంచి ఏదైనా తీసి పక్కన పెట్టేస్తానేమో అని అనుమానమేమో అనిపిస్తుంది నాకైతే.

అలా.. ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ.. అంటూ అంతా కలియతిరిగి, బిల్లింగ్ కౌంటర్ దగ్గరకి రాగానే, ఏదో ఫోన్ మాట్లాడుకుంటూ, దూరంగా నిలబడేది. మొత్తం అన్నిటికీ బిల్లు వేయించి నీరసంగా బయటకి రావడం నా వంతు.

అలా.. ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ.. అంటూ అంతా కలియతిరిగి, బిల్లింగ్ కౌంటర్ దగ్గరకి రాగానే, ఏదో ఫోన్ మాట్లాడుకుంటూ, దూరంగా నిలబడేది. మొత్తం అన్నిటికీ బిల్లు వేయించి నీరసంగా బయటకి రావడం నా వంతు.

ఇలాంటి షాపింగ్ లు మాకు మూడునెలలకోసారి పరిపాటిగా ఉంటూనే ఉంటాయి.

★★★

ఓరోజు పొద్దున్నే మా ఆయనకి ఫోను వచ్చింది. చెల్లి గారి ఫేమిలీ... ఫేమిలీ మొత్తం వాంతులు, విరోచనాలతో హాస్పిటల్ పాలయినట్లు. వెంటనే మా ఫేమిలీ మొత్తం పరుగెత్తాం... ఏమయిందో, ఏంటో. అని.

మూడు బెడ్స్ మీదా వరసగా ముగ్గురూ సెలైన్ బాటిల్స్ ఎక్కించుకుంటూ కనిపించారు. ఫుడ్ పాయిజన్ అయిందని డాక్టర్ అన్నారు.

పొద్దున్నే, మా పనమ్మాయి చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది. కల్తీ సరుకులు అమ్ముతున్నాడని గుర్నాధం కొట్టు సీజ్ చేసారట. వాడి మీద కేసు బుక్ అయిందనీ చెప్పింది.

వెంటనే అడిగాను. నిన్న ఏం తిన్నారని.. ముక్కుతూ.. మూలుగుతూ.. చెప్పింది.. "గోధుమపిండి పేకెట్లు ఒకటి కొంటే మూడు ఫ్రీ ఆఫర్ వున్నాయని గుర్నాధం కొట్లో తీసుకున్నా వదినా!. రాత్రికి చపాతీలు ఆ పిండితో చేసాను. తిన్నపుడు బానే వున్నాయి. మధ్య రాత్రి నుండే మా ముగ్గురికీ ఇలా మొదలయ్యాయి.." అంది.

తిక్క కుదిరింది. ఇప్పటికైనా ఈ ఫ్రీ పిచ్చి వదులుతుంది అనుకున్నా.

**బహుమతి పొందిన కథ**

# భై వన్ గెట్ టూ

"డాక్టర్ గారిని కనుక్కున్నాను. మరేం ఫర్వాలేదు అన్నారు. సాయంత్రం డిశ్చార్జ్ చేస్తారట. రెండు రోజులు రెస్ట్ తీసుకుందురు గాని. మా ఇంటికి తీసుకెడతా " అన్నారు శ్రీవారు.

"వదినా! ఈ హాస్పిటల్ పని చేసే డాక్టర్ నీకు వేలు విడిచిన మేనమామకి తోడల్లుడి కొడుకటగా! ట్రీట్మెంట్ ఫ్రీ గా చేస్తాడేమో.. కాస్త అడుగు."

ఈ మాటలకి నేనూ, మా ఆయనా ముఖాముఖాలు చూసుకున్నాం. ఈ ఫ్రీ పిచ్చి పీక్ స్టేజికి వెళ్లి పోయిందనుకున్నాను.

"అతను ఒకప్పుడు వుండేవారు ఇక్కడ.. ఇప్పుడు లేరు. అయినా నాకు అతనితో పరిచయం కూడా లేదు."అన్నాను.

" అయ్యో! ఔనా! ఎంత బిల్లు అవుతుందో ఏంటో? అసలే ఈ హాస్పటళ్ళలో తడిసి మోపడయేంత ఛార్జ్ చేస్తూంటారు. పైగా ముగ్గురం జాయిన్ అయాము .ఎంతవుతుందో, ఏంటో"... రాబోయే హాస్పిటల్ బిల్లుని తలుచుకుని ఆందోళనగా అనేసరికి,

మూడో బెడ్ మీద నుంచి వాళ్ళాయన,

"ఫర్వాలేదు, శ్యామలా! ఇన్సూరెన్స్ కవరేజి వుంది. మా ఆఫీసు పే చేస్తుంది. కంగారు పడకు" అని వూరడించేసరికి,

మా ఆడపడుచు ముఖం అంత నీరసంలోనూ కూడా వెలుగులు సంతరించుకుంది.

"అయితే, ఈరోజే డిశ్చార్జి ఎందుకూ? ఆ డాక్టర్ తో మాట్లాడి, ఇంకో రెండు రోజులు ఇక్కడే వుందామండీ! ఇరవైనాలుగు గంటలూ ఏసీ లో ఫ్రీ గా వుండవచ్చు ఎంచక్కా.." సంబరంగా అంది.

అంతే!! ఆ మాటలకి నాకు సడన్ గా..
బిపీ డౌన్ అయి సుగర్ పెరిగి.. తల తిరిగి.. ఢాం అని కూలపడిపోయాను.

★★★

## సదాశివ శతకం

గొంతు పెంచినంత మాత్రాన
మాటకు విలువ పెరుగుతుందా
చినుకలకు మొక్కలు ఎదుగుతాయి కాని
ఉరుములకు కాదని తెలుసుకోలేరేమిరా సదాశివా
సహస్ర వ్యాస కవి

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్ సీరియల్





డా. పులిచెర్ల సాంబశివరావు

మానం! మర్యాదా!!

"ప్రభూ! అక్బరచక్రవర్తి సైన్యం లక్షల సంఖ్యలో వున్నట్లు వింటున్నాం! అదీగాక నేడు ప్రపంచంలో అందరికంటే ధనవంతుడు ఆ సార్వభౌముడే అని వినికిడి! నిర్ధనులూ, స్వల్పసంఖ్యాకులూ అయిన మన వీరులు ఢిల్లీ పాదుషాను ఎదిరించి నిలవగలరా?" రాణి పాటేశ్వరీదేవి ప్రతాపుని పాదముల దగ్గర కూర్చుని ప్రశ్నించింది.

"రాణీ! దేశభక్తిముందు మరేదీ గొప్పది కాదు! చూడు! మన వీరుడు స్వాతంత్ర్య కాంక్షతో సమరం గావిస్తాడు! మరి పాదుషా సైనికుడు? డబ్బు కోసం యుద్ధం చేస్తాడు! మేవాడ వీరునికి ప్రాణభయం లేదు! రణరంగంలో మరణిస్తే వీరస్వర్గం వస్తుందని మన విశ్వాసం! వీరమాతలు మనవారిని దీవించి పంపుతారు. వీరపత్నులు తమ పతులకు వీరతిలకం దిద్ది యుద్ధభూమికి పొమ్మంటారు. ఆ అదృష్టం అక్బర్ అనుచరులకు లేదు గదా! ప్రాణభీతి వారిని నిత్యమూ వెన్నాడుతూ వుంటుంది! వారికి మానాభిమానాల కంటే ప్రాణాలే ముఖ్యం!"

కుటీరం వెలుపల భటుడు గంట మ్రోగించాడు.

"ఎవరక్కడ?" ప్రతాపుడు ప్రశ్నించగా ప్రతీహారి లోనికి వచ్చి వంగి నమస్కరించి "చిత్తం మహారాణా! మీ దర్శనం కోసం అక్బర్ చక్రవర్తి దూత రాజామాన్సింగ్ వచ్చి వున్నాడు! ఏమి సెలవు?" అన్నాడు.

"ప్రవేశపెట్టు!"

మహారాణి పాటేశ్వరీదేవి ఆ ప్రదేశం విడిచి వెడలిపోయింది.

రాజామాన్ సింగ్ అమితాశ్చర్యంతో ఆ కుటీరాన్ని చూస్తూ లోనికి ప్రవేశించాడు. మట్టితో కట్టిన చిన్నగోడలు! పైన ఆకులతో వేసిన కప్పు! నేలమీద మెత్తనిగడ్డి పరచివుంది. మహారాణా ప్రతాప్ మాన్సింగ్ని లోనికి ఆహ్వానించాడు. "విదేశీఆక్రమణదారుల దూతగా వచ్చిన రాజపుత్రులు రాజామాన్సింగ్ల వారికి అభివాదము!" మాన్సింగ్ కి చురుక్కుమన్నది. "మహారాణాప్రతాపుల వారికి షాహిన్ వారి పక్షాన నమస్కారాలు! మీ క్షేమాన్ని ఆశించే మేము రాయబారానికి వచ్చాం!"

'క్షేమం' అనే పదాన్ని నొక్కి పలుకుతూ అన్నాడు మాన్ సింగ్. "మా క్షేమాన్ని ఆశించి ఈ కుటీరానికి వచ్చినందుకు కృతజ్ఞతలు! ఇప్పుడు చెప్పండి! మమ్మల్ని ఏమిచేయమంటారు?" ప్రతాప్ నేలపై కూర్చుంటూ మాన్సింగ్ను కూడా సరసన కూర్చోమని ఆహ్వానించాడు. మాన్ సింగ్ చుట్టూ పరిశీలించాడు. పేడతో అలికి,

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకూరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగంల్లుడు కోపంతో అక్బర్ తో చేతులు కలుపుతాడు . రాణాప్రతాప్ తన ప్రజలను కన్నా బిడ్డల్లా చూసుకుంటూ పరిపాల సాగిస్తున్నాడు ..శక్తీ సింహుడు అది ఓర్చుకోలేక ఎలాగైనా ప్రతుపుడిని చంపాలని చూస్తాడు . అ కుట్రలో భాగంగా హరి భట్టు మరణిస్తాడు **ఇక చదవండి**

ముగ్గులు పెట్టిన గోడలు! వాటి పైన రాజపుత్ర వీరగాథలను తెలిపే జానపదశైలిలో వేసిన చిత్రపటాలు!

పరిచారికలు రెండు మామిడిపండ్లు, మట్టిలోటాలతో నీరు తెచ్చి ముందు పెట్టారు.

"ప్రతాప్! ఏమిటి ఈ దారిద్ర్యం?"

"నా సోదర మేవాడ ప్రజలకు లేని భోగభాగ్యాలు నాకెందుకు? నేను మేవాడమాత సేవకుణ్ణి గాని, నా దేశ ప్రజల కష్టార్జితాన్ని భుజిస్తూ సుఖించే ప్రభువును కాను! తురుష్కుల బారినుండి నా ప్రజలను పూర్తిగా విముక్తులను గావించేదాకా నేను భవనాలలో నివసించను! సుఖాల ననుభవించను!"

"బాగున్నది! ఇన్ని త్యాగాలు చేసి మీరేం సాధించారు? అక్బర్ చక్రవర్తి నెదిరించి బ్రతికి బట్టకట్టగలవాడు ఈ భూమిమీద పుట్టలేదు! షాహిన్షా ఆజ్ఞ మేరకు దుంగర్పూర్, ఉదయపూర్లను స్వాధీనంచేసుకోవడానికి సైన్యంతో వచ్చాను! ఈ వార్త తెలిసిన మరు నిమిషంలోనే దుంగర్పూర్ రాజు కోట వీడి పారిపోయాడు! ఇక ఉదయపూర్ మిగిలింది!"

"ఉదయపూర్ వీరులు గాజులు తొడుక్కొని కూర్చోలేదు!"

"నేనూ రాజపుత్రుణ్ణి....!"

"అందుకే ప్రాణాలతో ఇక్కడకు రాగలిగారు!"

"... మీరూ రాజపుత్రులే! మనం బంధువులం! ఒక ప్రాంతానికి

చరిత్రాత్మక
సీరియల్

# రాణాప్రతాప్

చెందిన వాళ్ళం!"

"అందుకే ఇంతసేపు మాట్లాడనిచ్చాం!"

"ఉదయపూర్‌ని వశపరచుకొమ్మని షాహిన్షీవారు గొప్పసైన్యాన్ని మావెంట పంపారు!"

"మరి సైన్యం



లేకుండా ఒంటరిగా వచ్చారేం"

"అనవసర రక్తపాతం నాకిష్టంలేదు! యధార్థాన్ని మీకు తెలియజెప్పి, ఒప్పించడానికి వచ్చాను! ప్రస్తుత పరిస్థితుల్లో మీరు గౌరవప్రదమైన సంధి చేసుకోవడం మంచిది!"
"సంధి అంటే? మా ఆడపడుచులను గోమాంసభక్షకుల శయ్యలకు పంపడమా? మా మాతృదేశాన్ని తురుష్కుల వశంచేయడమా? కన్నతల్లికి సంకెళ్లు తగిలించడమా?"

ప్రతాప్ ఆవేశంతో ఊగిపోయాడు. ఆయన ఆవేశం చూసి మాన్సింగ్ నోటివెంట కొంతతడవు మాట రాలేదు.

"ప్రతాప్జీ! పరిస్థితులను బాగా అర్థంచేసుకోండి! అక్బర్ చక్రవర్తి ప్రభావం పెనుతుఫానులాంటిది. పెద్దపెద్ద వృక్షాలే ఫెళఫెళ విరిగి పడిపోతున్నాయి!"

"మాన్సింగ్ జీ! ఇది మామూలు చెట్టు కాదు! పెద్ద వటవృక్షం వంటిది! కొన్ని వందల సంవత్సరాలనుండి శీతాతపాలకు తట్టుకొని ఊడలు దిగిన మహా వటవృక్షం. గుహిలోత్ వంశం మాది! అరివీరభయంకరుడైన రాణాసంగ్రాముడు మా పితామహుడు! అక్బర్ ప్రభావమనే తుఫాను శిశోదియావంశ వటవృక్షాన్ని కదిలింపజాలదు!"
"అక్బరచక్రవర్తికి అపార సైన్యబలం వుంది."

"అపారమైన ఆత్మవిశ్వాసం ఉంది మాకు!"

"సంధి షరతులు స్వల్పం! మర్యాదపూర్వకంగా చక్రవర్తిని కలిస్తే చాలు! ఆ తరువాత సంబంధబాంధవ్యాలు అవే పెంపొందుతాయి!"

"తుచ్ఛ రాజ్యసుఖాల కోసం మా

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

ఆడపడుచులను బాంధవ్యమనే పేరుతో ఆవు మాంసం తినే విదేశీ ఆక్రమణదారుల అంతఃపురాలకు అప్పజెప్పం!"

"మీకు ఇంత అహంకారం పనికిరాదు!"

"ఎందుకు పనికిరాదు! మచ్చలేని వంశం మాది! దేశం కోసం ప్రాణాలర్పించిన వీరాధివీరుల వంశం మాది! రసపుత్రస్త్రీల మానధన సంరక్షణకోసం సర్వస్వాన్ని అర్పించ డానికి వెనుకాడని త్యాగమూర్తుల వంశం మాది!"

"అవును గొప్పవంశమే! కాదనను. ఆనాటి పరిస్థితులు వేరు! ఈనాటి పరిస్థితులు వేరు! చరిత్రగతి అర్థంచేసుకోకపోతే అధోగతిపాలౌతారు!"

"పరిస్థితులకు అనుకూలంగా మారడం అవకాశవాదం. మేము పరిస్థితులను మాకు అనుకూలంగా మార్చుకొంటాం!"

"ఇలా అయితే భవిష్యత్తులో మీ వంశం నాశనమవుతుంది!"

"భవిష్యత్తు సంగతి భగవంతునికి తెలుసు! వర్తమానం మా చేతుల్లో వుంది!"

"అయితే సంధికి ఒప్పుకోరా?"

"దేశమాత పాదసేవకే ఈ నా హస్తాలు ఉపయోగపడతాయి. విదేశీ దురాక్రమణ దారునితో సంధికోసం చేతులు వెనకాడతాయి."

"సరే! నా కర్తవ్యం పూర్తయింది! సంధి రాయబారం విఫలమయిందని షాహిన్షా గారికి మనవి చేస్తాను! సెలవ్!"

"మాన్సింగ్ జీ! మీరు మా అతిథులు! ఈపూట ఇక్కడే మీ అనుచరులతో భోజనంచేసి వెళ్ళవలసిందిగా మా కోరిక!"

> "ఎందుకు పనికిరాదు! మచ్చలేని వంశం మాది! దేశం కోసం ప్రాణాలర్పించిన వీరాధివీరుల వంశం మాది! రసపుత్రస్త్రీల మానధన సంరక్షణకోసం సర్వస్వాన్ని అర్పించ డానికి వెనుకాడని త్యాగమూర్తుల వంశం మాది!"

మాన్ సింగ్ బయట వున్న అనుచరులతో కలిసి, రాణాప్రతాప్ ఇచ్చే ఆతిథ్యాన్ని స్వీకరించడానికి బయలుదేరాడు.

శిశోదియావారి ఆతిథ్యం పొందగలగడం రాజపుత్రులకు గొప్ప మర్యాద! అందునా మహారాణా వారితో భోజనం చేయగలగడం గొప్ప అదృష్టం! ప్రతాప్ తో జరిగిన సంభాషణ వలన మాన్సింగ్ మనసు నొచ్చుకున్నప్పటికీ, ఈ అదృష్టాన్ని కాదనే తెగింపులేక ఆతిథ్యం స్వీకరించడానికి ఆనందంతో అంగీకరించాడు. ఉదయసాగర్ ఒడ్డున భవ్యకుటీరం నిర్మితమైంది. జరీ అంచుగల పట్టువస్త్రాలను అందులో అలంకరించి మానిసింహుని కోసం ప్రత్యేకమైన ఆసనాలను ఏర్పాటు గావించారు. వెండి, బంగారు పాత్రలలో పానీయాలు సిద్ధంగావించారు. సుగంధ ద్రవ్యాలను వెదజల్లి మాన్సింగ్ కి గొప్పమర్యాదలు గావించారు.

షహనాయి వాద్యాలతో సంప్రదాయసిద్ధమైన స్వాగతం చెప్పారు.

కుమార అమరసింహుడు స్వయంగా స్వాగతసత్కారాల విషయాన్ని పర్యవేక్షించాడు. సేవకులు రజతపాత్రలలో మధువు తెచ్చారు.

"రాజా మాన్ సింగ్ జీ! మా ఆతిథ్యం స్వీకరించండి! ఈ మధువు సేవించండి!" అమరసింహుడు మధుపాత్రను మాన్సింగి కి అందించబోయాడు.

మాన్సింగ్ ఆశ్చర్యపోయాడు. "కుమార అమర్! మేము మధువును స్వీకరించమని

చరిత్రాత్మక
సీరియల్

# రాణాప్రతాప్

తెలియదా?"
"లోగడ మన రాజపుత్రవంశం వారెవరూ మధువును ముట్టేవారు కారని తెలుసు! కానీ... మీరు అక్బర్ ఆస్థానంలో చేరారుకదా! మొఘలుల ఆస్థానంలో మద్య మాంసాలు ముట్టని వారెవరు? అందువలన మీకు అలవాటయి ఉంటుందనీ...!"

"లేదులేదు! మేము సదాచారాలను వీడలేదు!" మాన్సింగ్ మద్యాన్ని మర్యాదగా తిరస్కరించాడు. మాన్ సింగ్ తన పరివారంతో పంక్తిలో కూర్చున్నాడు. మనోహరమైన ప్రకృతి. ఉదయసాగర్ మీదనుండి చల్లటిగాలి వీస్తోంది.

ప్రతాపుని సర్దారులంతా వచ్చి పంక్తిలో కూర్చున్నారు. భోజనపాత్రలు వరుసగా పెట్టి వడ్డన మొదలుపెట్టారు. సాంప్రదాయకమైన వంటకాలు ఘుమఘుమలాడు తున్నాయి. వాటి వాసనకు అతిథుల నోరూరింది.

మాన్సింగ్ అనుమతి కోసం అతని అనుచరులు చూశారు.

మాన్ సింగ్ కళ్ళు ఎవరి కోసమో చూస్తున్నాయి.

"మాన్సింగ్! పదార్థాలన్నిటినీ వడ్డించాం! ఇక భుజించవచ్చు!"
కుమార అమరసింహుడు మర్యాదగా పలికాడు.

"అమర్! మీ తండ్రిగారు మహారాణాప్రతాప్సింహుడు రాలేదేం? వారి సరసన భోజనం చేయాలని చూస్తున్నాం!"

"తమరు భోజనం ప్రారంభించండి!"

"మహారాణా మాకు ఆతిథ్యం ఇస్తున్నారు! వారు మా సరసన కూర్చుని భుజించడం మర్యాద!"
"వారు రారు! తమరు భోజనం చేయండి!!"

" ఏం?"
"మహారాణావారికి కడుపులో నొప్పిగా వున్నది! వారు రాలేమని కబురు చేశారు! మీరు భోజనం చేయండి!'

"ఘోరావమానం!" అంటూ విసురుగా మాన్సింగ్ తన స్థానం నుండి లేచి నిలుచున్నాడు. అతణ్ణి చూచి అంతా నిలుచున్నారు.
"కడుపులో నొప్పికాదు!

మహారాణావారికే మమ్మల్ని చూస్తే కడుపుమంట! మమ్మల్ని అవమానించడానికే వారు ఈ వంకపెట్టి తప్పించుకోజూచారు!"
"మీరు ఎలా అనుకున్నా ఫరవాలేదు!"
"ఈ అవమానానికి తగిన ఫలితం అనుభవిస్తారు!"

"మీ మాటలకు భయపడం! గోమాంసభక్షకులకు తమ కన్య నిచ్చినవారి సరసన మహారాణా భోజనం చేయరు!"

"అమర్సింగ్! మాన్సింగ్ పగ పాముపగ! ఫలితం అతి భయంకరంగా వుంటుంది!" అమర్సింహుడు ఎగతాళిగా నవ్వాడు.

"శభాష్! భ్రష్టుడైన రాజపుత్రుడిలో పౌరుషం మాత్రం తగ్గలేదు. రాజా మాన్ సింగ్! అక్బర్ దృష్టిలో అతని నవరత్నాలలో ఒక రత్నానివి నీవు! కానీ నా దృష్టిలో నువ్వొక గులకరాయివి! నీ తాత బీహారీమల్లుడు తన కుమార్తెను అక్బరు కిచ్చి పెండ్లిచేసి మీ వంశాన్ని భ్రష్టంచేశాడు! నువ్వు సాటి రాజపుత్రులను ఓడించి, వారి కన్యలను తెచ్చి అక్బర్ అంతఃపురానికి చేర్చావు! నీవు జాతిద్రోహివి!"

"అమర్! నువ్వు చిన్నవాడవని ఇంతసేపూ ఉపేక్షించాను! పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నావు. ఇది నీకు క్షేమం కాదు!"

"ఏంచేస్తావ్? ఈసారి వచ్చేటప్పుడు ఫూఫా అక్బర్ను గూడా వెంట తీసుకురా!"

చరిత్రాత్మక
సీరియల్

# రాణాప్రతాప్

ఈ మాటకు అక్కడున్న అందరూ పకపక నవ్వారు.

దీంతో మాన్‌సింగ్‌కు తలకొట్టేసినంత పనైంది. అవమానంతో, రోషంతో అతడు బుసలుకొట్టాడు.

"మంచిది కుమార్ అమర్! మేము వెళ్ళేముందు ఒక్కసారి మహారాణావారిని దర్శించాలని వుంది! పిలుస్తారా?"

"తప్పక!" అని అమరసింహుడు పితృదేవుల కోసం కబురు పంపగా, ప్రతాపుడు విచ్చేశాడు.

మాన్‌సింగ్ ప్రతాపుని వైపు అసహనంగా చూస్తూ "అతిథిని సత్కరించే ఈ నూతన విధానాన్ని ఎప్పటినుండి ప్రారంభించారు?" అన్నాడు.

"భవనాలను వీడి కుటీరాల్లో నివసించడం ప్రారంభించినప్పటి నుండి?"

"సాటి రాజపుత్రుని ప్రక్కన కూర్చుని భోజనం చేయాలని తెలియదా?"
"మీరు పుట్టుక చేత మాత్రమే రాజపుత్రులు!"

"పుట్టుక చేత అంటే మీ వుద్దేశం?"
"ప్రవర్తన చేత మీరు రసపుత్రులు కారు! కారణం మీకే బాగా తెలుసు! మీరు హిందూవేషాన్ని ధరించిన తురుష్కులు"

"ఏమిటి మీరనేది?"
"హిందూ-మ్లేచ్ఛ సంకరస్వరూపం మీది! పరధర్మము భయావహమన్న గీతా వాక్యాన్ని మీరు విస్మరించారు! తురుష్కులతో వైవాహికసంబంధాన్ని నెరపి హిందూ ధర్మాన్ని నేలకలిపారు.

"రాజా మాన్ సింగ్! ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని, చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకో! తురుష్కులను పారద్రోలే పవిత్రాశయాలు గల రసపుత్రవీరుల సరసన చేరు! మేవాడ వీరమాతల పాదాల పైబడి క్షమాపణ వేడుకో! ఆ తల్లులు నిన్ను మన్నిస్తే అప్పుడు నీ సరసన నేను సంతోషంగా భోజనం చేస్తాను!

మాతృదేశ గౌరవాన్ని కాలరాచారు! ఈ భ్రష్టత్వం దేనికోసం! స్వార్థం! కేవలం స్వార్థం! మీలాంటి దేశద్రోహి సరసన భోజనం చేయడంకంటే పాపం ఇంకొకటి లేదు. ఇప్పటిదాకా జరిగిన సత్కారాలు మొఘల్ రాయబారిగా మీకు జరిగాయే గాని ఒక రసపుత్రుడుగా మాత్రం కాదు!"

"మహారాణా! హద్దులుదాటి గర్వోన్మత్తుడవై మాట్లాడుతున్నావు! మానవ ధర్మాన్ని విస్మరిస్తున్నావు! ఏ మతమైతే ఏమి! ఏ జాతి అయితే ఏమిటి? మనమంతా మనుషులమే!"

ప్రతాప్కి కోపం నషాళాన్ని అంటింది.

"ఆ మానవతాధర్మాన్ని మీ చక్రవర్తి అక్బర్కి బోధించు! దేశాన్ని విడిచి వెళ్ళమని చెప్పు! అహింసావాదులూ, ముముక్షువులూ అయిన హిందువులను వంచింపవద్దని చెప్పు! తడిగుడ్డలతో గొంతులు కోయవద్దని చెప్పు! ఏ జాతి అయితే ఏమిటి, ఏ మతమైతే ఏమిటి అని నీతిపన్నాలు వల్లిస్తున్నావా మాన్‌సింగ్! అయితే ఈ ప్రశ్నకు జవాబు చెప్పు! నీ మేనత్తను అక్బర్ పెండ్లిచేసుకున్నాడు! మరి ఏ మొఘల్ చక్రవర్తి అయినా తన ఆడపడుచులను ఏ హిందువుకైనా ఇచ్చి పెండ్లిచేసిన దాఖలా చూపించ గలవా?"

మాన్ సింగ్ నోట మాటరాలేదు.
"రాజా మాన్ సింగ్! ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని, చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకో! తురుష్కులను పారద్రోలే పవిత్రాశయాలు గల రసపుత్రవీరుల సరసన చేరు! మేవాడ వీరమాతల పాదాల పైబడి క్షమాపణ వేడుకో! ఆ తల్లులు నిన్ను

మన్నిస్తే అప్పుడు నీ సరసన నేను సంతోషంగా భోజనం చేస్తాను!"

"మహారాణాప్రతాప్! పశ్చాత్తాపపడేది ఎవరో కొద్దిరోజుల్లోనే నీకు తెలిసివచ్చేట్లు చేస్తాను!" అని విసవిసా నడచి వెళ్ళిపోతూ "ఈ అవమానానికి ప్రతీకారం తీర్చుకోక మానను! ఇందుకు కారకుడైన ప్రతాప్ని యుద్ధంలో జయించి, అతడి శిరస్సును ఢిల్లీకోటపై వ్రేలాడదీయకపోతే నా పేరు మాన్సింగ్ కాదు!" అని గొణిగాడు. అతడి ప్రగల్భాలకు అక్కడున్న మేవాడ్ వీరులంతా విరగబడి నవ్వుకున్నారు.

మాన్సింగ్ సంచరించిన ఉదయసాగర్ తీరంలో మట్టిని త్రవ్వి తిరగ వేశారు. గంగాజలంతో శుద్ధిగావించారు. అతడు స్పృశించిన పాత్రల్ని నదిలో పారవేశారు! ఆరోజు జూన్ 8, 1572.

★★

**బహుమతి పొందిన కవిత**



# కర చరవాణి

బుల్లి పెట్టెలో దాగి బూచాడిలా ఇరుకు ఇళ్ళల్లోకి అలవోకగా చొరబడి
విశాల హృదయాలనాక్రమించి కూకటి వేళ్ళను నాటుకున్న ఒరవడి

కొన గ్రోటిన మీటగ సువిశాల ప్రపంచాన్ని అరచేత గావించు కర-
చరవాణి
క్రయవిక్రయాల, విందు-వినోదాల సంతగా సంతసిల్లు క్రయబాణి

వికాస మార్గాముస జనులను అనంతానికే గొనుబోవు సిరిబోణి
స్వీయ చిత్రపటాలతో అలరిస్తూ, ఆటపాటలతో ఆహ్లాదపరుచు
మాయామణి

యావత్తూ తన ఆధీనమేనని స్ఫురింపచూ, పాణినే వసించు పదునైన
కరవేణి
బ్రహ్మాండమునూ అరచేతచూపు మహిమోపేతమైన చమత్కార బాణి

ప్రయాణాల మార్గదర్శిగ విరసిల్లుచునే, పెడ త్రోవల బాట వేయు దిక్సూచి
పెక్కు సమస్యలకూ పరిష్కారమిచ్చి బలము కూర్చు మార్గదర్శి

విడిపోయిన బంధాలను కలిపే పెన్నిధి,
అరమరికలులేనివి తృటిలో తుంచేయు విధి

ఆప్తుల ఆత్మీయుల అనుబంధాలెరుగని లంకెలు,
లక్షల స్నేహితులను పెంచు అంకెలు

లాంఛన ప్రాయమైన స్వార్థ పూరితమైన మానవ సంబంధాల వలయం
చిక్కుకుపోతూ కృత్రిమ పలకరింపులతో అగాధమైన త్రోవలో పయనం

నేస్తమా చరవాణి, సద్వినియోగమున ప్రగతి సోపానము,
అజాగ్రత్తన అగాధమున త్రోయు ముప్పుతో ముడిపడును!

**వాడపల్లి పూర్ణ కామేశ్వరి**

వార్తల్లో వ్యక్తి

# బర్రెలక్క



తెలంగాణలో యూట్యూబ్ ఓపెన్ చేసి స్క్రోల్ చేస్తుంటే కనిపిస్తున్న వీడియోలలో దాదాపు సగం బర్రెలక్కవే. గతంలో ఉద్యోగం లేక గేదెలు కాస్తున్నానంటూ చేసిన ఓ వీడియోతో శిరీషకు బర్రెలక్కగా పేరు స్థిరపడిపోయింది. ఇక ఈ ఎన్నికల్లో శిరీషకు విజిల్ – ఈల గుర్తు కేటాయించింది ఎలక్షన్ కమిషన్. యూట్యూబ్‌లో బర్రెలక్క అలియాస్ శిరీష ఛానల్‌కు దాదాపు 1.6 లక్షల సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. ఆ వీడియో యూట్యూబ్‌లో వైరల్ కావడంతో కర్నె శిరీష అనే ఆమె అసలు పేరు స్థానంలో బర్రెలక్క అనేది స్థిరపడిపోయింది.

ఇక యూట్యూబ్‌లోనూ ఆమె వీడియోస్ ట్రెండింగ్‌లో ఉంటున్నాయి. ఏ రాజకీయ నాయకుడికి రానన్ని వ్యూస్ వస్తున్నాయి. శిరీషకు క్రమంగా మద్దతు పెరుగుతోంది. ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లో దాదాపు లక్షమంది డౌన్‌లోడ్ చేసుకున్న అఫిడవిట్ బర్రెలక్కదే. ఎన్నికలలో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థికి న్యాయ సహాయం చేయడానికి అమెరికా నుంచి లాయర్ వచ్చారంటే అది బర్రెలక్క కోసమే.

కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవుతారా లేదా? కాంగ్రెస్ గెలిస్తే సీఎం రేవంత్ రెడ్డేనా? బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయి? లాంటి చర్చలు దాటి బర్రెలక్క గెలుస్తుందా లేదా? అనేది తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇప్పుడు అతి పెద్ద చర్చనీయాంశంగా మారిపోయింది.

గెలుపోటముల అంచనాలు, ఊహాగానాల సంగతి పక్కన పెట్టి చూస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అంటూ కొన్నాళ్లుగా వినిపిస్తున్న తెలంగాణలో బలంగా వినిపించిన పేరు బర్రెలక్క. ఆమెకు ఇల్లు లేదు, డబ్బు లేదు, పార్టీ లేదు. అన్నిటికీ మించి ఉద్యోగం లేదు. అనేక పోటీ పరీక్షలు రాసి విసిగిపోయిన నిరుద్యోగి.ఇప్పుడు రాజకీయాన్ని ఉద్యోగంగా మార్చుకోవాలని సరికొత్త ప్రయత్నం మొదలుపెట్టారు.



నాగర్‌కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన శిరీష అలియాస్ బర్రెలక్క నిరుపేద కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి మద్యానికి బానిసయ్యాడు. చిన్నప్పుడే కుటుంబాన్ని వదిలేసి వెళ్లిపోయాడు. తల్లితో కలిసి ఎన్నో కష్టాలు పడుతూ చదువుకుంది. ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేసి.. గ్రూప్–1, గ్రూప్–2 ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యింది. ఎన్నోసార్లు ప్రయత్నించిన శిరీష.. ఇక తనకు ఉద్యోగం రాదంటూ.. అందుకే నాలుగు బర్రెలు కొనుక్కుని కాస్తున్నాంటూ రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల గురించి చెబుతూ ఓ రీల్ చేసింది.

డిగ్రీ చదివినా ఉద్యోగం రాకపోవడంతో బర్రెలు (గేదెలు) కాసుకుంటున్నానంటూ సెల్ఫీ వీడియో తీసుకుని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసి వ్యూస్, కేస్ రెండూ తెచ్చుకున్న యువతి 'బర్రెలక్క'.ఆమె బర్రెల వీడియో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉందంటూ పోలీసులు అప్పట్లో కేసు పెట్టారు. ప్రభుత్వం, అధికార పార్టీయే తనపై కేసు పెట్టించిందంటూ, ఆ కేసు కారణంగా తాను ఎన్నో కష్టాలు పడ్డానని ఆమె కన్నీరుపెట్టారు.

ఇంతకాలం పరీక్షలకు ప్రిపేరవుతూ, యూట్యూబ్ వీడియోలు చేసుకుంటూ సాగిపోయిన ఆమె హఠాత్తుగా ఎన్నికల బరిలో దిగడంతో అందరి దృష్టి ఆమెపై పడింది. ప్రస్తుత ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన బర్రెలక్కకు అనూహ్య స్పందన వచ్చింది. ఆ స్పందన అనేక రకాలుగా కనిపిస్తోంది. నైతిక మద్దతు, ప్రచారంలో మద్దతు, ఆర్థిక అండ, న్యాయ సహాయం.. ఒకటేమిటి అన్నిరకాలుగా వేలాది మంది ఆమె భుజం తడుతున్నారు.

నామినేషన్ వేసినప్పటికి అంతా సాధారణంగానే ఉన్నా ఆ తరువాత

## వార్తల్లో వ్యక్తి

రోజురోజుకూ తనకు స్పందన పెరుగుతుండడంతో బర్రెలక్క కూడా తాను గెలిస్తే ఏం చేస్తానో చెప్తూ ఒక మేనిఫెస్టో విడుదల చేశారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా అసెంబ్లీలో పోరాడుతానని హామీ ఇస్తూ ఆమె ఓట్లు అడుగుతున్నారు.

చేతిలో 5 వేల నగదు, బ్యాంక్ అకౌంట్లో రూ. 1500 మాత్రమే ఉందని అఫిడవిట్లో పేర్కొనడంతో అఫిడవిట్లో ఇచ్చిన ఫోన్ నంబర్‌కు అనేక మంది గూగుల్ పే, ఫోన్ పే వంటి యాప్‌ల ద్వారా విరాళాలు పంపిస్తున్నారు.తన ఖాతాకు రూ. 6 లక్షలకు పైగా డబ్బులొచ్చాయని బర్రెలక్కే ఇటీవల ఓ యూట్యూబ్ చానల్‌తో చెప్పారు.తన రాజకీయ ప్రత్యర్థులు యూపీఐ ద్వారా తనకు పేమెంట్లు రాకుండా ఫిర్యాదులు చేసి అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

అసలు శిరీష (బర్రెలక్క) విజయం సాధిస్తుందా.. ఈమెకు ఎన్ని ఓట్లు పడి ఉంటాయని అనే చర్చ నియోజకవర్గంలో జోరుగా జరుగుతోంది. ఓ సర్వే ప్రకారం శిరీషకు దాదాపు 15వేలకు పైగా ఓట్లు రావచ్చని అంచనా వేస్తోంది. శిరీష గెలవకపోయినా గట్టి పోటీ ఇస్తుందని, ఓటర్లను ఆమె పెద్ద సంఖ్యలో ఆకర్షించుకోగలిగిందని మీడియా పేర్కొంది. ఇక ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గెలుపొందనున్నారని విశ్లేషించింది.కాని వాస్తవం చూస్తే అందుకు భిన్నంగా ఉంది , ఆమెకు కేవలం 5500 ఓట్లు మాత్రమే వచ్చాయి . .

బర్రె లక్క కోసం జే డి లక్ష్మి నారాయణ వంటి వాళ్ళు కూడా ప్రచారం చేసారు .కాని ఈ దేశం మరనంత వరకు , ఈ జనం మారనంత వరకు , డబ్బుకు వోట్లు అమ్ముడు అవుతున్నంత వరకు ,బర్రె లక్క లాంటి యువత ఎంత మంది వచ్చినా ఏమి ప్రోయోజనం ఉండదు . ఓ జే డి లక్ష్మి నారాయణ, ఓ లోక్సత్త జయప్రకాశ్ ,ఓ కోదండ రాం ..ఇలా చెప్పుకుంటూ పోతే ఈ సమాజం ఏనాడూ చదువుకున్న మేధావులను ఎన్నుకున్న సందర్భం లేదు . ఎందుకంటే ఇక్కడ చదువు కన్నా డబ్బుకే విలువ కాబట్టి . ఇలా అంటున్నందుకు చాల సిగ్గుగా ఉంది, ఎందుకంటే , ఎదో బీదవాడు వోటుకు నోటు తీసుకున్నదంటే అర్థం ఉంది ,కాని వోటు వెయ్యటానికి ఉపాధ్యాయులు కూడా డబ్బులు తీసుకుంటుంటే ఏమనాలి .

కాని యువత నిరాశ చెంద కుండా బర్రె లక్క లాగా అందరు ముందుకు వస్తే కొంతైనా మార్పు వస్తునేదని ఓ చిన్న ఆశ ?

★★★



క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

--ఈదర శ్రీనివాస రెడ్డి

ఉటీలో సుస్మిత, వేణు, ఉషతో పాటు మరొక మనిషి కూడా దిగాడు, అతను రౌడీషీటర్ శంకర్. అంబుజం వీళ్ళని ఓకంట కనిపెట్టుమని పంపించాడు. వాళ్ళు దిగిన హోటల్లోనే శంకర్ కూడా దిగి, వాళ్ళను అనుసరించ సాగాడు.
విషయం తెలియని వాళ్ళు ఎప్పట్లాగానే ఒకరి కొకరు దగ్గర దగ్గరగా మసులుకోసాగారు.

మొదట శంకరికి సుస్మిత ఎవరో, ఉష ఎవరో తెలిసిరాలేదు. రెండు రోజుల పాటు వాళ్లని అనుసరిస్తూ షూటింగ్ జరిగే చోట వాకాబు చెయ్యటంతో పూర్తి వివరాలు రాబట్ట గలిగాడు.

సుస్మిత హీరోయిన్ కాబట్టి ఆవిడకు హోటల్లో విడిగా సూట రూము ఏర్పాటు చేశారు ప్రొడక్షన్ వాళ్ళు. ఉషకు విడిగా రూమ్ ఏర్పాటు చేసినా, సుస్మిత బలవంతం మీద ఆమె రూములో నే ఉష కూడా ఉండ సాగింది.

, వేణుడ్రైవర్ కాబట్టి హోటల్ లోని డార్మెటరీలో సర్దుకోమన్నారు.

రాత్రిళ్లు మాత్రం వేణు ఎవ్వరూ చూడకుండా సుస్మిత గదిని చేరుకునేవాడు. సూట్ రూము కాబట్టి రెండు గదులు వుండటం వల్ల, ఉష తను బయట పడుకుని, వాళ్ళ ఏకాంతానికి ఎటు వంటి భంగం వాటిల్లకుండా చూసేది. రాత్రంతా సుస్మితతో కాపురం చేసి



ఏ తెల్లవారు ఝామునో డార్మెటరికి చేరుకునేవాడు వేణు .

డార్మెటరీలో మిగిలిన డ్రైవర్లు, లైట్ బాయ్స్ ఇతర హెల్పర్లకు కూడా బస ఏర్పాటు చెయ్యటంతో వేణు వాలకం మీద కాస్త అనుమానం వచ్చినా పెద్దగా ఎవరూ పట్టించు కోలేదు.

ఒకరిద్దరు మాత్రం," ఏం బాస్. ఎంటి రాత్రంత ఎక్కడో నైట డ్యూటీ చేసివస్తున్నాట్టున్నావ్' అని అడిగినా, చిన్నచిరునవ్వు తప్పించుకునే వాడు వేణు

★★★

డైరెక్టర్ అనిల్ హత్య జరిగినప్పుడు కారవాన్ శుభ్రం చేసిన వాళ్ళు ఇచ్చిన సమాచారం తో హంతకు రాలి చిత్రాన్ని గీయించే పనిలో పడ్డాడు. ఎస్.ఐ. వివేక్.

హంతకురాలు, ఉష ఒక్క టే అయి ఉంటారని ఎక్కడో ఎస్ ఐ వివేక్ మనసు చెపుతోంది.

ఒకటి రెండు సార్లు తన అనుమానం బయట పెట్టినా, ఏ ఆధారాలు లేకపోవటంతో డి .సి. పి వివేక్ అనుమానాన్ని కొట్టి పారేశాడు. దాంతో ఎలాగైనా హంతకురాలి బొమ్మ గీయించి తన అనుమానమే నిజం అని ఒప్పించాలనే పట్టు దల పెరిగిపోయింది వివేక్ కి .

నిజానికి కారవాన్ శుభ్రం చేసిన వాళ్ళు ఎవరూ స్పష్టంగా

క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

**జరిగిన కథ**

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రీలో పెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. సి సి టి వి ఫుటేజిలు పరిశీలించిన డి . సి .పి ఎదో అర్ధమయిన వాడిలా తన బృందంతో ముందుకు కదులుతాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీర వాహిని స్టూడియో కి వివేక్ వెళ్ళేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . ది.సి.పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపిందికుడా ఒక ఆడదే అని తెలుస్తుంది

**చదవండి**

హంతకురాలిని చూడ లేదు పై పెచ్చు ముఖానికి గుడ్డ కప్పుకుని ఉండటంతో వాళ్ళు ఇచ్చిన సమాచారంతో బొమ్మ అయితే గీసారు కాని, ఏ ఉపయోగం లేకుండా పోయింది.బొమ్మలో కళ్ళు తప్ప ఏది స్పష్టంగా కనపడటం లేదు.

ముఖమంతా గుడ్డ కప్పి వుండటం వల్ల కేవలం కళ్ళు మాత్రమే కనపడసాగాయి. ఉష ఫోటో ని, చిత్రకారుడు, గీసిన బొమ్మను పక్క పక్క పెట్టి, చూశాడు వివేక్. ఒక సారి రెండు ఒకటే అనిపించేవి, ఒకసారి రెండూ వేరు వేరు అనిపించేవి, ఏది తేల్చుకోలేక సందిగ్ధంలో పడి పోయాడు.

తను చేసిన ప్రయత్నం విఫలం అవ్వటంతో మరింత పట్టుదల పెరిగింది వివేక కి.

అసలు ఉష పుట్టు పూర్వాత్తరాలు మొత్తం సంపాదిస్తే కాని కేసు పరిష్కరిం చటం సాధ్యం కాదనే నిర్ణయానికి వచ్చాడు. ఆ విషయమే చెపుదామని డిసిపి గదివైపు నడవ సాగాడు వివేక్

వున్నట్టుండి మరో ఆలోచన రావటంతో, వెంటనే కంట్రోల్ రూమ్ వైపు నడిచాడు.

అక్కడ వున్న ఇన్స్ పెక్టరు తో మాట్లాడి, అంతకు ముందు బారేజ్ మీద నుండి దూకిన ఆవిడ విడియోను బయటకు తీయించాడు.

క్రైం
సీరియల్

# గర్భ శ్లోకం

వీడియోలో ఆవిడ ముఖం అంత స్పష్టంగా కనపడటం లేదు .

తన దగ్గరున్నా ఉష ఫోటో ఆర్టిస్టు గీయించిన బొమ్మ, బరాజి మీద నుంచి దూకిన ఆవిడ ముఖంతో సరిపోతుందెమోనని చూసాడు , కాని అది అంత తేలికగా అనిపించలేదు.

వివేక్ ఆలోచన అర్థమయిన వాడిలా అక్కడి ఇన్స్పెక్టర్ , ఇటివంకి మానగ్గరున్న సాఫ
'ఆ రెండు ఇటు ఇవ్వండి మా దగ్గర ఉన్న సాఫ్ట్వేర్ సహాయం తో ట్రై చేస్తామం ' అంటూ వాటిని వివేక్ దగ్గర నుండి తీసుకున్నాడు.

అరగంట పాటు ఆరెండు ఫోటోలు స్కాన్ చేసి.. ఏడియోలో నున్న మహిళ ఫోటోతో సరిపోల్చటానికి నన తంటాలు పడ్డారు అక్కడి టెక్నికల్ టీమ్కా,ని ఫలితం లేకుండా పోయింది .

''సార్' విడియోలోని ఆవిడ కళ్ళు మిగిలిన రెండు ఫోటోలలోని కళ్ళు మాత్రం కరెక్టుగా మ్యాచ్ అవుతున్నాయి.

కాని వీడియోలోని ఆవిడ ముఖం మాత్రం మ్యాచ్ కావట్లెదు " టెక్నికల్ టీం మెంబర్ జవాబిచ్చాడు

“”అంతకు ముందుకూడా ఇదే ప్రోబ్లమ్ సార్, వీడియోలోని ఆవిడ ముఖం సవ్యంగా లేదు. లేక పోతే ఈ పాటికే అన్ని స్టేషన్ లకు ఆవిడ గురించి ఆచూకి తీయమనిపంపించే వాళ్ళం

'మరి కళ్ళు మాత్రం మ్యాచ్ ఎలా మ్యాచ్ అయ్యాయి ..." సంఇహం లేవనెత్తాడు వివేక్



“ఫేస్ రికగ్నిషన్ లో ఏభాగానికి ఆ భాగం మాచింగ్ జరగు తుంది. కళ్ళు స్పష్టంగా లేక పోయిన కంటి పొడవు , వాటి బార్డర్స్, లెంగ్త్ , విడ్త్ పోల్చి చెప్పచ్చు. మిగతా వాటికి అలా కుఅరాడు . ఎందుకంటే వాటి రంగు, స్కిన్ కలర్ ఒకటే అయి ఉంటాయి కాబట్టి. అలాగే జుట్టు కుడా మ్యాచ్ అయ్యంది' అంటూ వివరంగా చెప్పుకొచ్చాడు.

'అంటే ముగ్గురూ ఒక్కరేనా?...!”

“చెప్పలేం సార్, ఏదో ఒకటి రెండు మ్యాచ్ అయినంత మాత్రాన, అవన్నీ ఒకరివేనని చెప్పటం కూడా కష్టమే.

అ జవాబుతో, మళ్లీ ఆలోచనలో పడ్డాడు వివేక్ .

★★★

'ఇలా మనం దొంగ కాపురం చేస్తున్నాం సరే. రేపు నువ్వు ప్రెగ్నెంట్ అయితే ఎలా?” సందేహం వెలి బుచ్చాడు వేణు .

“'కావ్నేళ్ళ పాటు ఆ ఆలోచనే రానీయకు వేణు . “ సున్నితంగా చెప్పింది సుస్మిత

'“అదేమిటి అలాంటావు , నీకు పిల్లల్ని కానాలని లేదా ?. ఆశ్చర్యపోతూ అడిగాడు వేణు

''పిల్లలు వద్దనటంలేదు, కావి ఇప్పుడే వద్దంటున్నా. నేను కనుక పెగ్నంట అని తెలిస్తే, మనం ఇంతకాలం పడ్డ శ్రమంత వృధా అవుతుంది. ముందు ముందు ఇండస్ట్రీలో నాకు అవకాశాలు రాకుండా పోతాయి ...” సుస్మిత మాటలు పూర్తికాక ముందే

క్రైం
సీరియల్

"అసలు నిన్ను పెళ్లి చేసుకుని పెద్ద తప్పు చేశాను..." అంటూ తన అసంతృప్తిని వెళ్ళగక్కాడు వేణు.

' ఎందుకు వేణు ప్రతి దానికి నన్ను ఇలా వేధిస్తావు. "అంటూ కన్నీళ్ళు పెట్టు కుంది సుస్మిత

" నేను కాదు, నువ్వే సవా లక్ష కండిషన్ లతో నన్ను వేధిస్తున్నావు. నిన్ను భార్యగా బయటకు చెప్పు కోకూడదు , దొంగతనంగా నీతో సంసారం చెయ్యాలి, ఇప్పుడు పిల్లలు కుడా ఆవాసం లేదు .
అలాంటప్పుడు అపలు ఈ పెళ్లి ఎందుకు మనం చేసుకుంది. నిన్న ప్రేమించిన నేరానికి, నాకు ఈ శిక్ష పడాల్సిందే "

"నేను కూడా నీకన్నా ఎక్కువగా బాధ పడతున్నా" అంటూ పెద్దగా రోదించచటం మొదలు పెట్టింది సుస్మిత

ఆ ఏడుపు విని బయట గదిలో ఉన్న ఉష తలుపు కొట్టటంతో ,తలుపు తీసి ఉష వంక కోపంగా చూసి చరచరా బయటకి నడిచాడు వేణు.

ఆవేశం తో బయటకు వెళ్లాడు కాని అక్కడే పక్కన నక్కి ఉన్న సంకర్ని చూడలేకపోయాడు వేణు .చూసి ఉంటె కథ వేరుగా

# అవి - ఇవి

మనుషులకే కాదు పశుపక్ష్యాదులకు సైతం ప్రేమ ఉంటుంది. ఈ ప్రేమకు అవి అర్థమైనవే. ఈ నేపథ్యంలో ఓ దుర్గా పూజా మండపం వద్దకు రెండు పెంపుడు శునకాలు రావడం.. అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం.. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. తొలుత కొన్ని మండపాలు ఈ కుక్కలను అనుమతించలేదని, కానీ, అక్కడ నిర్వాహకులు మాత్రం శునకాలను కూడా పెద్ద మనసుతో.


దేశవ్యాప్తంగా శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దేశంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దుర్గాపూజ మండపాలు భక్తులతో కలకలలాడాయి. ఇదే సమయంలో కొన్నిచోట్ల హృదయాలను కదిలించే దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా, మనసులను హత్తుకునే అలాంటి వీడియో ఒకటి సోషల్ మీడియాలో దర్శనమిచ్చింది. రెండు శునకాలు దుర్గా పూజా మండపానికి వచ్చిన ఆశీర్వాదం తీసుకుని.. ప్రసాదం స్వీకరించడం ఈ వీడియోలో కనిపిస్తోంది. బెంగళూరులోని ఓ ప్రాంతంలో ఏర్పాటుచేసిన మండపంలో ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. గోల్డెన్ రిట్రీవర్ జాతికి చెందిన ఆస్కార్, కర్మ అనే రెండు పెంపుడు శునకాలకు నీలం రంగు దుస్తులు వేసి దేవీ మండపానికి యజమాని తీసుకొచ్చారు. వాటికి అక్కడ పూజారి నుదిటిపై తిలకం దిద్ది.. ప్రసాదం అందించడం వీడియోలో స్పష్టంగా కనబడుతోంది. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. కుక్కలను అనుమతించాలా? వద్దా? మీరు ఏమనుకుంటున్నారు? మండపాల్లోకి చాలా మంది కుక్కలను అనుమతించలేదు.. కానీ ఇక్కడ భిన్నంగా జరిగింది.. దుర్గ తన షేర్ (సింహం)తో ఉందని ఇతర మండపాలు గ్రహిస్తారని నేను ఆశిస్తున్నాను' అని రాసుకొచ్చాడు.ఇన్‌స్టాగ్రామ్‌లో మూడు రోజుల కిందట పోస్ట్ చేసిన ఈ వీడియోకు 6 మిలియన్లకు పైగా వ్యూస్.. 5.5 లక్షల లైక్‌లు వచ్చాయి



నాలుగో కోతి

# అటెన్షన్ డెఫిసిట్ హైపరాక్టివిటీ డిజార్డర్

**ఎపిసోడ్ -4**



ఈ మధ్య ఓ సినీ హీరో సినిమా విడుదలైన ఆనందంలో, ఆ హీరో అభిమానులు, సినిమా హాల్లో పెద్ద ఎత్తున టపాకాయలు. కాల్చటంతో, ప్రేక్షకులు




భయభ్రాంతులకు గురయి ఎటు వాళ్ళు అటు పరు గెత్తారు. సమయానికి సినిమా హాలు సిబ్బంది స్పందించటంతో పెద్ద ప్రమాదమే తప్పింది లేక పోతే హాలు మొత్తం తగలబడి పెద్ద ఎత్తున ధన, ప్రాణ నష్టాలు జరిగేవి. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతునే వున్నాయి. గతంలో కూడా ఒక హీరో పుట్టిన రోజు సందర్భంగా సినిమా హాలులో టపాకాయలు కాల్చడం వల్ల హాలు పాక్షికంగా తగలబడి ఆస్తి నష్టం జరిగింది.

ఇటు వంటి సంఘటనలు జరగటానికి కారణం సినిమా హీరోల అభిమానుల అత్యుత్సాహం .సిని హీరోల మీద పిచ్చిప్రేమను పెంచుకుని, వారిని దేవుళ్ళగా కొలవటం వల్లే ఇట వంటి సంఘటనలు జరుగుతున్నవి.

ఇటు వంటి ప్రవర్తనకు కొంత వరకు కారణం హైపర్ ఆక్టివిటీ డిసార్డర్.

ఫలితం ఎలా ఉంటుందనే దాని గురించి ఆలోచించకుండా, ఉద్రేకపూరిత ప్రవర్తనతో పని చెయ్యటమే హైపర్ ఆక్టివిటీ అంటే. ఇటనంటి లక్షణాకాలు. వున్నావారు పగటి కలలు కంటారు, ఎక్కువ మాట్లాడతారు. అజాగ్రత్తగా వుంటారు, అదుపు చేయటం కష్టం, ఎక్కువసేపు సెల్ ఫోన్ లేదా టి.విలు చూడటం, సినిమాలు చూడటంతో గడిపేస్తుంటారు. వీళ్ళు ఏ విషయం మీద దృష్టి సారించలేరు. నిమిష నిమిషానికి ప్రవర్తన మారిపోతుంది. తరచుగా చేతులు కాళ్ళు కసిలిస్తూ వుంటారు. సిట్లో స్థిరంగా కూర్చలేక పోవడం. ప్రసన అడిగినప్పుడు పూర్తయ్యే లోపు సమాధానం చెప్పడం. తన

# నాలుగో కోతి





వంతువచ్చే వరకూ వుండకుండా తరచూ ఇతరుల సంభాషణల్లో చొరబడటం వంటి లక్ష్మణాలు కూడా వీరిలో మనం చూడచ్చు.

వృత్తిపరమైన, విద్యాపరమైన లేదా సామాజిక పనితీరుపై నేరుగా ప్రతికూల ప్రభావం చూపే అజాగ్రత్త యొక్క బహుళ లక్షణాలు. తరచుగా రివార్డ్‌లతో అత్యంత ఉత్తేజపరిచే పనులలో నిమగ్నమైనప్పుడు లక్షణాలు కనిపించకపోవచ్చు. లక్షణాలు సాధారణంగా క్రింది సమూహాల నుండి ఉంటాయి:
ఎక్కువగా ఉత్తేజపరిచే/ప్రతిఫలం ఇవ్వని లేదా నిరంతర ప్రయత్నం అవసరమయ్యే పనులపై దృష్టి కేంద్రీకరించడానికి ఇష్టపడతారు

పెద్దవాళ్లయ్యాక సైతం ఒక దగ్గర ఒక ఉద్యోగం చేయలేరు. చుట్టూ ఉన్న వారితో సత్సంబంధాలు కలిగి ఉండరు. ఎప్పుడూ ఆత్మన్యూనతా భావంతో ఉంటారు. మగ పిల్లలైతే సంఘ వ్యతిరేక చర్యలు చేయడం, లేకపోతే తాగుడు లాంటి దురలవాట్ల పాలవడం కూడా జరుగుతుంది.

సైకాలజిస్టులు ఏడీహెచ్‌డీ ని మూడు రకాలుగా విభజిస్తారు.

1. ఎక్కువ చంచలత – ఎక్కువ శాతం అమ్మాయిల్లో

2. హైపర్ యాక్టివ్–ఇంపల్సివ్ రకం: అబ్బాయిల్లో ఎక్కువ.

3. కంబైన్డ్ రకం: అబ్బాయిల్లోనే.

ఆడపిల్లలూ – మగపిల్లలూ అని తేడా కూడా ఏమీ లేదు. కాకపోతే కాస్త విపరీత ప్రవర్తన, దురుసుతనం వల్ల మగపిల్లల్లో ఎక్కువ శాతం సులభంగా గుర్తు పట్టవచ్చు.

ఒక వ్యక్తికి ADHD వచ్చే అవకాశాలను గురించి తెలుసుకోవడానికి.. తగ్గించడానికి మెరుగైన మార్గాలను కనుగొనే ప్రయత్నంలో శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తున్నారు. ADHDకి కారణాలు, ప్రమాద కారకాలు ఇప్పటివరకు తెలియవు. కానీ ప్రస్తుత పరిశోధన జన్యుశాస్త్రం దీనిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపింది. జన్యుశాస్త్రంతో పాటు.. శాస్త్రవేత్తలు ఇతర కారణాలు, ప్రమాద కారకాలను అధ్యయనం చేస్తున్నారు.

★ మెదడు గాయం అవడం

★ గర్భధారణ సమయంలో ఇబ్బందులు

★ గర్భధారణ సమయంలో మద్యం, పొగాకు తీసుకోవడం

★ అకాల డెలివరీ

★ తక్కువ జనన బరువు

ADHD ఎక్కువగా చక్కెర తినడం, ఎక్కువగా టెలివిజన్ చూడటం, సంతాన సాఫల్యం లేదా పేదరికం లేదా కుటుంబ గందరగోళం వంటి సామాజిక, పర్యావరణ కారకాల వల్ల ADHD వస్తుందనే వాటికి పరిశోధనలు మద్దతు ఇవ్వవు. వాస్తవానికి వీటితో సహా అనేక విషయాలు ముఖ్యంగా నిర్దిష్ట వ్యక్తులలో లక్షణాలను మరింత దిగజార్చవచ్చు. అది కాస్తా డిప్రెషన్ డిజార్డర్ కి దారి తీయ వచ్చు

నిస్సహాయత, తక్కువ ఆత్మగౌరవం లేదా అసంతృప్తి, హాబీలు లేదా సాధారణ కార్యకలాపాలపై ఆసక్తి కోల్పోవడం,అలసట నిద్ర సమస్యలు, శ్రద్ధను నిర్వహించడంలో ఇబ్బంది ఆకలిలో మార్పు,చిరాకు లేదా శత్రుత్వం ఒత్తిడికి తక్కువ సహనం మరణం యొక్క ఆలోచనలు వివరించలేని నొప్పి వంటి లక్షణాలతో బాధపడతారు .

బిహేవియర్ థెరపీ లో భాగంగా పిల్లల ప్రవర్తన మార్చడానికి ప్రయత్నిస్తారు. ఏడీహెచ్‌డీ లక్షణాలను తగ్గించుకునేలా వాళ్లకు ఏదో ఒకరకమైన బహుమతులు ఇస్తూ ప్రోత్సహించడం ఇందులో ఒక భాగం. తినే సమయంలో

అయినా, హోంవర్క్ చేసే సమయంలో అయినా తాము చెప్పినట్లు చేస్తే చిన్న చిన్న బహుమతులు ఇస్తూ మెల్లగా వాళ్ల ప్రవర్తన మార్చాలి.

అటు స్కూల్‌లో అయితే ఇలాంటి పిల్లలను టీచర్లు ప్రత్యేకంగా చూస్తూ.. వాళ్లు సాధించే చిన్న చిన్న విజయాలను కూడా మెచ్చుకోవడం, ప్రోత్సహించడంలాంటి చేయాలి. వాళ్లకు ఇష్టమైన రీతిలో చదువు నేర్పించడం కూడా ఇందులో ఒక భాగం.

★★★

# ధీర సైనికులు

ఎముకలు గడ్డ కట్టించే చలిలోనైనా
ఎర్రటి ఎండల ఇసుక ఎడారుల దారుల్లోనైనా అహర్నిశలు
మేలుకుని అనుక్షణం కంటిపై రెప్పేయక
శత్రుదాడులను నాలుగు దిక్కులా కనిపెడుతూ
అలుపెరుగక పోరాడి దేశ విద్రోహుల పనిపడతారు.

శిఖరాల మధ్య మహోన్నత శిఖరంగా భాసిల్లుతూ
అతి శీతల గాలుల్లోన తమ జీవితాలు ఎండగడుతూ
దురాక్రమణదారుల్ని తమ శౌర్యంతో వెనక్కి నెడుతూ
అవసరమైతే తమ ప్రాణాలే పణంగా పెడుతూ
మాతృభూమి సంరక్షణలో మరు భూమినే ముద్దాడతారు

మరు జన్మలోనూ తమ కన్నతల్లి లాంటి
మాతృ భూమిలోనే జన్మించాలని అభిలషిస్తారు
ఆఖరి క్షణము వరకూ పోరాడి గెలిచి
అనుకోకుండా ఊపిరాగి అసువులు బాసినా
వీరమరణ విజేతలై అమరులై అఖిలులై
అఖండ జ్యోతులై ప్రచండంగా వెలుగుతారు.

తాము కటిక చీకట్లో మౌనంగా కరిగిపోతూ
తమని కన్న జన్మభూమికి వన్నెల వెలుగులద్దుతారు
వాళ్లే మన అరివీర భయంకర సైనికులు.
దేశ సంరక్షణకై తమ పండంటి జీవితాలనే
త్యాగం చేసే పుణ్య ధనులు. జై జవాన్ జై జవాన్

**శ్రీదేవి విన్నకోట**

సెటైర్

# నెట్టింటి రామాయణం

## దేవుళ్ళ -దీక్షలు

-ఈ. సాయి అలేఖ్య

కార్తికమాసం వచ్చిందంటే చాలు మనకి రోడ్ల మీద రకరకాల రంగు డ్రస్సుల్లో రకరకాల మాలలు ధరించిన వ్యక్తులు తారసపడు తుంటారు. వీళ్ళందరూ రకరకాల దేవుళ్ళ కోసం దీక్షలు కొనసాగించే వాళ్లని వేరే చెప్పనక్కర లేదను కుంటూ. పండుగల సీజన్ పూర్తి అవగానే దీక్షల సీజన్ మొదలవ్వటం యద్రృచ్ఛికమే అయినా ఇందులో కుడా పరమార్ధం వుందంటారు పెద్దలు. పండుగల పేరు చెప్పుకుని పిండి వంటలు వండుకుని అదే పనిగా తినటం వల్ల అజీర్తి చేసే ప్రమాదం లేక పోలేదు. ఆ ప్రమాదం నుండి బయట పడేయటానికి కొన్నాళ్ల పాటు ఒక పుట మాత్రమే ఆహారం మంచిదన్నాట్టు ఈ దీక్షలు మొదలు పెట్టారంటారు .

ఓ 40రోజులపాటు దీక్షల పేరుతో కాస్త శరీరాన్ని కాస్త పెడితే అటు ఆరోగ్యానికి ఆరోగ్యం పుణ్యానికి పుణ్యం దక్కుతాయి అనటంలో ఏ సందేహం లేదు. ఈ మధ్య మా మిత్రుడొకడ ఇంట్లో భజనపెట్టుకున్నాము, రమ్మంటే



వెళ్ళా. తీరా వెళ్ళిన తరువాత, ఇంటి కింది భాగంలో అయ్యప్ప భజన జరుగుతుంటే, పైభాగంలో భవానీ భజన జరుగుతుంది, అదేమంటే మనవాడు అయ్యప్ప దీక్ష తీసుకుంటే తానేమన్నా తక్కువతిన్నానా అని వాళ్ళ ఆవిడా భవాని దీక్ష తీసు కుందట. వాళ్ళని చూసి ఎవరి పిచ్చి వాళ్ళ కానందం అనుకోవటం తప్ప చేసేదేమిలేక వేనుతిరిగాను .

'స్కూల్ పిల్లలు యూనిఫాం ధరించినట్టు దీక్షలు తీసుకున్న భక్తులందరూ యూనిఫారం ధరించటం కాస్తంత వింతగా వున్నా, బహుశా మనుసు చలించకుండా ఉండటానికి ఈ పద్దతి పీతి ఉంటారు. పాఠశాలల్లో పిల్లల మధ్య ధనిక పేద అనే తారతమ్మాలు ఉండ కుండ ఉండటానికి యుని ఫారం పెట్టారు.

బహుసా దేవుడి దగ్గర కూడా ఈ తారతమ్యాలు ఉండకూడదని భక్తులకు కూడా యునిఫాం పెట్టంటారు. అయినా మనపిచ్చి కాని ఆ దేవుడికి ఎవరే మీటో తెలియదా ? రంగు బట్టులు వేసినంత మాత్రాన మనసు లోని రంగులు మాసిపోతాయా?

నల్ల బట్టల్లో అయ్యప్ప భక్తులు

సెటైర్

# నెట్టింటి రామాయణం

దర్శనమిస్తే, ఎఱ్ర బట్టల్లో భవానీ దీక్షాపరులు,పసుపు రంగులో శివభక్తులు, ఇలా దేవుడికో రంగు డిసైడ్ చేసేశారు దైవ దూతలం అని చెప్పుకునే దళారులు. మొదట అయ్యప్పస్వామిని దర్శించుకోవటానికి మాత్రమే నలభై రోజులపాటు దీక్ష తీసుకునే వాళ్ళు. అయ్యప్ప దీక్ష కోసం నల్ల బట్టలు, మాలలు, పూజసామాగ్రి ఇలా అన్నీ కలిపి ఓ వెయ్యి,రెండు వేలు ఖర్చుపెట్టాల్సి వచ్చేది. క్రమంగా భక్తులు పెరగటంతో వ్యాపారం కూడాపెరిగింది. అయ్యప్పస్వామి దేవాలయాల దగ్గర ఈ వ్యాపారం ఎంతగా పెరిగిందంటే, ఇప్పుడు దీక్షుకుకావల్సిన బట్టలు, మాలలు, ఇరుమడి సంచి, అన్నీ ఆన్లైన్ లో అమెజాన్ లో దొరుకుతున్నాయి .



అయ్యప్ప స్వామికి ఇంత వ్యాపారం జరుగుతుంటే, మిగతా దేవుళ్ళు వూరుకుంటారా, ఒక వేళ వాళ్ళు వూరుకున్నా, వాళ్ళనే నమ్ముకున్న పూజారులు, వ్యాపారులు, దళారులు ఊరుకోరుగా? వాళ్ళ పుణ్యమా అని ఇప్పుడు ప్రతి దేవుడి పేరు మీద దీక్షలు మొదలయ్యాయి.

కేవలం కొబ్బరికాయలు, పూలు! పళ్ళు మాత్రమే అమ్మే వ్యాపారులు ఇప్పుడు బట్టల దగ్గిరనుండి మాలలు, దీక్షకు అవసరమైన సామాన్లను భక్తులకు అంటగడుతూ వాళ్ళ జేబులు గుల్ల చేస్తున్నారు. పూజారులు కూడా తామేమి తక్కువ తినలేదు అన్నట్టు రకరకాల దీక్షలను ప్రవేశపెట్టారు.

సామన్యంగా ఎవరైనా దీక్ష కొనసాగించాల్సింది మండలం అంటే 48 రోజులు కాని కొంత మంది అర్ధ మండలం, 11 రోజులు దీక్ష ఇన్స్టంట్ మాల అంటూ రక రకాల దీక్షలు మొదలు పెట్టారు. ఇన్స్టంట్ మాల అంటూ ఉదయాన్నే దీక్ష తీసుకుని, రాత్రికి దీక్ష విరమిస్తున్నారు. ఏ దేవుడు దీక్షలు తీసుకోమని చెప్పలేదు . మనసు పవిత్రంగా అట్టి పెట్టు కుంటే చాలు . కాని ఇటువంటి ఇన్స్టంట్ మాలలు ధరించటం ఆదేవుడినే కాదు , మనల్ని మనమే మోసం చేసుకోవటమే .

దేవుడి పేరుతో, దీక్షల పేరుతో జరిగే ఈ వ్యాపారం . చూసి మేమే మన్నా తక్కవ తిన్నామా అని, కొంతమంది స్వామిజీలు, బాబాలు కూడా వాళ్ళ భక్తులకు దీక్షలివ్వటం మొదలుపెట్టారు. ఒక్క షిర్డీ సాయి బాబా పేరుతోనే, సాయిశక్తి నామదీక్ష ,సాయి ప్రభాత దీక్ష అంటూ రకరకాల దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షల పేరుతోదేవుళ్ళకు స్వామిజిలకేనా దీక్షలు తీసుకునేది, మా సినిమా హీరోల పేరుతో కూడా దీక్షలు తీసుకుంటాం అని కొందరు సినీ భక్తులు ఇటీవల వాళ్ల వాక అభిమాన హీరో పేరుతో మాలలు ధరించటం మొదలు పెట్టారు. 49 రోజులపాటు తమ అభిమన హీరో పేరుతో మాల ధరించి (దేవుడి బొమ్మ బుదు సినిమా హీరో బొమ్మ వుంటుంది ), ఆ హీరోకి నచ్చిన రంగుల బట్టలు ధరించి దీక్షలు మొదలు పెట్టారు.

దేవుడికి రోజు పూజు చేసినట్లు, హీరోలకు వీళ్ళు రోజు పూజ చెయ్యటం మొదలుపెట్టారు. సినిమా హీరో లే వాళ్ళ వాళ్ళ కోరికలు, సమస్యల నుండి బయట పడటానికి దేవుడి దీక్షలు,

సెటైర్

# నెట్టింటి రామాయణం



చేస్తుంటే , ఆ దేవుడ్ని విది లేసి, హీరోలాకు పూజలు కొనసాగించటాన్ని ఏమనాలి? అమాయకత్వం అనాలా? అజ్ఞానం అనాలా?

అసలు దేవుడి పేరుతో కొనసాగే దీక్షలే అవసరమా అనుకుంటే, వ్యక్తుల పేరుతో కొనసాగే అర్థం పర్థం లేని ఇటు వంటి వాటిని పాటించటం కేవలం పిచ్చి తప్ప మరొకటి కాదు . తమ అభిమాన హీరో కటౌట్లకు పాలు పోయటం, సినిమా వందారోజులు ఆడాలని కబ్బరి కాయలు కొట్టటం, పూజలు చెయ్యటం. పూజలంటే గుర్తుకోచ్చింది, మొన్న వరల్డ్ కప్పులో మన దేశం కప్పు గెల వాలని దేశం మొత్తం పూజలు చేసింది , కాని ఫలితం లేక పోయింది .

ఇంకామన క్రీడాకారులకు ఈ దీక్షల గురించి తెలియదో ఏమో లేకపోతే ఈ పాటికే మన క్రికెట్ ప్లేయర్లు కూడా రకరకాల దీక్షలు తీసుకుని రంగురంగుల బట్టలతో బరిలోకి దిగే వాళ్ళు. ఇప్పటి దాకా మన నీలం రంగు బట్టల్లో ఆడుతూ కనిపించారు. వీళు కనుక దీక్షలు తీసుకుంటే రోహిత్ శర్మ పసుపు బట్టల్లో (వెంకన్న దీక్ష), కోహ్లి ఎర్రబట్టల్లో (భావాన్ని దీక్ష ).. ఇలా రకరకాల రంగుల్లో కనిపిస్తారేమో?

ఏమో? ఆరోజు కూడా వస్తుందేమో? మనిషి ఎప్పుడైతే తన మీద తను నమ్మకం కోల్పోతాడో , అప్పుడు దేవుడి అవసరం కనపడుతుంది, అప్పుడే దీక్షలు, పూజలు, మాలలు పుట్టు కొస్తాయి. ముఖ్యమంతు )లు, ప్రధానమంత్రులే అధికారం కోసం యాగాలు, హోమాలు చేస్తుంటే మనమెంత చెప్పండి.


ఇంక శలవ్.


## సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు ఇక నెలల పండగే . ప్రతి నెల 2 వ, 4 వ ఆదివారం జూమ్ లో సాహిత్య గోస్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒక రకంగా సుమతిరేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సమతి ఛానల్ లో(యుట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతిచందా దారులకు ముందుగా అవకాశం ఇవ్వబడును .

**కార్టూన్స్**


# నవ్వండి ప్లీజ్ !



## నవ్వటం ఒక యోగం ,

### నవ్వలేక పోవటం ఒక రోగం ,ఆ తరువాత మీ ఇష్టం





గోపాలకృష్ణ









వంటా వార్పు

# ‘క్రిస్మస్ ’ స్పెషల్ వంటకాలు

## వార్మ్ బెర్రీ క్రంబెల్..



నట్స్, సీడ్స్ వేయడం వల్ల గుండెకి మేలు చేసే డెసర్ట్ అవుతుంది. ఓవెన్ని 350 డిగ్రీల వరకూ వేడి చేయండి. టాపింగ్ కోసం కొబ్బరి నూనె, డేట్స్, అర స్పూన్ వెనిల్లా ఎక్స్ట్రాక్ట్ని ఫుడ్ ప్రాసెసర్లో వేసి పేస్ట్లా అయ్యే వరకూ బ్లెండ్ చేయండి. అప్పుడు బాదం పిండి, వాల్ నట్స్, కొబ్బరి ముక్కలు, అవిసె గింజలు అర టీ స్పూన్ దాల్చిన చెక్క వేసి ప్రాసెస్ చేయండి. ఇప్పుడు బెర్రీస్, స్టార్చ్ని ఓ గిన్నెలో వేసి బాగా కలపండి. నిమ్మరసం, మిగిలిన దాల్చిన చెక్క, వెనిల్లా ఎక్స్ట్రాక్ట్ వేసి బాగా కలపాలి. తేలిగ్గా గ్రీజ్ చేసిన బేకింగ్ డిష్లో బెర్రీ మిశ్రమాన్ని వేయండి. ఆపై టాపింగ్ను పైన చిలకరించాలి. బెర్రీలు బబుల్ అయ్యే వరకూ బేక్ చేయండి. టాపింగ్ గోల్డెన్ రంగులో సుమారు 30 నిమిషాలు బేక్ చేయండి. ఇప్పుడు కాస్తా చల్లబరచండి



## బనానా కోకోనట్ బేక్

కావలసినవి:

2 టేబుల్ స్పూన్లు (30గ్రా) వెన్న,½ టీస్పూన్ వెనిలా ఎక్స్ట్రాక్ట్,2 కప్పులు (160గ్రా) తాజా కొబ్బరి, తురిమిన ¼ కప్పు (50గ్రా) చక్కెర,½ టీస్పూన్ గ్రౌండ్ గ్రీన్ ఏలకులు ( చోటి ఎలైచి ),3 మీడియం-సైజ్ అరటిపండ్లు, సగానికి తగ్గించిన పాలు ( 120 మి.లీ. ),కుంకుమపువ్వు ( కేసర్ ) దారాలు

తయారీ:

ఓవెన్ను 200C (400F)కి వేడి చేయండి.మీడియం వేడి మీద ఒక స్కిల్లెట్లో, వెన్నని కరిగించండి. వనిల్లా మరియు కొబ్బరి జోడించండి. కుక్, గందరగోళాన్ని, తేలికగా గోధుమ వరకు.పంచదార, యాలకుల పొడి వేసి కలపాలి. వేడి నుండి తొలగించండి. బేకింగ్ డిష్లో, కొబ్బరి మిశ్రమంలో మూడింట ఒక వంతు పొరను వేయండి. అరటిపండు ముక్కల్లో సగం వేయాలి. కొబ్బరికాయలో మూడింట ఒక వంతుతో కప్పండి మరియు మిగిలిన అరటి ముక్కలను పైన వేయండి. మిగిలిన కొబ్బరికాయలో మూడింట ఒక వంతు పైన వేయండి.ఒక చిన్న గిన్నెలో, పాలు మరియు కుంకుమపువ్వు దారాలను కలపండి. దీన్ని కొబ్బరి మిశ్రమం మీద పోయాలి. బంగారు రంగు వచ్చేవరకు 10-15 నిమిషాలు కాల్చండి. వేడి వేడిగా వడ్డించండి.

చూడాల్సిన ప్రదేశం

# వాడపల్లి వేంకటేశ్వరుడు



శ్రీ మచ్ఛన్దన విగ్రహ విభవజుషాం పాపాఘవిధ్వంసకం |
ధృత్వాయం భువివేంఙ్కటేశ్వర విభుర్గౌకాపురే భాసురః
సర్వద్రోహకరాంస్తమో గుణ మయాంచ్ఛక్రాయుధే నాచిరా
దుశ్రీ కాన్విష భూరుహేణ సదృశార్ధూరీ కరోతి స్వయమ్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గల తూర్పు గోదావరి జిల్లానందు గోదావరి నది ఒడ్డున ఉన్న ఒక గ్రామం 'వాడపల్లి'. ఈ గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి ప్రసిద్ధి చెందినది, ఈ దేవస్థానాన్ని 'వాడపల్లి వెంకటేశ్వర స్వామి' దేవస్థానం అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం, చాల గొప్ప చరిత్ర కలిగి ఉంది మరియు తదనంతర కాలంలో విశాలమైన ప్రాంగణంలో అభివృద్ధి చే శారు. ఆలయం చుట్టూ ఉన్న పైకప్పు భాగాన 'గోవిందనామాలు' ముద్రించారు, ఆ నామాలు ప్రదక్షిణ చేసే భక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతి శనివారం ఆలయానం దగ్గర సుమారు అర కిలోమీటరు పొడవున మేళగా అన్ని దుకాణాలు ఏర్పాటుచేస్తారు. ఈ క్షేత్రం లో ఏడు శనివారాలు దర్శించుకొని, పదకొండు ప్రదక్షణలు చేసిన భక్తుల కోరికలు స్వామి వారు నెరవేరుస్తారని భక్తులు విశ్వసిస్తారు. కావున శనివారం రోజున భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఎర్ర చందన కొయ్యలో వెలసిన 'స్వయంభూ' క్షేత్రం 'వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి' వారి దేవస్థానం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని 'కళ్యాణ వేంకటేశ్వరుడు' అని కూడా పిలుస్తారు. స్వామి వారి 'బ్రహ్మోత్సవం' పది రోజులపాటు అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. ప్రతి రోజు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శించుకుంటారు మరియు బ్రహ్మోత్సవ సమయంలో భక్తుల తాకిడి చాలా ఎక్కువగా ఉంటుంది.
ఈ ఆలయంలో 'గోదా దేవి' కళ్యాణం నిర్వహిస్తే అవివాహితులకు వివాహం అవుతుంది అని భక్తుల ప్రగాఢ నమ్మకం.

పూర్వం ఒకసారి సనక, సనందనాది మహర్షులందరూ వైకుంఠంలోని శ్రీమన్నారాయణున్ని దర్శించుకున్నారు. ఆయనను అనేక విధములుగా స్తుతించిన తరువాత తాము వచ్చిన పనిని తెలుపారు.. కలియుగంలో ధర్మం ఒంటిపాదంలో నడుస్తోంది. ప్రజలు ఆహార విహారాలకే ప్రాధాన్యత నిస్తూ ఆచారహీనులుగా జీవిస్తూ కామక్రోధాలకు వశులై, కలి ప్రభావంతో అధర్మబద్ధ మైన జీవితం గడుపుతున్నారు. అందువలన ప్రజల్ని చక్కదిద్ది ధర్మాన్ని ఉద్ధరించే ఉపాయం సెలవిమ్మని మహర్షులు శ్రీ మహావిష్ణువును అర్థించారు.

చూడాల్సిన ప్రదేశం

# వాడపల్లి

అప్పుడు శ్రీ మహావిష్ణువు ఈ విధముగా చెప్పెను.

అధర్మం ప్రబలినప్పుడు స్వయముగా యుగ యుగమందున అవసరాలకు అనుగుణంగా వివిధ అవతారాలు ధరించితిని, కాని కలియుగము పాపభూయిష్టమై

తిరుమలలో శ్రీవారు అవతరించుట జరిగినది. తదుపరి మహర్షులు అందరూ గోదావరి పుట్టిన ప్రాంతమైన నాసికాత్రయంబకం వద్ద తపమాచరించుకుంటూ ఉన్నారు. శ్రీ స్వామివారు వారిని అనుగ్రహించి ఎర్ర చందనము అనే కొయ్యలో లక్ష్మి సహితంగా

కొంత కాలమునకు నౌకపురి ప్రజలకు గౌతమీ ప్రవాహంలో కొట్టుకు వస్తున్న చందన వృక్షం కనిపించింది.
తీరమునకు తీసుకువద్దామని వెళ్ళినంతలో అదృశ్యమై పోవడం ప్రారంభించినది. ఈ విషయమై గ్రామస్తులందరూ పండితులతో



అధర్మం ప్రభలినది. కలియుగంలో మొదటిగా తిరుమల వైకుంఠంలో ప్రత్యక్షముగా తదుపరి లక్ష్మీక్రీడాస్థానమై మానవుల యొక్క ఘోర సంసార బాధలను సాగరమున నౌకవలె దరిచేర్చునది అగు దక్షిణ గంగగా పేరుగాంచిన గౌతమీ గోదావరి తీరమున నౌక పురమనెడి (వాడపల్లి) పురమందు అవతరించి భక్తులను ఉద్ధరించెదను.
కలియుగ ప్రారంభమున

అవతరించుట జరిగినది. ఈ మహర్షులందరూ శ్రీవారిని అర్చించుకుంటూ ఉండగా శ్రీ స్వామి వారి అజ్ఞమేరకు ఒక చందన వృక్ష పేటికలో ఉంచి గౌతమీ ప్రవాహ మార్గంలో వదిలిన నేను నౌకపురి (వాడపల్లి) క్షేత్రము చేరుకుని భక్తులను అనుగ్రహిస్తాను. ఈ వృతాంతం అంతా నారదుడు పురజనులకు తెలియపరుస్తాడు.

చర్చించిన శ్రీవారి యొక్క లీల వారు ఎవరూ కనుగొనలేక పోయినారు. తిరిగి శ్రీవారే భక్తుడైన వృద్ధ బ్రాహ్మణునకు కలలో కనిపించి కలికల్మషం వల్ల మీరు నన్ను కనుగొనలేక పోతున్నారు. కనుక పురజనులందరూ వేకువనే గౌతమీ స్నానంతో పవిత్రులై మంగళవాయిద్యాలతో నౌకలో నది గర్భంలోకి వెళితే కృష్ణగరుడ వాలిన చోట నేనున్న చందన పేటిక

చూడాల్సిన ప్రదేశం

# వాడపల్లి

దొరుకుతుందని చెబుతారు. పురజనులు శ్రీ స్వామి ఆదేశాన్ని పాటించి నౌకలో నదిగర్భంలోనికి వెళ్ళగా చందన పేటిక లభించింది. దానిని తీరమునకు తీసుకు వచ్చి నిపుణుడైన శిల్పితో తెరిపించగా అందులో శంఖ, చక్ర గదాధారుడై లక్ష్మీసహితుడైన దివ్యమంగళ విగ్రహం కనిపించింది.

అంతలో అక్కడకి దేవర్షి నారదుడు విచ్చేసినారు. గతంలో మహర్షులు వైకుంఠానికి వెళ్ళి ప్రజలకు ధర్మాన్ని ఉద్ధరించడానికి ఉపాయం చూడవలసినదిగా విష్ణువును ప్రార్థించడం, విష్ణువు నౌకాపురిలో అర్చావతారంగా వెలుస్తానని చెప్పడం మొదలయిన విషయాలు నారదుడు పుర జనులకు వివరించెను. అందులకు నిదర్శనముగా శ్రీ స్వామి వారు కటి హస్తమునకు బదులుగా గదాధారుడై వెలయుట జరిగినది. తరువాత సప్త ప్రాకారాలతో దేవాలయం కట్టింపజేసినాడు." వేం" అంటే పాపములను " కట" అంటే పోగొట్టే వాడు కనుక స్వామికి " వేంకటేశ్వరుడని " నారదుడే స్వయంగా నామకరణం చేసి ప్రతిష్ఠింప చేసినాడు. వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి నిలువెత్తు రూపం చూడగానే మనస్సును ఆకట్టుకొని తిరుమలేశుని దర్శించిన అనుభూతి కలిగిస్తుంది. భారతదేశంలో అశేష భక్తజనం సందర్శించే ఆరాధ్య దేవాలయాల్లో వాడపల్లి ఒకటి. వాడపల్లి తీర్థం అనగా వాడవాడలా ఉత్సవమే. ఆబాలగోపాలానికి ఆనందమే. ప్రతియేటా చైత్రశుద్ధ ఏకాదశినాడు శ్రీ స్వామి వారి తీర్థం, కళ్యాణోత్సవము వైభవముగా జరుగుతాయి.

ప్రతి సంవత్సరం స్వామి వారి తీర్థం



దగ్గర వార్షిక వేడుకలను మార్చ్ – ఏప్రిల్ నెలల్లో చాలా ఘనంగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవం పెద్ద ఎత్తున జరుగుతుంది మరియు వేలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. వాడపల్లి, తూర్పు గోదావరి జిల్లానందు గోదావరి నది ఒడ్డున రావులపాలెంకి 10 కి. మీల దూరంలో కలదు. రావులపాలెంకు అన్ని ప్రాంతాల నుండి బస్సు సదుపాయం కలదు. ఎఱ్ర చందన కొయ్యలో వెలసిన స్వయంభూ క్షేత్రం వాడపల్లి, 'శ్రీ వెంకటేశ్వర స్వామి' వారి దేవస్థానం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని 'కళ్యాణ వేంకటేశ్వరుడు' అని కూడా పిలుస్తారు. ప్రతి శనివారం చాలా ప్రాంతాల నుండి ఇక్కడకు భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రతి శనివారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరుపబడును. ఈ క్షేత్రం 'కోనసీమ తిరుపతిగా' ప్రఖ్యాతి గాంచినది.

★★★

# ఫేక్ న్యూస్







తమ ఇమేజ్‌ని పెంచుకోవడానికో, ఎదుటి వాళ్ల పేరు ప్రతిష్టలను దెబ్బ తీయడానికో, లేదా విద్వేషాన్ని రెచ్చగొట్టడానికో ఎక్కువసార్లు తప్పుడు వార్తలను ప్రచారం చేస్తారు.

కొన్నిసార్లు అవి ఫేక్ న్యూస్ అని తెలిసినా తమ భావజాలానికి అనువుగా ఉందన్న కారణంతో కావాలని కొందరు ఆ వార్తలను ప్రచారం చేస్తారు. అలాంటి వాటిని నమ్మిన వ్యక్తులు.. తాము మోసపోవడంతో పాటు ఎదుటివాళ్లు పన్నే వలలోనూ చిక్కుకుంటారు.

ఇలాంటి వార్తల వల్ల ఇంటర్నెట్ వాతావరణం పాడవడంతో పాటు ఆన్‌లైన్ ద్వారా అందే ఉపయోగకర సమాచారాన్ని కూడా అనుమానించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఒక్కోసారి ఈ ఫేక్ న్యూస్ హత్యలకూ దారి తీస్తోంది.

ఫేక్ న్యూస్ కట్టడికి చట్టాన్ని తీసుకొచ్చిన రష్యా.చట్టం ప్రకారం 15 ఏళ్ల జైలు శిక్ష, భారీ జరిమానా. తాత్కాలికంగా రిపోర్టింగ్ నిలిపివేసిన మీడియా. ఉక్రెయిన్‌పై సైనిక దాడి కొనసాగిస్తున్న రష్యా తమ సాయుధ బలగాలపై తప్పుడు ప్రచారం చేస్తే సహించబోమని స్పష్టం చేసింది. సైన్యం గురించి అసత్య కథనాలు, వార్తలు వ్యాప్తి చేయడాన్ని క్రిమినల్ కేసుగా పరిగణిస్తూ జైలు శిక్ష విధించే చట్టాన్ని తీసుకొచ్చింది. దీనిని రష్యా పార్లమెంటు శుక్రవారం ఆమోదించగా.. అధ్యక్షుడు పుతిన్ చట్టంపై సంతకం చేశారు. ఈ నేపథ్యంలో పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు ఆ దేశం నుంచి రిపోర్టింగ్‌ను నిలిపివేశాయి. బ్రిటన్ మీడియా బీబీసీ తన సిబ్బందిని తాత్కాలికంగా రిపోర్టింగ్ నిలిపివేయాలని ఆదేశించింది.

'రష్యా శత్రు దేశాలైన అమెరికాతో పాటు దాని మిత్రదేశాలు తమ దేశాన్ని విభజించేలా సైన్యంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. తద్వారా ప్రజల్లో అసమ్మతిని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి అసత్య వార్తలు తీవ్ర పరిణామాలకు దారి తీయొచ్చు.. అందుకే ఈ తరహా వార్తలు ప్రచారం చేసేవారికి 15 సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించేలా చట్టాన్ని తీసుకువస్తున్నాం' అని రష్యన్ పార్లమెంట్ దిగువసభ ఓ ప్రకటన విడుదల చేసింది. సాయుధ దళాలను అప్రతిష్టపాలు చేసే ప్రకటనలను అణిచి వేసేందుకు ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపింది.

మన దేశం లో కూడా ఇటువంటి చట్టాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది .ఇప్పటికే డీప్ ఫేక్ వీడియో ల పై కఠినమైన చట్టం తేవాలని మన ప్రభుత్వం ఆలోచిస్తోంది . ఫేక్ న్యూస్ పేరుతో ఒకరి పరువు ప్రతిష్టలను దిగాజార్చటం ఎంత వరకు భావ్యం .

★★★

బహుమతి
పొందిన
కథ

# హారిణి

కథ

నివేదిత ఆదిత్య. తనికెళ్ల

హారిణి..

అందమైన అమ్మాయి.
తెల్లని మేని ఛాయ, గుండ్రని మొహం. ఉంగరాల జుట్టు, అమాయకపు చూపు. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండే తను అంటే ఇంట్లోనే కాదు చుట్టూ పక్కల వారికి, బంధువులకు అందరికీ ఇష్టమే. చిన్నప్పటి నుంచి ఆట పాటలు, చదువులో ముందు ఉండేది.!
"పెద్దయ్యాక ఏం అవుతావు?" అని ఎవరైనా అడిగితే..
టక్కున చెప్పే సమాధానం "కలెక్టర్ అవుతా, మా అమ్మనాన్నల కల నెరవేరుస్తా, పేదలకు సహాయం చేస్తా" అని తన ఆశయం గురించి గొప్పగా చెప్పేది.
అఖిల్, అశ్వినిల కలల పంట హారిణి. ఒక్కగానొక్క కూతురు కావడంతో, తమ ఆశలన్నీ హారిణి మీద పెట్టుకొని చాలా అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు.
హారిణి కూడా తన తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకం వమ్ము కాకుండా ఎప్పుడు ఫస్ట్ మార్కులతో క్లాసులో ముందుండేది. ఎటువంటి పోటీలో అయిన పాల్గొని, తన సత్తా చాటేది.
చూస్తుండగా రోజు మారినట్లు...
హారిణి పెరిగి పెద్దయి ఇంటర్ పూర్తి చేసింది. రాష్ట్ర స్థాయిలో రాంక్ తెచ్చుకున్న హారిణికి న్యూస్ చానెల్ ఇంటర్వ్యూలతో పాటు.. ఎన్నో ఇంజనీరింగ్ కాలేజీలు తమ వద్ద జాయిన్ అవమని అడిగాయి. హారిణి ఆశయం కలెక్టర్ కావాలని. కాబట్టి, ఆ విషయం అర్థం అయ్యేట్లు చెప్పి సున్నితంగా తిరస్కరించింది.
"మన హారిణి కలెక్టర్ అవుదాం అనుకుంటోంది కాబట్టి, మనకి దగ్గర్లోనే ఒక ఐఏఎస్ అకాడమీ కోచింగ్ డిగ్రీ కాలేజీ ఉంది. అక్కడ చదివిన వాళ్ళు చాలామంది కలెక్టర్ అయ్యారు. మీరు ఒకసారి ఆలోచించండి అఖిల్ గారు" అని చెప్పారు కాలేజీ ప్రిన్సిపాల్.
ప్రిన్సిపాల్ చెప్పిన మాటే అఖిల్ ఇంటికి వచ్చి హారిణికి, అశ్వినికి చెప్పాడు. "డీప్ ఫేక్ విదేఒల ఎంక్వైరీ చేశానురా హరి. కాలేజ్ చాలా మంచిది, అక్కడ లెక్చరర్స్ కూడా అందరూ బాగా చదువుకున్న వాళ్ళే. క్రమశిక్షణ, చదువుపరంగా మంచి పేరున్న కాలేజ్. కానీ, ఒకటే సమస్య నువ్వు మాకు దూరంగా హాస్టల్లో ఉండాలి." అన్నాడు అఖిల్.
అప్పటికి ఇల్లు, చదువు తప్ప వేరొక ప్రపంచం తెలియని హారిణి, అలా అందరికీ దూరంగా హాస్టల్లో ఉండటానికి భయపడింది. "వద్దు నాన్న నాకు మీ దగ్గర ఉంటేనే ధైర్యంగా ఉంటుంది. ఇక్కడే ఏదో కాలేజీలో జాయిన్ అయ్యి చదువుకుంటాను." అని చెప్పింది. కానీ తన ఫ్రెండ్స్, కాలేజీ లో లెక్చరర్స్ అందరూ నచ్చచెప్పడంతో ఆ కాలేజ్ లో జాయిన్ అవ్వడానికి ఒప్పుకుంది హారిణి.
అఖిల్, అశ్వినిలు ఇద్దరూ హారిణినీ కాలేజ్ హాస్టల్ లో విడిచిపెట్టి, ఎన్నో జాగ్రత్తలు చెప్పి కన్నీళ్లతో వెనుదిరిగారు.
కొత్త వాతావరణం, హాస్టల్ అంతా మొదట కొంచెం ఇబ్బంది పెట్టిన, నెమ్మదిగా అలవాటైంది హారిణికి. చక్కగా రోజు తన పని తాను చేసుకుంటూ, ఎక్కువ సమయం చదువుకి కేటాయించుకునేది. అర్థం కాని పాఠాలు అడిగి తెలుసుకునీ కాలేజీలో మంచి పేరు తెచ్చుకుంది. మొదటి సంవత్సరం పరీక్షల ముందు ఒకరోజు, కాలేజ్ నుండి

బహుమతి పొందిన కథ

# హరిణి

బయటకు వస్తుండగా సీనియర్ ఒక అబ్బాయి (పేరు గౌతమ్). ఎదురు వచ్చి, "హరిణి నువ్వు చాలా అందంగా ఉంటావు. మంచి తెలివైన దానివి అందుకే నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెప్పాడు. అందుకు హరిణి నవ్వి, "నాకు కలెక్టర్ కావడమే లక్ష్యం, ఇటువంటివి నచ్చావు" అని అర్థం అయ్యేలా చెప్పింది. కానీ గౌతమ్ వినిపించుకోకుండా ప్రతిరోజు హరిణినీ ప్రేమించమంటూ వేధించడం మొదలుపెట్టాడు. ఒకరోజు ఎక్షమ్ టెన్షన్లో ఉన్న హరిణినీ ఆపి, అందరిముందు "హరిణికి ప్రేమ పెళ్లి ఇష్టం లేదంట. అంటే డేటింగ్ ఇష్టం ఉందా..? రోజుకి ఎంత తీసుకుంటుందో?" అని ఆట పట్టించాడు. అది విని అక్కడున్నవారంతా నవ్వడంతో హరిణికి బాగా కోపం వచ్చింది. దగ్గరగా వెళ్లి గౌతమ్ చెంప చెళ్లుమనిపించి, "నీ అక్కని అడుగురా ఎంత తీసుకుంటారో చెప్తుంది. అసలు నీకు ఇలా మాటలతో చెప్తే అర్థం కాదు, ప్రిన్సిపల్ దగ్గర కంప్లైంట్ ఇస్తాను" అని కోపంగా వెళ్ళింది. "హరిణి వద్దు ప్లీజ్ , ఏదో సరదాగా ఆట పట్టించాను. ఇంకెప్పుడూ నిన్ను ఇబ్బంది పెట్టను, ప్రిన్సిపల్ కి కంప్లైంట్ ఇస్తే నన్ను ఎగ్జామ్ రాయనీయరు వన్ ఇయర్ వేస్ట్ అవుతుంది" అని బ్రతిమిలాడాడు. 'అసలే ఎగ్జామ్ కి టైం అవతోంది. అయినా కంప్లైంట్ ఇవ్వటం వల్ల విషయం పెద్దది అయ్యి తనకి ఎగ్జామ్ రాయనీయకపోతే. వన్నియర్ వేస్ట్ అవడంతో పాటు, తన లైఫ్ స్పాయిల్ అవుతుంది. తన పెద్ద వాళ్ళు చాలా బాధ పడతారు, వద్దులే' అని ఆలోచించి వదిలేసింది. కానీ గౌతమ్ అలా ఉరుకోకుండా, చివరి పరీక్ష రోజు హరిణి బయటకు వచ్చే సమయానికి, ఒక బ్లాక్ బోర్డుపై చెత్తగా బొమ్మ వేసి దానికి హరిణి అని పేరు పెట్టి, అసభ్యంగా ఏదో రాసి పెట్టాడు. అది చూసి అందరూ హరిణి రాగానే ఒక్కోమాట అంటూ నవ్వటం మొదలుపెట్టారు. మొదట ఏం జరిగిందో అర్థంకాక పోయిన తరువాత ఆ బొమ్మ చూసి విపరీతంగా కోపం వచ్చింది హరిణికి. సిగ్గుతో తల దించుకుని ఏడుస్తున్న హరిణి దగ్గరకి గౌతమ్ వచ్చి... "అన్ని సరిగ్గానే వేశాన? లేక ఏమైనా తక్కువ చేశానా? చూసి చెప్పు హరిణి" అన్నాడు. వెంటనే తన కాళ్ల చెప్పు తీసి గౌతమ్ చెంప పగల కొట్టింది. "ఇప్పుడు చెప్పు బాగానే కొట్టాన లేక తక్కువ చేశానా?" అని నేరుగా ప్రిన్సిపల్ దగ్గరికి వెళ్లి కంప్లైంట్ ఇచ్చింది. అది పెద్ద గొడవ అయింది. గౌతమ్ ప్రిన్సిపాల్ కాళ్లు పట్టుకుని బ్రతిమిలాడి, అందరి ఎదురుగా హరిణికి క్షమాపణ చెప్పాడు. "ఇంకెప్పుడు హరిణికి కనిపించను, తనని ఇబ్బంది పెట్టను" అని మాట ఇచ్చాడు. అంతటితో ఆ గొడవ సద్దుమణిగింది.

ఇచ్చిన మాట ప్రకారం గౌతమ్ తలెత్తకుండా కాలేజ్ నుండి బయటకు వెళ్ళిపోయాడు, హరిణి ఇంటికి వెళ్లే వరకు కనిపించలేదు. ఆనోట ఈనోట ఈ విషయం హరిణి తల్లిదండ్రుల దాకా వెళ్ళింది. "హరి జరిగిందేదో జరిగిపోయింది. ఇక ఆ కాలేజ్ మానేయ్ అమ్మ. ఇక్కడే ఏదో ఒక కాలేజ్ చూసి జాయిన్ అవ్వు. అనవసరమైన గొడవలు మనకెందుకు? ఆ అబ్బాయి వల్ల మళ్లీ ఏమైనా ఇబ్బంది ఎదురవుతుంది ఏమో?" అన్నారు అఖిల్. "పరవాలేదు నాన్నా, ప్రిన్సిపాల్ గారు చాలా గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. తన నుండి నాకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అయినా అక్కడ గౌతమ్ ఇబ్బంది పెట్టాడు అని భయపడి ఇక్కడికి వస్తే, ఇక్కడ మరొక అబ్బాయి ఇబ్బంది పెడితే? ఎన్ని రోజులని పారిపోతాము, ఎక్కడికని పారిపోతాము? నేను కలెక్టర్ అవ్వాలి. దానికి అన్నివిధాలా అక్కడ చదువు బాగుంది, వాతావరణం అనుకూలంగా ఉంది. లెక్చరర్స్ కూడా నాకు చాలా సహాయ పడుతున్నారు. అటువంటప్పుడు నేను మానేస్తే నా కల నెరవేరే అవకాశం లేదు కదా..?!" అని ఒప్పించింది.

@@@@

బహుమతి పొందిన కథ

# హారిణి

సెలవుల తరువాత
భయపడుతూనే కాలేజ్ కి వచ్చిన హరిణికి, గౌతమ్ వల్ల ఎటువంటి ఇబ్బంది ఎదురుకాలేదు.
మునుపటి రూమ్మేట్ స్థానంలో, హాస్టల్లో వేరే అమ్మాయి వచ్చి చేరింది. పేరు ప్రభ. నవ్వుతూ, సరదాగా అందరినీ నవ్విస్తూ, అల్లరి చేస్తూ అలాగే చదువులో ముందుంటుంది. హరిణికి కూడా ముందు రూమ్మేట్ కన్నా, ప్రభ చాలా బాగా నచ్చింది. ఇద్దరి అభిరుచులు కలవడంతో త్వరగానే స్నేహితులు అయిపోయారు.
సంవత్సర కాలం ఎలా గడిచిందో కూడా తెలియకుండా, ఒకరితో ఒకరు పోటీ పడుతూ చదువులో సహాయం చేసుకుంటూ, మంచి మార్కులతో పాస్ అయ్యారు.
అఖిల్, అశ్విని కూడా కూతురికి ఎటువంటి ఇబ్బంది లేకపోవడంతో సంతోషించారు.
"మీ అమ్మాయి చాలా తెలివైనది, కచ్చితంగా ఈ బ్యాచ్ లో తను కలెక్టర్ అవుతుంది" అని అందరూ చెప్తూ ఉంటే పొంగిపోయారు.
ఎన్ని పనులు ఉన్నా ప్రతీ వారం సమయం కేటాయించుకుని హరిణినీ చూడడానికి వచ్చేవారు.

@@@

మూడవ సంవత్సరం సిలబస్ తో పాటు, సివిల్స్ సిలబస్ కూడా ఎక్కువ చేసారు. దాంతో రాత్రి పగలు తేడా లేకుండా, రోజుకి వీలైనంత సమయం చదువుతూనే గడిపే వాళ్ళు హరిణి, ప్రభ.
ఒకరోజు హరిణి ఫోన్ కి అపరిచిత నంబర్ నుండి ఒక వీడియో వచ్చింది. ఏముందో అని ఓపెన్ చేసిన హరిణి, ఒక్కసారిగా ఫోన్ విసిరేసి వణికిపోయింది.
"ఏమైంది హరి"? అని కంగారుగా ప్రభ వచ్చి నీళ్ళు తాగించి, మంచంపై కూర్చోబెట్టి ఫోన్ తీసుకుని వచ్చింది. ఫోన్ చూసిన ప్రభ కూడా షాక్ అయింది.
"ఇటువంటి వీడియో నాకు వచ్చింది ఏంటి ప్రభ? నాకు చాలా భయంగా ఉంది" అని ఆందోళన పడుతున్న హరిణి దగ్గరికి వచ్చి..
"భయపడకు హరిణి ఏవో గూగుల్ సెర్చ్ చేస్తూ అనుకోకుండా వచ్చిన ఆప్షన్ టచ్ అయ్యి ఉంటుంది. అయినా ఇటువంటి సెక్స్ వీడియోస్, న్యూడ్ వీడియోస్ కామన్ గా వాళ్ళు అందరి నెంబర్లుకి పంపిస్తూ ఉంటారు. ఇంట్రెస్ట్ ఉన్నవాళ్ళు కనెక్ట్ అవుతారని. కాబట్టి భయపడవలసిన అవసరం ఏమీ లేదు. ఇంకోసారి వస్తే చూద్దాం సరేనా?" అని నచ్చచెప్పి మళ్లీ చదువులో పడ్డారు.
రెండు రోజుల తరువాత మళ్లీ అదే నంబర్ నుండి అలాంటి వీడియో. ఇక అది మొదలు రోజుకి ఒకటి, తరువాత రోజుకి రెండు మూడు రావటం మొదలయ్యాయి. ఇక ఇలా ఊరుకుని లాభం లేదు, ఒక నెంబర్ బ్లాక్ చేస్తే ఇంకొక నెంబర్ నుండి వీడియోస్ వస్తున్నాయి. కాబట్టి, నెట్ వర్క్ కి కంప్లైంట్ ఇచ్చింది హరిణి.
ఆ తరువాత వారం వరకు మరి అసభ్యకరమైన వీడియోలు కానీ, మెసేజ్ లు కానీ రాలేదు. హమ్మయ్య అని ఊపిరి తీసుకుని మళ్ళీ చదువు ధ్యాసలో పడ్డారు ఇద్దరు.
ఈసారి హరిణి మెయిల్ కి వీడియో వచ్చింది. మళ్లీ షాక్ అయింది, "అసలు ఎలా ఇదంతా జరుగుతోంది. ఎవరో కావాలని నన్ను ఇబ్బంది పెడుతున్నారు, నా మనసుని డివియేట్ చేస్తున్నారు." అంది హరిణి.
"నాకు అలానే అనిపిస్తోంది. కానీ, అలా ఎవరు చేస్తారు? నీకు విరోధులు కూడా ఎవరూ లేరు కదా" అంది ప్రభ.
"ఒకవేళ గౌతమ్ ఏమైనా అల్లరి పెడుతున్నాడు ఏమో?" అని అనుమానం వచ్చింది. అయినా తెలియకుండా ఒకరి తప్పుపట్టడం మంచిది కాదు. ఆ సంఘటన జరిగిన తరువాత తను నాకు కనీసం కనిపించడం కూడా మానేశాడు. "ఏం చేయాలి ప్రభ? నాకు మతిపోతోంది. పోలీస్ కంప్లైంట్ ఇద్దామా?" అంది హరిణి.
"ఎందుకు హరిణి, లేనిపోని ఆలోచన చేసి ప్రాబ్లం పెద్దది చేసుకుంటున్నావ్. నీ ఫోన్ ఎవరో హాక్ చేసినట్లు ఉన్నారు. వాళ్ల

బహుమతి పొందిన కథ

# హరిణి

అవసరాలకి ఒక్కోసారి ఇలా మన ఫోన్ వాడుకుంటారు కొందరు. మా స్నేహితురాలికి ఒకసారి ఇలానే జరిగింది. వెంటనే మాకు తెలిసిన ఒక ఒక సాఫ్ట్ వేర్ అన్నయ్య ఉన్నాడు. తన దగ్గరికి తీసుకుని వెళ్ళాము. రెండు గంటల్లో అన్నయ్య మొత్తం ఫోన్ ఫార్మేట్ చేసి, తన డీటెయిల్స్ అన్నీ చేంజ్ చేసి ఇచ్చాడు. తను ఫోన్ నెంబర్ మార్చి వేరే సిమ్ వేసుకుంది. అంతటితో తనకి సమస్య తీరిపోయింది." అంది ప్రభ.

"నిజమా ప్రభ, అయితే పోలీస్ కంప్లెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదా?" అన్న హరిణితో

"అసలు లేదు. ఉండు ఇప్పుడే అన్నయ్య తో మాట్లాడతాను" అని ఫోన్ చేసి మాట్లాడింది. "నీ ప్రాబ్లెమ్ సాల్వ్. ఎల్లుండి ఆదివారం రమ్మన్నారు అన్నయ్య. అడ్రస్ చెప్తా వెళ్లి రా."అంది ప్రభ ఒదార్పుగా.

"నాకు చాలా భయంగా ఉంది ప్రభ. ఒక్కదాన్నే వెళ్ళలేను. నువ్వు రావొచ్చు కదా..?" అంది హరిణి కంగారుగా.

"పరీక్షలు దగ్గర పడ్డాయి. నేను బయట తిరిగి మార్కులు తక్కువ వచ్చాయి అంటే నాన్న చంపేస్తారు హరి." అంది ప్రభ.

"సరే అయితే నాన్నకి ఫోన్ చేసి రమ్మంట. అలా అయితే మేము ఇద్దరం కలిసి వెళ్లొచ్చు." అని ఫోన్ తీసింది హరిణి.

"సరిపోయింది ఇటువంటి విషయాలు ఎవరైనా పెద్ద వాళ్ళకి చెప్తారా. టెక్నాలజీ అంతగా తెలియదు వాళ్ళకి. కాబట్టి అది ఏదో పెద్ద విషయంగా చూసి గోటితో పోయే సమస్యని గొడ్డలి దాకా తెస్తారు." అంది ప్రభ.

"మరి ఎలా? నువ్వే నాతో రావా ప్లీజ్ ప్రభ. ఈ సమస్య పరిష్కారం అయితే కానీ నేను చదువు మీద దృష్టి పెట్టలేకపోతున్నాను." అంది హరిణి .

"సరే హరి అంతలా బ్రతిమిలాడకు. ఇద్దరం కలిసి వెళ్దాం." అని ఓదార్చింది ప్రభ.

@@@@@@@@

"చూసావా ఒక్క పూటలో ప్రాబ్లం సాల్వ్ ఐపోయింది. దీనికోసం అంత టెన్షన్ పడ్డావు. ఇక పరీక్షలకి పది రోజులే ఉంది. ఇంకేమి ఆలోచించకుండా ఇక్కడి నుండి కాన్సెంట్రేషన్ అంత చదువు మీద పెట్టు." అంది ప్రభ.

ఇక అన్ని విషయాలు మర్చిపోయి, పూర్తిగా చదువు మీద దృష్టి పెట్టి పరీక్షలకు సిద్ధం అవుతోంది హరిణి. పరీక్షలకి ఐదు రోజులు ఉందనగా, హాస్టల్ వార్డెన్ నుండి పిలుపు రావడంతో ఏం జరిగిందో అని కంగారు పడుతూ వెళ్ళింది హరిణి.

"హరిణి నువ్వు చాలా మంచి అమ్మాయివి. చదువులో ముందుంటావు. ఎవరితో సంబంధం పెట్టుకోకుండా నీ పని నువ్వు చేసుకుంటావు. అలాగే నీ అలవాట్లు కూడా మంచివి అనుకున్నాను. కానీ నువ్వు కూడా ఇలా ప్రవర్తిస్తావు అని నేను అనుకోలేదు" అన్నారు వార్డెన్.

"అసలు మీరు మాట్లాడుతున్నది, ఏంటో నాకు అర్థం కాలేదు మేడం. నేను ఏం తప్పు చేశాను." అంది హరిణి అయోమయంగా.

"నీ అలవాట్లు బాగాలేవని, నీ ప్రవర్తన వలన తన చదువు పాడవుతోందని, ఎగ్జామ్స్ కి ప్రిపేర్ కాలేకపోతున్నా అని కంప్లైంట్ ఇచ్చింది ప్రభ." అన్న వార్డెన్ మాటలకి ఆశ్చర్యపోయింది హరిణి.

"మీరు చెప్తున్నది నిజమా, ప్రభ నామీద కంప్లైంట్ చేసిందా. నమ్మలేకపోతున్నాను మేడం."

"నేను నమ్మలేదు హరిణి. అందుకే నిన్ను రమ్మనమని పర్సనల్గా మాట్లాడుతున్నాను. లేకపోతే ఈ విషయం ఇప్పటికే మీ పేరెంట్స్ దాకా వెళ్ళి ఉండేది." అన్నారు వార్డెన్.

"నేను ఇప్పుడే ప్రభతో మాట్లాడుతాను మేడం. తనకి ఇబ్బంది కలిగించేలా అసలు నేను ఏం తప్పుగా ప్రవర్తించాను అని అడుగుతాను." అంది హరిణి.

"వెళ్లాల్సిన అవసరం లేదు, తను కూడా ఇక్కడే ఉంది." అన్నారు వార్డెన్.

ప్రభ రాగానే పరిగెత్తుకుంటూ వెళ్లి, చూడు ప్రభ మేడం ఏదేదో మాట్లాడుతున్నారు. నాకు ఏమీ అర్థం కావడం లేదు. ఈ రెండు సంవత్సరాల్లో నేను ఏరోజైనా

బహుమతి పొందిన కథ

# హరిణి

నీతో తప్పుగా ప్రవర్తించేనా? ఒక్క మాట అయిన అన్నాన" అని అంది కన్నీరు నిండిన గద్గద స్వరంతో.
"ఇన్ని రోజులు మన స్నేహం వల్ల నేను నిన్ను ఏమీ అనలేక పోతున్నాను హరిణి. కానీ, ఒక్కటి మాత్రం నిజం మనలాంటి స్టూడెంట్స్ ఇలా ఉండకూడదు." అని హరిణి ఫోన్ మేడం చేతికి ఇచ్చింది ప్రభ.
అందులో ప్రభ చూపించిన వీడియోలు చూసి, మేడం సిగ్గుతో తల దించుకున్నారు. ఏం జరిగిందో అర్థం కాక హరిణి వెళ్లి ఫోన్ చూసింది. తనకి అప్పటి వరకు రకరకాల నంబర్లతో వచ్చిన వీడియోస్ అన్నీ అందులో ఉన్నాయి.
అంతేకాకుండా తను ఎవరితోనో అసభ్యంగా ఉన్న పిక్స్ ఉన్నాయి. తన కళ్ళని తనే నమ్మలేక పోయింది.
"ఏంటిది హరిణి? నువ్వు ఇలాటి పనులు చేస్తున్నావా? ఛా... నిన్ను చూస్తేనే చాలా అసహ్యం వేస్తోంది. ఎవరికైనా ఈ విషయం తెలిస్తే? మీ అమ్మ నాన్నల గురుంచి అయిన ఆలోచించాలి కదా?" అని హరిణి చెప్పేది వినకుండా వెళ్ళిపోయారు వార్డెన్.
హరిణి పరిస్థితి చూసి నవ్వుకుంటూ వెళ్ళిపోయింది ప్రభ. అక్కడ జరిగిన గొడవ విని హాస్టల్లో అమ్మాయిలంతా బయట నిలబడి హరిణినీ వింతగా చూడటం మొదలు పెట్టారు.
అంటే ప్రభనే ఏదో చేసింది అని అర్థం అయింది హరిణికి. వెళ్లి నిలదీసింది. "నన్ను ఇంతలా నమ్మించి ఎందుకు మోసం చేశావని" ఏడ్చింది.
"క్షమించు హరిణి. నేను చేసింది మోసం కాదు, నీ తప్పుకి శిక్ష వేశాను అంతే" అని నవ్వింది ప్రభ. ఏమి అర్థం కానట్లు చూస్తున్న హరిణి చెంప మీద వేళ్ళతో నెమ్మదిగా మొత్తుతూ... "అర్థం కాలేదు కదా? ఒక అబ్బాయి నిన్ను ప్రేమిస్తున్నాను అంటే, ఇలాంటివి ఏమి ఇష్టం లేదు అని మొహం మీద చెప్పావు. కోపానికి తను ఏదో ఒక మాట అంటే మెల్లిగా నచ్చచెప్పకుండా నలుగురిలో చెంప పగలగొట్టి వెళ్ళావు. సరదాగా కామెంట్ చేస్తే ప్రిన్సిపాల్ సర్ దగ్గరికి తీసుకుని వెళ్లి, మళ్ళీ కాలేజీలో అడుగుపెట్టిన అవకాశం లేకుండా అవమానపరిచి, వందమంది స్టూడెంట్స్ మధ్యలో కాళ్ళు పట్టుకునేలా చేసావు. మర్చిపోయావా? నువ్వు చేసిన అవమానంతో కలెక్టర్ కావాల్సిన అన్నయ్య, అవమాన భారంతో క్రుంగిపోయాడు. కాలేజీకి రావాలంటేనే కంగారు పడిపోయాడు. విషయం తెలుసుకున్న మా అమ్మానాన్న అన్నయ్యని ఇంటికి దూరం చేసేశారు.
ఏ పెళ్లి కోసం అయితే నన్ను చదువు మానిపించేద్దామనుకున్నారు, ఆ పెళ్లి నీ విషయం తెలియడం వల్ల పెటాకులైంది. నా జీవితం రోడ్డున పడింది. ఆ తప్పుకి శిక్ష, తన రక్తం పంచుకు పుట్టిన చెల్లెలుగా నేను నీకు వేసాను. కనీస మర్యాద తెలియని కుటుంబంతో మాకు సంబంధం వద్దు, అని పెళ్ళికొడుకు వెళ్ళిపోతుంటే, నేను అనుభవించిన క్షోభ నువ్వు అనుభవించాలి." అంటూ కసిగా నవ్వింది ప్రభ.
"ఏంటి ప్రభ నువ్వు మాట్లాడేది? అంటే నువ్వు గౌతమ్ చెల్లెలివా?"
"అబ్బో బాగానే గుర్తు పెట్టావే. నీలా మంచితనం నటిస్తూనే, మోసం చేయాలని ఇన్ని రోజులు ఇష్టం లేకపోయినా నీతో నవ్వుతూ గడిపాను."
"అదేంటి ప్రభ అలా అంటావు? మీ అన్నయ్య ఎంత అసభ్యంగా ప్రవర్తించాడు నీకు తెలియదా? ఒక అమ్మాయి అయ్యుండి నన్ను సపోర్ట్ చేయకుండా, తనని వెనకేసుకుని వచ్చి నన్ను మోసం చేశావు. ఇది నీకు న్యాయమేనా.?"
"నువ్వు కూడా న్యాయం గురించి మాట్లాడుతున్నావా? సంవత్సరకాలం పాటు నీ వెనకాతల పిచ్చివాడిలా తిరుగుతున్న పట్టించుకోకుండా ఫోజ్ కొట్టావు. నీకు ఇష్టం లేకపోతే అప్పుడే చెప్పి ఉండొచ్చు కదా? అలా చేయలేదు. అంటే నీ అందానికి విలువ పెరగాలి. అంటే నీ వెనకాతల ఒక మనిషి తిరగాలన్నమాట. కానీ, తను మాత్రం ప్రేమించానంటే

బహుమతి పొందిన కథ

# హారిణి

ఒప్పుకోవడానికి నీ అహం అడ్డు వచ్చింది. నువ్వు తనని అంత బాధ పెట్టావు. కాబట్టి ఒక మాట అన్నాడు, అది కూడా భరించలేకపోయావు. ఏం కాలేజ్ అంటే సీనియర్స్ ర్యాగింగ్ చేయరా? చూసీచూడనట్లు పోవాలి.
కానీ నువ్వు అంత చిన్న విషయాన్ని కావాలని పెద్దది చేసి నీ ఇమేజ్ కాలేజీలో పెంచుకోవాలి అని తాపత్రయ పడ్డావు. నీవల్ల నేను, నా కుటుంబం ఎంత నష్టపోయామో అంతకి అంత నీకు చూపిస్తాను. ఇప్పుడు ఏం జరిగింది. ఇది కేవలం మొదలు, నీ పరీక్షలు ముగిసేలోగా నీ జీవితం ముగిసిపోతుంది. మనం చెయ్యని తప్పుకు శిక్ష అనుభవిస్తే ఎలా ఉంటుందో తమరికి తెలియాలి కదా. నీవి రకరకాల వీడియోలు బయటకు వస్తాయి.
ఈ రాత్రి గడిస్తే సూర్యుడు వస్తాడు, నీ జీవితాన్ని చీకటి మయం చేస్తాడు. ఏ అందం, చదువు చూసుకుని మిడిసిపడ్డావో... ఆ రెండు నిన్ను చూసి వెక్కిరిస్తాయి. గుడ్ బాయ్" అని చెప్పి బయటకు వెళ్ళిపోయింది ప్రభ.
తను ప్రాణానికన్నా ఎక్కువగా నమ్మిన ప్రభ, తనని మోసం చేసిందంటే నమ్మలేకపోయింది హారిణి. తన తప్పు ఏమీ లేని విషయానికి తను శిక్ష అనుభవించాల్సి వస్తే, ఏం చేయాలో అర్థం కాక సతమతమైంది. 'నేను ఏ తప్పు చేయలేదు నన్ను ఎందుకు ఏడిపిస్తున్నారు?' అని గొంతు పగిలేలా అరవాలి అనిపిస్తోంది. కానీ నమ్మటానికి ఎవరు సిద్ధంగా లేరని అర్థమైంది. ఇప్పుడు కేవలం హాస్టల్లోనే తెలిసింది, తెల్లవారితే కాలేజ్ లో. ఆ తరువాత ప్రపంచమంతా తెలుస్తుంది ఎలా జీవించాలి?" అన్న ఆలోచనతో భయపడిపోయింది.

@@@@

"చెప్పినా వినకుండా ఏంటండీ ఇది చిన్నపిల్లాడిలా? ఎలాగో రెండు రోజుల్లో హారిణి పరీక్షలు మొదలయ్యే రోజుకి వెళ్దాం అనుకున్నాం కదా.?" అంది అశ్విని.
"ఏమో అశ్విని. ఇప్పుడు హారితో మాట్లాడితే ఏదో దిగులుగా ఉంది అని అర్థం అవుతోంది. పరీక్షల ముందు తను ఏమైనా ఇబ్బంది పడుతుందో ఏమో? ఆఫీస్ పని వల్ల కిందటి వారం కూడా వెళ్లి చూడలేదు కదా? ఒకసారి చూడకపోతే నా మనసు ఒప్పుకోవడం లేదు. కచ్చితంగా తను మానసికంగా ఏదో ఆందోళనలో ఉంది అనిపిస్తోంది. ఇటువంటి సమయంలో తల్లిదండ్రులుగా మనం తనకు భరోసా ఇవ్వాలి, అందుకే నేను బయలుదేరి వెళ్ళాలి అనుకుంటున్నాను."
"సరే అఖిల్ నేను కూడా మీతో వస్తాను. నాకు కూడా నా చిట్టి తల్లిని చూడాలి అని చాలా ఆరాటంగా ఉంది." అని వెంటనే బయలుదేరి ఇద్దరూ ఆ రాత్రికి బస్ ఎక్కారు.
ఉదయాన్నే హాస్టల్ కి వెళ్ళేసరికి, రక్తపు మడుగులో పడి ఉన్న కూతురిని చూసి గుండెలు పగిలేలా ఏడుస్తూ కుప్పకూలిపోయారు అఖిల్, అశ్వినిలు. హాస్టల్ లో ఉన్న అమ్మాయిలు అంతా తలా ఒక మాట అంటూ ఉంటే. నిజమో, అబద్ధమో అసలు ఏం జరిగిందో అర్థంకాని పరిస్థితిలో, ప్రాణం లేని జీవుల్లా ఏడుస్తూ ఉండిపోయారు. వార్డెన్ వాళ్ళిద్దర్నీ ఓదారుస్తూ... తనకు తెలిసిన, ఆ ముందు రోజు హాస్టల్ లో జరిగిన విషయమంతా వివరంగా చెప్పింది.
చేసేది లేక, తన కూతురు ఏ తప్పు చేయలేదు అని తెలిసినా, అందరూ అనే మాటలు తట్టుకుంటూ కన్నీటితో వీడ్కోలు చెప్పారు హారిణికి.

★★★

"హారిణి లేకుండా నాలుగు రోజులైన, నేను ఇంకా బ్రతికి ఉన్నానంటే నమ్మలేకపోతున్నాను. నా కూతురు లేని జీవితం నాకు వద్దు అనిపిస్తోంది. అందుకే నేను కూడా నా కూతురు దగ్గరికి వెళ్ళిపోదాం అనుకుంటున్నాను అశ్విని" అన్న అఖిల్ మాటలకి, "అంటే, నన్ను ఒంటరిని చేసి మీరు కూడా వెళ్ళిపోదాం అనుకుంటున్నారా? నా కూతురు లేని లోకంలో నేను మాత్రం ఎలా బ్రతికుంటాననుకున్నారు? అసలు

బహుమతి పొందిన కథ

# హరిణి

ఆ రోజే తనకి తోడుగా వెళ్ళిపోదాం అనుకున్నా, కానీ ఏదో ఒక రోజు మీరు ఈమాట అంటారని తెలుసు. అప్పుడు ఇద్దరం కలిసి వెళ్లొచ్చు అని ఎదురు చూస్తున్నాను" అని అప్పటికే తాను సిద్ధం చేసి ఉంచిన పాయిజన్ బాటిల్ చూపించింది అశ్విని.

ఇద్దరూ చనిపోవడానికి సిద్ధం అయ్యేసరికి కాలింగ్ బెల్ మోగింది.

"గంట తర్వాత మనకి ఈ ప్రపంచంతోనే పని లేదు. ఇక ఎవరు వస్తే మనకు ఏంటి? ముందు కానీయండి" అంది అశ్విని.

"లేదు అశ్విని, ఇప్పుడు తలుపు తీయకపోతే వచ్చినవాళ్లకు అనుమానం వస్తుంది. ఎవరు వచ్చారో చూసి త్వరగా పంపించి రా."

పోస్ట్ మన్ వచ్చి, ఏదో లెటర్ ఇచ్చి వెళ్ళిపోయాడు. అడ్రస్ చూసేసరికి ఆ లెటర్ హరి దగ్గర నుండి వచ్చింది. వెంటనే కంగారుగా వెళ్లి అఖిల్కి చూపించింది అశ్విని.

@@@@

నా ప్రాణానికి ప్రాణమైన అమ్మానాన్నలకు....

కలెక్టరుగా ఇంటికి వస్తుంది అని ఎదురు చూస్తున్నా కన్నవాళ్ళకి, కన్నీటితో రాస్తున్న వీడ్కోలు లేఖ.

నా ఆత్మహత్యకి కారణం నేనే. కానీ, అందరూ అనుకుంటున్నట్టు నేను ఏ తప్పు చేయలేదు నాన్నా. నా మీద పగ బట్టి, నన్ను ఒక కేరక్టర్ లేని మనిషిగా సృష్టించారు. నాకు తెలియకుండానే నా మొబైల్ హ్యాక్ చేసి, లేనిపోని వీడియోలన్నీ పెట్టి నేను భయపడేలా చేసి, నా అంతట నేనుగా ఉచ్చులో బిగుసుకునేలా ప్లాన్ చేశారు.

ఒక అమ్మాయి గా ఉండి, తన అన్నయ్య చేసిన పని ఏంటో తెలుసుకోకుండా, నాపై పగ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాది ప్రభ. అందుకు తనపై జాలి పడాలో లేక అసహ్య పడాలో అర్థం కాలేదు. అన్నీ మీకు చెప్పుకునే నేను, ఈ విషయాన్ని దాచిపెట్టి ఎంత పెద్ద తప్పు చేశానో, మోసపోతే గాని తెలియలేదు నాన్న.

ఆ గౌతమ్ తన చెల్లితో కలిసి నన్ను ట్రాప్ చేశాడు. నాకు తెలియకుండానే నా వీడియోలు తీసి అందరి ముందు తప్పుడు మనిషిగా సృష్టించారు.

గొంతు విప్పి చెబ్దాము అన్న, నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరు. నా చుట్టూ ఉన్న వాళ్ళు నన్ను చూస్తున్న చూపులు భరించలేకపోతున్నాను.

తెల్లవారితే లోకమంతా కాకుల్లా పొడుచుకు తింటుంటే, ఏం సమాధానం చెప్పాలో అర్థం కావటం లేదు. కొన్ని రోజుల్లో కలెక్టర్ గా తిరిగి వస్తుంది అని ఎదురు చూస్తున్న మీకు, క్యారెక్టర్ లేని కూతురుగా ఎదురు పడటం నావల్ల కావడం లేదు.

నా అందాన్ని, నా వ్యక్తిత్వాన్ని అమ్మకానికి పెడుతున్నారు. రేటు ఎంత అని అడిగే వాళ్లకి నేను సమాధానం చెప్పలేను నాన్న. మీరు చిన్నప్పటినుండి నాలో నింపిన ధైర్యం కూడగట్టుకుని సమాజం అడిగే ప్రశ్నలకి సమాధానం చెప్పలేను. అందుకే ఓడిపోయి ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోతున్నాను.

మీ మాట విని ఆ రోజే, మీ దగ్గరలో ఉన్న కాలేజీలో చేరి ఉంటే. కలెక్టర్ ని కాకపోయినా కనీసం మీ కన్న కూతురిలా అయినా మిగిలి ఉండేదాన్ని. కాదు అని సొంత నిర్ణయం తీసుకున్నందుకు, క్యారెక్టర్ లేని మనిషిగా జీవితానికి ముగింపు పలుకుతున్నాను. లోకమంతా నన్ను ఏం అనుకున్నా నాకు పరవాలేదు.

కానీ, నా గెలుపు కోసం అహర్నిశలు ఆరాటపడే నా తల్లిదండ్రులు మాత్రం నన్ను తప్పుగా ఊహించుకోకూడదు. అందుకే ఈ ఉత్తరం రాసి లెటర్ బాక్స్ లో వేశాను. ఇది మీకు చేరే సమయానికి నేను ఎవరికీ అందనంత దూరంలో ఉంటాను. కానీ, ఎప్పటికీ నన్ను మీ మనసులో పదిలంగా ఉంచుకుంటారు కదూ.

ఇట్లు,
మీ ముద్దుల కూతురు హరిణి.

★★★

బహుమతి పొందిన కథ

# హరిణి

ఆ ఉత్తరం చదివి గుండెలవిసేలా ఏడ్చారు ఇద్దరూ. వెంటనే కళ్ళు తుడుచుకుని, ముందు లేవండి అంది. "ఏమైంది అశ్విని?"
"వెంటనే నా కూతురు చావుకు కారణం అయిన వాళ్ళ మీద పోలీస్ కంప్లైంట్ ఇచ్చి, వాళ్ళిద్దరికి కోర్టులో శిక్ష వేయించాలి."
"ఏమంటున్నావ్ అశ్విని, మన కంటి పాప అయిన హరిణి మనకు దూరం అయింది. ఇక కోర్టులు, కేసులు అంటూ ఎందుకు.?"
"అంటే తప్పు చేసిన వాళ్ళు సంతోషంగా తిరగాలి. ఏ తప్పు చేయని మన కూతురు మాత్రం మనకు దూరం కావాలా.?"
"ఆవేశ పడకు అశ్విని, నా కూతురు చావుకి కారణమైన వాళ్ళని చంపేయాలి అన్నంత కసి, కోపం నాకు ఉన్నాయి. కానీ, ఇప్పుడు మనం ఆలోచించాల్సింది కోర్టులు, కేసులు గురించి కాదు. నిజానికి దాని వల్ల మనకి నష్టమే తప్ప జరిగే లాభం ఏమీ లేదు."
"అంటే... జరిగిందేదో జరిగిపోయింది, అన్నీ మర్చిపోయి సంతోషంగా ఉండమంటున్నార? మీ కూతురు మీద మీకు ఉన్న అభిమానం ఇదే అన్నమాట? నేనే వెళ్తాను, వాళ్ళకి తగిన శిక్ష వేయిస్తాను."
"ఆగు అశ్విని, నిన్నటి వరకు ఇది నీ కూతురు సమస్య, ఇప్పుడు ఇది ఒక ఆడపిల్ల సమస్య. ఇప్పుడు ఆవేశపడి కోర్టు చుట్టూ, లాయరు చుట్టూ తిరగటం వల్ల ప్రయోజనం లేదు. మనం ఇప్పుడు చేయాల్సింది, ఇంకే అమ్మాయి హరిణిలా కాకుండా చూడటం."
వెంటనే తల పైకెత్తి ,అఖిల్ వైపు చూసింది అశ్విని.
"అవును అశ్విని ఇప్పుడు మనం కేసు పెట్టిన, సాక్ష్యం చెప్పటానికి మన కూతురు లేదు. బతికి ఉన్న ఆడపిల్ల మోసపోతేనే పట్టించుకోని ఈ సమాజం, మన పిల్ల చనిపోయాక నమ్ముతుందా? ఆలోచించు. మన హరి ఈ పరిస్థితి ఎదుర్కోలేక మనకి దూరం అయింది. ఇంకా తన పరువును పది మంది మధ్యలో పెట్టడం ఎంత వరకు సమంజసం? మోసం చేసిన వాళ్ళు తెలివిగా ఆలోచిస్తారు. తప్పించుకుందాము అని చూస్తారు. అందుకు అకారణంగా మన హరి మీద చేయని తప్పులు నెడతారు."
"అయితే మనం ఏమి చేయలేమా.
ఎందుకు చేయలేము అశ్విని? మనకు చేతనైనంత వరకు మనకి తెలిసి ఏ ఆడపిల్ల ఇంకో హరిణి కాకుండా కాపాడుదాం. చనిపోదాము అనుకున్న సమయానికి ఈ ఉత్తరం వచ్చింది అంటే... ఖచ్చితంగా మన వలన ఏదో ఒక మంచి పని జరగాలి అనే కదా? అందుకే సహాయం కోసం ఎదురు చూస్తున్న ఎందరో హరిణిలుకి మనము ఆశ్రయం ఇచ్చి కాపాడదాం." అన్నాడు అఖిల్.
అవును అన్నట్లు తల ఊపుతూ అఖిల్ ఒడిలో తలపెట్టి ఏడ్చింది అశ్విని.
అశ్వినిని ఒదారిస్తూ.. 'నన్ను క్షమించు నీకు నిజం చెప్పలేక ఆగిపోతున్నాను. ఈ ఉత్తరం రావటానికి ముందు నేను అనుమానం వచ్చి గౌతమ్ దగ్గరికి వెళ్లి కలిసాను. వాడి మాటలు, ప్రవర్తన అన్ని చాలా ముందుచూపుతో ఉన్నాయి. దుష్టులకు దుర్బుద్ధి ఎక్కువ అన్నట్లు కన్న కూతుర్ని చూడకూడని పరిస్థితిలో వీడియోలు తయారు చేసి నా ముందు పెట్టాడు. ముందుగానే లాయర్ తో మాట్లాడి పెట్టుకున్నాడు. నా ఒక్క హరిణి కాదు... వాడి వలన నరకం అనుభవించిన అమ్మాయిలు ఎందరో ఉన్నారు అని అర్థం అయింది. అటువంటి వాడిని చంపిన పాపమే అని అనిపించింది. అందుకే మాటువేసి, వాడిని పట్టుకుని మనుషులు ఉండే అవకాశం లేని చోట కాళ్లు, చేతులు కట్టి... నోటిలో గుడ్డలు కుక్కి పడేసాను.
ఈ పాటికి ఏదో ఒక జంతువుకి ఆహారంగా అయ్యుంటాడు. ఈ శిక్ష చాలదా ఆ ప్రభ జీవితాంతం తన అన్నయ్య ఏమయ్యాడు తెలియక కృంగి కృశించి పోవడానికి' అని మనసులో అనుకొని కన్నీటిని దిగమింగుకున్నాడు.

@@

హరిణి పేరు మీద ఆడపిల్లల

**బహుమతి పొందిన కథ**

# హరిణి

సమస్యలు పరిష్కరించటానికి, వాళ్లకు తగిన సహాయం చేయడానికి ఒక సేవ సంఘాన్ని ఏర్పాటు చేశారు. అలానే ప్రతి స్కూల్, కాలేజ్, ఆఫీస్ లకి వెళ్లి అమ్మాయిలని ఉత్తేజపరిచేల, ప్రోత్సహించేలా ప్రసంగాలు ఇవ్వడం ద్వారా చాలా మందికి ధైర్యం కలిగి పోరాడేల తయారు చేశారు. మొదట్లో భయపడిన, తరువాత ఎంతోమంది అమ్మాయిలు ఆ హెల్పింగ్ సెంటర్ని ఆశ్రయించడం మొదలుపెట్టారు.
చాలా చాలా కొద్ది రోజుల్లోనే అనుకున్న కన్నా, ఎక్కువ మంది అమ్మాయిలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి అశ్వినీ, అఖిల్ సహాయం తీసుకుని తమ సంతోషకరమైన జీవితానికి మరలా నాంది పలికారు. కొందరు అమ్మాయిలు చాలా కోల్పోయి, నిరాశ్రయులుగా మారి, హరిణి సేవ ట్రస్ట్ లో ఆశ్రయం పొందుతూ... అఖిల్, అశ్వినిలుకు తమ కూతురు లేని లోటును తెలియకుండా చేస్తున్నారు. అమ్మా నాన్న అన్న పిలుపులో మాధుర్యం అందిస్తూ, వాళ్లతో పాటు ట్రస్టు నిర్వహణలో పాలు పంచుకుంటూ, ఆనందంగా జీవిస్తున్నారు.

★★★

## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్థంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగాphoto కుడా ప్రచురించ బడును.

ఉత్తమ అభిప్రాయానికి రు 116 /– బహుమతిగా ఇవ్వ బడును .

sumathi.salahaalu@gmail.com

బహుమతి పొందిన కథ

# తండ్రిని మించిన తనయుడు

కథ



డి వి డి ప్రసాద్

తన పుత్రరత్నం పాండు పోలీసులకి పట్టుబడి స్టేషన్‌లో ఉన్నాడని తెలియగానే కోపంతో రగిలిపోయాడు రంగన్న.

ఆ పట్టణంలో రంగన్న పెద్ద జేబుదొంగ, గజదొంగ. ముప్పై ఏళ్ళ అనుభవం ఉంది ఆ వృత్తిలో. తన థర్టీఇయర్స్ ఇండస్ట్రీలో ఎప్పుడూ పోలీసులకి పట్టుబడలేదు. జేబు ఓనర్‌కి ఏ మాత్రం అనుమానం రాకుండా సవిరించడం అతనికి బ్లేడ్‌తో పెట్టిన విద్య. ఇన్నాళ్ళగా ఆ వృత్తిలో పాతుకుపోయినా ఇప్పటివరకూ ఎప్పుడూ పోలీస్ స్టేషన్ గుమ్మం ఎక్కలేదు. వాళ్ళ రికార్డులో కూడా లేదంటే ఎంత చాకచక్యం గలవాడో ఊహించుకోవచ్చు.

అయితే, పేరుమోసిన దొంగగా కాక, పేరులేని పెద్దమనిషిగా ఉండటానికి ఇష్టపడ్డాడు. ఊళ్ళో రంగారావు పేరుతో పెద్దమనిషిగానే చలమణీ అవుతూ చాలామంది స్నేహితులనూ అందులోనూ ముఖ్యంగా పోలీసు వాళ్ళ స్నేహం కూడా సంపాదించుకున్నాడు. అతను చేసే వృత్తి అతని భార్య మంగమ్మకి, చోర గురువైన దోచేశ్వరావుకి, చోర స్నేహితుడైన చోరేశ్వరావుకి, ఇంకా బహు కొద్దిమంది చోర స్నేహితులకు మాత్రమే తెలుసు. అలాంటిది తన కొడుకు జేబు దొంగతనం చేస్తూ పోలీసులకు పట్టుబడ్డానేసరికి చాలా అవమానం కలిగింది రంగన్నకి. తన తదనంతరం అదే వృత్తిని అప్రతిహతంగా కొనసాగిస్తాడనుకుంటే, ఆదిలోనే హంసపాదు ఎదురైంది.

అప్పటికీ చాలా రోజుల నుండి థీరీ చెబుతూనే వచ్చాడు. ఆ థీరిలో తను పెట్టిన పరీక్షలకి మంచి మార్కులే తెచ్చుకున్నాడు మరి! వంశ పారంపర్యంగా వస్తున్న తన వృత్తిని నిలబెడతాడని ఆనందంతో ఉప్పొంగిపోయిన వేళ ఇలాంటి అపశకునం కలగడం రంగన్న మనసుని కలిచివేసింది. ఓ మంచి రోజు (జేబు యజమానికి మాత్రం కచ్చితంగా చెడ్డ రోజే) చూసి కోడుకు చేత అరగ్రేటం చేయిద్దామనుకుంటే, 'తొందరపడి ఒక కోయిల ముందే కూసింది' అన్నట్లు తొందరపడ్డాడు పాండు. తన ప్రతిభ తండ్రికి చూపించాలని తపన పడ్డాడో ఏమో మరి, హస్తలాఘవం చూపెడుతూ పోలీసులకి దొరికిపోయాడు. కొడుకుని విడిపించడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్ళక తప్పింది కాదు రంగన్నకి. అదే మొదటిసారి పోలీసు స్టేషన్ మెట్లెక్కడం కాబట్టి ఎందుకైనా మంచిదని కుడికాలు ముందు పెట్టి, లోపలికి వెళ్ళాడు. తనెప్పుడూ స్టేషన్‌లో అడుగు పెట్టకపోయినా, తన కొంప ముంచే పుత్రరత్నం వల్ల ఇకముందు ఎన్నిసార్లు ఆ మెట్లెక్కవలసి వస్తుందో అని కొద్దిగా మనసులో పీకుతూనే ఉంది. ఎందుకంటే అవేమైనా తిరపతి మెట్లా, సరదాగా సంతోషంగా ఎక్కడానికి, పోలీసు స్టేషన్ మెట్లాయె!

స్టేషన్‌లోకి ప్రవేశించగానే ఎదురుపడిన కానిస్టేబుల్ కనకాచలం, "అదేంటి రంగారావుగారూ, మీ వాడు ఇంతలా ఎలా చెడిపోయాడు?

బహుమతి పొందిన కథ

# తండ్రిని ముంచిన తనయుడు

బస్సులో జేబు కొడుతూ దొరికిపోయాడు." అన్నాడు. ఇన్‌స్పెక్టరు అవతారంకి పెద్దమనిషిగా, రంగారావుగా చెలామణీ అవుతున్న రంగన్న బాగానే తెలుసు. అందుకే అది తెలియక చేసిన మొదటి అపరాధంగా తలచి, ఏ కేసు లేకుండా పాండుని బాగా మందలించి, రంగన్నకి జాగ్రత్తలు చెప్పి పంపించాడు.

ఇంటికి తిరిగొచ్చిన తర్వాత కొడుకుపై మండిపడ్డాడు రంగన్న. "నీకు చిలక్కి చెప్పనట్లు చెప్పాను, అయినా ఎలా చిక్కావురా?" అని అడిగాడు.

"అదా...నాన్నా!...మీరు ఎవరి జేబు ఎత్తుగా ఉందో చూసి కొట్టమన్నారు. మీరు చెప్పినట్లుగానే బస్సు ఎక్కిన నాకు, నా ముందున్న వ్యక్తి వెనక జేబు ఎత్తుగా కనపడింది. మీరు చెప్పినట్లు ఆ జేబుమీద కుడి చేత్తో గట్టిగా కొట్టాను. అంతే, అందరు కలిసి నన్ను కొట్టారు. ఆ తర్వాత, పోలీసులకి అప్పగించారు." అన్నాడు పాండు అమాయకంగా మొహంపెట్టి.

"అయ్యో...! అలా చేసావేమిట్రా?"నెత్తీ నోరూ బాదుకున్నాడు రంగన్న. వెర్రి మొహం వేసి తండ్రివైపు చూసాడు పాండు. తండ్రి చెప్పినట్లే చేసినా సరే, తననే అతను తప్పు పడతాడెందుకో అర్థం కాలేదు పాండుకి.

"అయ్యో, జేబులు కొట్టడమంటే, జేబు మీద కొట్టడం కాదు. జేబు నుండి పర్సు కొట్టేయ్యాలన్నమాట! ఏదో మాట వరసకి జేబు కొట్టాలంటే అలా కొట్టేయడమేనా! ఏదో నా పెద్దరికం వల్ల బయటపడ్డావు గాని! నా కడుపున చెడబుట్టావు కదరా! నా పెద్దరికం అంతా పెద్దబజారుకీడ్చావు కదా! పరువుని పంపానదిలోనూ, మర్యాదనీ మూసి నదిలో ఏకకాలంలో కలిపేసావు కదరా!" అని నాన్‌స్టాప్‌గా తిట్టిపోసాడు. ఎక్కడ కోపంతో కొడుకుని కొట్టెస్తాడేమోనని భయపడిన రంగన్న భార్య మంగమ్మ అడ్డుపడి, "అబ్బ! వాడింకా చిన్నపిల్లాడు, మెల్లిగా నేర్చుకుంటాడు లెండి.

అప్పుడే తొందరేమొచ్చింది. మీరిలా చీటికీ మాటికి తిడితే చిన్నబుచ్చుకుంటాడు పాపం వెర్రివాడు." అంటూ కొడుకుని వెనకేసుకొచ్చింది.

"నువ్విలా వెనకేసుకు రావడంవల్లే వాడు ఎందుకూ పనికిరాకుండా తయారయ్యాడు. ఈ వయసులో నేను ఎన్ని దొంగతనాలు చేసానూ, ఎన్ని జేబులు కత్తిరించానూ, ఎన్ని ఛెయిన్లు లాగానో అసలు నీకు తెలుసా!" అన్నాడు రంగన్న మీసం మెలేస్తూ.

"నిజమేనండీ! ఎప్పుడూ ఎవరికీ అనుమానం కలగకుండా చెయిన్లు లాగేయడంలో మీకు మీరే సాటి. కాకపోతే, నా చెయిను లాగబోతూ మాత్రం నాకు దొరికిపోయారా లేదా, అది ముందు చెప్పండి." అంది మంగారత్నం ఉరఫ్ మంగమ్మ. ఆమె కూడా పెళ్ళైన తర్వాత తన పేరు పెద్ద తరహాగా 'మంగారత్నం' అని పేరు మార్చుకుంది.
]
"నిజమేనే మంగా! అప్పుడు నీ కళ్ళల్లోకి చూసి నేను మైమర్చిపోయాను మరి! అప్పుడే కదా మనమిద్దరమూ ప్రేమలో పడింది. ఆ తర్వాత నీకు ఇంకెక్కడో కొట్టుకొచ్చిన నెక్లెస్ బహుమతిగా ఇవ్వలేదూ? అలా నీకు చిక్కడంవల్లే కదా, నువ్వు నాకు భార్యగా చిక్కావు మరి!" భార్య కళ్ళలోకి చూసి మురిపెంగా నవ్వాడు రంగన్న. సిగ్గుతో ముడుచుకుపోయింది మంగమ్మ పాత తలంపులు గుర్తుకు రాగానే.

ఇదే సందనుకొని బయటకు ఉడాయించాడు పాండు.

అప్పుడే ట్రాన్స్‌లోంచి బయటపడ్డ రంగన్న, "ఏడీ! వీడేడీ?.." అంటూ చుట్టూ చూసాడు.

"ఎప్పుడో బయటకు తుర్రుమన్నాడు. వాడు నెమ్మదిగా నేర్చుకుంటాడు లెండి. అయినా పదవ తరగతి

బహుమతి పొందిన కథ

# తండ్రిని మించిన తనయుడు

మంచి మార్కులతో పాసయ్యాడు కదా, వాడేమో బుద్ధిగా పై చదువులు చదువుకుంటానంటే, మీకిదేం పాడు బుద్ధి! వాడు పెద్ద పెద్ద చదువులు చదివి, ఏ పోలీసు ఆఫీసరో, కలెక్టరో అయితే మనకెంత మర్యాదగా ఉంటుంది?" అందామె భర్తకి నచ్చచెప్తున్న ధోరణిలో.

"అదేనే నా భయమంతా! వాడు పోలీసు అయితే ముందు జెయిల్లో పెట్టించేది నన్నే సుమా! అందుకే ఈ ముందు జాగ్రత్తంతా!" అసలు రహస్యం బయటపెట్టాడు రంగన్న. "ఓర్నీ!...ఇందుకా వాడ్ని చెడుపుతున్నావు?..." అని ముక్కు మీద వేలేసుకుంది మంగమ్మ.

★★★

తన కొడుకుని తండ్రిని మించిన తనయుడిగా తీర్చిదిద్దాలని, తద్వారా తన వంశ ప్రతిష్ఠ నిలబెట్టదలచి ఈసారి ఇంకొంచెం ఇంటెన్సివ్ కోచింగ్ ఇచ్చాడు కోటింగ్‌తో బాటు. "ఈసారి నా పేరు నిలబెట్టాలి నువ్వు! జేబులు కొట్టడం అంటే, ఆ జేబు మీద కొట్టడం కాదు, జేబు సవరించాలి. అలా అని చేత్తో సవరించేవు. జేబులోని పర్సు ఆ జేబు యజమానికి తెలియకుండా తీసేసుకోవాలి. ఎవడి జేబు ఎత్తుగా ఉంటే అతనే మన దేవుడు. మామూలుగా అయితే, దేవుడు వరాలిస్తే మనిషి పుచ్చుకుంటాడు కానీ, ఇక్కడ మాత్రం అలా కాదు. మనం మన జేబు దేవుడికి తెలియకుండా జేబులోంచి డబ్బులు తీసెయ్యాలి. అంటే, మన వరాలు మనమే సాధించుకోవాలన్నమాట! తెలిసిందా! ఇదిగో చూడు, ఈ బ్లేడు కుడి చేతులోకి తీసుకొని, మెల్లిగా జేబు కత్తిరించి, పర్సు కొట్టెయ్యాలన్న మాట." అని ప్రాక్టికల్‌గా తన జేబు కట్ చేసి చూపించాడు.

"సరే నాన్నా! ఇప్పుడు తెలిసింది, చూడు ఇప్పుడు నేను సాధించకపోతే!" ఉత్సాహంగా అని బయటకి ఒక్క దూకు దూకాడు.

"అమ్మయ్య!" అని గుండెలమీద చెయ్యి వేసుకొని కొడుకు చెయ్యబోయే ఘనకార్యం తలచుకుంటూ టివిలో క్రైం ఛానెల్ చూస్తూ కూర్చున్నాడు. వెళ్ళినవాడు వెళ్ళినట్లే అరగంటలోనే తిరిగి వచ్చాడు పాండు నీరసంగా. పరుగెట్టినందువలన అలసటతో రొప్పుతున్నాడు.

"ఏమైందిరా, అంత నీరసంగా ఉన్నావు? కొంపతీసి కొట్టేసిన పర్స్‌లో ఎక్కువ డబ్బులు లేవా ఏంటి?" అన్నాడు కొడుకు వాలకం చూసిన రంగన్న. "నాన్నా! నువ్వు చెప్పినట్లే బ్లేడ్‌తో ఒకతని జేబు కత్తిరించాను, మరేమైందో కానీ వెంటనే కెవ్వుమని అరిచాడు అతను. బహుశా బ్లేడ్ చర్మంలో లోతుగా దిగిందో ఏమో మరి? ఎందుకైనా మంచిదని పరిగెట్టుకొచ్చేసా ఎవరూ తరమక ముందే!" అన్నాడు ఆయాసం తీర్చుకుంటూ.

ముందు మనసులో తిట్టుకున్నా, "మంచి పని చేసావు, మరో సారి దొరికావంటే నా పరువు పోను. బయట పెద్ద మనిషిగా పరువు పోతే, మా దొంగల బ్యాచిలో నీలాంటి తెలివి తక్కువాణ్ణి కన్న దొంగగా నా పరువు గంగలో కలిసిపోద్ది! నిన్నెలా బాగు (?) చెయ్యాలో నాకర్థం కావడంలేదురా!" అన్నాడు రంగన్న తలపట్టుకొని.

"ఏమైంది నాన్నా! తల నొప్పిగా ఉందా, అమృతాంజనం తేనా!" అన్నాడు పాండు అమాయకంగా. "ఇంత అమాయకంగా ఎలా తయారయ్యావురా నువ్వు? నువ్వు కడుపులో ఉన్నప్పుడు మీ అమ్మకి మరీమరీ చెప్పాను భక్తి సినిమాలు చూడొద్దనీ, నీతి కథలు చదవద్దు అనీ, అసలు వింటేనా! అల్లరి దొంగ, జేబుదొంగ, అడవి దొంగ, కొండవీటి దొంగ, బ్లేడ్ బాబ్జీ, ఆలీబాబా-అరడజను దొంగలు, దొంగలకి దొంగ, టక్కరి దొంగ లాంటి సినిమాలు చూసుంటే ఇలా జరిగేనా! అంతా నా ఖర్మ!" అన్నాడు విచారంగా మొహం

బహుమతి పొందిన కథ

# తండ్రిని మించిన తనయుడు

పెడుతూ.
"మధ్యన నన్నెందుకు ఆడిపోసుకుంటారు?" అప్పుడే గుడికెళ్ళి తిరిగి వచ్చిన మంగమ్మ అంది.

"నిన్ను కాకపోతే మరి ఇంకెవర్ని అంటాను? నువ్వు చూసిందే కాక, వాడికి కూడా చిన్నప్పట్నించి అలాంటి సినిమాలే చూపించావు మరి. అయినా నిన్ను అని ఏం లాభం! అన్నప్రాశననాడే 'బాబూ...బ్లేడ్ పట్టుకోరా, చాకు పట్టుకోరా, పర్సు ముట్టుకోరా అంటే వింటేనా! తిన్నగా వెళ్ళి పుస్తకాలు, పెన్నులు పట్టుకున్నాడాయె!" విచారంగా అన్నాడు.

తండ్రి మాటలు వింటున్నాడు కానీ, ఒక్కపిసరు నోరు విప్పలేదు పాండు. హిరణ్యకశిపుడి ముందు చేతులు కట్టుకొని నిలబడ్డ ప్రహల్లాదుడిలా మౌనంగా నిలబడ్డాడు.

"అందుకే నేను చెప్తున్నాను, వాడ్ని కాలేజీకి పంపుదాం! పెద్ద చదువులు చదువుకుంటాడు. పెద్ద ఉద్యోగం చేస్తాడు." అంది మంగమ్మ.

"ఎంత పెద్ద ఉద్యోగం చేస్తే మాత్రం ఏమిటి, నాకన్నా ఎక్కువ సంపాదించగలడా? రేపొద్దున్న వాడికి పిల్లనెవరు ఇస్తారు? అదే జేబుదొంగగా ఎదిగితే, తన కూతురు గంగని మనవాడికి ఇవ్వడానికి నా స్నేహితుడు చోరేశ్వర్రావు నాకు మాటిచ్చాడే!" అన్నాడు రంగన్న.

"అదేదో మీరూమీరూ చూసుకోండి, నా కెందుకు మధ్యన!" అని వంటింట్లోకి వెళ్ళిందామె.

"ఒరే తండ్రీ, నీకీ జేబులు కొట్టడాలు మరిక రాదురా! ఇంకో సులభమైన పని చెప్తాను నేర్చుకో, సరేనా!" కొడుకును బతిమాలుతున్న ధోరణిలో చెప్పాడు రంగన్న.

"సరే నాన్నా!" ఉత్సాహంగా అన్నాడు పాండు.

"చూడు పాండూ! ఇది చాలా నాజుకైన పని. అమాయకంగా కనపడే అమ్మాయిని చటుక్కున చూసి లటుకున్న మెడలోని చెయిన్ లాగేయాలి అన్నమాట. నాజుకైన అమ్మాయి అయితే పెద్దగా గోల చెయ్యదు. నువ్వు కూడా సేఫ్‌గా ఉంటావు." అని ఎలా చెయిన్ లాగాలో ప్రాక్టికల్‌గా చూపించాడు. అంతేకాక, తను చెయిన్ వేసుకొని ఎలా లాగాలో పాండు చేత రిహార్సల్స్ కూడా చేయించాడు. అందులో కొడుకు చూపిన పనితనానికి ముచ్చటేసింది. ఇక చెయిన్ స్నాచర్‌గానైనా రాణిస్తాడన్న ఆశ కలిగింది రంగన్నకి.

తన ముద్దుల కొడుకు పాండు చెయిన్ స్నాచింగ్‌లో విజయవంతమైనట్లు, తను చోరేశ్వర్రావుతో వియ్యమందినట్లు, పాండూ గంగల పెళ్ళి అంగరంగ వైభవంగా జరిగినట్లూ కలలు కనసాగాడు.

అయితే, హఠాత్తుగా పాండు ఇంటికి పరిగెత్తుకు రావడంతో రంగన్న కల చెదిరిపోయింది. కొడుకు పరుగు చూసి మంగమ్మ మురిసిపోయింది. "నా బాబే... నా బాబే! ఏం పరుగు, ఏం పరుగు! నువ్వు గనుక ఒలింపిక్స్‌కి వెళ్తే ఎవరి మెడలోంచి కొట్టేయకుండానే బంగరు పతకం కొట్టేసే సత్తా నీకుందిరా!" అంది మెచ్చుకుంటూ.

భార్య మాటలకి విసుక్కున్నాడు రంగన్న. "ఉండవే, నువ్వు నీ ఒలింపిక్ పతకాలూనూ, మళ్ళీ కొంప మీదకేదో పితలాటకం పట్టుకొచ్చినట్లున్నాడు." అని కొడుకు వేపు చూసాడు, "ఏమైందిరా! కాయా? పండా?" అని అడిగాడు ఆతృతగా.

"కాయా, పండూ కూడా కాదు నాన్నా!" అన్నాడు రొప్పుతూ.
"అసలు ఏమైందిరా!" అన్నాడు ఆదుర్దాగా రంగన్న.

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# తండ్రిని మించిన తనయుడు

"నాన్నా! నువ్వు చెప్పినట్లే ఇవాళ బైక్ గుడి దగ్గర ఆపి కాపు కాసా! నాజుగ్గా, అమాయకంగా ఉన్న అమ్మాయి కనపడింది. ధగధగా మెరిసిపోతున్న నెక్లెస్ మెళ్ళో ఉంది. ఆ నెక్లెస్ లాగేద్దామని ముందుకి వెళ్ళిన తర్వాత ఓ పెద్ద డౌటు వచ్చింది నాన్నా!" అంటూ ఆగాడు పాండు.

"ఏమిట్రా మధ్యన నువ్వూ, నీ డౌటూ?" సస్పెన్స్ భరించలేని రంగన్న అడిగాడు.

"ఇంతకీ అది అసలు బంగారమేనా, లేక నకిలీ హారమా అని ఓ పెద్ద డౌటు వచ్చింది. తీరా తెచ్చాక, ఒకేళ అది నకిలీదని తేలితే నువ్వు మళ్ళీ క్లాసు పీకుతావాయే, ఎందుకైనా మంచిదని ఆ నెక్లెస్‌ని చేత్తో పట్టుకొని పరీక్షించాను. అయినా తెలియలా! ఆ అమ్మాయినే అడుగుతే పోలా అనిపించి, అడిగేసాను. ఇది ఒరిజినల్లా, లేక గిల్టుదా అని. వెంటనే ఏదో పెద్ద పులిని చూసినట్లు కేకలు వేసింది. అంతే! అందరూ పులుల మాదిరి నా మీద పడ్డారు. వెంటనే అక్కణ్ణుంచి ఉడాయించా!" అని వివరంగా చెప్పాడు పాండు. మంగమ్మ నవ్వాపుకోలేక బయటకు నవ్వేస్తే, రంగన్న ఆమె వైపు కొరకొరా చూసాడు. ఠక్కున మూసుకుందామె. ఈసారి మరింత కోపంతో కొడుకువైపు చూసి అష్టోత్తరాలు వల్లించాడు. చివరికి శోషొచ్చి కూర్చున్నాడే గాని, పాండు మాత్రం ఒక్కపిసరు కూడా చలించలేదు.

ఇలా లాభం లేదని, ఓ మంచి రోజు చూసి తన గురువైన దోచేశ్వరస్వామిని కలిసి, అతని సలహా పొందాలని నిర్ణయించుకున్నాడు. కొడుకు పాండుని తీసుకొని వెళ్ళేసరికి దోచేశ్వరస్వామి ధ్యానంలో ఉండటంతో కొంత సేపు వేచి ఉన్నాడు. దోచేశ్వరస్వామి పూర్వాశ్రమంలో పేరుమోసిన దొంగ. రంగన్న లాంటి చాలమందికి శిక్షణ కూడా ఇచ్చాడు. అయితే వయసు పై బడటంతో మరి హస్తలాఘవం ప్రదర్శించడానికి ఓపిక లేక, ఈ అవతారం ఎత్తి బాగానే సంపాదిస్తున్నాడు. అయితే, ఇప్పుడు మాత్రం చింతిస్తున్నాడు ముందునుండే ఈ అవతారం ఎత్తి ఉంటే రెక్కలు ముక్కలు చేసుకొనే శ్రమ తప్పి ఉండును కదా అని. ప్రజల్లో మూఢ నమ్మకాలు వేళ్ళూనుకొని ఉన్నంత కాలం తనలాంటి వారికి ఢోకా లేదన్న సంగతి అతనికి బాగా తెలుసు. కొద్దిసేపు కొంగ జపం చేసి కళ్ళు తెరిచిన దోచేశ్వరస్వామికి తన ప్రియ శిష్యుడు రంగన్న కనిపించగానే చాలా ఆనందం కలిగింది. రంగన్నని ఆత్మీయంగా పలకరించాడు. అతనికి తన గోడు విన్నవించుకున్నాడు రంగన్న. అంతా సావధానంగా విన్న దోచేశ్వరస్వామి, "మీ వాడ్ని అతనికి ఇష్టమైన విధంగానే చదివించలేకపోయావా? ఓ అయిదేళ్ళు చదివిస్తే నువ్వు పెట్టుబడి పెట్టిన దానికి పదింతలు సంపాదిస్తాడు కదా! ఇవాళారేపూ యువత మనలా జేబు దొంగతనాలు,చెయిన్ కొట్టెయ్యడాలు చెయ్యలేరు. మనకంటే చేతకావుకానీ, లాప్‌టాపూ, స్మార్ట్ ఫోను ఉంటే లోకాన్నే దోచేయవచ్చు. లాటరీ వచ్చిందనో, కరెంట్ కట్టైపోతుందనో, ఆధార్ కార్డు సరి చెయ్యాలనో, కేవైసీ చెయ్యాలనో బ్యాంక్ ఏటిఎం కార్డ్ రెన్యూ చేసుకోవాలనో, చివరికి ఫోన్ ఫోర్ జీకి మార్చుకోవాలనో...ఇలా చేతికి ఏమీ అంటకుండా చాలా సులభంగా దోచుకోవచ్చు తెలుసా? కొత్తగా ఏఐ వచ్చింది. తెలిసిన వాళ్ల ముఖంతో వీడియో కాల్ చేసి కూడా డబ్బులు కొట్టెయొచ్చు. నా మాట విని వాడ్ని పై చదువులు చదివించి, సరైన గురువు దగ్గర పెట్టు. బాగా రాణించి, నీకు మంచి పేరు తెస్తాడు." అని ఉపదేశం చేసాడు దొంగేశ్వర స్వామి.

ఆ ఉపదేశం విన్న రంగన్న కళ్ళు చెమర్చాయి. గురువు కాళ్ళకి మొక్కి, పాండు చేత మొక్కించి అతని ఆశీర్వాదం తీసుకొని ఇద్దరూ ఇంటికి తిరిగి వచ్చారు.
ఆ తర్వాత, ఏ ఆటంకం లేకుండా

# తండ్రిని మించిన తనయుడు

పాండు చదువు పూర్తైంది. ఎప్పుడెప్పుడు కొడుకు కంప్యూటర్ కోర్సు పూర్తి చేస్తాడా అని ఎదురు చూసిన రంగన్నకి తన కర్తవ్యం గుర్తుకు వచ్చింది. వెంటనే తన గురువు సూచించిన విధంగా సైబర్ చోరీలో మంచి ప్రావీణ్యం సంపాదించిన గురువు కోటేశ్వర్రావుగా పేరు మార్చుకున్న కోటేష్ వద్దకి పాండుని పంపాడు మెలుకువలు నేర్చుకోవడానికి. అతని వద్ద రెండు నెలలు శిష్యరికం నెరిపి తిరిగి వచ్చిన కొడుకుని అపురూపంగా చూసాడు రంగన్న. ఎట్టకేలకు, ఏదో విధంగా తన కొడుకు ప్రయోజకుడు కాబోతున్నాడని ఆనందం పట్టలేకపోయాడు.

"బాబూ పాండూ! ఇక నువ్వు ఈ లాప్ టాప్, ఈ స్మార్ట్ ఫోన్ తీసుకొని నీ ప్రతాపం చూపించు. నీ అంతటి వాడు లేడని నిరూపించుకో! అవతల నా స్నేహితుడు చోరేశ్వర్రావు తన కూతురికోసం వేరే సంబంధాలు చూస్తున్నాడు సుమా! ఆ అవకాశం వేరే వాళ్ళకి పోనివ్వకూడదు. చోరేశ్వర్రావుకి తగిన అల్లుడవనిపించుకొని నన్ను వాడికి వియ్యకుణ్ణి చెయ్యాలి, మర్చిపోకు." అని తను రెండు రోజుల క్రితం కొట్టుకొచ్చిన లాప్‌టాప్, స్మార్ట్‌ఫోను కొడుక్కి అందించాడు రంగన్న ఉత్సాహంగా.
"అలాగే నాన్నా!..."బుద్ధిగా తలూపాడు పాండు.
ఓ వారం రోజులు గడిచిన తర్వాత, కొడుకుని అడిగాడు పని ఎంతవరకూ వచ్చిందని.

"నాన్నా! వారం రోజులనుండీ కొంతమంది ఫోన్ నంబర్లు సంపాదించి ఫోన్ చేసాను. అయితే, వాళ్ళ ఖాతాలో డబ్బులు ఉన్నాయో లేదో నాకు తెలియదు కదా, అందుకే ప్రతీవాడ్నీ నీ అక్కౌంట్ లో ఎంత డబ్బులు ఉన్నాయేమిటని అడిగేవాణ్ణి. ఎందుకోమరి, వెంటనే ఫోన్ కట్ చేస్తున్నారు అందరూ నాన్నా!" అన్న పాండు వైపు వింతగా చూసాడు రంగన్న.

తను ఎంత నెత్తి నోరూ బాదుకున్నా తన కొడుక్కి తన బుద్ధులు నేర్పలేనని రూఢి అయిపోయింది ఈ దెబ్బతో. 'అయిపోయింది...అంతా అయిపోయింది!..' అని మనసులో మధనపడుతూ ఉండగా, పాండు తండ్రిని చూసి, "నాన్నా! ఓ శుభవార్త!" అన్నాడు.

'ఇంక శుభవార్తలేముంటాయిలే?' అనుకున్నాడు మనసులో నిర్లిప్తంగా రంగన్న.

"నేను చాలా చాకచక్యంగా ఓ పెద్ద సైబర్ క్రైం ముఠాని పట్టించినందుకు ప్రభుత్వం నాకు మంచి బహుమతి ప్రకటించింది. నన్ను మెచ్చుకొని పోలీస్ కమీషనరు నాకు సన్మానించ తలపెట్టారు. అంతే కాక, సైబర్ క్రైం సెల్‌లో మంచి ఉద్యోగం ఇస్తానని హామీ కూడా ఇచ్చారు." అన్నాడు ఆనందంగా.
నవ్వాలో, లేక ఏడ్వాలో తెలియని స్థితిలోకి వెళ్ళిపోయాడు రంగన్న. అయితే రంగన్న ట్రాప్‌నుండి తెలివిగా తప్పించుకున్నందుకు పాండు, తన మాట విని అమాయకంగా నటించి భర్తని బోల్తా కొట్టించినందుకు మంగమ్మ చాలా సంతోషించారు. మరో కొసమెరుపు ఏమిటంటే, పాండుకి పోలీసు శాఖలో మంచి ఉద్యోగం రావడంతో, గంగ అతనిమీద మనసుపారేసుకొని, తన తండ్రిని పాండుతో పెళ్ళికి ఒప్పించింది. ఆ విధంగా చోరేశ్వర్రావుతో వియ్యమందినందుకు రంగన్న కూడా హాపీగా ఫీలయ్యాడు. ఇంట్లో పోలీసు అధికారి ఉండగా, తమ కార్యకలాపాలు మరి ఇక సాగవని గ్రహించిన వియ్యంకులిద్దరూ తమ వృత్తి నుండి రిటైరయ్యి విశ్రాంతి తీసుకున్నారు.

★★★

మేలుకొలుపు

# నమ్మకాలు- నిజాలు

## ఏది మంచి ఆహారం?

ఈ మద్య యువత అంత జంక్ ఫుడ్స్ తింటూ ఆరోగ్యం పడు చేసుకుంటున్నారు వాళ్లకి ఆహారం పట్ల నిజ నిజాలు తెలియ చెప్పాల్సిన అవసరం పెద్దవాళ్ళకి ఉంది .

కొబ్బరి నీళ్ళా? కూల్ డ్రింక్సా? కొబ్బరి నీళ్ళు త్రాగితే శ్రేష్ఠం అనే సంగతి జనానికదివరకు తెలియదు. డాక్టర్లు నేర్పారు రోగులకూ, రోగుల బంధువులకూ ముందు గ్లాసెడు కొబ్బరి నీళ్ళు ఖరీదు 25 రూపాయలు. జేబులో డబ్బుండి కొబ్బరినీళ్ళు త్రాగే వారి సంగతి వాదిలేస్తే, ఏ పూటకాపూట తిండి కోసం వెదుకులాడుతూ గదిపే 'ఇనుప గజ్జల' తల్లి సంతానం పనిగట్టుకుని కొబ్బరినీళ్ళ కోసం 25 రూపాయలు ఖర్చుచేసి సంపాదించుకోబోయే ఆరోగ్యం ఏదీ లేదని మనవి.






మరి కూల్డింక్స్ మాటేంటి? థమ్స్ ప్' 'కోకాకోలా' 'పెప్సి' మచ్చుకు కొన్ని పేర్లు 15 రూపాయలు ఖర్చు చేస్తే గ్లాసుడు పానీయం వస్తుంది. అందులో శరీర నిర్మాణానికిగాని, శరీరంలో శక్తి ఇవ్వటానికి గాని పనికొచ్చే సరుకు పూజ్యం, శరీరం చల్లబడడానికి పనికొస్తుందని నమ్మకం, "నాటుసారాతోనూ, బ్రాందీ బుడ్లతోనూ, పోల్చితే తక్కువ నష్టమే కదా ఈ సాఫ్ట్ డ్రింక్స్" అంటే తప్పకుండా అంగీకరిస్తాను. "ఈ డ్రింక్స్ కంటే మంచినీళ్ళు త్రాగటం మంచిదా?" అంటే "అవశ్యం" అంటాను ఖర్చు చాలా తక్కువ కాబట్టి. కూల్డింకుల్లో లెట్రిన్లు కడిగే యాసిడ్ కంటే బలమైన యాసిడ్ ఉంటుంది. పురుగు మందుల అవశేషాలుంటాయి కూడా.

ఉల్లిపాయ ఘాటంతా బయట ఉన్నంత వరికి. నమిలి మ్రింగసిన తరువాత పొట్టలోను, ప్రేగుల్లో గల జీర్ణరసాల తాకిడికి నుగ్గునుగ్గు కావలసిందే దానికిక కోపం తెప్పించేంత ఓపిక వుండదు. మరి ఉల్లిపాయల్తో ఉపయోగం ఉందా? ఉందని కొందరు, లేదని కొందరు శిగపట్లు పట్టీపట్టీ అలుపు వచ్చి రాజీపడ్డారు. "నష్టమేమీలేదే"ని. అందులో గల పీచు పదార్థం సుఖ విరేచనానికి సాయపడుతుందని, తినే కూరలు రుచిగా వుంటాయని.. యిదీ రాజీ సారాంశం.

అలాగైతే కోపం ఎందుకొస్తున్నట్లు మనుషులకు? పిల్లల దగ్గర నుంచి ముసలి వాళ్ళ దాకా రకరకాల కారణాల్తో కోపం వస్తుంది. కొంతమంది అరుదుగా కోప్పడితే మరికొంత

# ఏది మంచి ఆహారం?

మంది అరుదుగా ప్రశాంతంగా ఉంటారు. కోపం వచ్చినప్పుడు తనలో తాను ఏడ్చుకునే వారి దగ్గర నుంచి, ప్రక్కవాళ్ళ బుర్ర రాంకీర్తన పాడించే వాళ్ళదాకా చరిత్రకు తెలుసు. ఇంత “గొప్ప” కోపం గురించి మరెక్కడయినా మాట్లాడుకొందాము. ఇప్పుడు ఉల్లిపాయలకూ కోపానికి ఏ సంబంధమూ లేదని చెప్తే చాలు.
వెల్లుల్లి సంగతేంటి?
వెల్లుల్లిని (తెల్లపాయ) కూరల్లో రుచికోసం వేస్తాము. ఇది కూడా పావం ఉల్లిపాయలాగా ఘాటైనది, రుచికరమైనదీనూ. ఆఘాటే వెల్లుల్లి కొంపలార్పింది.

వెల్లుల్లి తింటే సెక్సు బలహీనత వస్తుందనీ అందునా మగవాళ్ళలో నమ్మకం బలంగా ఉంది. సెక్సు బలహీనతను తెచ్చి పెట్టే అనేక కారణాలలో "నాకు సెక్సు బలహీనత వచ్చిందేమో" అనే అనుమానం, భయం ప్రధానమైన కారణము. అసలే అమాయకపు జీవి. అతడు తెల్లపాయలు తిన్నాడనుకోండి. ఇక అనుమానం పెరిగి పెరిగి నిజంగానే తాను భయపడే అనుమానం నిజం కావచ్చు. వాళ్ళు చేయాల్సింది అనుమానాలు ప్రక్కకు నెట్టటం, దాని గురించి అనవసరంగా ఆలోచించటం మానేయటం. ఎప్పుడో ఒకసారి "పుంసత్వము" ప్రదర్శించలేకపోవటం ప్రతి మగవానికీ అనుభవంలో ఉండేదే. దాన్ని తీవ్రంగా ఆలోచించి మదనపడటం ద్వారా దాన్ని పెంచుకుంటాడు. అంతే తప్ప అమాయకమైన తెల్లపాయ తేరగా దొరికింది కదాని దానిమీద దాడిచేస్తే ఎలా?

కొంతమందయితే "తెల్లపాయతో సెక్సు బలహీనత వచ్చిందని" నమ్మి వైద్యం చేయించుకుందామనే ఆశతో "సెక్సువైద్య శిఖామణుల" దగ్గరకు చేరతారు. ఈ శిఖామణుల పేర్లు, ఊర్లు వగైరాలు రోజూ పత్రికల్లో ప్రకటనలు, గోడల మీద ప్రకటనలు, లాడ్జిల ముందు బోర్డులు చూసే వారికి బాగా తెలుసు.

వెల్లుల్లికి సెక్సు బలహీనం తెచ్చే గుణం వుందని ఈసడించినా, వెల్లుల్లి కారం, వెల్లుల్లి గొంతు నొప్పి, జలుబును తగ్గిస్తాయని గౌరవించినా, ఈ దూషణ, భూషణలను వెల్లులి చలించదు. కూరలలో రుచికరంగా యిమిడి పోతుంది. తన జీవితాన్నలా సార్థకం చేసుకుంటుంది మరి.

.. మధుమేహం (షుగర్ జబ్బు) వస్తే అన్నంతో, ఆకుకూరలు తినకూడదని కొంత మంది నమ్మకం. మధుమేహం శరీరంలో ‘ఇన్సులిన్’ అనే హార్మోను తయారుకావడం తగ్గిపోతే వస్తుంది. తగ్గిన హార్మోనును పెంచే మందులు వాడటమో, ఇన్సులిన్ బొత్తిగా లేకపోతే బయటి నుంచి ఇంజక్షను రూపంలో ఇవ్వటమో చేయాలి. ఈ క్రమంలో ఆహార నియమాలు కొన్ని చెప్తారు డాక్టర్లు. స్థూలకాయులయితే బరువు తగ్గటానికి గాను ఆహారం తగ్గించమంటారు. అంతేగాని అసలు అన్నమే మానేయమని చెబితే యింకే ముంది చక్కెర జబ్బు చంపక ముందే లంఖణాలు చంపేస్తాయి మనిషిని.
మరి ఆకుకూరల సంగతో ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది.
చక్కెర జబ్బు వచ్చిన – రోగికి సీలింగు లేకుండా స్వేచ్ఛగా బండ కొద్దీ తినమని చెప్పేదీ ఆకుకూరలు, కాయకూరలే.
పాపం వాటిమీద “చక్కెర జబ్బు” తెచ్చి పెడ్తాయని అభాండం వేయడం ఎంతయినా ఆది విచారించాల్సిన విషయమే.
కిలో నలభైరూపాయలు పెట్టి చక్కెరకొని “ఎక్కువగా తినగలిగే పరిస్థితి మనదేశంలో ఆరి జనానికి లేదనుకోండి. ఇంటిలో ఉన్న చిన్న పిల్లలకు దేశం ఎంత పేదరికంలో ఉందో ఏం తెలుసు? నెల మొదట్లో వీడి దాడి తట్టుకొలేక” చక్కెర తింటే చక్కెర జబ్బు వస్తుందిరా అని భయపెడ్తుంది పిల్లవానితల్లి. వాస్తవానికి చక్కెర తినటం ద్వారా

# ఏది మంచి ఆహారం?

శరీరంలో ఇన్సులిన్ అర తగ్గేదేమీ లేదు. కాబట్టి తద్వారా చక్కెర జబ్బు వచ్చేది కూడా లేదు. అయితే చక్కెర రోగం వచ్చాక చక్కెర తినకూడదు. ఎటొచ్చీ ఈ ధర్మ సూత్రం తల్లిదండ్రులకు తెలియదు. చక్కెర డబ్బాలు ఖాళీ చేసే పిల్ల వాడి కసలు చక్కెర జబ్బు అంటేనే తెలియదు. వాడికి పబ్లిగ్గాచక్కెరతినేయటం మానేసి, దొంగతనంగాతిని, చీమలు తినుంటాయని అబద్ధాలు చెప్పటం నేర్చుకుంటాడు అర్ధంటుగా,

ఏప్రిల్, మే నెలలు రాగానే బజార్ల నిండా మామిడి పండ్లు నాట్యం చేస్తుంటాయి. చేతిలో డబ్బులుండాలిగానీ ఎన్నింటినయినా ఇంటికి తీసుకెళ్ళి కత్తిపీట మీద నాట్యం చేయించవచ్చు. చిన్నపిల్లలకు మామిడి పండ్లంటే మరీ ఇష్టం. సున్నితంగా ముక్కలుగా నరికి తినాలనే ఆలోచనరాదు వారికి దొరికిన పండును అలాగే నోటికి పట్టించి, చేతి వెంట రసం కారుతున్నా, ఆ రసంమీద ఈగలు వాలినా, వాటి మానానవాటిని వదిలేసి, తనేమో లొట్టలు వేసుకుంటూ మామిడి పండునూ, చేతి వేళ్ళనూ నాలుకకు అప్పచెప్తాడు. ఈ పిల్లలే సాయంత్రమయ్యేటప్పటికి మట్టి మశానాల్లో ఆటలాడుకుంటుంటారు. వంటి నిండా మట్టి పట్టించుకునే ఈ కార్యక్రమంలో చీము గుల్లలు లేస్తాయి. ఇది సంవత్సరాని కున్న 12 నెలలు జరుగుతూనే ఉంటుంది. ఈ జబ్బుకూ, వాడు ఆశతో తినే మామిడి పండ్లకూ లంకె పెట్టి "మామిడి పండ్లు తిన్నందు వలన వేడి బయటకు పొంగి చీము గుల్లలు లేస్తున్నాయని" తీర్మానం చేస్తారు పెద్దవాళ్ళు. అయినా మామిడి పండ్లు అయిపోతూనే వుంటాయి. మార్కెట్లో ఎదురుగా తినేది మానేసి లాగించేస్తారు. దొంగచాటుగా

పాలలో నీళ్ళు కలపకపోతే తల్లి పాలు చాలక పోతే గేదె పాలు పట్టిస్తాం పిల్లలకు పిల్లవానికెంత వయసు పెరిగినా, పాలలో నీళ్ళు కలపటం మానం. పర్యవసానంగా పిల్లవానికి వయసు పెరుగుతుంది కాని కండలు పెరగవు. కోతి లాగా తయారవుతాడు. "గేదెపాలలో నీళ్ళు కలపకపోతే మందం చేస్తుంద" నే తరతరాల నమ్మకమే అలా చేయిస్తుంది తల్లుల చేత. అదే నిజమయితే పాలు అలానే త్రాగే గేదె దూడలు, ఆవు దూడలు మందంచేసి, నెమ్ముచేసి అడ్డంపడాలి. మన పిల్లలు నీళ్ళపాలు త్రాగి, అడ్డంపడిపోతున్నారేగాని, లేగదూడలు లేడిపిల్లల్లా ఎగురుతున్నాయి మరి, అందుకేనేమో పాలలో అడ్వాన్స్డ పంపు నీళ్ళు కలిపే పాల వ్యాపారస్తులను మనము చూసీ చూడనట్లు వదిలి వేస్తున్నాము. మన ఆరోగ్యం కాపాడటానికి, మనకు మందం చేయకుండానూ, నెమ్ము చేయకుండానూ ఉండటం కోసమే (ఆహాః ఎంత పరోపకారబుద్ధి) కదా వాళ్ళు పాలలో నీళ్ళు కలిపేది.

గర్భస్రావానికి కారణాలేంటో కూడా తెలియని అనాదికాలంలో ఏ పాపం ఎరుగని బొప్పాయి పండు మీద పడ్డారు మన పెద్దలు. బొప్పాయి పండు తింటే గర్భస్రావం జరుగుతుందనీ, గుమ్మడి, పనస పండ్లు తింటే వేడి చేస్తుందనీ, అలాగే మాంసం, గుడ్లూ, చేపలూ తినకూడదనీ అన్నారు. పైన చెప్పిన మాంసాహారాల్లో మాంసకృత్తులు "ఎ", "డి" విటమినులు పుష్కలంగావుంటాయి. బొప్పాయి, గుమ్మడి, పనస పండ్లలో "ఎ" విటమిన్ పుష్కలంగా ఉంటుంది. అసలే గర్భిణి, తనకే కాదు తన గర్భంలోని బిడ్డక్కూడా ఆహారం తాను తినటం ద్వారా అందించాలి. మరిలా ఏవీ పెట్టకుండా ఎండబెడితే పుట్టే పిల్లలు దుందుముక్కల్లా ఉండరు. ఎలుక పిల్లల్లా ఉంటారు.

★★★

# “బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ “



కొండేటి వీణ




బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ( Blockchain Technology ) ప్రస్తుతం ఈ టెక్నాలజీదే హవా. బిట్‌కాయిన్‌లాంటి క్రిప్టోకరెన్సీ అయినా, నాన్-ఫంజిబుల్ టోకెన్స్ (ఎన్ఎఫ్‌టీ)కు అయినా ఈ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీయే మూలం. అసలేంటీ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ? ఇది అంత శక్తివంతమైందా? ఇది ఎలా పనిచేస్తుంది? దీని ద్వారా ట్రాన్సాక్షన్లు ఎలా చేయవచ్చు?

మనకు అర్థమయ్యే భాషలో చెప్పాలంటే బ్లాక్‌చైన్ టెక్నాలజీ అంటే హైఎండ్ సెక్యూరిటీతో డేటాను స్టోర్ చేయడం. దాని కోసం వాడే టెక్నాలజీయే ఇది. హైఎండ్ సెక్యూరిటీతో డేటాను స్టోర్ చేసే ఎన్నో డేటాబేస్‌లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి కదా.. స్పెషల్‌గా ఈ బ్లాక్‌చైన్‌కు ఎందుకంత క్రేజ్ అనే ప్రశ్న కూడా రావచ్చు .సమాచారాన్ని రికార్డు చేసే ఒక వ్యవస్థ ఇది. సాధారణంగా బ్యాంకుల్లో లెడ్జర్లు ఉంటాయి కదా. అందులో అన్ని లావాదేవీలకు సంబంధించిన సమాచారమంతా ఉంటుంది. ఈ బ్లాక్‌చెయిన్ అనేది ఒక డిజిటల్ లెడ్జర్. అయితే ఆ లెడ్జర్‌ను సులువుగా మార్చడం, హ్యాక్ చేయడం చేయవచ్చేమోకానీ ఈ బ్లాక్‌చెయిన్ వ్యవస్థలో ఉన్న సమాచారాన్ని మార్చడం, హ్యాక్‌చేయడం, అసలు వ్యవస్థనే మోసం చేయడం అసాధ్యం.

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల డేటాబేస్‌లు అందుబాటులో ఉన్నా.. అవేవీ నూటికి నూరు శాతం సెక్యూర్డ్ కాదు. అలాగే.. వాటిని హ్యాక్ చేయొచ్చు. డేటాబేస్‌లోని డేటాను మార్చొచ్చు. ఇలా ఎన్నో రకాలుగా డేటా ప్రైవసీకి భంగం కలిగే అవకాశాలు ఉంటాయి.

చాలా కంపెనీలు ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో ఫైనాన్సియల్‌కు సంబంధించిన డేటాకు హైఎండ్ సెక్యూరిటీ ఇస్తారు. అయినా కూడా వాటిని హ్యాక్ చేసే చాన్సెస్ ఉంటాయి. కానీ.. ఎప్పుడైతే బ్లాక్‌చైన్ టెక్నాలజీతో డేటాను స్టోర్ చేస్తారో.. ఆ డేటాను హ్యాక్ చేసే చాన్స్ అస్సలు ఉండదు. ఆ డేటాలో ఎలాంటి మార్పులు చేసే అవకాశం ఉండదు. మరీ ముఖ్యంగా డేటాలో పారదర్శకత ఉంటుంది. ఫ్రాడ్స్ జరిగే చాన్సెస్ అస్సలు ఉండవు. అందుకే.. క్రిప్టోకరెన్సీకి సంబంధించిన డేటా స్టోర్ చేయడానికి బ్లాక్‌చైన్ టెక్నాలజీని వాడుతున్నారు.

నిజానికి బ్లాక్‌చైన్ టెక్నాలజీ అనేది కొత్తదేమీ కాదు. చాలా ఏళ్ల నుంచి ఉన్నదే. పలు కంపెనీలు

# “బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ “




ఈ టెక్నాలజీని వాడుతున్నాయి. కానీ.. ఎప్పుడైతే బిట్‌కాయిన్ కోసం ఈ టెక్నాలజీని వాడటం మొదలు పెట్టారో.. దీనికి ఒక్కసారిగా బూమ్ పెరిగింది. ఎక్కడ చూసినా దీని గురించే వినిపిస్తోంది. అందుకే.. బ్లాక్‌చైన్ గురించి అందరూ తెలుసుకోవడం మొదలు పెట్టారు.

పేరుకు తగినట్లే ఈ బ్లాక్‌చెయిన్ కొన్ని బ్లాక్‌ల సమూహం. ప్రతి బ్లాక్‌లో కొన్ని ట్రాన్సాక్షన్లు ఉంటాయి. వీటిని డూప్లికేట్ చేసి బ్లాక్‌చెయిన్‌లో ఉన్న అన్ని కంప్యూటర్ సిస్టమ్‌ల నెట్‌వర్క్‌కు పంపిణీ చేస్తుంది. అంటే బ్లాక్‌చెయిన్‌లో ఓ కొత్త లావాదేవీ జరిగిన ప్రతిసారీ దానికి సంబంధించిన రికార్డు అందులోని ప్రతి పార్టిసిపెంట్ లెడ్జర్‌కు యాడ్ అవుతుంది.

మన బ్యాంకుల వ్యవస్థ కేంద్రీకృతం. ఈ బ్లాక్‌చెయిన్ మాత్రం వికేంద్రీకరణ జరిగి ఉంటుంది. బ్యాంకుల్లో మనం జరిపిన లావాదేవీలు మాత్రమే మన లెడ్జర్‌లో రికార్డవుతాయి. కానీ బ్లాక్‌చెయిన్‌లో మాత్రం ప్రపంచంలో ఏ మూలన ఎవరు ఏ లావాదేవీ జరిపినా.. అది ఆ బ్లాక్‌చెయిన్‌లో ఉన్న అందరి లెడ్జర్లలో రికార్డు అవుతుంది. ఆ లెక్కన ఈ వికేంద్రీకృత డేటాబేస్ ఒక్కరి చేతిలో ఉండదు. దీనినే డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ (డీఎల్‌టీ) అంటారు.

బ్లాక్‌చెయిన్ కూడా ఓ డీఎల్‌టీయే. ఈ డీఎల్‌టీలో ఒక్కసారి ధృవీకరించిన ట్రాన్సాక్షన్లు వెనక్కి తీసుకోవడం కానీ, మార్పులు చేయడం కానీ కుదరదు. అలాంటి హ్యాష్ అనే క్రిప్టోగ్రఫిక్ సిగ్నేచర్‌తో ఈ ట్రాన్సాక్షన్లు రికార్డవుతాయి. అంటే ఒక చెయిన్‌లోని ఒక్క బ్లాక్ మారినా అది నెట్‌వర్క్ మొత్తానికి తెలిసిపోతుంది. ఆ లెక్కన హ్యాకర్లు ఓ బ్లాక్‌చెయిన్‌ను మార్చాలంటే.. అందులోని ప్రతి బ్లాక్‌నూ మార్చాలి. బిట్‌కాయిన్, ఎథెరియంలాంటి బ్లాక్‌చెయిన్‌లలో బ్లాకులు పెరుగుతూనే ఉంటాయి. ఇలా పెరిగిన బ్లాక్‌లు ఆ చెయిన్‌కు మరింత రక్షణ అందిస్తాయి. ఇక నెట్‌వర్క్‌లోని అందరు పార్టిసిపెంట్స్‌కు ఈ లెడ్జర్ కాపీ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇది పూర్తి పారదర్శకంగా ఉంటుంది.
గతంలో డిజిటల్ కరెన్సీని క్రియేట్ చేయడానికి చాలా మంది ప్రయత్నించి ఫెయిలయ్యారు. దీనికి కారణం నమ్మకం లేకపోవడం. కొత్త కరెన్సీని తీసుకుంటే దానిని సృష్టించిన వ్యక్తి మన సొమ్మును దొంగిలించడన్న గ్యారెంటీ ఏంటి అన్న అనుమానాలు సహజమే. కానీ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో వచ్చిన బిట్‌కాయిన్ ఈ సమస్యకు పరిష్కారం చూపించింది.

సాధారణ డేటాబేస్‌లను వాటిని పర్యవేక్షించే వ్యక్తి ఈజీగా మార్చగలరు. కానీ ఈ బ్లాక్‌చెయిన్‌ను పర్యవేక్షించడానికి ఓ ఇన్‌చార్జ్ అంటూ ఎవరూ ఉండరు. ఇందులోని ప్రతి పార్టిసిపెంట్ దీనిని నడిపిస్తారు. ఇక బిట్‌కాయిన్లకు నకిలీలు సృష్టించడం, హ్యాక్ చేయడం, ఒక కాయిన్‌ను ఒకటి కంటే ఎక్కువసార్లు ఖర్చు చేయడం కుదరదు. దీంతో వీటిని కొనే వారికి నమ్మకం కుదిరింది.

ఓ ట్రాన్సాక్షన్ బ్లాక్‌చెయిన్‌కు

# “బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ “

యాడ్ అవ్వాలంటే కొన్ని కీలక దశలను దాటాల్సి ఉంటుంది. ముందుగా ఓ ట్రాన్సాక్షన్‌ను రిక్వెస్ట్ చేసి దానిని ప్రామాణికరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి ఓ బ్లాక్ క్రియేట్ అవుతుంది. ఆ బ్లాక్‌ను నెట్‌వర్క్‌లో ఉన్న ప్రతి నోడ్ (పార్టిసిపెంట్ )కు వెళ్తుంది. ఆ నోడ్స్ అందరూ ఈ ట్రాన్సాక్షన్‌ను ధృవీకరిస్తారు. దీనికి బదులుగా క్రిప్టోకరెన్సీ రూపంలో నోడ్స్‌కు ఓ రివార్డు లభిస్తుంది. ఆ తర్వాత సదరు బ్లాక్ అప్పటికే ఉన్న బ్లాక్‌చెయిన్‌కు యాడ్ అవుతుంది. ఈ అప్‌డేట్ నెట్‌వర్క్‌లో ఉన్న అందరికీ వెళ్తుంది. ఆ తర్వాతే ట్రాన్సాక్షన్ పూర్తవుతుంది.



బ్యాంకు లేదా రెగ్యులేటర్ వంటి కేంద్ర వ్యవస్థ ఏదీ లేకుండానే ఈ బ్లాక్‌చెయిన్ వ్యవస్థ రూపొందింది. మరి అలాంటి వ్యవస్థలో ట్రాన్సాక్షన్లను ఎలా ప్రామాణీకరిస్తారు? దీనికోసం పాస్‌వర్డ్‌లాంటి క్రిప్టోగ్రఫిక్ కీస్ ఉంటాయి. ఇవి యూజర్‌ను గుర్తించి, సిస్టమ్‌లో వారి అకౌంట్ లేదా వాలెట్‌కు యాక్సెస్ ఇస్తుంది. ప్రతి యూజర్‌కు ఓ ప్రైవేట్ కీ, ఓ పబ్లిక్ కీ ఉంటాయి.

ఈ పబ్లిక్ కీని ఎవరైనా చూడొచ్చు. ఈ రెండు కీలు డిజిటల్ సంతకాల ద్వారా యూజర్‌కు ఓ డిజిటల్ గుర్తింపును ఇవ్వడంతోపాటు వాళ్లు చేయాలనుకుంటున్న ట్రాన్సాక్షన్‌ను అన్‌లాక్ చేస్తాయి. ఒక ట్రాన్సాక్షన్‌ను యూజర్లంతా అంగీకరించిన తర్వాత దానిని ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే అది బ్లాక్‌కు యాడ్ అవుతుంది. చెయిన్‌లో ఉన్న మెజార్టీ నోడ్స్ (పార్టిసిపెంట్స్) ట్రాన్సాక్షన్‌ను అంగీకరిస్తేనే అది చెల్లుబాటు అవుతుంది.

బ్లాక్ చైన్ టెక్నాలజీని అన్ని డొమైన్స్‌లో వాడొచ్చు. ఉదాహరణకు బ్యాంకింగ్, హెల్త్, ట్రాన్స్‌పోర్ట్, ఈకామర్స్ లాంటి డొమైన్స్‌లో దీన్ని వాడొచ్చు.

చాలా కంపెనీలు ప్రస్తుతం బ్లాక్‌చైన్ టెక్నాలజీనే వాడుతున్నాయి. ఎథీరియం స్మార్ట్‌కంట్రాక్ట్ టెక్నాలజీ ద్వారా బ్లాక్‌చైన్ ప్రాజెక్ట్‌లను డెవలప్ చేస్తారు. ఈ టెక్నాలజీ ద్వారా డేటాను బ్లాక్స్‌లో స్టోర్ చేస్తారు. చైన్ ఆఫ్ బ్లాక్స్‌లో స్టోర్ చేసి.. ఒక్కో బ్లాక్‌ను అనుసంధానం చేస్తారు. ఒక్కో బ్లాక్‌లోని డేటా ఒక్కో సర్వర్‌లో స్టోర్ అవుతుంది. దీని వల్ల.. ఈ డేటా హ్యాక్ అయ్యే చాన్స్ అస్సలు ఉండదు. ఒకవేళ హ్యాకర్ ఒక బ్లాక్‌ను యాక్సెస్ చేసుకున్నా.. దాన్ని మార్చేందుకు ప్రయత్నించినా.. తస్కరించేందుకు ప్రయత్నించినా.. ఇతర సర్వర్లలో ఉన్న బ్లాక్స్‌కు సమాచారం అందుతుంది.

అలాగే.. బ్లాక్‌చైన్‌లో డేటా హాష్ రూపంలో స్టోర్ అవుతుంది. హాష్ అనేది ఒక కోడ్ అన్నమాట. ఆ కోడ్‌ను హ్యాకర్ యాక్సెస్ చేసుకున్నా.. అసలైన డేటాను మాత్రం హ్యాకర్ దొంగలించలేడు. చాలా సందర్భాల్లో జరిగే ఫైనాన్సియల్ ఫ్రాడ్స్, డేటా ఫ్రాడ్స్‌ను ఈ టెక్నాలజీ ద్వారా అరికట్టవచ్చు. భవిష్యత్తులో ఇంట్లోనే కూర్చొని ఓటింగ్ వేసే సదుపాయం కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దాన్నే బీఈవో అంటారు. అంటే బ్లాక్ చైన్ ఎలక్ట్రానిక్ వోటింగ్. ఈ

# "బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ "

టెక్నాలజీ ద్వారా ఓటింగ్ సిస్టమ్‌ను డెవలప్ చేసి.. ప్రతి ఓటర్‌కు ఒక హాష్ కోడ్ ఇస్తారు. ఆ హాష్ కోడ్ ద్వారా ఇంట్లోనే కూర్చొని మొబైల్, సిస్టమ్ ద్వారా నచ్చిన వ్యక్తికి ఓటు వేయొచ్చు. ఒక్కసారి ఓటర్ ఓటు వేయగానే అది బ్లాక్స్‌లో స్టోర్ అవుతుంది. దాన్ని మార్చే వీలు అస్సలు ఉండదు. ఒకరి పేరుతో మరొకరు ఓటు వేసే చాన్స్ అస్సలు ఉండదు. దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు.. ఓట్ల ట్యాంపరింగ్ లాంటి ఫ్రాడ్స్‌ను ఈ టెక్నాలజీ ద్వారా అరికట్టవచ్చు.




క్రిప్టో కరెన్సీ అంటే ఏంటి?

క్రిప్టో కరెన్సీ కూడా డిజిటల్ కరెన్సీనే. ఇది వర్చువల్ కరెన్సీ. అయితే డిజిటల్ కరెన్సీపై కేంద్రం లేదా ఆయా దేశాల కేంద్ర బ్యాంకుల నియత్రణ ఉంటుంది. డిజిటల్ కరెన్సీ నిర్వహణ బాధ్యతను ఇవి చూసుకుంటాయి. అయితే ఇక్కడ క్రిప్టోకరెన్సీల విషయానికి వస్తే.. వీటిపై ఎవరి నియంత్రణ ఉండదు. డీసెంట్రలైజ్డ్ సిస్టమ్ ద్వారా పనిచేస్తాయి. క్రిప్టోకరెన్సీల విలువ డిమాండ్, సరఫరా ఆధారంగా మారుతూ ఉంటుంది. బ్లాక్‌యెయిన్ టెక్నాలజీ ఆధారంగా క్రిప్టోకరెన్సీలు పనిచేస్తాయి.

సతోషి నకమోటో అనే వ్యక్తి 2008 అక్టోబర్‌లో బిట్ కాయిన్‌ని కనుగొన్నట్లు చెప్పుకుంటారు. ఈ బిట్ కాయిన్ ఆవిష్కరణలోనే ఈయన ఒక డీసెంట్రలైజ్డ్ డిజిటల్ క్యాష్ సిస్టమ్‌ను రూపొందించారు. ఈయన కన్నా ముందు కూడా చాలా మంది దీన్ని క్రియేట్ చేయాలని ప్రయత్నించారు. కానీ ఎవ్వరూ సఫలం కాలేదు. ఈయన మాత్రం సాధించారు. ఎవ్వరి నియంత్రణ లేనటువంటి డిజిటల్ క్యాష్ సిస్టమ్‌ను తయారు చేశారు. ఇదే క్రిప్టోకరెన్సీలకు నాంది పలికింది. ఇవి సెంట్రల్ సర్వర్ లేకుండా ఎవ్వరి యాజమాయిషీ లేకుండా పనిచేస్తాయి.

క్రిప్టోకరెన్సీల్లో చాలా రకాలు ఉన్నాయి. ఏ కరెన్సీ మంచిదో ముందే తెలుసుకోవడం చాలా ముఖ్యం. అప్పుడే డబ్బులు సంపాదించొచ్చు. లేదంటే డబ్బులు పోగొట్టుకోవాలసి రావొచ్చు. ఏ కొత్త టెక్నాలజీ అయినా అందులో రివార్డులతో పాటు రిస్క్ కూడా పొంచి ఉంటుంది. అందువల్ల ముందుగానే డిజిటల్ కరెన్సీ గురించి బాగా తెలుసుకోవాలి. తాజా అధ్యయనాల ప్రకారం చూస్తే.. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన క్రిప్టోకరెన్సీలు ఏంటివో చూద్దాం. బిట్‌కాయిన్, ఇథీరియమ్, డాష్, మొనెరో, రిపుల్, కేంద్ర ప్రభుత్వం క్రిప్టోకరెన్సీపై ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ఇది క్రిప్టోకరెన్సీ నిషేధాన్ని సూచించింది. క్రిప్టోకరెన్సీ వల్ల సమస్యలు ఎదురవుతాయని పేర్కొంది. క్రిప్టోకరెన్సీలు అసలు కరెన్సీలు కావని, వీటికి నిర్దిష్టమైన విలువ అంటూ ఏమీ ఉండదని పేర్కొంది. అలాగే క్రిప్టోకరెన్సీలపై నియంత్రణ అంటూ ఏమీ ఉండదని, ఇంకా

ప్రభుత్వాల యాజమాయిషీ కూడా ఉండదని వివరించింది. అందుకే క్రిప్టోకరెన్సీలను రద్దు చేయాలని రికమెండ్ చేసింది. దీనికి అనుగుణంగానే ఆర్‌బీఐ 2018లో క్రిప్టోకరెన్సీపై నిషేధం విధించింది. బ్యాంకులు క్రిప్టోకరెన్సీ లావాదేవీలకు దూరంగా ఉండాలని, ఎలాంటి సర్వీసులు అందించకూడదని ఆదేశించింది. అయితే ఇప్పుడు సుప్రీం కోర్టు ఈ నిషేధాన్ని ఎత్తివేసింది. లైట్‌కాయిన్ అనేవి ప్రముఖ క్రిప్టో కరెన్సీలుగా కొనసాగుతున్నాయి. వీటిల్లో మీరు ఏ కరెన్సీని ఎంచుకున్నా.. ముందు దాని గురించి బాగా తెలుసుకోండి.

★★★

# రంభ వెల ఎంత ?

ఒకసారి భమిడిపాటి కామేశ్వరరావు గారు ఒక సభలో ఉపన్యసించుతూ ఈ సంఘటన చెప్పారు – ఒకానొక పండితులవారు ఉండేవారు. ఆయనకు తాను గొప్ప పండితుడనని గర్వపడుతూ వుండేవాడు. అంతేగాక తన పాండిత్యాన్ని సందర్భ శుద్ధిలేకుండా ప్రతి వారి దగ్గర ప్రదర్శించుతూ వుండేవాడు. పైగా వయస్సు మళ్ళిన కొద్దీ తన గొప్పతనాన్ని అందరూ తెలుసుకోవాలనే కాంక్ష మరింత పెరిగింది.

ఒకసారి ఆ పండితుల వారు అరటిపళ్ళ దుకాణానికి వెళ్ళి "ఏమోయ్ రంభలు వెల ఎంత?" అని ప్రశ్నించేటప్పటికి ఆ దుకాణాదారు మండి పడి "రంభలు కావాలంటే సానివాడకెల్లు, ఇక్కడెందుకుంటారు. అయినా నీకు ఈ వయస్సులో రంభలు కావల్సివచ్చారా– సిగ్గులేదూ" అనేప్పటికి పండితుల వారు సిగ్గుపడిపోయి "అది కాదయ్యా బాబూ, రంభలు అంటే అరటిపళ్ళు"

" ఆ సంగతి నాకేంటి తెలుస్తుంది, సర్లే ఏమీ అనుకోకండి పంతులుగారు" అన్నాడట ఆ దుకాణాదారు. (రంభ అంటే అరటిపండు అనే అర్థం కూడా వుంది)


ఈవిధంగా అనువుకాని చోట గొప్పలు పోతే ఇటువంటి తిప్పలు తప్పవని భమిడిపాటివారు ముక్తాయించారు.



ఫోటో గ్రఫి

# మహిళా ఛాయా చిత్ర విలేఖరి హోమీ యరావాలా

మూడో కన్ను



**తమ్మ శ్రీనివాస రెడ్డి**



"భారతదేశపు మొట్టమొదటి మహిళా ఛాయాచిత్ర విలేఖరి హెూమీ యూరావాలాకు రెండవ అత్యున్నత – భారతీయ పురస్కారం, పద్మవిభూషణ్, గౌరవ పురస్కారం జనవరి 25, 2011న ప్రదానం చేయబడింది. శ్రీమతి హెూమీ యూరావాలా తనకు లభించిన పురస్కారానికి స్పందిస్తూ ఒక్కమాటలో యువతరానికి అవసరమైన సలహానిస్తూ "వారు తమ చుట్టూ వున్న వాస్తవాలను ప్రతిబింబిస్తూ కెమేరాతో బంధించగలగాలి, తత్ఫలితాలను వారు వాటి ఫలితాల నిర్ణయాలను ప్రజలకే వదిలివేయాలని" చెప్పారు. హెూమీ యూరావాలా, భారతీయ మహిళల్లో మొట్ట మొదటి ఛాయాచిత్రవిలేఖరిగా భారతీయ చరిత్రను సంఘటనల ద్వారా తన కెమేరాలో బంధించగలిగిన సాహసిక విలేఖరిగా గణుతికెక్కారు. భారతదేశానికామె అందించిన సేవాతత్పరతకు ప్రతిఫలంగా, గత సంవత్సరం, జాతీయ ఫోటో అవార్డును జీవితకాల పురస్కారంగా పొందారు. ఆమె తన మొట్టమొదటి విషయ ప్రధానంగా తన అభిమానియైన మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూగా అభివర్ణిస్తూ వ్యాఖ్యానించారు. అందుకు తగినట్లుగానే జవహర్లాల్ నెహ్రూని చిత్రీకరిస్తూ – ఆయన సిగరెట్ కాలుస్తూ, అప్పటి భారతదేశ బ్రిటిష్ హైకమీషనర్ భార్యయైన మిస్ సైమన్ సిగరెట్కు నిప్పందిస్తూ తీసిన చిత్రం, ఆమె తీసిన చిత్రాలన్నిటిలోకి ప్రత్యేకత సంతరించుకున్నదై, భారతీయ ప్రదర్శనశాలలన్నిటా ప్రజాదరణ పొందింది. ఆమె తన చిత్రాల ద్వారా, ఒక జాతి యొక్క సాంఘిక, రాజకీయ జీవనయానపు మలుపులన్నిటినీ మమేకం చేస్తూ కెమేరాలో బంధించగలిగారు. శ్రీమతి హెూమీ యూరావాలా డిసెంబరు 13, 1913న గుజరాత్లోని ఒక మధ్యతరగతి పార్శీ కుటుంబంలో జన్మించింది. ఆమె తన 13వ

ఫోటో గ్రఫి

## మూడో కన్ను

ఫోటోగ్రఫీ అనేది ఒక కళ, కెమెరాచేతిలో ఉన్న ప్రతి ఒక్కరు ఫోటోగ్రాఫర్ కాలేరు.అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ తమ్మ శ్రీనివాస రెడ్డి గారు సుమతి పాఠకులకు ప్రతి నెల ఫోటోగ్రఫి లో మెలకువలు నేర్పనున్నారు.

ఏట శ్రీ మానెక్ యారావాలను వివాహమాడారు. ఆమె కారు నంబరు కూడా "DCD-13" అవటం చేత, ఆమె తను చిత్రించిన ఛాయా చిత్రాలను "డాల్డా 13" అనే మారుపేరుతో ప్రచురించేవారు. అలాగే ప్రసిద్ధి చెందింది కూడా. ఆమె తన మొదటి చిత్రాలను 'బాంబే క్రానికల్' లో ఒక్కో చిత్రానికొక్క రూపాయి చొప్పున స్వీకరించి ప్రచురించేవారు. తదుపరి 1942లో తన భర్తతో ఢిల్లీకు తరలివచ్చి భారతస్వాతంత్ర్య సంబరాలను "బ్రిటిష్ సమాచారసేవల" ద్వారా చిత్రీకరిస్తూ సేవ జేశారు. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు, బొంబాయిలోని "ది ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా" పత్రికకు సేవలందిస్తూ, తెలుపు, నలుపు చిత్రాలను ప్రచురిస్తూ, అందులోనే 1980 వరకు కొనసాగించారు వృత్తిని. ఆమె ఛాయాచిత్రాలు, ఛాయాచిత్ర కథానికలు - "టైమ్", "లైఫ్", "ది బ్లాక్ స్టార్" లాంటి విఖ్యాత అంతర్జాతీయ పత్రికల్లో సైతం ప్రచురించగలిగారు. నలుపు, తెలుపుల్లోని చిత్రాలే ఆమెకు ప్రీతిపాత్రమైన చిత్రాలు మాత్రమే గాక, తన అభిమాని, జవహర్లాల్ నెహ్రూ, అందుకు తగిన ముఖచిత్రఛాయలు కలిగిన వ్యక్తిగా

అభివర్ధిస్తారు.

హెూమీ యారావాలా, తన చిత్రాల్లో బహుళాదరణీయ ఛాయాచిత్ర విలేఖరులు



వినియోగించే పద్ధతులనే, ఆమె ఉపయోగించేవారు. లో యాంగిల్ షాట్, పగటివేళ ఫ్లాష్ కాంతిలో ప్రతిమా నేపథ్యాలుగా వాడేవారు. తద్వారా విషయ వస్తువు ఎంతో లోతుగా, ఉత్తమ ప్రతిమలను రాబట్టేవారు. 1970 తరువాత కొద్ది కాలానికి ఆమె ఛాయాచిత్రరంగాన్ని వదిలివేయాలని నిర్ణయించుకుంటూ, తన తరువాతి క్రొత్త తరం

విలేఖరుల చిత్రమాలికలు చాలా "దుష్ప్రవర్తన" కలిగి వుంటున్నాయని ఎంతో వేదన వెలిబుచ్చారు. ప్రధాన కారణం 1977లో ఆంధ్రప్రదేశ్ దివిసీమకు పెనుతుఫాను జరిగిన వెంటనే ఆమె మారుమూల ప్రాంతాలకు వెళ్ళి నడుచుకుంటూ నానా కష్టాలుపడి రోలిఫ్లెక్స్ తీసిన ఛాయాచిత్రలు రీళ్ళు ఓ స్టూడియోలో డెవలపింగ్ ఇచ్చింది. అయితే అవి చూచిన యజమాని వాటిని డెవలప్ చేసిన రీళ్ళతో ప్రింట్స్ వేసుకుని వాటిని తిరిగి రీ కాపీలు చేసుకుని ఆమె పంపే లైఫ్ మ్యాగజైన్లలో వేరే వారి పేరుమీద పబ్లిషింగ్ కావడంతో కలతచెందింది. స్వయంగా తన స్వీయ చరిత్రలో రాసుకుంటూ ఇలా చేస్తే ఇంకా ఫోటోగ్రఫీకి విలువేముంది అంటూ 1980లో పూర్తిగా కెమేరాను పక్కన పెట్టినా చివరవరకు తను వాడిన ఫీల్డ్ కెమెరాను అపురూపంగా చూసుకుంటూ వుండేది.

నాలుగు దశాబ్దాల కాలంలో ఒక్క ఛాయాచిత్రం కూడా

ఫోటో గ్రఫి

## మూడో కన్ను




తీయకపోయినా, ఆమె అంతకు ముందు తీసిన ఛాయాచిత్ర సముదాయాలు "నేషనల్ గ్యాలరీ ఆఫ్ మెడరన్ ఆర్ట్" లో గత సంవత్సర మార్చినెలలో ప్రదర్శించినపుడు, ఆమె చిత్రాలు మహనీయతను వెలుగులోకి తెచ్చిన ఏకైక ఛాయాచిత్ర విలేఖరిగా ప్రస్తుతింపబడ్డారు. ఆమెకు లభించిన పద్మవిభూషణ్ పురస్కారం నేటి యువతరానికొక కొత్త ఊపిరినందించాలని కోరుకుంటున్నాం.

శ్రీమతి హెూమీ యూరావాలా కృషిని, జీవితాన్ని గ్రంథస్థం జేసి, ఒక డాక్యుమెంటరీగా కూడా చిత్రించిన సబీనా గడిహెకే "ఇండియా ఇన్ ఫోకస్ కెమేరా క్రానికల్స్ ఆఫ్ హెూమీ యూరావాలా" పేరుతో విడుదల చేశారు. ఇందులో ఆమె ఛాయాచిత్ర జీవితంలో హెూమీ యూరావాలా గావించిన ముఖాముఖి సమావేశాలు, అనేక మహనీయుల చిత్ర రూపాలు నిండివున్నాయి. వీటిలో 1947 ఆగస్టు 16న ఎగురవేసిన జాతీయ పతాకావిష్కరణ ఉత్సవం, లార్డ్ మౌంట్ బాటెన్కు వీడ్కోలు, మహాత్మాగాంధీ అంతిమ సంస్కారం, నెహ్రూ, లాల్బహదూర్ శాస్త్రిల అంతిమ వీడ్కోలు లాంటి అత్యుత్తమ అరుదైన చిత్రాలు ఆవిష్కృతమై వున్నాయి. అవి నేటికీ అరుదైన చిత్రాలుగానే గణుతికెక్కాయి. స్వాతంత్య్ర భారతంలో ఆమె ఎన్నో ఆశ, నిరాశలతో ఐదు దశాబ్దాలు ఛాయాచిత్ర రంగానికి సేవ జేయటమే గాక యింకా నెరవేర్చవలసిన వాగ్దానాలెన్నో మిగిల్చి దూరతీరాలకు సాగిపోయింది.

భారతీయ తొలి మహిళా ఛాయాచిత్ర విలేఖరి "హెూమీ యూరావాలా" (98) ఈ రంగంలో ఉన్నత స్థాయికెదిగి, మహిళాలోకానికి కాంతులందించి, చివరకు గుజరాత్లోని వడోదరాలో జనవరి 15, 2012 అందని దూరాలకు సాగిపోయింది.

★★★





# మన సినిమాల్లో జావళీలు.



డా.బెల్లంకొండ నాగేశ్వరరావు.

దేశ కాల నైసర్గిక పరిస్థితులనుబట్టి కళలు ఆవిర్భవించాయి. స్థానిక ఆచార వ్యవహారాలకు అనుకూలంగా వాటికి పేర్లు ఏర్పడినవి.ఉదాహరణకు నాగాలాండ్ లోని " లాయిహరేబా " బీహర్ లోని " హూ " ఉత్తర ప్రదేశ్ లోని " దివాలిభీ " పంజాబ్ లోని " భాంగ్రా " హిమాచల్ లోని" పంగీచంబో "రాజస్థాన్ లోని"దాండియరాజ్ –జుమార్"ఒరిస్సాలోని"జాదూ" సౌరాష్ట్రలోని"టిప్పన్ "ఆంధ్రప్రదేశ్ లోని"సిద్దస్ " "లంబాడి" "కూచిపూడి"కెరళ–తమిళనాడులోని "కుమ్మి–కోలాటం" ఇంకా "భరతనాట్యం"కథక్ "మణిపురి "ఒరిస్సా"వంటి పలు రకాల పేర్లతో నృత్యాలు పిలవబడుతున్నాయి.

నాట్యాన్ని నవరసభరితంగా అంటే 'శృంగార' 'హాస్య' 'కరుణ' 'రౌద్ర' 'వీర' 'భయానక ' 'బీభత్స' 'అద్భుత''శాంత' రసాలుగా పూర్వికులు చెప్పారు.

ఈనృత్యగీతాలలో ముఖ్యంగా జావళీలో తొణికిసలాడే శృంగారరసంలో "విభావం" "అనుభావం" "స్వాతికభావం" "సంచారిభావం" "అనేవి ఐదుభావాలు.

అలాగేశృంగారచేష్టలు"భావము" "హవము" "హేల" "విలాసము" "మాధుర్యము" "ధైర్యము" "విభ్రమము" "లీల" "కిలికించితము" "మొట్టాయితము" "లలితము" "విఛ్ఛిత్తి" "బోబ్బకము" "విహృతము" "చకితము" "హసితము" "కుట్టిమితము" "కుతూహలము"అని పద్దేనిమిదిగా చెప్పబడినవి.

అలాగే ప్రియునితో శృంగారంలో పాల్గోనే ప్రియురాలికి కలిగేఅవస్థలగురించి తెలుసుకుం!"చక్షుప్రతి" "చింత" "సంస్కృతి" "గుణకీర్తన" "అరతి" "తాపము" "లజ్జాత్యాగము" "గమనము" "మూర్ఛ" "ధన్యత"ఇటువంటి శృంగార రసంతొకూడిన జావళి నృత్యం నయనానందము,మనోఉల్లాసంక లిగిస్తుంది.

నాట్యానికి సంగీతం ముఖ్యం. సంగీతానికి సాహిత్యం ముఖ్యం ఈ మూడింటికి చిత్రశిల్ప సాహిత్య కళాజ్ఞానం ముఖ్యం.నాట్యానికి జీవం–భావం.భావ–రాగ–తాళ–భరితం అంటే నటన లేక నృత్యం.ఈ నృత్యం గురించి కొంత వివరం తెలుసుకుందాం!

మన భారతీయనృత్యకళని" తాండవం""లాస్యం"అనిరెండు గామనపూర్వికులువిభజించారు. తాండవం పురుషులు,లాస్యం స్త్రీలు ప్రదర్శిస్తారు.లాస్యానికి కర్త పార్వతిదేవి.తాండవానికి మూలపురుషుడు శివుడు. లాస్యం సుందరంగా సుకుమారంగా ఉంటుంది. ఇది మధుర భావప్రకటనకు అనువైనది.దీనికి శృంగారరసం ప్రధానమైనది.తాండవం ఉద్ధతమైనది.గంభీరమైనది దీనికి వీరరసం ప్రధానమైనది. లాస్యం ఏకపాత్రకేళిక.తాండవం బహుపాత్రల నృత్యనాటకం.

నాట్యానికి ఆద్యుడు అయిన భరతమునికి పూర్వంశంభు,గౌరి,బ్రహ్మ,మాధవుడు,దత్తిలుడు ,కోహలుడు,యాజ్ఞవత్యుడు,నారదుడు,హనుమంతుడు,గణపతి,అర్జునుడు,రావణబ్రహ్మ,ఉషకన్య మొదలగువారు ప్రసిద్ధ నాట్యవేత్తలని మనపురాణాల ద్వారా తెలుస్తుంది.




భరతముని 'అమృతమధనం'అనే నృత్యాన్ని శివుని ఎదుట ప్రదర్శించగా తృప్తిచెందిన శివుడు తన శిష్యుడు తండుని పిలిచి భరతమునికి తాండవంలో శిక్షణ ఇవ్వమన్నాడు.అలాభరతముని తన నాట్యశాస్త్రంలో తాండవ లక్షణ అనే అధ్యాయ చేర్చాడు. స్థానిక చారీరేచక కరణ అంగాహార మండలక్రమాలు ఈ అధ్యాయనంలో చోటు చేసుకున్నాయి.ఈరీతిని అనుసరించి భారతదేశంఅంతటా అభివృద్ధిచెందిన నర్తనానే 'మార్గ' నర్తన రీతి అన్నారు.


ఇది కాకుండా ఆయా ప్రాంతాల ప్రజల అభిరుచులను అనుసరించి శాస్త్రీయంగా అభివృద్ధిపొందిన నాట్యాని 'దేశి'అన్నారు. రేచక,కరణ విన్యాసాలతో ఏదైనా ఒక ఘట్టాన్ని ప్రదర్శించడాన్ని 'నాట్యధర్మ' అంటారు.ఓకానొక భావప్రకటన చేయకుండా,సహజరీతిలో భావాన్ని ప్రకటించడాన్ని 'లోకధర్మ'అంటారు.దీన్ని ఆంధ్రులు అభిమానించి అనుసరించారు.

అష్టవిధనాయకీలుగా "అభిసారిక" "విప్రలబ్ధ" "విరహూత్కంఠిత" "సాధ్వినపతిక" "వాసకసజ్జిక" "ప్రాషితభర్తృక" "ఖండిత" "కలహింతరిత"ఇవ్వన్ని ప్రియుని రాక కోసం ఎదురుచూపులు చూసే భామామణులుగా చెపుతారు.ఇంతటి శృంగార రసాన్ని అద్వితీయ భావనను తనలో ఇముడ్చుకున్నమనతెలుగు సినిమాజావళి (వంటి) పాటలుకొన్ని తెలుసుకుందాం!

శృంగారప్రధానమైన వాడుక భాషలో రాయబడిన నృత్యం సంగీతం సాహిత్యమే 'జావళి' అనే సంగీత గ్రంథంలో చెప్పబడింది. నాయకుడినో,దేవుడినో సంభోదిస్తూ ఉండటాన్ని బట్టి ఇవి స్త్రీల పరంగాఉన్నాయి.

ఈజావళి గీతాలలో శృంగార రసాత్మకం సంయోగ వాంఛను విరహ తీవ్రతను,ప్రియుని తెంపరితనాన్ని,అతని కొంటె పనులను వర్ణించడం, అలిగిన ప్రియుని బుజ్జగించడం.అతని గుణ గణాలను రసికతను ప్రస్తుతించడం జావళీలలో ప్రధానంగా కనబడుతుంది. 'గుళేబకావళికథ'(1962) చిత్రంలో మదనాసుందరనాదొర పాటలో 'మిసిమి వెన్నెలలోన పసిడితిన్నెల పైన రసకేళితేలి పరవశమొదమివేళ'మిసిమి వెన్నెల శృంగారానికిఉద్దీపన.'పూజాఫలం'మద నామనసాయేరా పాటలో సుందరిమధువై ముందునిలిచెరా !అందినపండు అనుభవింపరా! సుందరిఅయిన ఆమగువ మధువైముందునిలిచిందట.శృంగారానికిమధువుతోడైతేకలిగేఅను భవైకవేద్యమే.

'అమరశిల్పిజక్కన్న'(1964) చిత్రంలో అందాల బోమ్మతో ఆటాడవా!పాటలో ఎదుట వెన్నెల పంట ఎదలో తీయనిమంట. ఎంత చక్కగా విరహవేదనను కవివర్ణించాడు.'ముత్యాలముగ్గు'(1975)చిత్రంలోఎంతటిరసికుడవోతెలిసెరా !పాట.'జయభేరి'(1959) చిత్రంలోనీవెంతనెరజాణవౌరా.'సిపాయి కూతురు'సరాగములవేళసరసము లాడగ. 'జగన్నాటకం'మదనుని ఎదిరించు.ఇంకా మధురా నగరిలో చల్లలమ్మబోదు-వల్లకాదేయశోదమ్మ-కులములోన గొల్లదాన వయసులోచిన్నదాన-అమ్మయశోదనీ కొడుకు దూకుడు వంటి పలుజావళీలు'చిత్తూరుసుబ్రమణ్యపిళ్ళేగారి విరచితాలు. జావళీలు రెండుసార్లు నిర్మింప బడిన త్యాగయ్య చిత్రంలో పల్లవి వరకు.' 'ప్రేమ'(1941)'పతిభక్తి'(1990)'సిరిమువ్వలసింహనాదం'అభిమానం'(1952) చిత్రాలలో కొంతవాడారు.'మోహినిరుక్మాంగద'(1962)చిత్రంలో మనసైన వీరా మనసాయర రారా!.'రహస్యం'(1967) 'మంగమ్మశపథం'(1965) చిత్రంలోఅందాల నారాజ అలుకేలరా!.'పిడుగురాము




డు'(1966)చి త్రంలో రారా కౌగిలి చేర. 'భక్తతుకారాం' సరి సరీ వగలు తెలిసెర 1975)'బొబ్బిలియుద్ధం'(1964) లో నిను చేర మనసాయరా! .'భక్తప్రహ్లాద'(1967) చిత్రంలో రారా ప్రియ సుందరా.'మల్లేశ్వరి' (1951) చిత్రంలో పిలిచినా బిగువటరా!. రంగమహత్యం(1957)'చిత్రంలో కనవేర ముని రాజ మౌళి. 'కన్యాసుల్కం' (1955)సరసుడ చేరరా!.'పల్నాటియుద్ధం'(1964) లో రమ్మంటే రావేమిరా!. 'జరిగినకథ'(1969)లో చినవాడ మనసాయరా! 'దేవదాసు'(1953)లో ఇంత తెలిసియుండి. 'శ్రీతిరుపతమ్మకథ' (1963)లో కౌగిలి కైలాసం... వంటి గీతాలు మనలను అలరించాయి.

క్లబ్ సాంగ్స్ ఈ తరం యొక్క గొప్ప ఆవిష్కరణ ఏమిటి అంటే "వాళ్ళ దృక్పధాన్ని మార్చుకుని, తద్వారా వారి భవిష్యత్తును మార్చుకోవటం".

మన తలరాతను మార్చలేకపోయినా, మన ఆలోచనా విధానం, దృక్పధాన్ని మార్చుకున్నట్లైతే, మన భవిష్యత్తు తప్పకుండా మారు తుందంటాడు.

అబ్దుల్ కలామ్శాస్త్రీయగీతాలు,నృత్యాలు వెనుకబడ్డాయి.నేటి చిత్రాలలో పూర్తిగా ఇవి విస్మరింప బడ్డాయి. జావళీలలోని శృంగార రసికతవర్ణనను విశ్లేషించుకుంటే అంతులేని ఆనంద రసికత గోచరిస్తూంది. భరతనాట్యం ప్రదర్శనాక్రమంలో'అలరింపు' 'జతిస్వరం' 'శబ్దం' 'పదవర్ణం' 'పదం' 'జావళి' 'శ్లోకం' 'తిల్లానా' అంశాలుఉంటాయి.'క్షేత్రయ్య'రచించిన కృతులకు–పదాలకు జావళీలు అనిపేరు. ఏదైనా సంగీతం,గానం,నృత్యం మనసుకు శాంతిని అహ్లాదాన్ని కలిగిస్తాయి,అలామన శరీరంలోని నాడులను ప్రభావితంచేసి రోగనివారణకు,మానసిక శక్తిని పెంపోందించడానికి దోహదపడతాయని పరిశోధనలో తేలింది.మానవాళి మహోన్నతకొరకు ఏర్పడిన అపురూప కళలను రక్షించుకోవలసినబాధ్యత మనఅందరిపైనాఉంది.

★★★



వ్యక్తిత్వ వికాసం

# యువత తెలుసుకో




## ఆశావాహ దృక్పథం

ఈ తరం యొక్క గొప్ప ఆవిష్కరణ ఏమిటి అంటే "వాళ్ళ దృక్పధాన్ని మార్చుకుని, తద్వారా వారి భవిష్యత్తును మార్చుకోవటం". మన తలరాతను మార్చలేకపోయినా, మన ఆలోచనా విధానం, దృక్పధాన్ని మార్చుకున్నట్లైతే, మన భవిష్యత్తు తప్పకుండా మారు తుందంటాడు. అబ్దుల్ కలామ్ ప్రతి మనిషి తన జీవితంలో ఏది సాధించినా 85% తన దృక్పథం, మిగతా 15% తెలివితేటలు ఇతర విషయాలమీద ఆధారపడి వుంటుంది. మన దృక్పథం సరియైన దైనప్పుడు మన చుట్టూ అంతా విజయవంతమైన వాళ్ళే తారసపడు తుంటారు. అవకాశాలు కూడా అవే తలుపు తడతాయి. విజయానికి పునాది సరైన దృక్పధం మాత్రమే. ఏ మనిషి పుట్టుకతో దృక్పధంతో పుట్టడు, దాన్ని అలవర్చుకోవాలి. ముఖ్యంగా మూడు కారణాలపై మీ దృక్పథం ఆధారపడి వుంటుంది.

1. మీ చుట్టూవున్న వాతావరణం, పరిసరాలు
2. మీ అనుభవం
3. మీ చదువు

మన పరిసరాలు అంటే మన తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, మన మతం, కులం, సామాజిక వర్గం, మన సంప్రదాయాలు, కట్టుబాట్లు, మనం చదివే పుస్తకాలు సినిమాలు తదితరాలు వీటన్నిటివల్ల మన చుట్టు ఒక చట్రం లేదా మన కళ్ళకు గంతలు ఏర్పడతాయి. ఆ కళ్ళ గంతల్లో నుంచే మన ప్రపంచాన్ని పరిశీలిస్తాము. అదృష్టవశాత్తు అవి సుగుణ కారకమైన దృక్పధాన్ని ఏర్పరచగలిగితే మనం ఎంతో ఎత్తుకు ఎదగగలుగు తాం. దురదృష్టవశాత్తు అవి దుర్గుణకారకమైన ఆలోచనలు మీలో రేకిస్తే మీ పతనం ప్రారంభమౌతుంది. కాబట్టి మన చుట్టూ, మనతో మెలిగే వారిచుట్టూ ఆశావాహ వాతావరణం ఏర్పడేట్టు చూసుకోవడం మన బాధ్యత. మన సాంస్కృతిక కట్టుబాట్లు, కులమత మూఢనమ్మకాల నుంచి బయటపడి విశాల దృక్పథం అలవరుచుకోవాలి. గొప్ప గొప్ప వారి జీవిత చరిత్రలు, మంచి పుస్తకాలు, మంచి స్నేహితులతో గడపడంవల్ల ఆశావాహ దృక్పథం ఏర్పడుతుంది.

మనం మన చుట్టూ వున్నవారిని అర్ధం చేసుకునేటప్పుడు మన అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటాం. మనకి ఒకతనితో మంచి అనుభవం ఏర్పడితే అతను దుర్మార్గుడైనా మనకి దేవుడులాగానే కనపడ తాడు. ఉదాహరణకు నేను సాయిబాబాని దర్శించుకుందామని షిర్డీ వెళ్ళిన ప్రతిసారీ ఏదో ఒక కీడు సంభవించింది. ఇలా నాలుగుసార్లు జరగటంతో ఆయనమీద నమ్మకం సన్నగిల్లింది. అనుభవాలు, సంఘటనలు మనకు కొన్ని ప్రమాణికాలను నెలకొల్పుతాయి. వీటిద్వారానే మనం భవిష్యత్తుని నిర్దేశించుకుంటాం. కాబట్టి మంచి అనుభవాలు మనకి ఎదురవ్వాలంటే మన ఆలోచనలు, పరిసరాలు మంచివై వుండాలి.

మనం చదివే చదువు, జ్ఞానం మీదకూడా మన దృక్పథం ఆధారపడి వుంటుంది. చదువు బతకటానికి మాత్రమే కాదు. ఎలా జీవించాలో నేర్పుతుంది. మనిషిగా జీవించగలిగితే సగం విజయం సాధించినట్లే.

చదువు మనిషిలోని పరిపూర్ణతకు (సంస్కారానికి) చిహ్నం వివేకానంద ఆశావాహ దృక్పథం వల్ల నూతన శక్తులు ఆవిర్భవించి, ఉత్సాహం వెల్లివిరిసి జీవితాన్ని ఆనందమయం చేసుకోవచ్చు. నిరాశావాద దృక్పధంతో గనుక మనం ఎదిగితే మనకు మనమే బందీలమౌతాము. కొన్నాళ్ళు జైలు జీవితం గడిపిన ఖైదీని బయట ప్రపంచంలోకి వదిలి నట్లయితే, ఆ స్వేచ్ఛను అతను భరించలేక మరల జైలుకే వెళ్ళాలను కుంటాడు. అతను జైలులోనున్న చీకటికి, సంకెళ్ళకు అలవాటుపడి బయటి ప్రపంచపు వెలుగు విలువ గ్రహించలేడు. అలాగే నిరాశావాద దృక్పథం కలిగిన వ్యక్తి తన చుట్టూ గిరిగీసుకుని, సంకుచిత మనస్తత్వంతో తనకు తనే సంకెళ్ళు వేసుకుని ఒక ఖైదీలా బతుకుతాడు. అటువంటి నిరాశావాద దృక్పథాన్ని, సంకుచిత మనస్తత్వాన్ని విడనాడి, ఆశావాహ దృక్పథంతో ముందడుగు వేయండి. మీ ఆకాంక్షలను నెరవేర్చు కోండి.

భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు

## నోటుకు ఓటు



విక్రమార్కుడు మళ్ళీ భేతాళుడిని వెతుక్కుంటూ ఉడల మర్రి దగ్గరకు చేరుకున్నాడు. ఎలక్షన్ల సీజను కాబట్టి భేతాళుడు బిజీగా ఉంటాడని తెలిసినా కూడా ఎక్కడో ఒక చిన్న ఆశ మనసులో రెపరెపలాడడంతో స్మశానాన్ని చేరుకున్నాడు. అప్పటికే భేతాళుడు ఎలక్షన్ ప్రచారానికి వెళ్ళడని తెలిసి, ఉసూరు మంటూ అక్కడే వున్న ఓ సమాధి మీద కూల బడ్డాడు.

ఎటు వచ్చాం కదా దెయ్యాలు ఎలక్షన్ ప్రచారం ఎలా చేస్తాయో చూద్దాం అని ఆలోచన రాగానే, చిన్నగా లేచి అటుగా నడిచాడు. తీరా అక్కడి కెళ్ళిన తరువాత భేతాళుడు వేరే పార్టి వాళ్ళకు ప్రచారం చేస్తూ కనపడటంతో ఆశ్చర్య పోయాడు.

విక) మార్కుడిని చూసిన భేతాళుడు, "రాజా ఏమిటి అలా అశ్చర్య పోతూ నిలబడ్డావు " అంటూ ప్రశ్నించాడు.

"అంటే... నువ్వు ఎన్నికల్లో' పోటీ చెయటం లేదా" అని ప్రశ్నించాడు విక) మార్కు డు

"అసలు నీకెందుకు వచ్చింది ఈ సందేహం"

'అంతక ముందు వేరే పార్టీలో ఉన్నావు కదా? ఇప్పుడు మరి ఈ పార్టీకి ప్రచారం చేస్తున్నావు." అంటూ ఆగాడు విక్రమార్కుడు

'ఓ అదా ? ఆ జిని గాడు మా పార్టీలో చేరాడు, దాంతో వాడికే టిక్కెట్టు ఇచ్చేటట్టు ఉన్నారని, నేను ఎదుటి పార్టీ లోకి మారి పోయాను' అర్ధమయ్యేట్టు చెప్పాడు భేతాళుడు
'అంటే అటాళ్ళు ఇటు, ఇటాళ్ళు అటు మారారూ అన్న మాట 'అర్ధ మయి నట్టు విక్ర మార్కుడు తలూపుతూ అన్నాడు

" మరి ఇన్నాళ్ళూ ఎదుటి పార్టీల మీద దుమ్మెత్తి పోసారు, ఏ ముఖం పెట్టుకుని ఆ పార్టీలో చేరావు' అన్నాడు

'ఈ ముఖం పెట్టుకునే చేరాను విక్ర మార్క, రాజకీయాల్లో ఇవన్నీ మాములే, లేక్ పోతే మన మనుగడకె ప్రమాదం వస్తుంది'

'అంటే రాజకీయాల్లో సిగ్గు, శరం, లజ్జ ఏవి వుండ కూడదు అంటావు, అంతేనా"

"మరీ అంత పెద్ద పెద్ద మాటలెందుకు లే రాజూ, మేం కూడా బతకాలి గా ' అంటూ కాస్త సిగ్గుపడ్డాడు భేతాళుడు.
' సరేలే నువ్వు ఏపార్టీలో నిలబడితే నా కెందుకు గాని పోదాం పదా "అన్నాడు విక్రమార్కుడు.

'ఇప్పుడే కదా ప్రచారం మొదలు

భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు -3

పెట్టాను, అప్పుడే రమ్మంటావు. నువ్వుకూడా నాతోరా " అంటూ చెయ్యి పట్టుకుని విక్ర మార్కుడ్ని లాక్కెళ్ళాడు భేతాళుడు ప్రచారానికి

★★★

ఔ సమాధి ముందు ఇద్దరూ కార్య కర్తలతో నిలబడి "ఏవండీ ..''అంటూ పిలవసాగారు,

లోపలి నుంచి మాత్రం ఏ మాధానం రాలేదు చూస్తే పెద్దది గానే వుంది, చాలామందే వుండి వుంటారు అనుకుంటూ, మళ్ళీ " ఏవండి ..అంటూ పిలవ సాగారు. ఇంటి మీద ఒక బోర్డు వేలాడుతూ కానిపించింది.

దానిమీద పెద్ద అక్షరాలతో "ఇచ్చట ఓట్లు అమ్మబడును' అని వ్రాసి వుంది.

ఓట్లని కూడా కూరగాయల్లా బహిరంగంగా అమ్మటం ఏమిటి అని విక్ర మార్కుడు ముక్కు మీద వేలేసుకున్నాడు

'ఏం చేస్తాం రాజ ఓటర్లు కూడా తెలివి మీరి పోయారు' అని పైకి అంటూ లోపల మాత్రం ఎన్ని ఓట్లు వుంటాయి, ఎంతపెట్టి కోనాలి ,ఎంత అవుతుంది అని లెక్క లేసుకుకోసాగాడు భేతాళుడు

ఇంతలో ఒ ఆడ భూతం సమాధిలోనుంచి వచ్చి, మొత్తం ఇరవై ఓట్లు, ఏమిస్తారో చెప్పండి "అంది ఎటువంటి సోది , సుత్తి లేకుండా

ఆమె అలా ముక్కు సూటిగా అడగటంతో అక్కడున్న వాళ్ళందరు అవక్కాయయి పోయారు.



మళ్లీ ఆవిడే, 'మీ పదవి కోసం మీరు పెట్టు బడిపెడుతున్నారు . గెలిస్తే మళ్ళీ కనిపించరు కదా? మా ఓట్లే మాకు పెట్టు బడి ,మాకూ ఏదో ఒక లాభ వుండాలి కదా ? ఒక్క సారి ఒకరికి అమ్మిన ఓట్లు ఇంకొకరికి అమ్మం. కావాలంటే దీపం ఆర్పుతం

"దీపం అర్పుతారా?" అర్ధం కానట్టు చూశాడు విక్రమార్కుడు,

" దీపం ఆర్పటం అంటే మనకు ఇచ్చిన మాటకు కట్టుబడక పోతే వాళ్ళింట్లో దీపం ఆరిపోతుందని, అంటే చచ్చిపోతరని,అర్ధం" అంటు వివరించాడు భేతాళుడు

'మీ దెయ్యాలకు కూడా ఈ నమ్మకాలు వున్నాయా? "మరింత ఆశ్చర్యపోతూ "అన్నాడు విక్ర మార్కుడు.

"ఏం, నమ్మకాలు, సెంటి మెంట్లు మీ మనుషులకేనా, మాకు వుంటాయి రాజా

"ఇంతకీ ఏమిస్తారో చెప్పారుకాదు.. " ఆడ భూతం

ఇరవై ఓట్లు అంటున్నారు కాబట్టి పదివేలిస్తాం '' అన్నాడు భేతాళుడి వెనుకే వున్న ఓ సీనియర్ భూతం

"ఏంటి మాకు బిచ్చమేస్తున్నార? అసలు ఎన్నికల్లో ఎప్పుడన్నా నిలబడ్డ మొఖాలేనా? అంటు కోపంతో ఊగి పోయింది ఆడ భూతం

ఆ మాటలకు అక్కడున్న వాళ్ళ మొఖాలన్నీ పోలిపోయాయి

'పాతిక వేలిస్తాము"భేతాళుడు. ముందుగా తేరుకుని అన్నాడు

'ఉల్లి పాయల రేటెంతో తెలుసా"

భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు -3

ఆడ భూతం

ఉల్లిపాయలకి, ఓట్లకి సంబంధం ఏమిటా అని అందరూ ఆలోచిస్తూవుండగా,

ఆ ఆడదెయ్యమే "పాతిక రూపాయలుండే ఉల్లిపాయలు ఇప్పుడు వంద,మరి ఓట్ల రేట్లు పెరగ వేంటి " అంది

"ఈ గొడవంత ఎందుకు మీరే ఓ రేటు చెప్పండి "అంది ఓ కుర్ర భూతం

ఆవేశ పడ్డాడేమో అన్నట్టు చూసాడు విక్రమార్కుడు, ఆ కుర్ర భూతం వంక

"నువ్వు వుండు అన్నా" అంటూ సైగ చేసింది కుర్ర భూతం

' లక్ష..." అంది అడభూతం

ఆ మాటకు అదిరి పడ్డారు అక్కడున్న వాళ్ళందరూ.

ఆవేశపడ్డ కుర్ర భూతం అమాటతో చిన్నగా వెనక్కి వెళ్ళిపోయాడు గుంపులోనుండి .

భేతలుడికి నోట మాట రాలేరు, తను చెప్పాలనుకున్న మాటలు, హామీలు అన్నీ మర్చిపోయి,
" అలేగే . " అంటూ తలవుపుతూ అక్కడినుండి బయలు దే రాడు,

ఆ వెనునే విక్ర మార్కు డు అనుసరిస్తూ ," సమాధికా లక్ష అంటే. అంటూ లెక్క వేయ సాగాడు. ఎన్ని సమాధులున్నాయి '

"వద్దులే రాజా, మన కంత స్తోమత లేదు. ఎందుకు శ్రమపడతావు' అంటూ వారించాడు భేతాళుడు

★★★

మరో సందులో, ఇంకో సమాధి ముందు, ఇచ్చట ఓట్లు అమ్మబడవు. " అని బోర్డు కనపడటంతో పోయిన ప్రాణం తిరిగొచ్చినట్లయ్యింది భేతాళుడికి.

వీళ్ళు ఎవరో దేశభక్తుల్లా వున్నారే అనుకుంటూ, సమాధి తట్టాడు భేతాళుడు

సమాధిలోనుంచి ఓముసలి భూతం బయట కొచ్చి ఏంకావాలన్నట్లు సైగ చేసింది

"మీ ఓటు మాకే... "అంటూ చెప్పబోయాడు సీనియర్ భూతం

'ఆగాగు, ఆవేశ పడకు.." అంటూ భేతాళుడి చేతిలో ఓ కాగితం పెట్టింది ముసలి భూతం

ఏమిటా అని భేతాళుడి చేతిలోనుంచి తీసుకుని చూసాడు విక్రమార్కుడు

అది ఒక ప్రామిసరీ నాటు, ఇదేళ్ళ పాటు ప్రి నెలా ఇరువేలు ఇస్తామని ఒప్పుకున్నట్లు రాసివుంది అందులో

ఏమిటది అన్నట్లు చూసాడు భేతాళుడు విక్రమార్కుడి వంక

'ఏముంది భేతళ, విళ్ళకు ఏళ్ళకు నువ్వు నెలనెలా ఇరవై వేలు ఇవ్వలట. లేకపోతే రెండురూపాయల వడ్డీతో కలిపి కట్టలట 'అన్నాడు.

"నేనేమన్న వీళ్ళకి అప్పున్నా ఏమిటి" ఆశ్చర్య పోతు అన్నాడు

''అలాయితే మేమేమన్నా నీకు బంధువులమా ఓట్లు వెయ్యటానికి, గెలిచిన తరువాత నువ్వు సంపా దించేదాని ముందు ఇది ఎంత ' అంటూ లోపలికి వెళ్ళి పోయింది ముసలి భూతం

ఎన్నికల్లో గెలవాలంటే "అసలు ఈ లెక్కన ఎన్నికల్లో గెలవాలంటే ఎంత ఖర్చు పెట్టాలి . పెట్టిన ఖర్చు మళ్ళీ తిరిగొస్తుందా అనుకుంటూ పక్కన్ వున్న మరో సమాధి మీద కూలబడ్డాడు.

భేతాళుడి ఆలోచనలు పసగట్టిన విక్రమార్కుడు, భేతాళుడు ఎక్కడ తనని అప్పు అడుగుతాడో అనుకుణి 'భేతాళో అసలే బాధల్లో వున్నావు, ఇప్పుడు నిన్ను రమ్మంటం కూడా భావ్యం కాదు, వస్తాను మరి' అంటూ అక్కడ నుంచి జారుకున్నాడు విక్రమార్కుడు.

ఏం చెయాలో పాలుపోక విక్రమార్కుడు వెళ్ళిన వైపే మాస్తూ వుండి పోయాడు భేతాళుడు.
★★★

మన
కథా
నాయకులు


# మహా కవుల మానస పుత్రులు

## బారిష్టరు పార్వతీశం

ఇంగ్లాండు నుండి వచ్చాక గ్రామంలో ఉన్నవారు అడిగే వివిధమైన విచిత్ర ప్రశ్నలకు కొంత ఇబ్బంది పడ్డా , మెల్లగా వాళ్ళు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ తనకు తోచినంత సహాయం చేస్తూ వాళ్ళలో ఒకడిగా మేలుగుతాడు పార్వతీశం . తరువాత సరస్వతి అనే అమ్మాయిని పెళ్ళిచేసుకుని నాయవాదిగా ప్రాక్టీసు మొదల పెడతాడు .మద్రాసు వెళ్లి న్యాయ శాస్త్రంలో మేలుకువలన్ని నేర్చుకుంటాడు .అప్పుడే ప్రకాశం పంతులు గారితో పరిచయం అవుతుంది.న్యాయవాదిగా అనతి కాలం లోనే మంచి పేరు తెచ్చుకుంటాడు. పేరుకు పేరు , డబ్బుకు డబ్బు సంపాదించటం తో పార్వతీశం తండ్రి ఆనందానికి హద్దులు లేకుండా పోతాయి. ఎ తండ్రికైనా తన కొడుకు ప్రయోజకుడు అవ్వటమే గా కావలిసింది .

ప్రకాశం పంతులు గారిని కలవడంటో దెస స్వతంత్ర సంగరం గురించి తెలుస్కుంటాడు . ఆయన ఇచ్చిన స్పూర్తితో గాంధీ గారి సభలకు హాజరయ్యి తాను కూడా ఉద్యంలోకి ప్రవేసిస్తాడు . తాను సంపాదించిన సంపదను స్వాతంత్ర్యోద్యమానికి ధార పోయడంమే కాకా పలు మార్లు జైలుకి వెళ్ళడం కుడా జరుగుతుంది. ఎక్కడి పార్వతీశం, ఎక్కడి లండన్ , ఎక్కడి స్వాతంత్ర ఉద్యమం . ఇవన్ని కలుపుతూ హాస్యం రచన చెయ్యటం మొక్కపాటి వారికే చెల్లింది .

ఇంతటి గొప్ప నవలను రచించినా దీనిని అమ్మటానికి మాత్రం నానా తిప్పలు పడాల్సి వచ్చింది మొక్కపాటి వారికి . ఒక ప్రముఖుని




(పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి) మాటలలో........ "ఒక రోజు కళాశాల నుంచి ఇంటి కొచ్చే సరికి మా ఇంటి అరుగు మీద వాలు కుర్చీలో కూర్చొని మా పిల్లలకి కథలు చెప్తూ నవ్విస్తున్నారు.. బారిస్టర్ పార్వతీశం నవలా రచయిత మొక్క పాటి నరసింహ శాస్త్రి గారు. కుశల ప్రశ్నలు అయింతర్వాత వచ్చిన పని చెప్పారు.



బారిష్టరు పార్వతీశం నవల ముఖ చిత్రం

"వాడెవడో చెప్పితే నమ్మి ఐదు వేల కాపీలేశాను బారిస్టర్ పార్వతీశం. పది హేనేళ్లయింది. ఇంకా పది హేను వందల పుస్తకాలు మిగిలి వున్నాయి. ఈ వూళ్లో నాలుగైదు హైస్కూళ్లున్నాయంట గదా.... ఒక్కొక్క ఉన్నత పాఠశాల ఇరవై అయిదు చొప్పున కొన వచ్చట. అంతా కొంటే వంద పుస్తకాలు ఖర్చు అవుతాయి. కాపి రూపాయా పావలా... రేప్పొద్దున వెళ్లి ఒక్కొక్క హెడ్మాస్టర్ ను కలుసు కోవాలి. పని ఎంత వరకు అవుతుందో? "...... నాకు చాల బాధ కలిగింది. బారిస్టర్ పర్వతీశం అంటే ఒక హాస్య మహా కావ్యం. దాన్ని అమ్ముకోడానికి రచయిత ప్రతి ఉన్నత పాఠశాలకూ ఎక్కే గుమ్మం దిగే గుమ్మంగా యాచించడమా?

"ఎన్ని పుస్తకాలు తెచ్చారు" అనడిగాను.

"వంద. అంటే నూట పాతిక రూపాయిలవి"

"మీరెక్కడికి వెళ్లకండి. అవి అమ్మడయే మార్గం నేను

మన
కథా
నాయకులు

# మహా కవుల మానస పుత్రులు

చూస్తాను" అన్నాను. ఆ మర్నాడు ఒక తెల్ల కాగితం మీద ఒక ఆహ్వాన పత్రికను రాశాను ఇలా. "మొక్క పాటి వారు వచ్చారు. వారి బారిస్టర్ పార్వతీశం నవల వారి సంతకం తో ఇస్తారు. పుస్తకం వెల ఎంత వున్నా పుస్తకం తీసుకున్నవారు మాత్రం వారికి పది రూపాయలివ్వాలి. జేబులో పదేసి రూపాయిలేసుకొని రేపు సాయింత్రం ఆరు గంటలకి స్థానిక లైబ్రరి డాబామీద జరిగే భావపురి రచయితల సమావేశానికి రావలసింది" అంటూ ఒక విద్యార్థికి ఆ కాగితం ఇచ్చి వూళ్లో వున్న లెక్చరర్లు, ప్లీడర్లు, ఉద్యోగులు, విద్యావంతులు ఇతర పుర ప్రముఖులలు చూపించి, వారు చూసి నట్లు సంతకాలు చేయించుకొని రమ్మని పంపించాను.

కాగితం మీద సంతకాలయితే అరవై మంది చేశారు. కాని సభకు వచ్చి మొక్క పాటి వారి సంతకంతో వున్న నవలని పదిరూపాయిలిచ్చి తీసుకోడానికి, ఆయన ఉపన్యాసం వినడానికి నూట పది మంది వచ్చారు. పుస్తకాలు వందే వుండడం వల్ల పది మందికి ఇవ్వలేక పోయాము. కాని రచయితకి గంటలో వెయ్యి రూపాలొచ్చాయి. అదీ ఎలా? భక్తి ప్రవృత్తులతో సంర్పించినవి. మొక్క పాటి వారు ఎంత సంతోషించారో.... నా చేతులు పట్టుకొని " నూట పాతిక వస్తే చాలనుకున్నాను. కాని వెయ్యి రూపాయిలొచ్చాయి.... నీ వల్లనే" అన్నారు. క్షమించండి ఇది నావల్ల గాదు, బాపట్లలో వున్న రసజ్ఞుల వల్ల ... ఒక మంచి గ్రంథాన్ని ... రచయిత చేతుల మీదుగా తీసుకోవాలనే అకాంక్ష వుండడం వల్లా....... ఇది వీరందరి రసజ్ఞత.. సంస్కారమూను.." అన్నాను. అదే ఈ రోజుల్లో అయితే సాధ్యమేనా?అసలు ఈ రోజుల్లో ఎంతమంది పుస్తకాలు చదువుతున్నారు, ఇక ఎంత మంది కొంటారు.

ఈ నవలను చలన చిత్రం గా కుడా మలచారు. 1940లో విడుదలయ్యిన బారిస్టర్ పార్వతీశం సినిమా తెలుగులో మొట్టమొదటి హాస్యకథా చిత్రం. ఈ సినిమాకు ఎచ్.ఎమ్.రెడ్డి దర్శకత్వం వహించాడు. లంక సత్యం ప్రధాన పాత్రలో నటించగా జి.వరలక్ష్మి పార్వతీశం భార్యగా నటించింది. ఈ సినిమా అనుకున్నంత ఆర్థిక విజయం సాధించలేకపోయినా మొదటి తెలుగు హాస్యకథ సినిమాగా గుర్తింపు తెచ్చుకుంది.

(వచ్చే వారం నుండి చిలకమర్తి వారి కథా నాయకుడు గణపతిని పరిచేయం చేయ్యబోతున్నాము .)

చిలకమర్తి లక్ష్మీనరసింహం ( సెప్టెంబరు 26, 1867 – జూన్ 17, 1946) కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణవాది, విద్యావేత్త. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన వారిలో చిలకమర్తి ఒకడు. మహాకవి, కళాప్రపూర్ణ ఈయన బిరుదులు. ఇరవైరెండేళ్ళ వయస్సు లో ఆయన రచించిన గయోపాఖ్యానం అనే నాటకం ప్రతులు లక్షకి పైబడి అమ్ముడుపోవటమనేది తెలుగు సాహిత్య చరిత్రలో అరుదైన విషయం 1916 లో మనోరమ, పత్రిక అనే పత్రిక స్థాపించాడు. దీని ద్వారా గణపతి, రాజరత్నము, రఘుకుల చరిత్ర (కాళిదాసు రచన రఘువంశానికి అనువాదం), సిద్ధార్థ చరిత్ర వంటివి ప్రచురించాడు.


(ఇంకా ఉంది )

టెక్నాలజీ

# కృత్రిమ మేధా ఉపకరణాలు -4
# డీప్ ఫేక్ వీడియో

పి. దేవకాంత్

ఇటీవలి కాలంలో కొందరు సినీ సెలెబ్రిటీలు ఈ డీప్‌ఫేక్ టెక్నాలజీకి బాధితులుగా మారుతున్నారు డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోలు, ఆడియోలపై చాలా ఆందోళన వ్యక్తమవుతోంది. అభ్యంతరకర, తప్పుదోవ పట్టించే కంటెంట్, తప్పుడు సమాచారం డీప్ ఫేక్ వల్ల వ్యాప్తి చెందుతోంది. అన్ని వర్గాల నుంచి దీనిపై ఆందోళన వస్తోంది. ఈ క్రమంలో భారత అదే అద్దం ఎదుట నిల్చున్న వ్యక్తి కాకుండా కొన్ని హర్రర్ సినిమాల్లో చూపించినట్లు వేరే వ్యక్తి ప్రతిబింబం కనిపిస్తే? సరిగ్గా ఇదే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో చేయగలిగితే డీప్ఫేక్. డీప్ లెర్నింగ్, ఫేక్ కలిపి డీప్ ఫేక్గా వ్యవహరిస్తారు. లేని వ్యక్తిని ఉన్నట్లు, అతడే స్వయంగా మాట్లాడుతున్నట్లు చేయడం ఈ టెక్నాలజీ సొంతం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ అయిన వాటిని ఈ టెక్నాలజీతో సుసాధ్యం చేసి చూపించొచ్చు. ఎప్పుడో చనిపోయిన నటుడిని మళ్లీ తెరపై చూపించడానికి ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. హిందీ, ఇంగ్లీష్ లో మాత్రమే మాట్లాడే నైపుణ్యం కలిగిన వ్యక్తి స్థానిక భాషలో మాట్లాడుతున్నట్లుగా వీడియోలు రూపొందించడానికి వీలు పడుతుంది. అవసరమైతే డబ్బింగ్




ప్రభుత్వం కూడా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఫిర్యాదు వచ్చిన 36 గంటల్లోగా తమ ప్లాట్‌ఫామ్‌ల్లో డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించాలని ఆదేశాలు ఇచ్చింది

సాధారణంగా అద్దంలో మనల్ని మనం చూసుకుంటే కనిపించేది ప్రతిబింబం.

లెర్నింగ్ సాయంతో వ్యక్తుల ఫొటోలు, వీడియోలు, ఆడియోలను దీని ద్వారా రూపొందించొచ్చు. సింపుల్గా చెప్పాలంటే అచ్చం వేరే వ్యక్తికి డూప్ సృష్టించడం ఈ టెక్నాలజీతో సాధ్యమవుతోంది..

డీ ప్ ఫేక్ టెక్నాలజీని క్రియేటివ్, ఎంటర్టైన్మెంట్ కోసం రూపొందించింది. అసాధ్యం

అవసరం లేకుండా ఆ వ్యక్తి స్వరాన్ని యథాతథంగా డీప్ ఫేక్ టెక్నాలజీ సాయంతో మార్చొచ్చు.

డీప్ఫేర్లు ('డీప్ లెర్నింగ్' మరియు 'ఫేక్' అనేవి ఒక వ్యక్తి పోలికను మరొకరితో నమ్మదగిన విధంగా భర్తీ చేయడానికి డిజిటలా మార్చ బడ్డాయి. డీప్ ఫేక్ లు లోతైన ఉత్పాదక పద్ధతుల




ద్వారా ముఖ రూపాన్ని మార్చడం, నకిలీ కంటెంట్ను సృష్టించే చర్య కొత్తది కానప్పటికీ, డీప్ ఫేక్లు మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుండి శక్తివంత మైన సాంకేతికతలను ప్రభావితం చేస్తాయి, తద్వారా ద శ్య, ఆడియో కంటెంట్ ను సులభంగా మోసగించవచ్చు. డీప్ ఫేక్ ను రూపొందించ డానికి ఉపయోగించే ప్రధాన మెషిన్ లెర్నింగ్ పద్ధతులు లోతైన అభ్యా సంపై ఆధారపడి ఉంటాయి, ఆటోఎన్కోడర్లు, ఉత్పాదక వ్యతిరేక నెట్వర్క్లు వంటి ఉత్పాదక నాడీ నెట్వర్క్ ఆర్కిటెక్చర్లకు శిక్షణ ఇస్తాయి. ప్రతిగా ఇమేజ్ ఫోరెన్సిక్స్ రంగం తారుమారు చేయబడిన చిత్రాలను గుర్తించే పద్ధతులను అభివృద్ధి చేస్తుంది. పిల్లల లైంగిక వేధిం పుల మెటీరియల్, సెలబ్రిటీల అశ్లీల వీడియోలు, రివెంజ్ పోర్న్, ఫేక్ న్యూస్, బూటకపు మాటలు, బెదిరింపులు ఆర్థిక మోసాలను రూపొం దించడంలో డీప్ ఫేక్ లు దృష్టిని ఆకర్షించాయి. డిపే ఫేక్ ద్వారా తప్పు డు సమాచారం ద్వేషపూరిత ప్రసంగం వ్యాప్తి చెందడం వల్ల ప్రజా స్వామ్య వ్యవస్థల యొక్క ప్రధాన విధులు నిబంధనలను అణగదొక్కే అవకాశం ఉంది. వ్యక్తులను ప్రభావితం చేసే నిర్ణయాలలో పాల్గొనడం, సామూహిక ఎజెండాలను నిర్ణయించడం రాజకీయ సంకల్పాన్ని తెలి యజేసే నిర్ణయం తీసుకోవడం ద్వారా జోక్యం చేసుకోవడం.





కొద్ది రోజుల క్రితం బ్రిటన్ కు చెందిన ఒక మహిళ వీడియోకు నటి రష్మిక మందన్న డీప్ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో ప్రకటనలుస ప్రాయోజిత పోస్టల రూపంలోనూ ఉంటున్నాయి. షారుక్ ఖాన్, విరాట్ కోహ్లీ, అక్షయ్ కుమార్ వంటి వీఐపీల డీప్ఫేక్లు ఈ మధ్య కనిపించాయి.

అనంతరం కత్రినా కైఫ్ డీప్ఫేక్ వీడియో కూడా వచ్చింది. ఇప్పుడు ఈ వరుసలో ప్రధాని మోదీ కూడా చేరిపోయారు. ఆయర గర్బా పాడుతున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. అయితే ఇది ఏఐ ద్వారా రూపొందించిన ఫేక్ వీడియో. దీనిపై ప్రధాని స్వయంగా స్పందించారు. ఈ సందర్భంగా 'డీప్ఫేక్' వీడియో (deepfake video threat) లపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని సృష్టించడానికి కృత్రిమ మేధ (artificial intel-ligence) ను ఉపయోగించడం సమస్యాత్మకమని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు.

★★★

కార్టూన్స్

## నవ్వండి ప్లీజ్!



# జీవన చిత్రాలు

## ఎయిర్పోర్ట్ ఫైర్ ఫైటర్ దిశా నాయక్




అగ్ని ప్రమాదాలు.. ఎప్పుడు, ఎక్కడ, ఎలా జరుగుతాయో ఊహించలేం! ఇలాంటి అనుకోని ప్రమాదాల నుంచి ప్రజల్ని రక్షించాలంటే సమయాభావంతో సంబంధం లేకుండా, రేయింబవళ్లు అలుపు లేకుండా పనిచేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఇలాంటి అగ్నిమాపక దళాల్లో పురుషులే ఎక్కువగా కనిపిస్తుంటారు. అగ్నిప్రమాదాలు ప్రాణాంతకం. ఎయిర్పోర్ట్లో జరిగే అగ్ని ప్రమాదాలు మరీ తీవ్రం. సెకన్ల వ్యవధిలో చావు బతుకులు నిర్ణయమవుతాయి సరిగ్గా స్పందించకపోతే. అందుకే ప్రత్యేకంగా 'ఏరోడ్రోమ్ రెస్క్యూ అండ్ ఫైర్ఫైటింగ్' (ఏ.ఆర్.ఎఫ్.ఎఫ్.) సర్వసమయాల్లోనూ సిద్ధంగా ఉంటుంది ప్రతి ఎయిర్పోర్ట్లో. అయితే ఈ విభాగంలో స్త్రీల ప్రాతినిధ్యం చాలా తక్కువ. మహిళలున్నా క్షేత్రస్థాయిలోకి వెళ్లడం అరుదు! కానీ గోవాకు చెందిన దిశా గోవింద్ నాయక్ ఈ గ్లాస్సీలింగ్ని బద్దలుకొట్టింది.





విమానాశ్రయాల్లో అగ్నిమాపక సేవలందించే 'ఏరోడ్రోమ్ రెస్క్యూ ఫైర్ ఫైటింగ్ (ARFF) యూనిట్'కు ఎంపికైన తొలి

## జీవన చిత్రాలు




మహిళా ఫైర్ఫైటర్గా ఘనత సాధించింది. ఇటీవలే మరో మెట్టెక్కి 'క్రాష్ ఫైర్ టెండర్ ఆపరేటర్'గానూ సర్టిఫికేషన్ పొందిన ఆమె.. ఈ ఘనత సాధించిన తొలి మహిళా ఫైర్ఫైటర్గానూ చరిత్రకెక్కింది. ఈ నేపథ్యంలో దిశ ఫైర్ఫైటింగ్ జర్నీ గురించి తెలుసుకుందాం.

దిశది గోవాలోని పెర్నెం అనే ప్రాంతం. చిన్నతనం నుంచి సాహసాల్ని ఇష్టపడే ఆమె.. ఈ తరహా యాక్టివిటీల్లోనే చురుగ్గా పాలుపంచుకునేది. స్కూల్లో సైక్లింగ్, ఇతర ఆటల్లో మెరుగ్గా రాణించేది. ఈ క్రమంలోనే పలు పోటీల్లో పాల్గొని మెడల్స్ కూడా అందుకుందామె. అయితే భవిష్యత్తులో యూనిఫాం ధరించి, దేశ సేవకు అంకితమయ్యే ఉద్యోగమే చేయాలని నిర్ణయించుకున్నానంటోంది దిశ.

అయితే చదువు పూర్తయ్యాక అలాంటి ఉద్యోగం ఏమీ దొరకలేదు. 2021లో గోవాలోని 'మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్'లో ఫైర్ఫైటర్ ఉద్యోగాలకు పోస్టులు పడ్డాయి. ఎయిర్పోర్ట్ అగ్నిమాపక దళం లో అప్పటికి ఎవరూ అమ్మాయిలు లేకపోయినా దిశా అప్లై చేసింది. 'మా అమ్మాయి చిన్నప్పటి నుంచి చాలా చురుకు. మోటర్ సైకిల్ నడిపేది. రన్నింగ్ బాగా చేసేది. ఆమె ఫైర్ఫైటర్గా చేరతానంటే రాణిస్తుందనే నమ్మకంతోనే ప్రోత్సహించాం' అంటారు తల్లిదండ్రులు. వారి ప్రోత్సాహంతో జూన్ నెలలో ఉద్యోగంలో చేరింది దిశా.

క్రాష్ ఫైర్ టెండర్ అనేది అగ్నిమాపక యంత్రాన్ని పోలి ఉండే వాహనం. విమానాశ్రయాల్లో, విమానాలు ల్యాండ్ అయ్యే సమయంలో ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే తక్షణమే మంటలార్పేలా ఈ ఫైర్ ఇంజిన్ను డిజైన్ చేశారు. ఈ వాహనాన్ని నడపడంలో, ఆపరేట్ చేయడంలో కఠోర శిక్షణ తీసుకొని, సంబంధిత పరీక్షలన్నీ పాసై.. ఇటీవలే 'క్రాష్ ఫైర్ టెండర్ ఆపరేటర్'గా సర్టిఫికేషన్ పొందింది. దిశ. తద్వారా దేశంలోనే ఈ ఘనత సాధించిన తొలి మహిళా ఫైర్ఫైటర్గా చరిత్ర సృష్టించింది.

ఉద్యోగంలో చేరినప్పటి నుంచి దిశాలోని చురుకుదనం, అంకితభావం పై అధికారులు గమనించారు. కేవలం సహాయక సిబ్బందిగా ఉండటం కంటే క్రాష్ ఫైర్ టెండర్ను నడిపేందుకు ఆమె ఆసక్తి చూపడం గమనించి ఆమెను ట్రైనింగ్కి పంపారు. తమిళనాడులోని నమక్కల్లో ఆరునెలల పాటు శిక్షణ తీసుకుంది దిశ ఎయిర్పోర్ట్లో అగ్నిప్రమాదాలు సంభవించే తీరు, ఏ ప్రమాదంలో సి.ఎఫ్.టి.ని ఎలా ఉపయోగించాలి... అక్కడ ఆమెకు నేర్పించారు. తిరిగి వచ్చాక ఉన్నతాధికారులు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఆమె ప్రావీణ్యాన్ని నిర్ధారించి సి.ఎఫ్.టి ఆపరేటర్ ప్రమోట్ చేశారు. 'ఆమె అన్నిరకాల పరీక్షల్లో ఉత్తమంగా నిలిచింది' అని తెలిపారు.

★★★

బహుమతి పొందిన కథ

# మంగ భాను ది గ్రేట్!.

హాస్య కథ

కె.వి.సుమలత

"ఏంటమ్మాయ్ మంగ భాను? ఈ రోజు చాలా ఉత్సాహంగా కనిపిస్తున్నావు. ఏంటి విశేషం?" కుతూహలంగా అన్నాడు అకౌంటెంట్ రమణారావు.

" మనం ఎప్పుడూ హుషారే సార్! ఆ క్యాషియర్ సుబ్బారావు గారి లాగా బ్యాంక్ భారం అంతా తానే మోస్తున్నట్లు, తను లేకపోతే బ్యాంక్ లేనట్లు, క్యాషియర్ ఉద్యోగం ఏదో కష్టమైనట్లు బిల్డప్ ఇచ్చే అలవాటు నాకు లేదు సర్! "... అంది మంగ భాను.

"మరి సుబ్బారావు క్యాషియర్ ఉద్యోగం చాలా రిస్క్, కష్టమంటాడు?" అన్నాడు రమణారావు.

"ఏం కష్టం సార్! నేనైతే ఎడమ చేత్తో చేసి పడేస్తాను" అంది మంగ భాను.

"అది సరే కానీ ఇవ్వాళ బ్యాంక్ కి ఇంత తొందరగా వచ్చేసావేంటి?" అన్నాడు రమణారావు.

" నేను ఎప్పుడూ కరెక్ట్ టైం కే వస్తానండి. ఇవ్వాళ క్యాష్ ఆఫీసర్ సుబ్బారావు గారి సీట్ లో నేనే కూర్చోవాలి సర్. ఆయన మామగారికి ఆరోగ్యం బాగా లేదని లీవ్ పెట్టారు..." అంది మంగ భాను.

"అమ్మో! మంగ భాను జాగ్రత్త! అసలే ఈ ఊరు వాళ్ళు చదువుకోకపోయినా చాలా తెలివి తేటలు చూపిస్తారు... ఆవులిస్తే పేగులు లెక్కబెట్టేంత సమర్థత ఉంటుంది. ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి డబ్బు తీసుకునేటప్పుడు... ఇచ్చేటప్పుడు కూడా!" అవకాశం దొరికింది కదా అని సాగదీసాడు.

"మనకు అలాంటి భయాలేం లేవు సర్! మనముందు అవేం నడవవు. క్యాష్ కౌంటర్ అంటే అంత భయపడాల్సిన పనేముంది సర్? డబ్బులు తీసుకోవడం, కౌంటింగ్ మిషిన్ లో పెట్టి లెక్క చూడడం, ఖాతాలో జమ చేయడం... అందులో అంత శ్రమ కూడా ఉండదు సర్!. అదే నేనయితే పేరుకి క్లర్క్ ని అన్న మాటే కానీ ఎన్ని పనులుంటాయి? అకౌంట్ ఓపెనింగ్లు , నెఫ్ట్, ఆర్ టి జి ఎస్ లు, ట్రాన్స్ఫర్ లు ఎన్ని రకాల పనులు చేయాలి సర్? క్యాష్ కౌంటర్ లో పెద్ద పనేముంటుంది?" తేలికగా తీసి పారేస్తూ అంది మంగ భాను.

"నీ కంత తేలికగా అనిపిస్తుందంటే పర్వాలేదు మంగ భాను! నువ్వు చాలా గ్రేట్ అన్న మాటే! !" అన్నాడు తన సీట్లో కూర్చుంటూ రమణారావు.

లోపలకు వస్తున్న కస్టమర్లను చూసి క్యాషియర్ సీట్లో రెడీగా కూర్చుంది మంగ భాను.

మంగ భాను విజయవాడ లో అసోసియేట్ క్లర్క్ గా మూడు సంవత్సరాల నుండి ఉద్యోగం చేస్తుంది. స్వంత ఊరు గుడివాడలో ఖాళీ లేకపోవడంతో పదిహేను కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆరుగొలను బ్రాంచ్ కి ఈ మధ్యే పోస్టింగ్ ఇచ్చారు.

క్యాష్ కౌంటర్ లో కూర్చున్న మంగ భాను ఒకొక్కరి దగ్గర నుండి డబ్బు తీసుకుని, లెక్కపెడుతూ, అకౌంట్లో జమ చేస్తుంది. మధ్య మధ్యలో రమణారావు వంక చూస్తూ తానెంత ఈజీ గా క్యాష్ కౌంటర్ నడుపుతోంది తెలిసేలా కస్టమర్లతో మాట్లాడుతోంది. అంతలో ఒక ముసలమ్మ రావడం కౌంటర్ దగ్గర నుండి చూసింది.

ఆ ముసలమ్మ క్యాష్ కౌంటర్ దగ్గరకు రాకుండా బ్యాంక్ లో అటెండర్ పని చేసే మేరీ దగ్గరకు వెళ్ళింది.

"అమ్మాయ్! నాకు చదువు రాదు, కొంచెం నేను తెచ్చిన డబ్బులు జమ చేసే కాగితం మీద రాసిస్తావా?" బ్యాంక్ లో పని చేసే మేరీ దగ్గరకు వెళ్ళి అడిగింది ముసలమ్మ.

బహుమతి పొందిన కథ

# మంగ భాను ది గ్రేట్!.

"మామ్మ గారు! మీతో పాటు తోడుగా ఎవరినయినా తీసుకు రావొచ్చు కదా?" అడిగింది మేరీ.

ఆ ముసలమ్మ నాకు చెవులు సరిగా వినబడవు అని సైగలతో మేరీకి చెప్పింది.

"అక్కా! బ్యాంకు దాకా తోడు రమ్మన్నావు! వచ్చేదాకా ఆగకుండా వచ్చేసావేంటి?" అంటూ వెనుక నుండి ఈ ముసలమ్మ కంటే వయసులో కాస్త చిన్నదానిలాగా ఉన్నావిడ వాళ్ళ దగ్గరకు వచ్చింది.

"ఈమె వరుసకి నా చెల్లెలు... నాతో పాటు నేను ఎక్కడికెళ్లినా వస్తుంది" మేరీతో అన్నది ముసలమ్మ.

"సరే! డిపాజిట్ ఫామ్ మీద సంతకం పెట్టండి. మీ పేరేమిటి? " అంది మేరీ.

ఆ మాటలన్నీ ముసలమ్మకి బిగ్గరగా అరిచి అర్థం చేయించింది చెల్లెలు.
"ఈమె పేరు సుభద్రమ్మ, నాకు అక్కవరస... నాపేరు లక్ష్మి" అంది ఆమె.

"సరే! ఒక లక్షా నలభై వేల రూపాయలు జమ చేస్తున్నట్లు కాగితం మీద రాసి ఇవ్వు" అన్నది సుభద్రమ్మ.

ఒకసారి సుభద్రమ్మని ఎగా దిగా చూసి "అంత డబ్బు తెచ్చారా?" సైగలతో అన్నది మేరీ.

"తెచ్చాను" అన్నట్లు సంచి చూపించింది సుభద్రమ్మ.

"మా అక్క లెక్క సరిగ్గానే చెప్తుందమ్మా! నిన్న వాళ్లకు పొలం కౌలు తాలూకు డబ్బులు వచ్చాయి" వత్తాసు పలికింది చెల్లెలు.

డిపాజిట్ ఓచర్ మీద ఒక లక్షా నలభై వేల రూపాయలు రాసి ఇచ్చింది మేరీ.

"మేడం! సుభద్రమ్మ అనే ఆవిడ లక్షా నలభై వేల రూపాయలకు ఓచర్ రాయించుకుంది. ఆమెకు చెవులు సరిగ్గా వినబడవట. తోడుగా వాళ్ల చెల్లెలిని తీసుకొచ్చింది." అని మంగ భాను దగ్గరకు వచ్చి చెప్పింది మేరీ.

"సరే పంపు! పాపం ముసలమ్మ కదా తోడు ఉండాలి" నవ్వుతూ అంది మంగ భాను.

మేరీ ఇచ్చిన ఓచర్ తీసుకొని మంగ భాను కౌంటర్ దగ్గరకు వచ్చి ఇచ్చింది సుభద్రమ్మ.

ఓచర్ ఒక చేతిలో పట్టుకొని డబ్బుల కోసం చెయ్యి చాచింది మంగ భాను.

తన దగ్గర ఉన్న సంచి చెల్లెలి చేతికి ఇచ్చి అందులో నుండి మూడు చిన్న సంచులు బయటకు తీసింది సుభద్రమ్మ.

ముందు ఒక సంచి తీసి అందులో డబ్బులు మంగ భాను చేతికి ఇచ్చింది.

మొదటి సంచిలో అన్నీ వంద కాగితాలు ఉన్నాయి. అవి లెక్కబెడితే ఇరవై వేలు వచ్చాయి.

"ఇవి ఇరవై వేలు" అని ముసలమ్మ చెల్లెలికి లెక్క చెప్పి ఓచర్ మీద డినామినేషన్ వేసింది మంగ భాను.

రెండవ సంచిలో నుండి డబ్బులు తీసి ఇచ్చింది సుభద్రమ్మ. అందులో అన్నీ ఐదు వందల రూపాయల కాగితాలు ఉన్నాయి.

"ఇవి రెండు సెక్షన్లు ఉన్నాయి అంటే లక్ష రూపాయలు ఉన్నాయి" అని ముసలమ్మ చెల్లెలుతో అన్నది మంగ భాను.

మూడవ సంచిలోని డబ్బులు తీసి ఇచ్చింది సుభద్రమ్మ. అందులో రెండు వందల రూపాయల కాగితాలు ఉన్నాయి.

"ఇవి యాభై కాగితాలు ఉన్నాయి. అంటే పది వేల రూపాయలు... మొత్తం కలిపి లక్షా ముప్పయి వేల రూపాయలు. ఈ మామ్మ గారు లక్షా నలభై వేల రూపాయలకు వోచర్ రాయించారు. ఇందులో ఇంకా పది వేలు తగ్గాయి" ముసలమ్మ చెల్లెలుతో అన్నది మంగ భాను.

"ఇంకా పది వేలు నువ్వు ఇవ్వాలి, అవి మొత్తం లక్షా ముప్పై వేలు ఉన్నాయి" ఆవిడ ముసలమ్మతో బిగ్గరగా అరిచి చెప్పింది.

"నేను లక్షా నలభై వేలు ఈ అమ్మాయికిచ్చాను, ఇప్పుడు పదివేలు లేవంటే ఎలా? నీ పేరేమిటి? నీ మీద కంప్లైంట్ చేస్తాను." సుభద్రమ్మ చేతులు తిప్పుకుంటూ అరుస్తుంది.

"చేస్కో... నాపేరు భాను" అంది బింకంగా.

"కాదు... కాదు... ఆ అమ్మాయి పేరు మంగ భాను" అన్నాడు రమణారావు.

మంగ భాను చుర చుర చూసింది రమణారావు వైపు...

"మంగ భానువి కాదు నువ్వు దొంగ భానువి" అంది సుభద్రమ్మ కోపంగా.

మంగ భాను గుండెల్లో రైళ్ళు పరుగెత్తడం నెమ్మదిగా మొదలు పెట్టాయి. ఆమె గుండె వేగం దడ దడ మనే శబ్దంతో పెరిగి ఆమెకే వినిపిస్తుంది.

"నాకెక్కడ ఇచ్చారు? మామ్మ గారు ఇచ్చినవన్నీ ఒకో సంచి లెక్క చూసి

బహుమతి పొందిన కథ

# మంగ భాను ది గ్రేట్!.

మీకు చెప్తున్నాను కదా ఆంటీ! మీరు చూస్తున్నారు కదా? " సుభద్రమ్మ చెల్లెలిని సాక్ష్యం అడిగింది మంగ భాను.

"అవును... నేను చూస్తున్నానమ్మాయ్!" అంటూ ముసలమ్మ వైపు చూసి "అక్కా! నీ సంచిలో ఒకసారి సరిగ్గా చూడు. ఈ అమ్మాయికి నువ్వు లక్షా ముప్పై వేలు మాత్రమే ఇచ్చావు" చేతులతో సైగలు చేస్తూ, అరుస్తూ చెప్పింది చెల్లెలు.

'హమ్మయ్యా! ఈవిడ నాకు సపోర్ట్ గా మాట్లాడుతుంది ' మనసులో అనుకుంది మంగ భాను.

"నీకు ఆ అమ్మాయికి ముందే చుట్టరికం ఉందా? నాకు చుట్టమని నిన్ను తీసుకొస్తే నువ్వు ఆ అమ్మాయి తరపున మాట్లాడుతున్నావు. నేను లక్షా నలభై వేలు ఇచ్చాను, పది వేలు ఎక్కడో లోపల దాచేసుకుంది" అరుస్తూ అంది సుభద్రమ్మ.

ఆ గొడవ అప్పటి వరకు ఒక కంటితో చూస్తున్న రమణారావు సీట్ దగ్గర నుండి లేచి అక్కడకు వచ్చాడు.

"సార్ చూడండి! ఈ మామ్మ గారు లక్షా నలభై వేల రూపాయలకు ఓచర్ రాయించుకొని నాకు లక్షా ముప్పై వేలు ఇచ్చారు. ఇదిగో డినామినేషన్. లక్షా నలభై వేలు ఇచ్చాను అని గొడవ చేస్తున్నారు" నుదిటి మీద చెమటను తుడుచుకుంటూ అన్నది మంగ భాను.

"మంగ భాను! నువ్వు కంగారు పడుతున్నావా? క్యాష్ కౌంటర్ లో పని చేయడం అనేది నీకు చాలా తేలిక కదా? పోతే ఒక పది వేలు నీ అకౌంట్ లో నుండి కట్టేస్తావు. అంతే కదా?" అన్నాడు రమణారావు.

"సార్! మీరు అవకాశం చూసుకొని నన్ను మాటలతో కొట్టకండి. ప్లీజ్... ఆవిడకు అర్థమయ్యేలా చెప్పండి" అంది మంగ భాను.

"అమ్మాయ్ మంగ భాను! నీకు ఈ మాటలు సూట్ అవడం లేదు ఎందుకంటే ఏక చక్రం తిప్పుతూ అవలీలగా అన్ని రకాల పనులు చేయగలవు. నువ్వేం సుబ్బారావు కాదు" ముక్కు మీదకు జారుతున్న కళ్లద్దాలు పైకి తోసుకుంటూ అన్నాడు రమణారావు.

అప్పటికే 'దేవుడా! దేవుడా... నువ్వే నన్ను కాపాడాలి... వీరాంజనేయా నువ్వే కాపాడాలి! ఏడుకొండలవాడా... వెంకట రమణా నువ్వే నన్ను కాపాడాలి! వినాయకా... ఈ కష్టం నుండి నువ్వే నన్ను కాపాడాలి!సాయిబాబా! నువ్వే నన్ను కాపాడాలి" అంటూ ముక్కోటి దేవతలకి మనసులో మొక్కుకుంటూ కళ్ళు మూసుకుని పదేపదే చెంపలు టపా టపా మని కొట్టుకుంటోంది మంగభాను.

"ఎందుకమ్మ మంగ భాను అలా టపా టపా చెంపలు వాయించుకుంటున్నావు? ఊత పదం లాగా ఇది ఊత అలవాటా?" మళ్లీ అన్నాడు రమణారావు.

"ఇప్పుడు నా ఊత అలవాట్ల గురించి ఎందుకు సార్? ముందు ఈ కష్టం నుండి నన్ను బయటకు లాగండి" రెండు చేతులు జోడించి దండం పెడుతూ అన్నది మంగ భాను.

"అయ్యో! అంత భయం ఎందుకు మంగ భాను? నువ్వు అవలీలగా ఏదయినా చేయగలవు. ఇక ఈ క్యాష్ ఆఫీసర్ పని చేయడం నీకు చాలా పెద్ద లెక్కా? నువ్వు ఆరితేరిన క్లర్క్ వి , సమర్థురాలివి!" అన్నాడు రమణారావు.

"సార్! బుద్ధి తక్కువై ఎక్కువ మాటలు మాట్లాడేసాను... కొంచెం వీళ్లతో మాట్లాడి సర్దుబాటు చేయండి" బిక్క మొహంతో అన్నది మంగ భాను.

"మీరు ఇంటి దగ్గర డబ్బులు లెక్కపెట్టేటప్పుడు పొరపాటు పడ్డారేమో మామ్మగారు" ముసలమ్మ వైపు తిరిగి అన్నాడు రమణారావు.

ఆవిడకు మామ్మ అన్న పదం ఒక్కటే వినబడింది.

"ఏమయ్యా! నేను నీకు మామ్మనా? కాస్త జుట్టు నెరిస్తే మామ్మనేనా? నా వయసుకి సమానంగా ఉన్నావు నన్ను మామ్మ అంటున్నావా?" ఇంతెత్తున అరుస్తూ రమణారావు మీద పడింది సుభద్రమ్మ.

"అమ్మా! నాకు నీ పేరు తెలియక అలా పిలిచానులే వదిలేయమ్మా" అదిరిపోయి చేతులెత్తి దండం పెట్టాడు రమణారావు.

"ఈవిడ డబ్బులు తెచ్చిన సంచిలో ఇంకా ఏమయినా ఉన్నాయేమో చూడమని నువ్వు చెప్పమ్మా!" అని ముసలమ్మ చెల్లెలితో అన్నాడు రమణారావు.

"అక్కా! ఆ సంచి నాకు ఇవ్వు... అందులో డబ్బులు ఉన్నాయేమో చూస్తాను" సైగలతో అన్నది ముసలమ్మ చెల్లెలు.

కోపంగా సంచి దులిపింది ముసలమ్మ. అందులో నుండి సత్తురూపాయల బిళ్ళలు రెండు మాత్రమే కిందపడ్డాయి.

"నేను మొత్తం డబ్బులు ఇచ్చాను... పది వేలు ఈ అమ్మాయి లోపల దాచేసుకుంది. ఆ అమ్మాయికి, ఈ ముసలాయన తోడు వచ్చాడు. నాకు నా పది వేలు ఇచ్చేవరకు నేను ఇక్కడ నుండి

బహుమతి పొందిన కథ

# మంగ భాను ది గ్రేట్!.

వెళ్లను" అని భీష్మించుకుని కూర్చుంది ముసలమ్మ.

"అక్కా! ఇది బ్యాంకు... అట్లా కూర్చోకూడదు, లే!" అని రెండు చేతులతో బలవంతంగా ముసలమ్మను లేపింది ఆమె చెల్లెలు.

"అమ్మాయ్ మంగ భాను! నువ్వేమైనా ఆ పది వేలు పొరపాటుగా లోపల వేసుకున్నావేమో చూడు!" కంగారుగా అన్నాడు రమణారావు.

"సార్... సార్... నేనెందుకు లోపల వేసుకుంటాను? మీరు కూడా నన్ను అనుమానిస్తున్నారా? మీరే ఇటు వచ్చి చూడండి సర్ " అంటూ క్యాష్ డ్రాయర్ లాగింది మంగ భాను.

క్యాష్ పెట్టుకునే డ్రాయర్లో మొత్తం ఆరు విభాగాలు ఉన్నాయి. అందులో వందలు, రెండు వందలు, ఐదు వందలు, రెండు వేలు, పదులు యభైల కాగితాలు వేటికవి వేరు వేరుగా ఉన్నాయి.

ఆ రోజు ఉదయం నుండి జమయిన డబ్బులన్నీ సిస్టంలో క్యాష్ డ్రాయర్ ఓపెన్ చేసి చూసింది. ఫిజికల్ క్యాష్ కి సిస్టమ్లో ఉన్న క్యాష్ కి లెక్క సరిగ్గా సరిపోయింది.

"సార్! చూడండి... నా దగ్గర నేను ఉదయం నుండి తీసుకున్న డబ్బులు మాత్రమే ఉన్నాయి. అదనంగా ఏమీ లేవు, మరి ఆ మామ్మ గారు నేను లోపల వేసుకున్నాను అంటున్నారు" టెన్షన్ పడుతూ అన్నది మంగ భాను.

"మంగ భాను... నువ్వు గ్రేట్ క్లర్క్ వి. ఈ సమస్య నుండి బయట పడటం నీకు చిటికె వేసినంత పని. నువ్వు టెన్షన్ పడకుండా కిందంతా వెతుకు, ఒకవేళ కింద పడేసావేమో..." అన్నాడు రమణారావు.

టపా టపా చెంపలు వేసుకుంది మంగ భాను.

"సార్! ఇక ముందెప్పుడూ నేను అలా మాట్లాడను...మీరు ఇక అలా నన్ను ఎగతాళి చేయకండి సర్ ! నాకు బుద్ధి వచ్చింది" అంది మంగ భాను.

"ఆ అమ్మాయి ఎక్కడో దాచేసింది, అందుకే అలా చెంపలు వేసుకుంటోంది..." కొర కొర చూస్తూ అన్నది ముసలమ్మ.

"అలా దాచేస్తే నా ఉద్యోగం పోతుంది మామ్మ గారు! మీరు నా గురించి తప్పుగా మాట్లాడకండి" అన్నది మంగ భాను.

"బ్యాంకులో అలాంటి దొంగ పనులు ఉద్యోగం చేసే వాళ్ళు చేయరు అక్కయ్య గారు! మీరు డబ్బులు సరిగ్గా లెక్క పెట్టుండరు... ఆ అమ్మాయి కొత్తగా ఈ సీట్లో కూర్చుంది మీరు ఇంకా భయపెట్టకండి" అన్నాడు రమణారావు.

రమణారావు మాటలు ఈ దఫా కూడా బాగానే వినిపించాయి సుభద్రమ్మకి.

"మీరు మీరు కలిసిపోయి నా డబ్బులు కొట్టేస్తున్నారా? కొత్తగా కూర్చుందని మీరే అంటున్నారు కదా? కొత్తమ్మాయి గురించి మీకేం తెలుసు?" ముసలమ్మ రంకెలు వేస్తుంది.

"ఈవిడకి నచ్చచెప్పమ్మా నువ్వైనా! బ్యాంకులో ఇలా అరవకూడదు. ఇంటికెళ్ళి తాపీగా అరుచుకోమను. మరచిపోయి ఇంటి దగ్గర ఉంచేసిందేమో చూసి రమ్మనండి" అన్నాడు ముసలమ్మ చెల్లితో రమణారావు.

"అక్కా! డబ్బులు ఇంట్లో పెట్టావేమో చూసి వస్తావా?" అని ముసలమ్మకు అర్థమయ్యే రీతిలో చెప్పింది ఆమె చెల్లెలు.

"నేను ఇక్కడ నుండి అసలు కదలను, నా డబ్బు నాకు ముఖ్యం" అన్నది ముసలమ్మ.

"పోనీ! నేను వెళ్లి చూసి వస్తాను... మీ ఇంటి తాళం చెవి ఇవ్వు" అన్నది చెల్లెలు.

"ఆ! అలా ఎందుకిస్తాను! డబ్బులు ఈ అమ్మాయి తీసుకుంటే మా ఇంట్లో ఎందుకుంటాయి?" చెల్లెలి వంక అనుమానంగా చూస్తూ అన్నది సుభద్రమ్మ.

ఈ గొడవంతా క్యాబిన్లో నుండి గమనిస్తున్న మేనేజర్ లేచి బయటకు వచ్చాడు.

"ఏం జరిగింది మంగ భాను?" అడిగాడు మేనేజర్.

"సర్! ఈ మామ్మ గారు లక్షా నలభై వేల రూపాయలకు ఓచర్ రాయించుకొని వచ్చారు. నాకు లక్షా ముప్పైవేలు ఇచ్చారు. పదివేలు తక్కువయ్యాయి, అవి నేను తీసానంటున్నారు." కంగారు పడుతూ చెప్పింది మంగ భాను.

"అమ్మా! ఇది బ్యాంకు... ఇక్కడ సి సి కెమెరాలు ఉంటాయి. నువ్వు డబ్బు ఇవ్వడం, ఆ అమ్మాయి తీసుకోవడం అన్నీ రికార్డ్ అవుతాయి. మనం అందులో చూద్దాం. మీరు కంగారు పడి ఆ అమ్మాయిని కంగారు పెట్టకండి."

బహుమతి పొందిన కథ

# మంగ భాను ది గ్రేట్!.

అన్నాడు మేనేజర్.

ఆ మాటలన్నీ సుభద్రమ్మ చెల్లెలు ఆమెకి తర్జుమా చేసింది.

"ఓ! అలా అయితే ఈ అమ్మాయి డబ్బులు దాచిన విషయం అందులో బయట పడుతుంది" కసిగా అన్నది సుభద్రమ్మ.

అప్పటి దాకా బ్యాంక్ కి వచ్చిన కస్టమర్లందరు ఈ గొడవ చూసి విసుక్కుంటున్నారు.

"సి సి కెమెరాలలో చూడాలంటే మీరు కాసేపు బయట కూర్చోండి. ఎన్ పి ఎ లోన్ రికవరీ కోసం ఆర్ ఎమ్ ఫోన్ చేసారు. కాబట్టి అర్జెంటుగా బయటకు వెళ్తున్నాను... కాసేపట్లో వస్తాను" అని సుభద్రమ్మ చెల్లితో అన్నాడు మేనేజర్.

ఆవిడ మళ్ళీ సుభద్రమ్మకి తర్జుమా చేసింది. ఆవిడ మంగ భాను వంక కోపంగా చూస్తూ బయటకు వెళ్ళింది.

"మంగ భాను! టేక్ కేర్!" అంటూ అక్కడ నుండి బయటకు వెళ్లిపోయాడు మేనేజర్.

మంగ భాను 'దేవుడా! దేవుడా... ఇలా చేసావేంటి? పొద్దున్నే లేచి నా ముఖమే చూసాను. బెడ్ రూంలో నుండి ఆ అద్దం తీసెయ్యాలి. ఎలాగయినా ఈ కష్టం నుండి నన్ను బయటపడేయి దేవుడా!" అని మనసులో అనుకుంటూ పదే పదే చేత్తో కళ్ళు అద్దుకుంటుంది.

రమణారావు సీట్ లో పని చేస్తూనే "అమ్మాయ్ దొంగ భాను...అదే.. ఐ మీన్ మంగ భాను! నీ అందమైన కళ్ళు నొక్కులు పడతాయి మరీ అన్ని సార్లు అద్దుకుంటే!" అన్నాడు మనసులో నవ్వుకుంటూ.

సుభద్రమ్మ బయట కూర్చొని మధ్య మధ్యలో వంగి మంగ భాను వంక కొర కొర దొంగను చూసినట్లు చూస్తుంది. ఆవిడ అలా చూసినప్పుడల్లా మంగ భాను పై ప్రాణం పైనే పోతుంది. ఈ దిక్కుమాలిన సుబ్బారావు ఇప్పుడే సెలవు పెట్టి చావాలా!... తిట్టిన తిట్టు రిపీట్ కాకుండా తిడుతూ క్షణక్షణం టెన్షన్ పడుతూ మేనేజర్ కోసం ఎదురు చూస్తుంది.

'అసలు సి సి కెమెరాలో అంతా కనబడుతుందో! లేదో?' మనసులో అనుకుంటూ కళ్ళు అద్దుకుంటుంది.

దాదాపు గంట తరువాత మేనేజర్ వచ్చాడు.

"పదండి! మీకు సి సి కెమెరాలో జరిగిందంతా చూపిస్తాను" అన్నాడు బయట కూర్చున్న సుభద్రమ్మ చెల్లెలుతో.

"పదక్కా! మనకు కంప్యూటర్ లో చూపిస్తారట" అని ఆమె సుభద్రమ్మకి తర్జుమా చేసింది.

"మంగ భాను! నువ్వు కూడా రా" అని పిలిచాడు మేనేజర్.

"నేను కూడా వస్తాను సర్!" అంటూ రమణారావు కూడా సీట్లో నుండి లేచాడు.

అందరూ మేనేజర్ క్యాబిన్ లోకి వెళ్ళారు. ఆయన టేబుల్ మీద ఉన్న సిస్టం సుభద్రమ్మ వచ్చిన సమయానికి ప్లే బ్యాక్ చేసాడు మేనేజర్. అందరూ కళ్ళు రెప్ప వేయకుండా అటే చూస్తున్నారు.

సరిగ్గా అప్పుడే మేనేజర్ క్యాబిన్ తలుపు కొట్టిన శబ్దం వినిపిస్తుంది. ముసలమ్మ తప్ప అందరూ అటు వైపుకి తిరిగారు. అక్కడ ఒక వ్యక్తి నిలబడి ఉన్నాడు.

"అక్కా! మన సుబ్బారావు వచ్చాడు!" అని ముసలమ్మ భుజాలు తట్టి ఆ వ్యక్తిని చూపించింది సుభద్రమ్మ చెల్లెలు.

"ఏమోయ్ సుబ్బారావు? ఈరోజు సెలవు పెట్టావు కదా! మళ్లీ వచ్చావేంటి?" అన్నాడు మేనేజర్.

"అవును సర్! మా మావగారు హాస్పిటల్ లో ఉంటే వెళ్ళాను సార్!" అన్నాడు సుబ్బారావు.

సీన్ అర్థం కాని సుబ్బారావు అందరూ మానేజర్ క్యాబిన్ లోకి ఎందుకు దూరారా అని అయోమయంగా చూస్తున్నాడు

"సుబ్బా! ఈ దొంగభాను మన పది వేలు దాచేసింది! అది మేనేజర్ సార్ ఇందులో చూపిస్తున్నారు" అని కొడుకుతో అన్నది సుభద్రమ్మ.

"అమ్మా! మా మామగారికి ఒంట్లో బాగాలేదు, హాస్పిటల్ కు వెళ్తున్నానని చెప్పానా? అర్జంటుగా పదివేలు కావాలంటే నీ డబ్బులో నుండి నేనే తీసాను. నీకు చెప్పడం మరచిపోయాను. ఇప్పుడు ఇంటికి వెళ్తే తాళం వేసుందని పక్కింటి బాబాయిని అడిగితే పిన్ని, నువ్వు కలిసి బ్యాంకుకి వెళ్లారని చెప్పాడు. అందుకే ఇక్కడకు వచ్చాను." ముసలమ్మతో అరుస్తూ చెప్పాడు సుబ్బారావు.

ముసలమ్మ గతుక్కుమని మంగభాను కేసి చూసింది.

"నువ్వు ఇలాంటి నిర్వాహకం ఏదో చేసి డబ్బంతా మీ మావగారి కోసం హాస్పిటల్

కి తగలేస్తావనే భయంతోనే బ్యాంక్లో పడేద్దామని వచ్చాను." అంది సుభద్రమ్మ.

ఇప్పుడు మంగ భాను ముసలమ్మ వైపుకి కొర కొర చూస్తోంది...

"పాపం! పూర్ మంగ భాను! మొదటిరోజే పదేళ్ల అనుభవం వచ్చేసింది. ఇంక రోజూ సుబ్బారావు సీట్లో కూర్చోవచ్చు... సుబ్బారావు! నువ్వు సమయానికి వచ్చావయ్యా! ఇక్కడ ఉక్రెయిన్ రష్యా యుద్ధం లైవ్ లో చూస్తున్నాం అనుకో" అన్నాడు బిగ్గరగా నవ్వుతూ రమణారావు.

"ఒక్కరోజులో పదేళ్ళు కాదు, వందేళ్ల అనుభవం వచ్చింది. క్యాషియర్ సీట్ అంటేనే టెన్షన్ల సీటు!" అంది మంగభాను నవ్వుతూ.

★★★


నూతన సంవత్సరం 2024 నుండి మరిన్ని కథలు కవితలుసీరియల్స్ తో

సరి కొత్త సీరియల్స్
జనవరి 2024 సంచిక లో

బాంధవ్యం
నా మొగుడు నాకే సొంతం
మమతల తరంగాలు

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్



క్రైం
సీరియల్



కొండగుంట వెంకటేష్.

బీచ్ లో కూర్చున్నారు అవినాష్ కుసుమ. ఆ రోజు ఆదివారం. బీచ్ లో చాల రష్ గా ఉంది. పెద్దవాళ్ళు చిన్నవాళ్ళు కుర్రజంటలు చాల మంది వచ్చారు. రంగులరంగుల బట్టలతో కొత్త పెళ్ళి కూతురిలా మెరిసిపోతుంది బీచ్.

“ఆ డెత్ మెసెంజర్ మా నాన్నగారిని కూడా హెచ్చరించారు. డెత్ మెసెజ్ కాగితంలో రాసి మరి పంపించాడు"అన్నాడు అవినాష్.

“మైగాడ్"అంది కుసుమ ఆశ్చర్యంగా. ఎంత ధైర్యం వాడికి. ఏకంగా ఒక పోలీస్ ఆఫీసర్ కు పంపిస్తాడా. ఏమిటి వాడి మొండిధైర్యం"

“ధైర్యం కాదు. చావు తెలివితేటలు. తనను ఎవరు పట్టుకోలేరని గుర్తించలేరని వాడి నమ్మకం. అందుకే వీర్రవీగుతున్నాడు"అన్నాడు అవినాష్.

కుసుమ భయంగా చూసింది. “ఏమిటి భయపడుతున్నావా? అడిగాడు అవినాష్. అంత భయపడవలసిన పనిలేదు. నాన్నగారి సంగతి వాడికి తెలియదు. అనవసరంగా కొరివితో పెట్టుకున్నాడు.”

“ఈ విషయం మీ నాన్నగారు చెప్పారా?

“కాదు. నాన్నగారు అసలు ఆ ప్రస్తావన తీసుకురాలేదు.”
“మరి మీకు ఎలా తెలుసు?

“అమ్మ చెప్పింది. తను ఆ కాగితాన్ని చూసింది. సహజంగానే భయపడింది. నాన్నగారు ధైర్యం చెప్పారు. అంతేకాకుండ తన కొలిగ్ కు చెప్పాడు. ఆయన అంతా చూసుకుంటానని చెప్పాడు. ఆయన కూడా ఒక రిటైర్డ్ పోలీసు ఆఫీసర్. “

“మనం ఈ విషయాన్ని చాల తేలికగా తీసుకుంటున్నాం. తప్పని అనిపిస్తుంది. ఎందుకైన మంచిది మనం పోలీస్ రిపోర్ట్ ఇస్తే మంచిది”అంది కుసుమ.

ఆమె మొహం పాలిపోయింది. కారణం తెలియదు కాని చాల అనీజీగా ఉంది ఆమెకు. అవినాష్ తండ్రికి కూడా హెచ్చరిక వచ్చిందని తెలిసి కొంచం భయపడుతోంది. డెత్ మెసెంజర్ ఉద్దేశం ఏమిటో ఆమెకు తెలియదు. కాని ఏదో ఉందని అర్థం అవుతుంది. అందుకే ఇలాంటి డెత్ మెసెజ్ లు పంపిస్తున్నాడు. మామూలుగా అయితే ఎవరు ఇంత రిస్క్ తీసుకోరు. అది పోలీస్ ఆఫీసర్ తో.
“నీ ఆలోచనే నాకు వచ్చింది. ఈ రోజు రాత్రి నాన్నగారితో మాట్లాడతాను. ఆయన ఒప్పుకుంటే అఫీషియల్ గా పోలీస్ కంప్లయింట్ ఇద్దాం”అన్నాడు అవినాష్.
తేలికగా నిటూర్చింది కుసుమ.

“పెళ్ళి ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయి”నవ్వుతూ అడిగాడు అవినాష్.

ఆమె భయాన్ని ఉద్వేకాన్ని

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

**జరిగిన కథ**

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావ్, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబం లోని వాళ్లు ఆత్మహత్య చేసుకుంటారు . అ కుటుంబం లోని వారసుడు అతని మీద పగబడతాడు.కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు.సాగర్ భార్య ప్రమీల ఫోన్ చేస్తే సుయోధన రావు అక్కడికి వెళతాడు. అక్కడ సాగర్ చచ్చిపడి ఉంటాడు .ఫ్యామిలీ డాక్టర్ ప్రకాష్ కి ప్రమీలకి సంబంధం ఉండనే అనుమానం తో ప్రకాష్ తో గొడవ పడతాడు సాగర్. కోపం లో ప్రకాష్ సాగర్ని చంపేస్తాడు . ప్రకాష్ కోసం సుయోధన రావు వెళితే అతను కనిపించుడు. చివరకు అతను చచ్చి శవమై తేలతాడు .కాని చనిపోయింది ప్రకాష్ కాదు సాగర్ అని తెలుసుకుంటాడు సుయోధన రావు .సుయోధన రావుకు బెదిరింపు లేఖ వస్తుంది **ఇక చదవండి**

దూరం చెయ్యాలని అతని ఉద్దేశం. అందుకే అలా అడిగాడు.

కుసుమ నవ్వి "చాల అట్టహాసంగా జరుగుతున్నాయి. రేపు నేను అమ్మ షాపింగ్ కు వెళుతున్నాం. పెళ్ళి బట్టలు కొనటానికి,"

"మీ నాన్నగారు రావటం లేదా."

"లేదు. ఆయనకు ఏదో బిజినెస్ మీటింగ్ ఉందని చెప్పారు.

వీలుంటే వస్తానని అన్నారు."

దాంతో ఆ ప్రస్తావన ముగిసింది. ఇద్దరు తమ భవిష్యత్తు గురించి మాట్లాడుకున్నారు.

హనీమూన్ కు ఎక్కడికి వెళ్ళాలో నిర్ణయించుకున్నారు. ఆ మాటలు కుసుమలో భయం ఉద్వేకం దూరం చేశాయి. మనస్సు తేలికపడింది. కాని ఇద్దరు ఒక విషయం వాళ్ళు గమనించలేదు. వాళ్ళకు కొంచం దూరంలో రవి కూర్చున్నాడు. వాళ్ళను జాగ్రర్తగా గమనిస్తున్నాడు.

నిజానికి వాళ్ళిద్దరు బీచ్ కు వస్తారని అతనికి తెలియదు. తను రిలాక్స్ అవ్వటం కోసం వచ్చాడు. ప్రభ గురించి ఆలోచిస్తూ చాల ఇబ్బంది పడ్డారు. మెదడు విపరీతంగా వేడెక్కింది.

తలపోటు కూడా మొదలైంది.

అందుకే కొంచం చల్లని గాలి పీల్చుకుందామని బీచ్ కు వచ్చాడు. అనుకోకుండ ఇద్దరిని చూశాడు. దాంతో మళ్ళి పగ ప్రతీకారం పైకి లేచాయి.

అందుకే నిప్పులు కక్కుతున్న కళ్ళతో వాళ్ళను చూశాడు. ఈ విషయం ఇద్దరికి తెలియదు. తెలిసే అవకాశం లేదు.

★★★

తడబడుతున్న చేతులతో సెల్ అందుకుంది ప్రభ. రవికి కాల్ చెయ్యటానికి సిద్దమైంది. పావుగంట ముందు కుసుమకు కాల్ చేసింది. రింగ్ పోతుంది కాని కుసుమ రెస్పాన్స్ కాలేదు.

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్

కట్ చేసి మళ్ళీ ఇంకోసారి కాల్ చేసింది. షరా మాములే. రెస్పాన్స్ లేదు. అప్పుడే ఆమెకు రవి గుర్తుకువచ్చాడు. ఒకసారి కాల్ చేద్దామని చేసింది.

"హల్లో ప్రభగారు"అని రవి గొంతు వినిపించింది.

"బిజీగా ఉన్నారా. కాల్ చేసి ఇబ్బంది కలిగించలేదు కదా"అంది.

"నాటేటాల్. ఈ రోజు ఆఫీసలో కూడా పెద్ద పనిలేదు. తీరికగాకూర్చున్నాను. ఏమిటి విషయం? చెప్పండి."

"మీరు సాయంత్రం ఇంటికి ఎప్పుడు వస్తారు?

"అరగంటలకు. ఎందుకు అడిగారు?

"ఊరికే మీ ఇంటికి రావాలని"అంది మెల్లగా.
"ఎక్స లెంట్. తప్పకుండ రండి. నేను తొందరగా వచ్చేస్తాను. ఇంటి అడ్రస్సు తెలుసుకదా."

"కార్లు ఉందికదా. క్యాబ్ లో వచ్చేస్తాను"అంది.

"నేను అయిదు గంటలకు ఇంటికి వచ్చేస్తాను. ఆ తరువాత మీరు ఎప్పుడైన రావచ్చు"అన్నాడు.

అలాగే అని చెప్పి కాల్ కట్ చేసింది.

సాయంత్రం అయిదు గంటలకు క్యాబ్ లో అతని ఇంటికి చేరుకుంది ప్రభ. ఇల్లు చిన్నదైన అందంగా పొందికగా ఉంది. కాంపౌండ్ చుట్టు శుభ్రంగా ఉంది. ఎక్కడ చిన్న చెత్తా చెదారం లేదు. గేటు దగ్గర రెండు డెక్ కుర్చీలు ఉన్నాయి. అందులో ఒక దాంట్లో రవి కూర్చుని ఉన్నాడు.
"రండి"అని సాధరంగా ఆహ్వానించాడు.

"ఏమిటి ఇక్కడ కూర్చున్నారు"అంది ప్రభ.
"రోజు ఏసీ గదిలో కూర్చుని విసుగు వచ్చింది. అందుకే సహజవాతావరణంలో కూర్చున్నాను. మీరు ఇక్కడ కూర్చుంటారా లోపలికి వెళదామా?
"ఇక్కడే కూర్చుంటాను"అని కూర్చుంది ప్రభ.

"కాఫీ తీసుకుకుంటారా టీనా"అడిగాడు.

"ఏదైన ఫర్వాలేదు. ఇష్టపడి తాగుతాను"అని నవ్వింది.
ఆమె నవ్వు అతన్ని పూర్తిగా మెస్మరైజ్ చేసింది. క్షణంపాటు తదేకంగా చూస్తూ ఉండిపోయాడు.
"ఏమిటి చూస్తున్నారు"అంది.
"ఏం లేదు. తడబడుతూ అన్నాడు. ఉండండి. కాఫీ తీసుకువస్తాను. ఈ లోగా ఈ పుస్తకం చదువండి"అని పుస్తకం ఇచ్చి లోపలికి వెళ్ళాడు.
కాఫీ తాగిన తరువాత ఇంట్లోకి తీసుకువెళ్ళాడు. లోపల కూడా చాల నీట్ గా ఉంది. బాచిలర్ అయిన ఇంటిని శుభ్రంగా ఆర్గనైజ్ గా పెట్టుకున్నాడు. హాలు బెడ్ రూం కిచెన్ సిట్ అవుట్ అని చూపించాడు. ఒక గది మాత్రం చూపించలేదు. ఆ గదికి తాళం వేసిఉంది.

"ఆ గది మీది కాదా"అడిగింది ప్రభ.

"నాదే ఇంటి యజమాని కొన్ని సామానులు ఈ గదిలో పెట్టుకున్నాడు. అందుకే తాళం వేశాను. రేపో మాపో వాటిని తీసుకువెళ్ళిపోతాడు. ఆ తరువాత గది నాదే"అన్నాడు .

ప్రభ ఇంకేం మాట్లాడలేదు. తరువాత ఇద్దరు బయట కూర్చున్నారు. క్రమంగా చీకటిపడుతోంది. గాలి సెదతీరుస్తున్నట్టుగా వీస్తోంది. ఆమె గురించి ఆమె కుటుంబం గురించి అడిగాడు.

"మా నాన్నగారు ఊళ్ళో ఉన్నారు. అయన వ్యవసాయం చేస్తారు. మాకు పది ఎకరాలు ఉంది. అమ్మ కూడా తనతోనే ఉంటుంది. రెండు నెలలకు ఒకసారి ఇక్కడికి

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్

వస్తారు. నాతో పది రోజులు ఉంటారు. అవసరమైతే ఫోన్ లో మాట్లాడుకుంటాం"అంది ప్రభ.
"మీరు చాల అదృష్టవంతులు ప్రభగారు"అన్నాడు రవి.

"ఎందుకు?

"మీకు కన్నవాళ్ళు ఉన్నారు. నాకు ఎవరు లేరు. చిన్నతనంలోనే అమ్మ నాన్న చనిపోయారు" అన్నాడు.
"అయ్యో. మరి మీరు ఎక్కడ పెరిగారు"అడిగింది ప్రభ.
"మా మేనమామ ఇంట్లో. ఆయనకు పిల్లలు ఎవరు లేరు. నన్ను కొడుకులా చూసుకున్నారు. అక్కడ ఉండి ఇంజీనీరింగ్ పూర్తిచేశాను. పెద్ద కంపెనిలో ఉద్యోగం సంపాదించాను. చేతిలో అన్ని అందుబాటులో ఉన్నాయి. కాని ఒక్క అమ్మ నాన్న మాత్రం లేరు. మేనమామ అత్తయ్య నన్నుఎంతో బాగా చూసుకునేవారు. నాకు ఏ లోటు కలిగించలేదు. అయిన లోపల ఏదో అసంతృప్తి. అమ్మ నాన్న లేరనే విచారం నన్ను ప్రతి క్షణం కృంగదీస్తోంది. వాళ్ళు ఉంటే ఎంత బాగుండేదో కదా అనిపిస్తుంది. నా చుట్టు చాల మంది ఉన్నారు. నన్ను ఇష్టపడేవాళ్ళు చాల మంది ఉన్నారు. అయిన నేను ఒంటరిగా ఉంటున్నట్టు అనిపిస్తుంది. "

"దీనికి కారణం నా మానసిక స్థితి. ఆ విషయం నాకు తెలుసు. అయిన నుకోలేకపోతున్నాను"అన్నాడు.
జాలిగా చూసింది ప్రభ.

ఏం మాట్లాడలేకపోయింది. కొన్ని క్షణాలు ఇద్దరు మౌనంగా ఉండిపోయారు.

కొంచం సేపయిన తరువాత బయలుదేరింది ప్రభ. గుమ్మం వరకు వచ్చి ఆమెను సాగనంపాడు రవి. తరువాత లోపలికి వెళ్ళిపోయాడు. ఆ రోజు రాత్రి మాములుగా పడుకుంది ప్రభ. కాని నిద్రపట్టలేదు. దానికి కారణం రవి. అతను పూర్తిగా ఆమె మనస్సులో నిండుకున్నాడు. ఎంత మరిచిపోదామనుకున్నా మరిచిపోలేకపోతుంది. ప్రతిక్షణం అతని జాలి కలిగించే మొహం కనిపిస్తోంది. దాంతో ఆమె మూడ్ పూర్తిగా అప్ సెట్ అయింది. ఈ పరిణామానికి కారణం ఏమిటా అని ఆలోచించింది. కొంపదీసి ప్రేమ కాదు కదా. అదే అయిఉండాలి. లేకపోతే ఒక మగవాడి గురించి ఆలోచించదు. అతనితో పరిచయం అయి కొన్నిరోజులు కాలేదు. రెండు సార్లు మాత్రమే కలుసుకుంది. ఇంకా అతని గురించి పూర్తిగా తెలియదు. అయిన ఏదో తెలియని ఆకర్షణ అతని వైపు లాగుతుంది. ఇది ఖచ్చితంగా ప్రేమే. అందులో సందేహం లేదు.

ఈ నిర్ణయానికి రాగానే ఆమె మొహం ఎర్రబడింది. రక్తం వెచ్చగా మొహంలోకి ప్రవేశించింది. తన ప్రవర్తన తనకే ఎబ్బెట్టుగా తోచింది ఆమెకు.

రవి చప్పున నిద్రలేచాడు. టైం ఆరుగంటలు కావస్తోంది. ఇంకా చీకటి వీడలేదు. గబగబ స్నానం చేశాడు. బట్టలు మార్చుకుని బెడ్ రూంలోకి వెళ్ళాడు. ఎదురుగా తల్లి తండ్రి ఫోటో ఉంది. తలవంచి నమస్కారం చేశాడు. అందరికి ఆ రోజు మాములు రోజు. కాని రవికి కాదు. ఆ రోజు అతని తండ్రి పరమేశ్వర్ పుట్టిన రోజు. ఈ రోజు కోసమే అతను ఎదురుచూస్తున్నాడు. సుయోధనరావును ఈ రోజే చంపబోతున్నాడు. ముహుర్తం నిర్ణయించాడు.

కాఫీ చేసుకుని తాగాడు. కొంచం సేపు టీవి చూశాడు. సరిగ్గా ఏడుగంటలకు లేచాడు. జీన్స్ దాని మీద టీషర్ట్ వేసుకున్నాడు. మొహానికి మఫ్లర్ చుట్టుకున్నాడు. బీరువాలోంచి తుపాకి తీశాడు. మ్యాగజైన్ తెరిచి చూశాడు. ఆరుగుళ్ళు ఉన్నాయి. అన్ని గుళ్ళు అవసరం లేదు. ఒక గుండు చాలు. ఆ గుండు సరిగ్గా సుయోధనరావు గుండెల్లో పేలుస్తాడు. క్షణం సేపు గిలగిల కొట్టుకుంటాడు. తరువాత తలపక్కకు వాల్చేస్తాడు.

స్పాట్ లో ఒక్క క్షణం ఆగదు

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

రవి. వెంటనే వచ్చేస్తాడు. సుయోధనరావును జాకింగ్ చేసే చోటులో చంపబోతున్నాడు. ఆ టైంలో అ ప్రాంతంలో ఎవరు ఉండరు. ఉన్నా కూడా ఏం ఫర్వాలేదు. రవి ఎవరికి కనిపించడు. ఒక చెట్టు చాటున దాక్కుంటాడు. ఆ చెట్టును కూడా సెలక్ట్ చేసుకున్నాడు. ఆ ప్రాంతం గురించి అతనికి పూర్తిగా తెలుసు. బయటకు వెళ్ళటానికి దారి కూడా తెలుసుకున్నాడు. చంపిన వెంటనే అటువైపు వెళ్ళిపోతాడు. ఎవరు చూడరు. అందువల్ల సుయోధనరావును ఎవరు చంపారో ఎవరికి తెలియదు.

మళ్ళి తండ్రి తల్లి ఫోటో ముందు నిలబడ్డాడు.

"నాన్న మీ చావుకు కారకుడైన సుయోధనరావును చంపబోతున్నాను. నాకు ఎలాంటి ఆటంకం కలగకూడదని ఆశీర్వదించండి. పనిపూర్తిచేసుకుని తిరిగి వస్తాను. తరువాత పెద్ద పార్టీ నాకు నేనే ఇచ్చుకుంటాను"అని మనస్సులో ప్రార్ధించుకున్నాడు.

పధకం గురించి ఒక సారి బేరీజు వేసుకున్నాడు. లూప్ హోల్స్ ఏమైన ఉన్నాయో అని ఆలోచించాడు. ఏం కనిపించలేదు. ఇంటికి తాళం వేసి బైక్ స్టార్ట్ చేశాడు. బైక్ వేగంగా ముందుకు దూసుకుపోయింది. అప్పుడే మెల్లగా తెల్లవారుతోంది. కాని వీధులన్ని నిర్మానుష్యంగా నిస్తేజంగా ఉన్నాయి. అతని మొహానికి ఒక గుడ్డ ఉంది. దాదాపు ఆ గుడ్డ అతని కళ్ళ వరకు ఉంది. ఒక వేళ ఎవరైన చూసిన ఏం ఫర్వాలేదు. అతన్ని స్పష్టంగా గుర్తుపట్టలేరు.

అరగంటలో సుయోధనరావు జాగింగ్ చేసే చోటుకు చేరుకున్నాడు. బైక్ ను చెట్టుచాటున పార్క్ చేశాడు. మాములుగా అయితే అది ఎవరికి కనిపించదు. బాగా దగ్గరకు వస్తే కాని చెట్టు వెనుక బైక్ ఉందని తెలియదు. జేబులోంచి పిస్తోల్ తీసి స్థిరంగా పట్టుకున్నాడు. ముందు పట్టుకున్నప్పుడు చెయ్యి కొంచం వణికింది. తరువాత రోజు గంట ప్రాక్టిస్ చేశాడు. పిస్తోల్ మాత్రం పట్టుకోవటం బాగా ప్రాక్టిస్ చేశాడు. ఫర్వాలేదు అని పదిరోజుల తరువాత నమ్మకం కలిగింది.

తరువాత కాల్చటం ప్రాక్టిస్ చేశాడు. ఎవరు లేని చోటుకు వెళ్ళాడు. దాదాపు అడవి ప్రాంతం అది. అక్కడ తూటాలతో ప్రాక్టిస్ చేశాడు. కొన్నిగంటలు గురి కుదరలేదు. బాలెన్స్ కూడా సరిగ్గా లేదు. వెనక్కి తూలి పడబోయాడు. క్రమంగా అన్ని సరిచేసుకున్నాడు. సరిగ్గా టార్గట్ ను పేల్చటం అలవాటు చేసుకున్నాడు. ఇప్పుడు అది పరీక్షకు రాబోతుంది. ఏం జరుగుతుందో చూడాలి. చేతి గడియారం చూసుకున్నాడు. ఇంకా పది నిమిషాలు ఉంది. ఆ తరువాత సుయోధనరావు జాకింగ్ చేస్తూ వచ్చాడు. అతని ప్రతి కదలికను రవి గమనిస్తూ వచ్చాడు. ఏ సమయానికి ఇంట్లోంచి బయలుదేరుతాడో తెలుసుకున్నాడు. ఏ టైంకు స్పాట్ కు వస్తాడో కూడా అంచన వేశాడు. ఒక్కరోజువల్ల రెండు రోజులవల్లో ఈ విషయాలు తెలియలేదు. నెలరోజులు కష్టపడ్డాడు. ప్రతి రోజు సుయోధనరావును ఫాలో అయ్యాడు. అతని దినచర్య జాగ్రర్తగా గమనించాడు. అ తరువాత ఒక అవగాహనకు వచ్చాడు.

పది నిమిషాలు గడిచాయి. దూరంగా సుయోధనరావు రూపం కనిపించింది. నల్ల ప్యాంటు దాని మీద తెల్ల టీషర్ట్ వేసుకున్నాడు. నెత్తిమీద క్యాప్ ఉంది. మెడచుట్టు ఏరుపురంగులో మఫ్లర్ ఉంది. ఒక్కసారిగా అలర్ట్ అయ్యాడు రవి. పిస్తోల్ ఎడం చేత్తో పట్టుకున్నాడు. కనిపించకుండ చేతిని ప్యాంటు జేబులో పెట్టుకున్నాడు. రెండో చేతిని ఇంకో ప్యాంటుజేబులో పెట్టాడు.

సమయం కోసం కాచుకున్నాడు. ఆ సమయం రానే వచ్చింది. నిమిషం తరువాత సుయోధనరావు అతన్ని దాటుకుంటు ముందుకు వెళ్ళాడు. వెంటనే వెనుక వెళ్ళాడు

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

రవి. ముందు మెల్లగా జాగింగ్ చేశాడు. తరువాత వేగం అందుకున్నాడు. తన వెనుక ఎవరో వస్తున్నారని గ్రహించాడు సుయోధనరావు. పరిగెత్తుతునే తలతిప్పి వెనక్కి చూశాడు. రవిని గుర్తుపట్టాడు. అతన్ని ఇప్పుడు మొదటిసారి చూడటం లేదు. ఇంతకుముందు నాలగైదు సార్లు చూశాడు. జాగింగ్ చేస్తున్నప్పుడు మాత్రం కనిపించేవాడు. తిరిగి ఇంటికి వెళ్ళేటప్పుడు మాత్రం కనిపించేవాడు కాదు. గాలిలో కలిసిపోయినట్టుగా మాయమైయ్యేవాడు. ఈ సారి అతన్ని విడిచిపెట్టకూడదు. పలకరించాలి. అతని పేరు తెలుసుకోవాలి అనుకున్నాడు సుయోధనరావు.

అతను అనుకుంటున్న వ్యక్తి మాములు వ్యక్తి కాదని తనని చంపటానికి వచ్చాడని ఆ సమయంలో సుయోధనరావు గ్రహించలేకపోయాడు. దానికి పెద్ద మూల్యం చెల్లించబోతున్నాడు. ఈ రకంగా సుయోధనరావు ఆలోచిస్తుంటే అప్పుడే రవి అతన్ని దాటాడు. నాలుగు అడుగులు ముందుకు వెళ్ళాడు. తరువాత ఉన్నట్టుండి ఆగిపోయాడు. జాగ్ చేస్తున్న సుయోధనరావు కూడా అప్రయత్నంగా అగిపోయాడు. ఏమిటన్నట్టుగా ప్రశ్నార్ధకంగా చూశాడు.

రవి నవ్వి"పిస్తోల్ తీసి గురిపెట్టాడు.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు సుయోధనరావు.

“ఏయ్ ఏమిటిది? ఎవరునువ్వు?అన్నాడు కంగారుగా.
“నా పేరు రవి. ఇప్పుడు నిన్ను చంపబోతున్నాను”అని టిగ్గర్ నొక్కాడు.
సుయోధనరావు ఏదో చెప్పబోయాడు. కాని అంతకంటే ముందే బుల్లెట్ దూసుకువచ్చింది. తిన్నగా అతని గుండెల్లో దిగింది. రక్తం బయటకు వచ్చింది. గుండెల మీద చెయ్యివేసుకుని వెనక్కి వాలిపోయాడు. అయిన అంతటితో ఆగలేదు రవి. ఇంకోసారి పేల్చాడు. ఈ సారి కూడా గుండు అదే చోటులో తగిలింది.

రావు మాట్లాడలేదు. కనీసం మూల్గలేదు. చాపచుట్టలా నేలమీద పడపోయాడు. క్షణంలో అతని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. రావులో కళ్ళలో ఆశ్చర్యం కొట్టోచ్చినట్టు కనిపించింది. విశాలంగా విచ్చుకుని ఉన్నాయి. ఎందుకు చంపావు అని రవిని ప్రశ్నిస్తున్నాయి.

★★★

పోలీస్ జీపు వచ్చి ఆగింది. అందులోంచి ఇన్స్ పెక్టర్ ప్రతాప్ దిగాడు. అప్పటికే శవం చుట్టు జనం మూగిఉన్నారు. కాని ఎవరు శవం దరిదాపులకు వెళ్ళలేదు. దూరం నుంచి చూస్తున్నారు. జీపు వెనుక అంబులెన్స్ ఆగింది. అందులోంచి మెడికల్ సిబ్బంది దిగారు.

ప్రతాప్ శవం దగ్గరకు వెళ్ళి చూశాడు. గుండెల్లోంచి ఇంకా రక్తం స్రవిస్తునే ఉంది. హత్య జరిగి ఎంతో సేపు అయిఉండదు.

“మొదట శవాన్ని చూసింది ఎవరు?అడిగాడు ప్రతాప్.

ఒక వ్యక్తి ముందుకు వచ్చాడు. అతను జాగింగ్ ట్రాక్ వేసుకున్నాడు.
“నేను సార్. అందుకే వెంటనే కాల్ చేశాను”అన్నాడు అతను.

“ఏం జరిగిందో వివరంగా చెప్పండి”అన్నాడు ప్రతాప్.
“రోజు ఇక్కడికి జాగింగ్ చెయ్యటానికి వస్తుంటాను సార్. అలాగే సుయోధనరావు కూడా వస్తారు. కాని మేము ఎప్పుడు కలిసి జాగింగ్ చెయ్యలేదు. ఎవరి టైం వాళ్ళది. నేను కొంచం ఆలస్యంగా వస్తాను. అలాగే ఈ రోజు కూడా నా టైంకు వచ్చాను. ఇక్కడికి వచ్చేసరికి ఈ దృశ్యం కనిపించింది. ముందు నాకు నమ్మకం కలగలేదు.అందుకే దగ్గరకు వచ్చి చూశాను. అప్పుడు నమ్మకం కలిగింది. వెంటనే మీకు

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

కాల్ చేశాను."

"మీరు వచ్చినప్పుడు చుట్టుపక్కల ఎవరైన ఉన్నారా?

"ఎవరు లేరు సార్. నిర్మానుష్యంగా ఉంది. నిజానికి ఇది జాగింగ్ కు మంచి స్దలం. కాని చాల మంది ఇటువైపు రారు. నేను సుయోధనరావులాంటి వాళ్ళు తప్ప."

"మీకు ఎదురుగా ఏదైన బైక్ కాని వచ్చిందా?

"లేదు.

"హతుడు మీకు ఎంతకాలంగా తెలుసు?

"దాదాపు మూడు నెలలనుంచి తెలుసు. ఇద్దరం తరుచు ఆఫీసర్స్ క్లబ్ లో కలుసుకుంటాం. ముందు నేనే పలకరించాను. కొన్ని రోజుల తరువాత మంచి పరిచయం ఏర్పడింది. ఇద్దరం చాల విషయాలు మాట్లాడుకునేవాళ్ళం. "

"తనకు ఎవరైన శత్రువులు ఉన్నట్టుగా చెప్పారా."

"లేదు.ఉంటే నాతో చెప్పేవాడు. అయిన ఒక రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ కు శత్రువులు ఎవరు ఉంటారు." ఉలిక్కిపడ్డాడు ప్రతాప్. ఆశ్చర్యంగా అతని వైపు చూశాడు.

"రిటైర్డ్ పోలీస్ ఆఫీసరా"అన్నాడు తేరుకుని.

"అవును సార్. ఆయన యస్ పీ గా రిటైర్ అయ్యారు. చాల మంచి వ్యక్తి. నిజాయితిపరుడు. అటు డిపార్ట్ మెంట్ లోను ఇటు సంఘంలోను మంచిపేరు ఉంది. ఒక్కరు కూడా ఆయన గురించి చెడుగా చెప్పలేదు. "

"మీకు ఆయనతో మూడు నెలలనుంచి పరిచయం ఉందని అన్నారు. ఈ లోగా ఇన్ని విషయాలు ఎలా తెలుసుకున్నారు"అడిగాడు ప్రతాప్.

"నేను రెండు నెలలకు ముందు ఒక చిన్న సమస్యలో ఇరుక్కున్నాను. ఒకసారి పోలీస్ స్టేషన్ కు వెళ్ళవలసివచ్చింది. అప్పుడు సుయోధనరావు ప్రసక్తివచ్చింది. ఆ లోకల్ ఇన్స్ పెక్టర్ ఆయన గురించి చెప్పాడు. "

"సరే మీరు వెళ్ళండి. మా కానిస్టెబుల్ కు మీ పేరు అడ్రస్సు ఫోన్ నెంబర్ ఇచ్చి వెళ్ళండి. అవసరమైతే మళ్ళీ పిలుస్తాను"అన్నాడు ప్రతాప్. బ్రతుకు జీవుడా అనుకుంటు ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు.

ప్రతాప్ మోకాళ్ళ మీద కూర్చుని శవాన్ని పరిశీలించాడు. శవం కళ్ళు విశాలంగా తెరుచుకుని ఉన్నాయి. రెండు గుండ్లు తగిలాయి. రెండు చాతిలో తగిలాయి. అవి పక్క పక్కన తగిలాయి. హంతకుడు కావాలని కాల్చాడో గురితప్పి తగిలిందో తెలియదు. కాని హతుడు మాత్రం హంతకుడిని గుర్తించినట్టున్నాడు. బహుశా అతను బాగా తెలిసినవాడై ఉండాలి. అందుకే కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకుని ఉన్నాయి.
జేబులో పర్స్ ఒక తెల్ల కర్చీఫ్ మాత్రం ఉన్నాయి. పర్సులో ఆధారకార్డ్ ఓటర్ ఐడి ఉన్నాయి. వాటితో పాటు అయిదు అయిదు వంద రుపాయల నోట్లు ఉన్నాయి. షర్ట్ పై జేబులో సెల్ ఉంది. సెల్ తీసుకుని జేబులో పెట్టుకున్నాడు ప్రతాప్. కానిస్టెబుల్ ను పిలిచి సుయోధనరావు ఇంటికి వెళ్ళమని చెప్పాడు.

అతను బైక్ మీద వెళ్ళిపోయాడు. పది నిమిషాలలో అక్కడ తతంగం పూర్తిచేశాడు ప్రతాప్. శవాన్ని అంబులెన్స్ లో కి ఎక్కించాడు. అంతకుముందు నేలమీద క్రైమ్ మార్క్ చేశాడు. ఫోటోలు తీశాడు.

(ఇంకా ఉంది )

**వినాల్సిన పాట**

# ఆ పాత మధురాలు..

# దేవుడు నిదురపోయాడా?!



దీకొండ చంద్రకళ

చిత్రం:నిండు సంసారం
సంగీతం :మాస్టర్ వేణు
సాహిత్యం: ఆరుద్ర
పాడిన వాళ్ళు: పి .సుశీల
దర్శకత్వం :సి .ఎస్ .రావు

కష్టాలు కలిసికట్టుగా వస్తే,మనుషులకు వెంటనే గుర్తుకొచ్చేది దేవుడే. ఉన్నావా,అసలున్నావా అని ఆక్రోశిస్తూ,ఆవేదనతో రాయిలా మారావంటూ నిందించడం మొదలుపెడతారు. రామదాసులా నిందాస్తుతి చేస్తూ కీర్తనలు పాడుతారు.

అలాంటి సందర్భంలోనే శుద్ధ కల్యాణి రాగంలో సాగిన విషాద మధురగీతమిది. 1968 లో విడుదలైన నిండుసంసారం చిత్రంలో పి.సుశీల గారు ఆలాపించగా, మాస్టర్ వేణు గారు సంగీతం సమకూర్చారు.

"దేవుడున్నాడా–ఉంటే నిదురపోయాడా దారుణాలు చూడలేక రాయి లాగ మారినాడా"అనే పల్లవితో మొదలౌతుంది.

విశేషమేమంటే రచించిన ఆరుద్ర గారు హేతువాది. కానీ,ఆయన దేవుళ్లపై ఆర్ధత నిండిన రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా వంటి ప్రసిద్ధ భక్తిగీతాలు రచించారు.

మొదటి చరణంలో...
మారలేదు చందమామ
మారలేదు
సూర్యబింబం
జగతిలోన మార్పే లేదు
ఆ...ఆ....ఆ...ఆ.....
ఇక్కడ సాగే ఆలాపన గుండెలోతుల్లోని ఆవేదనను ప్రతిఫలిస్తుంది. మనిషి ఏల



**వినాల్సిన పాట**

# ఆ పాత మధురాలు

మారిపోయే?
అని మాటిమాటికీ
మారిపోయే మనిషి నైజాన్ని,
అవకాశవాదాన్ని,చంచలత్వాన్ని
ప్రశ్నిస్తూ సాగుతుంది.

ఇక రెండవ చరణంలో...
"లోకాన బాధలన్నీ మా కొరకు
ఏకమాయే
కష్టములో నున్న ఏ మనిషైనా
ఇది నాకే ఎందుకు రావాలి?!నాకే
ఎందుకిలా జరగాలి?!
అనుకోవడం సహజమేగా!
కష్టాలు నన్ను జూచి పండుగలు
చేసుకున్నాయి
ఆ...ఆ....ఆ.....ఆ....
అంటూ అత్యంత ఆవేదనతో
కుంటిదైన అమ్మాయి(అనిత)
తన బాధను వెలిబుచ్చుతుంది
చిత్రంలో.

నీతికేమి ఫలితం లేదు
స్వార్థానికి విజయం నేడు
అంటూ అప్పటికీ,ఇప్పటికీ
మారని,
ఇంకా దిగజారిన మానవత్వ
విలువలను ప్రస్తావిస్తూ,
సమాజరీతిని తెలుపుతూ...
కానరాదు ఆశాకిరణం
వలదింక పాడులోకం
నవ్వితే ఏడ్చి,ఏడిస్తే నవ్వే
లోకరీతిపై
నిరసన తెలుపుతూ ముగుస్తుంది
పాట.

అలతి పదాలలో అనంత
భావాలను
కూర్చిన ఆరుద్ర గారికి
వందనములు.

1956 లో విడుదలైన చోరీ
చోరీ హిందీ సినిమాలో రసికె
బల్ మా అనే గీతం ప్రేరణగా
తీసుకోబడిన పాట అది.లతా
మంగేష్కర్ గొంతులోని
శ్రావ్యత, స్వర మాధుర్యం
పాటను మళ్లీ ,మళ్లీ
వినేలా చేస్తుంది.మదర్
ఇండియా జాతీయ
ఉత్తమ నటి నర్గీస్
భగ్నప్రేమ అభినయం
దీటుగా సాగుతుంది.
శంకర్ జైకిషన్
సంగీత దర్శకత్వం
వహించగా,హస్రత్
జైపురీ సాహిత్యం
సమకూర్చారు.
ఆ పాట సాహిత్యం
మీకోసం...




रसिक बलमा, हाय, दिल क्यों लगाया
तोसे दिल क्यों लगाया, जैसे रोग लगाया

जब याद आये तिहारी
सूरत वो प्यारी प्यारी
नेहा लगा के हारी
आ~
नेहा लगा के हारी
तड़पूँ मैं ग़म की मारी
रसिक बलमा ...

ढूँढे हैं पागल नैना
पाये न इक पल चैना
डसती है उज्दड़ी रैना
आ~
डसती है उज्दड़ी रैना
कासे कहूँ मैं बैना
रसिक बलमा ...

చదవాల్సిన పుస్తకం

# మై లైఫ్ ఇన్ ఫుల్






పద్మావతి రాంభక్త

మీకోసం. ఈ మధ్య నేను చదివిన ఎంతో స్ఫూర్తివంతమైన పుస్తకం "Indra Nooyi– My life in Full". ఇది పెప్సికో సిఈఓగా పని చేసిన ఇంద్రా నూయీ జీవిత కథ. భారతదేశంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన ఆమె ఊహించలేనంత ఎత్తుకు ఎలా ఎదిగారో తెలుసుకోవాలంటే ఈ పుస్తకం తప్పక చదవాలి. మొదటి పేజీలోని "ఇంట్రడక్షన్"లో "నవంబర్ 2009న వాషింగ్టన్ డిసిలో అమెరికా మరియు భారతదేశానికి చెందిన సుమారు రెండు డజన్ల మంది పెద్ద పెద్ద వ్యాపారవేత్తలతో సమావేశాల అనంతరం అమెరికా ప్రెసిడెంట్ బారక్ ఒబామాకు భారత ప్రధాని మన్మోహన్ సింగ్ కు మధ్యన నేను నిలబడి ఉన్నాను. భారత ప్రధాని 'ఈమె మాలో ఒకరు' అంటే, ఒబామా ' ఈమె మాలో కూడా ఒకరు' అన్నారు" అని ఇంద్రా నూయి రాసుకున్నారు. ఇలా రెండు దేశాల ప్రముఖులు మరియు పాలకులు ఆమెను తమ దేశానికి చెందిన మనిషని అనుకోవడం ఎంతో గొప్ప విషయం. మదరాసులో పుట్టి పెరిగి తన ఇరవైమూడవ ఏట అమెరికాలో చదువుకోవడానికి వచ్చి ఇంత ఉన్నత పదవిని అధిరోహించిన ఆమె, దాని వెనక ఉన్న తన కఠోర శ్రమ, దీక్ష, పట్టుదల గురించి తెలియజేసారు. ఒకటిన్నర , పది సంవత్సరాలు వయసున్న ఇద్దరు కూతుళ్ళు ఇంట్లో ఉండడంతో ఆమె ఇంటికి దగ్గరగా ఉంటుందని, పెప్సికో మంచి కంపెనీ అని భావించి ఆమె అక్కడ ఉద్యోగంలో చేరారు. కానీ విదేశంలో ఉద్యోగినిగా ఉన్నపుడు స్త్రీగా, వలసపక్షిగా, వేరైన చర్మపు రంగు గల కారణంగా ఆమె ఎన్నో ఎదుర్కోవలసి వచ్చింది. తాను పని చేసిన పద్నాలుగేళ్ళలో ఒక మహిళను తన బాస్ గా కానీ మెంటర్ గా కానీ ఆమె చూడలేదు. కానీ నెమ్మదిగా ఆ వాతావరణం మారిందని అంటారామె. అటు పిల్లలకు తల్లిగా ఇటు ఉన్నత ఉద్యోగినిగా, రెండు పాత్రలలో ఒదగడానికి ఆమె ఎంతో శ్రమించారు. ఎన్నోసార్లు వేల మంది ప్రేక్షకుల ఎదుట ఆమె పెప్సికో సియీవోగా, ఒక తల్లిగా తను చేసిన ప్రయాణం గురించి ప్రసంగించారు. మదరాసు క్రిస్టియన్ కాలేజీలో చదువుకున్న ఆమె, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ కలకత్తాలో బిజినస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చేసారు. మొటొరోలా మొదలైన మంచి కంపెనీలలో పని చేసాక, పెప్సికోలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా చేరారు. తన ఉద్యోగంలో భాగంగా కంపెనీకి అనుసంధానించబడిన కెయఫ్ సి, టాకోబెల్, పిజ్జాహట్ మొదలైన రెస్టారెంట్లు బాగా నడవడానికి కృషి చేసారు. ఇవే కాకుండా పెప్సికో కొన్న ట్రాపికానా, క్వేకర్ ఓట్స్ ను కూడా ఎంతో పైకి తీసుకొచ్చారు. భర్త రాజ్ నూయీ తోడ్పాటుతో పాటు తల్లిదండ్రులు ఆమెకు అన్నివిధాలుగా అండదండగా ఉన్నారు. అప్పట్లో ఆడపిల్లలను చదివించడమే గొప్ప విషయం. అటువంటిది ఆమె తండ్రి మొదట

## చదవాల్సిన పుస్తకం






కలకత్తా ఐఐయమ్ కు పంపడం, ఆ తరువాత విదేశాలకు చదువు కోసం వెళ్ళడానికి సహకరించడం ఎంతో మెచ్చుకోదగ్గది. ఇవన్నీ ఆమె ఈ పుస్తకంలో విపులంగా రాసారు. ఆమె గురించి ఎంతో మంది అంతలా మాట్లాడుకోవడానికి కారణం, ఆమె ఒక ఉన్నత ఉద్యోగి అని మాత్రమే కాదు. ఆమెకు సమాజం పట్ల ఎంతో బాధ్యత ఉంది. పెప్సీ తయారీని పరిశీలిస్తున్నపుడు ఎంతో నీరు వృధా అవడం ఆమె గమనించాడు . అప్పుడే ఆమె PwP (Performance with Purpose) అనే ప్రోగ్రామ్ కు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా ఆమె పెప్సీ తయారీలో నీటివాడకం తగ్గించడం, ప్రజల ఆరోగ్యం పరిరక్షించడం వంటి ఆలోచనలు చేసి ఆచరణలో పెట్టారు. అవి అమలు పరచడానికి ఆమె వాటికి సంబంధించిన సమాచారమంతా కూలంకషంగా చదివారు. సియివోగా బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇవన్నీ విస్తృతంగా చదివి అమలుపరచడానికి ఆమె కొంత సమయం ఖాళీ చేసుకున్నారు. ఇదంతా చెప్పడానికి బావున్నా చేసి చూపడం ఎంతో కష్టం. కంపెనీ విమానాలలో పని మీద తిరుగుతున్నపుడో, కారులో ప్రయాణిస్తున్నపుడో వివరాలు చదవడానికి, పరిశీలించడానికి ఆమె రెండు మూడు సంచులతో చదవవలసిన పత్రాలు తీసుకెళ్ళారు.

ఇంత శ్రమించినా, కుటుంబం కోసం వీలైనంత సమయం కేటాయించడానికి ప్రయత్నిస్తున్నా, పిల్లలకు సమయం వెచ్చించలేక అమ్మతనాన్ని ఎంతో కొంత కోల్పోయానన్న బాధ ఉంది అంటారామె. ఇది ఉద్యోగం చేసే ప్రతి తల్లికీ ఉంటుందేమో అని తన ప్రసంగాలలో ప్రస్తావిస్తారు. అలాగే తను సీయీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నానని ఎంతో ఆతృతగా ఇల్లు చేరి చెప్పినపుడు తల్లి ఆమె కిరీటాన్ని బయట విసిరేసి రమ్మన్నారని ఒకచోట చెప్పుకున్నారు. ఒక మహిళ ఉద్యోగభారంతో పాటు తల్లిగా, కూతురిగా, భార్యగా ఎన్ని పాత్రలు తొణకకుండా పోషించాలి అన్నారు. అన్ని ఆటుపోట్లను తట్టుకుంటూ ఠీవిగా నిలబడి తనది కాని దేశంలో ఇంత పెద్ద పదవిని సాధించడం మనకెంతో గర్వకారణం. అందుకే భారతదేశం ఆమెకు పద్మభూషణ్ ఇచ్చి గౌరవించింది. ఫార్చ్యూన్ ఫైవ్ హండ్రడ్ కంపెనీలలో ఉన్నత ఉద్యోగంలో స్త్రీలందరూ గర్వించేలా నిలబడ్డ మొట్టమొదటి మహిళ ఇంద్రానూయీ. పుట్టిన దగ్గర నుండి ఆమె తను గడిపిన మొత్తం జీవితాన్ని ఈ పుస్తకంలో అక్షరాలుగా అందంగా పేర్చారు. ఇటువంటి మంచి పుస్తకం ప్రతి ఒకరూ చదవాలి .

★★★

SUMATHI TV Channel సుమతి

చూడాల్సిన సినిమా

ఆణిముత్యాలు

# 'అందాల రాముడు '



**ఈదర శ్రీవిద్య**

దర్శకత్వం :బాపు
సంగీతం కె.వి.మహదేవన్
ఛాయాగ్రహణం వి.ఎస్.ఆర్. స్వామి
నిర్మాణ సంస్థ చిత్రకల్పన

కార్తీక మాసం ,వన భోజనాలు గుర్తుకొచ్చినప్పుడల్లా గుర్తుకొచ్చే చిత్రం అందాల రాముడు . అందాల రాముడు బాపు దర్శకత్వంలో, అక్కినేని నాగేశ్వరరావు, లత, నాగభూషణం తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన 1973 నాటి తెలుగు చలన చిత్రం. సినీమాలో 80 శాతం గోదావరిలో లాంచీ మీద సాగుతుంది. బాపు రమణ ల 'అపూర్వ' సృష్టి ఈ చిత్రం. మిని గ్లోబు ను, రాజహంస, జనతా పడవలలో మనం చూడవచ్చు. అన్నిరకాల (మధ్య తరగతి మాత్రమే కాదు, పై తరగతి కూడా) మనస్తత్వాలూ ఇందులో దర్శనమిస్తాయి. రాముడు (మంచి బాలుడు), ప్రేమా (అమా)యకురాలు) సీత, తీతా, అప్పుల అప్పారావు, పెసరట్ల సావాలమ్మ, భక్తులు, దొంగ అభక్తులు (అథీయిస్టులు), అహంకారులు




ఇలా అన్నిపాత్రల్ని ఒక తాడులా పేని ఆ తాటితో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు బాపు రమణలు. మహదేవన్ సంగీతంలో రామకృష్ణ, సుశీల పాడిన పాటలన్నీ హిట్టే. "అబ్బోసి బుల్లెమ్మ, ఎదగడానికెందుకురా తొందరా, మము బ్రోవమని చెప్పవె, కురిసే వెన్నెల్లో మెరిసే గోదారిలా, హరికథ ప్రతీపాటా వినులవిందే. తొలి విడుదల లో చిత్రాన్ని ప్రేక్షకులు

చూడాల్సిన సినిమా

# ఎదగడానికెందుకురా తొందరా..

ఆణిముత్యాలు



సరిగా ఆదరించలేదు. (బాపు తన చిత్రాల గురించి వేసిన కార్టూన్లలో ఈ చిత్ర ఫలితాన్ని మునిగి పోతున్న పడవగా చిత్రించారు) తరువాత తరువాత తెలుగులో ఒక క్లాసిక్‌గా ఎదిగింది. ఇటీవల వచ్చిన గోదావరి చిత్రంలో అందాలరాముడు ఛాయలు కనిపిస్తాయి.

చిత్రంలో రెండు మర పడవల్లో రాజమండ్రి నుంచి బయలు దేరతారు, అందులో ఒక పడవ ధనికులకు చెందినది కాగా మరొక పడవ మధ్య తరగతి చెందిన ది . పడవలురెండు గోదావరి నది తీరాన అక్కడక్కడ ఆగటం, వంటలు చేసుకుని అందరూ ఆనందంగా తినటం, వారిమధ్య చిన్నచిన్న తగాదాలు, గిల్లికజ్జాలు , ఆటపాటలతో గడపటం చాల బాగుంటుంది .ఆ చిత్రాన్ని ఇంత అందంగా "తీర్చిదిద్దిని వారు కళాదర్శకుడు బావు. మధ్యతరగతి మనుషుల అత్మగౌరవానికి ప్రతీకగా కథా నాయకుడు నిలవగా, ధనిక వర్గ అహంకారానికి ప్రతీకగా ప్రతినాయకుడు నిలుస్తాడు. చిత్రం చివరకు తను కుడా మధ్య తరగతి వర్గం నుంచే వచ్చానని తెలుసుకుని కధానాయకు డికి తన కూతురుని ఇచ్చి పెళ్ళి చెయ్యటం తో కథ సుఖాంతం అవుతుంది.

అందాల రాముడు దర్శకుడు బాపుకి ప్రముఖ హిందుస్తానీ సంగీత విద్వాంసుడు బడే గులాం అలీ ఖాన్ పై చాలా అభిమానం. ఈ సినిమాలో జనతా కాలనీకి బామ్మగారిని చూసేందుకు సీత కార్లో వచ్చినప్పుడు రేడియోలోంచి బడే గులాం అలీ ఖాన్ ఆలపించిన యాద్ పియా ఒుమ్రీ వస్తూంటుంది. బడే గులాం పై అభిమానంతోనే కావాలనే ఆ పాట పెట్టినట్టు బాపు వెల్లడించారు. బాపు రమణల బాల్యమిత్రుడు, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్లో ఇంజనీరుగా అప్పటికి పనిచేస్తున్న బి.వి.ఎస్. రామారావు (బాపు రమణల మాటల్లో సీతారాముడు) వారి సినిమాల నిర్మాణంలో చాలా సహాయం చేశారు. ఈ సినిమా పూర్తిగా గోదావరి పైనే కావడంతో ఆయన బోటు నిర్మించడం నుంచి మొదలుకొని ఎన్నెన్నో ఏర్పాట్లు చేశారు. బాపురమణలు ఈ సినిమాలో కథానాయకుని పాత్రకు సీతారామారావు అంటూ ఆయన పేరే పెట్టారు. అంతేకాక మీ పేరుతో ఓ పాట కూడా తీస్తున్నామంటూ "రాముడేమన్నాడోయ్.. సీతారాముడేమన్నాడోయ్" అంటూ పాటను కూడా పెట్టారు.. అయితే అవి సినిమాలోని మూల కథాంశానికి అనువుగానే ఉండడం మరో విశేషం.

★★★

# క్రాస్ రోడ్స్ కబుర్లు -3

## వార్తలు చదువుతున్నది ...



ప్రసారభారతి 1936 లో తనప్రసారాలు మొదలు పెట్టినా, 'ఆకాశవాణి' అనేపేరు మాత్రం 1956 లో రవీంద్రనాథ్ రాగూరు ప్రతిపాదించారు. ప్రతిరోజు ఉ 5.55 ని.లకు తన ప్రసారాలు మొదలు పెట్టే ఆకాశవాణి ఒక 5 ని.ల పాటు, ఓ అద్భుతమైన సంగీతాన్ని వినిపించేది. ఇప్పటికీ ఆ సంగీతం వినగానే ఎవరైనా ఇట్టె అది ఆకాశవాణి అని చెప్పేస్తారు, అంతగా అది జనంలోకి చొచ్చుకు వెళ్ళింది. ఆ అయిదు నిమిషాల సంగీతాన్ని ఆకాశవాణి సంగీత విభాగంలో పనిచేసే వాల్టర్ కఫ్మన్' రూపొందించగా మెహిలీ మెహతా వయలిన్ వాయించాడు.

అడ్డరోడ్డు రగ్గర ఉదయం, సాయంత్రం వార్తల దగ్గర




నుంచి సినీ గీతాల వరకూ వినటానికి కుర్రకారు పోగయి పోయేవాళ్ళు. వాళ్ళ కోసమే అప్పట్టు అక్కడ రెండు మూడు బడ్డీ కొట్లు, ఓటీకొట్టు వెలిసాయి. చిన్నగా అడ్డ రోడ్డు ఆనుకుని ఓ సైకిల్ రిపేరుషాపు, కురగాయల కొట్టు .. ఇలా ఒక్కొక్కటిగా మొదలవ్వటంతో, తక్కువ కాలంలోనే రద్దీ సెంటర్ లా మారి పోయింది.


వార్తలు చదువుతున్నది దుగ్గిరాల పూర్ణయ్య అనే మాటలు ఈ తరానికి తెలియక పోవచ్చు గాని ఆ తరం వాళ్ళెవరు వుండరు. జనంలోకి అంతగా వెళ్ళింది పూర్ణయ్య గారి స్వరం. 1990 వరకు ఆకాశవాణిలో ఆయన గొంతు వినపడింది. ఆకాశవాణిలో ప్రసారమయ్యే వార్తలలో ఎటువంటి అసత్యాలు, పుకార్లు,

కబుర్లు

# వార్తలు చదువుతున్నది ...




గాలి వార్తలు వుండవని ప్రజలు గట్టిగా నమ్మే వాళ్ళు . న్యూస్ పేపర్లలో వచ్చిన ఏదన్నా వార్త ను నిర్ధారణ చేసుకోవటానికి, ఆకాశవాణి వార్తలతో సరి చూసుకునే వాళ్ళు.. ఢిల్లీ ఆకాశవాణిలో తెలుగు వార్తలలు ఇద్దరు ప్రముఖల గొంతు నుండి వెలువడేవి. అందులో ఒకరు ప్రముఖ కవి శ్రీరంగం శ్రీనివాస రావుగారు (శ్రీశ్రీ )తరువాతి కాలంలో ఆయన సినిమా రంగంలో అడుగు పెట్టి అనేక చిత్రాలకు గీతరచయతగా పని చేశారు. అల్లూరి సీతారామరాజు చిత్రంలోని తెలుగు వీర లేవరా చిత్ర గీతాన్ని ఇప్పటికీ ఎవ్వరూ మర్చిపోలేరు. ఆయన తరువాత, 1947 లో కొంగర జగ్గయ్య గారు ఢిల్లీ లో తెలుగు వార్తలు చదివేవాళ్ళు. తదనంతర కాలంలో జగ్గయ్య గారు కూడా తెలుగు చలన చిత్రాల్లో కధానాయుకుడిగా, ప్రతినాయకుడిగా కారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో చిత్రాల్లో నటించారు. ఆయన కంచు కంఠం ఇప్పటికీ ప్రతి ఒక్కరికీ సుపరిచితమే . అల్లూరి సీతారామ రాజు చిత్రంలోని 'రుధర్ ఫోర్డ్ పాత్రలోని ఆయన నటనా కౌసల్యానికి , గంభీర మైన వాచకానికి తెలుగు ప్రేక్షకులు నీరాజనాలు పలికారు .ఒకరకంగా వీళ్ళందరూ తెలుగు చిత్రసీమలో నిలదొక్కుకోవటానికి రేడియోనే కారణం. తదనంతర కాలంలో నళిని మోహన్, తిరుమలి శెట్టి శ్రీరాములు, ఏడిద గోపాల రావు




వంటి వారు కూడా తమదైన శైలి, వాచకంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

మొదట ప్రాంతీయ వార్తలు ఢిల్లీ నుండిప్రసారమయ్యేవి. విదేశాలనుండి కూడా తెలుగు కార్యక్ర)మాలు ప్రసారం కావటం. 1990 నుండి ప్రారంభమయ్యింది. సాంస్కృతిక కార్యక్రమాల భాగస్వామ్య ఒప్పందం ప్రకారం తెలుగు కార్యక్రమాలు మాస్కో నుండి కూడా ప్రసార మొదలుపెట్టింది. ఇక్కడ వార్తలు చదివే వారిని కొన్నాళ్ళ పాటు అక్కడికి పంపించి చదివించే వాళ్ళు. 1992 తరువత సోవియట్ యూనియన్ విచ్చిన్నం కావటంతో ప్రసారాలు ఆగిపోయాయి.

ఆదివారం మధ్యాహ్నం , ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి వెలువనే ధర్మ సందేహాలు కారక్రమం శ్రోతలను ఉర్రూతలూగించింది. ఈ

కబుర్లు

# వార్తలు చదువుతున్నది ...

కార్యక్రమం వ్యాఖ్యాత ఉషశ్రీ. ఈయన అసలు పేరు పురాణ పండ సూర్య ప్రకాష దీక్షితుల. భగవద్గీతని, సుందర కాండని సామాన్యులకు అర్థమయ్యేలా వివరించేవారు. 'సమస్త సన్మంగళాని భవంతు ..." అంటూ మొదల పెట్టి 'స్వస్తి' పలికే వరకూ ప్రతి అక్షరం స్పష్టంగా, సూటిగా వుండేవి. ఆయన గొంతుని, మాటని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరు.

పిల్లల కోసం చెన్నై ఆకాశవాణి కేంద్రం నుండి ప్రసారమయ్యే కార్య క్రమాలతో రేడియో అన్నయ్యగా న్యాయపతి రాఘువరావు ప్రసిద్ధి కెక్కారు. బి.బి.సి.లో నిర్వహించే పిల్లల కార్యక్ర మం తరహాలో ఆకాశవణి పిల్లల కార్యక్రమం రూపొందింది . మొదట దీనిని దర్గాబాయి చూసేవారు. తరువాత 1933 నుంచి రాఘవరావు, ఏడిద కామేశ్వరి రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్యగాప్రసిద్ధులయ్యారు .అదే తరహాలో చిన్నక్క, ఏకాంబరం కలసి కార్మికుల కోసం వారి హక్కులు బాధ్యతలను నుగుర్తు చేస్తూ కార్యక్రమాలు నిర్వహించేవారు.

ఇక ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఓనాటిక లేదా సంక్షిప్త శబ్ద చితరాలు ప్రసారమయ్యేవి . నండూరి సుబ్బారావు, బందా కనక లింగేశ్వర రావు , వి.వి. కనక దుర్గ , పాండురంగ విఠల్ వంటి వాళ్ళు నాటకాలకు ప్రాణంపోసే వాళ్ళు. గణపతి, వరవిక్రయం, కన్యాశుల్కం, . దొంగు దొంగే, చింతా మణి ఇలా ఒకటేమిటి అనేక నాటికల సమాజంలోని అనేక సమస్యలను సు అంతర్లీనంగా చర్చిస్తూ సాగేవి. సంక్షిప్త చిత్రాలు (డైలాగులు మాత్రమే) పాటలు లేకుండా, మూడు గంటల చిత్రాన్ని ఒక గంటకు కుదించి ప్రసారం చేసేవాళ్ళు. అసినిమాలు కూడా ఉత్తమమైన వాటినే ఎంపిక చేసి ప్రసారం చేసేవాళ్ళు.

(ఇంకా ఉంది )



సీరియల్

# పరుగులు తీసే నీ పయనానికి ..!



యలమర్తి అనూరాధ

వంట చేసుకుంటున్న మధురిమ సెల్ రింగ్ అవ్వడంతో చేస్తున్న పనిని ఆపి చేతులు కడుక్కొని ఎవరా అని చూసింది.

"స్నేహ ప్రభ".. తన చిన్ననాటి స్నేహితురాలు.ఏం ఆపదలో పడిందో తనకు ఫోన్ చేస్తోంది అని ఎత్తింది "హలో "అంటూ .

అవతల నుంచి "హలో" అన్న స్నేహ గొంతు వినగానే "ఏమిటి మీ 'శాంతి ప్రియ' అపార్ట్మెంట్లో ఏమీ అశాంతి చెలరేగింది?" అంది నవ్వుతూ .

"నాకు శాంతి ఎక్కడే? ఇక్కడ అంతా అశాంతే.ఎక్కడలేని రాజకీయాలు అన్నీ ఇక్కడే.బయట జరిగేవన్నీ ఇక్కడ జరుగుతుంటే చూసి నోరెళ్ల పెట్టాల్సి వస్తోంది" అంది దీనంగా.

" ఇప్పుడు ఏం సమస్య వచ్చి పడింది ?"

"అక్కడికే వస్తున్నా!మొన్నీ మధ్య మా ప్రక్క పోర్షన్ కొన్నానని చెప్పానుగా"

"అవును"

"దాన్ని ఒక కొత్తగా పెళ్లయిన జంట ఉంటామంటే అద్దెకు ఇచ్చాను.

అప్పుడప్పుడు మా అమ్మ నాన్న వస్తారు.ఒకవేళ ఉంటామన్నా మాతోనే ఉంటారు అని చెప్తే మంచి సంస్కారవంతుడే అని అద్దెకి ఇచ్చాను"

" ఇప్పుడు ఏమైంది? ఏమన్నా చెత్త అలవాట్లు ఉన్నాయా?"

" అదేం లేదే.వాళ్ళిద్దరూ మంచివాళ్లే.ఆ మంచితనాన్ని ఆసరా చేసుకునే ఏమో ఒకటే స్నేహితులు"

"స్నేహితులే కదా నీకేంటి ప్రాబ్లం?" "వాళ్లు జంటలు కానీ జంటలు" "అంటే?"

"ఇప్పుడు అదేనే ట్రెండు. స్నేహితులు అంటారు.ఓ అబ్బాయి ఓ అమ్మాయి"

" మనం భరించలేకపోయినా ఇప్పుడు ఇవి కామన్ అయిపోయాయిగా"

"అయితే అది మన ఇంట్లో అంటే అందరూ తప్పు పడతారు కదే.ఒక రోజు ఓ జంట వస్తే మరో రోజు ఇంకో జంట.అదీను పెళ్లి కాని వాళ్ళు.తలుపు ముందు రోజూ ఓ పది జతలు చెప్పులు ఉండాల్సిందే" "ఇప్పుడు ఏమంటావు?"

"రాత్రులు తిరుగుతూ ఉంటారు. అవి డ్యూటీలో.. సినిమాలో అర్థం కాదు"

"అవునా?"

"అపార్ట్మెంట్ మేనేజ్మెంట్ వాళ్లు వేలెత్తి చూపేలోపు వాళ్ళని ఖాళీ చేసెయ్యమని చెబుదామనుకుంటున్నాను. అందుకే నీ సలహా కోసం ఫోన్ చేశాను"

"ఏం చెప్పనే?విలువల పాటించే నేను ఏం సమాధానం చెప్తానో నీకు తెలియదా"

"అవునే!అదే కదా నా బాధ కూడా!" "వాళ్ళు ఏమన్నా తప్పుగా

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

**జరిగిన కథ**

ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది. కాలేజిలో రాగ్గింగ్ గురుంచి ఆందోళన చెందుతుంది .కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది. పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. ధృతి వెతకటానికి బయలుదేరుతుంది .సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్వవ్ కిచ్చి పెల్లిచేస్తారు . ధృతి కి సాత్రమాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు .ధృతి , సాత్రమాట్ సి .ఆర్ లు గా ఎన్నుకోబడతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది . కాలేజిలో ఫెస్ట్ జరుగుతుంది . హీరో రాకేశ్ ను గెస్ట్ గా పిలుస్తారు .అందారు ఫెస్టులోఆది పాడి ఆనందంగా గడుపుతారు . పని మనిషి గంగ లంకెబిందలు కోసం ఒ స్వామిజిని ఆశ్రయిస్తుంది . ప్రవాహ , అనన్య పబ్బుకు వెళతారు . ఆ అలవాటు మనుకోమని సలహా ఇస్తుంది ధృతి.ధృతి చిన్నాన్న కూతురు హర్షిత ప్రేమ వివాహం చేసుకుంటుంది .కాని కట్నంకోసం వేధించటం తో ఇంటికి తిరిగి వచ్చేస్తుంది . ధృతి కృపాల్ కి మరింత దగారవుతుంది .

**ఇక చదవండి**

ప్రవర్తిస్తూ నీ కళ్ళ పడ్డారా?"

"లేదే.కర్టెన్స్ ఉంటాయిగా నిండుగా. ఏమీ కనిపించదు. కానీ ఎవరెవరు వస్తున్నారో ఎవరెవరు వెళ్తున్నారో అందరికీ ఓపెన్ సీక్రెట్ లా కనిపిస్తూనే ఉంటారుగా"

"అవునా?మా అమ్మాయి అంటుంది ఇప్పటి స్నేహాల్లో ఆ భేదాలు ఉండవమ్మా.అలాగే నువ్వు అనుకునే సంబంధాలు కూడా అని" "అదీ నిజమే అయి ఉండవచ్చు. కానీ సమర్థించలేముగా.అందుకే ఏం చేయాలా అని తల పట్టుకుంటున్నా"

"ఎంత స్నేహితులైనా ఆ అబ్బాయి తన భార్య గురించి కూడా ఆలోచించుకోవాలిగా.ఏ నిమిషాన ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు? కిడెంచి మేలించమన్నారుగా"

"అయితే ఖాళీ చేయించేయమంటావా?"

"నాకూ అదే మంచిదనిపిస్తోంది. పెళ్లిళ్లు కాకుండా ఒకే అపార్ట్మెంట్లో ఈ కలిసి ఉండటాలు ఏమిటో నాకు అర్థం అవటం లేదు.మన కాలం లో అయితే బావ ఇంటికి మరదలును పంపాలన్నా సవాలక్ష ఆలోచించే వాళ్ళం.ఇప్పుడు అసలు పెళ్లిళ్లు మానేసి సహజీవనాలు చేస్తున్నారు. ప్రారబ్ధం అంటే దీన్నే అంటారేమో?"

అంది మధురిమ. "ఏమని చెప్పను?"
"అదే చెప్పు.ఏముంది అందులో భయపడటానికి.అదే వాళ్లు అపార్ట్మెంట్ కొనేసుకుంటే అప్పుడు వార్నింగ్ ఇవ్వటం తప్ప ఏమీ చేయలేం.పోర్షన్ మనది కాబట్టి మన ఇష్టం.ఆ తర్వాత చెడ్డ పేరు మనకే కదా వస్తుంది.అది రాకుండా చూసుకోవడం మన బాధ్యత"
"బాగా చెప్పావు.ఇప్పుడు నా మనసు ప్రశాంతంగా ఉంది" అని ఫోన్ పెట్టేసింది స్నేహ.

★ ★ ★

"ధృతీ! ధృతీ! "
మాధురీ గొంతు వినగానే ఒక్క

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

ఉదుటున కంప్యూటర్ దగ్గర పని చేసుకుంటున్నదల్లా పరుగు లాంటి నడకతో బయటకు వచ్చింది ధృతి.
"రావే ! చాన్నాళ్ళయింది నిన్ను చూసి.ఎవరి జాబ్స్ లో వాళ్ళం బిజీ అయిపోయాం "

"అవునే! నీకు బాకీ పడి పోయాను గా అది తీర్చుకుందామని వచ్చాను'అంది మాధురి నవ్వుతూ

"నువ్వు నాకు బాకీ పడటమేమిటే?"అంది ఆశ్చర్యంగా తననే చూస్తూ.

"అప్పుడు మనమంతా టూర్ వెళదామనుకుంటే నా దగ్గిర డబ్బుల్లేవని నేను రానంటే నువ్వేగా నువ్వు దాచుకున్న డబ్బులిచ్చి కాదన్నా గొడవ పెట్టి తీసుకెళ్ళావు!?"

'ఓ ! అదా! నేను మరిచే పోయానే "

"ఇదుగోవే ఇప్పటికి తేగలిగాను" అంటూ డబ్బును ఆమె చేతిలో పెట్టింది.అవి నేను మళ్ళీ తీర్చాలన్నట్లు ఇవ్వలేదు.వద్దు. నీకు దేనికోదానికి పనికి వస్తాయి ఉంచు" అంది మళ్ళీ ఇచ్చేస్తూ.
"లేదు.లేదే. నా దగ్గర ఉన్నాయనేగా తెచ్చాను.నువ్వు కాదన్నా తీసుకునేది లేదు" అంటూ తన చేతిలో పెట్టిన నోట్లను అక్కడే సోఫా మీద పెట్టేసింది మాధురి.

ఇంతలో కాసిని గట్టి పకోడీలు, బూందీ లడ్డు ఒక ప్లేట్ లో పెట్టుకుని వచ్చి అక్కడ పెట్టింది కాత్యాయిని.

"మాధురీ! ఎలా ఉన్నావ్?" అని పలకరిస్తూనే..
బాగున్నాను" అని చెప్పింది నవ్వుతూ మాధురి.

"తీసుకోవే " అంది ధృతి .
"నువ్వూ తీసుకో"

"నేను తెచ్చుకుంటాలే"
అని లోపలికి వెళ్ళబోయే లోపు మరో ప్లేటుతో ప్రత్యక్షమైంది అత్తయ్య.

"నేను వస్తానుగా అత్తయ్యా !"
అంది ధృతి.

"ఫరవాలేదులే. ఎవరు తెస్తే ఏమయింది ? " అని ఆమె చేతికి ఇచ్చి మంచి నీళ్ళు కూడా రెండు గ్లాసుల్లో పెట్టి వెళ్ళింది.

అవి తింటూ వాళ్ళ కాలేజీ కబుర్లను,స్నేహితుల విషయాలను గుర్తుతెచ్చుకోసాగారు వాళ్ళిద్దరూ తమ మాటల్లో.

"ఓ గంట తర్వాత "సరేనే! ఇక వెళ్తాను" అంటూ వెళ్ళిపోయింది మాధురి.

మాధురి వెళ్ళిపోయినా తమ బాంబే ట్రిప్ అంతా ఒక్కసారి కదలాడింది ధృతి మదిలో.

★ ★ ★

ఆరోజు కాలేజీ బస్సులో తమ బాగ్స్ తో అందరూ స్టేషన్ కి గోల గోల చేస్తూ బయలుదేరారు.
తమ గోల కంటే ఎక్కువ సందడిగా ఉంది స్టేషన్. అయినా తమ అరుపులు, కేకలతో ఏమాత్రం తగ్గలేదు .లెక్చరర్స్ శ్రీ కాంత్, శ్రీధర్ అందరూ వచ్చారా లేదా అని లెక్క పెట్టుకంటున్నారు.ఒక్కరు కనబడక పోయినా ట్రిప్ అంతా అల్లకల్లోలమై పోతుంది అన్న విషయం వాళ్ళిద్దరికీ తెలుసు.
ఒక గంట ఆలస్యంగా "కోణార్క్ ఎక్స్ ప్రెస్" వచ్చి ఆగటంతో అందరూ తమ తమ బోగీలలోకి ప్రవేశించారు.

అంతా ఎక్కారా లేదా అని బయట లోపల చూసుకున్నారు.
అందరూ తమ తమ సామానులు సర్దుకున్నాక ఒక రెండు రౌండ్స్ వేసి అందరినీ పలకరించి వచ్చారు.

ఇక ఆ రాత్రి ఒక్కరు నిద్ర పోతే ఒట్టు.అంతా కబుర్లే.బ్యాచ్ లు బ్యాచ్ లుగా.సమయానికి భోజనం , టిఫిన్స్,టీలు వస్తూ ఉండటంతో ఇక వారి మాటలుకు అడ్డూ

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

అదుపూ లేక పోయింది.

బొంబాయి లో దిగే దాకా వాటికి పుల్ స్టాప్ లేకుండా పోయింది. అక్కడికి అప్పటికే వచ్చి వీళ్ళ కోసం ఎదురుచూస్తున్న బస్సులో వసతి ప్రదేశానికి వెళ్ళారు.

అప్పుడు శ్రీ కాంత్ ' ఓ గంటలో అందరూ తయారైపోవాలి లేదంటే చూడవల్సినవన్నీ మిస్ అవుతారు. క్విక్ ' అని వాళ్ళను తొందర చేసాడు.

అనుకున్న సమయానికి ఎవరూ ఆలశ్యం చేయకుండా అందరూ చేరిపోయారు. గైడు ఎక్కి "రైట్ ! రైట్ ! " అనటంతోబస్సు బయలుదేరింది.

ఆమె సంభాషణ అంతా ఇంగ్లీషు లోనే.అక్కడంతా ఎక్కువ హిందీనే మాట్లాడతారు.సౌలభ్యం కోసం రెండూ వచ్చిన అమ్మాయిని ఎంచుకున్నారు.ముందుగా మనం "జిజామాత ఉద్యాన్ "కి వెళ్తాము. ఒకప్పుడు దీన్ని విక్టోరియా గార్డెన్స్ అనేవారు. ఇది యాభై ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జూ మరియు గార్డెన్. ఇది ముంబై నగరంలో ఉన్న పురాతన పబ్లిక్ గార్డెన్. మీ కందరికీ శివాజీ తెలుసుగా.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి మరాఠా చక్రవర్తి శివాజీ. వారి తల్లి జిజామాత పేరు మీద ఏర్పడిన ఉద్యానవనం ఇది. ఎవ్వరూ కెమెరాలు, సెల్స్ పట్టుకెళ్ళకూడదు. అన్నిటినీ బస్సులోనే ఉంచెయ్యండి. డ్రైవర్, క్లీనర్ ఉంటారు.అవన్నీ జాగ్రత్తగా ఉంటాయి అని హెచ్చరించింది.

ఆవిడ చెప్పినట్లే చేసి అందరూ ఆమెను అనుసరించారు.

అక్కడ మొదటగా అందరినీ ఆకర్షించిన విగ్రహం జిజామాత, శివాజీ ఉన్న విగ్రహం.

అక్కడే ఒక యువకుడు కూర్చుని అదే చిత్రాన్ని చిత్రిస్తున్నాడు.

అందరూ ఆసక్తిగా అతని చుట్టూ గుమిగూడారు.

అక్కడ ఉన్న విగ్రహాలను అలా దింపేసాడు.అందులో అతని చిత్ర కళా నైపుణ్యం అంతా అందరికీ అర్థమౌతోంది. అందరూ అతన్ని అభినందించారు.

"పదండి పదండి!" అని శ్రీధర్ మాస్టరు అనటంతో అంతా కదిలారు.ముంగిసలు, కోతులు,ఆ తర్వాత ఓ చింపాంజీ కనిపించాయి. దానికి నమస్కారం చేసుకోండి అను కుంటూ నవ్వుకున్నారు. ఏనుగు సలాం చేస్తోంది.అలా అన్ని జంతువులను చూసుకుంటూ తోట లోకి ప్రవేశించారు.ఆ తోటంతా అందంగా కత్తిరించబడి రకరకాల పువ్వులతో అత్యంత శోభాయమానంగా ఉంది.

నీటిగుర్రం, నీటి ఏనుగు దాటాక పాములు.వాటిని సహజసిద్ధంగా ఉంచాలని పుట్టలు క్రింద రాళ్ళను అమర్చారు. అలాగే ఎలుగుబంటులకు గుహలు. అవి కూడా రాళ్ళతోనే అవి ఎలా ఉన్నాయంటే అవి నిజంగానే గుహలేమో అన్నట్లు, పులులు, సింహాలు,గుంట నక్కలును దాటుకుని వెళితే అక్కడ కడవ భుజం మీద పెట్టుకొని నిలుచున్న పల్లె యువతి రాతి విగ్రహం అద్భుతంగా అనిపించింది. ఆమె చీరకుచ్చెళ్ళు సైతం స్పష్టంగా కనిపిస్తున్నాయి .అక్కడక్కడా కనిపిస్తున్న మండపాలను గమనిస్తూ అందరూ ముందుకు వెళుతున్నారు.తొట్టెలాంటి దాంట్లో మొసలి నిద్రపోతూ ఉంది. అరిచి లేపుదామన్న ప్రయత్నాన్ని శ్రీ కాంత్ ముందుగానే ఊహించి హెచ్చరించటంతో ఊరుకున్నారు. అది అయ్యాక బస్సు బయలుదేరి మహేశ్వరీ గుడి దగ్గర ఆగింది . బొంబాయి వచ్చిన వారందరూ తప్పక దర్శించే గుడి.మెట్లు ఎక్కి పైకి వెళ్ళగానే ఒక ప్రక్కన కనిపించింది మహా సముద్రం. అక్కడకు చాలా దగ్గరగా ఉన్నట్లే కనిపిస్తుంది. కానీ అది చాలా దూరంలో ఉంటుంది.

పాములా మెలికలు తిరుగుతున్న తీరం. సూర్య భగవానుని వెలుగుకు

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

మిరుమిట్లు గొలుపుతున్న నదీమ తల్లి నిండుగా పొందికగా ప్రవహించటం విద్యార్థులందరికీ ఎంతో ఉత్సాహాన్ని అందించింది. ఉన్నట్టుండి వాతావరణం అంతా చల్లబడి పోయింది.

'పదండి. బీచ్ ని అక్కడకు వెళ్ళినప్పుడు చూద్దాం. ఇప్పుడు అమ్మవారిని దర్శించుకుందాము" అని శ్రీధర్ అనటంతో అందరూ అక్కడే చెప్పులు, బూట్లు వదిలేసి దేవాలయ ప్రాంగణంలోకి అడుగు పెట్టారు.

ద్వారము లోనే దర్శన మిచ్చాడు చదువుల తండ్రి విఘ్నేశ్వరుడు. మేము ఏది తల పెట్టినా విఘ్నాలు కలగకుండా చూడు తండ్రీ అని అందరూ ఆయనను ప్రార్థించుకుని లోపలికి ప్రవేశించారు. ఆ తర్వాత లక్ష్మీదేవిని దర్శించుకుని అక్కడ వారిచ్చిన ప్రసాదాన్ని అందరూ కళ్ళకద్దుకుని తిన్నారు. తీర్థం ఎవరికి వారే తీసుకోవటం అక్కడ ఆచారం కాబట్టి అలాగే తీసుకుని ప్రశాంతమైన మనసుతో అందరూ క్రిందకు దిగారు.

గుడిలో దేవత దర్శనం అందుకే చేసుకోవాలంటారు.అక్కడ నుంచి "హేంగింగ్ గార్డెన్స్" కి వెళ్ళారు. అక్కడ ఉన్న దంతపు విగ్రహాలు ఎంతో బాగున్నాయి. ఎవరికి నచ్చినవి వాళ్ళు కొనుక్కున్నారు. ధృతి ఒక చిన్ని కృష్ణ విగ్రహం, రెండు ఏనుగులను కొనుక్కుంది. ఆ ఊరి గుర్తుగా ఉంటాయి. నానమ్మకు, అమ్మకు దేవుడి మందిరంలో తన బహుమతిగా ఉంచుకుంటారని కూడా .

లోపలికి ప్రవేశిస్తే అక్కడ మొక్కలన్నీ వివిధ రకాల జంతువుల రూపంలో కత్తిరించబడ్డాయి. నెమలి, సింహం, ఏనుగు .. ఇలా అన్నింటికంటే హనుమంతుడు సంజీవినీ కొండను ఎత్తుతున్నట్లుగా ఉన్నది అందరికీ నచ్చటంతో అక్కడ అందరూ ఫోటోలు తీసుకున్నారు. ఎటు చూసినా జంటలు,ఏ మూల చూసినా ప్రేమికులు లానే ఉంది ఆ ప్రదేశమంతా. మొత్తానికి అందం అంతా అక్కడే ఆరబోసిన అనుభూతి కలిగింది.


ఇక నెహ్రూ పార్కులో అయితే "షూ" లాంటి భవనం అందరినీ ఆకర్షించింది. దాని పైకి ఎక్కి ఫోటోలు దిగారు.అలాంటివేగా జీవితంలో జ్ఞాపకాలుగా మిగిలేవి. అక్కడ నుంచి 'గేట్ వే అఫ్ ఇండియా' కి తీసుకు వెళ్ళారు. అక్కడ ఒక అయిదు నిముషాలు మాత్రమే కేటాయించారు. దిగినంత సేపు పట్టలేదు. కానీ అందరూ దాన్ని అందాన్ని తమ తమ ఫోటోలలో బంధించారు .

ఆతర్వాత "నెహ్రూ ప్లానిటోరియకు" కి తీసుకువెళ్ళారు. అక్కడ చంద్ర మండలాన్ని గురించి విపులంగా చూపించటమే కాకుండా చక్కగా విశదీకరించారు కూడా. ఆ నీలాకాశం, నక్షత్రాలని లోపల కూర్చొని చూడటం ఎంతో బాగుంది. చెప్పలేనంత ప్రశాంతంగా, హాయిగా అనిపించింది అందరికీ.ఆ అందమైన అనుభూతిని గుండెల్లో దాచుకుని గూటికి చేరారు.

(ఇంకా ఉంది )

కార్టూన్స్

# నవ్వండి ప్లీజ్ !








నాగిశెట్టి










సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# సమన్యాయం

కథ

సి.హెచ్. నాగార్జున శర్మ

ఏప్పటిలాగే ఉదయం ఏడు గంటలకు వాకింగ్ కెళ్ళాను. కూరగాయల మార్కెట్ లో రెండు షాపులు తప్ప మిగిలిన షాపులన్నీ మూసివేసి ఉన్నాయి. ఓ యాభై ఏళ్ళ ఆడమనిషి కాలిపోయిన ప్లాస్టిక్ క్రేట్ లను రెండింటిని పట్టుకుని వస్తూ నాకెదురుపడ్డది. మరికొంత దూరం వెళ్ళాక నేను అలవాటుగా కూరగాయలు కొనుక్కునే మహేష్ ని "ఏమండీ! షాపులన్నీ మూసివేసివున్నాయి. ఏంటి సంగతి?" అని అడిగాను.

నా ప్రశ్నకు సమాధానంగా మహేష్ "ఉదయం రెండు గంటలప్పుడు తన షాపుకు రెండు షాపులకవతలున్న షాపుని మాత్రమే ఏవరో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పెట్రోలు పోసి తగలబెట్టారట. ఎవరన్న విషయం ఇంకా తెలియరాలేదు. తగలబడ్డ షాపు వాళ్ళనడిగితే "మాకు శతృవులేవరూ లేరు. ఏవరు కాల్చారో తెలియడం లేదు. పోలీసులకి ఫోన్ చేసి చెప్పారట. వాళ్ళొచ్చి ఇన్వెస్టిగేషన్ చేసి దోషులని పట్టుకుంటామని చెప్పారట.

★ ★ ★

నాకుమల్లే దారినపోయే దానయ్యలందరూ షాపులన్నీ మూసివున్నాయి. ఏం జరిగిందని ఆతృతగా అడుగుతున్న వాళ్ళందరికీ ఓపికగా, విసుక్కోకుండా జరిగిన ఉదంతాన్ని వారికి వివరిస్తున్నాడు మహేష్.

★ ★ ★

కూరగాయల షాపులకు వెనుకవైపున ఓ ఐదు నక్షత్రాల హోటల్ ఉన్నది. ఆ హోటల్ నైట్ వాచ్ మెన్ ఎగసి పడుతున్న మంటల్ని చూసి హుటాహుటిన పరుగెత్తుకుంటూ తగలబడుతున్న షాపు దగ్గరకొచ్చి తగలబెడుతున్న వాళ్ళని తన కళ్ళారా చూడటం జరిగింది. ఆ దుండగులు ఆ వాచ్ మెన్ తో "ఈ షాపును మేము తగలబెట్టిన విషయాన్ని నువ్వెవరికైనా చెప్పినట్లు మాకు తెలిస్తే నిన్ను చంపేస్తాం" అని బెదిరించారు.

ఆ మాటలు విన్న నైట్ వాచ్ మెన్ లోలోన 'బతికుంటే బలుసాకు తినైనా బతకచ్చు", "'ఊపిరుంటే ఉప్పమ్ముకోనైనా బ్రతకచ్చనుకుని ఆ దుండగులతో "నేను ఇక్కడ జరిగిన విషయం, మిమ్మల్ని చూసిన విషయం నేనెవరికీ చెప్పను మహాప్రభో! నన్నొదిలేయండి" అని రెండు చేతులెత్తి నమస్కరించి హోటల్ దిశగా పరుగు లంఘించుకున్నాడు .

★ ★ ★

కూరగాయల షాపుల దగ్గర జనం గుమిగూడి జరిగిన సంఘటనను గురించి రకరకాలుగా చర్చించుకుంటున్నారు. తగలబడిపోయిన షాపు తాలూకు యజమానులైన భార్యభర్తలిద్దరూ వాళ్ళ షాపు దగ్గరే నుంచుని ఉన్నారు.

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# సమన్యాయం

షాపు యజమానురాలి వాలకం చూస్తే కన్నీటి పర్యంతం బాగా ఏడ్చినట్లుగా ఉన్నది. ఆవిడ భర్త ఎవరితోనూ ఏమీ మాట్లాడకుండా ముభావంగా చేతులు కట్టుకుని ఆవిడ ప్రక్కనే నుంచొని ఉన్నాడు. తను మాట్లాడకపోయినా బాధ మాత్రం తన ముఖంలో కొట్టొచ్చినట్లుగా కనబడుతున్నది.

★ ★ ★

నేను నా వాకింగ్ ని పూర్తి చేసుకుని ఇంటిముఖం పట్టాను.

★ ★ ★

మర్నాడుదయం వాకింగ్ కు వెడుతూ మహేష్ ని "తగలబడ్డ షాపుకు సంబందించిన సమాచారం ఏమైనా తెలిసిందా!" అని అడిగాను.

మరికొంత సమాచారం తెలిసిందని నాతో చెప్పసాగాడు. "షాపు వాళ్ళు పోలీసు కేసు పెట్టారట. కేసు ఫైల్ చేసిన తర్వాత పోలీసులు ఘటనా స్థలానికొచ్చి సి.సి. కెమెరా పుటేజ్ ని చూశారట. అందులో ఫోటోలు మంచుకి క్లియర్ గా అగుపడకపోవడంతో దుండగులను గుర్తించలేకపోతున్నామని అన్నారట. హోటల్ దగ్గర వున్న సి.సి.కెమెరాలో క్లియర్ గా కనబడొచ్చన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు గానీ వాటిని చూసే ప్రయత్నం చేయలేదు. ఏది ఏమైనప్పటికీ దుండగుల్ని పట్టుకుంటామని, మీకు జరిగిన నష్టాన్ని రికవర్ చేయించే బాధ్యత మాదని షాపు వాళ్ళకి భరోసా ఇచ్చి పోలీసులు ఘటనా స్థలం నుండి వెళ్ళిపోయారు.

★ ★ ★

మరుసటి రోజు మహేష్ నన్ను చూడగానే మరొక సమాచారం తెలిసింది సార్!" అని అన్నాడు. "ఏమిటో చెప్పు" అని ఆతృతగా అడిగాను.

"తగలబడ్డ షాపువాళ్ళు వాళ్ళకి జరిగిన నష్టాన్ని అంచనా వేసి చెప్పారట. నలభై ఐదు వేల రూపాయల దాకా నష్టం జరిగిందని, దాన్నెలాగైనా ఆ దుండగుల నుండి రాబట్టాలని షాపు వాళ్ళు పోలీసులకి విన్నవించుకున్నారు. అందుకు పోలీసులు కూడా ఒప్పుకున్నారు.

★ ★ ★

తగలబడ్డ షాపు ఓనర్లకు కూరగాయలిచ్చేవాళ్ళందరూ జరిగిన సంఘటనకు కించిత్తు బాధపడి, వారికి ధైర్యవచనాలు చెప్పడంతోబాటూ వారి వంతు సహాయంగా ఒకరోజు కూరగాయలు ఉచితంగా ఇస్తామని చెప్పి తీసుకొచ్చి ఇవ్వడం జరిగింది. గడచిన రెండు రోజుల్లో సంఘటనకు సంబందించిన సమాచారం ఎప్పటికప్పుడు నాకందజేస్తూనే వున్నాడు గానీ చాలా ముఖ్యమైనదీ, సంఘటనకు మూలమైనది షాపును తగలబెట్టిన వాళ్ళెవరో చెప్పనే లేదు ఇంతవరకూ" అని అన్నాను మహేష్ తో.

ఆ విషయంగా ఎవరని ఇంకా తేల లేదు. దానికి సంబందించిన విషయం తెలుసుకుని మీకు రేపు చెబుతాను" అని అన్నాడు మహేష్. "అలాగేనని ఇంటిముఖం పట్టాను.

★ ★ ★

మర్నాడుదయం మహేష్ ని కలిసి "ఏమయ్యా! షాపును తగులబెట్టిన వారెవరో తెలుసుకుని ఇవాళ చెబుతానన్నావుగా! ఎవరో తెలిసిందా!" అని అడిగాను.

"తెలుసుకున్నాను సార్! అతడెవరో కాదు వాళ్ళకి బాగా తెలిసినవాడేనట. అతడి పేరు చక్రధర్. అతడి దగ్గర వీళ్ళు మూడు సంవత్సరాల క్రితం

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# సమన్యాయం

లక్షా యాభై వేల రూపాయలు అప్పుగా తీసుకున్నారట. దానికి ఐదు రూపాయలు వడ్డీ నెలకు ఇవ్వవలసినదిగా ప్రామీసరీ నోటు వ్రాసుకున్నారట. వ్రాసుకున్నట్లుగా ఒక సంవత్సరం పాటు వడ్డీ ఇచ్చారట. అటు తర్వాత నెల నుండీ వడ్డీ డబ్బులు ఇవ్వకుండా రేపు నెలిస్తాం, వచ్చే నెలిస్తాం, ఆపై నెలిస్తాం అంటూ ఆరు నెలలు గడిపేశారట. ఏడవ నెలలో చక్రధర్ వాళ్ళింటికెళ్ళి ఆరు నెలల వడ్డీ నలభై ఐదు వేల రూపాయలయ్యింది. ఇవ్వాల్సిందేనని ఖరాకండీగా మాట్లాడాడు.

అందుకు షాపు వాళ్ళు "ఇప్పుడు మా దగ్గర అంత డబ్బులేదు. మా దగ్గరున్నప్పుడిస్తాం. దానికి తోడు వ్యాపారాలు జరగడం అంతంత మాత్రం గానే ఉంది." అని అన్నారు.

"పాడిందే పాటరా.... అన్న చందంగా ఎప్పుడొచ్చినా ఇదే మాట చెప్పి పంపుతున్నారు. ఆరు నెలలుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఇంటికి పంపించారు. ఇప్పుడు నాకవసరపడి అడిగితే మీ ఆయన ఇచ్చేది లేదు.. నువ్వేం చేసుకుంటావో చేసుకోపో అంటాడా! రేపు ఆరు నెలల వడ్డీ నలభై ఐదు వేల రూపాయలు ఇస్తిరా సరేసరి. అలా ఇవ్వని పక్షంలో నేను చెయ్యాలనుకున్నది.... చెప్పను, చేసి చూపిస్తా. వస్తా" అని విసురుగా వెళ్ళిపోయాడు షాపు వాళ్ళింట్లో నుంచీ.

★ ★ ★

రెండు రోజుల తర్వాత చక్రధరే పోలీస్ స్టేషన్ లో వాళ్ళ షాపును పెట్రోల్ పోసి తగలబెట్టింది నేనేనని లొంగి పోయాడట. షాపు వాళ్ళ దగ్గర వడ్డీ ఎంత వసూల్ చేశావు? అని అడిగితే రెండు రూపాయలని అబద్ధం చెప్పాడు చక్రధర్. ప్రామీసరీ నోట్ లో ఐదు రూపాయల వడ్డీ అని వ్రాసి ఉన్నదని షాపు తగలబడ్డ వారు ;పోలీస్ స్టేషన్ లో ఆ ప్రామీసరీ నోట్ ని సబ్మిట్ చేశారు వడ్డీ రేటుకు సాక్ష్యంగా! చక్రధర్ పోలీస్ స్టేషన్లో తీసుకున్న వడ్డీ విషయంగా అబద్ధం చెప్పినందుకుగ్గానూ వడ్డీ ఇచ్చేది లేదు. అసలు మాత్రమే ఇస్తారు. అది కూడా వాయిదాల పద్ధతిలో. ప్రతి నెలా పది వేల రూపాయల చొప్పున పదహైదు నెలల పాటు ఇచ్చేటట్లుగా" అని అనడంతో చక్రధర్ పోలీస్ అఫీసర్ తో "ఇది చాలా అన్యాయం సార్! వడ్డీ లేకుండా అసలు మాత్రమే ఇమ్మని వాళ్ళకు చెప్పటం" అని వాపోయాడు.

SUMATHI TV Channel
సుమతి

నువ్వు వాళ్ళ షాపును పెట్రోల్ పోసి తగలబెట్టి నప్పుడు కనపడని అన్యాయం, నీ వడ్డీ ఇవ్వరు అన్నప్పుడు కనపడుతున్నదా!" అని అన్నాడు పోలీస్ ఆఫీసర్ కాస్తంత కోపంగా!.

ఆ మాటలు విన్న చక్రధర్, "సార్! షాపు తగలబెట్టక ముందు ఆరు నెలల వడ్డీ వాళ్ళు ఇవ్వలేదు సార్! ఆ వడ్డీని మీరు మాఫీ చేస్తే ఎలా?" మరి నువ్వు తగలబడ్డ షాపును తిరిగి నిర్మించుకోవాలంటే వాళ్ళకయ్యే ఖర్చును నువ్వు భరిస్తావా!"అని అడిగాడు పోలీసాఫీసర్. "నేనెందుకు భరిస్తాను సార్! అది వాళ్ళ హెడ్డేక్" అని అన్నాడు. "అందుకే ఇలా ఇద్దరికీ సమ న్యాయం చేశాను." అని అన్నాడు పోలీసు అధికారి.

★★★

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# వయ్యారిభార్య వగలమారిభర్త

కథ

ఎనుగంటి వేణుగోపాల్

"ఇంట్లో ఏ ఒక్క వస్తువు ఒకచోట పెట్టి చావవు. ఆదివారం పూటైనా కాసేపు టీవీ ముందు ప్రశాంతంగా కూర్చుందామనుకుంటే ఆ రిమోట్ దొరికి చావదు.ఎక్కడ పెట్టి చచ్చావ్? అరగంట నుండి వెతకలేక చస్తున్నాను..." లేని విసుగుని మొహం లోకి ఎక్ ప్రెస్ చేస్తూ గావు కేక పెట్టాడు గోపాలం.

హమ్మయ్య! కావల్సిందంతా కక్కాడు.అతని మనసుకిపుడు హాయిగా ఉంది.హ్యాపీగా ఉంది.ఆ నాలుగు మాటలు భార్యతో గట్టిగా మాట్లాడడానికి కూడా అరగంట సేపు ప్రాక్టీస్ చేసి ఎట్టకేలకు సక్సెస్ అయ్యాడు.

ఈ ఆదివారం రోజు ఎలాగైనా ఫుల్ గా తన ఇంటి ఇల్లాలు శోభను ఏడిపించుకు తినాలని , వీలైనంత వేపుకు తినాలని కంకణం కట్టుకున్నాడు కసిగా.

అతనిలో ఎన్నాళ్ళ నుండో అట్టడుగు పొరల్లో దాగి ఉన్న పైశాచిక ఆనందం పైకి లేచి కత్తులు నూరుతోంది. శాడిజం రైఫిల్స్ సిద్ధం చేసుకుంటోంది.

కొద్ది రోజుల నుండి పీక్ స్థాయికి చేరుకుంది. ఆ ఆలోచన పెరిగి అతని మనసులో పెద్ద పెంట అయింది.'ఎప్పుడూ భార్య చేత తను తిట్లు తినడమేనా?ఈసారి ఆ ఛాయస్ నేను తీసుకుంటా! కొరడా ఝులిపిస్తా!'అనుకున్నాడు. అనుకున్నదే తడవు ఆచరణలో పెట్టాడు.

"హ్హహ్హహ్హ!"వికటాట్టహాసాన్ని పాత సినిమాలో మొరటు విలన్ లా ఓసారి తనలో తనే మినిమం హండ్రెడ్ టైమ్స్ రిహార్సల్స్ చేసుకున్నాడు.

అలా అప్రకటిత యుద్ధంలో అతడు పన్నిన కుట్రలో భాగమే ఇల్లదిరిపోయే ఈ భీకర కేకలు అరుపులకు నాంది.

భర్త కేకకి హడావుడిగా వంటింట్లోంచి పరిగెత్తుకు వచ్చి ఎదుట వాలిన శోభ బౌద్ధ బోధనలు విని తరించిన శాంతమూర్తిలా వినయంగా "ఒక్కసారి మీరు కూర్చున్న సోఫా నుండి లేస్తారా!ప్లీజ్..." ఐస్ క్రీమ్ లాంటి చల్లని గొంతుకతో వెన్నెల కంటే హాయిగా వయ్యారంగా పలికింది.

తను ఇందాక గోల గోలగా అరిచానన్న విషయమే మరిచిపోయి తోక ముడిచి చిన్నపిల్లాడిలా అమాయకంగా ఫేసుపెడుతూ "తొండి!నేను లేవను. నా చేతే ఆ రిమోట్ వెతికిద్దామని కదూ నీ మాస్టర్ ప్లాన్? కుదరదు.నేను వెతకను గాక వెతకను. కూర్చున్న చోటు నుండి అస్సలు కదలను కూడా!" పెంకిగా అన్నాడు గోపాలం. అదేదో ఏకంగా పీఎం సీటు మీద నుంచి ఉన్నఫలంగా లేవమన్నట్టు!

శోభ అరచేత్తో నుదురు చరుచుకుంటూ "హయ్యో!మేరా ధర్మపతీ... తమరిని సోఫాలోంచి లేవమన్నది అందుకు కాదు గానీ, ముందైతే మీరు ఒకసారి లేవండి..."అంటూ భార్య ముద్దు ముద్దుగా ప్రాధేయ పడుతుంటే ముచ్చటగా అనిపించింది గోపాలానికి.

అలారా దారికి.నేను చేసే తలతిక్క పనులకి ఎప్పుడూ కొరకొర చూపులు. కొర్రాయి అంటించి వదిలినట్టు మాటలు విసరడమేనా?

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

# వయ్యారిభార్య వగలమారిభర్త

అనుకున్నాడు శాడిస్టిక్ గా.
శాంతించినట్టు "నువ్వు అంతలా ప్రాధేయ పడుతున్నావు కనుక ఈ ఒక్కసారికే లేస్తాను సుమా!" అన్నాడు గొర్రెలా తలూపుతూ.
అతనలా పైకి లేవగానే"ఇదిగోండి! తమరు గాయి గాయిగా అరుస్తున్న బుల్లి రిమోట్..." నవ్వుతూ భద్రంగా సోఫా మీద నుండి తీసి నాజూగ్గా భర్త చేతికి అందించింది.

చప్పున నాలిక్కరుచుకున్నాడు!'ఇప్పటి వరకు రిమోట్ మీదే కూర్చున్నానన్నమాట!పైగా సినిమా క్లైమాక్స్ లో విలన్ మీద హీరో విరుచుకు పడినట్టు డిజిటల్ సౌండ్ లో ఆయాసం వచ్చేలా అరుపొకటి. బుద్ధి లేకపోతే సరి!'చాలా నిజాయితీగా తనని తానే చివాట్లు పెట్టేసుకున్నాడు గోపాలం.

'షిట్ !ఫస్ట్ అటెంప్ట్ లోనే ఇల్లాలి చేతిలో ఘోరంగా పరాజితుడనయ్యాను. ఏమి ఈ పరాభవం? ఇది సహించదగునా?ఎట్టులైనను ఇందుకు రెట్టింపు ప్రతీకారము తీర్చుకొని తీరవలయు!'లోలోపల నాటక ఫక్కీలో శపథం చేశాడు ఉడుక్కుంటూనే.

భర్త గారి బుద్ధి తక్కువ పనికి శోభారాణి ముసిముసిగా నవ్వుకుంటూ తన కుడిచేత్తో వాలుజడని కొంటెగా శ్రీవారి మొహానికి తగిలేలా విసురుకుంటూ వయ్యారంగా వెళ్లిపోయింది అక్కడినుండి.

ఆమె చిలిపితనాన్ని ఆస్వాదించి ఆనందించే స్థితిలో లేడతను. ఆమె వాలుజడ పదునైన ముళ్ళై గుండెను గుచ్చుకున్నట్టు మరింత కుతకుతలాడి పోయాడు. పైగా 'కాకా పడుతోంది కాకా!ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగకూడదు'వెర్రిగా అనుకున్నాడు మనసులో.

శోభ అటు వెళ్ళగానే ఇటు టీవీ ఆన్ చేసి కాసేపు ప్రోగ్రామ్స్ చూస్తూ రిలాక్స్ అయ్యాడు.

ముక్కుపుటాలకేదో సువాసన తగలడంతో అలర్ట్ అయ్యాడు.టీవీ వాల్యూమ్ వీలైనంత తగ్గించాడు. అదేంటో కనుక్కుందామని నెమ్మదిగా వంటగది వైపు కదిలాడు గూఢాచారిలా.

అతడి బ్రెయిన్ సరిగానే పనిచేసింది.ముక్కు పర్ఫెక్ట్ గానే గెస్ చేసింది.వెళ్ళి గోపాలం తన భార్య ముందు నిలుచునేసరికి ఆమె మూకుట్లోంచి గోలిన ఉల్లి బజ్జీలు తీసి ఒక గిన్నెలో వేస్తోంది.

'రెడ్ హ్యాండెడ్ గా దొరికావు సుమా!ఇక చూడు బుజ్జీ! నిన్నెలా బజ్జీలా పరపరా నమిలేస్తానో?' ఎదురుగా ఉన్న భార్య ముందు ధైర్యం చాలక అటు తిరిగి లోలోపలే ఓసారి వికటాట్టహాసం చేశాడు గోపాలం.

వెంటనే ఇటు తిరిగి"ఏంటిది శోభా? ఏంటిది? నీవు చేస్తున్న ఈ పనేంటి?" లేని గాంభీర్యం తెచ్చుకుంటూ గట్టిగా అరిచాననుకున్నాడు.కానీ లోపల వణుకు పుడుతుంటే పైకేమో బోరు బావిలోంచి వచ్చినట్టు ఉందా గొంతు.

మరొక వాయికి సిద్ధమవుతూ "ఉల్లి బజ్జీలు శ్రీవారూ!" అంటూ బదులిచ్చింది భర్త వైపు చూడకుండానే.

"నేనీ ఉల్లి బజ్జీలు తిననని నీకు తెలుసుగా? తెలిసీ నన్నిలా కాల్చుకు తినడమేంటి?కావాలని చేస్తున్న పని కాకపోతే!" ఎప్పుడో బిసి కాలంనాడు స్కూల్లో తను వేసిన నాటకమప్పటి ధైర్యాన్ని అర్జెంటుగా తెచ్చిపెట్టుకుంటూ నిలదీశాడు గోపాలం.

చిక్కావు చేతిలో చిలకమ్మా!అని లోలోపల సంబరపడుకుంటూ. "అవును. మీకు మిరపకాయ బజ్జీలు ఇష్టం కదా!"

"మరెందుకీ టార్చర్ ?

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# వయ్యారిభార్య వగలమారిభర్త

ఆదివారం సెలవు పూట నేను ఇంట్లో ఉన్నాను అని తెలిసి కూడా... కావాలని నీకు నచ్చే ఉల్లి బజ్జీలు నా ముందరే చేసుకుని తినడమేంటి? నన్ను కయ్యానికి కాలు దువ్వడం కాకపోతే?"చివరి వాక్యం ఎలాగోలా గొంతు పెగుల్చుకుని మరీ కాస్తంత గట్టిగానే అన్నాడు.

వగలుపోతూ"ఓసారిలా దగ్గరికి వస్తారా శ్రీవారూ?"ఆమె తీయని పిలుపుకి కరగకుండా "నో!నో!నీ మాయ మాటలకు లొంగి నేను రాజీ కుదుర్చుకోను గాక కుదుర్చుకోను.నాకు సంజాయిషీ ఇచ్చి తీరాల్సిందే!" పట్టుబట్టాడతను.

భలే చిక్కిందిలే శ్రీమతి!ఈ వంకన ఖుషీ ఖుషీగా ఏడిపించొచ్చు.చక్కని అవకాశం దొరికిందని మనసులో మనవాడు ఒకటే మహదానంద పడిపోతున్నాడు... మంచు దారి వెంట వెళ్తున్న వాడికి మండుటెండ తారసపడ్డట్టు!

ఇక చెడుగుడు ఆడేయడమే!నాతో పెట్టుకోవద్దు శోభారాణీ!నేను గోపాలాన్ని!ఆ బాల(త్రిపురా సుందరీ దేవి) గోపాలాన్ని!(బ్రాకెట్లోది అతడి తల్లి పేరు) అనుకుంటూనే ఎందుకైనా మంచిదని ముందస్తు జాగ్రత్తగా భార్య చెప్పినట్టు కాస్త ముందుకైతే జరిగాడు.

అక్కడున్న మరొక గిన్నె మూత తీసి చూపింది శోభారాణి.

అది చూసిన గోపాలం ముఖం నల్లగా మసి బొగ్గులా మాడిపోయింది.నోరు పెగలక నీళ్లు నమలాడు.ఆ గిన్నెలో ఆల్రెడీ మిరపకాయ బజ్జీలు చేసి పెట్టి ఉన్నాయి గోపాలానికి సరిపడా.

నేను మీకు చిక్కుతానా అన్నట్టొక ఓరచూపు భర్త వైపు కొంటెగా విసిరి"మా మంచి శ్రీవారూ!" గోపాలం బుగ్గ పట్టి సరసంగా గిల్లింది శోభ.

'ఎరక్కపోయి వంటింట్లోకి వచ్చాను.అనవసరంగా ఇరుక్కుపోయానే?'గోపాలం కంగారుపడుతూ వెనుతిరిగి హాల్లోకి పరుగో పరుగు.

నవ్వాగింది కాదు శోభారాణికి. కానీ ఆపుకుంది. మాడిన దోసెను ఇంకా మార్చడం ఎందుకని.

ఇక ఈసారి అలా కాదు. అల్లాటప్పా ప్లాన్ వేయకూడదు. చిక్కుకొని విలవిలలాడాల్సిందే! ఎక్కేరియం నుండి బయటపడ్డ చేపలా గిలగిలా కొట్టుకోవాల్సిందే!

ఎలాగైనా నాదే పై చేయి అనిపించుకోవాలి.

భార్యా'మణి'లోని 'కాంతి'ని లాగేసి కాంతి 'విహీనం' చేసేయాలి. గోపాలంలోని ఇగో ఎగిరెగిరి పడుతోంది.

సాయంత్రం పూట అలా సండే మ్యాగజైన్ తిరగేస్తుంటే "కాఫీ తేనా శ్రీవారూ?" వంటింట్లోంచి గోపాలానికి వినబడేలా అడిగింది శోభ.

"ఊ!"అన్నాడు కావాలనే.

ఐదు నిమిషాల అనంతరం కప్పుతో భర్త దగ్గరికి వచ్చింది శోభ.

ఎదురుగా నిలబడి కాస్త వంగి "ఇదిగోండి"అంది కప్పుని అందిస్తూ.

దాన్ని అందుకోకుండానే"ఈరోజు ఆదివారం మర్చిపోయావా?"తలెత్తి అడిగాడు ఉగ్ర నరసింహమూర్తిని ఆవాహనం చేసుకుంటూ.

"ఊ!"అంది పొడిగా.

ఇంకేం... అతడి లోని విలన్ మరొకసారి విజృంభించాడు శత్రుసేనపై దండెత్తడానికి!

"ఆదివారం నాడు సాయంత్రం గ్రీన్ టీ తాగుతానని నీకు తెలుసుగా!"ఇరిటేట్ అయినట్టు క్షణంలో ముఖానికి మేకప్ దట్టించాడు.

"ఊ!"అంటూ అలాగే

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

## వయ్యారిభార్య వగలమారిభర్త

పెదాలు బిగించింది కన్రెప్పలు టపటపలాడిస్తూ.

'సునాయసంగానే బంతి నా కోర్టులో పడింది. అమ్మడూ అష్టాచెమ్మా ఆడేస్తానిక చూడు!' అనుకుంటూ "మరి కాఫీ కప్పు తెచ్చావేం?" అంటూ హుంకరించాడు.

సినిమా డైలాగును అనుకరిస్తూ "మరిచిపోయాన నుకున్నారా?మతి మరుపు వచ్చిందనుకున్నారా?" అంది.

మళ్లీ ఏదో ఫిట్టింగ్ పెట్టింది బాబోయ్!అని ఎక్స్ ప్రెషన్ టపా టపా మార్చేసి బిత్తరపోయి చూస్తుండి పోయాడు గోపాలం ఎందుకైనా మంచిదని ముందస్తు జాగ్రత్తగా!

భర్తతో తిరిగి "అయ్యో... అమాయకపు పతీ! ఎవరన్నారు ఇది కాఫీ కప్పు అని?గ్రీన్ టీయేనండీ!" శోభ అంటుంటే గోపాలం చేతులు వణికాయి. వణుకుతూనే కప్పుని అందుకున్నాడు.

'పరాభవింపబడడమే పతుల హీనగతా?అహో... ఏమి ఈ సంసార వైపరీత్యము?'గింజుకున్నాడు గోపాలం.

చల్లారిన టీ కప్పుని ఇంకా చల్లార్చడం ఎందుకని? మారు మాట్లాడలేదు శోభ.

అలా గదిలోకి వెళ్లి తలుపులు వేసుకొని భోరున ఏడవాలనుకున్నాడు. కానీ పురుషులకిది తగదని మానుకున్నాడు.

"అయ్యో?అక్కడ నా టీ ఏమైందో?"అంటూ కావాలని వయ్యారంగా నడుము తిప్పుకుంటూ కిచెన్ వైపు వెళ్ళింది శోభ.

బ్యాక్ అందం భర్తకి 'కాక' పుట్టించేలా!

గోపాలానికి గోల్డెన్ చాన్సులన్నీ 'మిస్సె' పోతున్నా మరో 'మిస్సైల్' థాట్ కొరకు థింకింగ్ చేస్తున్నాడు.

ఆదివారం నాడు రాత్రిపూట ఉప్మా, తడి అటుకులు,చపాతీ వంటి లైట్ టిఫిన్స్ లో ఏదో ఒకటి తినడం అలవాటు గోపాలానికి.ఈ రోజు రెండు చపాతీలు తిన్నాక అలా నాలుగు అడుగులు నడుద్దామని డాబా పైకి వెళ్ళాడు.

నడకతో పాటు 'వెరవని'భార్యను'కరవడానికి' జోరుగా కసరత్తు చేస్తున్నాడు.

'సమయం లేదు మిత్రమా! తొందరగా ఏదో ఒకటి చేసేయ్!ఈ రోజు గడిచిందంటే ఈ మూమెంట్ మళ్ళీ రేపు వస్తుందో రాదో.ఆఫీసు హడావుడి.నీ భార్యపై ఇక నీవు గెలుపు సాధించడం అసాధ్యం' అంటూ గోపాలం లోని ఇగో రెచ్చగొడుతోంది.

ఓ పది నిమిషాలు నడక కొనసాగించి తిరిగి గబగబా డాబా దిగి కిందికి వెళ్లిపోయాడు.

అప్పుడు జరిగిందా సంఘటన. కథాకళి, భరతనాట్యం, ఒడిస్సి అన్నింటిని మిక్సీ చేసేసి కొత్త రకం గంతులు వేశాడు.అతడికో మంచి ఐటెం దొరికినట్టు అయింది.

ఉదయం ఇంటి వెనకాల ఆరేసిన బట్టలన్నీ తెచ్చి హాల్లో సోఫాలో పడేసినట్టుంది.

బద్ధకానికి బామ్మ కదా!రేపు మడత పెట్టుకోవచ్చులే అనుకుందేమో?కానీ ఊరుకుంటానా?వదిలిపెట్టనుగా! ఎక్కడ లేని శక్తినంతా కూడ దీసుకొని "వదలను శోభా బొమ్మాళీ!వదలను!"అంటూ బిగ్గరగా కేక వేశాడు ఏదైతే అది అయ్యింది లెమ్మని!.

ఎవరో ఫ్రెండ్ తో మాట్లాడడం పూర్తి చేసిన శోభ సెల్ పక్కన పెడుతూ తన చెవుల్లో ఉన్న ఇయర్ ఫోన్స్ బయటకు తీసింది అప్పుడే.అడవి గాచిన వెన్నెలలా... గాలిలోకి వదిలిన పొల్యూషన్ లా...

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

అయ్యింది గోపాలం అరిచిన అరుపు పరిస్థితి!

"ఏమండీ!వినపడడం లేదు. మీలో మీరే ఏదో గొణుక్కుంటున్నట్టున్నారు. కాస్త వినపడేలా చెప్పండి " అంటూ లోపల్నుంచి హాల్లోకి వచ్చింది శోభ.
ఉసూరు మంది ప్రాణం.

భార్యామణి వన్స్ మోర్ లా మరోసారి అరవమన్నట్టు అనిపించి తెగ గింజుకున్నాడు గోపాలం.

శోభ ముందు ఒక్కసారి అరవడానికే తల ప్రాణం తోక కోస్తోంది పైగా పదేపదేనా?
అయినా ట్రై చేద్దాం అనుకొని, "ఏంటీ? ఏంటా బట్టలు? మడత పెట్టేసుకుని బీరువాలో నీటుగా సర్దుకుంటే అయిపోయేదిగా!చిందరవందర చేసేసి నా ముందు ఎగ్జిబిషన్ షో అవసరమంటావా?" అంటూ లేని ఆవేశాన్ని ఆమె ముందు ప్రదర్శించాడు.

సీన్ అండ్ సిచ్యువేషన్ శోభకి పూర్తిగా అర్థమైంది.అందుకే "అది...అది..."ఏమనాలో తెలియక నసిగింది.శ్రీవారిని ఉడికించాలని!

"ఏ పనీ సరిగా చేయడం చేతకాదు. ఇల్లంతా చూడు. ఎంత చిందరవందరగా ఉందో ?ఏ ఒక్క పని నీకు చక్కగా చేయడం చేతకాదు.ఏదో వెలగ బెడుతున్నట్టు ఫోజొకటి?ఏమైంది శోభా నీకీ మధ్య. ఎందుకిలా చేస్తున్నావు?..." ఫ్లోలో ఇంకేదేదో అనాలని నోరు తెరవ బోయాడు.

శోభ ముఖంలో ఎలాంటి ఫీలింగ్స్ లేవు.అందుకే మరింత మండిపోయింది గోపాలానికి."సారీ అండీ! మరోసారి ఇలా చేయను!" అంటే నీ సొమ్మేం పోయింది అనుకున్నాడు.

అలా రిక్వెస్ట్ చేస్తే "ప్లీస్ శోభ!లీవ్ ఇట్!" అనాలనుకున్నాడు.ఎంతో దయ కురిపించాలి అనుకున్నాడు కరుణామయుడులా. కానీ అలా జరగలేదు.మరోలా జరిగింది. గోపాలం ఊహించని విధంగా.

చప్పున శోభ వెనుదిరిగి లోపలికి వెళ్ళింది. చేతిలో ఐరన్ బాక్స్ తో తిరిగి వచ్చింది.

భర్తకి దగ్గరగా వెళ్లి "ఆ లాండ్రీ షాపు వీరయ్య చేసే ఇస్త్రీ బట్టలు తమరికి నచ్చడం లేదనేగా! తమరు స్వయంగా నన్నీ రంగంలోకి దింపారు.రేపు మండే తమరు ఆఫీసుకి వెళ్లడానికి ఇస్త్రీ బట్టలు లేవు.మరి ఇస్త్రీ చేసేదా? చిందరవందరగా ఉన్న ఈ బట్టల్ని లోపల సర్దేయనా?"వస్తున్న నవ్వుని లో లోపలే దాచుకుంటూ అడిగింది శోభ.

చంపకుండానే చచ్చింది గొర్రె!
మనిషి మటాష్ అయిపోయాడు. ఏకపక్షాన గోపాలం రాసుకుంటున్న యుద్ధ సీన్లు ఎప్పటికప్పుడు ఇలా ఫ్రెష్ గా రివర్స్ లో తుస్సు మంటున్నాయి.
శోభ మీద పులిలా గాండ్రించాలనుకున్నాడు.

కానీ దుర్గామాత స్వారీ చేస్తున్న పులిలా అయిపోయాడు.ఇంకా చెప్పాలంటే పాపం గోపాలం పులిహోర అయిపోయాడు.
గుణపాఠం అయితే ఒకటి అవ్వాలిగా!

చెత్త ఆలోచనలతో పరమ చెత్త ప్లానులు భార్యపై ప్రయోగించడం...ఇల్లాలి చేతిలో అభాసుపాలవడం కంటే మూసుకు కూర్చోవడమంత ఉత్తమం భర్తకి మరొకటి లేదనే నీతిని ఆలస్యంగా ఆవాహనం చేసుకున్నాడు గోపాలం.

ఎక్స్ లేటర్, క్లచ్, బ్రేక్ ఇవి భార్య చేతిలో ఉండాల్సినవని...వెనక్కి తగ్గే రివర్స్ గేర్ ఒక్కటే భర్తకు సూట్ అవుతుందని మొత్తానికి గోపాలానికి బాగా అర్థమైంది!

★★★

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# ఆరున్నొకటో రాగం అను 'క్రైయింగ్ క్లబ్

కథ



డాక్టర్ ఎమ్ సుగుణ రావు

పోలీస్ ఉద్యోగంలో చేరిన సంవత్సరంలోపే పరాంకుశానికి సంగీతలక్ష్మితో పెళ్లి అయ్యింది. సంగీతలక్ష్మి నిజంగానే సార్థక నామధేయురాలు. అతను పెళ్ళిచూపులకు వెళ్ళినప్పుడు 'నీ అభిరుచులు ఏమిటి?' అని అడగ్గానే 'పాటలు పాడడం అంది' వెంటనే శ్రోతలు కోరిన పాటల కార్యక్రమం మొదలెట్టింది.

"మీరజాలగలడా నా ఆనతి నిఖిల లోక జగతిన్ సత్యాపతి" అంటూ అందుకుంది. అలా పోలీసు పరాంకుశంతో సరిగమల సంగీత లక్ష్మికు పెళ్ళైంది.

ఏడేళ్ళు గడిచాయి. ఇద్దరు పిల్లలు. సంసార జంఝాటంలో పడిన ఆమె, పాటలు పాడడం ఆపేసింది. ఉన్నట్టుండి ఒకరోజు అటక మీద ఉన్న వీణ తీసింది సంగీతలక్ష్మి.

"ఇప్పుడు ఇదెందుకు తీశావ్?" కంగారుగా అన్నాడు పరాంకుశం. "రాగాలతో రోగాలు కుదుర్చవచ్చునట. అందుకే సాధన మొదలెడుతున్నాను" అంది.

'అంటే?' అర్థకానట్టు చూశాడు. "చిన్న చిన్న జ్వరాలకు, తలనొప్పులకు, జలుబులకు డాక్టర్ దగ్గరకు పరుగెత్తడం కన్నా.. సంగీతంతో వైద్యం చేయవచ్చునట. యూట్యూబ్‌లో ఒక పోస్టింగ్ చూశాను, శిశువులను, పశువులను ఆనందింపచేసేది సంగీతం.

ఆడుతూ, పాడుతూ పనిచేస్తుంటే.. అలుపు సొలుపు ఉండదు అంటారు కదా!" అంది ఆమె మెల్లగా.

"సరే నీ ఇష్టం" అనేశాడు. ఈమధ్య కాలంలో అతడికి భక్తి ఎక్కువైంది. రోజూ డ్యూటీ అయిన తర్వాత గుళ్ళోకెళ్ళి వస్తున్నాడు.

చెవిలో పువ్వు, చేతిలో ప్రసాదం. భర్త భక్తిలో పడినందుకు సంగీత లక్ష్మి కూడా సంతోషించింది.

★★★

వారుండే పోలీస్ క్వార్టర్ దగ్గరే వారి స్టేషన్ ఇన్స్పెక్టర్‌గారు కూడా ఉంటారు. అంతకుముందున్న ఎస్.ఐ. బదిలీ కావడంతో, ఒక లేడీ ఎస్.ఐ. వచ్చింది. ఆవిడకు చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్ అనే పేరుంది.

ఆవిడ పేరు రుద్రమ. పేరుకు తగ్గట్టు రౌద్రంగా ఉండేది. ఆ క్వార్టర్‌లో ఆడవారికి ఏ కష్టం వచ్చినా ఆవిడ వాలిపోయేది. అయితే ఆవిడ కోపాన్ని విరివిగా వాడుతుంది. అసలు నవ్వదు. ఎన్ని కామెడీ పంచ్‌లు బాంబుల్లా పేలినా, తమ జోకులు బాకుల్లా దిగినా ఆమె నవ్వదు. అలా నవ్వకపోవడానికి ఒక బలమైన కారణం ఉంది. చిన్నప్పుడు అతిగా నవ్వేదట. ఊళ్ళో కుర్రాళ్ళంతా వెంటపడేవారు. ఆవిడ తండ్రిగారు 'నవ్వు పొదుపుగా వాడుకోవాలమ్మా' అంటూ కోప్పడ్డంతో, అప్పటి నుండి నవ్వడం మానేసింది. ఆ తర్వాత పోలీస్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం రావడంతో ఆమె ముఖం మరింత సీరియస్‌గా అయిపోయింది.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# ఆరున్నొకటో రాగం అను 'క్రైయింగ్ క్లబ్'

ఆమెను పెళ్ళి చేసుకునేందుకు ఏ అబ్బాయీ ముందుకు రావడం లేదు. అదే ప్రస్తుతం ఆమె తల్లిగారికి, తండ్రిగారికి బెంగ.
అంతకుముందు రుద్రమ స్థానంలో ఎస్.ఐ.గా అనుపమ ఉండేది. ఆవిడ ఛార్జ్ తీసుకున్న కొన్ని రోజుల తర్వాత ఓ ఆదివారం సాయంత్రం ఆ పోలీస్ క్వార్టర్ ఆడవాళ్ళు, సరదాగా ఆదివారం గడిపే కమ్యూనిటీ హాల్‌ని విజిట్ చేసింది.

పోలీస్ క్వార్టర్ మహిళలంతా నెలకోసారి ఆ కమ్యూనిటీ హాల్లో కిట్టీ పార్టీ చేసుకుంటారు. హౌసీలాంటి ఆటలాడతారు. ఆ హడావుడిలో మహిళలంతా ఉన్న సమయంలో అనుపమ ఆ సమూహంలోకి ప్రవేశించింది. ఆనందోత్సాహాలతో ఆడుకుంటున్న ఆ మహిళలతో "మీరు ఈ కాలంలో కూడా, పాత చింతకాయ పచ్చడి ఆటలే ఆడుతున్నారు. కిట్టీ పార్టీలు, తంబోలా ఆటల దగ్గరే ఉండిపోయారు. మీ ఆరోగ్యం కోసం యోగా, ప్రాణాయామం లాంటివి చేయాలి. అలాంటిదే నేను చెప్పబోయే కొత్త రకం యోగా" అంది అనుపమ.

వెంటనే ఆడవాళ్ళంతా అటెన్షన్‌లోకి వచ్చేశారు. కొందరు ఆడవాళ్లు లేచి, "అవునమ్మా... ఇక్కడున్న మా అందరికీ బి.పి.లు, నడుం నొప్పులు. మందులు వేసుకుంటే తగ్గుతున్నాయి. ఆ తరువాత మళ్ళీ మామూలే. మీరే ఆ యోగా ఏదో చెప్పి పుణ్యం కట్టుకోండి" అన్నారు. వెంటనే అనుపమ "ఏడిస్తే హ్యాపీ, ఏడవకపోతే బి.పి. ఇదే మన కొత్త యోగా" అంది.

ఆ మాటలకు అందరూ నోరెళ్ళబెట్టారు.

ఆమె మళ్ళీ చెప్పడం మొదలెట్టింది. పెద్దవాళ్ళ కంటే చిన్నపిల్లలే ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటారు. కారణం పిల్లలు... బాగా ఏడుస్తారు. భావోద్వేగాలు దాచుకోరు. బిడ్డ తల్లి గర్భం నుండి బయటపడగానే ఏడిస్తేనే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు. దీని ప్రకారం జపాన్‌లో 'క్రైయింగ్ క్లబ్' ఏర్పాటు చేశారు" అని ఆమె చెప్పగానే ఆ హాలులో అంతా నవ్వులు వినిపించాయి. "నవ్వకండి, నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వకపోవడం ఒక రోగం అనుకునే రోజులు పోయాయి. ఇప్పుడు ఈ 'క్రైయింగ్ క్లబ్బు'ల ద్వారా ఏడవడమే భోగం. ఏడిపించడం యోగం, ఏడవకపోతే రోగం.

మనలో ఉన్న దుఃఖం కన్నీళ్ళుగా బయటకొస్తేనే అసలైన ఆనందం. బాగా ఏడిస్తే, దేహంలోని విష పదార్థాలు బయటకొచ్చేస్తాయి. దాంతో మనసు, శరీరం తేలికయిపోతాయి. అందుకే టియర్స్‌కి, చీర్స్ చెబుతూ మన కమ్యూనిటీ హాల్లో 'క్రైయింగ్ క్లబ్' ప్రారంభిస్తున్నాను. ఏడుపు అనేది ఏడు విధాల మేలు. ఇప్పుడు లాఫింగ్ ఔట్ లౌడ్ కాదు. క్రైయింగ్ ఔట్ లౌడ్. ఎలాగూ మీరు నెలకోసారి సమావేశమవుతారు. ఆ సమయంలో తనివితీరా ఏడవండి. ఆరోగ్యవంతులు కండి. ఇంటిదగ్గరా ప్రాక్టీస్ చేసుకోండి. టేప్ తిప్పగానే వేగంగా నీరు వచ్చినట్టు కన్నీళ్ళు వరదలా రావడం ఎంతసేపు? నీటి సమస్య ఉన్నా, అనావృష్టి అయినా, పెల్లుబికి వచ్చేది కన్నీరే." అంది అనుపమ.

ఇదేదో బాగున్నట్టుంది అనుకున్నారు. పైగా ఏడవడం అనేది తమకు వెన్నతో పెట్టిన విద్య.

ఆవిధంగా అనుమప 'క్రైయింగ్ క్లబ్' కాన్సెప్ట్ చెప్పి బదిలీ అయిపోయింది.

అయితే ప్రస్తుతం కథలోకి వస్తే... ఇప్పటి ఎస్సై రుద్రమ డ్యూటీ నుండి తిరిగొస్తుంటే ఒక క్వార్టర్‌లోంచి ఒక ఇల్లాలి ఏడుపు చిన్నగా వినిపించింది. ఆమె ఆ ఇంట్లోకి నడిచింది. తాగివున్న భర్త మంచం మీద దొర్లుతున్నాడు. ఆ సమయంలో అతను డ్యూటీలో ఉండాలి. వెంటనే రుద్రమ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# ఆరున్నొకటో రాగం అను 'క్రైయింగ్ క్లబ్

రౌద్రరూపం దాల్చింది.

అంబులెన్స్‌ను పిలిచింది. ఆ తాగుబోతు పోలీస్‌ని ఆస్పత్రికి పంపించి రక్తపరీక్ష చేయించింది. డ్యూటీ సమయంలో త్రాగడం నేరం అంటూ సస్పెండ్ చేయించింది. ఆ క్వార్టర్‌లో పోలీసు భర్తల గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి. ఇలా ఇళ్ళల్లోంచి ఇల్లాళ్ళ ఏడుపులు వినిపించగానే భర్తల మీద చర్యలు తీసుకోవడం మొదలెట్టింది రుద్రమ.

★★★

తన క్వార్టర్‌కి భోజనానికి వచ్చిన రుద్రమకు ఒకరోజు పరాంకుశం ఇంట్లోంచి ఏడుపులు లీలగా విన్పించాయి. ఆమె లోపలికి వెళ్ళి చూసింది. సంగీతలక్ష్మి ఏడుస్తోంది. పిల్లలు బిక్కుబిక్కుమంటూ చూస్తున్నారు.

"ఏంటమ్మా ఎందుకు ఏడుస్తున్నావు?" అంది రుద్రమ సంగీతలక్ష్మి భుజంమీద చేయివేసి. ఆ మాటలకు సంగీతలక్ష్మి గుక్కపెట్టి మరీ ఏడ్చింది. ఏమీ మాట్లాడలేదు. అప్పుడే వచ్చిన పక్కింటావిడ పూసగుచ్చినట్టు జరిగిన విషయం చెప్పింది. రుద్రమ ఆశ్చర్యపోయింది. 'పరాంకుశం ఇంట్లో రామయ్య, వీధిలో కృష్ణయ్య'.

చెవిలో పువ్వు, చేతిలో ప్రసాదంతో కనిపించే పరాంకుశం భాగోతం పక్కింటావిడ రుద్రమ ముందు బయటపెట్టేసింది.

అతను గుళ్ళోకి వెళ్ళి పారాయణం చేయడం లేదు. తన పోలీస్ మిత్రులతో చతుర్ముఖ పారాయణం చేస్తున్నాడు. రోజూ గుళ్ళోకి వెళ్ళి, తీర్థం పుచ్చుకోవడం కాదు. పోలీస్ మిత్రుల ఇంట్లోనే బార్ నుండి తెప్పించుకున్న తీర్థం పుచ్చుకుంటున్నాడు. ఇలా చాలా నెలలుగా జరుగుతోంది. ఇంటికి లేటుగా రావడం, జీతం సరిగా ఇవ్వకపోవడం, ఊరినిండా అప్పులు. వీటివల్ల సంగీతలక్ష్మి భర్త నిజస్వరూపం అర్థమైపోయింది. అంతకుముందు రాత్రినుంచి రాని, భర్త కోసం ఆమె అలా ఇంట్లో ఏడుస్తూ కూర్చుంది అనుకుంది రుద్రమ.

ఆ మాటలకు రుద్రమ సంగీతలక్ష్మిని ఓదార్చింది. "కంగారుపడకు. నీ భర్తను దారిలో పెడతాను" అంది.

వెంటనే రుద్రమ పరాంకుశం గురించి ఎంక్వైరీ చేసింది. పరాంకుశం డ్యూటీకి గైరుహాజరు. ఒక రహస్య స్థావరంలో తన మిత్రులతో సురాపానం సేవిస్తూ, చతుర్ముఖ పారాయణంలో ఉన్నాడు.

అతని పోలీస్ మిత్రులే ఆమె చెవిలో ఈ వార్త వేశారు. వెంటనే రుద్రమ తన వాహనం తీసింది.

అలా పరాంకుశాన్ని రెడ్ హేండడ్‌గా పట్టుకుంది. అతన్ని దారిలో పెట్టింది. ఆ సమయంలో రుద్రమ ఆ పోలీసులు ఉన్న స్థావరానికి వెళ్ళేసరికి అందరి చేతుల్లోనూ పేక ముక్కలున్నాయి. అలాగే వారి పక్కనే మత్తెక్కించే ద్రవంతో నిండిన గ్లాసులు. వారు తనను చూడకుండా దూరం నుంచి వారిని గమనిస్తోంది రుద్రమ.

"పేకాట మంచిది కాదు. ఈరోజు డబ్బులు వస్తాయి, రేపు పోతాయి" అన్నాడు పరాంకుశం ముక్కలు కలుపుతూ.

"అర్థమైంది" అన్నాడు ఇంకో పోలీసు.
"ఏమర్థమైంది?" అన్నాడు పరాంకుశం.

"పేకాట రోజు విడిచి రోజు ఆడాలి!" అన్నాడు పరాంకుశం సహచరుడు.

వెంటనే రుద్రమ రంగంలోకి దిగింది. "మీ ఆటకట్టు... పేకప్" అంది.

ఒక వారం తర్వాత..
రాత్రిపూట డ్యూటీ నుంచి ఇంటికి

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# ఆరున్నొకటో రాగం అను 'క్రైయింగ్ క్లబ్

వస్తున్న రుద్రమకు పరాంకుశం ఇంట్లోంచి ఏడుపు వినిపించింది. గబగబా లోపలకు వెళ్ళింది.
"చెప్పమ్మా.. ఏం జరిగింది? మీ ఆయన ఇంకా మారలేదా?" అంది.
ఆ మాటలకు సంగీతలక్ష్మి "చూడండి.. నేనేం చేస్తున్నాను" అంది.

"ఏడుస్తున్నావు" అంది రుద్రమ.
"కాదు పాడుతున్నాను" అంటూ సంగీతలక్ష్మి తన ఎదురుగా ఉన్న హార్మోనియంను చూపించింది.
"లేదు నువ్వు ఏడుస్తున్నావు" రెట్టించింది రుద్రమ.

"లేదు మేడం.. మొన్న మీరు నేను ఏడుస్తున్నానని అపార్థం చేసుకున్నారు. ఏమైతేనేం.. మా ఆయన రోగం కుదిర్చారు. ఆరోజు నేను ఏడవలేదు. నాలో నేను పాడుకుంటున్నాను. నేను ఏడుస్తున్నానని అనుకున్నారు.

' రాగంతో రోగాలు కుదిర్చే ప్రయత్నంలో పాడుకుంటుంటే.. నా రాగం మీకు ఆరున్నొకటో రాగంలా అర్థమైంది. ఇంకో ముఖ్య విషయం మన క్వార్టర్స్‌లో ఆడవాళ్ళంతా తమ భర్తలు ఏడిపిస్తున్నారు అని కూడా మీరు అపార్థం చేసుకున్నారు.

. వాస్తవానికి వారు తమ భర్తలు పెట్టే బాధలకు అలవాటు పడిపోయి ఎడ్జస్ట్ అయిపోయారు. అయితే మీరు క్వార్టర్‌లో ఏడుస్తున్న మహిళల భర్తల మీద చర్యలు తీసుకున్నారు. అదీ మంచిదే అయింది. నిజంగా వాళ్ళు ఏడవడం లేదు.

ఇంతకుముందు ఎస్సై గారు ఏర్పరచిన 'క్రైయింగ్ క్లబ్' ద్వారా ఏడవడం ప్రాక్టీస్ చేస్తున్నారు. అది ఒక రకమైన యోగా." అంటూ ఆమె మళ్ళీ భోరుమని ఏడ్చింది.

ఆ మాటలకు రుద్రమ పకపకా నవ్వింది. ఆరున్నొకటో రాగం అంటే ఏడుపు.

రాగాల ద్వారా రోగం కుదురుద్దామని సంగీత శిక్షణ చేస్తున్న సంగీత లక్ష్మి, తన భర్త రోగం, తన రాగంతో కుదిర్చింది. ఆమె పాడిన రాగాన్ని తను ఆరున్నొకటో రాగంగా అపార్థం చేసుకుంది. అలాగే క్వార్టర్‌లో ఆడవాళ్ళు క్రైయింగ్ క్లబ్ కాన్సెప్ట్‌తో ఏడవడం ప్రాక్టీస్ చేస్తుంటే, తను ఇంకోలా అర్థం చేసుకుంది. ఆ విషయం పదేపదే గుర్తుచేసుకున్న రుద్రమలో, తను మర్చిపోయిన నవ్వు మళ్ళీ పువ్వులా వికసించింది.

అలా ఆమె నవ్వుతూ ఇంట్లోంచి బయటకు వచ్చింది.
అలా ఆరున్నొకటో రాగం ద్వారా రుద్రమ లోని సీరియస్ రోగం కూడా కుదిరిపోయింది. ఆమె తండ్రిగారి అభీష్టం నెరవేరింది. ఆమె పెళ్ళికి ముహూర్తం ఖరారైంది

★★★

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

కథ

గంగాధర్ వడ్లమన్నాటి

మధు దేవుడికి దణ్ణం పెట్టుకుని ,తరువాత ఆఫీసుకి వెళ్ళబోతూ, "లలితా" అంటూ పిలిచాడు. కానీ లలిత కాస్త పరధ్యానంగా ఉండటంతో పలక లేదు.

మధు,లలితలకి పెళ్లై నాలుగు నెలలు కావొస్తోంది.మధు తల్లితండ్రులు ఫ్లయిట్ యాక్సిడెంట్ లో పోయారు.తరువాత మేనమామ శేఖరం అన్నీ అయి మధుకి పెళ్లి చేశాడు.ఇదివరకు బెంగళూరు లో ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేసేవాడు.కానీ ఇపుడు అదే కంపెనీ బ్రాంచి విశాఖపట్నంలో కూడా ఉండటంతో పెళ్లయ్యాక ఇక్కడికి వచ్చేశాడు.లలిత డిగ్రీ చదివింది..కానీ పాస్ అవ్వలేదు.

లలిత వాళ్ళ నాన్నగారు రాజమండ్రి లో ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్ గా పనిచేస్తున్నారు.తల్లి ఇంటిపట్టూనే ఉండి చుట్టుపక్కల పిల్లలకి ట్యూషన్స్ చెబుతుంది. వీలున్నప్పుడు వచ్చి వెళుతుంటారు వాళ్ళు.ఇక్కడ వాళ్ళకి పెద్ద దిక్కు,మధు వాళ్ళ మావయ్య శేఖరమే. అయితే ఈ గడిచిన నాలుగు నెలలుగా లలితని ఒక అసంతృప్తి బాగా పట్టి పీడిస్తోంది. అయితే దాని గురించి తల్లికి చెప్పి సలహా అడగ్గా ఆమె పెద్దగా దానిపై ఆశక్తి చూపలేదు.తండ్రీ కూడా ఇలాంటి చిన్న చిన్న విషాయాలని బూతద్దంలో చూసి కాపురం నాశనం చేసుకోవద్దనీ .ఓపిక పడితే అన్నీ వాటంతట అవే సర్దుకుంటాయని నచ్చ చెప్పారు. అప్పటికి ఆమె సరే అనేసినా, ఆ అసంతృప్తి మాత్రం ఆమెకి పెద్ద పెనుభూతంలా అనిపిస్తోంది.

మధుకి చూచాయిగా రెండు మూడు సార్లు చెప్పినా, మధు కూడా దానిని చిన్న విషయంగానే పరిగణించి సర్దిచెప్పేసాడు. ఇప్పుడు కూడా ఆ విషయమే ఆలోచిస్తూ కిటికీలోంచి మౌనంగా చూస్తోంది. మధు తన లాప్ టాప్, టేబల్ పై పెట్టిన లంచ్ బాక్స్ నీ తీసుకుని మరోసారి "లలితా" అంటూ ఈ సారి కాస్త బిగ్గరగా పిలిచాడు .దాంతో లలిత ఉలిక్కి పడి, వెంటనే తేరుకుని "వస్తున్నా"" అని పరుగున హాల్లోకి వచ్చింది. "ఏవిటి లలితా అలా వెదురు కర్రలా నిల్చున్నావ్. రోజూ కొత్తేనా?ఎదుర్రా మరి" అన్నాడు ముందుకి నడవబోతూ. లలిత అక్కడి నుండి ఒక్క అడుగు కూడా ముందుకి వేయలేదు. తల వంచుకుని బొమ్మలా నిలబడింది. మధు ఆమె వంక కాస్త దీర్ఘంగా చూస్తూ ఉండిపోయాడు .కారణం, ఇవాళ ఆమె ఇలా ప్రవర్తించడం మధుకి కొంత కొత్తగా అనిపించింది. రోజూ గుమ్మం వైపు వెళ్తుండడమే ఆలస్యం అన్నట్టు బయటకు పరుగు తీసి స్కూటర్ ముందు నుంచుని మరీ చేయి ఊపుతూ ఎదురొచ్చేది.

కానీ ఈ రోజు ఇలా పిలిచినా ,తన కోసం ఆగినా కూడా కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదేవిటి అనే సందేహం వచ్చింది మధుకి. ఇక ఆఫీస్ కి టైమ్ అయిపోతుండడంతో , "సరే" అని ముందుకి కదిలే0తలో, " "ఏవండీ"" అంటూ పిలిచింది లలిత.

అక్కడే ఆగి, ఏవిటి అన్నట్టు చూశాడామెవంక. ఆమె తటపటాయిస్తూ, "అదీ మరీ, నేను ఇక్కడినుండే, అంటే, మన గేటు లోపలి నుండే మీకు ఎదురు వస్తాను.బయటికి రాను" చెప్పిందామె దించిన తల ఎత్తకుండానే .

ఆ మాటలు వింటూనే ,మధు

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

ఓ క్షణం తెల్ల మొహం వేసి, కర్టెన్ తీసి ఓసారి తలకాయ బయటపెట్టి, కళ్ళు పత్తికాయలంత చేసి, అటూ ఇటూ చూసి, "ఎందుకు ఇలా ఇంటి గేటు లోపలి నుండే ఎదురు వస్తానంటోంది!" అని మనసులోనే అనుకుని, "అదేవిటి లలితా ఈరోజు కొత్తగా. వీధిలో నీకు నచ్చని వారు కానీ, లేక నీకు పడని వారు కానీ ఎవరైనా నించున్నారా". అడిగాడు "అబ్బే, అదేం లేదండీ. కానీ ఈ రోజు నుండి నేను, ఇక్కడి నుండే ఎదురు వచ్చేస్తాను.బయటికి రాలేనండీ". చెప్పింది.

"అదేవిటీ.ఈరోజు నుండే? సరేలే నిన్ను బలవంతం చేయనులే. నీకు బయటికి వచ్చి నాకు ఎదురు రావడం ఇబ్బందిగా అనిపిస్తే నీకు నచ్చినట్టు చేయి పర్వాలేదు" చెప్పాడు

"అయ్యో భలే వారే.మీరు నన్ను అపార్థం చేసుకున్నారు.నేను మీకు ఎదురు రానని చెప్పలేదండీ. బయటికి వచ్చి ఎదురురాలేను అంటున్నా. పోనీ గేటు బయట నిల్చుంటాను.మీరు బయటకు నడిచేయండి .నేను ఎదురు వచ్చేసినట్టు అయిపోతుంది.

ఐడియా బావుందా" అడిగిందామె చిన్నగా ఓ నవ్వు నవ్వుతూ.

"ఐడియా విషయం ఏమో కానీ, నాకు ఆఫీస్కి టైమ్ అయిపోతోంది. నువు ఎదురు ఎక్కడినుండి వచ్చినా పర్వాలేదు.అయితే బయటికి ఎందుకు రానని అంటున్నావో మాత్రం చెప్పు.ఎందుకంటే నేను ఆఫీస్ కి వెళ్ళిపోయినా ఈ విషయం పై ఆలోచించే అవకాశం లేకపోలేదు.కనుక నువ్ ఏం అనుకోకపోతే,ఇక్కడి నుండి ,గేట్ లోపలి నుండీ అని బేరమాడటం ఎందుకు?బయటికి వస్తే ఏంటంట" అడిగాడు.

"అసలు బయటికి రావడానికి కూడా నాకేం అభ్యంతరం లేదు సుమీ.కాకపోతే మీ స్కూటర్ కి ఎదురు రావడం ఇష్టం లేక ఇలా లోపలినుంచే వస్తా అంటున్నాను"చెప్పిందామె నేల చూపులు చూస్తూ.

"ఎదురు రా అన్నందుకు, నాకు ఇంత నస పెట్టి ఇన్ని రకాలుగా నాలో అసహనాన్ని పెంచుతావని ఊహించలేదు.అయినా స్కూటర్ కి ఎదురు రావడం ఎందుకు ఇష్టం లేదో సూటిగా చెప్పు.అసహనంతో ఊగిపోయాడు.

"ఎందుకంటే, నిన్న ఇలా ఎదురు వచ్చి అలా వెళ్ళి పోదామనుకుని వచ్చాను.కానీ చాలా సేపు పట్టేసింది.అంతకు ముందు పొయ్యి మీద పెట్టిన పాలు, స్టౌ పాలయ్యాయి. కారణం, మీ స్కూటర్ ఆలస్యంగా స్టార్ట్ అవ్వడమే. మీరు అది తిప్పి ఇది నొక్కి,స్కూటర్ ని అటు వంచి,ఇటు వంచి ఎన్ని సార్లు కొట్టినా కుక్కిన పేనులా ఉంది కానీ కిక్కురు మంటూ స్టార్ట్ అవ్వలేదు .టుర్ర్ టుర్ర్ మని ఒకటి రెండు సార్లు స్టార్ట్ అయినట్టు అయినా మళ్ళీ వెంటనే టుపుక్,టుపుక్ అంటూ ఆగిపోయేది. మీరు ఎగిరెగిరి కిక్కు కొట్టడం, అది టుర్ర్ అని స్టార్ట్ అయి టుపుక్ అని ఆగిపోవడం. ఈ శబ్దాలు విని మన ఇరుగు పొరుగు బయటికి వచ్చి మన వంక జాలిగా చూడటం.కొందరు నవ్వుకుని లోపలికి వెళ్లిపోవడం నేను గమనించానండీ. అదైనా పర్వాలేదు, నిన్న సాయంత్రం మన వీధిలోని షర్మిష్ఠగారు నన్ను వాళ్ళ అమ్మాయికి పరిచయం చేస్తూ, ఈవిడ లలితా ఆంటీ అని ఆమె వాళ్ళమ్మాయికి చెబుతుండగానే, ఆ పిల్ల, తెలుసు డొక్కు స్కూటర్ అంకుల్ వైఫ్ కదా అంది.నాకు ఒళ్ళు మండిపోయిందంటే నమ్మండి.ఆ అమ్మాయి అన్న మాటలకి షర్మిష్ఠ గారు తప్పు అలా అనకూడదు అని చెప్పకుండా,నా వైపుకి తిరిగి ,ఇంకా ఆ పాత కాలం స్కూటర్ ఏంటి లలితా. మధు గారిని కొత్త బైక్ కొనుక్కోమను.అంటూ ఉచిత సలహా ఇచ్చింది.నేను ఇక ఆవిడతో మాట్లాడలేక ,పనుందక్కా అని గబ గబా మనింట్లోకి వచ్చేసాను.మళ్ళీ ఈ రోజు నేను ఎదురు రావడానికి బయటికి వచ్చాక మీ స్కూటర్ స్టార్ట్ అవ్వలేదనుకోండి.మళ్ళీ నిన్న సీన్ రిపీట్ అవుతుందేమోనని నా భయం" చెప్పిందామె.

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# డొక్కు స్కూటర్

ఆ మాటలకి మధు ఓ క్షణం మౌనంగా ఉండిపోయి, "ఈ రోజు తను బయటికి వచ్చాక నిజంగానే స్కూటర్ స్టార్ట్ అవ్వకపోతే, నన్ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతుందేమో!. అబ్బే ఎప్పుడూ అలా ఎందుకు జరుగుతుంది". అని తనకి తానే లోలోన కాస్త ధైర్యం చెప్పుకుని "భలే దానివే లలితా ,నిన్న ఒక్క రోజు ఏదో అలా అయిందని, ఈరోజు కూడా అలా అవుతుందా ఏవిటి" అని గుమ్మం బయట ఉన్న తన నల్ల స్కూటర్ వంక ఓ సారి చూసి, రెండు గుటకలు మింగి,కాస్త సర్దుకుని "అబ్బే అలా ఎందుకు అవుతుంది.ఏదో నిన్న ఒక్కరోజు అలా అయింది. ఈరోజు చూడు ఒక్క కిక్కు కొట్టగానే, కుక్క పిల్లలా పరిగెడుతుంది. ఇదంతా నీ భయం మాత్రమే.అయినా ఇరుగు పొరుగు అన్నాక నానా రకాలుగా ఉంటారు. వారితో జాగ్రత్తగా ఉండాలి.అన్నీ పట్టించుకుంటే మనకి మనశ్శాంతి లేకుండా పోదూ.కనుక నువ్వు అవేమీ మనసులో పెట్టుకుని నలిగి పోకు.సరేనా! ఇక హాయిగా ,ధైర్యంగా బయటికి వెళ్ళి నా స్కూటర్ కి ఎదురు రా" చెప్పాడు చిన్నగా ఆమె బుజ0 పై తడుతూ.

ఆ మాటలతో లలితలో కొంత ధైర్యం తొంగి చూసింది.ఆమె ముఖంలో చిన్న నవ్వు మెరిసింది. దాంతో లలిత "సరే" అని చిన్నగా నవ్వుతూ వెళ్ళి గేటు తీసి స్కూటర్ ముందు నిలబడింది. మధు స్కూటర్ వంకా.లలిత వంకా మార్చి మార్చి చూస్తూ స్కూటర్ స్టాండ్ తీసి ఎక్కి కూర్చుని ఓ నవ్వు నవ్వాడు.తరువాత ఓ కిక్కు కొట్టాడు.స్టార్ట్ అవ్వలేదు.చటుక్కున లలిత ముఖంలోనవ్వు పోయింది. "అబ్బే ఇప్పుడు చూడు" అంటూ ఓ గుటక మింగి మరో సారి కొట్టాడు.డుగు,డుగుమంటూ స్టార్ట్ అయ్యింది.లలిత ముఖంలో మళ్ళీ నవ్వు తొంగి చూసింది.

మధు కూడా చూశావా అన్నట్టు గర్వంగా ఓ సైగ చేశాడు. లలిత సంతోషంగా టాటా చెబుతూ ఎదురు వచ్చింది.రై మంటూ ఆఫీస్ కి వెళ్లిపోయాడు మధు.స్కూటర్ ఇలా వెళ్ళి వెళ్ళగానే ఏదో దోమల మందు కొట్టినట్టు పెద్ద పొగ. ఆ పొగలోంచి బొక్కుమ్,బొక్కుమ్ అని దగ్గు వినబడుతోందే కానీ మనిషి కనబడ్డం లేదు.కొద్ది క్షణాల తరువాత, ఓ ఆకారం కనబడింది.ఆ ఆకారాన్ని దీర్ఘంగా చూసిన లలిత, కొంత పొగ తగ్గాక, అతన్ని చూస్తూ "అరె శేఖరం బాబాయ్ నువ్వా. పొగలో సరిగా నువ్వు కనబడక పోల్చుకోలేకపోయాను" చెప్పింది. ఆ మాటలకి అతను కాస్త అసహనంగా "నీకు ఆ పొగలో నేను మాత్రమే కనిపించలేదు.నాకు ఏవీ కనిపించలేదు" చెప్పాడాయన మూతికి,ముక్కుకి అడ్డుపెట్టుకున్న కర్చీఫ్ అడ్డు తీస్తూ.

"రా బాబాయ్ .కొంచెం ముందుగా వచ్చుంటే మీ మేనల్లుడిని కూడా పలకిరించేవారు.ఇంకా నేనే మీకు ఫోన్ చేద్దామనుకున్నాను.మీరే వచ్చారు.పిన్ని మొన్న ఇచ్చిన ఆవకై పచ్చడి అయిపోయింది.ముద్ద పప్పు చారు చేసిన ప్రతి సారి బూడిద గుమ్మడికాయ్ వడియాల మీదకీ ,ఆవకాయ పచ్చడి మీదకి ప్రాణం పోతోందంటే నమ్ము.అందుకే మీకు చెప్పి పిన్నితో నాలుగు వడియాలు ,కొంత ఆవకై పచ్చడి తెచ్చిపెట్టమందామని. మీరేమో ఇలా ఉరుము లేని మెరుపులా హఠాత్తుగా వచ్చేశారు .ఒకే ఊళ్ళో ఉంటున్నా ఇలా అప్పుడప్పుడూ మాత్రమే వస్తూ ఉంటావ్.వచ్చేప్పుడు పిన్నిని కూడా తీసుకురా అంటే వినవు."

ఆయన లలిత వెనుకే ఇంట్లోకి నడిచి హాల్లో దీవానీ కాట్లో కూర్చుని , "భలే దానివేనమ్మా, నాకూ ఓ కూతురు లేదూ .తానొటీ నువ్వొటీనా .నువ్వూ నా కూతిరివే.నన్ను ఇలా అడిగే బదులు ఏ సెలవు రోజో, ఆదివారమో మా ఇంటికి బోజనానికి వచ్చి ,తరువాత ఏం కావాలో అది అడిగి ,కుదిరితే ఓ నాలుగు రోజులు మా కొంపలోనే ఉండి మీ పిన్నితో కావాల్సినవి చేయించుకు తీసుకు వెళ్ళ వచ్చు కదా.నీకు తెలుసు కదా, మేము కూడా పోయిన నెలలో అమ్మాయి పెళ్లి చేసేశాక, ఇంట్లో మేమిద్దరమే ఒకరి ముఖాలు ఒకరం చూసుకుని గడుపుతున్నాం. మధుకి కూడా చాలా సార్లు

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

చెప్పాను, ఓ సారి నిన్ను తీసుకుని మా ఇంటికి రారా నాయనా అని .కానీ ఏదో వంక చెబుతాడే కానీ మాట నిలబెట్టుకోడు".అని ఓ క్షణం ఆగి "కొంచెం మంచి నీళ్ళు ఇవ్వమ్మా.గొంతు మాటి మాటికి ఎండిపోతోంది.ఎండలు మండిపోతుంటే ఏమౌతుంది మరి" చెప్పాడు వెనక్కి జారబడుతూ. "భలే వాడివే బాబాయ్.నువ్వు ఇంత ఇదిగా చెప్పాలా.కాకపోతే ఆయన కదిలితేనా .నేను మొన్న గంట పోరితే మా వీధి చివరి ఎంపోరియం కి తీసుకు వెళ్లారు. ఇక మీ ఇంటికి అంటే ఏదో వంక చెప్పి దాటేస్తున్నారు.ఈ ఆదివారం ఎలా అయినా ఆ వడియాలు, ఆవకై కోసమైనా మీ ఇంటికి తీసుకువెళ్ళమని చెప్పాలి బాబాయ్" చెప్పి,లోనికి వెళ్ళి నిమ్మకాయ్ నీళ్ళు తెచ్చి ఇచ్చింది ,

"హమ్మయా ,ఈ నిమ్మకాయ నీరు తాగక ప్రాణం కుదుట పడింది".అని ఓ క్షణం లలిత వంక కాస్త ధీర్గంగా చూస్తూ "ఏవిటమ్మా,నేను వచ్చినప్పటినుండీ గమనిస్తూనే ఉన్నాను.కొత్తల్లో ఉన్నట్టు కనబడ్డం లేదు.ఎందుకో కొంత డీలాగా కనిపిస్తున్నావ్. పోయిన సారి వచ్చినప్పుడే అడుగుదామనుకుంటూనే ఆగిపోయాను.ఏమోలే ఎటు పోయి ఎటుస్తుందో అని.కానీ ఈ మారు కూడా నీ ముఖంలో ఏదో తెలియని కొంత ఇబ్బంది కనిపిస్తోందమ్మాయి.అబ్బాయికీ నీకూ ఏమైనా స్పర్ధలున్నాయా" అడిగాడాయన.

"అబ్బే అదేం లేదు బాబాయ్. కొంచెం ఉదయం నుండి పని.అదే ఆయనికి లంచ్ బాక్స్ పెట్టాలి కదా అందుకని ఉదయాన్నే లేవడం.ఆ తరువాత పూజ పునస్కారం చేసుకుని వంట గట్రా ముగించేసరికి ఇదిగో ఇలా తోటకూర కాడలా వేలబడిపోవాల్సి వస్తోంది మరి" చెప్పిందామె దాటవేసే ప్రయత్నం చేస్తూ.

"అలా దాటవేయక, విషయం చెప్పమ్మా.వీలుంటే నాకు తోచిన సలహా చెబుతాను.నీకు నచ్చితే తీసుకో.లేదంటే లేదు" చెప్పాడాయన చిన్న నవ్వుతో. "మరి మా అమ్మతో చెప్పేది అయితేనో" అడిగింది లలిత "అప్పుడు నేను వెళ్ళి చీర కట్టుకు వస్తాను మరి".అని అనగానే పక పకా నవ్వేసింది లలిత. ఆ నవ్వు చూసిన శేఖరం గారు,"ఆ...అదీ మరి,అలా ఉండాలి. ఇప్పుడు చెప్పు ఏవిటి సమస్య" అడిగాడాయన తల మీద చేయి వేసి.

" నా ఈ సమస్య చాలా చిత్రమైనది బాబాయ్.నాకు అత్తమామలు ఎలాగూ లేరు.మీరే మధుకి అన్నీ అయి మేనమామగా పెళ్లి చేశారు. మీకు చెప్పక ఎవరికి చెబుతాను. అయితే ఒక షరతు, ఈ సమస్య విని మీరు నవ్వ కూడదు మరి" చెప్పిందామె.

"సరేనమ్మా అలాగే, నవ్వనులే". అన్నాడాయన.

"ఏం లేదు బాబాయ్.పెళ్ళికి ముందు నుండీ నాకు బైక్ లంటే మహా ఇష్టం.నాన్నని ఓ సారి బైక్ కొనమని గొడవ చేశాను కూడా. కానీ నాన్న ఆడపిల్లలు బైక్ నడిపితే చూడ్డానికి బాగోదూ, అంతగా కావాలంటే పెళ్లయ్యాక మీ ఆయన బైక్ మీద నీ ఇష్టం వచ్చినట్టు ఊరేగు అనేవారు.నేనూ అదే ఫిక్స్ అయిపోయాను.మా పెళ్ళిచూపుల్లో మా ఇద్దరినీ మాట్లాడుకోమన్నపుడు కూడా, నేను ఆయన్ని అడిగిన మొదటి ప్రశ్న మీకు బైక్ నడపడం వచ్చా అని.ఆయన వచ్చన్నారు, అంతే సరే అనేసాను.తీరా పెళ్లి, గిళ్ళీ అయిపోయాక, ఇంటికి వచ్చి చూస్తే ఇక్కడ బైక్ కి బదులు పాత మోడల్ స్కూటర్ ఒకటి ఉంది.నేను షాక్ అయ్యాను. మా నాన్నని పిలిచి చూడు నాన్నా ,అబ్బాయికి బైక్ ఉండే ఉంటుంది అన్నావ్.కానీ స్కూటర్ మాత్రమే ఉంది. అది కూడా గజ్జి కుక్కలా ఉందని చెప్పాను.అప్పుడు నాన్న నవ్వేసి అత్తవారు పెడతారని కొనుక్కుని ఉండడు .అంటూ సర్ది చెప్పేశారు. ఆ తర్వాత నుండి చూడాలి నా పాట్లు.ఆ స్కూటర్ మీద ఆయనతో ఎక్కడికన్నా

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

వెళ్లాం అంటే బిక్కు,బిక్కుమంటూ వెళ్లాల్సి వస్తోంది. ముందు స్టార్ట్ చేస్తారు ,సరే స్టార్ట్ అయింది కదా అని ఎక్కి కూర్చుంటే గేర్ వేయగానే ఆగిపోయేది.ఆగిపోయింది కదాని దిగిపోతే మళ్ళీ స్టార్ట్ చేసేవారు.

మళ్ళీ ఎక్కాక గేర్ వేయగానే మళ్ళీ ఆగిపోతుండేది. ఓ సారి ఇలానే నా ఫ్రెండ్ ఇంటికి వెళ్ళాం ,వాళ్ళు మమ్మల్ని సాగనంపాలని బయటికొచ్చి నిలబడ్డారు.కానీ ఈయన స్కూటర్ స్టార్ట్ చేయడం ,నేనూ ఎక్కి కూర్చోవడం.వాళ్ళు జాగ్రత్తగా వెళ్ళిరండి .అప్పుడప్పుడూ వస్తూండండి అని జాగ్రత్తలు చెప్పడ0 ,ఆ తర్వాత మా స్కూటర్ ఆగిపోవడం.ఇలాగే మూడు సార్లు జరిగింది.అసలే నా స్నేహితురాలి మావగారికి మోకాళ్ళ నొప్పులుట. ఆ పది నిమిషాలు నిలబడ్డందుకే, మేం వచ్చేసాక కాళ్ళ నొప్పులతో కుయ్యో మొర్రో అన్నాడట .నా స్నేహితురాలు నవ్వలేక నవ్వలేక చెప్పింది. నాకు సిగ్గుతో ప్రాణం పోయింది. ఏవండీ బయటికి వెళ్దాం అంటే చాలు, ఆ డొక్కు స్కూటర్ మీదే తీసుకు వెళతారు,అదేమో పెద్ద శబ్దంతో స్టార్ట్ అవ్వడం.ఆ తర్వాత అది ఎక్కడ ఆగిపోతుందో అని దాన్ని ఓ రేజ్ చేయడం.

దాంతో ఆ సైలెన్సర్లోంచి బోలెడు పొగ రావడం.కొత్తల్లో ఓ ఆవిడ దోవలమందబ్బె ఇటు రా ఈ ఇంటి దగ్గర కూడా కొట్టు అని అరిచి, ఆ తర్వాత విషయం గ్రహించి నిశ్శబ్దంగా లోనికి పోయింది.ఇక ఈ శబ్దం వినీ , మా స్కూటర్ చూసి ఇరుగు పొరుగు కొందరు నవ్వుతున్నారు కూడానూ.ఈ కాలంలో అందరూ విమానల్తో పోటీ పడే కొత్త, కొత్త స్పోర్ట్స్ బైకుల మీద బార్యల్ని కూర్చొబెట్టుకుని జామ్ జామ్ అని తిప్పుతుంటే, ఈయన మాత్రం ఇంకా ఈ డొక్కు బండితో పాత కాలంలోనే ఉండిపోయారు. మొన్న ఓ సారి సెకండ్ షో సినిమాకి వెళ్ళి వస్తుంటే రెండు సార్లు దార్లో ఆగిపోయింది. ఆ అర్ధ రాత్రి ఎవడైనా వచ్చి, నా మెడలో గొలుసు లాక్కు పోతాడేమో అని భయపడి చచ్చాను. పోనీ అది పక్కన పెడితే, ఆ స్కూటర్ కోసం నెల జీతంలో చాలా డబ్బులు దాని రిపైర్లకే తగలబెడుతున్నారు .పైగా ఎక్కడికైనా వెళ్తే ఏదో ఎద్దు బండి మీద వెళ్ళినట్టు నెమ్మదిగా వెళుతోంది.కొంచెం దూరం కూడా ఎంతో దూరంలా అనిపించి విసుగొచ్చేస్తోందంటే నమ్ము.ఆయనికి ఈ విషయం పదే పదే అదే పనిగా చెవిలో ఇల్లు కట్టుకుని మరీ పోరినా, ఆయనలో ఏ మాత్రం చలనం లేదు. అందుకే, మనసులో ఆ విషయమే ఉండిపోయి ఇలా తయారవుతున్నాను.ఆయనతో బయటకు వెళ్లాలని ఆశ .వెళితే ఈ డొక్కు స్కూటర్ ని భరించాలనే విసుగు.అందుకే ఆయన ఈ మధ్య బయటికి వెళ్దామా అని అడిగితే, దగ్గర ప్రదేశాలకి వెళదాం అంటున్నాను.అప్పుడు స్కూటర్తో పని లేకుండా ఇద్దరం చక్కగా నడిచి వెళ్ళి వచ్చేస్తున్నాం.లేదా బాగా దూరంగా ఉండే వాటికి వెళ్దాం అంటాను అప్పుడూ స్కూటర్ తో పని లేకుండా ఏ బస్సు మీదో వెళ్ళి వచ్చేస్తున్నాం బాబాయ్. ఆయన, మీరు చెబితే వింటారని నా నమ్మకం.ఆయనికి మావయ్యగా ఓ సారి చెప్పి చూడండి. వింటారేమో" అడిగింది లలిత

ఆ మాటలకి కాస్త తెల్ల మొహం వేస్తూ , ఓ గుటక మింగి తల గోక్కుని , "ఇదేవిటీ! పిల్లీ, పిల్లీ పోట్లాడుకుని మధ్యలో ఉన్న మల్లేశ్వరాన్ని పట్టుకుని కరిచినట్టు, నన్ను వాడికి నశ్చ చెప్పమంటుందేవిటీ ఖర్మ కాకపోతే. అసలే వాడు ఒక రకం.నేను ఎన్ని చెబితే మాత్రం వాడు వింటాడా, పెడతాడ. ఒక సారి ఆ స్కూటర్ ని వాడికి చెప్పా పెట్టకుండా నా స్నేహితుడు ఒకడికి ఇచ్చానని తెలిసి నన్ను అమ్మనా బూతులూ తిట్టాడు. ఇక ఆ స్కూటర్ అమ్మమన్నానంటే అమ్మో ఊహించుకోవడానికే భయంగా ఉంది.అయినా లలితకి ఏదోటి నశ్చజెప్పి ఈ గండం నుండి బయటపడాలి" అని మనసులో అనుకుని "చూడమ్మా లలితా ,వాడికి ఎవరు వచ్చి ఆ స్కూటర్ విషయవై ఏం చెప్పినా వినడమ్మా. ఎందుకంటే , నేనే ఆ స్కూటర్ని ఓ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

సారి అర్జెంట్ పని కోసం అడిగితేనే ఇవ్వలేదు.కావాలంటే కార్లో వెళ్ళు ,ఆ టాక్సీ ఖర్చు నేను ఇస్తాను అన్నాడు.అలా అని వాడిని తప్పు పట్టలేం. ఎందుకంటే అది వాడికి సంబంధించినంత వరకూ ఓ స్కూటర్ మాత్రమే కాదు. అది వాడి ఫ్రెండ్, వాడు చిన్నప్పటినుండీ ఆడుకున్న బొమ్మలలో అది కూడా ఒకటి. ఎందుకంటే, మా అక్క, అదేనమ్మా వాళ్ళమ్మ, వాడి చిన్నప్పుడు ,ఆ స్కూటర్ మీదే వాడ్ని కూర్చో బెట్టి అన్నం కలిపి తినిపించేది.వాళ్ళ నాన్న కూడా వీడిని అదే స్కూటర్ పై స్కూల్కి తీసుకెళ్లి దింపేవాడు.

రాను రాను అన్నం తినాలంటే ఆ స్కూటర్ మీదే తింటాననేవాడు. దాంతో ఒక్కో సారి వాడి బాధ పడలేక వాళ్ళ నాన్న, వాడు అన్నం తినే టైముకి స్కూటర్ వేసుకుని ఆఫీస్ నుండి వచ్చేవాడు. మళ్ళీ వాడు దానిపై కూర్చుని అన్నం తినేశాక మళ్ళీ ఆఫీస్ కి వెళ్ళేవాడు. అలానే రోజూ వాడ్ని ఆ స్కూటర్ పైనే స్కూల్లో దించి, తర్వాత ఆఫీసుకి వెళ్ళడం నాకు తెలుసు. వీడు కాస్త పెద్ద అయ్యి డిగ్రీ కి వచ్చాక, వీడే ఆ స్కూటర్ లో వాళ్ళ అమ్మని ఆసుపత్రికి తీసుకుని వెళ్ళడం, వాళ్ళ నాన్నని ఎక్కించుకుని ఆఫీసులో దించడం లాంటివి చేసేవాడు. రోజూ పొద్దున లేవగానే ఆ బండిని శుభ్రంగా తుడిచేవాడు.ఓ సారి అనుకోకుండా మా అక్కా బావా పోయాక ,ఆ స్కూటర్ కి మరింత దగ్గరై పోయాడు. చాలా రోజుల పాటు ఆ స్కూటపై కూర్చుని ఏవో ఆలోచించేవాడు. కొన్నాళ్ళ తరువాత ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో ఓ ఉద్యోగం వచ్చింది .ఆ ఉద్యోగంలో పడ్డాక వాడు కొంత మామూలు మనిషయ్యాడు. అలాగే వాడిని ఒంటరిగా వదిలేస్తే వాడు ఏమైపోతాడో అని, అన్నీ ఆలోచించి మీ సంభందం చూశాను.సరే అని పెద్దలంతా కలిసి వాడికి పెళ్లి చేశాం .ఒకింటి వాడు అయ్యాడు.అయితే ఆ స్కూటర్ పై ఉన్న ప్రేమ, పెళ్లైతే ఆటోమేటిక్ గా తగ్గిపోతుందని అనుకున్నాం. కానీ అలా జరగలేదని ఇప్పుడు నువ్వు చెప్పిన మాటలని బట్టి అర్థం అవుతోంది .అయితే వాడికి అది కేవలం ఓ స్కూటర్ మాత్రమే కాదమ్మా. అది ఓ జ్ఞాపకాల పుట్ట.అందుకే అలా".చెప్పాడాయన కళ్ళజోడు సరిచేసుంటూ.

"బాబాయ్, నువ్వే ఏదో బాధ్యత తీసుకునైనా, చెవి మెలేసైనా ఈ విషయంలో ఆయన్ని మారుస్తావనుకుంటే, ఇదేవిటీ నువ్ ఇలా గోడమీది పిల్లిలా మెత్తగా మాట్లాడి జారుకుంటున్నావ్. అలానే ఆ స్కూటర్ తో అనుభంధం మంచిదే బాబాయ్, కానీ స్కూటర్తో ఉన్న అనుబంధం ,ఆ జ్ఞాపకాలతో నా కాపురానికి రాహుకాలం తెచ్చిపెడుతున్నారు. పెళ్ళైన తరువాత చక్కగా భార్యని కొత్త బండి మీద అక్కడికీ ఇక్కడికీ తీసుకెళ్తారని ఎంతో మురిసిపోయాను.కానీ వాస్తవం ఇంత వెటకారంగా తయారైంది.పెళ్లయ్యాక ఇలా ఇనప డొక్కు మీద ఎక్కించి నన్ను ఇలా రాచి రంపాన పెడతారనుకోలేదు.ఆ బండిని చూసారా బాబాయ్ ఎలా ఉందో.రంగు వెలిసి పోయి, పొగ కక్కుతూ ,నడపడం మొదలు పెట్టగానే డబా,డాబా శబ్దం.అబ్బా ,ఆ స్కూటర్ మీద ఆయనతో బయటకెళ్ళాలంటే తల కొట్టేసినట్టు ఉంటోంది.అందరిదీ ఓ దారి ఉలిపిరి పిట్టది ఓ దారి అన్నట్టు,అందరిదీ ఓ సమస్య అయితే నాదో సమస్య. ఆయన నన్ను ఎప్పుడు అర్థం చేసుకుంటారో ఏమో".కళ్ళు తుడుచుకుంది లలిత.

"అదేవిటమ్మా ఇంత చిన్న విషయం కోసం కళ్ల నీళ్ళు పెట్టుకుంటున్నావ్. ఇపుడు నాకు నిజంగా నవ్వొస్తోంది. ఎందుకంటే ఇలాంటి విషయాలని పెద్దగా పట్టించుకొనవసరమే లేదు.అన్నిటికీ మించి నీకు మధు లాంటి మంచి భర్త దొరికాడు.అది మనసులో పెట్టుకో చాలు. అయితే శతకోటి దరిద్రాలకి అనంతకోటి ఉపాయాలు.కనుక దీనికి విరుగుడు ఏవిటనేది ఆలోచిద్దాం. అయితే దీనికి ఓ చిన్న పరిష్కారం తోస్తోంది నాకు.అదేవిటంటే, మధు మనసు నెమ్మదిగా మార్చాలి.అందుకని ,తనకి ఓ సర్ప్రైస్ పేరుతో మీ నాన్న గారిని నీకు నచ్చిన ఓ సరికొత్త

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

బైక్ కొని,దానిని మధుకి ఇమ్మను. అప్పుడు ఆ కొత్త బైక్ మోజులో మునిగి తేలుతాడు.ఈ డొక్కు స్కూటర్ పక్కన పెట్టేస్తాడు. ఎలా ఉంది నా ఐడియా" అడిగాడాయన . "అయ్యో బాబాయ్.నువ్వు నీకు తెలియకుండానే ఇంకా చిత్తూరు నాగయ్య గారి కాలంలో ఉండిపోయావు. ఈ ఆలోచన చేయడం ,ఆ ప్రయత్నం కాస్తా బెడిసికొట్టడం కూడా జరిగింది. నిశ్చితార్థం తరువాత, అల్లుడు గారూ, సారె కోసం అమ్మాయి తనకి కాపురానికి కావల్సిన సామాను లిస్టు రాసి ఇచ్చేసింది. .మీరు కూడా మీకు నచ్చిన మోటర్ సైకిల్ ఏవిటో చెబితే మీకు పెళ్లి నాటికి కొనిచ్చెస్తాను. నాకా ఒక్కగానొక్క కూతురు.ఇక అల్లుడైన,కొడుకైన నువ్వే. కనుక మోహమాట పడకుండా అడగండి అన్నారు నాన్న. దానికి ఆయన అటు తిరిగి రెస్పెక్ట్ కావాలి అని చెప్పారు. నాన్నకి అర్థం కాక అది కొత్త బైక్ పేరా అడిగాడయన". చెప్పింది లలిత

"అలాగా?ఏంటోనమ్మా ఈ కాలం పిల్లలు.ఒక్కక్కరూ ఒక్కో రకం .కొందరు మావగారి పై పడి తినేయాలని ఆశ.మరి కొందరేమో ప్రేమతో ఇచ్చినా అర్థం చేసుకోకుండా సెల్ఫ్ రెస్పెక్ట్ మట్టిగడ్డలు అని పెద్దల మనసు బాధపెట్టడం.అయితే అతి వృష్టి లేదంటే అనావృష్టి.ఇంతకీ ఆ తర్వాత ఏం అయింది. గౌరవం కావాలి అని బైక్ వద్దంటే వద్దనేసి ఉంటాడు .అంతేనా అమ్మాయ్" అడిగాడు శేఖరం.

ఆయన మాటలకి భారంగా ఓ నిట్టూర్పు విడిచి, "నువ్వన్నట్టు ఆయనికి ఇస్తా అన్న ఆ ఒక్క బైక్ కాదన్నా పర్వాలేదు బాబాయ్. కానీ నా పరిస్థితి, ఉన్నదీ పోయిందీ,ఉంచుకున్నదీ పోయింది అన్న సామెత చందాన తయారైంది. ఆయనకి కట్నం అంటే నచ్చదట. తీసుకునే వారు తీసుకుంటున్నారు కదా మీరూ తీసుకుంటే ఏవిటి తప్పు అని అడగడమే పాపమైంది. కట్నం తీసుకుంటే ,అల్లుడిని ఒకరిపై ఆధారిపడే తత్వం గల వాడిగానో లేక ఊరికే వచ్చే డబ్బుకి ఆశపడే వాడి గానో ,లేదా డబ్బు మనిషనో అనుకునే అవకాశం ఉందట.అలానే కట్నం తీసుకుంటె రేపొద్దున్న భార్యా,భర్తలకి మాటల్లో పోట్లాట వచ్చినప్పుడు,మా పుట్టింటి వారు ఇది పెట్టారు,అది పెట్టారు .మా నాన్న అమాయకుడు కనుకే మీ మొహాన అంత కట్నం కుమ్మరించాడు .అసలు మీ కన్నా ముందు ముమ్మడివరంలో గుమ్మడికాయల వ్యాపారి గుండుబాబు నన్ను పైసా కట్నం లేకుండా చేసుకుంటానని మా నాన్న ప్రాణం తీశాడు.కానీ సాఫ్ట్వేర్ అల్లుడు కావాలని మీకు ఇచ్చి నా గొంతుకోసారు అని దెప్పిపొడిచే అవకాశం ఉందట.పైగా ఈ ఇచ్చిన కట్నం గురించి ఊరూ వాడా,చుట్టాలకీ బంధువులకీ అడక్కపోయినా గొప్పగా చెప్పి ఆయన పరువు తీసే అవకాశం ఉందట. కనుక ఒక్క సారి కక్కుర్తికి పోయి కట్నం తీసుకుంటె జీవితాంతం కక్కలేక మింగలేక భార్య ముందు ఇబ్బంది పడాల్సి వస్తుందట .అందుకే ఆయన నయా పైసా కట్నం కూడా తీసుకోనని చెప్పేశారు. అది మాత్రమే కాక, నాకు ఇచ్చే సారి కూడా వద్దని, కట్టుడు చీరతో రమ్మన్నారు.దాంతో పెళ్ళైన కొత్తలో కట్టుకోవడానికి బట్టలు లేక కొంత కాలం ఆయన చొక్కాలు, ఫాంటులు, వేసుకుని కాలక్షేపం చేసేదాన్ని.తర్వాత్తర్వాత కొన్ని కట్టుడు చీరలు, పెట్టుడు నగలు కొన్నారు.మరీ చాదస్తం జాస్తి మనిషి బాబాయ్".చెప్పిందామె.

అప్పుడే వచ్చి ,లలిత చెప్పిన మాటలు విన్న పక్కింటి లక్ష్మమ్మ గారు, "నేను ఇందాకే గుమ్మం వరకూ వచ్చాను అయితే, నా చేతి ఉంగరం వదులుగా ఉందేమో గబుక్కున కింద ,మీ గుమ్మం మెట్ల మీద పడిపోయింది. నిన్ను పిలద్దామనుకుంటూనే ఆగిపోయాను.మీ బాబాయ్ గారితో నీ కష్టం చెప్పుకుంటున్నావ్. నిన్నెందుకు ఆటంక పరచాలి అనుకున్నాను.అలా అని నేనూ వంగి తీసుకోలేక మెట్ల మీద కూర్చుని ఉంగరం చేతిలోకి తీసుకున్నాను. అయితే ఈ మోకాలి నొప్పులతో వెంటనే పైకి లేవలేకపోయాను.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

దాంతో నీ బాధ అంతా విన్నాను.ఇదిగో ఇప్పటికీ కొంత ప్రయత్నించి పైకి లేచి ఇలా ఇంట్లోకి రాగలిగాను”. అని ఓ క్షణం ఆగి . “కొత్త మొగుడు అంతేనమ్మా” అని నాలుక కరుచుకుని, “అదేనమ్మా పెళ్ళైన కొత్తలో అంతా ఇ0తేనమ్మా.ఓ పట్టాన వాళ్ళు మనకి అర్ధం కారు. మనల్నీ వాళ్ళు అర్ధం చేసుకోరు. నీకు కొత్తగా పెళ్ళైంది.మీ ఆయన ఇలా చేస్తున్నాడు అని తెగ ఆశ్చర్య పోతున్నావ్.కానీ ఇంత వయసొచ్చినా, మా ముసలాయన కూడా ఇదే తంతు”. అంటూ వచ్చి లలిత పక్కనే కూర్చుంటూ, “వీళ్ళు కోతుల్లా కొంత మనకి అర్ధం అయ్యి అవ్వనట్టు,మన మాట వినీ విననట్టూ ఉంటారు.మనం ఇలాంటప్పుడే కొంత ఓపిక పట్టాలి ఆ తరువాత పరిస్థితులని మనకి అనుకూలంగా మార్చుకోవచ్చు. అప్పటివరకూ ఇలా తప్పదు మరి”.

“అవును పిన్నీ నువ్వు ఒకే ముక్కని ఇలా తిప్పి,తిప్పి చెప్పినా,అందులో కొంత నిజం మాత్రం ఉంది. నాకూ అదే అనిపించి నువ్వన్నట్టు ఓపిక పడుతూ వస్తున్నాను.ఈ నా స్కూటర్ సమస్యకి ఫుల్ స్టాప్ పడితే బావుండు.అది ఎప్పటికి నెరవేరి ఎప్పటికి నా ఆశ తీరుతుందో. నన్ను ఆ డొక్కు స్కూటర్ మీద కాకుండా ఎంచక్కా బైక్ మీద ఎక్కించుకుని తిప్పే రోజు వస్తుందో లేక ఎదురు చూస్తూ ఇలా ఉండిపోవాల్సి వస్తుందో చూడాలి మరి” అమాయకంగా అడిగింది లలిత.

“అలా అని నువ్ మొదట్లోనే నిరాశ పడిపోయి ఆ తరువాత అది మనసులో పెట్టుకుని ఈ విషయం మీద పదే పదే మాట్లాడి ,ఆ తరువాత అది ముదిరి ఇద్దరి మధ్యా గొడవకి దారి తీసి ,మీ దాంపత్య జీవితంలో మీ మధ్య చిన్న గొడవలా తయారవ్వొచ్చు .కనుక నువ్ ఎప్పుడూ నిదానంగానే ఉండు. ఏం చేస్తాం మనమే వారిని దువ్వుతూ దారికి తెచ్చుకోవాలి . వాళ్ళు కొంచెం బింకంగా ఉన్నారని మనం కూడా బిన్నంగా ప్రవర్తిస్తే మొదటికే మోసం వస్తుంది.కనుక కొంత ఓపిక పడితే అంతా తరవాత దానంతట అదే సర్దుకుంటుంది .మనమే కొంచెం మెత్తబరిచి మన వైపుకు అతన్ని వంగదీయాలి” చెప్పిందావిడ లలితకి దగ్గరాగా జరిగి కూర్చుంటూ.

“అవును పిన్నీ, నువ్వన్నదీ నిజమే. అని ఓ క్షణం ఆగి, “పిన్నీ,ఈయన మా బాబాయ్.అంటే మధుకి స్వయానా మేనమామ.

బాబాయ్,ఈమె మా పక్కింట్లో ఉంటారు.మధు ఆఫీసుకి వెళ్లిపోయాక, ఏమీ తోచక పోతే, నేను పిన్ని వాళ్లంటికి వెళ్లడమో, లేక పిన్ని మన ఇంటికి రావడమో చేస్తుంది.నేను ఇప్పుడు కొద్దో గొప్పో వంట ఆమాత్రం బాగానే చేస్తున్నానంటే దానికి కారణం పిన్ని.ఒకే ఒక అమ్మాయి.ఈ మధ్యే పెళ్ళయి అమెరికాలో ఉంటోంది. మరో ముఖ్యమైన విషయం ఏవిటంటే ,అప్పుడప్పుడూ నేను వంట చేయలేదని చెబితే, పిన్నే బోజన0 పంపిస్తుంది” చెప్పింది లలిత.

“అలాగా.ఆవిడ వండుకున్నదంతా మీరు తినేస్తే” అని నాలుక కరుచుకుని “అదే,ఆవిడది మంచి మనసు,కనుకే నిన్ను కూడా వాళ్ళమ్మాయిలనే చూస్తోందావిడ. అయినా పొద్దునే లేచి ఎలాగూ మీ ఆయనికి లంచ్ బాక్స్ అదీ పెడతావ్ కదా,పైగా నీకు వంట చేయడం చక్కగా వచ్చును.కాబట్టి నువ్వే రెండు కూరలతో వంట చేసి మీ పిన్ని గారికి పంపాలి కానీ, పిన్నిని శ్రమ పెట్టడం ఏమిటి చెప్పు. లేదంటే నువ్వు పిన్నివాళ్ళ ఇంటికెళ్లినపుడు,ఆవిడకి కొంచెం వంటలో సాయం చేయి.అపుడిద్దరూ చేదోడు,వాదోడుగా ఉంటారు కాబట్టి, వంట కార్యక్రమం మహా సులువు అయిపోతుంది.అప్పుడు ఒకటికి రెండు, రెంటికి నాలుగు కూరలు చిటికలో చేసుకోవచ్చు”. చెప్పి,వాచీ చూసుకుంటూ ,“అమ్మో ఆలస్యం అయిపోయింది, సరేనమ్మా,సరేనండీ నేను బయల్దేరుతాను” లేచి గుమ్మం వైపు నడిచాడాయన.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# డొక్కు స్కూటర్

“అదేంటి బాబాయ్, ఇప్పటి వరకూ ఉన్నావ్ కదా, కొంచెం మన ఇంట్లోనే భోజనం చేసి వెళ్ళు”అడిగింది లలిత. “వద్దమ్మా.ఇప్పుడు నువ్ వంట చేసి కష్టపడ్డం ఎందుకులేమ్మా. నేను వెళ్ళేంత వరకూ మీ పిన్ని భోజనం చేయకుండా నా కోసం ఎదురుచూస్తూ ఉంటుంది.ఒక వేళ నేను ఇక్కడ తినేసానంటే నాపై కాలు దువ్వుతుంది .కనుక వచ్చే ఆదివారం ఇక్కడ ఎలాగో చిన్న పనుంది. అది చూసుకుని, నేను మీ పిన్నితో వస్తాను” అంటూ బయటికి నడిచేసాడాయన.

“ఒంటరిగా తినే ధైర్యం చేయలేవా బాబాయ్” నవ్వింది లలిత. “ఇన్సూరెన్స్ చేయించుకోలేదమ్మా. నేను అటో,ఇటో అయితే, మీ పిన్ని అన్యాయం అయిపోదూ” నవ్వేసాడాయన.

ఆయన్ని గుమ్మం బయటి వరకూ దిగబెట్టేసి, మరలా లోనికి వచ్చేసి , లక్ష్మమ్మ గారి పక్కన కూర్చుంది. లక్ష్మమ్మ లలిత బుజం పై చేయి వేస్తూ, “నేను ఇంట్లోకి వచ్చేముందు కొంత సేపు గుమ్మం దగ్గర ఉండి చాలా వరకూ విన్నాను అని చెప్పాను కదా. దీని కోసం నేను ఒకటే ఆలోచించగా,నాకు తట్టిన ఆలోచన ఒకటుంది. నీ మనసు అర్ధం చేసుకున్నాను కనుక వయసులో పెద్దదాన్నే అయినా ఈ సలహా చెప్పాల్సి వస్తోంది.నువ్ ఎక్కడికైనా వెళ్లాలంటే ఆ డొక్కు స్కూటర్ నుండి విముక్తి పొందాలంటే నువ్ ఓ పని చేయాలి”.

“ఏదైనా మంచి సలహా చెప్పు పిన్ని” అడిగింది లలిత.

“ఇందులో ఇంత చింత పడవలసిన పనేవుంది.మధు ఏదైనా పని మీదో ,మరో కారణం మీదో వేరే ఊరో వాడో వెళ్లినప్పుడు ఆ స్కూటర్ని ఏ ఇనుప సామాను వాడికో అమ్మి పడేసి చేతులు దులుపుకో.అడిగితే తెలీదని బుకాయించు.ఎలా ఉంది అయిడియా” అడిగిందామె చాలా నమ్మకంగా లలిత వంక విజయ గర్వంగా చూస్తూ.

లలిత కూడా ఆమె ముఖంలో ముఖం పెట్టి, “ పిన్ని, ఏం బుర్ర పిన్ని నీది.అవును ఆ డొక్కు స్కూటర్ని ఏ స్క్రాప్ దుకాణానికో అమ్మేస్తాను, కానీ మధు నుండి ఎలా తప్పించుకోవాలి.ఏం చెప్పాలి మరి”.

లలిత మాటలకు చిన్నగా నవ్విన లక్ష్మమ్మ గారు, “ఇలా అన్నిటికీ భయపడితే నువ్విక మీ ఆయనతో కొత్త బండి మీద తిరిగినట్టే.ఒక వేళ మీ ఆయనే అడిగితే ఏ దొంగ వెధవో పట్టుకుపోయి ఉంటాడు అని చెప్పు.లేదంటే ఎవరో ఒకడు మీ స్నేహితుడు అంటూ వచ్చి బండి అడిగితే తప్పక ఇచ్చానని చెప్పు. సరిపోతుంది.మా అయితే నిన్ను నాలుగు తిట్లు తిట్టి మూడు రోజులు బాధపడి ,తర్వాత రెండు అంగల్లో వెళ్ళి ఒక కొత్త బండి కొని తెస్తాడు. కనుక ఇదే మనసులో పెట్టుకుని బాధ పడకు.దేనికైనా ఓ పరిష్కారం ఉంటుంది.మనం చేయాల్సిందల్లా దానికి కనిపెట్టడమే” అంటూ లలిత తలమీద చేయి వేసి చెప్పిందామె.

“నువ్విలా అంటుంటే అది నేను వింటుంటే నాకు చాలా ధైర్యంగా అనిపిస్తోంది పిన్ని”.

“అదేమరి, ఏ సమస్యకైనా, అది చిన్నదైనా,పెద్దదైనా ఓపిక పడుతూనే పరిష్కారం వెదకాలి కానీ, తొందరపడితే వ్యవహారం మొత్తం చిందర వందర అయిపోద్ది. సరేనమ్మా మీ బాబాయి నే క్షణం కనబడక పోతే కకావికలం అయిపోతారు.ఉండు వస్తాను. నీకు తోచకపోతే ఇంటికిరా, మట్లా డుకుందాం”చెప్పి,అక్కడినుండి కదిలిందామె.

లక్ష్మమ్మగారు ఇంట్లోంచి వెళ్ళిపోయినా,ఆమె నాటిన ఆలోచన మాత్రం ఆమె బుర్రలోంచి వెళ్లలేదు.ఎలా,ఎలా ఏం చేయాలి అని తెగ ఆలోచిస్తోంది.బుర్రలోకి చాలా ఆలోచనలు రాసాగాయి. అయితే ఉన్నట్టుండి ఓ ఆలోచన తనకి సంతృప్తినిచ్చింది.తన చేతికి మట్టంటకుండా,తన తమ్ముడితో

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# డొక్కు స్కూటర్

స్కూటర్ దొంగిలించమంటే సరిపోతుంది అనుకుంది. కానీ ఇది అమల్లో ఎలా పెట్టడం ఆ బుర్ర బద్దలుకొట్టుకుంది. ఇంతలో ఓరోజు,మధు వాళ్ళ దగ్గరి బంధువు ఒకాయన వచ్చి, రాజమండ్రి తన కూతురి పెళ్లికి రావాలని చెప్పి వెళ్ళిపోతాడు. సరే అంటాడు మధు. లలిత, "హమ్మయ్య అవకాశం దానంతట అదే దొరికింది" అని, తన తమ్ముడుకి ఫోన్ చేస్తుంది . విషయాన్ని చెబుతుంది. "సరే అక్కా ఎవరో ఒకర్ని పెట్టి బండి లేపేస్తా" అన్నాడు బబ్లూ. లలిత,మధులు, రాజమండ్రి నుండి శేఖరం ఇంటికి వెళతారు. "సాయంత్రం ఆఫీసు అయ్యాక వస్తా" అని లలితని అక్కడే వదిలి ఆఫీసుకి వెళ్తాడు. సాయంత్రం ఇద్దరూ కలిసి ఇంటికి వచ్చే సరికి స్కూటర్ ఉండదు. లలిత ఆనందంతో పరవళ్ళు తొక్కుతూ తమ్ముడికి ఫోన్ చేసి "ఒరేయ్ థాంక్స్ రా బండి బలే మాయం చేసేశావ్. ఉండు నీకు రెండు వేలు ఫోన్ పే చేస్తా" అని ఫోన్ పెట్టేసింది. "అదేంటి నే వెళ్ళేప్పటికే ఆ బండి అక్కడ లేదు. అప్పటికే ఎవరో కొట్టేసారు .అది చెబుదామంటే అక్క వినలేదు .పోనీలే, రెండు వేలు లాభం" అనుకున్నాడు బబ్లూ మనసులో .

కానీ మధు డీలా పడిపోతాడు. అయితే ఆఫీస్ కి వెళ్లడానికి విలవిలలాడి పోయి,తర్వాత కొత్త బైక్ కొన్నాడు. ఇలా కొద్ది రోజులు గడిచిన తర్వాత, లలిత గుడికి ఆటోలో వెళ్లి వస్తూ ఉండగా,అనుకోకుండా ఒక ఇంట్లో మధు స్కూటర్ని చూసింది. వెళ్లి అతని స్నేహితుడి భార్య మానసని చక్కగా పలకరించి,ఇంటిలోనికి వెళుతుంది. తర్వాత , "మధు స్కూటర్ మీ ఇంటి బయట" అంటూ నసిగింది.

"ఆ స్కూటర్తో నువ్వు ఇబ్బంది పడుతున్నావు అని మధు అర్థం చేసుకున్నాడు. నీ కోసం తన సెంటిమెంట్ పక్కన పెట్టి, స్కూటర్ ఇక్కడ పెట్టి ,కొత్త బైక్ కొన్నాడు. నువ్ పడుతున్న సంతోషం పాడుచేయకూడదని,దాన్ని నీ కంటికి కనిపించకుండా ఇక్కడ ఉంచమని,అప్పుడప్పుడూ వచ్చి చూసుకుంటానని రిక్వెస్ట్ చేసాడు". చెప్పింది మానస.

లలితకి ఏం మాట్లాడాలో తెలియలేదు, ఇంటికి వచ్చిన మధుతో, "ఏమండీ, స్కూటర్ కూడా ఉంటే బాగుంటుంది. ఎప్పుడో ఓ సారి అయినా,కూరగాయలు,సరుకులు, పచారీ సామానూ ముందు పెట్టుకుని తెచ్చుకోవచ్చు, ఆ స్కూటర్ పై వెళ్ళేప్పుడు చిన్న గతుకులు వచ్చినా మిమ్మల్ని గట్టిగా పట్టుకోవచ్చు కదా" అని అడుగుతుంది.

ఇంతలో లలిత తమ్ముడు వస్తాడు.

"మీ బావ గారికి నిజం తెలిసిందిరా, ఆ స్కూటర్ని మీ బావగారే తీసుకెళ్ళి, వాళ్ళ ఫ్రెండ్ ఇంట్లో ఉంచారు.పాపం మీ బావగారికి నేనంటే ఎంత ప్రాణమో చూడు.ఉండు టీ ఇస్తాను"అంటూ వంటగదిలోకెళ్ళింది, కళ్ళు తుడుచుకొంటూ.

ఆమె మాటలను విన్న వాళ్ళ తమ్ముడు "ఏంటి బావ అక్క, ఏదేదో చెబుతోంది" అడిగాడు అమాయకంగా,

"విషయం మొత్తం చెప్తా,శ్రద్ధగా విను.మీ అక్క నా స్కూటర్ని, జీవితంలో తన కంటికి కనబడకుండా దానిని స్క్రాప్ దుకాణానికి అమ్మ చూస్తోందని మా మావయ్య శేఖరానికి ఫోన్లో చెప్పిందట.ఆయన నాకు ముందు జాగ్రత్తగా ఫోన్ చేసి చెప్పాడు. దీనికి ఒక పరిష్కారం ఆలోచించమని,తెగే వరకూ లాగవద్దని కూడా మా మావయ్య చెప్పాడు. ఎక్కడ మీ అక్క ఆ స్కూటర్ ని స్క్రాప్ కి అమ్మేసి, పూర్తిగా నాకు దూరం చేస్తుందో అని భయపడి చచ్చాను.అందుకే, గుడ్డిలో మెల్ల,నేనే ఆ స్కూటర్ను మా ఇంటి నుండి తీసుకు వెళ్ళి రాము అనే ఫ్రెండ్ ఇంట్లో పెట్టాను. కానీ మీ అక్క శనివారం,శనివారం వేంకటేశ్వర స్వామి గుడికి వెళ్తుంది.ఆ గుడికి వెళ్ళే దారిలో

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

ఉన్న నా స్నేహితుడి ఇంట్లో ఆ స్కూటర్ ని చూసింది. చూసి, రాము భార్యని వివరం అడిగిందట .ఆమె లలితకి జరిగింది చెప్పిందట. దాంతో మీ అక్క మనసు మారింది. నా పాత స్కూటర్ కూడా నా దగ్గరకి చేరింది. నేనే వెళ్ళి ఆ స్కూటర్ ని మళ్ళీ ఇంటికి తీసుకు వస్తే, మీ అక్క చిన్నబుచ్చుకుంటుందని భావించి తేలేదు. కానీ విధి మళ్ళీ నన్నూ నా స్కూటర్ ని కలిపింది " చెప్పాడు మధు సంబరంగా.

ఇంతలో,కాఫీ కప్పుల ట్రేతో వచ్చిన లలిత , “ఆ.. ఆ…ఆ మాటకొస్తే ,ఇంకొకరని కూడా విధి మీతో కలపబోతోంది మరి”. చెప్పింది సిగ్గుపడుతూ. ఆ మాట వింటూనే “యాహూ” అని ఆమెని ఎత్తుకున్నాడు .దాంతో కాఫీ ట్రే కింద పడింది.అయినా ఆగకుండా లలితని ఇంకాస్త పైకి ఎత్తుకున్నాడు

★★★.


సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

నూతన సంవత్సరం 2024
నుండి
మరిన్ని కథలు కవితలు సీరియల్స్
తో

సరి కొత్త సీరియల్స్
జనవరి 2024 సంచిక లో

బాంధవ్యం
నా మొగుడు నాకే సొంతం
మమతల తరంగాలు


# సౌకన్యాఖ్యానం



ఆచార్య ఇరపని మాధవి

భృగు మహర్షి కుమారుడు చ్యవన మహాముని. చ్యవనమహర్షి ఎన్నో వేల సంవత్సరాలు నిష్ఠతో గొప్ప తపస్సు చేశాడు. ఆ ముని శరీరం పుట్ట చేత కప్పబడింది. ఆ పుట్టపై తీగలు, పొదలు అల్లుకున్నాయి. దానితో ఆ ముని శరీరం అడవుల్లో కనిపించకుండా ఉంది. చాలా కాలం తర్వాత శర్యాతి అనే మహారాజు తన రాణులతో విహరించడానికి వచ్చాడు. ఆ రాజు కుమార్తె సుకన్య తన చెలికత్తెలతో కలిసి అడవిలో తిరుగుతుండగా ఆ పుట్టలో నుండి మెరుస్తూ కనిపిస్తున్న చ్యవన మహర్షి కనులను చూసి అవి మిణుగురు పురుగుల వెలుగులు కావచ్చుననుకొని అప్పటికప్పుడు పుట్టిన ఊహతో త్వరత్వరగా భటులచే ఆ పుట్టను త్రవ్వించింది. అందుకు చ్యవన మహర్షికి కోపం వచ్చి అతడు కన్నులు మూసుకొని శర్యాతి సైన్యంలోని భటులకు మూత్రపురీషాలు బంధించేటట్లు చేశాడు. శర్యాతి తన సైనికులు చేసిన ఏదో తప్పు వల్ల అలా జరిగిందనుకొని అసలు కారణం తెలియక విచారించాడు.

అతడి దగ్గరకు సుకన్య వచ్చి “రెండు వెలుగులు ఒక పుట్టలో



కనిపించాయి, అవి శ్రేష్ఠమైన మిణుగురు పురుగులుగా భావించి నేను తెలియక పుట్టను తవ్వించాను. కానీ ఆ రెండింటి వెలుగుల జాడ కనిపించక ఆ ప్రయత్నాన్ని విరమించాను, ఈ సేనకు ఏర్పడిన అవరోధానికి నేను చేసిన పని కారణం కావచ్చునేమో” అని చెప్పింది. శర్యాతి వెంటనే ఆ పుట్ట దగ్గరకు వెళ్లి అందులో చాలా కాలం తపస్సు చేయడం వలన శుష్కించి కేవలం చర్మం, ఎముకలు మాత్రమే మిగిలిన దేహం కలవాడైన ముసలివాడిని చ్యవన మహర్షిని చూచి నమస్కరించాడు. తన కూతురు సుకన్య చేసిన అపరాధాన్ని క్షమించి సైన్యానికి కలిగిన అడ్డంకులను తొలగించమన్నాడు. శర్యాతి మహారాజు ప్రార్థనకు చ్యవనుడికి దయ కలిగింది. అందం, పడుచుదనంతో పొగరెక్కిన సుకన్యను తాను పెళ్లి చేసుకొని కానీ క్షమించనన్నాడు.

మన
పురాణాలు

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

శర్యాతి తన కుమార్తెను చ్యవనుడికి ఇచ్చి వివాహంచేసి తన సైన్యానికి కలిగిన అంతరాయాన్ని తొలగించుకొని వెళ్ళిపోయాడు .

ఆ సుకన్య తన భర్త చ్యవనుడికి ఎంతో భక్తితో సేవలు చేయసాగింది. ఆ సుకన్య దగ్గరకు అశ్వినీ దేవతలు వచ్చి 'అమ్మా! నీవెవరివి' అని అడగగా సుకన్య తాను శర్యాతి కుమార్తెనని,చ్యవనమహర్షి భార్యనని చెప్పింది. ఆమె సమాధానానికి వారు నవ్వి" నీ అందానికి, ఐశ్వర్యానికి ఆ ముసలి చ్యవనుడు భర్తా? శృంగార కేళికి, ఐశ్వర్య భోగాలకు కొరకాని ఆ ముసలి చ్యవనుడిని వివాహం చేసుకొని నీ సౌందర్యాన్ని, యవ్వనాన్ని వ్యర్థం చేసుకున్నావు. ఇకనైనా నీకు తగిన వరుడిని కోరుకో.మేము అతడిని నీకు ఇవ్వగలం" అన్నారు . సుకన్య వారి మాటలను లక్ష్యపెట్టక " నా భర్త పట్ల నాకు ఎంతో ప్రేమ ఉండగా మీరు ఇలా మాట్లాడటం భావ్యమా?" అంది. ఆమె జరిగిందంతా భర్తకు చెప్పింది. చ్యవనుడు ఆమె పతిభక్తికి సంతోషించి అశ్వనీ దేవతలు చెప్పినట్లు చెయ్యమన్నాడు.సుకన్య అశ్వినీ దేవతలతో నవయౌవనవంతుడైన వరుడిని సమకూర్చమంది. వారు కొలనులో ప్రవేశించారు, వారితోపాటు చ్యవనమహర్షి కూడా కొలనులో ప్రవేశించాడు.ఆ ముగ్గురూ నవయౌవనులై తిరిగిబయటకు వచ్చారు. సుకన్యను మాముగ్గురిలో నచ్చిన వాడిని ఎన్నుకోమనగా ఆమె తన భర్త చ్యవనుడినే వరించింది. అశ్వినీ దేవతలు చేసిందానికి



కృతజ్ఞతగా చ్యవనుడు శర్యాతి మహారాజు చేసే యజ్ఞంలో దేవేంద్రుడు చూస్తుండగా వారి చేత సోమరసాన్ని త్రాగిస్తానని చెప్పాడు. దానికి అశ్వినీ దేవతలు సంతోషించి వెళ్లారు. శర్యాతి తన అల్లుడు తిరిగి యౌవనాన్ని పొందాడని విని ఆశ్చర్యపడి అల్లుడినీ, కూతురినీ చూడటానికి వచ్చాడు. చ్యవనుడు శర్యాతితో " రాజా! మీకు కీర్తి కలిగే విధంగా మీ చేత యజ్ఞాన్ని చేయిస్తాను, నీకు మేలు కలుగుతుంది, యజ్ఞానికి అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకో" అని చెప్పాడు.

శర్యాతి శాస్త్రాలలో చెప్పబడిన విధంగా యజ్ఞాన్ని నిర్వహించాడు. ఆ యజ్ఞంలో అశ్వినీ దేవతలకు సోమరసాన్ని ఇవ్వడానికి సిద్ధపడిన చ్యవనుడిపై ఇంద్రుడు కోపించి, వారు దేవతలకు వైద్యులని వారు సోమరసానికి అర్హులు కారని చెప్పాడు . ఇంద్రుడి మాటలు లక్ష్యపెట్టక చ్యవనుడు సోమరసాన్ని అశ్వినులచేత త్రాగించాడు. కోపంతో ఇంద్రుడు చ్యవనుడి పైకి తన వజ్రాయుధాన్ని ఎత్తగా చ్యవనుడు ఆయుధంతోపాటు ఎత్తిన చేతిని స్తంభింప చేశాడు. చ్యవన మహర్షి హోమం చేయగా దాని నుండి భయంకర రూపం కలవాడైన మదుడు పుట్టి,ఇంద్రుడి పైకి వెళ్ళాడు. అతడిని చూసి భయపడి ఇంద్రుడు చ్యవనుడిని శరణు వేడి తన తప్పు మన్నించమని, ఇకనుండి యజ్ఞాలలో అశ్వినీ దేవతలు సోమరసం స్వీకరించటానికి అర్హులని చెప్పి కాపాడమన్నాడు. చ్యవనుడికి కోపం తగ్గటంతో ఇంద్రుడి భుజం స్తంభించడం తొలగింది. ఇంద్రుడు స్వర్గానికి వెళ్ళాడు. మదుడు అనే ఆ రాక్షసుడు చ్యవనుడి ఆదేశాన్ని అనుసరించి కల్లులో, స్త్రీలలో, వేటలో, పాచికలలోకి ప్రవేశించాడు. అశ్వినీ

మన
పురాణాలు

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

దేవతలు యజ్ఞాలలో సోమరసాన్ని త్రాగే అర్హతను సంపాదించుకొని స్వర్గానికి వెళ్ళారు. చ్యవన మహర్షి తపో మహిమ

అక్కడ వెలుగొందింప చేయటం వలన అక్కడి కొండకు ఆర్చీక పర్వతం అనే పేరు కలిగింది.

మాంధాతృ చరిత్ర

పూర్వం యువనాశ్వుడు అనే రాజు వేయి అశ్వమేధ యాగాలు చేశాడు. అతడు ఇక్ష్వాకు వంశంలో పుట్టాడు. ధర్మ చరితుడు. బలం, కీర్తి, శౌర్యం, మంచితనం కలవాడు. అతడికి సంతానం లేని కారణంగా బాధపడి రాజ్య భారాన్ని మంత్రులకు అప్పగించి తాను భృగు మహర్షి ఆశ్రమానికి వెళ్ళి పుత్ర సంతానం కొరకు చాలా కాలం మహర్షిని ఆరాధించాడు. భృగు మహర్షికి యువనాశ్వుడిపై దయ కలిగింది. అతడి కోసం పుత్రకామేష్టిని జరిపి పవిత్రమైన నీటితో నిండిన పాత్రను, పుత్రుడిని ఇచ్చేదానిని పొంది, దానిని కాపాడటానికి ఋత్విజులను నియమించాడు. యజ్ఞం పూర్తి కాగా ఆ రాత్రి ఋత్విజులతోపాటు అందరూ అలసిపోయి నిద్రించారు. యువనాశ్వుడికి దాహంవేసి కలశంలోని మంత్రపూతమైన యజ్ఞజలాన్ని పొరపాటుగా మొత్తం తాగాడు. ఆ విషయం తెలిసి భృగు మహర్షి " నీకు కొడుకు పుట్టాలని ఆ నీళ్లను నీ భార్యకు ఇవ్వాలని ఉంచాను. కానీ నువ్వు చాలా దప్పికతో ఆ నీటిని తాగావు. దైవ



ఘటనను ఎవరూ తప్పించలేరు కదా! దీని కారణంగా నీకు గర్భం కలిగి ఇంద్రుడితో సమానుడైన కుమారుడు పుడతాడు" అని చెప్పాడు.

యువనాశ్వుడు రాజధానికి వెళ్ళాడు. వంద సంవత్సరాల తర్వాత యువనాశ్వుడి ఎడమ పక్కను చీల్చుకొని కుమారుడు పుట్టాడు. ఆ బాలుడిని చూడటానికి దేవేంద్రుడు వచ్చి తన చూపుడువేలును బిడ్డ నోటిలో ఉంచి " ఇది అమృతమయం, దీనిని చీకు" అన్నాడు . అందుచేత ఆ బాలుడికి మాంధాతృడు అని దేవతలు పేరు పెట్టారు. దేవేంద్రుడి చేత పోషించబడ్డాడు మాంధాత. ఆ మాంధాతృడు ధ్యానం చేయగానే నాలుగు వేదాలు, వివిధ శాస్త్రాలు, విలువిద్య, దివ్యమైన బాణాలు ప్రయోగించే విధానం అన్నీ అతడికి లభించాయి. మూడు లోకాలలో గౌరవించదగిన గొప్పతనాన్ని అతడు పొందాడు . దేవేంద్రుడి చేత సమస్త భూమండలానికి రాజరాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు. దేవేంద్రుడితో సమానంగా ఇంద్ర సింహాసనం పై కూర్చునేవాడు. యమునానది తీరంలో అనేక యజ్ఞాలు చేశాడు. కోటానుకోట్ల ఆవులను దానమిచ్చాడు. ఒకసారి భూమిపై వర్షాలు పడకపోతే దేవేంద్రుడితోనే భయంకరమైన యుద్ధం చేసి మంత్రబాణాలను మేఘాలపై ప్రయోగించి వర్షాలు కురిపించాడు. పంటలను వృద్ధి చేశాడు.

# ప్రపంచ కప్పు అందని ద్రాక్షేనా ?



వన్డే ప్రపంచకప్ చరిత్రలో రికార్డు స్థాయిలో ఆరో సారి కప్‌ను ఎగరేసుకుపోయింది ఆసీస్. హెడ్ 137 పరుగులతో విజృంభించడంతో 43 ఓవర్లలోనే నాలుగు వికెట్ల నష్టానికి 241 పరుగుల లక్ష్యాన్ని ఛేధించింది. విశ్వవిజేతగా నిలిచింది. ఫైనల్లో ఆసీస్ మరో బ్యాటర్ లబుషేన్ 58 నాటౌట్ గా నిలిచాడు. ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వరల్డ్ కప్ లో భారత్ ఆస్ట్రేలియా పై ఓటమిని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న క్రికెట్ ఫ్యాన్స్ కల చెదిరింది. అప్పటి దాకా వరస విజయాలతో ఫైనల్స్ లోకి దూసుకు వచ్చిన టీం ఇండియా ఇలా ఫైనల్స్ లో ఓడిపోవడానికి కారణాలు అనేకం ఉంటాయి. టాస్ ఓడిపోవడం దగ్గర నుంచి బ్యాటర్లు, బౌలర్లు విఫలమవ్వడం కూడా ఒక రీజన్. ఆటలో ఎవరైనా గెలవచ్చు. ఆస్ట్రేలియా ఆరోజు బాగా ఆడింది. భారత్ బాగా ఆడినా ముందుగా బ్యాటింగ్ చేసి అనుకున్న పరుగులు చేయలేకపోయింది. అప్పటి వరకూ అందరూ ఫామ్ లో ఉన్నవారే. కానీ వత్తిడితో కూడా అలా జరిగి ఉండవచ్చు. లేక పిచ్ కారణం కావచ్చు. కారణమేదైనా వరల్డ్ కప్ లో ఓటమి పాలు కావడాన్ని ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారు.

140 కోట్ల భారతీయుల ఆశ నిరాశైంది. ప్రపంచకప్ చరిత్రలో వరుసగా పది మ్యాచ్‌ల్లో తిరుగులేని ప్రదర్శనతో సగర్వంగా ఫైనల్ కు చేరిన భారత్ తుది పోరులో అభిమానులను నిరాశ పరిచింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మనకంటే ఘోరంగా కేవలం



47 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకున్నా..ఆసీస్ బ్యాటర్లు కంగారు పడలేదు. హెడ్, లబుషేన్ ఏకంగా నాలుగో వికెట్‌కు 192 పరుగులు చేసి పిచ్‌పై బ్యాటింగ్ కష్టం కాదని నిరూపించారు. వన్డే ప్రపంచకప్ చరిత్రలో రికార్డు స్థాయిలో ఆరో సారి కప్‌ను ఎగరేసుకుపోయింది ఆసీస్.

టీమిండియా ఓటమికి మూడు ప్రధాన కారణాలని చెప్పొచ్చు. టాస్ ఓడిపోవడం మొదటి కారణమైతే.. బ్యాటర్లు రాణించకపోవడం, వికెట్‌ను ఆపే క్రమంలో కోహ్లీ, రాహుల్ నెమ్మదిగా ఆడడం, స్పిన్నర్లు తేలిపోవడం ఇది భారత్‌ను కొంపముంచాయి. ఓటమితో సిరాజ్, రాహుల్ తీవ్ర భావోద్వేగానికి గురవ్వడంతో మిగతా ప్లేయర్స్ ఓదార్చారు. కంట్రోల్ చేసుకోలేక విరాట్, రోహిత్ శర్మ కూడా ఏడ్చేశారు. టీమిండియా ప్లేయర్లు కన్నీటి పర్యంతం అయ్యారు. కెప్టెన్ రోహిత్ శర్మ అయితే అస్సలు కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. తలకూడా పైకెత్తకుండా కనీళ్లు తుడుచుకున్నారు.

2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా ఓడిపోవటాన్ని భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు. ఫైనల్ మ్యాచ్ ఇచ్చిన షాక్ నుంచి ఫ్యాన్స్‌తో పాటుగా మాజీలు

## క్రీడా ప్రపంచం

కూడా తేరుకోలేకపోతున్నారు. అప్పటి వరకూ అద్భుత ఆటతీరుతో అజేయంగా ఫైనల్ చేరిన జట్టు.. తుదిపోరులో ఆరు వికెట్ల తేడాతో చిత్తుకావటాన్ని ఫ్యాన్స్ మరిచిపోలేకున్నారు. పది మ్యాచ్‌లలో వరుస విజయాలు సాధించిన జట్టు.. ఆఖరిమెట్టుపై బోల్తాపడటాన్ని తట్టుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఫైనల్ మ్యాచ్‌లో ఓడటానికి అసలు కారణాలు ఏంటనే దానిపై బీసీసీఐ సమీక్షించినట్లు తెలిసింది. కోచ్ రాహుల్ ద్రావిడ్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మలతో కలిసి బీసీసీఐ రివ్యూ జరిపినట్లు సమాచారం.
దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లే భారతజట్టును ప్రకటించడానికి ముందు బీసీసీఐ ఈ సమీక్షా సమావేశం జరిపినట్లు తెలిసింది. ఈ సమావేశంలో కోచ్ రాహుల్ ద్రావిడ్, బీసీసీఐ సెక్రటరీ జైషా, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, బీసీసీఐ ట్రెజరర్ ఆశిష్ షేలర్ పాల్గొన్నట్లు సమాచారం. ఈ మీటింగ్ జరుగుతున్న సమయంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ లండన్‌లో ఉన్నాడు. దీంతో రోహిత్ శర్మ సైతం వీడియో కాల్ ద్వారా రివ్యూ మీటింగ్‌కు హాజరైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిపై బీసీసీఐ పెద్దలు కోచ్ రాహుల్ ద్రావిడ్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది.

అయితే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో ఓటమికి నరేంద్రమోదీ స్టేడియంలోని పిచ్ కారణమని రాహుల్ ద్రావిడ్ వివరించినట్లు తెలిసింది. అలాగే టాస్ కూడా డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా నిలిచిందని.. రాహుల్ చెప్పాడట. పిచ్ తాము ఊహించిన రీతిలో ప్రవర్తించలేదని.. అందువలనే టీమిండియా ఓడిపోయిందని బీసీసీఐకి రాహుల్ ద్రావిడ్ వివరించినట్లు సమాచారం. పిచ్ అనుకున్న విధంగా ప్రవర్తించి ఉంటే ఫైనల్‌లో ఇండియానే విజయం సాధించేదని ద్రావిడ్ వివరించాడు.

మరోవైపు ప్రపంచకప్ ఫైనల్ కోసం ఉపయోగించిన పిచ్.. అప్పటికే వాడిన పిచ్. సాధారణంగా నాకౌట్ మ్యాచ్‌లకు కొత్త పిచ్‌లను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ప్రపంచకప్ ఫైనల్‌ను మాత్రం వాడిన పిచ్ మీదే నిర్వహించారు. ప్రపంచకప్ లీగ్ దశలో పాకిస్తాన్, ఇండియా మ్యాచ్ జరిగిన పిచ్‌నే.. ఫైనల్ కోసం ఉపయోగించారు. లీగ్ స్టేజ్‌లో పాకిస్తాన్ మీద విజయం సాధించిన టీమిండియా.. ఫైనల్‌లో మాత్రం బోల్తాపడింది.

అదే పిచ్ మీద పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు చెలరేగిపోయారు. అయితే ఫైనల్ మ్యాచ్‌లో పిచ్ స్పిన్నర్లకు సహకరించాలనే కారణంతో నీళ్లు తక్కువగా జల్లినట్లు తెలిసింది. అయితే టీమిండియా ప్లాన్ ఎదురుతన్నింది. టీమిండియా ఊహించినట్లుగా పిచ్ స్పందించలేదు. దీంతో ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా 240 పరుగులకే కుప్పకూలింది.

ఈ నేపథ్యంలో ఇదే విషయమై కూడా బీసీసీఐ పెద్దలు రాహుల్ ద్రావిడ్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. బుమ్రా, షమీ మంచిగా బౌలింగ్ చేస్తున్న సమయంలో ఇలాంటి ప్రయోగాలు ఎందుకు చేశారని ద్రావిడ్‌ను ప్రశ్నించినట్లు దైనిక్ జాగరణ్ తన కథనంలో పేర్కొంది. అయితే టోర్నీ మొత్తం ఇదే వ్యూహంతో ముందుకు వెళ్లినట్లు ద్రావిడ్ బీసీసీఐ పెద్దలకు వివరించాడట. మొత్తానికి టీమిండియా ప్లాన్ రివర్స్ కావటంతో ఫైనల్‌లో ఆస్ట్రేలియా విజయం సాధించింది.240 పరుగుల లక్ష్యాన్ని నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది.

★★★

సాహితీ శిఖరాలు

# దేవరకొండ బాల గంగాధర తిలక్



తన కవిత్వం తో అమృతాన్ని కురిపించిన కవి దేవరకొండ బాల గంగాధర తిలక్ . పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలుకా మండపాక గ్రామంలో 1921 ఆగష్టు 1 న తిలక్ జన్మించాడు.

తిలక్ ఎంత సుకుమారుడో అతని కవిత అంత నిశితమైనది . భాష ఎంత మెత్తనిదో, భావాలు అంత పదునైనవి. సంఘ వంచితుల పట్ల ఎంత కారుణ్యమో, సంఘ దురన్యాయాలపట్ల అంత క్రోధం. తిలక్‌కు తెలుగు, ఇంగ్లీషులలో చక్కని పాండిత్యం ఉంది. ప్రాచీనాధునిక పాశ్చాత్య సాహిత్యంలో చాలా భాగం అతనికి కరతలామలకం. అయినా, తెలుగు వచనం గాని, పద్యంగాని ఎంతోబాగా వ్రాసేవాడు. సుతిమెత్తని వృత్త కవితతో ప్రారంభించినా, ఆధునిక జీవితాన్ని అభివర్ణించడానికి వృత్త పరిధి చాలక వచన గేయాన్ని ఎన్నుకున్నాడు. అది అతని చేతిలో ఒకానొక ప్రత్యేకతను, నైశిత్యాన్ని సంతరించుకుంది, సౌందర్యాన్ని సేకరించుకుంది.

మన కళ్ళ ఎదుట ప్రతి నిత్యం జరిగిపోతున్న జీవిత నాటకాన్ని ప్రతిబింబించడానికి ఆయన కవితను, కథలను, నాటికా ప్రక్రియను సమానంగా ఉపయోగించుకున్నాడు. మనకు రోడ్ల మీద తారసిల్లే వ్యక్తులు– బిచ్చగాళ్ళు, అనాథలు, అశాంతులు, దగాపడ్డ తమ్ముళ్ళు, పడుపుగత్తెలు, చీకటిబజారు చక్రవర్తులు ఇంకా ఎందరెందరినో ఆయన పాత్రలుగా తీసుకుని అసలు వేషాలలో మన ముందు నిలబెట్టాడు.

మొదట దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రభావంతోనూ, తరువాత శ్రీశ్రీ ప్రభావంతోనూ, కవిత్వం వ్రాసినా, వచన కవితా ప్రక్రియను తన అసమాన ప్రతిభాసంపదతో ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళ్లిన ప్రముఖుడు. వచన కవితలకు అప్పుజెప్పే లక్షణాన్ని తెచ్చినవాడు తిలక్. భావకవిత్వంలోని భావ సౌకుమార్యం, భాషా మార్దవం, అభ్యుదయ కవిత్వలక్షణాలతో కలసి వెలసిన తిలక్ కవిత్వం, అభ్యుదయ, భావ కవిత్వాల కలనేత.

తిలక్, సృజనశక్తి సర్వతోముఖంగా విజృంభిస్తున్న సమయంలో అప్పుడే వికసించిన మల్లెపువ్వులా ఉండే తిలక్ వాడకుండానే, వాసన వీడకుండానే నలబై అయిదేళ్ల నడిప్రాయాన 1966 జూలై 1 న అనారోగ్యంతో రాలిపోయాడు.

## అమృతం కురిసిన రాత్రి

అమృతం కురిసిన రాత్రి దేవరకొండ బాలగంగాధర తిలక్ చే రచించబడిన ఒక ప్రసిద్ధ తెలుగు కవితా సంపుటి. ఈ రచన ఎందరో పాఠకులకు, పలు రచయితలకు సైతం ఇష్టమైన కవితా సంకలనం. తిలక్ మరణానంతరం కుందుర్తి ఆంజనేయులు పీఠికతో 1968లో ముద్రణ పొందిన ఈ కవితల సంపుటి ' అమృతం కురిసిన రాత్రి ' ఉత్తమ కవితాసంపుటిగా 1971లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందింది.

సాహితీ
శిఖరాలు

# దేవరకొండ బాల గంగాధర తిలక్


కవితాసతి నుదుట నిత్య రసగంగాధర తిలకంగా, ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానాన్ని పొందిన తిలక్ "అమృతం కురిసినరాత్రి" కవితా సంకలనం ద్వారా సామాజికమైన తన ఆలోచనల్ని కవిత్వీకరించి కవిత్వానికే సార్థకత కలిగించాడు.. తాలోత్తాలంగా ఎగిసిన భావ, అభ్యుదయ కవితోద్యమాల నేపథ్యంలో తిలక్ కవిత్వ రచన ప్రారంభమైంది .. వ్యావహారిక భాష, రసదృష్టి, వాస్తవికతా దృక్పథం, అనితర సాధ్యమైన శైలి తిలక్‌లో మనకు గోచరించే కొన్ని కోణాలు

కవితా ఖండికల పేర్లు:

ఆర్తగీతం, సి.ఐ.డి., రిపోర్ట్, వెళ్ళిపొండి – వెళ్ళిపొండి, టులాన్ మాగ్నకార్టా, గొంగళి పురుగులు, శిఖరారోహణ, భూలోకం, ప్రకటన, నిన్నరాత్రి, లయగీతం, యుద్ధంలో రేవు పట్టణం, కఠోపనిషత్, శిక్షాపత్రం, ముసలివాడు, వేసవి, ప్రార్థన, మైనస్ ఇంటూ ప్లస్

ఆధునిక వచన కవిత్వంలో ఇదొక గొప్ప ఖండిక. .. కవిత్వంలో అత్యంత కారుణ్య భావపూరితాలూ, ప్రజాశక్తిని పరిదీప్తం చేసే చైతన్య శిఖలూ, రసార్ద్ర భావనోద్దీప్తి కలిగిన సుందర దుమధుర రసగుళికల సమాహారమే తెలుగు కవిత్వ ప్రియులకు త్రిల్ అందించిన "అమృతం కురిసిన రాత్రి"

"ఒక నిశార్ధ బాగంలో నక్షత్ర నివహగగనం
ఒరగా భూమ్మీదకు ఒంగి ఎదో
రహస్యం చెప్తున్న వేళ
ఒంటరిగా నా గదిలో నేను మేల్కొని
రాసుకుంటుంటాను"




ముందే తెలిసి ఉంటే ఆ అమృతం కురిసిన రాత్రి నేనూ మేల్కొని ఉండును కదా అనిపిస్తుంది ఈ వాక్యాలు చదివితే. ఇంత మంచి పుస్తకం తెలుగులో ఉన్నందుకు మనందరికి కూసింత గర్వంగా కూడా అనిపించనూ వచ్చు.

కనురెప్పల మాటున మెరుపువీణలు మీటిన – 'అమృతం కురిసిన రాత్రి – ఆధునిక కవితారంగంలో ముగ్గురిని ప్రముఖంగా పేర్కొనాలి. వారి కవితా సంపుటాలు రాకుండానే వారికి దేశం పట్టనంత పేరొచ్చింది. ఆ ముగ్గురు – తిలక్, శ్రీశ్రీ, అజంతాలు. . తిలక్ శైలీ రమ్యత, తీసుకున్న వస్తువులు అన్నీ కూడా కవితాప్రియుల మన్ననలు పొందాయి. ఆయన వచనకవితా ప్రక్రియను పరిపుష్టం చేశారు. ఆయన శైలి రమ్యత పద్యకవితాభిమానులను సైతం ఆకట్టుకుంది. అంతేకాదు కవిత్వం అంటే ఇష్టంలేని వారికి కూడా అది చేరువైంది. ఆయన తన కవిత్వాన్ని నిర్వచించే కర్తవ్యంలో భాగంగానే ఈ సంపుటిలోని తొలికవిత రాశారు. తన కవిత్వానికి వెనుక ఏతత్వం లేదని అంటారు. ప్రత్యేకించి ఏ వాదాన్ని సమర్థించనంటారు. అలాగే అయోమయం సృష్టించడం తన అభిమతం కాదంటారు. ఇక తన కవిత్వంలోని సుందర చిత్ర విచిత్రాలేమిటో చెబుతూ 'గాజుకెరటాల వెన్నెల సముద్రాలూ, జాజిపువ్వుల అత్తరుదీపాలు, మంత్రలోకపు మణిస్తంభాలూ'... ఇవన్నీ ఆయన కవితా చంద్రశాలలోని విశేషాలే. ... అమృతం కురిసిన రాత్రి'లో అందరూ నిద్రపోతుంటే ఆయన జీవితాన్ని హసన్మందార

సాహితీ
శిఖరాలు

# దేవరకొండ బాల గంగాధర తిలక్

మాలగా ధరించారు..... అమృతం కురిసిన రాత్రి' చదివితే ఎవరికైనా కవితామృతం గ్రోలినంతానందం కలుగుతుంది. ఉత్తేజంతో కొత్త వెలుగుతో జీవితాన్ని సరికొత్తగా చూడగల నేర్పు అలవడుతుంది.[

'అగాధ బాధా పాథః పతంగాలూ
ధర్మవీరుల కృత రక్తనాళాలూ
త్యాగశక్తి ప్రేమరక్తి శాంతిసూక్తి
నాకళా కరవాల ధగద్ధగ రవాలు'

ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన కవిత్వంలో భావకవుల సౌందర్యకాంక్ష, అభ్యుదయ కవుల సామాజిక కర్తవ్యం రెండూ కలిసి నడుస్తాయి. అందుకనే ఆయన 'నా కళా 'కరవాల' ధగద్ధగరవాలు' అన్నారు. ఆయన కవిత కళాత్మకమే కాదు, కరవాలమంత పదునైనది అన్న అంశాన్ని ఇందులో చాలా స్పష్టం చేశారు. ఆ కవితలోనే ఇంకా అంటారు –

'నా అక్షరాలు కన్నీటి జడులలో
తడిసే దయాపారావతాలు
నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే
విజయ ఐరావతాలు
నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే
అందమైన ఆడపిల్లలు'

ఈ మూడు పంక్తులు ఆయన కవిత్వ తత్వాన్ని తెలిజేసే మూడు సిద్ధాంతాలు

ధాత్రి జనని గుండెలమీద
యుద్ధపు కొరకంచుల ఎర్రని
రవ్వలు
మీరెవరైనా చూశారా? కన్నీరైనా
విడిచారా?

నా కవిత్వం కాదొక తత్వం
మరి కాదు మీరనే మనస్తత్వం
కాదు ధనికవాదం, కాదు
సామ్యవాదం
కాదయ్యా అయోమయం,
జరామయం

జ్వలత్కాష్ఠమిలాతలం
శప్తధాత్రి నిర్జనమై, స్మశానమై
పరచుకొనెను
సుప్తదేవ హృదయ సృజ్ఞాళము
లెగిరిపడెను

అక్కయ్యకు రెండో కానుపు
తమ్ముడికి మోకాలి వాపు
చింతపండు ధర హెచ్చింది
చిన్నాన్నకు మతి భ్రమించింది
లేచిన మరుక్షణం ఎన్నో ప్రశ్నలు
గోరుచుట్టలా సలిపే లక్షల
సమస్యలు

గతమంతా తోలు బొమ్మలాడిన ఒక
తెర
వర్తమానం నీ కన్నులగప్పిన ఒక
పొర

చీకటి లోకి దీపాన్ని తీసుకురాగలం, కానీ చీకటిని వెలుతురుగా చేయలేము . దీపానికి దగ్గరగా ఉంటే, వెలుగును అధికంగా పొందగలం. అలాకాక దూరంగా ఉండి, వెలుతురు చాలదని నిందించటంలో అర్థం లేదు. కవిత్వం కూడా, చీకటిలోకి తీసుకురాబడిన దీపం లాంటిది. ఆ దీపానికి దగ్గరగా చేరి, అందులోని సారాంశాన్ని, అందుకోగలగాలి, ఆనందించాలి
.
చీకటిని చీల్చుకుంటూ వచ్చే ప్రభాత కిరణం లాంటిది తిలక్ కవిత్వం.

అమృతం కురిసిన రాత్రిలో కవిత్వం గురించి ఇలా చెబుతాడు తిలక్.
కవిత్వం అంతరాతర సీమలను బహిర్గతం చేయాలి, విస్తరించాలి, చైతన్య పరచాలి,
అగ్నిజల్లినా అమృతం కురిసినా అందం ఆనందం దాని పరమావధి అని.
అలానే అంత్యప్రాసలు వేసినంతమాత్రాన, ప్రొసైక్ భావం కవిత్వం అవదు అంటూ,
కవిత్వం ఒక అరెక్మీ , దానిరహస్యం కవికే తెలుసు.

ఆశ ఉత్తరధ్రువం విధి దక్షిణ ధ్రువం
మనిషి రెండిటీ మధ్యా బంతిలా ఎగిసిపడే ప్రహసనం. జంలో ఇప్రిజన్ అయితే ఇంగితజ్ఞానం నశిస్తుంది
ప్రిజం లాంటిది జీవితం వేర్వేరు కోణాలు ప్రదర్శిస్తుంది. ప్రస్తుత సమాజం లొ జరుగుతున్న

సాహితీ
శిఖరాలు

# దేవరకొండ బాల గంగాధర తిలక్

పరిణామాలకు దర్పణం లాంటిది.
ఆల్‌ఖేదా నుండీ ఆర్ యస్
యస్ వరకు వారి వారి విధి
విధానాలవల్ల
ఇంగిత జ్ఞానం కోల్పోవటం మనం
చూస్తున్నాం వాటి పరాణామాలు
చూస్తున్నాం.

"త్రిబుజాకారంలో బిగించబడీన
మూడూ అధం ముక్కల ప్రిజం
మధ్య, ఏ వస్తువు అయినా
వేరువేరు రకాలుగా కనిపిస్తుంది.
జీవితం కూడా త్రిబుజాకార గాజు
గొట్టమ్ లాటీదీ" అని చెబుతాడూ
తిలక్
ఇదే కవితలో  గజానికొక
గాంధారి పుత్రుడూ గాంధీ గారి
దెశ మ్ లొ అంటాడూ దీని లొని
నిజమెం తొ మనం సూస్తున్నాం
మరొ ఉదాహరణ  కాస్మొపాలిటన్
అన్న కవితలో
సకలసిధాంతాలు, మతాలు
,ఇజాలు, సైటీఫీక్ నిజాలు అన్ని
కలబొసి రగరిం చి ఒకెఒక
రహస్యం కను కొన్నారు
దెవుడూ, మానవుడూ వీరు ఇద్దరె
ఈ అనంత విస్వమ్ లొ మూర్ఖులు
ఏ కోణం నుండి చూచినా వీరు
మిజరబుల్ ఫైల్యూరర్స్
రాణపురుషుల నుండి చరిత్ర
మహానీయుల వరకు ఎవరు ఏ
నిజాన్ని ప్రవేశపెటిన ఏదీ సంపూర్ణ
సాధించలేకపొయారు

అని తిలక్ వ్యక్తపరుస్తాడూ
కెవలం తిలక్ మాత్రామె రాయగల
కవితలు [ప్రార్ధన] [ఆర్తగీతం]
ఆచరణ లేకుండా సుభాషితాలను
వల్లె వెస్తూఉండే పెద్దంమనుసులు,
పవిత్రులు, పతివ్రతలు, భక్తులు,
సిద్ధాంతకర్తలు మొదలగువారి వల్ల
దేశానికి జరిగే కిడూ గురించి తిలక్
ఆక్రొశమే ఈ ప్రార్ధనా గీతమ్

దెవుడా రక్షిం చు నా దెశాన్ని
పవిత్రుల నుండి పతివ్రతల నుండి
నీతులు రెడూ నాల్కలచాచి బుసలు
కొట్టే
నిర్హెతుక క్రుపా సర్పాల నుండి
లక్ష లాది దెవుల్ల నుండి వారివారి
పూజారులనుండి దెవుడా
కత్తి వాదరకు తెగిన కంటమ్
లొ హటాత్ గా ఆగి పొయిన
సంగీతాన్ని వినిపిం చు
మానవ చెరిత్ర పుటలలొ నెత్తురొలికి
మాసిపొయిన అక్ష రాలను
వివరించు
రహస్య స్ఫ్ష్టి సానువుల నుండి
జారిపడే
కాంతి జలపాతాన్ని చుపించు
అంటూ ఛావూపూట్టూ కల మధ్య
సందేహం లాటీ ది జీవితం ఆని
ప్రార్దిం చటమే ఈప్రార్ధనాగీతం
ఆలాగే తనెంత, మానవతా వాదొ,
ఈఆర్తగీతంలో తెలుస్తుంది.

నెను చుశాను నిజంగా
మూర్తిభవించిన దైన్యాన్ని,
హైన్యాన్ని క్షుభితాస్రు
కల్లొల నిరధుల్ని గచ్చత్
శవాకారవికారుల్ని
ఇది ఏనాగరికతకు ఫలస్రుతి
ఏవిజ్ఞాన ప్రకర్హకు ప్రకృతి ఏ
బుద్దదేవుని జన్మభూమికి గర్వస్రుతి
అంటూ ఈ నాగరికతారణ్య
వాసాన్ని భరించలెను అంటాడూ
తిలక్ తనకవితద్వారా మరొ కవిత
[శీఖరారొహన] లో కాలానికి ఒక
రూపం లేదు దానికిపాపం కుడా
లేదు
కాలం అద్దం లాంటీ
ది అంధయుగమైనా,
స్వర్ణాయుగమైనా, అది మన
ప్రతిబింబమ్ అంటూ
సంప్రదాయభిరువుకి , అస్యాతత్ర
వితంతువుకి , వసంతం లేదు
సాహసి కాని వాడూ
జివనసమరానికి, స్వర్గానికికుడా
పనికిరాడూ
హిమసుందర స్రుగమైన ఎవరెస్టు
నుఒక్క టేన్సిగె ఎక్కగలడూ
సుమన సుందరమైన వసంతగీతం
తొ ఉగాది ని ఆవ్హా నించ గలడూ
ఇలాం టీ మధురమైన, మరపు
రాని కవితలు ఎన్నొ తిలక్
అమ్రుతంకురిసినరాత్రిలో
చుడవచ్చు

గతమంతా, తొలుబొమ్మలాడీన,
ఒకతెర.
వర్తమానం నీ కన్నులు కప్పిన పొర
పాము కొరా, డేగరెక్కా, ఈకాలానికి
చిహ్నం
పూలతెనా, నెమలిరెక్కా,
కమిధ్యాప్రమాణమ్

అందుకె నెస్తం జివితమె ఒక జూధం
ఖెదానికి మొదానికి లేదులె బేదం
★★★

# గుర్తుకొస్తున్నాయి ..

1950–75 లో పుట్టిన వాళ్ళు ఒక ప్రత్యేక తరానికి చెందిన వాళ్ళం. చాలా సాధారణ స్థాయి బళ్ళో చదువుకున్నా, దాదాపు ఆ తరం వాళ్ళు అన్ని విషయాలలో నిష్ణాతులుగా కనిపిస్తారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోకున్నా, ఆ భాష మీద ఉండే పట్టు అమోఘం. ఒక్క ఆంగ్లమే కాదు చదువుకొన్న ప్రతి విషయంలో ఎంతో ప్రతిభ చూపించేవాళ్ళు లెక్కలు, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం ఇంకా అనేక విషయాలు ఎంతో శ్రద్ధతో నేర్చుకునేవాళ్ళు.పోటీ చాలా ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో అదేమంత గొప్ప విషయంగా కనపడకపోవచ్చు, కానీ ఆనాడు ఉన్న సామాజిక –ఆర్థిక పరిస్థితులకు సాధించింది చాలా ఎక్కువ అనే చెప్పుకోవాలి.
దాదాపు ప్రతీ కుటుంబంలో కనీసం నల్గురు నుండి ఆరుగురు పిల్లలు ఉండేవాళ్ళు. ఇంత పెద్ద కుటుంబం కేవలం తండ్రి సంపాదన పైనే ఆధార పడేది... అంటే అందరికీ కడుపునిండా తిండి దొరకటమే కష్టం అయ్యేది.

పొద్దున్నే చద్దన్నం, మధ్యాహ్నం మామూలు భోజనం ఉండేది. రాత్రికి కూడా అంతే.
పండగ రోజుల్లో మాత్రం కాస్త ప్రత్యేకంగా ఉండేది. బొగ్గుల కుంపటిలోనో, కట్టెల పొయ్యిలోనో వంటలు చేసి, ఇంత మంది పిల్లలను పెంచిన ఆ నాటి తల్లుల ఋణం ఎంత ఇచ్చినా తీర్చుకోలేరు .దాదాపు అందరం దుంపల బడిలోనో ప్రభుత్వ ఉచిత పాఠశాలలోనో చదువుకొన్న వాళ్ళే. చాలా మంది డిగ్రీ చదువులకు వెళ్ళేవరకూ చెప్పులు లేకుండా నడిచిన వాళ్ళే. ఆ రోజుల్లో చాలా సాధారణంగా ఉండేది. బడి చదువులు అయిన వెంటనే తల్లి–దండ్రులు తమ బిడ్డలకు ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునేవాళ్ళు.
ఆ రోజులల్లో ప్రభుత్వ డిగ్రీ చేసి PG చేసిన వాళ్ళు తక్కువే.ఆ తరం వాళ్ళకి సినిమా, రేడియో తప్ప వేరే వినోదం ఉండేది కాదు. మూడు అణాలు ఇచ్చి తెరకు దగ్గరగా కూర్చొని చూసిన సినిమాలు ఎన్నో. అదీ కాకుండా, రేడియోలో పాత కొత్త పాటలు వినటం ఎంతో ఇష్టంగా ఉండేది. ఘంటసాల వెంకటేశ్వరరావు, పిఠాపురం నాగేశ్వరరావు , మాధవపెద్ది సత్యం, సుశీల, లీల, జిక్కీ గార్లు పాడిన తెలుగు పాటలు అంటే పడి చచ్చేవాళ్ళు . ఇక హిందీ పాటల విషయానికొస్తే, పాటల ట్యూన్ ని బట్టి సంగీత దర్శకులెవరో చెప్పేవాళ్ళు . SD బర్మన్, నౌషాద్, మదన్ మోహన్, శంకర్ జైకిషన్, లక్ష్మీ కాంత్ ప్యారేలాల్,కళ్యాణ్ జీ ఆనంద్ జీ ... ఒకరేమిటి, ఎన్ని పేర్లు చెప్పుకోవాలో తెలియదు. ఈ సంగీత సామ్రాట్టులు అందించిన పాటలు ఈనాటికీ శ్రోతల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి.

ఆ తరం వాళ్ళకు ఉన్న మరో వినోదం పగలు గూటిబిళ్ల గోళీలాట ఏడుపెంకులాట బుచ్చలాట రాత్రికి హరికథలు బుర్ర కథలు నాటకాలు చూడటం ఇదే వినోద కాలక్షేపం. ఈ నాటికీ దాదాపు అందరూ 48–70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాళ్ళే అయ్యుంటారు ..అయినా ఉత్సాహం ఏమాత్రం తగ్గక ఇంకా యువకుల్లా కనిపిస్తున్నవాళ్ళే . ఈ వయసులో కూడా చిన్నప్పటి స్నేహితులను పేరు పేరునా గుర్తుంచుకొని పిలుస్తున్న వాళ్ళే .

**వాళ్ళల్లో మీరు ఒకరైఉండి,ఆ తరానికి మీరు చెందిన వాళ్ళైతే , ఇంకేముంది , కాగితం కలం పట్టండి , మీ జ్ఞాపకాలన్నీ పోగేయ్యండి . మీ చిన్ననాటి తమాషా సంఘటనలు , తీయని మధురానుభూతులు , మీ అందమయిన ఫోటోలు మాకు పంపండి ప్రచురిస్తాం . ఉత్తమ జ్ఞాపకాల దొంతరకు బహుమతి కుడా ఉంది సుమా !**

# ఓ భావుకుని జ్ఞాపకాల సంతకాలు..

బి హెచ్ గౌరీ శంకర్

.

ఇదీ నా స్వభావం, పక్షులదీ ఇదే, ఏమంటే వసంతంలో వెర్రిగా రాగాలు పోయే కోయిలలు శిశిరంలో పాటలు పాడిన దాఖలాల్లేవు

వాడ్రేవు చినవీరభద్రుడు గారి కథల సంపుటిని చదివిన వారికి ఈ కవి కోకిల కవితా పంక్తులు గుర్తుకు రాకపోతే వారా కథలు 'మనసు'తో చదవలేదు అనుకోవాలి. రచయిత పాఠకుల మధ్య సంగీత సాహిత్యాల అనుబంధం ఉంటుంది. కథల్లోని 'లయ' నడకలు పాఠకున్ని రచయిత ప్రపంచంలోనికి తీసుకువెళ్తాయి. 'అక్షరాలకు తడి ఉంటుంద'ని ఓ కవి మిత్రుడు చెప్పాడు. ఈ కథలంతటా తడి, ఆర్ద్రతలతో పాటు ఆవేదన, ఆలోచనలు కూడా కనిపిస్తాయి. కదిలిస్తాయి. వీరలక్ష్మి గారు తన 'కథా సమయం ఆసన్నమైంది' చినవీరభద్రుడి చేతివేళ్లగా పరుశువేది అంటుకొని ఉందని చాలామంది అంటారు అంటూనే వాడు ( ఈమె రచయిత గారికి అక్కగారు) ఏ అక్షర సమూహం తాకిన అది సమ్మోహనకరమైన సాహిత్యరూపంగా మారిపోతుందంటారు. ఈ కథల వెనుక 'రచయిత' భావుకతను దర్శించిన ఎవరికైనా ఆమె మాటల్లో 'వాస్తవం' అవగతం అవుతుంది. చినవీరభద్రుడు గారి కథా సంకలనంలో 35 కథలు ఉన్నాయి. మూడున్నర పదుల జీవితాలున్నాయి. ఆ జీవిత సత్యాలు వెనుక ఆవేదన, ఆర్తి, ఆకలి, నమ్మకాలు, విశ్వాసాలు, 'బ్యూరోక్రసి', 'హిపోక్రసి', సమాజ గమన (వి)చిత్రాలు ఇలా ఎన్నో పార్శ్వాలు కనిపిస్తాయి. పఠితకు విభ్రమణం కలిగిస్తాయి. ఈ కథలన్నీ 1990 నుంచి 2023 వరకు రాసినవి. మొదటి భాగంలో సహజమైన 'యువ' సమయ 'యవ్వన' స్మృతుల అక్షర రూపం. రెండవ, మూడవ భాగాలలో వ్యక్తి క్రమానుగతి వ్యక్తిత్వ వికాస చిత్రాలు 'దృశ్య'మానమవుతాయి. కథలన్నీ ప్రత్యక్షసాక్షీ' అనుభవాలే...

ఈ కథలలో రచయితలోని రెండు ప్రపంచాలు కనిపిస్తాయి. వాటి మధ్య ఘర్షణ కనిపిస్తుంది. 'మనిషి తనను తాను అన్ని కోల్పోయిన తరువాత కలిగిన పరితాపం, పశ్చాత్తాపాలు ఓ ముగింపు ఇవ్వలేని కవితా పంక్తులని తిలక్ చెబుతారు. కారణాలు అనేకం. రచయిత కేవలం భావుకుడే కాదు. భావుకతను ఆలోచనాత్మకంగా కథలలోనూ, 'చిత్రాలాలోనూ అనువదించగల సమర్థ అక్షరశిల్పి. 'కథ' ప్రారంభం, ముగింపులు ఆశ్చర్యానుభూతి కలిగిస్తాయి. కేవలం ఎనిమిది మాత్రమే ప్రథమపురుషలో ఉంటాయి. ఓ చినవీరభద్రుడి గారి కథలలో (తొలి కథలు) స్త్రీ పురుష సంబంధాలలోని సున్నితమైన అంశాల మధ్య రాపిడి వెనుక మానవ వ్యక్తిత్వ చిత్రణ ఉంది. స్త్రీలు స్వాతంత్ర్యం గురించి వేసిన ప్రశ్నలు ఉన్నాయి. 'సశేష ప్రశ్న' 'ఆకాశం' 'శరణార్థీ ఇందుకు ఉదాహరణ. క్రమానుగతిలో సమాజరీతులు రచయితలో విశ్లేషణాత్మకతకు వాస్తవిక దృక్కోణం 'విషయాన్ని' అందిస్తుంది. ప్రథమభాగంలోని పై కథలకు రెండవభాగంలో చాలావరకు 'విశ్లేషణ' కనిపిస్తుంది. వాటి వెనుక పాత్రల వేదన, సాధన ' ఏ స్థాయదో కూడా అక్షరరూపమవటం ఆయన కథన శిల్ప చాతుర్యానికి మచ్చుతునక. మూడవ భాగంలో ఆయన ఓ అధికారిగా విధి నిర్వహణలో తెలుసుకున్న అంశాలు ఉన్నాయి. వాటి 'కథనాలు' వెనుక 'వ్యక్తి' 'వ్యవస్థ'లకు మధ్య అధికార, ప్రజల అకాంక్షల నడుమ ఓ యుద్ధ నేపథ్యంను కథల్లో చూపిస్తారు. కథకు 'శీర్షిక'నుంచడం ఒక సాహితీ పరమైన ఫీట్. ఉదాహరణకు 'శరణార్థి', 'వెయ్యేనుగుల ఊరేగింపు' 'సశేష ప్రశ్న' ' సొంత ప్రపంచం', 'పరాయి ప్రపంచం' 'ట్రాఫికల్ ఫేవర్ ' అమృతం' 'మాప్ మేకింగ్' 'నమ్మదగ్గ మాటలు ' 'రాముడు కట్టిన వంతెన' కాపాడుకోవలసిన వాళ్ళు' ఇలా రాస్తూ పోతే మూడున్నర పదుల కథల పేర్లు రాయాలి. స్థలాభావం అంగీకరించదు. కథల్లోని

జ్ఞాపకాలు

# గుర్తుకొస్తున్నాయి ..

ఎన్నెన్నో వ్యాఖ్యానాలు వ్యక్తుల అంతరాలను, అంతరంగాలను వర్ణనాత్మకంగా 'వినిపిస్తాయి'. సంప్రదాయాల మాటున వివాహం కూడా మనుషుల మధ్య దూరాన్ని సహజంగా కలిగి ఉంటాయని "రావి చెట్టునీ, వేప చెట్టుని కలిపి పెంచుతారు... సంప్రదాయంలో మా వివాహం నాకు అతన్ని, అతన్ని నాకు తోడు ఉంచింది. అంతే' చనిపోయిన భర్త నుండి స్వాతంత్ర్యం పొందినదా అనే ప్రశ్నకు ఆమె సమాధనం ' స్వతంత్రం నా జీవితంలో ఎప్పుడూ ఉంది. అప్పటి స్వేచ్ఛ నా భర్త ఇచ్చినది. యిప్పుడు నాకు నేను ఇచ్చుకున్నది' సిద్ధాంతాల నుంచి, జీవన పద్ధతుల మీద నుంచి జీవితాన్ని నడపకూడదనే వ్యాఖ్యానం వెనుక 'నీతి సూత్రం వర్తమానంలో ఎక్కడో జారిపోతుందనిపిస్తున్నది. ఆర్థికపరమైన స్వేచ్ఛ, చక్కని ఉద్యోగం, సంపదలు, పిల్లలు.. ఇవేవీ ఎందుకు ఆనందం ఇవ్వటం లేదు. ' మేము ఆనందంగాలేము' అనేది ఎక్కువ విషాదం, 'శరణార్థి' కథానాయికక ఇదే చెబుతుంది.

కథనాయిక మొత్తం సారాంశాన్ని ప్రారంభ వాక్యంతోనే 'చెప్పేయటం' ఈ కథలో చూడవచ్చు. 'మంచు తెరలు' కథలో ఆరంభ వాక్యం తనకి సర్వ్ చేయబడిన ఐస్ క్రీంని పట్టించుకోకుండా ఆ యువకుడు మా అందరిని ఉద్దేశించి అశాంతిగా అడిగాడు. 'అయితే మానవ సంబంధాల్లోని క్లాష్ ని తొలగించలేమనే అంటారా?".. కథలు జీవితాన్ని సంపూర్ణంగా ఆవిష్కరించలేవు.

జీవనశకలాలను మాత్రమే ప్రదర్శించగలవు. కానీ.. శకలాల వెనుక శిథిల చైత్యాల రూపురేఖలు విస్తృతంగా విస్తరించగల అవకాశాలున్నాయి.. ఇవి సంపూర్ణమా అసంపూర్ణమా అనే సంశయం సహజం. తరచి చూసుకోవలసినది 'కథ'కు మూలమైన వారే! అక్షరాలకు తడి, సుడి ఎంత లోతుగా ఉంటాయో, హృదయాలను ఎలా చుట్టుముట్టి అలజడి చేస్తాయో' ఈ కథలలో కనిపిస్తుంది. 'రాముడిలో గొప్పతనం ఏమిటంటే తనని అనుసరించిన ప్రతివాణ్ణి రామునిగా మార్చేస్తాడు." "నేను మనుషుల్ని వదులుకునే విద్య నేర్చుకున్నాను గానీ, కలుపుకోగలిగే విద్య నేర్చుకోలేకపోయాను' అనే వాక్యాల అంచుల్లో వ్యక్తిత్వాల్లో తగ్గిపోతున్న, తరిగిపోతున్న 'దగ్గరితనం', అది నేర్పని వాతావరణం విశ్వరూప సమానంగా నాకనిపించింది. 'తనని తాను వదులుకోవడానికి సిద్ధపడే వాళ్ళకే రాముడు ఎక్కువ సన్నిహితుడు అనిపించింది.' అనే ముగింపు... జీవితాలలో 'మనుషుల' పట్ల నమ్మకాన్ని అవసరాలకు 'అంతం' లేదనే చెబుతుంది. ఈ పుస్తకం నిండా ఇటువంటి వ్యాఖ్యానాలు కోకల్లలు.. ఎల్లలు లేని సంద్రం ముందు 'సెల్' లో తనను తాను దాక్కుని మురిసిపోయే నత్త గుల్లలుకు మనుషులు చిహ్నాలు.. కాదనగలమా...

★★★

# కార్తిక మాస 'వన' సమారాధనలు



కార్తీక మాసం వచ్చిందంటే గుళ్ళు గోపురాలు భక్తులలో కిటకిటలాడతుంది, తోటలు కోటలు అన్నీ వనభోజనాలతో కళకళలాడుతుంటాయి.

పండుగల పేరు చెప్పుకుని ఎవరికి వాళ్ళు. పిండి వంటలు వండుకుని తినటంలో పెద్ద గొప్ప ఏముంటుంది, నలుగురూ కలిసి నవ్వుతూ, ఆడుతూ పాడుతూ వనాల మధ్య వంటలు వండుకు తింటే ఆ ఆనందమే వేరు.వీటినే మన పూర్వీకులు వనభోజనాలు అనే వారు.

అదీకాక, . ప్రతిరోజు నగరాల్లో కాలుష్యం మధ్య . కాలక్షేపం చేస్తూ, రణగొణ ధ్వనుల మధ్య యాంత్రిక జీవనం గడిపే వాళ్ళకి కాస్తంత ఆటవిడుపుగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో స్వచ్ఛమైన గాలి పీలుస్తూ ఒక్క రోజున్నా గడిపితే, మానసికంగా శారీరకంగా కాస్తంతైనా రేచార్జ్ అవుతారని ఈ వన భోజనాలను కనుగొని వుంటారు.

మొదట్లో మా ఆఫీసుల్లో కూడా మనిషికింతని డబ్బులు వేసుకుని వన భోజనాలు నిర్వహించేవాళ్ళు సతి రోజూ ఆఫీసులో పని ఒత్తిడిలో ఎడమొఖం పెడ ముఖంలా ఉండే వాళ్ళు, ఆ రోజు మాత్రం ఒకర్ని ఒకరు పలకరించుకుంటూ కులాసాగా కబుర్లు చెప్పు కుంటు , రకరకాల ఆటలు ఉడుతూ, ఎదుటి వారిని ఆట పట్టి స్తూ అనందంగా గడిపే వాళ్ళు .

కాని రాను రాను ఎవరికి వాళ్ళు విడి విడిగా వన భోజనాలకు వెళ్ళటం మొదలు పెట్టారు. ఏమిటా అని ఆరాతీస్తే, ఎవరి కులం వాళ్ళు వాళ్ల వాళ్ళకి వనభోజనాలు ఏర్పాటు చేయుంతో అటు వైపు మొగ్గు మాపుటం మొదలు పెట్టారని తెలిసింది. కొంత మంది కలసంఘాల వాళ్ళు ఈ వన భుజనాలు ఏర్పాటు చేస్తే, తమకులం ఓట్లతో రాజకీయ నాయకుడు అయిపోవాలనే కోరికతో ఏర్పటు చేస్తున్నారు. చివరకు వనభోజ నాలు కాస్తా కుల భోజనాలుగా మారిపోయాయి.

పచ్చని చెట్ల కింద కుర్చుని, స్వచ్ఛమైన గాలిపీలుసూ ఆహ్లాదకరమైన వాతవరణంలో ఆనందంగా అరమరికలు మరచి



గడపాల్సింది పోయి, కులం పేరుతో మతం పేరుతో మళ్ళీ అదే రొచ్చులో విద్వేషపు విశాపుగాలులు పిలుస్తూ కుంచితపు ఆలోచనలతో రోజంతా గడపటం వల్ల ఎటువంటి ఉపయోగం వుంటుంది చెప్పండి , ఈ కుల భోజనాలు నిర్వహించే వాళ్ళే చెప్పాలి మరి . డబ్బున్న మారాజులు కొంత మంది ఒక అడుగు ముందుకేసి, గోదావరి కృష్ణా నదుల్లో పడవల మీద వనభోజనాలు. ఏర్పాటు చేస్తున్నారు.

ఇందుకోసం ప్రభుత్వం వాళ్ళు కూడా పెద్ద మర పడవలను సిద్ధం చేసి అద్దెకిస్తున్నారు. రాజమండ్రి నుంచి బద్రాచలం వరకూ గోదావరి నదిమీద సాగే ఈ ప్రయాణాలు ఎంతో అనందం అందిస్తాయి అనటంలో ఏ సందేహం లేదు.

పోలవరం డామ్ నిర్మాణంతో ఆ అందాలను ఆస్వాదించటానికి అవకాశం లేకుండా పోయింది. అన్నట్టు, అందాల రాముడు అనే అక్కినేని గారి చిత్రంలో మనకు అందంగా గోదావరి నదీ పరివాహక ప్రాంతాల ఈ సోయగాల కనపడ తాయి. ఆ చిత్రంలో రెండు మర పడవల్లో రాజమండ్రి నుంచి బయలు దేరతారు, అందులో ఒక పడవ ధనికులకు చెందినది కాగా మరొక పడవ మధ్య తరగతి చెందిన ది . పడవలురెండు గోదావరి నది తీరాన అక్కడక్కడ ఆగటం, వంటలు చేసుకుని అందరూ ఆనందంగా తినటం, వారిమధ్య చిన్నచిన్న తగాదాలు, గిల్లికజ్జాలు , ఆటపాటలతో గడపటం చాల బాగుంటుంది .ఆ చిత్రాన్ని ఇంత అందంగా "తీర్చిదిద్దిని వారు కళాదర్శకుడు బావు. మధ్యతరగతి మనుషుల ఆత్మగౌరవానికి ప్రతీకగా కథా నాయకుడు నిలవగా, ధనిక వర్గ అహంకారానికి ప్రతీకగా ప్రతినాయకుడు నిలుస్తాడు. చిత్రం చివరకు తను కుడా మధ్య తరగతి వర్గం నుంచే వచ్చానని తెలుసుకుని కధానాయకు డికి తన కూతురుని ఇచ్చి పెళ్ళి చెయ్యటం తో కథ సుఖాంతం అవుతుంది.

కుల ఉన ద్ధరణ కోసం ఈ వన భోజనాలను వేదికగా చేసుకోవటం గోదావరి జిల్లాల్లో దాదాపు 20 ఏళ్ళ క్రితమే మొదలైనా, ఇప్పుడు రాష్ట్రం మొత్తం ఐదే ట్రెండు నడుస్తోంది. గతంలో ఆధ్యాత్మిక కార్యక్రమంగా ఈ వనభోజనాలు కొనసాగేవి . నేడవి తమ సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు ఉపయోగించుకుంటున్నారు. ఏది ఏమైన వన సమారాధనలు కాస్తా కుల సమరాధనలుగా రాధనలుగా మారటం ఒ కింత బాధాకరమైన విషయమే

★★★

సీరియల్

# విధి విన్యాసం

## సీరియల్



రాయప్రోలు సుజాతా

. నాతో పోల్చి చెప్పావు కాబట్టి, అప్పటి నా సిట్యువేషన్ చెప్తాను. అతను ఒక సంవత్సరం నా వెంట తిరిగినా, వాళ్ళ తల్లిదండ్రుల అంగీకారం వచ్చేవరకు నేను ఒ.కె. చెయ్యలేదు. నా కంటే అతను ఏడేళ్ళు పెద్ద. మంచి సంపాదన లో ఉన్నాడు. అతనికి నేను తప్ప వేరే గర్ల్ ఫ్రెండ్స్ లేరు. మా మావగారు పెళ్ళి ఖర్చులకి డబ్బులివ్వక తప్పదని, మా నాన్నగారు ఇవ్వనని, ఇద్దరూ పట్టుదల పడితే తన సంపాదన లోంచి కొంత, అప్పు చేసి కొంత వాళ్ళ పెద్దవాళ్ళకి తెలియకుండా మా నాన్నగారికి ఇచ్చి ఆయన్ని కన్విన్స్ చేసి నన్ను చేసుకున్నవాడు. పెళ్ళయాక కొన్నేళ్ళ పాటు, ఆ ప్రేమ మంచితనం కొన సాగింది కాబట్టి నాకు చదువు ఉద్యోగమైనా వచ్చాయి. లేకపోతే కథ ఇంత వరకూ సాగేది కాదు. అన్నట్టు మధు రియల్ ఎస్టేట్ బిజినెస్ కాబట్టి పెద్ద పార్టీ లయితే ఆరు నెలలకో, సంవత్సరానికో ఓ పెగ్ తప్పదని తన మైనస్ ఓపెన్ గా చెప్పినపుడు చాలా పొంగిపోయాను. మన ఆడపిల్లలది ఒక చిత్రమైన మనస్తత్వం! తక్కిన వాళ్ళ ప్రేమ వేరు నా ప్రేమ వేరు, నేను నా ప్రేమ బలంతో, స్వచ్ఛతతో, ఆ అలవాటు మానిపించేస్తామనుకుంటాం. ఎంత అమాయకత్వమో కదా! నేనూ అలాగే అనుకున్నాను. వ్యసన పరుడి ప్రేమ పెళ్ళికి ముందు, పెళ్ళయిన కొత్తలో ఉన్నట్టు ఉండదని, దాని గాఢత ఏళ్ళు గడిచే కొద్దీ పలచనయి పోతుందని, అందం అలవాటైపోయి చవకయిపోతుందని తెలీలేదు. ఆరునెలలకి ఓ సారి అన్న పెగ్ కాలం గడుస్తున్నకొద్దీ, నెలకి, వారానికి, ప్రతీరోజుకి మారిపోయింది. పెగ్ కాస్త, క్వార్టరు, హాఫ్, ఫుల్ లోకి మారి, ఆ తాగుడు తుఫాను లో సంసారం కొట్టుకు పోకుండా కాపాడుకోడానికినా ఈ చేతుల బలం చాలడం లేదు. ఇప్పుడది సునామీ గా ప్రభంజన వేగంతో నన్ను కబళించడానికి చూస్తోంది.

వివాహ వ్యవస్థ అంటే నీకు నమ్మకం ఉందా? ప్రశ్నించుకో! ఈ, రోజు పెళ్ళి చేసుకుని ఆరునెలల్లో విడాకులు తీసుకొని. మళ్ళీ ఆరునెలల్లో డైవోర్స్ గా మరో పెళ్ళికి సిద్ధపడే తత్వం నీదయితే నేను చెప్పడానికి ఏమీ లేదు. అలాకాదు పెళ్ళిని గౌరవిస్తాను అనుకుంటే మాత్రం నేను చెప్పినట్లు చేసి చూడు. నువ్వంటే అతనికి చాలా ఇష్టం కాబట్టి రేపు ఓ చిన్న పని చెయ్యి. ఇదో లిట్మస్ టెస్ట్ లాంటిదనుకో! వెళ్ళి అతన్ని కలిసి మీ ఇంట్లో విషయం తెలిసిందని వాళ్ళు సంబంధం మాట్లాడటానికి అతని ఇంటికి వస్తామంటున్నారని చెప్పు. అతని రియాక్షన్ చూడు. తరువాత అతని గురించి బాగా తెలుసుకోవాలంటే మీ అన్నయ్య శివ సహాయం తీసుకో. అతను ఏ ఊర్లో ఉన్నా అక్కడి నుండే నీకు సహాయం చేయగలడు. అతనికున్న సర్కిల్ అలాంటిది. ఆ సహాయంతో నువ్వు శశాంక్ గురించి పూర్తిగా ఎంక్వయిరీ చేసి తెలుసుకో. ఇవన్నీ నీకు సంతృప్తి కరంగా ఉంటే..... అప్పుడు ఆలోచించు.అంజు ఆకాలేజీ లో చదివి మూడేళ్ళు దాటింది. నువ్వు నీ ఫోర్త్ ఇయర్ లో అడిగినా తన గురించి ఆ కాలేజీలో చెప్తారు. అదీ మనం నడిచిన నేల మీద మనం వదలాల్సిన జాడ.

సీరియల్

# విధి విన్యాసం

**జరిగిన కథ**

రజనీ గురించి శుభవార్త విన్న విజయ తమ పరిచయం జ్ఞాపకం చేసుకుంటుంది. ... ఇద్దరు పిల్లల తల్లి విజయకు, టెంత్ చదివే రజనీకి స్నేహం ఏర్పడుతుంది. ఆవయసులో రజని ప్రేమలో పడడం విజయకు నచ్చదు. తను ప్రేమించిన మధు గురించి, తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి చెప్పి విజయను కన్విన్స్ చేస్తుంది రజని. కొన్ని సంవత్సరాల పాటు ఇద్దరిమధ్య కమ్యూనికేషన్ ఉండదు. తరువాత ఒకే మండలంలో టీచర్స్ గా కలుస్తారు. రజనీకి విజయ పిల్లలు శివ, అంజు అంటే చాలా ఇష్టం. రజనీకీ శ్రీ ధన్య, శ్రీ నిధి ఇద్దరు పిల్లలు. ఆమె భర్త మధు పెద్దగా ఎవరితోనూ కలవడు. అతనికి యాక్సిడెంట్ అయి ట్రీట్మెంట్ తీసుకుంటాడు. శివ, విజయల మధ్య బంధాన్ని చూసి తనకూ ఒక బాబు ఉంటే బావుండును అంటుంది విజయతో రజని. విజయ ఇంట్లో ఇంజనీరింగ్ చదువుతున్న మరిది కూతురు రేణు ప్రేమలో పడి అతన్నే చేసుకుంటానంటుంది. విజయ, రఘు నచ్చచెప్పినా వినదు. రజనీ చిన్నపుడే పెళ్ళి చేసుకుని బావుంది కదా అని ఆర్గ్యూ చేస్తుంది. ఆ మాటలు తలుపు అవతల నుంచి విన్న రజనీ బాధపడి తన జీవితం గురించి రేణూ కి ఉత్తరం వ్రాస్తుంది.

**ఇక చదవండి**

అయినా ఆడపిల్ల తన కాళ్ళ మీద తాను నిలబడి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చిన ఆత్మ విశ్వాసంతో పెళ్ళి చేసుకుంటే ఆ థ్రిల్ వేరే కదా! శశాంక్ గురించి నెగిటివ్ గా తెలిస్తే బాధపడకు. ప్రపంచం నా భర్త మధు, శశాంక్ లాంటి వాళ్ళతోనే భగవంతుడి చేత సృష్టించబడలేదు. చాలా మంచివాళ్ళు, నిఖార్సయిన వాళ్ళు కూడా ఉంటారు. అలాంటి వాళ్ళని నేను కలిసాను. లేకపోతే ఈపాటికి పురుష ద్వేషిణిగా మారిపోవాలి నేను. ఇప్పటికీ ప్రేమకి, ప్రేమ వివాహానికి నేను వ్యతిరేకిని కాను. ప్రేమ అంటే చాలా గౌరవం నాకు. ఒకటే విషయం గుర్తు ఉంచుకో. ఈ వయసులో మనకి నచ్చిన విషయాలే, మరో నాలుగేళ్ళకి నచ్చవు. పెళ్ళికిముందు, మధుకి వాళ్ళింట్లో చేసే గారాబం నాకు చాలా నచ్చేది. దాని వల్ల అతను డిపెండెంట్ గా మారాడు. ఆ డిపెండెన్సీ పెరిగిపోతూఉంటే సంవత్సరాలు గడిచే కొద్దీ దాన్ని భరించలేకపోయాను. ఇది నీలో వ్యక్తిత్వం పూర్తిగా వికసించే వయసు కాదు.. నీలో ఆ పూర్ణత వచ్చింది అని పెద్దవాళ్ళకి అనిపించినపుడు నీ నిర్ణయాలు గౌరవించ బడతాయి.

దొడ్డమ్మ ఆ రోజు కోవెల నుంచి వెంటనే రావడానికి కారణం నేను. మా పాప ధన్య నాతో ఉంది. అదెక్కడ దొడ్డమ్మ తో మేము కూడా ఈ వీధి చివరే ఉంటున్నామని చెప్పేస్తుందో అని భయపడి పారిపోయాను. అవును. మేము ఇదే వీధి చివర నున్న పెద్ద ఇంట్లో ఓ వాటా లో ఉంటున్నాం. ఈ సంగతి ఆ రోజు మేడమ్ గారితో ఫోన్ లో వీడియో కాల్ మాట్లాడుతున్నపుడు తెలిసింది. దొడ్డమ్మ కి తెలీకుండానే ఆ ఇల్లు ఖాళీ చేసెయ్యాలని అనుకున్నాను. పెదనాన్న గారికి కొంత వరకు నా జీవితం లో నిజాలు కొంతవరకు తెలుసు. రెండు మూడు సార్లు ఆయన దయతోనే కొన్ని ఇబ్బందులలోంచి బయట పడ్డాను కూడా. అందుకే ఆ సాయంకాలం పెదనాన్న గారికి ఫోన్ చేసి

సీరియల్

# విధి విన్యాసం

కోవెల నుంచి మాట్లాడకుండా వచ్చేసినందుకు నా గిల్టీ ఫీలింగ్ చెప్పాను. ఆయన దొడ్డమ్మకి తనేదో నచ్చచెప్తానని హామీ ఇచ్చారు. కానీ ఈ, రోజు కూడా ఆవిడ సెలవు పెట్టారని తెలిసి ఎలా ఉందో అని రాత్రి చూడడానికి వచ్చాను. అలా వచ్చి వినకూడదని సంస్కారం అడ్డుపడుతున్నా మీ సంభాషణ పూర్తిగా విన్నాను. రేపు ఎలాగన్నా నీకు ఈలెటర్ కాలేజీలో అందేలా చేయాలని నా ప్రయత్నం.

ఇంకా నేను చెప్పన మాటల్లో అబద్ధం ఉందనుకుంటే మేము అద్దెకి ఉండే ఇంటి ఓనర్ ని అడుగు. ఈ వీధిలో సైకిల్ మీద వచ్చి పాలు పోసే అబ్బాయిని, ఆ ఏరియాలో పనిచేసే పనిమనిషినీ, వీధి మొదట్లో ఉన్న రిక్షా వాళ్ళని,. ఆ ఇళ్ళలో ఉండే మీ కాలేజ్ మేట్స్ ని ఎవరి నన్నా అడుగు. రజని టీచర్ జీవితం ఏమిటో వాళ్ళు చెబుతారు. యాతన అంటే మనం ఊపిరి తీసుకోవాలి. జీవించాలి అనుకుంటాం. కానీ మన ముక్కుని మరెవరో బలంగా నొక్కి మూసేస్తూ ఊపిరి తీసుకోకుండా చేస్తూ ఉంటారు. అప్పటి స్థితే యాతన! దానికి నిర్వచనం నా జీవితం.

ఇది మీ దొడ్డమ్మ గారికి చూపించు తప్పకుండా. ఎందుకంటే ఆవిడకి ఎదురుగా చెప్పడానికి భయపడి, బాధపడి, సిగ్గుపడి నేను దూరంగా పారిపోతున్నాను. నేను ఎదురుగా చేయలేని పని ఈ ఉత్తరం చేస్తుంది. కొంత కాలం నేను అజ్ఞాత వాసానికి వెళ్తాను. జీవితపు నడిమధ్యనే ఆఖరి పోరాటం చేయబోతున్నాను. అది తేలే వరకూ నేను బయటికి వచ్చి మేడమ్ గారికి కనబడను. నా మీద దయ ఉంచి ఫోన్ కూడ చేయద్దని చెప్పు.

ఉత్తరం చేతిలోంచి ఎలా జరిపోయిందో తెలియదు. కళ్ళు కృష్ణ, గోదావరి లకు జన్మస్థానాలు అయిపోయాయి. ఓ పక్క రేణు పెద్ద ఊబి లోంచి సేఫ్ గా బయటపడిందని ఎంత రిలీఫ్ గా ఉందో, రేణు అందులోంచి పైకి రావడానికి రజని తనే ఊతగా నిలబడి రేణుని గట్టు పైకి చేర్చిన తీరు మనసుని కలచివేసింది.

రజనీ.. రజనీ...ఆవేదనగా అనుకోకుండా తన పేరు ఉచ్చరిస్తూ ఏడుస్తున్నాను. తను కాలిపోతూ ఇతరులకు వెలుగు నిచ్చే కొవ్వొత్తి కళ్ళ ముందు కదులుతోంది. రఘు దగ్గరికి తీసుకుని ఓదారుస్తున్నారు. రేణు బిత్తరపోయినట్లు చూస్తోంది. "ఇదమ్మా బంధం అంటే! ఇదే స్నేహానికి నిర్వచనం. ఒకరి కోసం ఒకరు ఎలా బాధ పడుతున్నారో చూడు. ఇంత నిర్మలంగా, ఇంత స్వచ్ఛంగా ఉండాలి అనుబంధం "రఘు రేణు తో చెప్పారు.

ఊరుకో విజ్జీ! నువ్విలా బాధపడతావనే తను చెప్పలేదు. నన్ను చెప్పనీలేదు. యాక్సిడెంట్ టైమ్ లో మనం హాస్పిటల్ కి వెళ్ళినపుడు అంతకు మునుపు ఆరు నెలల ముందు కూడా ఇలానే తాగి యాక్సిడెంట్ చేసాడని తెలిసింది. మన మెవరం ఏమీ సహాయం చేయలేము. ఆర్థికంగా చేస్తామన్నా తన స్వాభిమానం అడ్డు వస్తుంది. ఏం చేస్తాం? కట్టుకున్న వాడే కరుడు కట్టేస్తే ఆ ఆడపిల్ల కష్టం ఎవరు తీర్చగలరు? "చాలా బాధగా అన్నారు.

రేణు కింద నా కాళ్ళ దగ్గర కూచుంది. "ఊరుకో దొడ్డమ్మా! నా వలనే ఇదంతా జరిగింది. నీకు అన్ని విధాలా బాధకి కారణమయ్యాను. ఆ ఉత్తరం చూసాక మీ మధ్య బంధం అర్థం అయింది. మీరు నన్ను నమ్మడం లేదని ఆ ఉత్తరం చూపించ వలసి వచ్చింది.. అది కాలేజీలో నాకు అందగానే చూసి నేను షాక్ అయ్యాను. కానీ అందులో నిజం, నిజాయితీ ఉన్నాయనిపించింది. తను అడగమన్నట్లే శశాంక్ దగ్గరకు వెళ్ళి అడిగాను. పెళ్ళి ఎప్పుడు అనేది తన వాళ్ళ ఇష్టం లో ఉందన్నాడు. ఇంకా బాగా ప్రేమించమన్నాడు. అందులో కొత్త పాఠాలు చెప్తానన్నాడు. ఇదివరకు తన మాటలకి, ఇప్పడికీ చాలా

కొత్త సీరియల్

# విధి విన్యాసం

తేదా వచ్చింది. శివ అన్నయ్యకి ఫోన్ చేసి శశాంక్ నాకు ప్రపోజ్ చేస్తున్నాడు, నేను ఒ.కె. చెప్పచ్చా అని అడిగాను. అంతే రెండు రోజుల్లో అతని నిజ స్వరూపం అంతా వీడియో ప్రూఫ్ లతో అందేలా చేసాడు. కొన్ని అర్ధం లేని ఊహలతో చంద్రమండలంలో మేడలు కడుతున్న నన్ను ఆ ఉత్తరంతో భూమి మీదకి దించారు రజని టీచర్. ఆవిడని కలిసి థాంక్స్ చెపుదామని వాళ్ళింటికి వెళ్ళాను. కానీ అప్పటికే ఆవిడ చెప్పినట్లుగానే ఇల్లు ఖాళీ చేసేసారు." విషయం అంతా వివరంగా, విశదంగా చెప్పింది రేణు.

"నాకు రజనీని వెంటనే చూసి మాట్లాడాలనిపిస్తోందండీ! అసలు తన కష్టాన్ని పంచుకునే అవకాశం నాకివ్వనందుకు, తనకి నేను ఏవిధంగానూ సహాయపడలేక పోయినందుకు చాలా కష్టంగా ఉంది." దుఃఖం తో వెక్కుతూనే అన్నాను.

"రజని ఒంటరి పోరాటాన్ని ఎంచుకుంది. అది తన ఛాయిస్! అందులోకి వెళ్ళాలన్నా వెళ్ళలేము. తన రానివ్వదు కూడా! నువ్వు చేయగలిగింది ఏమన్నా ఉంది అంటే తన గురించి పాజిటివ్ గా ఆలోచించడం, తనకి ఈ పోరాటంలో గెలుపు రావాలని మనసారా కోరుకోవడం!

అంతకంటే ఏంలేదు. తనంతట తను వచ్చేవరకు ఎదురు చూడు. నిన్ను కలియకుండా తను మాత్రం ఎంత కాలం ఉంటుంది? "రఘు ధైర్యం చెప్పారు. మర్నాడు పూజ చేసుకుంటూ "భగవాన్! రజనీకి సరియైన మార్గదర్శనం చెయ్యి. ఏ తొందరపాటు నిర్ణయం తీసుకోకుండా చూడు. విశ్వాత్మకుడివైన నీ ప్రేమ ముందు నా ప్రేమ ఎంత? అయినా తండ్రీ! నా నివేదనను స్వీకరించు." అని కన్నీళ్ళతో మనసారా ప్రార్ధించాను. మరో రెండు రోజుల వరకూ నేను మనిషిని కాలేకపోయాను. రజనికి కృతజ్ఞురాలినయిపోయాను, రేణు విషయంలో!

ఇక రేణు గురంచి చెప్పడానికి మరేమీ లేదు. తను పూర్తిగా చదువు మీద ధ్యానం పెట్టి చదువుకుంటోంది. మోసం ఎలా ఉంటుందో తెలియని వాళ్ళ కంటే మగాడి మోసం నుంచి బయటపడిన అమ్మాయి జాగ్రత్తగా ఉంటుందన్న దానికి చక్కటి ఉదాహరణగా తను మసులుకుంటోంది. వాళ్ళ అమ్మ, నాన్న వచ్చి తనలో వచ్చిన మార్పుకి ఆనందంతో ఆకాశాన్ని అందుకున్నారు. తనలో వచ్చిన మార్పుకి కారణం తనే టూకీగా వాళ్ళకి చెప్పింది. దొడ్డమ్మ ఫ్రెండ్ బాగా సహాయం చేసారని చెప్పింది.

మరో నాలుగు రోజులు పోయాక మా పనమ్మాయి రామి రెండు చేతుల్లో బరువుగా సామాన్లుతో సంచులు తెచ్చుకుని ఇంటికి వచ్చింది. నేను రామిని అవి ఏమిటని అడిగాను.
ఆ ఈది చివర ఇంట్లో ఉన్నాళ్ళు పది రోజుల క్రితం ఖాళీ చేస్తూ కొన్ని సామాన్లు ఇచ్చేసారు. పాత పుస్తకాలు అమ్ముకోమని ఇచ్చారు. ఆ ఇంటి కాడే ఉంచినా ఇన్నాళ్ళు. కానీ ఇయ్యాల ఆ సరసతమ్మ గోరు పట్టుకుపోమ్మని కేకలేసారు. సర్లే అని తెచ్చేసా. అయే ఇయ్యన్నీ!
"అంది. నాకు పుస్తకాలంటే ఉన్న ఆసక్తితో ఆపుస్తకాలు తెమ్మని చూసాను. చిన్న పిల్లలు రాసుకున్న నోట్ పుస్తకాలు. చక్కగా నీట్ గా ఉన్నాయి. టీచర్ బుద్ధి కదా! అది పాపో, బాబో చూద్దామని ఫస్ట్ పేజీ చూసాను శ్రీ ధన్య అని గుండ్రంగా రాసి ఉంది. వెంటనే రామిని ఇల్లు ఖాళీ చేసినావిడ పేరు రజనీ టీచరా? అని అడిగాను ఆందోళనగా.
అవునమ్మా! మీకు ఆయమ్మ తెలుసా? ఏం కవుకుల బతుకో సెప్పనేనమ్మా! ఎంత మంచి తల్లనుకున్నారు? మీకూ తెలుసన్నారు నేను సెప్పేదేటి లెండి? అనేసి అక్కణ్ణించి వెళ్ళిపోబోయింది. తనని ఎలా ఆపాలో, ఏమని అడగాలో తెలియలేదు.
మామూలుగా అయితే ఒక ఇంటి విషయాలు పనమ్మాయిని అడిగి తెలుసుకోవడం కుసంస్కారం.

సీరియల్

# విధి విన్యాసం

కానీ రజనీ మీద ఉన్న అభిమానం రామిని విషయం అడిగేలా చేసింది. "రామి! రజని నాకు ముందు నుంచి తెలుసు. కానీ నేను బాధ పడతానని నాకు చెప్పడం ఇష్టం లేక తన ఇబ్బందులేమీ నాతో ఏమీ చెప్పలేదు. నీకేం తెలుసో అది చెప్తే మేమేదన్నా తనకి సహాయం చేయగలమేమో తెలుస్తుంది." అన్నాను. రామి నిర్ఘాంతపోయింది. అదేటమ్మా! ఈ ఏరియా అంతా ఆరి గురించి తెలుసమ్మా! ఎనక ఈదిలో ఆరుండేటపుడు కూడా నేనే సేసినా. ఆ మొగుడు పచ్చి తాగుబోతమ్మా! ఎంత పయత్నించిందో! మాట ఇనుకుంటేనా? ఆకరికి అత్తగోరిని, మాంగోరిని తెచ్చి పెట్టుకుంది. పెద్దోళ్ళ మాటేనా ఇంటాడేమో అని. ఆళ్ళది ఏళ్ళొచ్చిన పెద్దరికమే కాని మనసెదిగిన పెద్దరికం కాదు. ఆళ్ళొచ్చాక ఇంకా సాకిరీ తో పాటు కట్టాలు పెరిగి పోయినాయి కానీ మరేం నాబం నేకపోయినాది.! ఒకరోజు ఏటయినాదనుకున్నావు? ఉదయం నేనెళ్ళేసరికి ఆయమ్మ, పెద్ద పాప నేరు. అడిగితే పెద్దోళ్ళు నోటికొచ్చినట్టు ఆయమ్మ గురించి మాటాడారు. సిన్న పాప అక్కడే ఉంది. నాకయితే ఏటయిందో అని సానా బయమేసింది. సినపాపని బలంతంగా ఉంచేసి ఆ అమ్మని, ఇంట్లంచి బయటకు గెంటేసారనిపించింది. పెదపాప కొంచెం పెద్దది కదా! తల్లితో ఎల్లి పోయుంటదని అనుకున్నాను. నానేటి సెయ్యాలో, సెయ్య గలనో తెలీలేదు. కానీ ఇంకా నాపని పూర్తవకుండానే ఆయమ్మ ఆరి నాన్నగోరిని తీసుకు వచ్చింది. ఆయన మాబాగా అడిగినాడులే. అప్పుడే ఆళ్ళు కాస్త జడిసి కొడుకుని ఎక్కడో చేర్చి బాగుసేసుకొస్తామని తీసుకుని ఎల్లారు. ఆ తర్వాత ఆయమ్మ ఇల్లు కాళీ సేసేసింది. లంక ఈదిలో ఓ గది అద్దెకి ఇచ్చి, అన్నం పెడతారంటే అక్కడ పిల్లల్ని పెట్టుకుని కొన్నాళ్ళుంది. అక్కడా అతగాడు శాంతి గా ఉండనీనేదు. అక్కడి నుంచి ఆరి నాన్నగారి ఇంటికాడ ఎక్కవ కాలమే ఉంది. ఆళ్ళ ఇంటి కాడ కెళ్ళి కూతురి జీతం కోసమే కూతురి కాపురం నాశనం సేస్తున్నాడని ఆయన మీద నిందలేసి గోల సేసాడు. తల్లిదండ్రులు నిందలు పడుతుంటే సూడనీక మళ్ళీ నాకు పోన్ సేసి ఇల్లు సూడమంటే నేనే ఈ ఈది సివర ఇల్లు సూపెట్టినా. ఇక్కడ కొచ్చిన కొన్నాళ్ళకి మళ్ళీ ఎక్కడి నుంచో ఆ దవుల్బాజీ ఊడిపడినాడు. మళ్ళీ కొన్నాల్లు ఉండినాడు. మారుతున్నట్టే యాక్సన్ సేసినాడు. కానీ కొన్ని రోజుల లోపే బైకుతో ఆ కరెంటు పోల్ గుద్దేసినాడు. అతన్ని బాగు సేయించడానికి లచ్చలు కర్సెట్టింది. బాగయి వచ్చాక రెడొచ్చాడు, మొదలెట్టు అన్నట్టే మళ్ళీ మొదలెట్టేసాడు. సెప్పి, సెప్పి ఇసిగిపోయి ఇక బరించనేక ఒకే నమస్కారం పెట్టి ఇల్లు కాళీ సేసి ఎల్లిపోయింది. ఎప్పుడు ఎక్కడికెల్లినా పోన్ లో మాట్లాడేది. ఈ సారి ఏటయిందో అసలు పోనే రావడం లేదు." చాలా దిగులుగా ముగించింది రామి.

రామి చెప్తున్న మాటలకి గుండె బరువెక్కింది. ఎలా భరించింది ఈ టార్చర్! ఇంత ఓర్పు ఈ శక్తి ఎక్కడి నుండి వచ్చింది? కేవలం ఆమనిషిని తనే సెలక్ట్ చేసుకుంది అన్న ఒకే కారణానికి ఇంత భరిస్తోందా? "ఇసిత్ర మేటంటే ఇంత కట్టంలో ఉండి ఇంకోరి కట్టానికి కరిగేదమ్మా! నన్నెంత బాగా సూసేదో! ఓ పాలి రాత్రేల నంచుకో అడుగుదామని ఆ ఇంటికి పోయినా. అప్పుడు సూసినాను ఆ పెద్ద మడిసి అసలు రూపం. మా గుడిసెల్లో కాపురాలు కూడా అట్లా ఉండవు. అంత యాగీ ! రోడ్డు మీద పడి ఒకటే వాగుడు. తలుపులు కొడతాడు. తీయకపోతే ఊరుకోడు. ఆ యమ్మ పావురంలా వణికిపోతూ బిడ్డల్ని దగ్గర తీసుకుని పడగ్గదిలోకి పోయి గడేసుకుంది. నేనిక అలాగే తిరిగొచ్చినా. మర్నాడు సెప్పినా. ఒగ్గేయమ్మా! పీడా పోతది. ఏటి ఈ బాద. సూడనేకుండా ఉన్నాను." వదిలేయడం ఎంత సేపు రామి? అది ఎప్పుడూ నా చేతుల్లోనే ఉంది. బంధం నిలబెట్టుకోవడమే చాలా కష్టం. తాగకపోతే అతని మంచితనం ఏంటో నాకు తెలుసు. ఆ రోజు కోసం నా ప్రయత్నాలు అన్నీ నేను చేస్తాను." అన్నారమ్మా!

(ఇంకా ఉంది )

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# కనిపించుటలేదు

కథ

మారోజు సూర్యప్రకాష్

"గత నెల రోజులుగా మన ఫ్యాకల్టీ సెకండ్ ఇయర్ క్లాసులో నలుగురు అమ్మాయిలు కనిపించడంలేదు సర్!" లెక్చరర్ ప్రసాద్ ఓ వింత సంఘటన చెప్పాడు.

లంచ్ అవర్‌లో అన్ని డిపార్ట్‌మెంట్ల ఫ్యాకల్టీ మెంబర్లంతా ఒకే చోట కూర్చుని లంచ్ చేస్తున్న సమయంలో లెక్చరర్ ప్రసాద్ చేసిన కామెంట్లు నేను పెద్దగా పట్టించుకోలేదు.

"నెలరోజులనుండి కాదు సర్! రెండు నెలల నుండి కనిపించడంలేదు!" మరో లెక్చరర్ ప్రవీణ్ అన్నాడు.

"ఇదేమీ కొత్తకాదుగదా.. ప్రవీణ్!" తాపీగా జవాబిచ్చాను.

"కొత్త కాక పోయినా ఇప్పుడు వాళ్ళ అవసరం వచ్చింది సర్!"

"ఏమిటో.. అంత అత్యయిక అవసరం?" కళ్ళద్దాల చివరనుండి చూశాను!

"రేపు ఎగ్జామ్ ఫీజు లాస్ట్‌డేట్ సర్!" ప్రవీణ్ గొంతులో ఆదుర్దా ధ్వనిచింది.

"ఫరవాలేదులే! ఫైన్‌తో మరో వారం రోజులు టైమిుంటుందిగా!" భరోసా ఇచ్చాను.

"మామూలుగా అయితే అలాగే అనుకునే వాళ్ళమే! కానీ వాళ్ళ పేరెంట్స్‌కు ఫోన్ చేస్తే వాళ్ళిచ్చిన రిప్లై కంగారు తెప్పించింది!" ఆదుర్దాగా అన్నాడు. క

"ఏమిటో.. ఆ రిప్లై!" ఆసక్తిగా అడిగాను.

"వాళ్ళు రోజూ కాలేజీకే వస్తున్నారుగా! కాలేజీకని బయలుదేరుతున్నారు! రాత్రికి ఇంటికి వస్తున్నారు! మీరు రావడం లేదని అంటున్నారు!" పేరెంట్స్ కంప్లైంట్ వివరించాడు.

"క్రోజూ కాలేజీకే వస్తున్నారా! కాలేజీకని చెపుతున్నారు! ఎక్కడెక్కడో షికార్లు చేస్తున్నట్లున్నారు! అయినా... "కందకు లేని దురద కత్తిపీటకు కెందుకు" అన్నట్లు మన మెందుకు అంత సీరియస్‌గా తీసుకోవాలి?" అతడిని సముదాయించాను.

"బాధంతా మనదే కదా.. సర్! వాళ్ళు వాళ్ళ ఎగ్జామ్ ఫీజు కట్టాలంటే... కాలేజీ ఫీజు కడతారు. అప్పుడు గవర్నమెంటు వారు వాళ్ళ ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేస్తారు. అప్పుడు మాత్రమే మనకు జీతాలు వచ్చే అవకాశముంటుంది. అన్నీ ఒక దానితో మరొకటి ముడిపడి యున్నాయి!" ప్రవీణ్ ఆవేదనగా అన్నాడు.

"ఓహో! అలాగా! ఓసారి ఆ నలుగురు పేరెంట్స్‌ను ప్రిన్సిపల్ గారిని కలవమను! అప్పుడు తెలుస్తుంది... అసలు జరిగిందేమిటో?" పరిష్కారం సూచించాను.

నేను తప్పితే అందరూ బాక్సులు ఓపెన్ చేసి తినడం మొదలు పెట్టారూ!

"సర్! మీరుకూడా మాతో కొంచెం పంచుకోరాదూ!" ఒక లేడీ లెక్చరర్ ఆఫర్ చేశారు.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కనిపించుటలేదు

“లేదమ్మా! ఇంకా భోజనం చేయడానికి టైముంది! మీకు కంపెనీ ఇద్దామని కూర్చున్నాను. మీలంచ్ కాగానే ప్రవీణ్ నన్ను ఇంటి దగ్గర దింపివస్తాడు!”

నేను మాట్లాడుతూనే ఉన్నాను! వాళ్ళంతా లంచ్ చేస్తూనే ఉన్నారు!

అది ఒక ప్రైవేట్ పి.జి. కాలేజీలో స్టాఫ్‌రూమ్ కాని స్టాఫ్‌రూం!

అక్కడ ఐదు సైన్స్ సబ్జెక్టులలో యం. యస్సీ విద్యార్థులకు క్లాసులు చెప్పబడతాయి. ప్రతీ డిపార్ట్‌మెంట్‌లో నాలాంటి తలనెరసిన ఓ సీనియర్ అధ్యాపకుడు ఉన్నారు. డిగ్రీకాలేజీలో ముప్ఫై నాలుగేళ్ళు అవిశ్రాంత లెక్చరర్‌గా

పనిచేసిన తరువాత ఏమిచేయాలో తోచని స్థితిలో నాకున్న టీచింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఏవిధంగా పంచిపెట్టాలో అర్థంకాని తరుణంలో సమవయస్కుడైన మరో లెక్చరర్ తాను ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న పి.జి క్లాసులకు పాఠాలు చెప్పమని ఆహ్వానం అందించాడు! మా ఇద్దరితో కలిసి మరో ఇద్దరు సీనియర్లు క్లాసులు తీసుకోవడం చేత ఆ పి.జి సెంటర్ ప్రాచుర్యం పెరిగింది! రెండు సంవత్సరాల కోర్సు నాలుగు సెమిష్టర్‌లుగా విభజింపబడింది. మేము నాలుగు సెమిస్టర్‌లలో నాలుగు పేపర్లను బోధిస్తుంటే.. మిగిలిన స్టాఫ్ అంతా యువకులూ, యువతులే! అప్పుడే పి.జి పూర్తి చేసిన ఔత్సాహికులు, కొద్ది అనుభవం ఉన్నవారు డిపార్ట్‌మెంట్‌లను, క్లాసులను సమర్థవంతంగానడిపిస్తున్నారు.

వాళ్ళు ఎడ్మిషన్లు మొదలు, ఎటెండెన్స్ నిర్వహణ, ఎగ్జామ్‌ఫీజులు, తదితర ఫీజులు రాబట్టడంలోనూ, లాబొరేటరీల నిర్వహణలోనూ ప్రధానపాత్ర వహిస్తున్నారు. ఉదయం రెండు గంటలు రెండు సంవత్సరాల విద్యార్థులకు క్లాసులు చెప్పడంతో మా బాధ్యత పూర్తి అవుతుంది. మిగిలిన వాళ్ళంతా సాయంత్రం నాలుగు గంటలవరకూ ఉంటారు!

కోర్సులు ప్రారంభమైన మొదట రోజుల్లో క్లాసునిండా ముప్ఫై మంది కనిపించేవారు! క్రమంగా వారి హాజరు సంఖ్య ఇరవై దాటడంలేదు. అడ్మిషన్స్ సమయంలో విద్యార్థులు కోరుకున్న హిరణ్యాక్ష వరాలు ప్రకారం హాజరు సంఖ్య తగ్గిపోయింది. కాండొనేషన్ ఫీజుకట్టి పూర్తిగా క్లాసులకు రాకపోయినా పరీక్షలు రాసే వెసులు బాటు కలిగించిన మేనేజ్‌మెంట్ల దయాదాక్షిణ్యాలు విద్యార్థులకు వరాలుగా పరిగణించాయి. ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని తమకు అనుకూలంగా మార్చుకొన్న కాలేజ్ ఎడ్మినిస్ట్రేషన్ విద్యార్థుల హాజరును నియంతించలేక పోయింది. ఒకరోజు వచ్చినవారు మరునాడు రారు. మరునాడు వచ్చినవారు తరువాత కనిపించరు! కొందరు పక్షంరోజులకోసారి ప్రత్యక్షమైతే మరి కొందరు నెలరోజుల కోసారి నెల బాలునిలా దర్శనమిచ్చేవారు! అందుచేత నలుగురు అమ్మాయిలు నెలరోజులనుండి రాకపోవడం నాకాశ్చర్యం కలిగించలేదు.

కొందరైతే స్కాలర్‌షిప్ ఫామ్స్ నింపేటప్పుడు కనిపిస్తే... కొందరు ఎగ్జామ్ ఫీజుకట్టి అప్లికేషన్స్ పూర్తిచేసే సమయంలో అగుపించేవారు. రెగ్యులర్ ప్రాక్టికల్స్‌లో కనిపించని వారు కూడా ప్రాక్టికల్ ఎగ్జామ్స్ టైమ్‌లో అకస్మాత్తుగాప్రత్యక్షమయ్యేవారు.

ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా, ప్రతీ పేద విద్యార్థి రూపాయి కట్టనవసరం లేకుండా “ఫ్రీజు రీఇంబర్స్‌మెంట్” విధానం ప్రవేశపెట్టిన ప్రభుత్వ విధివిధానాలు ఎక్స్‌ప్లాయిటేషన్ చేయబడుతున్నాయి! క్లాసులు అత్యల్ప సంఖ్య విద్యార్థులతో నడపడానికి అదే కారణం. డెబ్బై ఐదు శాతం హాజరు నిబంధనలు కేవలం రిజిష్టరుకు మాత్రమే పరిమితమౌతున్నాయి!

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కనిపించుటలేదు

కొందరు కాలేజీలకు రాకుండా బలాదూర్‌గా తిరుగుతుంటే.. మరికొందరు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు వెలగబెడుతున్నారు. కొత్తగా పెళ్ళయిన వారు సంసారపు జీవితాలకు అంకితమైపోయి పూర్తిగా నల్లపూసలై పోయారు.

పరీక్ష ఫీజు కట్టవలసిన ఆఖరి రోజున నలుగురు అమ్మాయిలు వాళ్ళ వాళ్ళ తండ్రులతో ప్రిన్సిపల్ ఛాంబర్‌లో కనిపించారు. వారి ఆవేదన వినిపించారు.

"సర్! మా వాళ్ళు రోజూ ఉదయాన్నే లంచ్ బాక్స్‌లు కట్టుకొని కాలేజికని బయలుదేరతారు. సాయంత్రం ఏడుగంటల కల్లా తిరిగి వచ్చేస్తున్నారు. బస్‌పాస్‌లున్నాయి కాలేజీకి వస్తున్నారనే అనుకుంటున్నాము! రావడం లేదని కాలేజీ వాళ్ళెవరూ చెప్పడం లేదు!" తల్లిదండ్రులు నిష్ఠూరంగా అన్నారు.

"వాళ్ళు కాలేజీకి రావడం లేదని మెసేజ్‌లు మావాళ్ళు పంపుతూనే ఉన్నారు. ఫోన్ కాల్స్ చేస్తూనే ఉన్నారు.

కానీ మీ వాళ్ళు ఇచ్చిన ఫోన్ నంబర్లు మీవి కావని మాకు తెలియదు! పిల్లలు కాలేజికి వెళ్తున్నదీ లేనిది తెలుసుకోవాల్సిన బాధ్యత మీది కాదా!" ప్రిన్సిపల్‌గారు వివరించారు.

ప్రిన్సిపల్‌గారు వాళ్ళకు పంపిన కాల్‌డేటా చూపించి నోరు మూయించారు. ఆయనకు ఎడ్మిని స్ట్రేషన్ ఎంత ముఖ్యమో.. క్లాసులు అంతకన్నా ముఖ్యం! అందుకే క్లాసులు తీసుకోవడంలో శ్రద్ధచూపించడంలో వారిని త్వరగా తన ఛాంబర్ నుండి పంపించి వేశారు.

ఆ సమయంలోనే మరో విషయంకూడా తెలిసింది!

"గత రెండు నెలలుగా బైక్‌లున్న నలుగురు అబ్బాయిలు కూడా కాలేజికి రావడం లేదని!"

ఎగ్జామ్స్ అప్లికేషన్స్ పూర్తిచేస్తున్న సమయంలో ఆ నలుగురు అమ్మాయిల పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు చూడాలనిపించి ప్రవీణ్‌ను అడిగితే... నలుగురు అమ్మాయిలతో బాటు మరో నలుగురు అబ్బాయిల ఫొటోలు కూడా చూపించాడు.

ఆ నలుగురు అమ్మాయిల ఫొటోలు బాగున్నాయి! వాళ్ళవి ఫొటోజెనిక్ ఫేసులు! మీడియా కోసం తిరిగి ఉంటారా! అందుకే వాళ్ళను తరచుగా టీవీలో చూసిన జ్ఞాపకముంది!

హైదరాబాద్ లాంటి మహానగరంలో టీవీ షూటింగ్‌లన్నీ స్టూడియోలలోనే జరుగుతుంటాయి. ఒక స్టూడియో నుండి మరొక స్టూడియోకు వెళ్ళడం అంత తేలికైన విషయం కాదు. అందుకే బైక్‌లున్న నలుగురబ్బాయిలు అవసరమయ్యారు! వాళ్ళే కాలేజీకి రెండు నెలలుగా గైర్ హాజరవుతున్న మధ్యతరగతి మందభాగ్య "'బకరాలు!"

వాళ్ళ ఫొటోలు కూడా చూశాను! పెద్దగా అందగాళ్ళు కాకపోయినా "నలుగురిలో నారాయణ... గుంపులో గోవిందాలకు" పనికి వస్తారు.

అప్పుడు జ్ఞాపకమొచ్చింది... ఈ ఎనిమిది మందినీ ఎప్పుడు చూసిందీ... ఎక్కడ చూసిందీ!

ప్రతీ టీవీ ఛానెల్‌లో శని ఆదివారాలలో స్టూడెంట్స్‌తో ప్రోగ్రామ్‌లుంటాయి! అవి క్రమంగా మిగిలిన రోజులకూ పప్రాకిపోయాయి. ఆ ప్రోగ్రామ్‌లలో యాంకర్లు అడిగే తలతిక్క ప్రశ్నలకు, అంతకంటే తలతిక్క సమాధానాలు ఇవ్వగలిగిన వాళ్ళు రెండు మూడు సార్లు టీవీ స్క్రీన్‌లపై కనిపించే సౌకర్యముంది!

అటువంటి సమాధానాలు ఇవ్వడానికి అనేక మంది స్టూడెంట్స్ అవసరమౌతుంటారు. వాటిలో పాల్గొనాలంటే

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కనిపించుటలేదు

ఒక స్టూడియో నుండి మరో స్టూడియోకు ఒక ఛానెల్ నుండి మరొక ఛానెల్ కోసం తిరగాలి! అందుకే ఆ నలుగురు అమ్మాయిలకు నలుగురు అబ్బాయిలు వాహన చోదకులైనారు. బాయ్‌ఫ్రెండ్స్ అయిపోయారు. మధ్యతరగతి తల్లిదండ్రుల సంపాదనపై ఖరీదైన "రంగులకలి" జీవితాలు నెట్టుకొస్తున్నారు.

నలుగురో అయిదుగురో సెలబ్రిటీలనబడే టీవీ స్టార్‌లతోనో, సినీస్టార్‌లతో జరిగే ప్రోగ్రామ్స్‌లో ఈ ఎనిమిది మందీ పాల్గొంటారు. వానిలో యాంకర్లు అడిగే ప్రశ్నలకు, స్టూడెంట్స్ ఇచ్చే సమాధానాలు క్షకులకు గిలిగింతలు పెడతాయి!

"అమ్మాయిలు అబ్బాయిలను ఎప్పుడు 'వేస్ట్‌ఫెలో'అనుకుంటారు?" యాంకర్ అడిగింది.

ఆ నలుగురమ్మాయిలు సమాధానాలు పిచ్చెక్కించాయి.

"హగ్ చేసుకుంటే రియాక్షన్ లేనప్పుడు!" ఒకమ్మాయి జవాబు చెప్పింది.

"కిస్ చేయరా... అంటే.. వెనకాడినప్పుడు" రెండవ అమ్మాయి అంది.

"నడుము చుట్టూ చేయి వేయడానికి విగుసుకుపోయినప్పుడు" మూడవ సమాధానం వచ్చింది. "అతి దగ్గరగా వచ్చినా స్పందించనప్పుడు" నాల్గవ అమ్మాయి నుండి జవాబు వచ్చింది.

అప్పుడు యాంకర్ మరో ప్రశ్న సంధించింది! ఈ సారి అబ్బాయిలనడిగింది.

"అమ్మాయిలను ఎప్పుడు దూరంగా ఉంచాలని అనుకుంటారు?" యాంకర్ అడిగింది.

"ఏటియం కార్డు, పిన్ నంబర్ ఇవ్వమన్నప్పుడు!" ఒకరు జవాబిచ్చాడు.

"బైక్ ఎక్కి దూరంగా కూర్చున్నప్పుడు!"

"ఇస్‌క్రిమ్ అని ఖరీదైన లంచ్ ఆర్డర్ ఇచ్చినప్పుడు!"

"సడెన్‌గా నా బైక్ దిగి మరొకరి బైక్ ఎక్కినప్పుడు!" నలుగురు ఆసక్తికరమైన రిప్లై ఇచ్చారు.

టీవీ ఛానెల్స్‌లో కనిపించడానికి అమ్మాయిలకున్న అవకాశాలు అబ్బాయిలకు లభించవు! వాళ్ళ అందం, ఆకర్షణ, మేకప్, డ్రెస్‌లు అదనపు ఆకర్షణలు! అవి మగవాళ్ళలో అతి కొద్దిమందిలోనే ఉంటాయి. దానికి కారణం యుక్త వయస్సులో ఆడ పిల్లల రూప సౌందర్యాలపై స్త్రీ హార్మోన్‌ల ప్రభావం అధికంగా ఉండటమే! అందుకనే.... యౌవనంలో గాడిద పిల్ల కూడా అందంగా ఉంటుందని" అంటారు.

(ప్రతీ వారానికో పదిహేను రోజులకో ఓ సారి ఆ నలుగురమ్మాలు అనేక టీవీ ఛానెళ్ళలో కనిపిస్తూనేఉన్నారు. గుంపుల్లో కనబడే వారు ప్రేక్షకులను ఆకర్షించే ప్రత్యేక ప్రోగ్రామ్‌లో నలుగురే కనిపించే అవకాశం చేజిక్కించుకున్నారు.

తెలివిగా యాంకర్‌లు అడిగిన అనేక ప్రశ్నలకు అంతకంటే అతి తెలివిగా జవాబులు చెప్పి టీవీ నిర్వాహకుల దృష్టిని ఆకర్షించారు, రెచ్చిపోయారు.

"పెళ్ళి చూపులకు వచ్చిన అబ్బాయిని ఏమని అడుగుతారు!" యాంకర్ ప్రశ్నించింది.

"బ్యాంక్ బాలెన్స్ ఎంతుంది?"

"ఇంట్లో స్మార్ట్ టీవి ఉందా?"

"ఎయిర్ కండిషనర్ ఉందా?"

"వాషింగ్ మెషీన్, మిక్సీ, గ్రైండర్‌లు ఉన్నాయా?" టక్కున జవాబు

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కనిపించుటలేదు

చెప్పారు.

వెంటనే యాంకర్ మరో ప్రశ్న సంధించింది!

"అయితే... మా ఇంట్లో సమర్థవంతమైన పనిమినిషి ఉందని పెళ్ళి కొడుకు జవాబు చెవితే... మీరేమి అడుగుతారు?"

గర్ల్‌ఫ్రెండ్ ఉందా? మొదటి ప్రశ్న

"అక్కా చెల్లెళ్ళున్నారా?" రెండవ ప్రశ్న

"అన్నా దమ్ములున్నారా" మూడవ ప్రశ్న

"అయినవాళ్ళున్నారా?" నాల్గవ ప్రశ్న

"నేను ఎవరూ లేని అనాధనని అబ్బాయి అంటే ఏమంటారు?" యాంకర్ మరో ప్రశ్న అడిగింది.

"అయితే నేను కట్టం ఇవ్వను!"

"జీతమంతా తెచ్చి నాకే ఇవ్వాలి!"

"అవసరమైతే నన్నే అడిగి తీసుకోవాలి!"

"నా డ్రస్‌లతో బాటు నీ డ్రస్‌లు కూడా నేను కొనాలి!" నలుగురూ జవాబిచ్చారు...

మరో నాలుగు సమాధానాలు అదనంగా చెప్పారు.

"వారానికోసారి స్టార్ హోటల్‌లో భోంచేయాలి!"

"శనివారం షాపింగ్ చేసుకోనివ్వాలి!"

"నెలకోసారి జ్యూయలరీ షాపుకు వెళ్ళాలి!"

"ప్రతీ పండగకూ పట్టు చీరలు కొనాలి!"

అంతే! ఆ నలుగురి సమాధానాలకు యాంకర్ కళ్ళు తిరిగిపడిపోయింది. దాని తరువాత ఆమె ప్రోగ్రామ్ చేయడానికి నెల రోజులు పట్టిందని మీడియా వాళ్ళకు మాత్రమే తెలిసిన "చిదంబర రహస్యం!"

ఆరు నెలల తరువాత క్రొత్త సెమిష్టర్ మొదలైంది.

మళ్ళీ స్టాఫ్‌రూంలో భోజన విరామ సమయంలో ఆ ఎనిమిది మంది గురించి చర్చ వచ్చింది.

"ప్రవీణ్! ఆ నలుగురమ్మాయిలు తిరిగి కాలేజీకి వస్తున్నారా?" ఆశగా అడిగాను.

"లేదు సర్! వాళ్ళిక కాలేజీకి రారని... వారికి ఎందరో అభిమానులు ఏర్పడ్డారని, టీసీలు ఇవ్వమని పేరెంట్స్ వచ్చారు? ఫీజుల బాకీ తీర్చనంత వరకూ టీసీలు ఇవ్వడం వీలు పడదని చెప్పాము!" ప్రవీణ్ జవాబిచ్చాడు.

"అందుకు వాళ్ళేమన్నారు?"

"నాలుగైదు నెలలాగితే... వాళ్ళ ప్రోగ్రామ్స్ రెమ్యూనరేషన్‌లో ఫీజులు చెల్లిస్తామని" వెళ్ళిపోయారు సర్!"

"అయితే... ఆ నలుగురూ మళ్ళీ కాలేజీకి రారన్నమాట! వారిని "లైవ్‌లో చూసే అవకాశమే లేదా? వాళ్ళు చూడడానికి ఎంతబాగుంటారో? ఎంత అందంగా ఉంటారో... ఎంత చలాకీగా ఉంటారో? ఎంత చమత్కారంగా మాట్లాడతారో!" వాళ్ళకు క్లాసులు తీసుకునే ఇద్దరు యువ లెక్చరర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే నేను జవాబిచ్చాను.

"డియర్ ఫ్రైండ్స్! ఒకప్పుడు దూరదర్శన్ ఛానెల్ ఒకటే ఉండేది! ఇప్పుడు అనేక ఛానెల్స్ వచ్చాయి. వాటికి తోడు ఇరవై నాలుగు గంటలు వార్తా ప్రసారాలందించే న్యూస్ ఛానల్స్ వచ్చాయి. (పేక్షకులకు కాలం తెలియనీయకుండా వినోదం అందించడానికి, పనిపాట చేసుకోకుండా సోమరుల్లా 'కాలాన్ని చం పేయడానికి" అనేక ప్రోగ్రామ్‌లు

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

స్లోపాయిజన్ ఇస్తున్నాయి. (ప్రతీ ప్రోగామ్‌కూ ఒక యాంకర్ కావాలి! ఒకే యాంకర్ ఎన్ని ప్రోగ్రామ్స్ చేయగలడు! అందుకే యాంకర్ల కొరత చాలా ఉంది. ఆడ యాంకర్లకున్న డిమాండ్ మగ యాంకర్లకు ఉండదు. రకరకాల (డ్రెస్‌లతో,చీరలతో, మాచింగ్ డిజైన్‌లతో మేకప్‌లతో ఆడవాళ్ళయితే మరింత అందంగా కనిపిస్తారు. ఎందరో స్పాన్సర్స్ వాళ్ళకు అవసరమైనవి అందిస్తారు. అందుకే ఆ నలుగురు ఇక క్లాస్ రూమ్‌లలో కనిపించరు.. మీడియాలో కనిపించడం తప్పు! అందువలన తిరిగి వస్తారని ఆశపడకండి!"

తాపీగా కళ్ళజోడు తీసి కర్చీఫ్‌తో తుడుచుకొని జబెత్సాహికులను హెచ్చరించారు.
"సర్! మరి... ఆ నలుగురబ్బాయిల సంగతో?" (ప్రవీణ్ సందేహం వ్యక్తం చేశాడు.

"నా అంచనా నిజమైతే... ఆ నలుగురబ్బాయిలు గాలితీసిన బెలూన్‌ల్లా... గోడకు కొట్టిన బంతుల్లా తిరిగి కాలేజీకి వస్తారు!" వాళ్ళ భవిష్యత్తు ఉహించాను. నేనట్లుగానే ఆ నలుగురబ్బాయిలు (వ్రేలాడిన ముఖాలతో, వాడిపోయిన తీగల్లా తిరిగి కాంపస్‌లో కనిపించారు.

అప్పటికి ఆ నలుగురమ్మాయిలు వాళ్ళ బేంక్ బ్యాలెన్స్‌లు ఖాలీ చేశారు. క్రెడిట్ కార్డులను సైతం నాకేశారు. మిగిలింది ఒక్కటే! తల్లిదండ్రులు చెప్పినట్లు వినడం, పి.జి. డిగ్రీ పూర్తి చేయడం!

"సర్! మీరన్నట్లుగానే ఆ నలుగురబ్బాయిలు క్యాంపస్‌లో కనిపించారు!"ఒక స్టాఫ్ మెంబర్ ఆనందం ప్రకటించాడు.

"సంతోషించకు మిత్రమా! వాళ్ళు రెగ్యులర్‌గా రారు! వారానికో పది రోజులకో కాలేజీకి వస్తారు! పిచ్చి చూపులు చూస్తుంటారు. అన్యమనస్కంగా కనిపిస్తారు. పరధ్యానంగా ఉంటారు. ఎవరితోనూ కలవరు! ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారు. కొంతకాలం తరువాత కాలేజీకి రావడం మానేస్తారు!" జోస్యం చెప్పాను.

నేనట్లుగానే వారానికో, పది రోజులకోసారో కాలేజీకి వచ్చేవారు. వచ్చినా మునుపటిలా చలాకీగా లేరు.ఏదో పోగొట్టుకొన్న వాళ్ళల్లా ప్రవర్తించే వారు. క్లాసుల్లోనూ అందరితో కలిసి కూర్చునేవారు కారు.

ఆ సెమిష్టర్ గడిచిపోయింది. మరో సెమిష్టర్ మొదలైంది.రిజల్ట్స్ విడుదలైనాయి.

ఒక్క సబ్జెక్టులో కూడా వారు పాస్ కాలేదు. నలుగురూ అన్ని పేపర్‌లలోనూ డింకీలు కొట్టారు.

రిజల్ట్స్ తెలిసిన మరుసటిరోజు నుండి ఆ నలుగురు కాలేజీలో కనిపించడం మానేశారు. వాళ్ళ పేరెంట్స్ వచ్చి ప్రిన్సిపల్‌గారిని కలవడం కనిపించింది.

"ఆ నలుగురబ్బాయిలు కనిపించడం లేదు సర్! వాళ్ళ పేరెంట్స్ రిపోర్టు చేశారు!"

మల్లీ లంచ్ అవర్‌లోనే ఆ ఫ్యాకల్టీ లెక్చరర్ వాళ్ళ గురించి చెప్పాడు.

"ఇ విషయం నాకు తెలుసు! వాళ్ళ పేరెంట్స్ ప్రిన్సిపల్ గారిని కలవడం, రిపోర్టు చేయడం చూశాను!" తాపీగా సమాధానం చెప్పాను.

"అయ్యో! వాళ్ళకు ఏమై ఉంటుందో?" ఒకరు సానుభూతి చూపించారు.

"వాళ్ళు కూడా టీవీల్లోకి వెళ్ళిపోయి ఉంటారా?"

"వాళ్ళను కూడా యాంకర్‌లుగా చూడవచ్చునేమో!"

"అయితే మన కాలేజీ నుండి మరో నలుగురు సెలబ్రెటీలు పుట్టారన్న మాట!"

"అన్నమాటేమిటి? ఉన్న మాటే! మన పి.జి. కాలేజీ సెలబ్రెటీల ఫాక్టరీ అయిపోయింది!" ఒకరు అత్యుత్సాహం ప్రదర్శించారు.

నేను నాలో నేను నవ్వుకోవడం చూచి ఓ లేడీ లెక్చరర్ సందేహం తీర్చుకొంది.

"ఎందుకు నవ్వుకొంటున్నారు సర్!"

"ఏమీ లేదమ్మా! వాళ్ళు తిరిగి రారు! నా ఊహ కరెక్ట్ అయితే అసలు ఈ ఊళ్ళోనే కనిపించరు!"

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

"కనిపించుట లేదని" పోలీస్ కంప్లెయింట్ ఇవ్వవచ్చు!"

నా అంచనా కరెక్ట్ అవుతుందేమోనని క్షణకాలం అందరూ నిశ్శబ్దం వహించారు.

"అలా ఎందుకనుకుంటున్నారు సర్!" మరొకామె అడిగింది.

"ఎందుకనా! వాళ్ళు జీవితంలో చావుదెబ్బతిన్నారు. తిరిగి కోలుకోనంత, తల ఎత్తి తిరగలేనంత ఎదురు దెబ్బతిన్నారు! వాళ్ళు కోలుకునే ఆత్మస్థైర్యం ఉంటే... కనిపిస్తారు! లేకుంటే.... కనిపించరు!" లాజిక్ వినిపించాను.

"చావు దెబ్బా!" అందరూ ఆశ్చర్యంగా చూశారు.

"మీరేమి అనుకోనంటే... వివరిస్తాను. అదీ లేడీ లెక్చరర్లు అన్యధా భావించనంటేనే... విశ్లేషిస్తాను!" వాళ్ళ వైపు చూశాను.

"మేమేమి అనుకోము సర్! మీరు పెద్దవారు! మా తండ్రిలాంటి వారు!" వాళ్ళు నా పెద్దరికానికి కితాబు ఇచ్చారు.

"సరే చెబుతాను! వాళ్ళు చావుదెబ్బతిన్న దాని నామ ధేయం "ఆడ దెబ్బ!" కోలుకోనివ్వని "వడదెబ్బ"! వడగాలి ఆడ దెబ్బ!"

నా విశ్లేషణకు క్షణం ఆడవాళ్ళ ముఖంలో రంగులు మారాయి. అయినా వానిని పట్టించదలుచుకోలేదు. విశ్లేషణ కొనసాగించాను.

"నేను ముందే చెప్పాను. ఎవరినీ... ఏమీ అనుకోవద్దని! ఆ నలుగురబ్బాయిలను నలుగురమ్మాయిలు పావుల్లా వాడుకున్నారు. వాళ్ళ బైక్ లెక్కి తిరిగారు. స్టూడియో నుండి మరొక స్టూడియోకి వెళ్ళారు. వాళ్ళ పాకెట్ మనీ ఖర్చు చేశారు. వాళ్ళ ద్వారా మీడియాలో ఛాన్స్‌లు సంపాదించారు! "గుంపులో గోవిందాగా" ప్రత్యేకత సాధించి నలుగురినీ ఆకర్షించే స్థాయికి ఎదిగారు! ఎక్కడ ఎవరిని ఉపయోగించాలో తెలుసుకొని "ఇంతింతై... వటుడింతయై" అన్నట్లు... యాంకర్ల స్థాయికి, టీవీ సీరియల్స్ పాత్రలుగా మారే అవకాశాలు సాధించారు! బ్రతక నేర్చిన వారు కనుక వీళ్ళను వదిలేశారు. వీళ్ళు వాళ్ళలాగా స్టూడియో కాంపౌండ్ దాటలేకపోయారు!"

క్షణం ఆగి మళ్ళీ విశ్లేషించసాగాను.

"అన్నట్లు... ఈ ఎనిమిది మందీ సమ వయస్కులే! కానీ నలుగురమ్మాయిలు మానసికంగా, భౌతికంగా మగవాళ్ళ కంటే మూడు సంవత్సరాలకు ముందే యుక్త వయస్కులైనారు. మెచూరయ్యారు. పరిణితి చాలని నలుగురబ్బాయిలు వారి చేతిలో "బకరాలయ్యారు! ఎక్కడో టీవీలో గుంపులో కనిపించగానే వీళ్ళు కూడా హీరోలమై పోతామనుకున్నారు. కానీ వాళ్ళు "జీరోలమని" గ్రహించేసరికి పరిస్థితి చేయిదాటిపోయింది! వాళ్ళు స్టూడియో లోపల వీళ్ళు స్టూడియో బయట ఉండిపోయారు. కనుక వీళ్ళు తల ఎత్తుకోలేరు! కనుక "కనిపించరని" నా ఊహా! నిజం కావచ్చు... కాకపోవచ్చు!"

నా విశ్లేషణా బంతిని శ్రోతలకు వదిలేసి ఇంటికి బయలుదేరాను.

రెండవ సెమిష్టరయిపోయింది. విద్యా సంవత్సరం పూర్తయింది! అయినా ఆ నలుగురబ్బాయిలు తిరిగి కాలేజీలో కనిపించలేదు!

సాధారణంగా మిస్సింగ్ కేసులలో అమ్మాయిలే ఉంటారు. కానీ మిస్సింగ్ కేసులంటూ నలుగురబ్బాయిల వివరాలు పోలీస్ స్టేషన్‌లో రికార్డు చేయబడ్డాయి!

వాళ్ళు ఏమైనారో తెలియదు! ఎక్కడకు వెళ్ళారో తెలియదు. ఎలా ఉన్నారో అంతకన్నా తెలియదు! కానీ వాళ్ళపోటోలున్న చిన్న సైజు పోస్టర్‌లు బస్ స్టాండ్‌లో, రైల్వే స్టేషన్‌లో కనిపిస్తూనే ఉన్నాయి.

కనిపించుట లేదు! ఆచూకీ తెలిపిన వారికి బహుమానం ఉంటుంది... సంప్రదించవలసి నంబర్లు...."

వాళ్ళ తల్లిదండ్రులు, బంధుమిత్రులు వారికోసం వెదుకుతూనే ఉన్నారు!

వస్తావ
కథ

# అవాంఛితం

ఈదరశ్రీనివాస రెడ్డి

ఆఫీసు నుంచి వచ్చే సరికి సాయంత్రం ఐదు దాటుతుంది. ఓ అరగంట ఇంటి ముందు లాన్లో కూర్చుని వేడి వేడి ఇరాన్ ఛాయ్ తాగుతూ, అమరగాయకుల గొంతుల నుండి జాలువారిన ఆ పాత మధురమైన గీతాలు వింటూ వుంటే రోజంతా పడ్డ కష్టం ఇట్టే మాయమై పోతుంది.

నిన్నటి నిరాశల తెరలు తొలిగి, రేపటి మీద ఆసక్తితో మనసు మళ్ళీ రీఛార్జ్ అవుతుంది.

“అనుకున్నామని జరగవు అన్నీ, అనుకోలేదని ఆగవు కొన్ని, జరిగేవన్నీ మన మంచి కని ...”ఘంటసాల గారి గళంలో నుండి జీవిత సత్యాలు వినపడుతున్నాయి.

నిజమే, ఎవరి జీవితంలో అయినా అనుకున్నది జరిగేది కేవలం పది శాతమే, మిగిలిన 0 శాతం జరిగేవన్నీ మన మంచికే అని సర్దుకు పోవటమే. అలా సర్దుకు పోయి వుంటే, నేను ఈ రోజు ఇలా వంటరి జీవితం గడపాల్సి వచ్చేది కాదేమో?

నేను కోరుకున్న జీవితం నాది కానప్పుడు ఎందుకు. సర్దుకు పోవాలి? ఎంతవరకు సర్దుకు పోవాలి?
ఇదే విషయాన్ని అయిన వాళ్ళ దగ్గర ప్రశ్నిస్తే నాది అహంకారం అన్నారు.
నేను దాన్ని ఆత్మాభిమానం అనుకున్నాను.అహంకారానికి , ఆత్మాభిమానానికి మధ్య తేడా తెలియని వ్యక్తులతో జీవించటంలో అర్థం లేదని నాదైన జీవితాన్ని వెదుక్కుంటూ ఇంట్లో నుండి కాలు బయట పెట్టాను.

★★★

చిన్నతనం నుండి నాకు కొద్దిగా ఇండివ్యుడ్యాలిటీ ఎక్కువ.
చదువులో అయినా, ఆటపాటల్లో అయినా నాకంటు ఒక ముద్ర వుండాలని తాపత్రయ పడేదాన్ని.
నలుగురితో నారాయణ అనుకునే వాళ్ళతో కలవటం నాకు మొదటి నుండి ఇష్టం వుండేది కాదు.

మధ్య తరగతి కుటుంబాలలో నాలాంటి మనస్థత్వం కలవాళ్ళు చాలా అరుదుగా కనపడతారు.
మధ్యతరగతి. మనస్థత్వం కలవాళ్ళలో ధైర్యం చాలా తక్కువ వుంటుంది. ప్రతిదానికి సర్దుకుపోయి బతకటానికే ప్రాధాన్యతనిస్తారు తప్ప, తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోటానికి ప్రయత్నం చేయరు. బహుశా వాళ్ళు పెరిగిన సామాజిక, ఆర్థిక, పరిస్థితులు కొంతవరకు కారణం కావచ్చు .

నేనూ ఆ సమాజంలో నుంచి వచ్చినా, ఎందుకో నా మీద నాకు నమ్మకం ఎక్కువ .అది ఎదుటి వాళ్ళకు అహంకారం లా కనపడుతుంది..దురదృష్టం ఏమిటంటే, ఈ మాట బయటి వాళ్ళు అనుకుంటే పరవాలేదు, కాని అయిన వాళ్ళు కూడా అలాగే ఆలోచిస్తేనే మనసు బాధ పడుతుంది.

నాన్న కలక్టరు ఆఫీసుల బతకటం చేతకాని ఓ సాధారణ గుమాస్తా. ఇవాళ గడిచిపోతే చాలు అని తృప్తి పడటం తప్ప ఆయన కంటూ ఆశలు, ఆశయాలు ఏవి లేవు. ఇక అమ్మ, వండి వార్చటం తప్ప మరొకటి తెలియని ఓ అమాయకపు సగటు ఆడది .

అన్నయ్యకు ఎమ్.సె.ట్లో సరైన ర్యాంకు రాకపోయినా డొనేషన్ కట్టి మరీ ఇంజనీరింగ్ లో చేర్చాడు. నాన్న.

**వస్తావ కథ**

నాకు మంచి రాంక్ వచ్చినా ఫీజు కట్టటానికి కూడా మనసు రాలేదు నాన్నకి.

“ఇప్పుడు నిన్ను ఇంజనీరింగు చదివిస్తే, రేపు అంత కంటే యోగ్యుడైన వాణ్ణి తీసుకురావాలి నాకంత స్తోమత లేదు . నోరుమూసుకుని ఏ బి .ఏ .లోనో ,బి .ఎస్సీ లోనో చేరు" నాన్న నిర్ణయం

'అవునవును, దానితోపాటు టైపు, షార్టుహ్యాండు. కూడా నేర్చుకుంటే, మీ నాన్న లాగా ఏదో ఒక గుమాస్తా ఉద్యోగం దొరక్కపోదు” నాయనమ్మ ఉచిత సలహా కాని నేను వాళ్ళ మాటలు వినకుండా ఇంజనీరింగ్ లోనే జేరతానని ఖరాకండిగా చెప్పాను. దానికి మా వాళ్ళు .. నాకు పెట్టిన పేరు,

“దీనికి పొగరెక్కువ..”

చివరకు, మెరిట్ స్టూడెంట్సుకు ఫీజు రీఏమ్బుర్సేమేంట్ వస్తుందని మా కాలేజ్ ప్రిన్సిపాల్ నచ్చ చెప్పడంతో నాన్నకు ఒప్పుకోక తప్పలేదు.

★★★

అన్నయ్యకు లాగా నువ్వు కూడా ఆ సాఫ్ట్ వేర్ ఉద్యోగం లో చేరిపోవచ్చు కదా? మళ్లీ ఇప్పుడు ఎమ్.బి.ఏ అంటా వేమిటి.రేపు నీకన్న ఎక్కువ చదువుకున్న వాడిని ఎక్కడనుంచి నేను తీసుకు రావాలి " నాన్న గారి అసహనం

బిటెక్ పాసవ్వగానే క్యాంపస్ ప్లేస్మెంట్లో మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కాని నా లక్ష్యం అది కాదు. ఎమ్.బి .ఏ చేసి నాదంటూ ఓ చిన్న పరిశ్రమ మొదలు పెట్టి నలుగురికి ఉపాధి కల్పించటమే నా ఆశయం .అదే విషయం నాన్నకు చెప్పాను .

మనిషనేవాడు తన కడుపు నింపు కోవటం కాదు, నలుగురి కడుపులు నింపితేనే ఈ జన్మకు సార్ధకత.

నా మాటలు విని తాదూర సందు లేదు మెడకో డోలు అన్నారట “ అన్నయ్య గొణుగుడు వినిపించింది .

"బ్యాంక్ లోన్ ఇస్తారు. దానితో చదువుకుంటా. నిశ్చయంగా చెప్పాను.

“ఇప్పడే లోనూ, అప్పులు అంటే రేపు నీ పెళ్ళికి మీ నాన్న ఓ ఈ ఇల్లు కూడా అమ్ముకోవాలేమో?" నాయనమ్మ సణుగుడు

"ఆ అవసరం ఏమి వుండదు, చదువైన తరువాత నేనే ఏదోరకంగా ఆలోన్ తీర్చుకుంటాను. ఇక పెళ్ళంటారా? కట్నం తీసుకోని వాడితోనే మీకు పైసా ఖర్చు లేకుండా రిజిష్టర్ ఆఫీసులో చేసుకుంటాను” నిశ్చయంగా చెప్పాను.

“ ఆ వస్తారు తెరాగా ,నువ్వు భూలోక రంభవని ---”నాయనమ్మ గొణుగుతూనే ఉంది

“ దీనికి పొగరు ఎక్కువ,"దీనికి కళ్ళు నెత్తి మీద వుంటాయి. మనమాటెందుకు వింటుంది' నాన్న గొంతులో పురుషాహంకారానికి అన్నయ్య గొంతు కుడా శ్రుతి కలిసింది

ఇవేమి నాకు కొత్త కాదు కాబట్టి, నా నిర్ణయానికే కట్టు బడ్డాను. కాలేజీలో కూడా నా వ్యక్తిత్వాన్ని, నాయకత్వ లక్షణాలను చూసి మెచ్చుకున్న వాళ్ళ కంటే విమర్శించిన వాళ్ళే ఎక్కువ.

పైకి, 'ఆకాశంలో సగం', 'అవనిమొత్తం ఆమెదే “అంటూ ఉపన్యాసాలు దంచే ప్రబుద్ధులు, అదే ఆడది తమ చెప్పుకింద తేలు లాగా జీవించాలని లోలోపల కారుకుంటారు.

కార్యేషు దాసి, కరణేషు మంత్రి , భోజ్యేషు మాతా, శయనేషు రంభ, రూపేషు లక్ష్మి, క్షమయా

**వస్తావ కథ**

ధరిత్రి అని మన పెద్దలు ఆడది మగవాడికి ఎన్ని రకాలుగా సేవలు చెయ్యారో చెప్పారు కాని, మగవాడు ఆడదానికి ఏ విధంగా సహాయ పడాలో చెప్పలేదు . ఎందుకంటే ఇది రాసినవయు ఓ మగాడే కదా?

ఆడదాన్నిఓ పనిమిషిగా, ఓక వంట మనిషిగా, శారీరక సుఖాన్నిచ్చె ఓ మాంసపు ముద్దగా , ఓ డబ్బు సంపాదించే యంత్రంగా, తిట్టినా పడి వుండే ఓ బండరాయిగా అర్థం చేసుకున్న ఈ మగాళ్ళలో తమ జీవితానికి, జీవనానికి ఆడదే ఆధారం, ఆమెకు ప్రేమను పంచటం అంటే స్వేచ్ఛగా ఆమెను ఆమెగా తను కోరుకున్న బతుకు బతకనివ్వాలని ఆలోచించేవాళ్ళు ఎంతమంది వుంటారు. నూటికి ఒకరో ఇద్దరో అటువంటి మగవాళ్ళు తారసపడతారు.

అటువంటి ఓ వ్యక్తి నాకూ తారసపడ్డాడు. అతను నాకు ఏం .బి .ఏ లో క్లాస్ మేట్. అతని ఆలోచనలు. వ్యక్తిత్వం, జీవితం పట్ల తనకున్న దృక్పథం అన్నీ నాకు నచ్చాయి. అటువంటి వ్యక్తితో జీవితం పంచుకోవాలని మొదటసారి నాలో కారిక మొగ్గ తొడిగింది..

★★★

ఎమ్ బి.ఏ చివరి సంవత్సరం లో నా మనసులోని కోరికను బయట పెట్టాను.

ముందు కెరీర్ మీద దృష్టిపెడదాం. మనకంటు ఒక సంస్థను స్థాపించి, దాన్ని అభివృద్ధి చేసిన తరువాత పెళ్ళి గురించి ఆలోచిద్దాం అన్నాడు.

నాకూ అతని సలహా నచ్చింది. అనుకున్నదే తడువుగా ఓ మంచి ప్రాజెక్టుకు రూపకల్పన చేసి ఇచ్చాను . దాని పెట్టుబడి కోసం పెద్ద పెద్ద కంపెనీలను కలిసాము ఇద్దరం . అదృష్టం బాగుండి పెద్దగా కష్టపడకుండానే ఓ పెద్ద కంపెనీకి మా ఆలోచన నచ్చి పెట్టుబడి పెట్టటానికి ముందుకొచ్చింది.

లాభాలలో 40 శాతం వాటా మాకు ఇవ్వటానికి ఒప్పుకున్నారు .రెండేళ్ళు ఇద్దరం పగలు రాత్రి కంపెనీ బిజినెస్స్ కోసం కష్టపడ్డాము. కష్టపడ్డాము అనే కంటే కష్టపడ్డాను అంటే బాగుంటుందేమో . అతనితో జీవితాన్ని పంచుకో బోతున్నాను అనే ఊహలో ఆ కష్టం నాకు పెద్దగా తెలియలేదు .మా సాహచర్యం చూసి ఇద్దరం సహజీవనం చేస్తున్నాం అనుకున్నారందరు. ఎటూ తరువాత పెళ్ళి చేసుకోబోతున్నం కదా అని ఉళ్ళోవాళ్ళ మాటలు నేను లెక్క చెయ్యలేదు,

బిజినెస్సు లాభాలు చవి చూడడంతో మా ఆనందానికి హద్దులు లేవు .ఆ రోజు నాకింకా గుర్తు. ఆ అనంద క్షణాల్ని సెలబ్రేట్ చేసుకుందాం అన్నాడు.

'సెలబ్రేషన్....." అంటే అమాయకంగా అడిగాను. నవ్వుతూ నన్ను అతని కౌగిలిలోకి తీసుకున్నాడు.

ఆ హఠాత్ పరిణామం నేను ఊహించనిది. ఎందుకో నాకాది నచ్చలేదు. వెంటనే అతన్ని గట్టిగా తోసేసి, చంప మీద గట్టిగా కొట్టాను.

నేనలా చేస్తానని అతను ఊహించలేదు. అసలు నేను కూడా ఊహించలేదు. నాలో ఉన్న ఆత్మాభిమనమే అలా చేయించింది అనుకుంటా .

" ఆడదానివి, నీకింత పొగరా?"

అదే మాట మళ్ళీ నా చెవుల పడింది. నా మానాభిమానాన్ని కాపాడుకోవటం పోగరేలా అవుతుంది .

"మగాడు కారుకున్నవెంటనే లొంగి పోవాలా ?" ఆడదాని మనసెందుకు అర్థం చేసుకోరు ఈ మగాళ్ళు

. ఇదేమిటి అన్నట్టు అతని కళ్ళల్లోకి చూసాను. ఇష్టం లేనట్టు తల తిప్పుకున్నాడు.. అంటే ఇన్నాళ్ళు నాతో కలిసి నడచినదంతా అబద్ధమున్న మాట .

**వస్తావ కథ**

అది జరిగిన ఒక వారం రోజులకు, అతను తన పెళ్ళి కుదిరిందని నా చేతిలో శుభలేఖ పెట్టాడు. – అప్పటికి గాని నాకు అర్ధం కాలేదు. అతడు నన్ను నా తెలివితేటలను పూర్తిగా వాడుకున్నాడని.

అదృష్టం బాగుంది నేను అతనికి లొంగలేదు . లేక పోతే నా జీవితం పూర్తిగా అతని చేతుల్లోకి వెళ్లి పోయేది చివరకు అతనికి ఏ ఉంపుడు గత్తెగానో బతకాల్సి వచ్చేది.

అటు తరువాత ఏమనుకున్నాడో ఏమో, బిజినెస్సు నుండి వైదొలుగుతానన్నాడు. నేను బలవంతం పెట్టలేదు,మా బిజినస్సు ను పెట్టుబడి పెట్టిన కంపెనీకే అమ్మేసి ఎవరి వాటా వాళ్ళం తీసుకుని బయట పడ్డాము.

★★★★

నా వాటాకు వచ్చిన డబ్బుతో నాకున్న అప్పులన్నీ తీర్చేసి, కొన్నాళ్ళు మనసు కుదుట పడేదాకా ఏ పనీ చేయకూడదని నిర్ణయించుకున్నా.

అనుకున్నదే తడువుగా అమ్మా, నాన్నల దగ్గర వాలిపోయాను. ఏమనుకున్నాడో ఏమో కాని నాన్న నన్ను పల్లెత్తు మాట అనలేదు.

ఓ నలుగు నెలలు తరువాత , " అన్నయ్య పెట్టుబడి పెడతాడు అంట , మళ్ళి నీ బిజినెస్సు స్టార్ట్ చెయ్యొచ్చుగా నీకు కాస్త కాలక్షేపంగా ఉంటుంది "నాన్న నోటి ద్వార అన్నయ్య అభిప్రాయం వెలువడింది .

" నేను బిజినెస్సు చేసేది డబ్బు కోసం కాదు నాన్న .నలుగురికి ఇంత నీడనివ్వాలని . అన్నయ్య కుడా అలాగే ఆలోచిస్తే నేను ఒకే " అన్నాను

" ఉళ్ళో వాళ్ళ కోసం మన ఇల్లు గుల్ల చేసుకోవాలా " ఈసారి అన్నయ్య నోట్లో నుండి వచ్చాయి.

" అది వారి వారి ఆలోచనలను బట్టి ఉంటుంది "జవాబిచ్చాను

"ఇంత జరిగినా ఈవిడ గారి పొగరు తగ్గలేదు " అని మనసులో అనుకున్నదో ఏమో తెలియదు కాని ఈ సారి ఒదిన నోట్ల నుంచి వచ్చిన మాటలు నకు వినపడకుండా పోలేదు

మగవాళ్ళంటే ఎటూ ఆడదాన్ని తక్కువగా చేసి చూస్తారు కాబట్టి సరిపెట్టు కోవచ్చు. కాని ఓ ఆడాని ఆత్మాభిమానాన్ని తోటి ఆడ వాళ్ళు కూడా అర్ధం చేసుకోక పోతే ఎలా? వీళ్ళందరూ పరాన్నభుక్కులు , ఒకరికి లొంగి పోవటం తప్ప, వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడి తమ వ్యక్తిత్వం కాపాడుకోవటం తెలియని వాళ్ళు. వీళ్ళ మీద జాలి పడటం తప్ప నేను చేయగలిగింది ఏమి లేదు అనుకుంటూ మళ్ళీ – వంటరి ప్రయాణం.మొదలుపెట్టాను.

ఈ సారి ఎవ్వరి మీద ఆధారపడ దలుచుకోలేదు. అంతకు ముందు మా బిజినెస్సు కొనుక్కన్న వాళ్ళే వాళ్ళ కంపెనీలో వర్కింగ్ పాట్నరగా చేరమని అడగడంతో మారుమాట్లాడకుండా చేరిపోయాను.

★★★

'అమ్మగారు మీ నాన్నగారు వాళ్ళు వచ్చారు" అన్న డ్రైవర్ మాటలతో ఈ లోకంలోకి వచ్చిపడ్డాను.
" అమ్మా నాన్నా ?సరిగ్గా అడిగావా ?"

"అడిగాను అమ్మగారు , లోపల కూర్చోబెట్టు మీ దగ్గరకి వచ్చాను "
"ఇంత సడన్ గా అమ్మా నాన్న ఎందుకు వచ్చారు " అనుకుంటు లాన్ లో నుండి హాలులో కి వచ్చే సరికే అమ్మానాన్న ఇద్దరు హాల్లో సోఫాలో కుర్చుని ఉన్నారు .

అమ్మ నన్ను చూడాగానే కౌగలించుకుని ,"ఒక్కదానివే ఎలా ఉంటున్నవమ్మా ?" కాళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

## వస్తావ కథ

నాన్న వంక చూసాను ,అదే పురుషాహంకారం , "నా మాట వినకుండా ఎదో ఉద్ధరిస్తాను అన్నావు ఏది ?' ఇదేనా నువ్వు కోరుకున్న జీవితం?" అంటూ ప్రశ్నిస్తున్నట్టు ఉన్నాయి ఆ చూపులు

పలకరింపులు అయిన తరువాత ,

"అమ్మా ,అలా బయటకు వెళ్లొద్దాం ,మిమ్మల్ని ఒక చోటుకు తీసుకు వెళతాను నాతో రండి" అంటూ లేచాను .

అందరం కారు ఎక్కి కూర్చున్నాము . కారు ఓ గంట ప్రయాణించి , నా మనసుకు నచ్చిన ప్రదేశం ముందుకొచ్చి ఆగింది .

.

చుట్టూ చెట్ల మధ్య ఓ అందమైన భవంతి.వాసారాలో చాలా మంది ఆడ పిల్లలు ఆడుకుంటున్నారు. వాళ్ళల్లో రక రకాల వయసు వాళ్ళు ఉన్నారు .

నేను లోపలికి అడుగు పెట్టగానే, అమ్మా! అంటూ వచ్చి అందరూ నన్ను కౌగిలించుకున్నారు. ఆ నిమిషం నా వంటరి జీవితాన్ని మరిచిపోయి ఆనందంగా వాళ్ళ కళ్ళల్లోకి చూసాను . వాళ్ళ కాళ్ళల్లో ఎవో మెరుపులు, అవి నాకు మాత్రమే అర్థమౌతాయి'

ఆ పరిణామం చూసి విస్తు పోవటం అమ్మానాన్నల వంతయ్యింది . ఆశ్చర్యంగా రెప్ప వెయ్యకుండా నా వంకే చూస్తున్నారు .

" ఏమిటి నాన్న పెళ్లి కాకుండా ఇంత మంది పిల్లలు ఎక్కడ నుంచి వచ్చారనెగా మీ అనుమానం " అంటూ నాన్న వంక చూసాను

అయన ఏమి మాట్లాడ లేదు

ఇంతలో లోపలినుండి అక్కడ పనిచేసే పెద్దావిడ ఒకామె వచ్చి ," అమ్మ గారు వీళ్ళు ?"

"మా అమ్మ నాన్న " అంటూ పరిచయం చేసాను

"ఎప్పుడు చెప్పలేదు "

"సందర్భం రాలేదు కదా ?"

" నమస్తే అమ్మా , మీరు చాల అదృష్ట వంతులు. మా లాంటి అనాధలను ,దిక్కులేని వాళ్ళను మీ అమ్మాయిగారే ఆదుకుంటున్నారు. రోడ్డు మీద ఉన్న మాకు ఇంత నీడ కల్పించారు . మా కాళ్ళ మీద నిలబడేటట్టు చేసారు " కళ్ళల్లో మెరుపులతో చెప్పుకు పోతోంది

నాన్న నా వంక చూసాడు ఆ కళ్ళల్లో ఎదో అనిర్వచనీయమయిన ప్రేమా భిమానాలు గోచరిస్తున్నాయి .

ఒక్కా సారిగా నాన్నను కౌగాలిన్చుకున్నాను ఆనందం పట్టలేదా

'చూసారా మీరంటే ఎంత ప్రేమో?"

అన్నది అమ్మ

అమ్మమాటలకు నాకు కళ్లలో నీళ్ళు రాకుండా వుండలేకపోయాయి.

'ఆ భగవంతుడు వీళ్ళందర్నీ అనాథలను చేసి వీళ్ళ జీవతాలను వీళ్ళకు కాకుండా చేస్తే నువ్వు మళ్ళీ వీళ్ళకు జీవితాలనిస్తున్నావు " అంటూ నా భుజం మీద చెయ్యి వేసి ,లోపలికి నడుస్తూ అన్నారు నాన్న గారు

"కొత్త జీవితలు కాదు. వాళ్ళు కోరుకున్న జీవితాన్ని అందిస్తున్నాను . వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడి, వాళ్ళ జీవితాలను వాళ్ళే శాసించుకునేటట్లు తీర్చిదిద్దుతున్నాను " అని మనసులో అనుకుంటూ

" అవును నాన్నా ఏది నాకు తోచిన సహాయం ,ఇంకా వెళదామా నాన్న " అన్నాను

"ఎక్కడికి "అన్నారు నాన్న

"ఇంటికి "అన్నాను

" ఇక్కడ ఇంత మంది మనవరాళ్ళు ఉంటె నీ ఇంటికెందుకు " నాన్న మనసు తెలుసుకున్న అమ్మ అంది

" అయితే మీరు ఇక్కడే ఉండండి నేను పొద్దున్నే ఆఫీసుకు వెళ్ళాలి " అంటూ లేవ బోయాను .

" నీకింకా పొగరు తగ్గలేదు "ఈ సారి అమ్మ అంటుంటే ఎందుకో నాకు గర్వంగా అనిపించింది .

(సమాప్తం )



# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి

## దేవాలయం అంటే ఏమిటి ?

హిందూధర్మంలో దేవాలయాలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. అసలు ఈ దేవాలయమంటె ఏమిటి? ఈ దేవలయాలు ఎందుకు? అన్న ప్రశ్నలు తలెత్తినప్పుడు, 'దేవానాం దేవస్య వా ఆలయా అని సమధానమిచ్చారు మన ఋషిపుంగవులు. దేవాలయం ప్రార్థన కోసం, పూజ కోసం, దేవతావిగ్రహాలను, ఇతర ఆరాధ్య వస్తువులను ప్రతిష్ఠించి, వాటి రక్షణకోసం కట్టించిన కట్టడమే దేవాలయమని అన్నారు. అందుకే మనవాళ్ళూ దేవలయాన్ని సప్తసంతానాలలో ఒకటిగా పేర్కొన్నారు. కొడుకు లేక కూతురు, తటాకం, కావ్యం, విధానం, ఆలయం, వనం, భూదేవస్థాపనం అనేవి సప్తసంతానాలుగా చెప్పబడ్డాయి. దేవాలయన్ని దేవగృహం, దేవగార, దేవాయతనం, దేవకులం, మందిరం, భవనం, స్థానం, దేవస్థానం, వెశ్మం, కీర్తనం, హర్మ్యం, విహారం అని, విమానం, ప్రాసాదం అని పిలవడం జరుగుతోంది.


మన సంస్కృతి, కళలు, శిల్పం, వాస్తు, వేదాంతం పురాణం మొదలైన వాటి సంగమ స్థానం హిందు దేవాలయం.

పరిపూర్ణమైన, సుందరమైన ఆలయమంటె మానవశరీరం. ఇక్కడ "తత్" (ఆత్మ) ఇల్లు చేసుకొని జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, పంచభూతాలు, పంచప్రాణాలు, పంచవిషయాలు అంతరంగ వృత్తులు (అంత: కరణ, మనస్సు, చిత్త, బుద్ధి, అహంకారాలు) తమ క్రియలను నిర్వహించడానికి అవకాశాన్ని కల్పించి ఇచ్చింది.

దేహమే దేవాలయం. దేహంలో ఉన్న జీవమే పరమత్మ. జీవాత్మ పరమాత్మకంటె వేరన్న అజ్ఞానమే నిర్మాల్యం; నేనే అతనని పూజించలి అని అగమాలు ఘోషిస్తాయి. దేవాలయం ఒక దేహం లాంటిది. శిఖరం శిరస్సు; గర్భగృహం మెడ, ముందరి మంటపం ఉదరం; ప్రాకారపు గోడలు కాళ్ళూ; గోపురం పాదాలు; ధ్వజ స్తంభమే జీవితం. ఇలా ఆలయం భగవన్మూర్తిగా భావింపబడుతోంది. అందువల్లనే దేవలయాన్ని పవిత్రంగా భావిస్తున్నాము. ఆ స్థలాన్ని పుణ్యక్షేత్రంగా పరిగణిస్తున్నము. అక్కడే మనం విశ్వసిస్తున్నాము.

### దేవాలయ ప్రాచీనత

భగవంతుడు లేకుండా మానవుడు జీవించలేడననీ, శివుని అజ్ఞ లేనిదే చీమైనాకుట్టందనీ, అందుకనే భగవన్మూర్తిని ఒకచోట ప్రతిష్ఠించి ఆరాధిస్తున్నాము.



భగవత్సాక్షాత్కారం కోసమే ప్రతి హిందువు తపన పడతాడు. ప్రయత్నిస్తాడు. అదే పవిత్ర స్థలం. అదే దేవాలయం. ఇది భౌతిక శరీరం (ఫిజికల్ బాడీ) మానసిక శరీరం (సైకిక్ బాడీ), తైజసిక శరీరాలను (సూపర్ కాన్ షియస్ బాడీ) ప్రతిబింబిచే ఒక ప్రతీక. అందువల్లనే దేవాలయం భగవంతుడికి మానవుడికి ఉన్న ఒక కొక్కీ (లింక్) అని విజ్ఞుల అభిప్రాయం. దేవాలయ నిర్మాణం ఎప్పుడు, ఎక్కడ ఆరంభింపబడిందో చెప్పడం కష్టం. వేదకాలాల్లో దేవాలయాలు లేవనీ, విగ్రహారాధనా పద్ధతి, దేవాలయాల నిర్మాణం వెదకాలపు చివరిదశలో, రామాయణ, మహాభారత కాలల్లో ఆరంభమైందనీ, వేదకాలపు యాగశాలలే కాలక్రంగా దేవాలయాలుగా రూపొందాయని పలువురి అభిప్రాయం.

పిల్లల కథ

# విజయ తంత్రం కథలు - 4

## దేవుడి సాయం

అనగనగా ఒక నది గట్టున ఒక ఊరు వుండేది. ఊళ్ళో జనాలంతా ప్రశాంతంగా, కలిసి కట్టుగా ఉండేవారు.

ఆ ఊళ్ళో ఒక గుడి వుండేది. రోజు గ్రామ ప్రజలు ఆ ఊళ్ళో పూజలు చేసేవారు. గుడిలో పూజారిని ఆదరించి వారు.

అలాంటి పండంటి ఊళ్ళో ఒక సంవత్సరం ఉధృతం గా వర్షాలు పడి, నది పొంగి, వరదలు వచ్చాయి. ఊరంతా నీళ్ళు నిండి పోవడం మొదలయ్యింది.

ఊళ్ళో వున్న వారంతా వరదనుంచి తప్పించుకోవటానికి, తమ ఇళ్ళను వదిలేసి పయి ప్రాంతాలకు బయలుద్యారారు.

అందులో ఒక పెద్దమనిషి గుడి వైపు పరిగెత్తి అందులోని పూజారి గారిని కూడా వారితో వచ్చేయమని ప్రాధేయ పడ్డాడు- "వరద నీళ్ళు ఊళ్ళోకి వచ్చేసాయి, ఇంటి గడపల దాకా నీళ్ళున్నాయి, పరిస్థితి ప్రమాదకరంగా వుంది. మేము అందరం ఊరు వదిలి వెళ్ళి పోతున్నాము, మీరు కూడా మాతో వచ్చేయండి!"

ఆ పూజారి ప్రశాంతంగా, "నా గురించి దిగులు పడకండి, నేను నిత్యం సేవించే నా స్వామే నన్ను కాపాడుతాడు. మీరు వెళ్ళండి." అన్నారు. ఈ మాట విని ఆ పెద్దమనిషి వెళ్ళిపోయాడు.

కొంత సేపటికి నీళ్ళు నడుము దాకా వచ్చేసాయి. పూజరిగారు గుడి గట్టున నుంచొని జపం చేసుకుంటుంటే ఒక గుర్రపు బండిలో పోతున్న వారు కొంత మంది ఆగి, పూజారిగారిని కూడా బండి యెక్క మన్నారు. కానీ పూజారిగారు మట్టుకు, "నన్ను దేవుడే కాపాడతాడు!" అని గుడిలోనే వుండిపోయారు.

ఇంకొంచం సేపటికి నీళ్ళు మెడ దాకా వచ్చేసాయి. పడవలో ప్రయాణం చేస్తున్న కొందరు చూసి వారితో వచ్చేయమని బ్రతిమాలుకున్నారు. "మీరు ఇంకా ఇక్కడే వున్నారా! ఇక్కడ వుండడం చాలా ప్రమాదం, నీళ్ళు చాలా వేగంగా వచ్చేస్తున్నాయి, మీరు మాతో రండి!" అన్నారు.

కాని వారితో కూడా పూజరిగారు, "మీరు వెళ్ళండి, నన్ను దేవుడే కాపాడతాడు" అన్నారు.

చలితో వణుకుతూ ఆ పూజారి ముక్కు దాకా నీళ్ళు వచ్చేసరికి ఇంక ఖంగారు పడ్డాడు. అతి త్వరలో గుడి మొత్తం నీళ్ళు నిండిపోయాయి. పూజరిగారు దేవుడి ధ్యానం చేసుకుంటూనే గుడి గోపురం ఎక్కి కూర్చున్నారు.

కొంత సేపటికి దిగులు మొదలయ్యింది. ఎప్పటికీ వాన ఆగటంలేదు, చలి గా వుంది, నీళ్ళ ప్రవాహం ఎక్కడా ఆగేలా కనిపించటంలేదు.

"దేవుడా! నేను నీకు ఏమి తక్కువ చేసాను? రోజు శ్రద్ధగా పూజలు చేసాను. నిన్నే నమ్ముకున్నాను! అయినా నన్ను కాపాడడానికి రావేంటి!" అని దేవుడితో ఫిరియాదు చేసుకోవడం మొదలెట్టాడు.


దేవుడు ప్రత్యక్షం అయ్యాడు. "మూర్ఖుడా! నీకు మనిషిని పంపించాను, బండిని పంపించాను, పడవను పంపించాను! నువ్వే రాకుండా ఇక్కడ తిష్ట వేసావు. నువ్వు నన్ను గుర్తు పట్టకపోతే అది నా తప్పా?" అని మందలించి మాయమయిపోయాడు.

పూజారికి వెంటనే గ్యానోదయం అయ్యింది. చేసిన పొరపాటు గ్రహించి, క్షమాపణ కోరాడు.
కొంత సేపటికి మరో పడవలో కొంత మంది కనిపించారు. "పూజారి గారు! మీరు ఇంకా ఇకాడే వున్నారని తెలిసింది, మాతో రండి, ఇక్కడ వుండడం మంచిది కాదు!" అన్నారు.

పూజారి గారు మరో మాట మాట్లాడకుండా పడవ ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నారు.




**దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి**



**బొమ్మకు రంగులు వెయ్యండి**



## తేడాలు కనిపెట్టండి




SUMATHI TV Channel

తెలుగు
పదబంధం

# సాహితీ పద సుమతి–9

**నిర్వహణ: దినవహి సత్యవతి**





* ఈ పేజీ ప్రింట్ తీసి జవాబులు వ్రాసి పంపండి.
* కరెక్టుగా వ్రాసి పంపిన వారిలో లాటరీ తీసి ఇద్దరికి రూ.116/–నగదు బహుమతి
* పంపవలసిన చివరి తేది :25 నవంబర్

**అడ్డం**

1 . నవరసాల్లో మొదటిది
2. మన్మధుడు
3. ఉప్పల లక్ష్మణరావు నవల అతడు తోడిది
7.చతుర్విధ పురుషార్ధాల్లో మొదటిది
8. అత్త కొడుకు
11.పొగరు
12.అలుక వహించుట వంటిదే
14.చుంబనము
15.మోహనా చివర్లో లేదు.
16.కిలోలో వెయ్యో వంతు
19.సాగరంతో ఉపమింపబడినది కాపురం
20.శంక

**నిలువు**

2.మన్మధసతి
4.శుభ ముహూర్త వేళయే!
5.చుట్టరికం
6.కౌగిలి
9.ఆడపిల్లకు ఇది ఇవ్వనిదే పెళ్లికాని స్థితి నేటికీ వుంది
10.గిల లేని జాగిలము
12.వాయిదాల పద్ధతిపై కట్టే సొమ్ము
13.ఇంటి యజమాని
17.బృహస్పతి భార్య
18.శరీరం

# చిత్ర కవిత

ఈ క్రింద చిత్రానికి కవిత రాయండి ,
ఉత్తమ కవితకు రూ 116 బహుమతి
ఇవ్వబడును



## సాహితీ పద సుమతి -7 ఫలితాలు

నగదు బహుమతి విజేత

**తోట బలజికుమార్**

సాధారణ బహుమతి విజేత

ఎస్ .శ్రీనివాస రావు

సమాధానాలు సుమతి పత్రిక లోని పేజిలో

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 రా | 2 జా | 3 వా | 4 సి | 5 రె | డ్డి | | 6 శ్రీ | శ్రీ |
| 7 యు | లా | ము | న | ప | | | గు | |
| 8 ప్రో | ది | | 9 మి | లు | ఋ | 10 గు | రు | |
| లు | | 11 అ | రి | స | | 12 లా | చ | అ |
| 13 సు | మ | తి | | | 14 రా | ము | రి | |
| బ్బా | | 15 క్ర | 16 మ | 17 ము | | | 18 త్ర | యం |
| 19 రా | జు | మ | ని | షి | | 20 కు | | |
| వృ | | ఋ | | 21 త | ల్లా | ప్ర | గ | 22 డ |
| | 23 అ | ము | ఖ | ము | | థ | | చ్చి |


సుమతి పాఠకుల అభిప్రాయాలకు అత్యంత విలువను ఇస్తుంది. మీ మంచి సలహాలే మా అభివృద్ధికి సోపానం. పాటకుల సలహాలను, అభిప్రాయాలను ఈ క్రింది మెయిల్ కు పంపడి.

sumathi.salahalu@gmail.com

రాశి ఫలాలు

# ఈ నెల మీ అదృష్టం....

కొలుకుల చంద్ర శేఖర్






ఆత్మస్థైర్యంతో విజయాలు సాధిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు కుటుంబసభ్యులను సంప్రదించండి. విందువినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. వత్తిడిని దరిచేరనీయకండి. కలహాలకు దూరంగా ఉండండి.ఆర్థికంగా మంచి ఫలితాలు ఉంటాయి. విద్యార్థులకు కలిసివచ్చే కాలం, నెల మధ్య నుంచి మరిన్నిమంచి ఫలితాలు.




కార్యసిద్ధి ఉంది. బుద్ధిబలంతో ముందుకు సాగితే అనుకున్నది సాధిస్తారు. వ్యాపారంలో మోసపోకుండా జాగ్రత్త వహించాలి. ముఖ్య విషయాల్లో నిదానమే ప్రధానమనే సూత్రాన్ని పాటించండి. శత్రువులతో ఆచితూచి వ్యవహరించండి. నెల చివర్లో మేలు జరుగుతుంది. దత్త ఆలయ దర్శనం, నామస్మరణ శుభప్రదం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి.





విశేషమైన అభివృద్ధి చేపట్టిన పనులు త్వరగాపూర్తవుతాయి. సంతృప్తికర ఫలితాలు పొందుతారు. వృత్తిఉద్యోగవ్యాపారాల్లో అనుకూల వాతావరణం, అవసరానికి తగిన డబ్బు ఉంటుంది. శత్రువులపై విజయం సాధిస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. విందువినోదాల్లో పాల్గొంటారు. పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. బంధుమిత్రుల ప్రోత్సాహం లభిస్తుంది. సంతానపరంగా శుభవార్తలు వింటారు.




అయినవారి సహకారంతో అనుకున్నది సాధిస్తారు. కార్యసిద్ధికై ఎక్కువగా శ్రమించాల్సి ఉంటుంది. గతంలో పూర్తికాని పనులు ఇప్పుడు పూర్తవుతాయి. ముఖ్య విషయాల్లో మాత్రం ఓర్పు చాలా అవసరం. అపోహలకు తావివ్వకండి. నూతన వస్తు యోగం, సంతానపరంగా అనుకూల కాలం. ఆరోగ్యం బాగుంటుంది. అష్టమశని ఆరాధన శుభప్రదం.




అనేక శుభయోగాలు, వ్యాపారంలో లాభాలు. మీ మీ రంగాల్లో గొప్ప విజయాలు. ఒక శుభవార్త మీ మనోధైర్యాన్ని పెంచుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. స్థిరాస్తి కొనుగోళ్లు లాభిస్తాయి. కుటుంబసభ్యుల సహకారంతో ముఖ్యమైన పనిని పూర్తిచేస్తారు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి.




అదృష్టకాలం కలిసివస్తుంది. మీరు గట్టిగా శ్రమిస్తేనే మంచి ఫలితాలు. మీ మీ రంగాల్లో ఉన్నతస్థాయికి ఎదుగుతారు. అధికారుల మన్ననలు పొందుతారు. సమాజంలో మంచి పేరు సంపాదిస్తారు. బంధుమిత్రులతో కలిసి ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొంటారు. నూతన కొనుగోళ్లు చేస్తారు. శుభవార్త వింటారు. ఆర్థికంగా లాభదాయకమైన కాలం.

రాశి ఫలాలు

# ఈ నెల మీ అదృష్టం...






శుభయోగాలు. విజయసిద్ధి. అనుకున్న పనులుఅనుకున్న సమయానికి పూర్తిచేస్తారు. అభివృద్ధికి సంబంధించిన శుభవార్తలు వింటారు. మనోబలంతో ముందుకుసాగండి మరిన్ని శుభాలు పొందుతారు. గతంలో ఆగిన పనులు సైతం పూర్తవుతాయి. మీ నిర్ణయాలకు పెద్దల అంగీకారం లభిస్తుంది.కీలక వ్యవహారాల్లో ఆశించిన ధనసాయం అందుతుంది. ఇబ్బంది పెట్టేవారితో జాగ్రత్త.




గ్రహయోగపరంగా మిశ్రమ ఫలితాలు. ఇంటాంబయట వ్యతిరేకతలు పెరిగినా అధిగమిస్తారు. ఆత్మీయుల సలహాలనుపాటించండి. ప్రశాంతంగా ఆలోచిస్తే పరిష్కార మార్గం దొరుకుతుంది.వివాదాలకు తావివ్వకండి. సమస్యలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. అప్పుల జోలికి వెళ్లి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దు. మనోధైర్యంతో సత్సంకల్పాలనుఅమలు చేస్తారు. సూర్యారాధన,




మీ రంగాల్లో గొప్ప విజయం సాధిస్తారు. స్థిరాస్తి కొనుగోళ్లు లాభిస్తాయి. మిశ్రమ గ్రహస్థితి కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. వ్యాపారంలో లాభాలున్నాయి. అకారణంగా వివాదాలు కొని తెచ్చుకోకండి. వాహన ప్రయాణాల్లో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి. ఆదాయానికి తగిన వ్యయమున్నా ఖర్చులు నియంత్రించుకోండి. కుటుంబ వాతావరణం సాధారణంగా ఉంటుంది. మంచి కాలం ముందుంది.




విశేష కార్యసిద్ధి. ఆర్థికంగా కలిసివస్తుంది. వృత్తిఉద్యోగవ్యాపారాల్లో ప్రోత్సాహకర వాతావరణం ఏర్పడుతుంది. కొన్ని సందర్భాల్లో మొహమాటంతో ఇబ్బందులు ఎదురవుతాయి. అనవసర విషయాల గురించి అతిగ ఆలోచించకండి. కుటుంబసభ్యులతోఆనందంగా గడుపుతారు. స్థిరాస్తికి సంబంధించిన అంశాలు లాభిస్తాయి. బంధుమిత్రులతో విరోధాలు రాకుండా చూసుకోండి.




అదృష్టఫలాలు లభిస్తాయి. మీ మీ రంగాల్లో ఆశించిన విజయాలు అందుకుంటారు. చేపట్టిన పనుల అనుకున్న విధంగా పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. ముఖ్య వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. బంధుమిత్రులతో సామరస్యధోరణి ప్రదర్శించండి. కొన్ని సంఘటనలు మీలో ఉత్సాహాన్ని నింపుతాయి. మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యతనివ్వండి. మన మంచికే




గ్రహసంచారపరంగా మిశ్రమ ఫలితాలు.ఆర్థికంగా బాగుంటుంది. శ్రద్ధతో ముందుకు సాగితే లక్ష్యం నెరవేరుతుంది.పట్టుదలతో బాధ్యతలు పూర్తిచేయాలి. ఆశించిన ఫలితం దగ్గర్లోనే ఉంది. ఎవ్వరితోనూ వాదప్రతివాదాలు వద్దు. కుటుంబపరంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా పరిష్కరించుకుంటారు. శారీరక శ్రమ అధికం. .

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .

www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును







చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 5 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి మినీ నవలల పోటీ ఫలితాలు

## రూ 3000/– బహుమతి పొందిన మినీ నవలలు :

1. బాంధవ్యం –పి.వి.సుధారామం
2. పన్నీటి జల్లు –యశోద కైలాష్
3. నా మొగుడు నాకే సొంతం –బి .నాగేశ్వరరావు
4. మమతల తరంగాలు –పి. సుబ్రమణి
5. సత్యమేవ జయతే –జి .నరసింహ మూర్తి
6. ఆమె ఎవరు –కె.వెంకటేష్

## సాధారణ ప్రచురణకు ఎన్నికైన మినీ నవలలు :

1. నయన
2. తూర్పు పడమర

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి” సాహితి సామ్రాట్ “ పోటీలు

# సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు

ప్రతి నెల కథలు కవితల పోటి నిర్వహించబడుతుంది .

ఉత్తమ కథకు మొదటి బహుమతి రూ1000/-,

రెండవ బహుమతి రూ500 /-

ఉత్తమ కవితకు మొదటి బహుమతి రూ250/- ,

రెండవ బహుమతి రూ116 /-

ఇవ్వబడుతుంది

ఎక్కువ బహుమతులు పొందిన కథా/కవితా రచయతలకు

## “సుమతి సాహితి సామ్రాట్ “

బిరుదుతో సత్కరించబడతారు

ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో పోటికి తీసుకోవటం జరుగుతుంది

మీ రచనలను పంపవలసిన చిరునామా

sumathi.potilu@gmail.com

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి కి మీరే సంపాదకులు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ప్రతి నెల ఒక పాఠకుడిని / రచయతను ఎంపిక చేసి
సంపాదకుడిగా నియమించడం జరుగుతుంది

ఎవరైతే ఎక్కువ శీర్షికలు, కథలు, కవితలు ఇతర ప్రక్రియలను పంపుతారో వారు
అ నెలకు సంపాదకులుగా నిర్ణయించబడతారు
వారి పేరు పత్రికలో ప్రచురించ బడుతుంది

ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో తీసుకోవటం జరుగుతుంది
మీ శీర్షికలను పంపవలసిన చిరునామా
sumathi.salahaalu@gmail.com

